ఆంధ్ర ప్రదేశమంతటా
అందరిని, అన్నిఅభిరుచులవారిని
ఆనంద పరవశుల చేయుచున్న
అపూర్వ జానపద
చిత్రము....



వాహినీ వారి
రాజమకుటం

నిర్మాత · దర్శకుడు
బి.యన్.రెడ్డి


BAKTHA

పి. సి. ఏ. అండ్ కంపెనీ,

ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

జగత్ప్రసిద్ధగురు మా ఆయుర్వేదీయ ఔషధములు చాలకాలమునుండి వాడబడు చున్నవి. అనేకులు మా ఔషధములను పరీక్షించి అద్భుతమైన గుణములు కలవని నిర్ణయించిరి.

నారసింహ లేహ్యము



దీని యందు బంగారు రేకులు, వెండి రేకులు, పచ్చకర్పూరం కుంకుమ పువ్వు, పాలా మిశ్రి, మొదలగు విలువ గల వస్తువులు చేర్చి తయారు చేయ బడినది. ఇదిమిక్కిలి బలమును కలిగించుటలో అత్యుత్తమమైనది. మేహములు, నిస్త్రాణ, నిస్సత్తువ, శుక్లనష్టము, మూత్రము వెంట శుక్లము పడుట, కాళ్లు పీకుట. నడుము నొప్పులు, అతిమూత్రమును, హరింపి మిక్కిలి వీర్యవృద్ధిని, సంభోగశక్తిని కలిగించుటలో అమోఘమైనది. 2 డబ్బులు చాలును.

20 తులముల డబ్బి రు. 3-8-0

చ్యవనప్రాస లేహ్యము

అజీర్ణము, శ్లేష్మము, కఫము, క్షయ, బలహీనత, పురాణజ్వరము, ఉబ్బసము, దగ్గు, మొదలగు శ్వాసకోశ సంబంధమగు వ్యాధులనుహరించి బలమును కలిగించును.

20 తులముల డబ్బి రు. 2-0-0

మహాఖండాద్రాక్షిక లేహ్యం

పైత్యములు వాంతులు, చర్ది, ఎక్కిళ్లు, ఆమ్లపైత్యము, మలబద్ధము, అరోచకము. భ్రాంతి, వికారము మొదలగువాటిని ఖండించును 15 తులముల డబ్బి రు. 1-8-0

రోజాపుష్ప లేహ్యం

మలబద్ధకము, అజీర్ణము, గర్భవాయువు మొదలగువాటిని హరించి కాలవిరేచనము చక్కగా కలిగించును.

15 తులముల డబ్బి రు. 1-4-0

మదనకామేశ్వర లేహ్యము

ఇది మిక్కిలి వీర్యవృద్ధిని, బలమును కలిగించుటలో శ్రేష్ఠమైనది. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, శుక్లము పడుట మొదలగువాటిని ఖండించి రక్తమును వృద్ధి నొందించును.

20 తులముల డబ్బి రు. 2-4-0

పాలసుగంధి లేహ్యం

సవామేహములు, మేహపాకులు, కొరుకు పుండ్లు, వాతచర్మరోగములు, కీళ్లనొప్పులు, జీర్ణించిన పాత సుఖవ్యాధులు, దిమ్మలు, మొదలగు వ్యాధులను హరించును

20 తులముల డబ్బి రు. 2-4-0

ఘనసారచందిని

శోకవ్యాధులు, అంటుమూత్రపు మంటలు చూపుకు, స్త్రీలకు సమస్తవ్యాధులు, మొదలగువాటిని హరించును.

సీసా 1 కి రు. 2-4-0 అనుపానమునకు చందిని అత్తరు ¼ ఔన్సు రు. 1-4-0

గంధకరసాయనము

సమస్తరోగములను నిర్మూలముచేయును జీర్ణించినసవాయులు, చర్మరోగములు కురుపులు, కొరుకుపుండ్లు, తీట, జిల, మేహపొడలు, మచ్చలు, జీర్ణించిన పాతసుఖవ్యాధులు మొదలగువాటిని ఖండించుటలో శ్రేష్ఠమైనది. 10 తులముల డబ్బి రు. 2-8-0

హేమసుందరము

బంగారు ఛాయగలది. మేహములు. అగ్నిమాంద్యము, శుక్లనష్టము, శిరోరోగము, కాళ్లు చేతులు మంటలు, స్త్రీల కుసుమ వ్యాధులు మొదలగువాటిని హరించును.

తులం 1 కి రు. 4-0-0

సంజీవనకల్పము

ఉష్ణాధిక్యము, ఉష్ణపైత్యము, ఉష్ణవాతం మొదలగువాటిచే గలుగు సమస్తవ్యాధులను, జ్వర మాంద్యమును, దాహము, తాపము కొన్నిదినములకు దగ్గులు, అల్లకీళ్ల నొప్పులు నడుము నొప్పులు, కళ్ళ వాపు, మూత్రం బిగించుట, శరీర వేడిమి మొదలగు వాటికి రామబాణం.

5 తులముల డబ్బి రు. 1-12-0

ప్రతాప కస్తూరి మాత్రలు

మిక్కిలి ఘాటుగలిగి సువాసనగా నుండును. 1-2 మాత్రలు పుచ్చుకొనినవెంటనే ఫైత్యము వాయువు, జలుబు. జ్వరము, సన్నిపాతములు, మాంద్యము, చిన్నబిడ్డలకు గుణము, దగ్గు, ఉబ్బసము, సీతబేదులు, అజీర్ణ దోషములు, మొదలగువాటిని ఖండించును.

200 మాత్రలు సీసా రు. 0-8-0

సుఖవిరోచన మాత్రలు

ఇది 2-8 విరేచనములై అజీర్ణం, వాయువు జలుబు జ్వరము మొదలగువాటినిహరించును

40 మాత్రలు సీసా రు 0-8-0

అజీర్ణవాయువ మాత్రలు

బిడ్డలకు శ్రేష్ఠమైనది. అప్పుడప్పుడు 1-2 మాత్రలను వేయుచుండిన చక్కగా విరేచనమగుటయేగాక అజీర్ణము, వాయువు మొదలగువాటినిహరించి వ్యాధులను రానీయవు.

50 మాత్రలు సీసా రు. 0-8-0

రాజమోహన హేరాయిల్

శ్రేష్ఠమైన సువాసనగలది. తలవెంట్రుకలను పెరుగును, నలుపు కలిగించి వృద్ధి చేయును. మెదడుకు చల్లదనము నిచ్చును.

సీసా రు. 1-0-0

భృంగామలకతైలం

తలంటుకు శ్రేష్ఠమయినది. మెదడుప చలవచేసి తలనొప్పులు, మాడుపోటు మొదలగు వాటిని హరించును.

4 ఔన్సులు సీసా 0-14-0

తామరతైలము

అన్నివిధములకు చర్మరోగములను పోగొట్టును. తామర, తీట, గజ్జికి రామబాణము.

డబ్బి రు. 1-0-0

ఇంకా మావద్ద సిద్ధమకరధ్వజ, మకరధ్వజ, పూర్ణచంద్రోదయం మొదలగు ఔషధములు గలవు. కోరినవారికి మాక్యాటలాగు ఉచితముగా పంపెదము. వ్యాధిగ్రస్తులు తమ వ్యాధినిగురించి వ్రాసినచో సలహానొసంగెదము.

ఆయుర్వేదవిద్వాన్ ఆయుర్వేదోపాధ్యాయ పి. పి. అయ్యవారప్పయ్యపంతులుగారు ప్రొప్రయిటరు.

ఆంధ్రపత్రిక

శార్వరి సంవత్సరాది సంచిక

[ఏబది ఒకటవ సంచిక]

[1960-61]



సంపాదకుడు:

శివలెంక శంభుప్రసాద్



వెల: రూ. 2

ఆంధ్రపత్రికా కార్యాలయమున ముద్రితము



International Telugu Institute Library
Hyderabad-27
Acc. No.
J327

సంచిక 51

సంవత్సరము 1960 - 61

శార్వరి సంవత్సరాది సంచిక

విషయానుక్రమణిక

త్రివర్ణ చిత్రాలు: వసంత శోభ — శ్రీ కే. సీ. భాను, నగారా (ముఖచిత్రం);

పౌరాణి: శ్రీ కల్యాణ ప్రసాదశర్మ; పల్లెపడతులు: శ్రీ వర్మ

ADVERTISERS' INDEX

ఓమ్

ప్రస్తావన

వికారి సంవత్సరం ప్రపంచంలో పెక్కు రంగాలలో పలు వికారాలు పుట్టించి విస్తరింపజేసినా, తుదకు నిర్వికారానికు నారులు పోసి నిర్గమించిందనవచ్చు; కదన భీతి కాదంబినిని కదల్చి "యుద్ధం మాకు వద్దు", "పోరు నష్టం, పొందు లాభం" అన్న శాశ్వత హితసూక్తులను తెలుసుకుంటూ ఇనుప తెరలు దించుకున్న అగ్రరాజ్యాధినేతల అంతరంగాలలో మరొకమారు మినుకు మినుకుమనజేసి మరలిపోయిందనవచ్చు. ఈ మాత్రం మినుకుకు కారణం మారణాయుధాలను సిద్ధపరచి స్వాయత్తం చేసుకొనే పోటీలో ఎవరిదీ పైచేయి కాబోదన్న పరిజ్ఞానం ప్రతిభాసించడమే. ఈ ప్రతిభానానికి మూలం మానవుని విశ్వరహస్య విజ్ఞానవల్ల కలిగిన పరిణామమే; అభివృద్ధి నిరోధక శక్తులను అణచి, అభ్యుదయం సాధించాలనే తీవ్రతర వేదనే.

ఈ విజ్ఞాన, వేదన వికారిలో కలిగినంతగా మరెప్పుడూ కలుగలేదేమో! భూభౌతిక విజ్ఞాన పరిశోధన వికారిలో అపూర్వ విజయాలను అందుకొన్నది. దీనితో మానవుని భావనాధార మరొక మార్గానికి మళ్ళింది. ఉపగ్రహాల సర్జన ప్రయత్నం మరొక అంగ ముందుకు సాగింది. సోవియట్ యూనియన్ వైజ్ఞానికులు విళంబి సంవత్సరంలో వదలిన మొదటి గ్రహవేధి "ల్యూనిక్" (రాకెట్) రోదసి కుహరాన్ని భేదించుకొని సూర్యకక్ష్యలోచొచ్చి సూర్యమండలం చుట్టూ ప్రదక్షిణం చేసే గ్రహమైంది. వికారిలో వదలిన మరొక గ్రహవేధి చంద్రమండలం ఆవలివైపు అంచులు చూచి, దాని స్వరూప స్వభావాలను మనకు అందజేసింది. అమెరికా కూడా ఈ కృషిలో వెనుకబడలేదు.

ఈ గ్రహవేధులు వికారిలో అగ్రరాజ్యాధినేతల అహంతను హతమార్చి కనువిప్పు కలిగించాయి. ఒగ్గటంకన్నా తగ్గడమే తగునని వారు తలపోశారు. సోవియట్ యూనియన్‌కు బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్, అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ నిక్సన్ వెళ్ళి రావడం, అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్ హోవర్ సౌహార్దం కనబరుస్తూ వెళ్ళదలచడం—తదుపాంగంగా, తొలిసారిగా భారతం మొదలైన ప్రాచ్యదేశాలలో పర్యటించడం, సోవియట్ అగ్రనాయకులు మికోయన్, కృశ్చేవ్ అమెరికాకు వెళ్ళడం, అధినాయక సమావేశ పరంపర జరపాలని నిశ్చయం కావడం—ఇవన్నీ గ్రహవేధి సృష్టించిన ఘటనలే అనవచ్చు.

అగ్రరాజ్యాలే పెక్కు విషయాలలో వెనుకడుగు వేసినా, చైనా - మనతో సహస్రాబ్దుల సంస్కృతి సంబంధానుబంధాలున్న చైనా-మన సరిహద్దులపై తన కబంధ హస్తాలు సాచడం, మనతోనే కాదు; అటు ఇండోనీషియాతో, ఇటు బర్మాతో, మరొకవైపు పాకిస్తాన్‌తో, ఇంకొకవైపు నేపాల్‌తో వివాదాలుపడి సీమోల్లంఘనం చేసి మైత్రి వాతావరణం కలుషితమొనర్చి తన వైదేశిక నీతిమూరత్వాన్ని చాటుకోవడం శోచనీయమే అయినా, ఇటీవల తన అంతరువు అరసి, మనతో చెలిమితో మెలగడానికి ఒడంబడడం హర్షించదగిందే. దలైలామాకు ఆశ్రయమిచ్చామన్న అక్కసుతో ఈవిధంగా ప్రవర్తించిందనే అపయశస్సు మాత్రమే చైనాకు దక్కింది. జార్ చక్రవర్తుల సామ్రాజ్యంలోని భౌగోళిక పరిస్థితికి భంగం రాకూడదని స్టాలిన్, క్రుశ్చేవ్‌లు భావించినట్లే, అలనాటి చైనా సామ్రాజ్యం భౌగోళిక పరిస్థితికి ఎంతమాత్రమూ చేటు వాటిల్లకూడదనేదే చౌ ఎన్ లై మనస్తత్వమని ప్రపంచం గ్రహించక పోలేదు. ఈ క్లిష్టపరిస్థితిలో భారత సంస్కృతికి మూలకందమైన నిగ్రహంతో, క్షమతో మన ప్రధానా

మాత్యులు శ్రీ నెహ్రూగారి పటిమ వల్ల పరలోకమాను మన దేశం ఎత్తుకోనేట్లు చేసింది

ఇక్కడి వారికొన్ని ప్రాంతాలలోనూ "చంక దద్దు శరణార్థి" తత్త్వం తలయెత్తకపోలేదు. జెనీవాలో జరిగిన అగ్రరాజ్య విదేశమంత్రి సమావేశాలలో నిరాయుధీకరణకు నూతనసంస్థ స్థాపించబడినా, నిరాయుధీకరణ కార్యక్రమం అనుసరించే పక్షంలో తమ అణ్వస్త్రాలన్నిటిని ధ్వంసం చేయడానికి పదేపదే క్రుశ్చేవ్ సంసిద్ధతను ప్రకటించినా, ఫ్రాన్సు అణ్వస్త్ర పాటవ పరీక్షను మానుకోలేదు; అమెరికా యూరపియన్ దేశాలతో అణ్వస్త్ర విజ్ఞాన వినిమయానికి ఒడంబడిక చేసుకోకపోలేదు.

ఇటు పాకిస్తానుతో మనకుగల ఒకనొకరకల తొలగి, ఎట్టకేలకు అనుకూల వాతావరణం ఏర్పడటం మొదలైంది. సరిహద్దు దుర్ఘటనలను నివారించేయడానికి ఉభయ దేశాలమధ్య కలకత్తాలో సంతృప్తికరమైన సంధి కుదిరింది. పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ ఢిల్లీకి వచ్చి శ్రీ నెహ్రూను కలుసుకొని ఉభయదేశాల సమస్యలను న్యాయ్యమయిన విధంగా పరిష్కరించుకోవాలని నిర్ణయం చేసుకొన్నారు. సింధు జలాల పంపిణీ కూడా అనుకూలంగా జరిగే సూచనలు గోచరమౌతున్నాయి.

తక్కిన మన ఇరుగు పొరుగు దేశాలలో పెక్కు దుర్ఘటనలు. ఘటనలు జరిగాయి. లంక ప్రధాని భండారనాయకే హత్యకు గురిఅయ్యాడు. అప్పటి విద్యాశాఖా మంత్రి దహనాయకే ప్రధానిగా నూతన మంత్రివర్గం ఏర్పడి, అదిన్నీ ఓడిపోవటంవల్ల జరిగిన కొత్తఎన్నికలలో ఎక్కువ స్థానాలు సంపాదించిన యునైటెడ్ నేషనల్ పార్టీ నవ మంత్రివర్గాన్ని డడ్లీ సేనానాయకే ప్రధానిగా స్థాపించింది. నేపాల్‌లో శ్రీ బిశ్వేశ్వర్ ప్రసాద్ కొయిరాలా నాయకుడుగా తొలిసారిగా ఎన్నుకోబడిన మంత్రివర్గం అధికారానికి వచ్చింది. ఇండోనిషియాలో ప్రెసిడెంట్ సోకర్నో మంత్రివర్గం ఉపదిష్ట ప్రజాస్వామ్య విధానంతో పరిపాలనకు పూనుకుంది. బర్మాలో ఎన్నికలు జరిగి ఊను నాయకత్వాన నూతన ప్రభుత్వం నెలకొన్నది. ఘనా రిపబ్లిక్‌గా రూపొందింది. సింగపూర్ స్వయం ప్రభుత్వం సంపాదించింది.

భారతదేశమూ ఇతర దేశాలతో పాటిగా పెక్కురంగాలలో ముందుకు ఉరకుతున్నది. ద్వితీయ ప్రణాళిక తన లక్ష్యాలు ఏమాత్రమూ చెక్కుచెదరక కొనసాగుతున్నది. పారిశ్రామికాభివృద్ధి మూడు పూవులారు కాయలుగా సాగిపోతున్నది. భిలాయ్, దుర్గాపూర్, రూర్కేలా, ఉక్కు కార్ఖానాలు మొదటి కొలుములను ప్రారంభించాయి. మన పరిశ్రమల ప్రవృద్ధికి, ప్రాజెక్టుల నిర్మాణానికి విదేశాలు అపార [illegible] సహాయపడుతున్నాయి. భారీ పరిశ్రమల నిర్మాణానికి సోవియట్ యూనియన్, రుమేనియా, జెకోస్లోవేకియా వాగ్దానం చేశాయి. కోయనా ప్రాజెక్టు నిర్మాణానికి ప్రపంచ బ్యాంకి రెండున్నర కోట్ల డాలర్లు అప్పు పెట్టింది. జెకోస్లోవేకియా 23 కోట్ల ఋణం ఇవ్వడానికి సమ్మతించింది. మనతోను, ఇతర ప్రాచ్యదేశాలతోను సన్నిహితత్వానికి సోవియట్ యూనియన్ మున్నగు దేశాలు చేయి చాపుతున్నాయి. దీనికి తార్కాణలే క్రుశ్చేవ్, వరోషిలోవ్, ఫిన్‌లెండ్ ప్రధాని మున్నగువారు మన దేశానికి రావడమూ, ఇతర ప్రాచ్యదేశాలలో సంచరించడమూను.

రాజకీయంగా విశాల దేశంలోని పెక్కు వికారాలు పోనాడింది. భాషాప్రయుక్తంగా బొంబాయి, గుజరాత్ రాష్ట్రాలు అవతరించడానికి నిర్ణయం జరిగింది. కేరళంలో శాంతిభద్రతలు రక్షించజాలని కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని ఇండియా రాష్ట్రపతి రద్దుచేసి మరల అసెంబ్లీకి ఎన్నికలు జరిపించగా, కమ్యూనిస్టులు పూర్తిగా ఓడిపోయారు. కాంగ్రెస్ తను అత్యధికబలం సంపాదించినా, ప్రజాస్వామ్య శక్తులను ఏకంచేసేదృష్టితో ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ పట్టం థానుపిళ్ళై ముఖ్యమంత్రిగా నూతన మంత్రివర్గం ఏర్పాటడంలో సహాకరిం

చింది. ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు 65వ అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయారు. బెంగుళూరులో జరిగిన ఈ కాంగ్రెస్ మహాసభ అగ్రరాజ్యాలమధ్య ప్రచ్ఛన్నయుద్ధం కొంత తగ్గుముఖం పట్టినందుకు హర్షం ప్రకటిస్తూ తీర్మానించింది; దేశాభివృద్ధి ప్రణాళికల ఆచరణలో కాంగ్రెస్‌వాదులు ప్రధాన పాత్ర నిర్వహించాలని హెచ్చరించింది.

ఉద్యోగుల జీతభత్యాల విషయంలో కేంద్ర ప్రభుత్వం కడు శ్రద్ధ వహించింది; వేతన నిర్ణాయకసంఘం చేసిన సిఫార్సులలో ముఖ్యమైనవాటిని ఆమోదించింది. దీనివల్ల కేంద్రప్రభుత్వానికి ఏటా అదనంగా 16 కోట్ల రూపాయలు వ్యయమౌతుంది.

భారతప్రభుత్వం రక్షణ విషయంలో స్వయం సమృద్ధం కావడానికి నిశ్చయించింది గనుక, తదనుగుణంగా, ఈసారిబడ్జెటులో రక్షణశాఖకు 272 కోట్ల, 56 లక్షల మొత్తం కేటాయించింది. ఇది నిరుటి వ్యయంకంటె 28 కోట్ల 56 లక్షలు హెచ్చన్నమాట. ఈ దృష్టితోనే రక్షణశాఖామంత్రి శ్రీ కృష్ణమీనన్ ఇచ్‌పూర్ ఆర్డ్‌నన్స్ డిపోలో ఒక ఉక్కుపోత యంత్రానికి ప్రారంభోత్సవం జరిపారు.

బలమైన ప్రతిపక్షం ఉన్నప్పుడే ప్రజాస్వామ్యమైనా మనగలిగేది, మాట నెగ్గించుకో గలిగేది. విమర్శ, ప్రతివిమర్శ, సింహావలోకనం లేకపోతే పరిపాలనలో స్తబ్ధత ముంచుకురావడమూ, ప్రజలలో నైరాశ్యం నెలవుచేసుకోడమూ సహజం. రథం మహాగంభీరంగా, వేగంగా వెళ్లుతున్నప్పుడు పక్కకు తొలగి ప్రమాదాలు కలుగకుండ "సన్నలు" చేస్తున్నట్టు ప్రతిపక్షాల విమర్శలు ప్రజాప్రభుత్వం అప్రమత్తతకు అవసరం. అలాంటి ప్రతిపక్షం మేధావుల నాయకత్వం ఉన్నప్పుడే సాధ్యం. కనుక ఈదృష్టితో శ్రీ రాజగోపాలాచారిగారు 'స్వతంత్రపార్టీ' అనేపేర ప్రతిపక్షం స్థాపించారు. శ్రీ రాజగోపాలాచారి వంటివారే దీనిని స్థాపించడం విశేషం. దేశాభ్యుదయ దృష్టితోనే ఈ పక్షం వ్యవహరిస్తుందని ఆశిస్తున్నాము.

సాంస్కృతికంగా వికారి పెక్కు నియమాలను పటాపంచలు చేసిందని చెప్పాలి. కొన్ని ప్రాంతాల లోని రాజవంశాలవారి అపోహలను ఈ సంవత్సరం దూరం చేసింది. జపాన్ యువరాజు రాజవంశ సంప్రదాయాలను తోసిరాజని, మరొక వంశంలోని కన్యను పెండ్లాడాడు. అలాగే జపాను రాజకుమారి ఒక బ్యాంకు గుమాస్తా పాణిగ్రహించడం, కుమాగాసకస్, అంతఃపుర కాంతల సంప్రదాయానికి ప్రతికూలంగా పాల్పడడం, బ్రిటిష్ రాజకుమారి మార్గరెట్ ఒక సామాన్యుణ్ణి పరిణయం చేసుకోడం, దీనికి నిదర్శనాలు.

ఇండియా, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లకు కాన్పూరులో జరిగిన రెండవ టెస్ట్ పోటీలో ఇండియా జట్టు ఘన విజయం పొందింది. టెస్ట్ పోటీలలో ఆస్ట్రేలియాను ఇండియా ఓడించడం ఇదే మొదటిసారి.

జెనీవాలో జరిగిన ప్రపంచ చలనచిత్ర ప్రదర్శనాలో సత్యజిత్ రాయ్ తీసిన 'పథేర్ పాంచాలి,' 'అపరాజితా' అనే రెండు చిత్రాలు బహూకరించబడ్డాయి.

ఢిల్లీలో జరిగిన ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం పెక్కుదేశాల కార్మిక కర్షకులను, వ్యవసాయ నిపుణులను సన్నిహితం చేసింది. ఈ ప్రదర్శనానికి మన ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవం జరిపారు.

తొలిసారిగా భారతదేశంలో టెలివిజన్ యూనిట్ నెలకొల్పడం, ట్రాంబేలోని పరమాణుశక్తి పరిశోధన కేంద్రం 'అప్సరా' పూర్తికానుండడం కూడ వైజ్ఞానికంగా పెద్ద విషయాలే.

ఆంధ్రప్రదేశ్ వికారిలో వివిధ రంగాలలో తారస్థాయిని అందుకున్నది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు కావడం, ఆయనపిదప ముఖ్యమంత్రి పదవిని శ్రీ సంజీవయ్యగారు అలంకరించడం, ప్రజాస్వామ్య బద్ధంగా అధికార వికేంద్రీకరణ (పంచాయతి సమితుల, జిల్లాపరిషత్తుల

స్థాపన) ఆంధ్రప్రదేశ్ కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింప జేశాయి.

కాని, రాష్ట్రానికి పేరుపెంపులు తెచ్చి, తమ కృషిఫలితాన్ని చూచి ఆనందిస్తున్న పలువురు కురువృద్ధులు పరమపదించడం విషాదకరం. రాజనీతి ధురంధరులైన డాక్టర్ పట్టాభి సీతారామయ్య, శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగార్ల అస్తమయం రాజకీయ రంగంలోను, శ్రీ కురుగంటి సీతారామయ్య, శ్రీ పరవస్తు రామానుజస్వామిగార్ల నిర్యాణం సాహిత్యలోకంలోను, శ్రీ దైతా గోపాలం, శ్రీ డి. వి. సుబ్బారావు, డాక్టర్ గోవిందరాజుల వేంకట సుబ్బారావుగార్ల కాలధర్మం నటబృందానికి, శ్రీ హరినాగభూషణం, ద్వారం నరసింగరావుగార్ల కన్నుమూత సంగీత ప్రపంచానికి తీరని లోటు కలిగించింది.

రాష్ట్రం ఎంత పురోగమిస్తున్నా, పెక్కు సమస్యలింకా అపరిష్కృతంగానే ఉండిపోయాయి. మనకు విడిగా రైల్వేమండలం ఏర్పడవలసిఉంది; ఆహార మండలం నెలకొనవలసిఉంది; భారీ పరిశ్రమలు స్థాపించబడనిదే రాష్ట్రశ్రేయస్సు కుంటుపడుతుంది గనుక భారీ పరిశ్రమలు నెలకొనవలసి ఉంది; గోదావరి నీరును ఇంకా అరికట్టి ఉపయోగించవలసి ఉంది.

భాషారాష్ట్రాలు ఏర్పడినా, ఇరుగు పొరుగు రాష్ట్రాలతో సరిహద్దు వివాదాలింకా తెగనే లేదు. విశాలమైన ఆంధ్రప్రదేశ్ ను అంచులు కొరికి తిందామనే ధోరణే పరిసర రాష్ట్రాలవారిలో ఉన్నట్లు తోస్తున్నది. ఇది శార్వరిలో పరిష్కారమై సరిహద్దు ప్రజలకు, రాష్ట్రప్రజలకూ కూడా మనశ్శాంతి చేకూర్చ గలదని ఆశించవచ్చు.

ఈ విధంగానే అంతర్జాతీయ సమస్యలూ ఎన్నో మిగిలిపోయాయి. జాతి విద్వేషం అణుమాత్రమూ అణగారలేదు. బ్రిటిష్ ప్రధాని దక్షిణాఫ్రికా పార్లమెంటులో జాతివిద్వేష విధానాన్ని తీవ్రంగా ఖండించినా, అమెరికన్ న్యాయస్థానాలు ఎన్ని తీర్పులు చేసినా, శ్వేతజాతులలో ఇది నెలవుచేసుకుంటున్నదే కాని, తొలగిపోవడంలేదు ఇటీవలనే జోహాన్స్‌బర్గ్‌లో శ్వేతజాతుల అహంకారానికి పలువురు ఆఫ్రికనులు గురిఅయి దుర్మరణం చెందారు. ఒకవైపు ఇజ్రాయల్, మరొక వైపు అడినోవర్ ప్రపంచాన్నే లెక్కచేయడంలేదు.

ఈ సమస్యలు శార్వరిలో సర్వాంగసమంగా పరిష్కృతమై పోగలవని, శార్వరి శర్వాణివలె, శారద శర్వరివలె అనుచితాన్ని, అనాగతాన్ని అణగంట జేసి, ధర్మజ్యోతులు వెలుగొంద జేయగలదని ఆశిస్తున్నాము.

వచ్చె శార్వరి సంపద తెచ్చె మనకు!

శ్రీ దామోదరం సంజీవయ్య
(ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి)

శాంకరీదేవి మనమీద చల్లనైన
దృష్టి ప్రసరించి ఎల్లర కష్టములను
బాపి బ్రోవుత! మంచు నీ ప్రణతు లిడుదు;
తల్లిపిల్లల బ్రోవంగ తరలి వచ్చె.

నీ కంతకు నీచెంత నిలచియుండ
నిఖిలలోకాల బ్రోచెడు నీదు శక్తి
అనుమతించె గదమ్మ ఓ! తెను రాణి
తరలి రావమ్మ హృదయమ్ము తనివి తీర.

వచ్చె శార్వరి సంపద తెచ్చె మనకు
తెలుగు ప్రజలకు క్రొంగ్రొత్త వెలుగు నిచ్చె
కలసి కృషిసల్పు సఖ్యమార్గమ్ము చూపె
తెలుగు వెలుగులు లోకాన వెలయునటుల.

అరుణపల్లవముల మెక్కి హాయి మీర
శుకపికావళులు మంజుల శ్రుతుల తోడ
'కుహూ కుహూ' యంచు తెలుగుల కోరికలను
గాన మొనరించె మోహనగళము లెత్తి.

కవులు పండితుల్ గాయకుల్ కలసి పాడి
తెలుగుదేశపు కీర్తిని తెలియజేయ
కష్టజీవులు కర్షకుల్ కలసి మెలసి
పాడిపంటల నభివృద్ధిపరుప మనకు
కొరత లేకుండ గడుపును క్రొత్తయేడు.

వికారి సంవత్సరంలో సాహిత్య వికాసం

శ్రీ సాళ్వ కృష్ణమూర్తి

ఏ నాటికి ఆనాడు — వచ్చిన సాహిత్యాన్ని పచ్చిమీదనే కొలిచి అంచనా చేసుకోవడం ఒక విధంగా కలభింక క్రియ అనదగినదే అని చెప్పాలి. అయినా అదొక ఆనందం మరి!

జరిగిన సంవత్సరం ఈ జరిగినట్లుగా కొత్త ఉద్యమాల్లో సాగి ఉన్నట్లయితే ఈ వ్యాసంలో 'జాజెట్రీ' (Jazzetry) ని గురించి, 'కోపనోద్యమా'న్ని గురించి విపులంగా ప్రస్తావించి ఉండేది. 'కోపనోద్యమం' మాత్రం కొంచెం పాతది. జాజెట్రీ సరికొత్త సాహిత్యమార్గం! మరేం లేదు Jazz + Poetry = Jazzetry అంతే! అంటే పాశ్చాత్య దేశాల్లో ఒక రెండు దశాబ్దాలుగా సైద్ధాంతిక ముద్ర పొందలేని కారణాన ఆ అనిపించుకొన్న 'జాజ్' సంగీతానికి అనుగుణమైన కవితారచన జాజెట్రీ. దాన్ని గురించి పాశ్చాత్యులింకా సోదాహరణంగా వ్రాస్తూనే ఉన్నారు. 'కోపనోద్యమం' ఆరంభించిన యువకులు మొదట ఆ మార్గంలో ప్రయాణిస్తున్నారు. ఇంతకూ ఏమిటీ కోపనోద్యమం? సంఘంలో జీవితంలో ఉన్న సాంప్రదాయికమైన 'విలువలు' జారిపోయి క్రొత్త వాటిని నిర్మించుకోలేక, లోకం, సంఘం, నాగరికత, నీతి నియమం— అన్నిటిని ఏవగించుకుంటూ ఈ అన్నింటి మీద తిరుగుబాటు చేస్తున్నారు. కాని ఈ తిరుగుబాటు చేసేవారు ఏమీ తెలియని వాళ్ళనుకోవడానికి వీల్లేదు. వీరంతా మేధావులు — వీరంగా కూడా మేధావులే Angry Young Men, Beats మొదలైన పేర్లతో వ్యవహరించబడేవారు ఇక్కడి వారయితేనంటె స్పష్టంగా ప్రతిభావంతులు. అది వీరిలో వచ్చిన చిక్కు. అది ఆ ఉద్యమానికి మూలహేతువు. దానికి అనువైన పరిస్థితులు కల్పించింది ఆధునిక విజ్ఞానశాస్త్రపు శక్తి. పోయిన సంవత్సరం సి. పి. స్నో వ్రాసిన 'విడిపోతున్న రెండు సంస్కృతులు' అనే వ్యాసం మేధావుల్లో సంచలనాన్ని కలిగించింది. జీవితానికి కళకూ సమన్వయ కృషి కావాలి. విజ్ఞానశాస్త్రానిది విశ్లేషణమార్గం. ఈ నాటికి విజ్ఞానశాస్త్రమంతా ఏకమైపోతూ వస్తుంది. కళలనూ జీవితాన్ని ప్రత్యక్షంగా చేస్తున్నాయి; విస్తున్నది. ఫలితంగా రెండు కళల ప్రవృత్తులు వాటి మధ్య అగాధం ఏర్పడింది.

ఈ పాశ్చాత్య దేశాలలో ఉన్నంతగా కాకపోయినా అంతో ఇంతో మన దేశంలోనూ లేకపోలేదు. దాన్ని గురించి ముందు ముందు కొంత చూద్దాము. ప్రపంచంలోని కళల పరిస్థితి అన్ని దేశాల్లోనూ ఒకేవిధంగా ఉండబట్టే ఈ సామ్యాన్ని పోల్చుకోడానికి వీలవుతున్నది. తెలుగు సాహిత్యంలో పోయిన సంవత్సరం వచ్చినవంటి ఎటువంటిదో, దాని తీరు తెన్నులు రుచి రాచులు ఎటువంటివో పరిశీలిద్దాం.

ఈ సంవత్సర కాలంలో వచ్చిన తెలుగు సాహిత్యాన్ని చూచినంత వరకు, తోచినంతవరకు మనకు వినిపించి కట్టెముకొని చూస్తే వాటు కల్పించిన ముఖ్యాలతులగా లేవి. సాహిత్యరంగం కొన్ని దశాబ్దులుగా ఉద్యమాలతో ఉగ్గుయలాడింది. ఆ ఉగ్గయలాటలో చెప్పిన ఆలోచనలూ ఉగ్గయలాటగానే ఉండిపోయాయి. అటు తర్వాత కొన్నాళ్లు ఒక విధమైన స్తబ్ధత ఏర్పడింది. తర్వాత క్రమంగా ఆ స్తబ్ధత, జడత్వం విచ్చిపోతున్నది. అన్ని శాఖల్లోనూ మనమున్న ఆలోచనాధోరణి మారుతున్నవి ఉద్యమాలతో ఒక్కటైన సాహిత్యపు ధ్యానం స్థిమితత్వాన్ని తెచ్చుకుంటున్నది. పండితగ్రంథ ఉంటే కొనియాడుతున్నట్లుగా ఉన్నది సంవత్సరం. కవిత్వం, నవలలు, కథలు నాటకాలు — అన్ని సాహిత్య శాఖలలోను వచ్చిన వాటిలో దేని తర్వాత క్రమంగా ఆయా శాఖలను గురించి చూచుకుంటూ పోదాం.

ముందుగా కావ్యాల సంగతి: ప్రాచీనమైన, సాంప్రదాయికమైన భావంతో కవితామార్గంగా స్వచ్ఛందంగా, జడదిగా అన్యాపదేశంగా వ్రాయబడి ఉన్నది. ప్రాచీనులు మనకు ఇచ్చిన శాశ్వత సంపద అది. కొద్దికాలం క్రిందట వాల్మీకి రామాయణం, పోయిన సంవత్సరం శ్రీమద్భాగవతం, మహాభారతం మూల గ్రంథాలతో అనువాదం క్రొత్త తరాలకు అందించుకొంటూ సర్వాంగ సుందరంగా అవతరించాయి; ఇంకా సాగి ఉన్నాయి. క్రొత్త దారి కోరేవారి మనస్సుకు కూడా కొలవలేని అనుగుణం ప్రాచీన కావ్యాల అంత అక్కర ఈ కాలంలో వీళ్ళ మేముంది గనుక! ఇక సాంప్రదాయికమైన మార్గంలోనే క్రొత్తగా వచ్చిన స్వతంత్ర కావ్యాలలో మొట్టమొదట చెప్పుకోవలసింది కీ. శే. కొడవలూరు రామచంద్ర రాజకవి వ్రాసిన 'మహాశివోదయం'. నాయక ప్రతినాయకులను తీర్చడంలో కావ్యం శివాసురయుద్ధం వంటి దర్శనం కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు ఒకచోట. ఈ దృష్టితో 'మహాశివోదయం' విశ్వనాథ శ్రీమద్రామాయణ కల్పవృక్షానికి సమకాలీనంగా వచ్చిన మహాకావ్యం. స్కాందపురాణంలోని శివరహస్యఖండం ఆధారంగా వ్రాసిన కావ్యమిది. తెలుగులో ముదిగొండ బ్రహ్మయ్యలింగారి వ్రాసిన 'శివరహస్య ఖండత్రిశతి ప్రకాశిని' అనే వచన గ్రంథాన్ని ముఖ్యంగా అనుసరించి వ్రాశారు కవి. తాత్త్విక విషయాలను కథారూపంగా ప్రపంచించడం పురాణమైనపంథా. కార్తికేయుని పుట్టి నిపాత కథ) కూడ తారకాసురుని వధించడం, శ్రీవల్లీ కల్యాణం కోరకం ఇందులో కథ. ఆచార్యోల్ల అన్నిరసాలు పోషిస్తూ వస్తుప్రాధాన్యమైన తన్ని అంగిటిబంటిగా చేసే కావ్యం. అయినా అతి హృద్యమైన సంయమం, శబ్దాలంకార పాండిత్యం, చిత్రబంధ కవిత్వ సర్వశక్తి — అన్నిటికంటె ఎక్కువగా ప్రసన్నత ఈ కావ్యానికి

శోధిలూర్చ్వ విరచాలు. తరువాత చెప్పవలసింది కవిసమ్రాట్టుల శ్రీగిరిశతకం—ఈ సంవత్సరం 'భారతి'లో ప్రచురితమైంది. అలంకార భాషాప్రాగల్భ్యాలు ఇందులో మెట్టు. ఆయన చిత్తశుద్ధి ఈ శతకానికి అలంకారం. భక్తిధారాంగంతో తనలోని పంచకోశాలు చించి తెలుగుమాటల్లో శివుని ముందుపోశాడు. ఆయన నిరహంకారిత ఈ కావ్యం చదివినవారి నందరినీ నిరహంకారులుగా చేస్తుందంటే ఇది సర్వజనీనమైన రచన అన్నమాట. ఏ పద్యాన్ని చూచినా చాలును గనుక ప్రత్యేకంగా ఒకపద్యాన్ని ఉదాహరించి అపచారం చెయ్యను. తరువాతిది మోటూరి వేంకటరావుగారి 'చకోరసందేశం'. మేఘసందేశ కావ్యాన్ని 'తూటాత్రిప్పికొట్టుట' గా వ్రాసిన దక్షిణి కావ్య మిది. ప్రతిపద్యతీవ పరివ్యాప్తంగా అలముకొన్న స్త్రీప్రకృతిలోని ప్రతీక సౌకుమార్యం నిజంగా చదివి అనుభవింపదగింది. మేఘసందేశమన్నాను గనుక రాయప్రోలువారి అనువాదం 'దూతమేఘం' సున్నం వీరరాజకవి వ్రాసిన 'యక్షప్రవాసం' అనే కావ్యాలనుగూడ పేర్కొనాలి. 'యక్షప్రవాసం'లో యక్షుడు సందేశ మంపడు. తన ప్రియావిరహాన్ని భరించి ఖేదంలో వెళ్ళబోసుకుంటాడు. మరి బూర్గులవారి పండిన భాషాపాండిత్యం చాటే 'పండితరాజ పంచామృతం' (అనువాదం), ధుండిరాజకవి వ్రాసిన అభినవ కాదంబరికి పేరం వెంకటసుబ్బశాస్త్రిగారు చేసిన తొలి తెలుగనువాదం 'అభినవాంధ్ర కాదంబరి' శ్రీ శ్రీ కోమాండూరు కృష్ణమాచార్యులవారి 'కృష్ణలీలా విలాసము' ప్రాచీన మార్గానికి చెందిన మరికొన్ని కావ్యాలు. గటె లక్ష్మీనరసింహంగారి 'గాథాసప్తశతి' అనువాదాన్ని కూడా ఈ పట్టున స్మరించాలి.

'ప్రాతకొత్తల మేలుకలయిక'గా వ్రాసినవారిలో సి. నారాయణరెడ్డి ఒకరు. ఆయన వ్రాసిన 'విశ్వనాథ నాయకుడు' చిన్న కావ్యమైనా గుణమైన కావ్యం. రవీంద్రుని 'గీతాంజలి'కి చలంగారు చేసిన భావవ్యక్తిపూర్వకంగల అనువాదం, తూస్తుమిలో ఉంటూ తెలుగులో మువ్వలొల్కగ కీర్తనలు వ్రాసిన కేశవపల్లి సీతారామయ్యగారి 'శాంతిధేను గానామృతం' విలక్షణమైన చేర్పులు.

నవ్యకవితామార్గానికి వస్తే మనకు రెండురకాల కవులు కనిపిస్తారు—కాల్పనిక కవితామార్గ వ్యామోహంలోబడి ఖండికలు వ్రాసినవారు, అభ్యుదయ కవులు. నవీనుల్లో ఈసంవత్సరం పేరుగన్న పెద్దవారెవరూ గొంతు విప్పినట్లు కానరాదు. అభ్యుదయ కవుల రచనలు కూడా తిరుగుబాటు తత్వాన్ని విడిచిపెట్టి సాత్త్వికదృష్టికి, భావప్రమితంగా వ్రాయాలనడానికి మళ్ళినాయంటే ఖండికా రచయితల అంకితం ఏ ఎక్కువగా శృంగారానికి తత్త్వాభిముఖతకు తిరగటంలో విశేషం లేదు. ఈయేడు వచ్చిన కవితాసంపుటాల్లో సికింద్రాబాదునుండి నవ్యసాహితీసమితివారు ప్రచురించిన "నవ్యసాహితి" ఒకటి. కాని అదేమంత చెప్పుకోదగినస్థాయిలో లేదు. విడిగా ప్రచురింపబడిన నవ్యకావ్యాల్లో నారాయణరెడ్డిగారి "జలపాతం", వి.వి. రమణారెడ్డిగారి "అంగారవల్లరి", మాగంటి రంగారావుగారి "శిశిరం", "మేల్కొన్న ఆకాశం", కుందుర్తి వ్రాసిన "యుగే యుగే" అనేవి పరిశీలింపదగినవి.

నాట్య సంగీతాలకు కవిత్వాన్ని మళ్ళా జోడించే ప్రయత్నం పాశ్చాత్యదేశాల్లో జరుగుతున్నదని "జాజ్ పొయిట్రీ"ని గురించిన వార్తల వల్ల తెలుస్తున్నది. అలనాటి "లిరిక్కు"లు 'లైర్'ను విడిచిపెట్టి దూరమైపోయినాయి కదా! సంగీతానికి కవిత్వాన్ని జోడించిన రోజులవి. నాట్యానికి కవిత్వాన్ని జోడించదలుచుకున్న రోజులివి. "సంవాదినో మేధావినాం బుద్ధయః" అంటారుగదా. తెలుగు కవిత్వంలోనూ ఈ ఛాయ కనబడుతుంది—నారాయణరెడ్డిగారి "వెన్నెలవాడ" లోని రచనలు నృత్యనాటికలుగా ప్రదర్శింపబడినవి. దేశంలో వచ్చిన మార్పువల్ల నాట్యసంగీతాలపట్ల ఆదరాభిమానాలు పెరుగుతున్నవి దానికనుగుణమైన రచనలివి. కాని ఈ దేశంలో నాట్యం సమాహారకళగా, అన్నికళలూ అంశంగా నిలిచిందే—పాడడానికి కృతులు, అభినయానికి పదాలు, జావళీలు వ్రాశారు. ఇదేమీ క్రొత్త కాదనవచ్చు. నిజమే. తాత్కాలికంగా ఒక భావానికి వచ్చిన ప్రాధాన్యమే ఇది. ఈ వృష్టి ఆధునికుల కవితా వ్యాసంగంలోనూ కనబడుతుంది.

ఈ యేడు వచ్చిన కొన్ని ఖండకావ్యాలు, ఆ కవిత్వంలోని పోకడలు ఎట్లావున్నాయో చూద్దాం. పైన చెప్పిన నవ్యకవుల గ్రంథాల్లోనూ ఈ చెప్పబోయే ఖండికల్లోనూ ప్రధానంగా కన్పించేది 'భావచిత్రణ' (Imagery) మీది మోజు. ముఖ్యంగా చెప్పాలంటే ఎక్కువగా, సమర్థంగా అలంకారాల బదులు కవులీ 'భావచిత్రణ' చేస్తున్నారు. సౌందర్యసృష్టి దీనికి చోదకశక్తి. కాని ఈ భావచిత్రణ అనవసరంగా ఉండిపోవడం జరుగుతున్నది. కవిత్వంమీద ఆధునిక చిత్రలేఖన ప్రభావం కూడా కనబడుతున్నది. కోపనోద్యమాంకురచ్ఛాయలు కూడా ఉన్నవి. ఈ నాలుగు విమర్శల జ్ఞాపకంతో ఖండకారచనలను చూస్తే నా మట్టుకు నాకు పోయిన సంవత్సరం వచ్చిన—అంటే పత్రికల్లో ప్రచురితమైన—వాటిలో మొదట జ్ఞాపకం వచ్చేది 'సుప్రసన్న' వ్రాసిన 'పాహాప్రసూనాస్త్రము'. పాఠకులు, వెన్నెలలోపకులు వ్రాసిన చంపకమాలికాలైన రచనలెన్నైనా వచ్చి ఉండవచ్చు. వానిని పరామర్శింప నక్కరలేదు—'పాహాప్రసూనాస్త్రము' మాత్రము మేలుజాతి రచన. కావ్యవస్తువు ప్రాశస్త్యం—వసంతఋతువులో మన్మథభావ విజృంభణము. సమర్థుడైన కవి ప్రాణి మనఃలోకమును ప్రవేశించి క్రమించి మన్మథభావం ఎట్లు ఉల్బణమగునో చక్కగా చిత్రించినాడు. ప్రాణుల ప్రవృత్తి విధుల నభివర్ణించడమే కవిత్వం గదా. మన్మథావిష్టమైన మనసుకు వసంతర్తు దర్శనానికి తెగని లంకె. అది సంగీతము పాడిస్తుంది, ఇంచుక ఉన్మాదపదవృత్తమైన ఉల్బణాతిశయిత చూపిస్తుంది. ఈ క్రింది పద్యంలో కవి జెబుకొన్న ఆ భావాన్ని ఎలా పట్టినాడో చూడండి:

"వలై మన్మథు లాక్రమించిన దిశల్ వీణాస్వనత్కృముల తో
దోలారణ్యము కూర్పుతో దిశల దింతుల్ గున్నమావిళ్ళు గా
వాలో మన్మథ మన్మథమ్ములు చలన్మాద్యంబుదార్ద్రింబులై
మాలారమ్యములైన లోపాల మృదూన్మాదక్రియా హేతువుల్.

పుష్పమ్ము తో పడిల్లు, కవిసంతవి పాంథులపోవు యామినీ
ద్విప్పారసిక వాహములు, ప్రియ ఎలుంగని పోగకమ్ములన్
అన్నులవోని కోరికల అంతరమందు జ్వలించు కామ సం
పన్నులు ముద్వియోగదుఃఖ లత్కృతము లబ్బిర వెన్నివందలో."

ఈ రెండవ పద్యంలోని, కన్నెల. పాంథులు పోవు, ప్రియ ఎలుంగని, సిమవినులాను కోరికలు, విరహానుభవ తృప్తి—మనస్సంబంధులుగా చూచుకుంటే కవి చేష్ట ఎంతటిదో తెలుస్తుంది. ఈ మృదూన్మాదానికి కారణం వసంతసర్వస్వం. ఆ దానికి సాధనమైనది కంఠం—ఆధునిక చిత్రకారులు చెరశేసి కంఠం ఒకటిగాని రెండుగాని చిత్రించి భావానికి వ్యాప్తి రూపొందించినట్లే ఈయన ఒట్టి కండ్లనుకూర్చి ఉల్లేఖించాను చూడండి:

"ఎదలో కామము కొల్పుకో దగినదా? ఈ కత్తులా కన్నులన్
కుదురన్ చక్రములట్లు వలులను చిందుల త్రొక్కు నేత్రంబులన్
మదసంప్రసన్నయానంబులున్, భువన సామ్రాజ్యత్వ దర్పోద్ధతుల్
ఉదిత వ్యక్తము లంబుముల్ నవగర్వాన్వయముల్ పెంపగా."

నాగమ్మకు వనినుంచి చదివి ఆనందించాను. అట్లే బాలగంగాధర తిలక్ వ్రాసిన 'కఠోపనిషత్' భావచిత్రణలో సొగసైన రచన.

'కూలిన గోపురాలు, కూలిన యింటిపైకప్పు, బ్రతుకు దారిలో వ్రాలిన ముసల్మనుగా ఒక కావ్యము మీద అక్షరములు చిత్రిస్తున్న నియమాన?—అంటూ పదాలతో బొమ్మలు గీయడం లోకాన్ని అడివిగా, మనుష్యులని మృగాలుగా స్ఫురింపజేసే ఈ వాక్యాలు చూడండి:

'నీలపు కొండ చిలువలు పాకుతూ కుంచెల్లో మ్రింగి సంఘపు మ్రగిచెట్లను మెట్టుకొని మత్తుగా నిద్రబోయే సమయాన,

'నవనారణ్యంలోని పెద్దపులులు జరిమాంచాలు, నగరాంకితమైన సువర్ణపత్రాలు ధరించి పేటిలో సభావేదిమీద కథాకళీ నృత్యం చేస్తున్న కాలాన.

'సాయంవిహారార్థ మరిగే దక్కని చుక్కల మినుకు మినుకు మనే వెలుగుల్లో చలికాచుకునే పసిచుపాళ్ళ చప్పట్ల తప్పెట్లు మ్రోగే సుముహూర్తాన,

'అతగాడు ఒక్కడూ ఉక్కిరిబిక్కిరి గదిలో జారిలేచిన తన ముఖాన్ని కన్నీళ్లతో టాయిలెట్ చేసుకుంటున్నాడు.'

ఇట్లాంటి రచన—అంటే భావచిత్రణ—పింగళి గణపతిశాస్త్రిగారుకూడా ఊహాపోహపటువుగా చేశారు 'కలలో పిలుపు' అనే ఖండికలో.

'మాఘవా తెరచాప కెరటాల తీరాన
సాగినది సంధ్యాప్రవాళ నౌక.
జలధిలో జలతారు వలలోన మీనమై
మిలమిలల మెరసినది నెలవంక.
తెలిమంచు తెరల కావల తరళహాసినిమై
వెలిగె ధ్రువతారకా దీపకళిక.
ఎలుగెత్తి ఎవరో అగపడని తీరమున నిలిచి
పిలిచిరో కలిగించె నా కోర్కె.'

ఏదో కొంచెం 'మిస్టిక్'గా ఉందిగదూ! అవును. అగోచరాభిముఖమైన మనసులు ఈశ్వరాభిముఖం గాకుండా ఎట్లా ఉంటాయి? 'నాగపరిమళం'లో నారాయణరెడ్డి స్పష్టంగా వేదాంతంలో పడి

'ఇంకా కవియింగానే
ఈ పంచేంద్రియా లంపిన
మహోద్యానపు ఝంకార
మ్ములు వివిధ వికారమ్ముల
కన్నులెరుగని కవిన్మరిక
కాంతుల కింకిణ్యమ్ముల
చిర్లాడగ మనసులోని
చిరవాసనలాయె నెట్లు!!

అంటున్నారు. మరి మామూలుగా వ్రాసినప్పుడు గద్యంగా ప్రాబంధికమైన భావాలను భావచిత్రణలో జొనిపి వైలక్షణ్యం సాధిస్తున్నాడు యువ.

'మాట్లాడే స్మృతులు' అనే ఖండికలో—
'నా స్మృతులు నాల్కలిల్లి తొడుక్కొని
నడిరేయి యేపిటో పలుకుతున్నాయి.
గతమనే ముసలిగోవును కట్టేసి
నిద్రగా అనుభవాల్ని పిదుకుతున్నాయి.
బిస్కాల దమ్ము ఒంట బట్టించుకొని
పన్నిటి కుల్యల్లో జలకాలాడుకొని
కమ్మకస్తూరి గిన్నామం దిద్దుకొని
కలువ పువ్వుల్ని మెయినిండా అద్దుకొని
తెమ్మెర పల్లకీపై షికార్లు తిరిగిన దినాలు
గమ్మత్తుగా, మత్తుగా కరగినక్షణాలు
కనిపిస్తున్నాయి పాతచుట్టాల్లాగా
తునిగిపోయిన కలలోని చిత్రాల్లాగా.'

ఇవి ఆహ్లాదంతో పాటు జాలికూడా కలిగించే స్మృతులు. రెండో రకం స్మృతు లెట్లున్నాయో చూడండి:

'ఖైదీల దుప్పట్లు కప్పుకొని ఇరుగ్గదిలో
చావుకు జీవంపోసే మొనగాళ్ళు
ఆకలి కుంపట్లు పెట్టుకొని ఆకాశం వేపు
చూపుల్ని ముడుపుకట్టిన మునిగాళ్ళు
పచ్చిగడ్డి అనుకొని గోతిలోపడ్డ పసిలేళ్ళు
చిమ్మ కౌగిట్లో బిచ్చగా పడుకొన్న ఊళ్ళు
అబ్బా, ఎంతటి చేదు జ్ఞాపకా లివ్వి
అరుస్తున్నాయి పొగగొట్టాల్లా వికవికనవ్వి.'

ఈ యువ ఇన్నిరకాల కవిత్వాలు కలపడంకంటే ఏదో ఒక మార్గానికి కట్టుబడి నిలిస్తే నావంటివారు సంతోషించగలరు, అయినా మరి కొంత సాధించనూ గలడు.

'పాపాత్మ మాన్మథం' కంటే మరింత సాంప్రదాయిక మార్గంలో రచించిన 'వాంఛానుమితి'లో 'సంపత్కుమార' ఛందాని వాక్చిత్రం కట్టాడు. అంటే అలంకారం వేశాడన్నమాట. వస్తుద్రువును వర్ణిస్తున్నాడు కవి. మన్మథ ప్రసక్తి వచ్చింది.

'ధనువై పాదయునోక్ష దృకము వియత్సాగమ్ము చిక్కారి గ
కృసి రెక్కల్ వివలించుచున్ జను బలాత్కారతా వారిదై



పారాణి

శ్రీ [illegible]

తన జల్లల్ విశిఖమ్ములైన మానసస్వామీ! ఇదో గుండె వి
చ్చిన ఈ బాపబరితి వాంఛలను విచ్చింతున్ త్వద్ధ్యమ్ముగన్.'

ఈ పద్యం చదువుతోంటే నాకు భాస్కర రామాయణంలో అసర్వశ్య సాధ్యంగా వ్రాసిపెట్టిన వర్షర్తు వర్ణన—ఆ ఋతుకాల్యాన్ని శోభను ఒక్క నాలుగు చరణాల్లో అదిమిపెట్టిన రచన జ్ఞాపకం వస్తున్నది:

'ధృతశక్రకోదండ, మింద్రగోపము, సమార్ద్రీభూత భూభాగ, మూ
ర్జిత వాఃపూర్ణ సరస్తటాక తటినీ శ్రేణిక, మానంద న
ర్తిత కేకి ప్రకరం, బలక్షిత దిశాదిత్యంబు...'

ఇత్యాదిగా సాగుతుం దాపద్యం. ఇంతకంటే ఇంప్రెషనిస్ట్ కవిత్వం ఉంటుందా? ఏమో మరి! అట్లే 'యమునదంబము, కృష్ణభూమధిల, వర్షాతునర్మమవ్యంబు' అనేది ప్రావృట్శ్రీ సర్వసృష్టిని శ్యామాయితంగా వర్ణించే గొప్ప పద్యం—ప్రకృతానికి వస్తాను.

ఇంక అలంకారాల గొడవకు కూడా అంటేపోకుండా భావాన్ని 'స్ప్రింగ్'గా తయారుచేసి దాన్ని అదిమిపట్టి చిక్కగా పరిశీలించగా పద్యం చదివినపిదప పాఠకుడు పైకెగిరిపోయేటట్టుగా వ్రాసేవారిలో మల్లంపల్లి శరభయ్యగారు ఒకరు కాదు, నాకు తెలిసినంతవరకు, ఒక్కరే. ఆయన పండితుడు, మనస్వి. మనస్సెప్పుడూ మననశీలమూ, భావాత్మమూ. ఎప్పుడోగాని చేసిన రచన బైటపెట్టడు, మునుపొకసారి 'సుపద్మిక' అనే ఖండిక వ్రాశారు. అది ఇతరభాషల్లోకి అనువదింపదగినరచన. ఈ సంవత్సరం ఆయన వ్రాసిన 'పితృతిథి' అనే చిన్న ఖండిక 'జయంతి'లో ప్రచురితమైంది. కేవలం ఆయనకే సంబంధించిన విషయమైనా సర్వజనీనత, భావచిక్కదనం అందులో ఉన్నాయి. పితృతిథినాడు అమావాస్య 'పితృభుక్త' భాజనాలు సముద్రంలో కలపబోయి చీకటిలో సముద్రాన్ని చూచినప్పటి అనుభవం చెప్తాడింగులా. చిన్నతనంలో అక్షరాలు దిద్దుకునే వయసులో అది మానివేసి తల్లిని సముద్రమెంత పెద్ద దేమిటో చెప్పమనేవాడట. ఆ జ్ఞాపక మారంభింగా ఖండిక ఈ రెండు పద్యాల్తో ముగుస్తుంది:

'కలిత పావనపథమై ప్రగాఢమోహ
వివశమై తండ్రీ! మీ పవ్యవీక్షణమ్ము
తప్పి దినములు నా జీవితమ్మునందు
తొలగి యొకనాడు మిము పిలంచినది లేదు.

నేడమావాస్య మున్నీటి నీట గలుప
వచ్చినాను పితృభుక్త భాజనముల
కలిత నభః కటాహాంధకార విలయ
జలధి మీకోప మరపి విహ్వలంపనైతి.'

ఇంతగా అంతర్ముఖులైన కవు లీదినంలో. ఈ కేళంలోకి ఏ ఉద్యమమూ అంత త్వరగా రాలేదు, వచ్చినా పోదుకోలేదు, పోదుకున్నా పెరూనలేదు. ఏది వచ్చినా సందలించడం నువ పాడువ్యభావంలోనే ఉంది. ఏదివచ్చినా 'ఘర్మారణ్యం గజబృంద గజః స్యందనాలోకభీతః' అన్నప్పట్టి ఎంగలితస్థితి ఏర్పడుతుంది. కొత్తనిరోధ్యమం వచ్చినప్పటి స్థితి ఎట్లా ఉండినదంటే మహార్షి వర్ణించిన ఈ ఋతుకథ చెప్పితంగా ఉండినది.

'జలధర రవం శ్రుత్వా శ్రుత్వా మయూరేభచక్రవర్తినో
విలిఖతి మహీం శృంగాగ్రేపి ద్విపః ప్రతిబద్ధ్యత,
స్వదయతి కృషో గోష్టాద్గోష్ఠం ప్రయాతి చనిర్భయో
వృషభ లలితం చిత్రం వృత్తం కరోతి చ శాద్వలే.'

మరి శ్రీశ్రీ మొదలైనవారితో మరొక కవితోద్యమం వచ్చి దానికి 'ఛాలెంజ్'గా నిలిచింది. అదికూడా ఎట్లున్నదంటే— మహార్షి మాటల్లోనే చెప్తాను:

'విమ గర్జోద్రిమ స్తకతటే కలాః పరిర్భతః
క్రీడతి వృక్షకుల్యాగమాకే కుసుమవిరవతే,
మేఘాగమం నిశమ్య ముదితః పవనజనవమః
కుంజర వంశపత్రపతితం ప్రవరపి కుయతే'—

అన్నట్లుగా ఉంది. ఇట్లుండిచెల్లుబడిచెల్లే ఓకపాసవైచే సిరికివచ్చింది.
'విపాఠహ్నుత నిష్పవరుల్గరతః తూబః స్థలభావ విలంబకతిః,
శ్రుత్వాఘనగర్జిత ముద్రితతే, వృకశాక ప్రతిరాటరుణి ద్విరదః.'

మరి ఈనాడు నవకూలోపనోద్యమంలాంటిది వచ్చే అవకాశం ఉన్నదా అంటే ఉందీ అనవచ్చు. మరి లేకనూ పోవచ్చు. కాని ఒకటి మాత్రం నిజం. కొందరి వర్గంలో చాలా అసంతృప్తి ఉంది. దాన్ని పోరీగ శివశర్మగారు 'అపరోక్షధర్మ' మనే ఖండికలో ఇట్లా వెలిబుచ్చినారు.

'ఇది నేరమా? కావు, ఎవరికే నోకరికి
హానిపత్రము చేయ బ్రతుకు గాదు
ఇదియు గ సిమ్మయా? ఇదియును బుద్ధియా?
అది గాళ్ళకు అమృతమైన సున్న
ఇది శరీరమ్ము కానే కాదు. కొన్నా సం
సారము నీకు పంజరపు సేవ
ఇదియును జీవితం బెంతయు గాదు. నిం
తయుదు ఊటకోరకై త్రమ్మునది.

ఇందులో సేవటన్న సుఖంబు కలదు?
కందు ఒక్కటి పరమ దుఃఖమ్ము మాత్ర
మదియు సుఖమానో దుఃఖమే యానో నాకు
తేర్చి చెప్పగలాని ప్రార్థింతు సతము'

పరిస్థితి ఇంత తప్పిపోవడం. విరక్తి, వైరాగ్యం, ఇదీసుఖమా దుఃఖమా ఎవరైనా తెలియచెప్పమనడం — ఇంతకంటే కొపనోద్యమానికేం కావాలని.

'కత్తిసోపనిషత్'లో శాలగంగాధర తిలక్ వ్రాసినదాంట్లో కూడా 'ఆతగాడు పరీక్ష నాళికలో ఎంచిన నాగరికత గుండె పరీక్షించి కొంచెం కొంచెం తెవరిస్తూనే తినుపుగున్నాడు.'

'కష్టాల బాధల భయాల పర్వతశిఖరాలపైన నిలచిన కాంతి నీహారాల ఆకాశమార్గాల ప్రతిఫలింప ఏడురంగుల ఇంద్రధనుస్సు లెక్క లెక్కపెట్టి కోటకోలది జనులు ఎంపయాపుల పండుగలు చేసుకొనే సమయాన—'

'నాలుగురోడ్ల కూడలిలో నిలబడి సౌఖ్య నగరానికి దారి తెలియక సైన్‌పోస్టుమీద మిథ్యాలిపి డిసైఫర్ చెయ్యలేక దిగిరిపుల

జిజ్ఞాసువుల యూథాలు విలవిలా తోడున్న సమయాన—అరగారు ఒక్కరూ ఆపిలేరాని గదిలో ఉరిపోసుకుని చనిపోయారు.'

ఈ పొందికైన వాక్యాలు ఆ అంకురాలనే సూచిస్తాయి—ఇది మామూలు కవిత్వంలోని ఆవేశం కాదు. ఆవేశం లేకపోవడమే ఆలోచింపదగిన విషయం. కాని మన సాధుస్వభావంలోని మరో లక్షణం బహుశః దీన్ని అణిచిపెట్టవచ్చు. ఏదైనా ఒక విషయాన్ని గురించి పొంగుగా ఒక భావం వచ్చినప్పుడు, దాన్ని ఒక సిద్ధాంతంగా చేసివేసుకొని ఊరుకోవడం—అంటే దాని 'సాల్యూషన్'ను సిద్ధాంతంగా చెప్పివేయడం—తర్వాత అదీ పుస్తకాల్లో ఉండిపోతుంది; కల్లోలం తప్పుతుంది. క్రమంగా దానికి పద్ధమంటుంది లోకం. ఈ లక్షణంగూడా పాటిల కవిశర్మగారి 'అపరోక్షసర్గం'లో కనబడుతుంది.

'కర్మము కర్మకిక్షరి కర్మదలు ఫలంబునిప్పు
కార్మికోయూథతి జెంది ఘనఫలదాయకమగును
కర్మము ధర్మము వసియు ధరలోన శాంతియు నీయు
దుర్మార్గునకు కలిచెందు దుర్మార్గమునకూ నదియు'

ఆ ఖండికలో వ్రాసినదానికంతటికీ ఉన్నధార (edge) తీసివేసి సాధువుగా చేసింది పద్యం—శాస్త్రాలికంగా.

మాదిరాజు రంగారావుది ఇంకొకమార్గం. రమణారెడ్డి రచనల్లోగూడా ఈ లక్షణం తొంగిచూస్తుంది. రంగారావు కవిత్వాన్ని ఒకవిధంగా వైజ్ఞానిక కవిత్వ మనవచ్చు. సోషియాలజీ, ఆంత్రపాలజీ, సైన్సు మొదలైన వాటిని కలిపి వ్రాస్తాడీయన. 'ఇరవై అయిదో శతాబ్దంలో చంద్రుడు' అనే రచనలో సైన్సుగల్ల కాగల స్థితిని అభ్యూహించి చంద్రునితో ఈ మాటలు చెప్పిస్తున్నాడు.

'ప్రతిమనిషి కాంతిగోళంలా మారి
ముఖ మస్తిష్కం టెలివిజన్ యంత్రమై
గాలికి కెరటంలా తేలే మనస్సుతో
బంతిలా ఎగిరే శరీరంతో
మీరంతా నాస్థానం ఆక్రమించి—లేవు
కదలిక ఎరుగని నాపై, సాగించి
పరిశోధనలు ఆయుర్దాయం తెచ్చి
కొంతజాతి మంచుమనిషివని నిశ్చయించి
నా చుట్టూ రక్షణకోసం యంత్రాలు......
నమ్మకంతిగా మారుతుంది నా పూర్వరూపం.
కాంతి గోళాల్లా తిరుగుతుంటారు మీరు
ఎవరికి వారే స్వయం వ్యక్తి, సంపూర్ణంగా
టెలివిజన్ మస్తిష్కంతో మనుషులు.
కాంతి ముద్రలు - చెల్లిపోయిన
చెల్లని నాణ్యాల పత్రం 'రివ్యూ' జోతుందా?
కాంతి చక్రం పరిధిలో తిరుగుతప్ప
సాగివచ్చినంత మేర తిరిగి చీకటేగా!'

ఇదంతా క్రాంతిదర్శిత అనుకోవడంకంటే 'సైన్సుఫిక్షన్' అనుకోవడం బాగుంటుంది. సైన్సు ఇదంతా సాధించవచ్చు. కాదనను. కాని చివరి 'చీకటి' మాటకేం జెప్పతారు? చంద్రమండలాన్నే కాదు సూర్యమండలాన్ని గూడా ఆక్రమిస్తామని వ్రాస్తే కవిత్వంలో కూడా దాన్ని ఒప్పుకోవడం కష్టం. ఈ రకపు రచనకు ప్రయోజనం - ఎవరింగానూ—చాల స్వల్పమనుకుంటాను. కావలిస్తే ఆ శాస్త్రీయ విషయాలు చక్కగా వ్యాసాలు వ్రాసి విజ్ఞాన ప్రచారం చెయ్యవచ్చు.

కాగా, కవిత్వాన్ని గురించి తేలిందేమంటే ఆలోచనాశీలి ముఖంగా వుండి తత్త్వసమ్మిళితమైన రచనలు చేసే చిత్తవృత్తి కవిత్వానికి తత్త్వానికిగల సంబంధాన్ని గుర్తించబోవడం చాలగా కనబడుతుంది. రచనలో భావచిత్రణ ఎక్కువ - చాలాచోట్ల అది అనన్వితం. కోపనోద్యమం రాగల బీజాలున్నప్పటికీ ఇప్పటి 'మూడ్'లో వచ్చే సూచన లేదు. నా స్వభావంగూడా అందుకో కారణం. వచ్చినకవిత్వం రాశిలోకూడా కొంచెం, వచన కవిత్వానికి సంబంధించినంతవరకు. మూర్తి శ్రీ భాస్కరరావు 'మహాశ్వేత' కథను సంభాషణాయుతమైన చిన్న కావ్యంగా నిర్మించడం చూస్తే సరైన పరిస్థితిలో శాశ్వతమైన రచనలు రాగల సూచనలున్నాయి.

కవిత్వం తర్వాత నవలలు : ఈ సంవత్సరం విశ్వనాథవారు వ్రాసిన ఒకటి రెండు నవలలే ప్రధానంగా చెప్పదగినవి. సృష్ట్యాది నుండి జరిగిన చరిత్రను పది పన్నెండు నవలలుగా వ్రాయడాని కాయన సంకల్పించినారని తెలుస్తున్నది. ఈ వచ్చిన భగవంతుని పై

లే, శాస్త్రి ధూమకేతు అనే రెండు పుస్తకాలూ ఈ కారణంచేత మా నిర్ణయాలకు పాత్రం చెయ్యకూడదు. తర్వాత సంస్రవంతిలో ప్రచురించిన 'అన్వేషణ' హైదరాబాదు జీవితాన్ని మాత్రమే అన్వేషించేదిగా ఉంది. సంవిధానం ఎంత బాగున్నా చెప్పే విషయాలు అనుదాత్తంగా సామాన్యంగా ఉండటంచేత పై తరగతి పాఠకులను ఆకర్షించ లేకపోతున్నవి. ఆ నవలకు బహుమానం వచ్చింది. నిజమే. చాలా మంది ఇతరుల కంటె రచయిత జిలుగుగా సంఘటనలు కూర్చగలవాడే. కాని మొత్తం కథలోని 'లెవెల్' కొంత ఉదాత్తంగా ఉంటె బాగుండేదేమో!

ఇంక కథలమాట: కథలకేం కథాప్రసంగ వరుసగా చాలానే వచ్చినాయి. 'ప్రపంచ కథలు' వంటి అనువాద సంపుటాలు, విడిగా బుచ్చిబాబు 'మూడు కోతులు' వంటి కథల పుస్తకాలు వచ్చాయి. కొన్ని పత్రికల్లో కొన్నాళ్లు ఇంగ్లీషు మొదలగు భాషల్లో నుండి అనువదించి కథలు వేశారు. కేథరీన్ మేన్సు ఫీల్డ్ వ్రాసిన 'ఒక కప్పు టీ' అనే కథ యొహాన్ పీటర్ హెబెల్ అనే జర్మన్ రచయిత వ్రాసిన 'కానిట్ ఫర్ స్టన్' అనే కథా పేర్కొనదగ్గవి. ఈ కథల్లో శిల్పం కన్నా కొనరాదు. అటువంటి గొప్పతనం కథ గా ఉత్కృష్టంగా రూపొందాలంటే చాలా ప్రాధానిక విషయం శిల్పం గొప్ప కథల్లో మాటున ఉంటుంది. ప్రతి కథకూ వస్తు ఏకాగ్రతమైన ఉనికి లక్షణము ఒకటి ఉంటుంది. సంవిధానం రచయిత చేసేది. రచయిత సమర్థుడైతే ఆ ఉత్కంఠనన్నా మెరుగైన సంవిధానంగా రూపొందిస్తాడు. కాని నాకు కథకుడు 'టెక్నిక్' కోసం తాపత్రయ పడటం జరుగుతుంది. కథకంతటికీ చేరి ఒక 'పాయింటు' కూడా ఉంది. ఈ రెండూ తెలుసుకొని వ్రాస్తే కథకు రచనా సంబంధమైన ఉదాత్తత వస్తుంది. పైన పేర్కొన్న కథల్లో అటి ఉదాత్తత ఉంది— ఈ సంవత్సరం విడిగా వచ్చిన కథల్లో పేర్కొనదగ్గ మంచి కథలు నేను చదివినంతవరకూ— వచ్చే కథలన్నీ చదవడం కొంచె మించు మించుగా అసాధ్యమే అనాలి—వినున్నాయి. ఆర్. ఎస్. సుదర్శనం వ్రాసిన 'కాలం తెచ్చిన మార్పు' గొప్ప కథ. పండిత విమర్శకులుగూడా ఈ కథ ఇతరభాషల్లోకి అనువదించ దగిందన్నారు. 'ఆదర్శాల మేరకు వ్యక్తిత్వాన్ని సాగదీయటంకన్న వ్యక్తిత్వం మేరకు ఆదర్శాలను కుదింపుచెయ్యటమే మంచిదేమోనని నా ఊహ' అంటారు 'విశ్వనాథం' ఇందులో. రాజకీయాలు విరమించిన ఒక కాంగ్రెసువాది చుట్టూ ఈ కథ అల్లబడింది. ఇందులో సంవిధానానికి ప్రాధాన్యంగాని, వైచిత్రిగాని ఏమీ లేదు. కలో చనా పటువైన కథ. కథలో 'స్వరాజ్యం' అని ఒక అమ్మాయి పేరుండటం, ఇంట్లో దొంగతనం చేస్తున్న పిల్లి ఒకటుండడం ఇందలి 'సింబాలిజం'. రెండో కథ కూడా సుదర్శనం వ్రాసిందే 'అమృతుడు'. ఇది మూడు జన్మల కథ. ఈ జన్మకథలో పూర్వజన్మ కథ నాదిగా ఉత్తరజన్మకథ సూచించి వదిలాడు రచయిత. కేశవ క్రితం జన్మలో ఎప్పుడో విజయనగరంలో యోధుడు. పువ్వులాదిక నొకతెను ప్రేమించినాడు. ఆమెకోసం తుంగభద్రా తీరానికిపోగా ఇంట్లో తల్లి చనిపోతుంది. తల్లియెడ అపచారం చేశాననుకుంటాడు. సైన్యంలోనుండి యుద్ధాల్లో ఒకసారి తిరిగి వచ్చేసరికి పువ్వులాదికను మరొక వైదేశికుడు పెళ్లాడినాడు—

ఈ జన్మలో అతను అతనికి తగిన. ఆమెకు జాతకఫలాలంటే ఇష్టం. 'నీ కెల్లాంటి [illegible] కావాలన్నా' అని ఆమె మరది నడిగితే అతడు 'నీ వంటిది కావాలంటాడు. మగవాడు ఒక భార్యను కోల్పోయి మరలా మరలా ఏ స్త్రీని భార్యగా కోరుకున్నా మొదటిభార్యలాంటి దాన్నే, అనగా తన తల్లిలాంటి రూపురేఖలున్న దాన్నే కోరుకుంటాడని మన ప్రాచ్య శాస్త్రజ్ఞులు చెప్పారు. ఈ చిన్న కథను జాతకం పెట్టుకుంటే ఈ కథ గంభీరంగా ఉంటుంది. ఈ కథలో సారాంశం ఏమంటే, 'జాతకంగా వ్యాఖ్యానించే కోరికలు ప్రయత్నించిన దానిమార్గం అని మానకోసి ఏమైనా పరిగమ్యం చేసుకొంటాయి. జాతకంగా సాధ్యంకాని తేక మనసు నిబద్ధల్ల విగ్రహ కిటికల్ల కట్టుబడిన చిగురు—అంటే ఎంతకాలంగా ఎదిగింగా అనేది వ్యక్తి నిబట్టి ఉంటుంది— చిగురు [illegible] అందాన్ని ప్రసాదించాలనుకో. అంతేగాని కోరికల్ని నశింపం, అణచటం నిర్మూలించటం యిదంతా బొమ్మల సోహాల [illegible] ఘటు! ఈ అభిప్రాయాంశాల వేరు, పూర్వజన్మలో తల్లిని అశ్రద్ధ చేసి ఈ జన్మలో ఆమెను వంటి చేటుకొని తిరిగే వేళ, నవనవీన తత్వమని మనసా కూడా అనుకోలేని ఇంటియ్యాల్యు ధీర్ బాయిన వాడు వారిద్యాగానికి వలి వాడు. అంతే తిరిగారు పై జన్మలో ఆ వదిన తమపున కొడుకుగా పుట్టాడు! సార్యరంగ, ప్రేమ రెండూ ఆ రూపంగా వంపాడు. దృఢచింతలేని ఒక వ్యక్తి మనోగతిని చూచి చిత్తవైద్యం నిక్కబట్టకొని చిత్రాన్ని చిత్రించే మనోకథనుంచి: శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రిగారి ఇంకొక మంచి కథ '[illegible]' అనేది రమణాశ్రీ వ్రాసింది. ఒక పాలిపిల శరీర సౌందర్యమే కాక అపురూపమైన ఆత్మ సౌందర్యాన్ని ఈ కథలో చదయితి కోలిచాము. కథలో కవిత్వసారసత్వం ఎంత మంచి వాక్యాలు, 'భావచిత్రాలు' అక్కడక్కడా ఉన్నాయి. విసవద 'సుంజీవి' వ్రాసిన 'పేరులేని మనుషులు' హాస్యరసం పాటించే చక్కని కథ. 'సామ్య కొమ్మ కోపహ్నాయి' మాసాన్ని వచ్చిన శ్రీ కుటుంబరావు 'తేలివాయిన మనిషి' అనే కథను జ్ఞాపకంచేసే హాస్యరసభరితమైన అంగంపు కథ. శ్రీమతి కల్యాణసుందరి జగన్నాధం రచించిన "ఎండమావులు" కథ ఉత్తమ కోటిది.

నాటకాల్లో ఈయేడు వచ్చిన 'తిరగటి' నాటకాన్ని తొలిగా చెప్పాలి. దీనిని కోటూరి వెంకట కృష్ణారావు బహద్దూర్ గారు వ్రాసినది. కథ, పాత్రధారణ, రంగస్థల నిర్వహణ అన్నీ మంగా అమర్చా యింగులో. ప్రదర్శన యోగ్యంగా వుండడం— [illegible] నాటకానికి ప్రశంసనీయమైన మరొక విషయం. రెండోది [illegible] అనంతపతిని విషాదాంతమైన గాథను— కలికాలపుర [illegible] కథ యిదివలోయి ధీమన్నగారు "మాలతీ-మాధవ" నాటకంగా వ్రాశారు. వ్రాసి చాలా ఏండయినా ఈ సంవత్సరమే ముద్రణకు వచ్చింది.

నాటికలో చెప్పుకోదగ్గవేమీ వచ్చినట్టులేదు. ముంగుర్తి వ్రాసిన "అధాంగారి అమ్మాయి"లో "[illegible]" బాగుందిగాని [illegible] కథ చెప్పలేదు. రేడియో నాటికలు కూడా [illegible] రాలేదు [illegible] గారి 'ఈయుద్ధం

మాకొద్దు' అనేది తప్ప. ఇందులో రచన, సాంకేతిక నిర్మాణ, నిర్వహణ చక్కగా అమరినాయి.

ఈయేడు వచ్చిన గొప్ప వచనగ్రంథాల్లో మొట్టమొదట చెప్పదగినది తెలుగు భాషాసమితి వారి ఆధ్వర్యాన మల్లంపల్లి సోమశేఖర శర్మగారు సంపాదించిన విజ్ఞానసర్వస్వం 8 వ సంపుటం "తెలుగు సంస్కృతి". ఇది 1800 పేజీలకు పైగా ఉన్న బృహద్గ్రంథం. తెలుగు వారికి సంబంధించిన సమస్తవిషయాలు దేశం, ప్రజలు, భాష, చరిత్ర, పరిపాలనావిధానం, ఆర్థికచరిత్ర, వర్తకవ్యాపారాలు, మత సంప్రదాయాలు. వాఙ్మయం, సంస్కృతివాఙ్మయంతో తెలుగు సంబంధం. వాస్తుకళా పరిణామం, చిత్రకళ, సంగీతం, నాట్యకళ— ఇందులో గోచరింపజేయబడినట్లున్నది. ఆయావిషయాలమీద అధికారులు వైదులూ అయినవారు ఎందరో ఈ సంపుటానికి వ్రాసి విజ్ఞానప్రసారానికి తోడ్పడినారు. అంతరికంటే ఈ సంపుటాన్ని సంపాదించిన సోమశేఖరశర్మగారి కృషి అమూల్యం. ప్రతిపుటలోనూ ఆయనతీర్పు కనబడుతుంది. కీ॥ శే॥ కో[illegible] లక్ష్మణరావుగారి ఆశయానికి సిద్ధి. శర్మగారి చరిత్రజ్ఞాన పరిణామానికి సాక్ష్యం. ఆంధ్రుల స్వీయసంస్కృతి దర్పణమైన విజ్ఞానకోశం ఈ గ్రంథంవల్ల యేర్పడినాయి. తెలుగుజాతి శర్మగారికెంతైనా ఋణపడి ఉంది.

వచనగ్రంథాల్లో ఇంక ముఖ్యంగా చెప్పుకోదగినది పోలంకి శ్రీరామ అప్పారావుగారి నాట్యశాస్త్రానువాదం. ఇది నేయి పుటల బృహద్గ్రంథం. [illegible] సామాన్య పాఠకులకు చాలవరకు నాట్యాన్ని గురించి పరిచయం. తెలిసిన జాస్యాల గ్రంథం మానవరామశర్మ, పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి గారలు నాట్యశాస్త్రాన్ని అనువదించారు. అయితే అవి కొంత వ్యుత్పన్నులకే అర్థమయ్యే స్థాయిలో ఉంటాయి.

శబ్దార్థ్నాకరం పెద్ద కోశపదాలచేర్పుతో పునర్ముద్రితమై వచ్చింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు తెలుగు సామెతలు [illegible] పారిజాతం ప్రకటించారు. భాషాకాల్య పరిశోధన మార్గంలో నన్నెచోడుని గురించి పరిశోధించిన వేదం వెంకటరాయశాస్త్రి గారి 'నన్నెచోడుని కవిత' అనే గ్రంథము తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారి 'కవిరాజ శిఖామణి'. అక్కిరాజు [illegible] జేశ్వరశర్మ వ్రాసిన 'నన్నెచోడుని కవిత్వం' అనేయాదు గ్రంథాలు వచ్చాయి. కోదండరామయ్యగారు నన్నెచోడుడు నన్నయ తిక్కనలకు మధ్యవాడంటే వెంకటరాయశాస్త్రిగారు తిక్కన తరువాతంటారు. ఇదింకా చర్చనీయాంశంగా [illegible] చెప్పవలసి వస్తే.

'భారతి'లో 'రాయానగరాజ్య వివరణం' ప్రకటితం కావడమూ దానిమీద చారిత్రకులు తర్జనభర్జనలూ స్మరింపదగినవే.

పత్రికల్లో వ్యాసాలకు వస్తే ఎంకిపాటలు, రాష్ట్రగానం, గిరీశ మాను: ప్రేమగీతాలు కన్నెంచావిని పాటలు,—శకుంతల పెళ్ళి, సాధ్గుణి ప్రణయయాత్ర, తరుణీమాలిక మొదలైన కావ్యాలమీద విమర్శనాత్మకమైన విమర్శలు వచ్చాయి. వ్యావహారిక భాషను గురించి, విమర్శను గురించి కొంత చర్చ జరిగింది. మునుపు వచ్చిన కావ్యాలకూ అభిప్రాయాలకూ మరింత స్థాయికూర్పు ప్రయత్నం

జరిగిందనీ, మూలరిన మూలకు తూర్పి సమాహిత చిత్రంతో ఆలోచించడం జరుగుతున్నదనీ చెప్పవచ్చు.

కవిత్వం కళ్యాభిముఖంగా ఉంటుందనేది మనం గుర్తు యిప్పటిప్పుడే గమనిస్తున్నామనడానికి కవిసమ్రాట్టులు వ్రాసిన కావ్యంతిల పాటుంబినీ వ్యాఖ్యానాలు ప్రతీకలవన్ను ఈ వ్యాఖ్యానాలెంత గంభీరంగా సమదర్శితమైన వ్యాఖ్యానాలూ అట్టివే. కూచిపూడివారి కలాపాల్లో భామాకలాపం శ్రీగణితముని, గొల్లకలాపం భాణిక అని, గొడిగాని కలాపం 'జోంటీ' అని వ్యాఖ్యానాలు, ఇలాంటివి ఎన్నో వచ్చాయి.

పత్రికల్లో సమీక్షలుకూడా కొంతవరకూ పక్షాలు విగ్గబట్టి నచ్చే ఉదాత్తంగా ఉండడానికి ప్రయత్నిస్తున్నాయి. పాఠకులు కూడా ఇది వ్రాసినా సరిక స్థితిలో లేరు. 'దూర్వాసస్త్రేప' కావ్య సమీక్షమీద ఆంధ్రపత్రికలో వచ్చిన 'ప్రతి సమీక్ష' ఇందుకు నిదర్శనం. ఇదికూడా సంతోషించదగిన చైతన్యమే.

ఆంధ్రసచిత్ర వారపత్రికలో 'తెలుగు వెలుగు' శీర్షిక క్రింద గొప్పవారనిపించుకొన్నవారిని పరిచయం చెయ్యడం. వారి పాటు పోటు కూడా చూపించడం - అన్నిటికంటె ముఖ్యంగా ఆ శీర్షికను వర్ణనశీలంగా నిర్వహించడం ఒక విశేషం.

ఏమైనా కేంద్ర సాహిత్య అకాడెమీనుండి తెలుగువారి పురస్కారానికి బహుమతి లేకపోవడం విచారింపదగిన సంగతి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీవారూ, సంగీత నాటక అకాడెమీవారూ చేస్తున్న కృషి ప్రశంసనీయం. సాహిత్య అకాడెమీ వెంకట రామశాస్త్రిగారి 'శ్రీ చోకుని' కవితకు గంగాదేవి గారి కాలుం బహుమతి యిచ్చి ప్రోత్సహించింది. సంగీత నాటక అకాడెమీ శ్రీరామ అప్పారావుగారి నాట్యశాస్త్రగ్రంథానికి ద్వితీయ ముద్రణ ముందుగా చేసినట్లు విన్నాము.

స్థూలంగా చూస్తే స్థూలంగా వ్రాస్తూ పోతే. ఇది వికారి సంవత్సరంలో తెలుగు సాహిత్యవికాసం సరణులు నాటకాలు దర్శించి తొందరగా రాలేదు. ఆగా గత కలవాటుపడడంలో ఈయేడు వచ్చిన క్రొత్తరచనలు తక్కువైనా ఫర్వాలేదని నాకు తోస్తున్నది. ఏమంటే మనకొక కమ్మంతులు కాని, వైవిధ్యానికి గాని కొరత లేదు. అన్ని కాలాల్లోనూ చెప్పుకోదగ్గ రచయితలెందరో ఉన్నారు కథా కవి సాహిత్యం. దాక్షిణాత్య కావ్యం మొదలైన మరికొన్ని భాషా సాహిత్యాన్ని గురించి వ్రాసిన పుష్పపత్రి నారాయణాచార్యుల వంటి బహుభాషా కోవిదులు, ప్రాంతీయేతర తమిళ సాహిత్యాన్ని గురించి వ్రాసిన చల్లా రాధాకృష్ణ శర్మ వంటి తమిళభాషా వేత్తలు ఉన్నారు. ఇతరభాషల సాహిత్యానికి కొంత పరిచయం చేసుకుంటే తెలుగు సాహిత్యానికి అదికూడా ఒక తోడు కాగలదు.

ఈ యేడు వచ్చిన రచనలు కొందరని కించపడ నక్కరలేదు. స్థాయి పెరిగే సమయంలో రాశి తగ్గడం సహజం. గతంలో తెలుగుసాహిత్య వనంలో అన్నికాలాల పుష్పాలూ, ఫలాలూ ఉన్నాయని సంతోషించవచ్చు, నిజమైన అభ్యుదయాన్ని ఆశించవచ్చు.

"మాతో కోరంగా: పరిమళితై: రక్తకాంతై: శ్రీధైః
పుష్పాస్త్రైః పారిజాతై ర్వకుళకుసుమైః కేసరై ర్మాధవీభిః,
ఏతైర్నానా ప్రకారైః కుసుమభరవిభిర్ విక్రసత్పై
ర్వాసంతైః పుష్పబృందైర్విరాజితా! వసుధా ప్రస్తరిత వర్ణితా."

భోరన నంకుర పల్లవ కోరక పుష్పఫల వితతిం గొమరగు రమ్యమనో
హారములై సారములై యారామము లొప్పి మధువమాసము వేళన
వలిమొగ్గలు విరిపువ్వులు వాసితమై చూడనొప్పె చంపక మల్లి
జ్జ్వాలరుచి రేవగ లూరక వలిగొను నుద్దీప దీపవృక్షము వోలెన్.

(నన్నెచోడుని వసంత వర్ణనము)

మంగళ మాఘమ్

శ్రీ రాయప్రోలు సుబ్బారావు

నాంది

మధువనకు లేమావి—మల్లియ
నేనవిరి— వృష్టికి కదంబము
తిమ్మి శరదికి—సీతు శిశిరున
కిచ్చితివె హేమంతమా!

పూర్వరంగం

కోయిలలు రాగాలు తీయగ
తుమ్మలను ముద్దాడ తుమ్మెద
కన్నెలతలు నమర్తలాడ—వ
సంతు డరిగెను సుఖముగా.

రాలి బంగారాకు లొత్తగ,
పగులబడి సర్వాంగ మాగని,
చందనార్చన సలుప విరహిణి
దీర్ఘవాసరములు చనెన్.

జడకుచాలవి కురుల పోలిక—
చెదరి చెదరిన నగపుట్టల—
కొదమ మబ్బులు కులుకగా—పుల
కించె లోకము తొలకరిన్.

మూసుగ ధారల—వానముంపుల
నీగలిండగ నిర్ఝరములై
ఈనమోసిన ధేనువులవలె
కనులు తనిపె తటాకముల్.

జొన్నగడ్డల భంగి చుక్కల—
వెన్నెలను పెంగన్నమొట్టల—
క్రమింగె దయ్యములాగు చీకటి
జడలు విడ మిట్టాడుచున్.

పేరజములు చేటచేరను—
పాట లెండను-పచ్చనేనగి
చేండ్లమోసిన-పసులు మేసెను
తెలపచ్చిక బీళ్లలోన్.

స్నానమాడిన చాన లాగిన
నీళ్లు పిండి బయళ్ల పఱచిన
చీరవలె తెలుపారి మబ్బులు
తేలి యాడె నభంబునన్.

మంచిగుమ్మడిపూలు బంగరు
కంచములవలె మించె గట్లను;
రేయి చుక్కలరీతి కన్నది
దోస నూగరి పిందెలన్.

పాలుపోసిన వయిరు పొట్టల
చేలు శ్యామల మాంసలములై
ఈనవచ్చిన పశువులాయెను
శిశిరు పావానంబునన్.

భోగినోములు నోచి సంతలు
పసుపుచీరల నమిలిలాడగ,
పాలపొంగలి పంచిపోయిరి
చలికి కయ్యాల దూరగన్.

మిరపతోటల మెఱిసినవి పగ
డాల జోలిన పండ్ల గుత్తులు—
బంతి ముక్కల చాల్లు పూచెను
పసుపుముద్దల నత్తినాగ.

వచ్చినావే మాఘమా! శ్లా
ఘాతరంగ రసవమోఘము!
ప్రత్యూషః స్నానప్రతిచ్ఛాయ
భక్తజన తాపాఘమా!

శిశిరశుక్లనిశీథ గుండుక
శౌరి నిద్దుర లేవగా—వై
కుంఠమున వాకిండ్లు తియగ
వచ్చినావే మాఘమా!

పెండ్లివంనాహములు-పిలుపులు
ఇండ్లకును సంభప్రతిష్ఠలు—
పంటకోతలు-కుప్పనూరిపి
ఎన్ని శుభములె మాఘమా!

ఆత్మదీపము

శ్రీ హారీత శివశర్మ

ఏనన్ నేను త్రికాలత్రి తాపతప్త బంధీయుః క్షుధార్తుల్ల ఘో
రైనత్కృత్తి హృదంతర స్ఫురితదివ్యజ్యోతిర్భావుండనై
ఏనన్ నేను నిరంతర సంపరిత సంసారాన్స్పృహాసక్తుఁడై
ఈ నా జీవితమెల్ల నేమగునో యం చేస్తున్ సంత్రాకృతిన్.

లులితహృత్కుహరవల్లు ప్రగల్భంబు గోష్పదసంయుక్ ప్రతిసారకలన
చలితవాంఛామందసానోన్మతటస్ఫుటి కామ్యాకర్షా విప్రకర్ష వలన
లలిత నానాభవవలితమ్ము ఊహమ్ము తతమహావరణ వర్ధనము కలిమి
గలిత సమాయోగ గలితమానసహంసి ఆనందవనిషద్వ్యాప్తి చేత

పేశల తనూవికాస ప్రశస్తమైన
ప్రాకృతులోపల భావ మట్టాటలాడు
నిశ్చయ సత్యమో, భ్రాంతియో, యెరుగరాక
నాకు నాలోన గుబులుల్లి కాక లేదు.

మాయామోహనవాహినీనిహృత రహస్యాంగహిల్లోలలో
లాయానంబగు జీవితంబున సుశీలాన్యంబు లాశీవిష
శ్రీ యోగంబులు దృప్తదీప్రసర చిచ్ఛిల్లాగ్రహ్యాపికంబుగన్
ఆయంబో బ్రతుకంతయున్ అభృతహాల్యాతుల్య సల్యాంకమై.

కన్నుల్ జూతును కర్ణరంధ్రములు ప్రక్కన్ విందు ప్రకీర్ణన్ సమా
పన్నంబైన సుహృద్వర స్థవిర శశ్వద్విప్రవాక్యంబులన్
ఎన్నంజూడను; ఉత్కలాపకజిరాన్పృక్ దష్టజీవుండనై
ఉన్నిద్రాహతిబాధ చెందుదు తపఃస్యాకాళి సందష్టతన్.

తొలిచదువుల్ ప్రబుద్ధములు ధూర్వహముల్ పరిణద్ధ ధర్మముల్
మలిచదువుల్ విచిత్రములు మానసముల్ ఉతధర్మగర్భముల్
తొలిమలివిద్యలని మనసు తోచదు, తోచినదో అనహ్వాన
హ్వాలముఖ ఎంతవట్టి తుది పట్టదు బిట్టు మమాపకాశమై.

నాలో నేనయి చూచుకొందిపురుగన్ నాన్యత్ పథప్రాదినీ
శ్రీలాలిత్యముగాని వెల్గొకటి తోచితోచనట్లై, యెదో
బాలాహంకర రేఖపాలి గహనాగ్రభమ్మందు మిన్నై, దశా
లోలత్తీవ్ర ప్రహేళికాప్రాదమునై, లోనూగి పైనూగుచున్.

ఆత్మదీపము

ఘనమాన ఘననవాంత ఘనవల్లికానలన్
గగనవీధీ విహారము కదలి
నిత్యనితాంతఘూర్ణిత సరంధ్యాంబోధి
ఊర్మిగణము దాటి రేగి
గహనాంధకార నికారదీవ్యద్దీప్త
దీపవృతశిఖాప్రదీప్తి వెలిగి
అతినిరంతరజాగద్ధత సత్యకామనా
స్ఫృతి మూర్త మనుభూతి గిలకరించి
ఇది యొకో క్రొత్తమధుగోష కదిలివచ్చె
ప్రమిదలోపలి దీపమ్మువలెను వెల్గు
మనములో భావ వైచిత్ర్యమింపంగరాని
స్థితిని పొందినదాని చేధించు నన్ను.

ఈ వెలుగేమి చిత్రమయి ఇంతకు ఇంతకు సాగిపోవునా
ఈ వెలుగింతొ చిత్రమయి ఇంతస్థితిన్ గని నిల్వనేర్చునా
ఈ వెలుగేమి నిల్వగా, మరేమియు నిల్వ దనంగరాదు, తా
నై విలసచ్ఛిఖావిస్ఫూర్తి నందినయట్లుగ నాత్మదీపమై.

దైన్యధీభావము ప్రబ్బికో దమువు సర్వాంగన్ వ్యథాభిన్నమై
అగ్నిన్ పొందినయట్లుగన్; మరల నత్యంతంబు నానందనత్
సాధీయః పరిమృష్టమై పొలుచు నద్వైత ప్రమాణోక్తిచే
పాదఃప్లావిత ముత్కృష్టము మహోర్వ్యాయగానలారంభమై.

అభినవమైన జీవితమునందున సత్యగిరంవనాన్ కనత్
విభవమహాగ్నికుండమును తెరిచి హవ్యముగాగ దుష్టధీ
ప్రభవము నా జవంజవగర ప్రకృతిన్ హావనింతు, వీరమున్
అభయశమప్రశస్తపథమందున నిల్పుదు, తెల్వి గొల్పుదున్.

ప్రవణమునజేసి దీక్ష నమనర్ధనమున్ పొసరించి దక్షిణా
వితతమహోత్సభావనదవి స్థిరచిత్తమునైన తాల్మితో
నతితము శ్రద్ధతో విమల సత్యముతన్ నిలుకొల్పు క్రొత్త న
ద్ధతిని తార్తు జీవితము తాంతము నాత్మత ప్రకాంతమున్.

అవతలి కోణం

శ్రీమతి తురగా జానకీరాణి

సికిందరాబాదు స్టేషనులో రైలు ఆగి వదిలినట్లైంది. తలుపు దగ్గర నిలబడి ప్లాట్‌ఫారం అంతా కలయ చూసింది. సీత లోపలికి తిరిగివచ్చింది. సుందర్రావు బద్ధకంగా ఆవులించి లేచి కూర్చున్నాడు. "ఏం? రాలేదా మీ పిలిపించిన చెల్లాయి?" అన్నాడు.

"ఇక్కడికి రాను. 'హైదరాబాదు స్టేషనుకి వస్తాను. ఇక్కడ దిగను' అని రాసింది—లేవండీ యింకా ఏం బద్ధకం చెప్పండి. బాబీకి ఏమైనా కొని పెడుదురుగాని అలా వెళ్లి."

సుందర్రావు లేచి కళ్ళు నులుముకుని, పేపరు మడిచిపెట్టి, "ఏం కావాలిరా బాబీబాబూ!" అని కొడుకుని పలకరించాడు. వాణ్ణి ఎత్తుకుని రైలు దిగి క్రిందికి వెళ్ళాడు.

స్టేషనులో కోలాహలం చూస్తుంటే సీతకి తన చిన్నతనంలో బెజవాడ ప్రయాణం జ్ఞాపకం వచ్చింది—అప్పట్లో సుమిత్రకూడా వుంది. ఎవరిదో పెళ్ళయితే వెళ్ళారు. బెజవాడ స్టేషను చూస్తే తనకు మహా ఆశ్చర్యమనిపించింది. అది లోకంలో ఒక భాగంగా కాక, ఒక ప్రత్యేక ప్రపంచంలా కనిపించింది. తను, సుమిత్ర ఒకళ్ల చేతులు ఒకళ్లు గట్టిగా పట్టుకుని, ఎక్కడ తప్పిపోతామో అన్నట్టుగా నడిచారు. ఆ తర్వాత నాలుగేళ్లుకూడా కలిసి లేరు యిద్దరూ.

సుమిత్ర స్కూల్ ఫైనల్ దాకా ఆ వూళ్ళో చదివింది. అక్కడికి అప్పాచెల్లెళ్ళ పిల్లలే అయినా సుమిత్ర, తను చిన్నతనం నుంచీ ఒకచోట అనుభవాలు లేకుండా పెరిగారు. ఆ తర్వాత కాలేజి చదువుకి వేరేవూరు వెళ్ళిపోయింది సుమిత్ర. తన పెళ్ళికి కూడా వచ్చింది కాదు. ఎమ్. ఏ. ప్యాసు అయిందనీ, హైదరాబాదులో పెద్ద ఆఫీసరుగా వున్నదనీ తెలిసింది.

చిట్టి ఏడుపుతో ఆలోచనలు చెదిరిపోయాయి సీతకి. దాన్ని ఎత్తుకుని సముదాయించి మళ్ళీ పక్కలో పెట్టింది. ఫ్లాస్కులో వేడి నీళ్ళలో తువ్వాలు ముంచి, చిట్టిని ఒళ్ళంతా తుడిచింది.

రైలు కదలబోతూంటే సుందర్రావు వచ్చి రైలెక్కాడు. బాబీ చేతుల్లో బిస్కట్లు, చాక్లెట్లు వున్నాయి.

"ఇంకా యిరవై నిముషాలు పడుతుంది అక్కడికి చేరడానికి." అన్నాడు సుందర్రావు వాచీ చూసుకుని.

బాబీకేసి చూస్తుంటే, చక్కిలిగింతలు పెట్టినట్టుంది కాబోలు చిట్టి కిలకిలలాడుతోంది. 'వూ' కబుర్లు చెబుతోంది.

"నువ్వు దిగడం సంగతి సరేగానీ, నేనుకూడా వస్తే ఏం బాగుంటుంది చెప్పు—అదీను ఒక్కతే వుంటున్నచోటుకి" అన్నాడు సుందర్రావు.

"ఏమీ ఫరవాలేదు. పైగా అది అంతగా రానిచ్చినప్పుడు వెళ్ళకపోతే బాగుండదు. మీ కెందుకు నాకు లేని యిది?" చిట్టిని ఎత్తుకుని పాటి తిరుమీద పక్కలో పెట్టి, చిన్న చిన్న వస్తువులన్నీ పెట్టెలో పడేసింది సీత.

"నువ్వు ఆవిణ్ణి చూసి ఎన్నేళ్లయింది? గుర్తు పడతావా?" అన్నాడు అతను మళ్ళీ.

సీత నవ్వింది "మంచివారంతే! గుర్తుపోతా నేమిటి?—ఎంత యిదిగా వుండేవాళ్ళ మనుకున్నారు! స్కూలు ఫైనల్ వరకు ఒక్కచోటే చదివాము. ఆ సమయం ఇద్దరం కలిసే వుండేవాళ్ళం. మా అమ్మ నవ్వుతూ వుండేది—వీళ్లకి పెళ్ళిళ్ళైతే కాపురాలకి వెళ్ళమని పేచీ పెడతారేమోనని. అది దాన్నే గుర్తుంది. మా నాన్న నాకు చేసింది గనుక, మళ్ళీ ఏడాదికే నా పెళ్ళి అయిపోయింది." కిటికీలోంచి తొంగిచూసింది సీత. దూరంగా మేడలు, పొగగొట్టాలు కనుపిస్తున్నాయి. ప్రక్కనున్న హుస్సేన్ సాగర్ మీదనుంచి చల్లగాలి వీస్తోంది.

"అది బాగా చదువుకుని పైకి వెళ్ళింది—ఉద్యోగస్తురాలైంది. నేనిలా సంసారంలో పడ్డాను." వెనక్కి తిరిగి సుందర్రావుకేసి చూస్తూ నవ్వింది సీత.

"ఆ సామానులు కట్టేయండి. నేను కుస్తీపట్టలేను దాంతో." అన్నది. సుందర్రావు లేచాడు.

సామానంతా సర్దుకుని, చిట్టిని ఎత్తుకుని బాబీని పిలిచి కూర్చోబెట్టేసరికి. నెమ్మదిగా చిన్న మలుపులోంచి వస్తోంది రైలు. "పూలు, పూలు" అంటూ ఎగిరాడు బాబీ. "అవి పేపరు ఫ్లవర్సా నాన్నా?" అని అంటున్నాడు వాడు.

రైలు ఆగకుండానే కంపార్టుమెంటులోకి ఇద్దరు కూలీలు ఎక్కారు. కిటికీలోంచి తల బైటికి పెట్టి చూసింది సీత. రైలు ఆగింది. సుమిత్ర ఎక్కడా కనపడలేదు. సామాను అంతా దింపేస్తున్నారు కూలీలు.

సుందర్రావు కోటు తీసి భుజాన తగిలించుకుని "కనుపించిందా?" అన్నాడు. సీత లేదన్నట్టు తలూపింది.

"దిగండి చూద్దాం." అన్నది. అతను క్రిందికి దిగి సామాను లెక్క చూస్తున్నాడు. అతనికి చిట్టిని అందించి తనూ దిగింది సీత.

"సీతా!" ప్రక్కనుంచి మెల్లని చేయి పడింది సీతభుజాన. సుమిత్ర! సుమిత్రే! ఎంత మారిపోయింది?

"మీ రైలు పదకొండున్నర వరకు రావని ఎంక్వైరీవాడు చెప్పాడు. ఆఫీసుకి వెళ్ళి, కొంత పని చూసుకుని యిల్లా వచ్చాను—ఎన్నాళ్ళకి చూశాను నిన్ను! పదేళ్ళయిందేమో కదూ!" అన్నది సుమిత్ర. ఆమె నవ్వితే బుగ్గలు చక్కని సొట్టలు పడుతున్నాయి.

"చాలా మారావు సుమిత్రా నువ్వు—ఇదుగో. ఈయన్ని చూడలేదుగా నువ్వు? పెళ్ళికైనా—"

సుమిత్ర సుందర్రావు వైపు తిరిగి "నమస్కారమండి" అన్నది.

సుందర్రావు ఒక చేతిలో సిగరెట్టు, భుజాన కోటు, రెండో చేతిలో చిట్టి వుండగా, ఏం చేయాలో తోచక, కంగారుగా నవ్వి "నమస్కారం" అన్నాడు.

సీత కిలకిల నవ్వింది "థాంక్సండీ! బావా మొదట్లో వస్తూ కారెట్లు కొనటం—దాన్నిల్లా ఇవ్వండి అని చిట్టిని తీసుకుంది. బాబీ, సుమిత్రవంక బెరుగ్గా కొత్తగా చూస్తూ, వాళ్ళమ్మ చెయ్యి పట్టుకున్నాడు.

బయటకు వచ్చి, టాక్సీ ఎక్కేవాటికి పదకొండున్నర కావొస్తోంది "మీరు ఆఫీసుకి వెళ్ళలేదా" అన్నాడు సుందర్రావు.

"అక్కర్లేదండీ. రెండు గంటలకి వెడతాను" అన్నది సుమిత్ర.

"ఏం సీతా ఏమీ మాట్లాడకుండా యిలాగైపోయావేమిటి?- ఏమండీ, మా సీత యింత నిశ్శబ్దంగా వుంటుందా ఎప్పుడూ - మీరు ఎప్పుడూ దాని వాగ్ధోరణిలో మునిగిపోతుండాలేమోనని నేను భయపడుతుండేదాన్ని."

సుందర్రావు నవ్వాడు. "నేనండీ నాక్కూడా వదనాయే నండీ సీతమాటలంటే—మీదగ్గర క్రొత్తగా వుంది." అన్నాడు.

సీత మళ్ళీ కిలకిల నవ్వింది. "మరి! ఏనాడైనా [illegible] మోహితబ్బాలా [illegible] నా సుమిత్రతో చెప్పుకోగలిగినవి లక్ష వుంటాయి-అవన్నీ మీముందెలా ఎల్లా?" అని సుమిత్రవంక చూసింది.

సుమిత్ర చాలా అందంగా వుంది. చిన్నప్పుడే అంతా అనుకునేవారు. అప్పుడు బాగా సన్నగా వుండేది, అతి నాజూకు అనిపించేలా. ఇప్పుడు కొంచెం లావుకొచ్చినట్లుంది, ఒక్కదనం వచ్చింది. చేతులు మొగలిరేకుల్లా వున్నాయి—మెత్త, నునుపు. వింతగా [illegible] పువ్వులున్నాయి: కొటుకి ప్రతిగా కళ్ళు అతిస్వచ్ఛంగా తెల్లగావున్నాయి—టాక్సీ యింటికి చేరలోగా సీత గమనించింది సుమిత్రను.

"అంతగా మారిపోయానా సీతా! అంతదీగా చూస్తున్నావు. నువ్వుమాత్రం మారలేదేమిటి—పూర్తిగా గృహిణివై పోయావు!" అన్నది ఆమె—"ఇంతకీ పిల్లలేరేమిటి?" అన్నది.

"వీడు బాబీ, అది చిట్టి—అసలుపేర్లు చెప్పను కేము— నవ్వుతారు మీరు." అన్నాడు సుందర్రావు.

చిన్న యింటిముందు ఆగింది టాక్సీ. గేటుదగ్గర ఒక పని మనిషి కూర్చునివుంది. సుమిత్ర దానికి యింటి తాళంచెవి యిచ్చి, ముందుకు వెళ్ళి, టాక్సీవాడికి డబ్బిచ్చేసింది 'అదేమిటండీ!' అని సుందర్రావు అంటున్నా వినిపించుకోకుండా.

పనిమనిషి తాళంతీసి వచ్చి, సీతచేతుల్లోంచి చిట్టిని తీసుకుంది. ముందుగదిలో ఒక్కటి సోఫా సెట్టు, రేడియో, ఒకమూల బల్లమీద పత్రికలు. అద్దాల బీరువాలో పుస్తకాలు—గదినిండా అక్కడక్కడ పెయింటింగ్సు, పరిశుభ్రం చూపించే అందమైన చిన్న చిన్న వస్తువులున్నాయి. సీత యివన్నీ ఒకసారి కలయచూసి, రెండో గదిలోకి వెళ్ళింది. అక్కడ ఒక మంచం, డ్రెస్సింగు టేబిలు అద్దం బీరువా వున్నాయి. ఆ తర్వాత రెండుగదులు - ఒక గది చాలావరకు ఖాళీగనే వుంది. ఒక అలమారలో కంచం, చెంబులు, టీసెటు మాత్రం వున్నాయి. చివరంది వంటిల్లు.

సామాను లోపల పెట్టించి, సుందర్రావుని కూర్చోమని చెప్పి, సుమిత్ర లోపలికి వెళ్ళింది. "ఏం? వచ్చిందా నా సంసారం?" అన్నది.

సీత అంతా కలయచూసి "చాలా చేర్చావే, సామాను, ఒంటరిదానికి?" అన్నది.

"ఒకర్తెయినా సామానులు అవసరాలు ఎక్కువేగా. ఏది లేకుండా గడుస్తుంది?-కాఫీ త్రాగుతారా?—ఫ్రిజ్ వుంది. అది లేకపోతేమంచి యిడ్లీలు తెప్పిస్తాను." అంది సుమిత్ర.

"ఇప్పుడేమీ వద్దు - స్నానంచేసి భోజనంచేస్తాము. నాకు అక్కడ యిదివరకే భోజనం అలవాటు. ఆయన పదింటికే టిఫిను తినివెళ్ళి, ఒంటిగంటన్నరకి భోజనానికి వస్తారు. అందాకా వంట మనిషి అలా అన్నీ వేడిగా వుంచాల్సిందే. పిల్లలకేమో వేళ వంట తొమ్మిదిన్నరకల్లా [illegible]. అసలే పిల్లలేమిటి. వాడికి ఇక్కడి కారం తినకుండా వాకే! ఉప్పు వేసి కూరలు వుడికించి, కొంచెం వెజిటబుల్ సూప్ చేసి పెడేస్తాను వాడికి. వాడి వంట మాత్రం నేనే చేస్తాను."

చెప్పుకుంటూ సీత యివతలికి వచ్చింది. డ్రాయింగురూముని ఆనుకుని వున్న ఒక గదిలో పెట్టించింది వాళ్ళ సామానుని సుమిత్ర.

"ఇక్కడ యింట్లో గది వున్నదేమిటే!—ఖాళీగా వుంచేం యెందుకని?" అన్నది సీత.

"నేను చదువుకోవడం, వ్రాసుకోవడం యీ గదిలో—[illegible] మా ఆఫీసు వాళ్ళెవరైనా వస్తే మాట్లాడానికి వుంటుంది. [illegible] కుర్చీలు [illegible] వేయించాను."

అందరి స్నానాలు అయ్యేసరికి 12-30 అయింది. సుమిత్ర వడ్డించింది.

"మీరు వంటచేసుకుంటారా?" అన్నాడు సుందర్రావు భోజనానికి కూర్చుంటూ.

"సాధారణంగా చేసుకుంటాను. బద్ధకమనిపిస్తే హోటలునుంచి తెప్పిస్తాను. నా సమ్మోన బంటుని చూశారుగా. ఇక్కడే దానిల్లు. ఎప్పుడు కేకేసినా పలుకుతుంది. ఇవాళ్ళ నుంచి రోజల్లా యిక్కడే వుండమని చెప్పాను-చాలా మంచిది."

బాబీ అన్నం తినడానికి పేచీ పెడుతున్నాడు. అది కాదు యిదని, యిది కాదు అదని వాళ్ళమ్మని వేధిస్తున్నాడు.

"ఏం? మీవాడికి నచ్చినట్లు నావంట!" అన్నది సుమిత్ర.

సీత వాడిని విసిగిపోయింది. "నా—వాడి చిత్రమే [illegible] అన్నీ—ఆపేసుకు యిల్లా పెట్టు." అన్నది. చివరికి పెరుగు అన్నం మాత్రమే తిన్నాడు వాడు.

'సాయంత్రం నేను వండేస్తాను వీడికి" అన్నది సీత.

సుందర్రావు వంట బాగుందన్నాడు. "హాస్టల్లో వుండలేరా నండీ ఒంటరిగా ఎలా వుంటారు యిల్లా?" అన్నాడతను.

"ఏం, చింతా లేకుండా హాయిగా వుంది యిక్కడ. ఇక్కడుంటే స్వతంత్రం అక్కడుంటుందా ఏమిటి?" అన్నది సీత.

భోజనాల తర్వాత సుందర్రావు పడుకున్నాడు. బాబీకూడా పడుకున్నాడు.

సీతకి నిద్రరాలేదు. [illegible] అని పైన దాకా మీద ఎంతోసేపున్నది పంపించింది పక్కనవిప్పిన సుమిత్ర.

"నువ్వు ఆఫీసుకి వెళతానన్నావుగా—తర్వాత వస్తుంటావు కదే, చెప్పు ఖబురేమిటి?" అంది సీత—రేడియో త్రిప్పుతూ.

"ఏమున్నాయి? యీ మధ్య మనవూరు వెళ్ళొచ్చాను. [illegible] నువ్వు సంక్రాంతికి రాలేదని చాలా యిదవుతున్నారు-ఏదా అక్కడి ఖబుర్లు నేను చెప్పేదేమిటి?

ఆ రాతలు వ్రాసుకుంటున్నావుగదా మరి! వాటితో బాటుగా ఆ చిత్రాలు లేవు నీకు."

సీత నవ్వింది. "ఏమిటో, ఆ చిత్రాలు వ్రాసుకునే తీరిక ఎక్కడిది? ఈ పిల్లలతోనే సరిపోతుంది. పోనిద్దూ. యింక ఆ మాటకు, పిల్లలే అనుకో — ఏదో మధ్యలో ఏమైనా — నువ్వు యిల్లా వున్నావు. స్వతంత్రంగా — నీ యిష్టమైన పని చేసుకుంటావు, కావలసినది తెచ్చుకుంటావు — ఒకరి నిబంధన ఏమిటి నీకు? — మా అదృష్టం వేరు."

సుమిత్ర మాట్లాడలేదు. చిన్నగా నవ్వింది.

"అల్లాగని నేను మహా సంతోషిస్తున్నాననుకోకు. మీ లాగ చాలా మంచిగా వున్నాను — కాని ఆ భేదం భేదమే." అన్నది సీత వంటకి వెళుతున్నట్లుగా.

"నువ్వు పాడేదేమిటి — పాట. ఏ. పాట?" అడిగింది కొంచెం ఆగి.

"అవును. పైన యింట్లో డిపార్టుమెంటు వాళ్ళు దగ్గరగా వుండే ఏదో దానితోబాటు — అది మాకు పనికివచ్చేది. అందుకే తొందరగా ప్రయాణమవుతాను."

"నీ కెం జీతం యిస్తారు?" చటుక్కున అడిగింది సీత.

"నాలుగొందల యాభై వస్తుంది."

సీత తెల్లబోయి చూసింది. "అయినా నీకు ఎందుకు పాటల వస్తుంది — ఏం లాభం! అంత ఆ పైనగా ఖర్చు దానికే వుంటుంది. పరిస్థితులంత ఆఫీసరు — దాక్టరు పరివారం వుండాలి. కంపెనీవాళ్ళ కారు యిస్తారులే. బంగళా యిస్తారు. బొమ్మకొక్క తెండక్కే పోతుంది నీకు ముస్తాబు. కలిసి వాటు వారి గదికి మాటకు వారిగదికి వెళ్ళి పిలకపడిపోయాయి. ముసలోగలో చంపుకుంటాము కొంటె గనీ. నీకలాగే పైన యింట్లో వాళ్ళ పోతుంది వంటయింది. తోటమాలి. డ్రైవరు — వీళ్ళతో సతమతమవడంతో సరిపోతుంది టైము. అంతే దానో సుఖాలు లేవని కాదుగాని, వాగితే చెబుతున్నాను." అన్నది సీత.

సుమిత్ర లేచి టైము చూసుకుంది. "టైము సరి — ఎవరికి తగ వుద్యోగాలు వాళ్ళకి చూపిస్తూనే వుంటాయి — టైమయింది, ముఖం కడుక్కుని వస్తాను. ఆఫీసుకోగా వస్తుంది." అన్నది. ముఖం కడుక్కొని వచ్చి, బొట్టు పెట్టుకునేసరికి బైట హారను మోగింది — కొత్త మనిషిలా డ్రైవరు వచ్చి నమస్కారం పెట్టి తలుపుదగ్గర నిలబడ్డాడు.

"ఇది సెలవు కొన్నాళ్ళు." అని ఒక చిన్న సైజు డ్రైవరు కిందకి "వస్తుంటావుగా వచ్చినప్పుడు ఏం కావాలన్నా పనివాళ్ళు వుంటారు. కావాలంటే ఆ కారులో డ్రాయరు వున్నాయి. సాయంత్రం టీకి. టిఫిను బైటకి వెళ్ళి తీసుకుందాం. ఇక్కడేమీ ప్రయత్నం చేయకు." అని సుమిత్ర కలిసిపోయింది.

సీత పోవాలని వాలిం . తనకి సుమిత్ర నేర్పిన పుస్తకం మొదట్లో కూడా చెప్పినా అర్థం కాలేదు. తన దగ్గర అల్లా వుంది. తీవ్రంతో నే చేరాను పెళ్ళి కాని అయానికి దగ్గర తక్కువేమీ తను మొదట్లో యిష్టపడలేదు. తన తర్వాత పుస్తకాలు చూసి, తండ్రి ప్రతిమాని గుర్తున్న అదృష్టం వుంది. కంపెనీవాళ్ళ దగ్గర వుంది ఇంటర్వ్యూకి వెళ్ళి యిటు సుంద్రరావు ఎవిమీదన దగ్గరగా సంపాదిస్తున్నారు. కంపెనీవాళ్ళకి అతను అభిమానం సుందరరావు. కాని — తనకి, ఆయనకి అర్థం కాని విషయం లేదన్న తెలుసు సుమిత్రకి.

కళ్ళు మూసుకుంది సీత. ఎంతో బాగా వుంది. కళ్ళు మూసుకుని ఒక చిన్నారి పెట్టె — తన యిష్టం వచ్చినంత ఎత్తుగా, యిష్టం వచ్చినట్లు గదిలో పెట్టి చిన్నారి పెట్టె — కనిపిస్తోంది. విశాలమైన అరే కిం వుంది దానికి, తన చిక్కులు విడిపోయి ఎగరడానికి. సుమిత్ర అల్లాగే కనిపిస్తోంది. ఆకాశంనుంచి క్రిందికి లాగేవాళ్ళు లేరు. తనకి కనిపించనంత ఎత్తు. క్రిందనుంచి విడిచేవారం పరిమితం — అంతవరకే తన ప్రయాణం.

చిట్టి కిందనున్నది మంచం మీద. దోమ తెర కత్తిరించి దాన్ని ఎత్తుకుని బైటకి వచ్చింది సీత.

సుందరరావు పిలిచాడు "కొంచెం మంచినీళ్ళు సీతా!" అని. ఒక చేతో గ్లాసు పుచ్చుకుని, అతని కిచ్చింది సీత.

"మా చెల్లెలు ఆఫీసుకి వెళ్ళిందా?" అన్నాడు తను మంచినీళ్ళు త్రాగి.

"ఆ" అని గ్లాసు తీసుకుని లోపలికి వెళ్ళింది ఆమె. అతను పోల్చుకోలేకపోయాడు.

"ఈ ఫ్లాటు అంతా నేను అన్న మాట. నేను కోరిన పని చూసుకోవడం ప్రారంభిస్తాను. ఎవరూ చెప్పడానికి యిల్లా లేదు వారికి. రాగానే టెంపరరీగా పని చూసుకోవడమే. ఇలాగే — యీ సంసారంతో నే యిల్లాంటి అధికం ఎక్కువైపోయింది." అన్నాడతను తనలో తను అనుకుంటున్నట్లుగా.

"నేను పిల్లలు కట్టుకోమా మిమ్మల్ని వని చూసుకోవద్దా? వెళ్ళండి మహారాజులా." — చిట్టికి పాలు పడుతూ చూస్తూన్నది సీత.

సుందరరావు తెల్లబోయి ఆశ్చర్యపోయినట్లు చూశాడు. పుస్తకాలు తీసి, పుస్తకం ఒకటి తిరగవేస్తూ చదవడం మొదలు పెట్టాడు.

——ఏడున్నర కల్లా హోటలు చేరాగా — టిఫిను. ప్లేట్ పాకెట్ తెచ్చి చింది సుమిత్ర. వాళ్ళు హాయిగా తిన్నారు. బిల్లు సుమిత్రే యిచ్చింది, సుందరరావు ఎంతో పట్టుబట్టి నా వినిపించుకోకుండా. "ఇక్కడున్నన్నాళ్ళు నా అతిథులు మీరు" అన్నది.

వాళ్ళు మెట్లు దిగుతుంటే ఒకతను పైకి వస్తూ కనిపించాడు. సుమిత్రకి నమస్కారం చేసి "నేను జ్ఞాపకమున్నానాండీ?" అన్నాడు.

సుమిత్ర ప్రతి నమస్కారం చేసి "ఆ — మీ సంఘం కార్యదర్శి కదూ!" అన్నది. "అవునండీ" అన్నాడతను.

"మీ సంఘం కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయా?" అన్నది సుమిత్ర. అతను ఏదో చెప్పాడు.

"వస్తానండీ." అని నమస్కారం పెట్టి వెళ్ళిపోయాడు.

కారులో ఎక్కుతూ సుమిత్ర. కారు స్టార్టు చేస్తోంటే అతనే మళ్ళీ గబగబ వచ్చాడు. అతని ప్రక్కన మరో యిద్దరు యువకులున్నారు.

"క్షమించాలండీ. క్షమించాలి. మిమ్మల్ని డిస్టర్బ్ చేస్తున్నందుకు — వీరు కూడా మా సమితి కార్యనిర్వాహక సభ్యులండీ. మీ దర్శనం కోసమని —" అన్నాడతను.

వాళ్ళిద్దరూ నమస్కారాలు చేశారు.

"ఆ నాటకానికి రావటం వల్ల, మా సంఘానికి ఎంతో మా కార్యక్రమాలకి ఎంతో విలువ వచ్చిందండీ —" అన్నాడు ఒకతను.

సుమిత్ర నవ్వింది. "ఎంతమాట! అంత పెద్ద స్తోత్రాలు భరించలేను నేను—ఏదో నా శక్తికి తగిన కృషి. అంతే." అన్నది ఆమె.

ఆమె నోటివెంబడి వచ్చిన మాటలు వాళ్ళు ముగ్ధులై అతి శ్రద్ధగా విన్నారు. "వస్తామండీ—మీ పరిచయభాగ్యం కలిగినందుకు చాల సంతోషం." అన్నారు. వెళ్ళిపోతూను.

సుమిత్ర చిరునవ్వుతో సీతవంక చూచి అడిగింది "నేను చాలా చెప్తాను తెలుసా?" అని.

"తెలియకేం! పేపర్లలో చూస్తూనే వున్నాం కదా!—నేను చెప్పుకుంటానంటే వాళ్ళ వప్పుకున్నారు కాదు, అన్నిటితో పాటే అది అల్లాగపోయింది."

సుమిత్ర ముఖాన నవ్వుపోయింది. చటుక్కున సుందర్రావు వంక చూసింది. అతను సీత వంక ఒకసారి చూసి తలతిప్పుకున్నాడు—సుమిత్ర చూపుని ఎదుర్కోలేక అతను.

"ఎక్కడికి వెళదాం యింక!" అన్నది సీత.

"సినిమాకి వెళదామా? పబ్లిక్ గార్డెన్సుకి వెళదామా? అల్లా టాంక్ బండమీద నడుద్దామా?" అన్నది సుమిత్ర.

"వాకింగ్!" అన్నాడు వాని. సుమిత్రకి నవ్వొచ్చింది. "కాన్వెంటులోకదూ వీడు చదువుతున్నాడు—అందుకే యీ యింగ్లీషుమాటలు. ఏరా! తెలుగు మాట్లాడవా నువ్వు?" అన్నది వాడి బుగ్గ గిల్లి.

"నో అయిల్ స్పీక్ ఇన్ ఇంగ్లీష్." అన్నాడు వాడు. సుమిత్ర పకపక నవ్వి, వాణ్ణి దగ్గరకు తీసుకుంది.—

—ఆ తర్వాత నాలుగురోజులు గడిచాయి.

సుందర్రావుపని ఎక్కువయింది. సుమిత్ర ఒకరోజు సెలవు పెట్టి తెలిసినవాళ్ళ కారు ఒకటి తీసుకొచ్చి, చూడదగినవన్నీ చూపించింది సీతకి. ఎక్కడికెళ్ళినా ఎవరో ఒకరు సుమిత్రని ఎరిగున్నవాళ్ళు కనుపిస్తున్నారు. ఏదో విధంగా ఆమె విద్యని, ఖ్యాతిని పొగుడుతున్నారు. సుందర్రావు చెప్పాడు [illegible] బ్రాంచి ఆఫీసరు కూడా సుమిత్ర చాలా సమర్థురాలైన ఆఫీసరని చెప్పాడని.

ఓ నాడు సినిమాకి వెళ్ళారు అంతా కలిసి. చిట్టి సినిమా ఆరంభించగానే నిద్రపోయింది పేచీ లేకుండా. సినిమా చూస్తున్నంతసేపూ సీత మనస్సు ఏమీ బాగుండలేదు. ఏమిటో నిరుత్సాహంగా వుంది. చీకట్లో సుమిత్రవంక చూసింది. ఆమె ఆమె కళ్ళల్లో మెరుపు కనిపిస్తోంది. ఆమె కూర్చున్న తీరులోనే ఓ [illegible] వుంది. ఆమె చూపులో ఒక [illegible], ప్రతి కదలికలో ఒక చైతన్యం వున్నాయి. ఆమె జీవితంలోని చైతన్యం తొణికిసలాడుతోంది అనుకుంది సీత. తన సంగతేమిటి? దైనందిన కార్యక్రమాలలో ఓ వరవడిగా నడుస్తుంది తన జీవితం. చెరువులో నీరులాగా తన జీవితానికి కదలిక లేదు. సుమిత్ర ఓ సెలయేరు—గలగలలాడుతూ, క్రొత్త దిశాలతో పరుగులు తొక్కుతూ వురుకులతో పరుగులతో ప్రవహించే సెలయేరు.

సీత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ముత్యాల్లాంటి రెండు కన్నీటి బొట్లు బుగ్గలమీదనుంచి క్రిందికి జారాయి. ప్రక్కకి తిరిగి ఆయన్ని చూసింది. చీకటిలో లీలగా కనబడింది ఆయన ఆకారం. తనకి యీర్ష్యా? సుమిత్రని చూస్తే ఎందుకో తనకి [illegible]. [illegible] వుంది.

కానీ—కానీ—తన జీవితంలో లోటు లేదు. తను కర్తవ్యం కాని విషయాలు, అర్థం చేసుకునే అవకాశంలేని విషయాలు ఎన్నో వున్నాయి. సుమిత్ర వున్న ఆ మెట్టుకి, ఆ సంస్కార స్థాయికి ఎక్కడానికి తనకి అర్హత, అవకాశం లేవు—సీతకి యీ ఆలోచనలు పూర్తిగా [illegible].

తనని బంధించి, పైకి వెళ్ళనివ్వక, [illegible] అందుకే అవకాశం లేకుండా చేశాయి యీ పెళ్ళి, యీ పిల్లలు, సంసారం. తనలోని విద్యాభివృద్ధికి ఉత్సాహానికి వేరుమార్గం లేదు. ఇదే తన జీవితానికి పరిధి. ఈ గిరిలోపలనే ఆనందం పండించుకో అని విధించబడింది.

సీతకి మెలుకువవచ్చింది [illegible]. చటుక్కున లేచి బైటికి వెళ్ళిందామె—అక్కడ నిలబడలేకపోయింది. సుందర్రావు లేచి వస్తాడని తెలుసు. గట్టిగా కళ్ళు తుడుచుకుని వెనక్కి తిరిగేసరికి, అతను ఎదురయ్యాడు.

"ఏమండి—వికారంగా వుండి యిల్లా వచ్చాను. తగ్గుతుంది యిప్పుడు." అన్నది ఆమె మెల్లిగా.

ఆ రాత్రి సుమిత్ర త్వరగా నిద్రపోయింది. సీత పాపాయికి కావలసినవన్నీ సర్దుకుని, పడుకునేసరికి పన్నెండయింది.

సుందర్రావు చదువుతున్న పేపరు మడిచి పడేశాడు. "చూడు సీతా!" అన్నాడు.

"చెప్పండి"

"మీ సుమిత్ర పెళ్ళి చేసుకోదా అసలు?" అన్నాడు.

"ఇప్పుడెందుకొచ్చింది ఆ ప్రశ్న మీకు?"

"నాకు నీ ఉద్దేశం వుంటే ఓ సంబంధం చెబుదామని."

"ఎవరేమిటి?" అన్నది సీత కొంచెంసేపాగి.

"మా వేణు"—సీత మాట్లాడలేదు. ఒక పని విషయమై వాళ్ళ [illegible] "పెళ్ళి, సంసారం, బంధాలు అంతా అక్కరలేదు నాకు—హాయిగావుంది. గోల, చింతా లేకుండా. పైకి వస్తోంది—[illegible] దాని కెందుకు పెళ్ళి—బంధనం కాకపోతే." అన్నది.

అంతటితో ఆ సంభాషణ ఆగిపోయింది.

—"తప్పు చేశారండీ మీరు." అన్నాడు సుందర్రావు మర్నాడు ప్రొద్దున్న కాఫీలప్పుడు.

"ఎప్పుడే?" అన్నది సుమిత్ర సీతవంక చూసి.

"మరి వెళ్ళొద్దూ? ఇప్పటికే నాలుగు రోజులయింది వచ్చి—సెలవు యీ రోజుతో అయిపోతుంది. ఇంకా వుండమనేమిటి?" అన్నది సీత.

"మా సీత యిల్లు వాకిలి [illegible] బెంగపెట్టుకుంటుందండీ—పాలవాడు, పనివాళ్ళు [illegible] గోలపడి పోతుంటారని తన వూహ." అన్నాడు సుందర్రావు నవ్వుతూ.

సీత అకస్మాత్తుగా నవ్వింది. "సుత! మీరు లేకపోయినా నాకు బెంగ లేదు కాని—పిల్లవాళ్ళ కోసం మాత్రం బెంగే. ఏంకే?" అంది.

"ఎల్లుండి రాత్రి నాగపూర్ గాం వుండి యిక్కడ. ఉంటారా? అవతెల్లుండి వెళ్ళిపోదురు గాని" అన్నది సుమిత్ర సంతోషిస్తో.

"మరి చెప్పరేం? తప్పకుండా వుంటామండీ. ఏం సీతా?" అన్నాడు సుందర్రావు హుషారుగా.

"మా సీత ఎల్లాగూ వుంటుంది. అడిగే దేమిటి?"—అన్నది సుమిత్ర.

* * * *

కారు మంచి ప్కినుమీద మెత్తగా జారిపోతోంది రోడ్డు మీద. సుమిత్ర ఒళ్ళో మల్లెపూలవాసన గుప్పున వేస్తోంది. చీకట్లో సుమిత్ర ఒంటినున్న ఆభరణాలన్నీ ప్రకాశవంతంగా మెరుస్తున్నాయి. తెగిన జ్యోతిని సవరించుకుంది సుమిత్ర—చేతినున్న గాజులు గలగలమన్నాయి. ఉంగరాలు, గాజులలోని రాళ్ళు తళుక్కున మెరిశాయి.

"సీతా, ఎన్నాళ్ళకెన్నాళ్ళకో అంటున్నావు మా సుమిత్ర దొడ్డ దాలి, మా డాలని—మా ఆవుగారి ఎల్లా వుందో చెప్పవేం?" అన్నాడు సుందర్రావు.

"ఏం చెప్పేదముంది? అక్కడి జనమంతా చెప్పారు. ఏనాడు మెచ్చి అంతా గౌరవించారు. నా అభిప్రాయ మెందుకు?" అన్నది సీత.

సుమిత్ర తనచేయి సీత భుజంమీద వేసింది. "అలా కాదు. నీ అభిప్రాయమే కావాలి నాకు—అందరూ అనే మాటకేం లే." అన్నది.

సీత మాట్లాడలేదు. కారు యింటికి చేరింది. డ్రైవరు మల్లెపూల దండలు, ఇతర సామానులు తెచ్చి లోపల పెట్టి సలాం చేసి వెళ్ళాడు.

లోపలికి వెళుతూనే, తన గదిలోకి వెళ్ళి డ్రెస్సు మార్చుకుని, చీర కట్టుకుని వచ్చింది సుమిత్ర. తెగిన ముంగురులు, బంగారు రంగు, పల్లగా దిద్దబడిన కళ్ళు, కనుబొమలు, కెంపుల్లా మెరుస్తున్న పెదిమలు—సీత కళ్ళు మరల్చుకోలేనంత అందంగా వుంది సుమిత్ర.

"భోజనం చేదాం పదండి" అన్నది సుమిత్ర. భోజనం చేస్తున్నంతసేపు సుమిత్ర నవ్వుతూ, మాటాడుతూ, యెంత చేసినా తనివి తీరనట్లు తొందరపడుతోంది. ఆమె కంఠం గలగలలాడుతూ, మువ్వలు మోగించినట్లుగా శ్రావ్యంగా వుంది. అలవాటులేని లావణ్యం చూసి పార్వతి యిల్లాగే వుండేదేమో అనుకుంది సీత.

"రంగు కడిగేసుకుపోతే, ఏమీ కాదా ముఖం!" అన్నది సీత.

"ఏమౌతుంది? ఏం కాదు—అలవాటు లేనివాళ్ళకి తెల్లగా పీక్కుపోయినట్లు వుంటుంది ముఖం." అన్నది సుమిత్ర.

భోజనాలయ్యాక వాళ్లు చాలాసేపు కూర్చున్నారు కబుర్లలో. సుమిత్ర తనకిష్టమైన బెంగాలీ నటరాజవిగ్రహాన్ని చూస్తో నిలబడింది చాలాసేపు.

పన్నెండైనా సుందర్రావు లేచి, "నిద్రొస్తుంది. నీకు నిద్ర రావటంలేదా?" అన్నాడు సీతవంక చూసి.

"మీరు పడుకోండి." అన్నది సీత. అతను వెళ్ళిపోయాడు.

కొన్ని క్షణాలు మౌనంగా గడిచాయి. సుమిత్ర నిట్టూర్చింది. "ఇన్నేళ్ళకి ఇప్పుడు కనిపించావు—ఇంకెప్పటికి కనిపిస్తావో మళ్లా?"

"మేమే రావాలని ఏమిటి? నువ్వు రాకూడదూ? హాయిగా వుంటానికి నీదాని కదా?—సుమిత్రా, ఎన్నైనా చెప్పు. చదువుకున్న వాళ్ల దారి వేరు, చదువుకోనివాళ్ళ దారి వేరు—డబ్బు హోదా ఎన్నైనా వుండొచ్చుగాక. ఆ తరహా రాదు." మాటాలుగా ఆవేశ పూరితమైంది సీత కంఠం.

"అల్లా అంటావేం సీతా? చదువుకుని నేను బావుకున్న దేమిటి—నీకు తక్కువైం దేమిటి?" అన్నది సుమిత్ర చేతులకి, చెవులకి వున్న నగలు తీస్తూ.

"నీకర్థంకాదు సుమిత్రా, ఎల్లాగూ తప్పదు జన్మాంతం. అప్పుడు చదువుకోలేదా—అంతే. ఇక ఎప్పుడూ అంతే—నా అంతట నేనిప్పుడు ఏదైనా నేర్చుకుందామన్నా తగిన అవకాశం లేదు. అసలు నా అంతంతమాత్రం చదువే చదివాను. ఇక యీ జన్మకి కుదరదు పైకి వెళ్ళేమార్గం మాకు—ఈ పెళ్లి, సంసారం, పిల్లలు వీటిల్లోపడి ఏమీ తెలియక, ఏమీ పట్టక అజ్ఞానమైపోయాను" సీత కంఠం గద్గదికమైంది.

సుమిత్ర దగ్గరగా జరిగింది సీతకి. "చూడు, నేనేదో సాధిస్తున్నానని, ఆ స్థితిలో వున్నానని అనుకుంటున్నావు నువ్వు—ఆ సంగతి నీకు తెలియడంలేదు సీతా!"

సీత కళ్లల్లో నీళ్లు తిరిగాయి. "నన్ను ఓదార్చాలని అంటావు—నాక్కూడా మా నాన్న చదువు చెప్పించి, ఏ సంగీతమో, ఏదో చెప్పిస్తే నేనుకూడా పైకి వచ్చేదాన్ని కాదూ?"—సుమిత్ర మాట్లాడలేదు.

సీత అన్నది "చిట్టి దీపం వుంచే లేస్తుంది. ఆర్పేయి అది." అని.

సుమిత్ర లేచి ఆర్పేసి వచ్చింది. సీత చేతులు తన చేతుల్లోకి తీసుకుంది. "పైకి రావటమంటే ఏమిటి సీతా? కొంత పేరు, డబ్బు, హోదా కదూ? ఏమిటో పైకి రావటం, ఇప్పుడు గొప్పతనం కొందామంటావు నువ్వు—నేను సుఖపడుతున్నాననా? అవాళ అయితే మీరున్నారు, యీ దంపతులు, విగ్రహం చూడడానికి, నాకు విలువ యిచ్చారని సంతోషించడానికి—నా ఎవరుంటారు? చీకట్లో, అర్ధరాత్రివేళ తలుపు తెరుచుకుని, ఆ దంపతులు అలా వచ్చి, చెవుల్లో ఆ చప్పట్లు మార్మోగుతోంటే ఒంటరిగా వుండడానికి భయంవేసి, యింట్లోని దీపాలన్నీ వేసుకు కూర్చుంటాను."...

కొంచెం ఆగి, "నా అనుకుందికి కల్పించుకోవాలని దూరంలో వున్న అమ్మ, నాన్న నా దగ్గిర వున్నా నాకు శాంతి నివ్వలేరు సీతా—"

ఆమె చేతులు చల్లగా వణికాయి; ప్రేళ్ళు ఏమీ తోచనట్లు సీత చేతుల్లో కదులుతున్నాయి.

"తోటిదానివి కాబట్టి నీతో చెప్పుకో గలుగుతున్నాను. నన్ను అపార్థం చేసుకోకు. నువ్వు ఆయనవంక చూసి నవ్వితే, ఆయన నీవేపు యిష్టంగా నవ్వుతోంటే—అప్రయత్నంగా యిది గమనిస్తోంటే అర్థమైంది ఆలోటు ఏమిటో. నీకు తెలీదు నీ జీవితంలో ఎంత సంపూర్ణత్వం వుందో, ఆ పిల్లలకోసం కష్టపడటంలో, ఆయనకోసం శ్రమించడంలో నువ్వు చూపే శ్రద్ధ చూస్తోంటే— నీ జీవితమే అందుకు అర్పించేస్తున్నావని తోస్తోంటే — నీలో ఔన్నత్యం కనిపిస్తుంది. నీలోంచి ఒక ప్రేమపూరిత వాహిని, ఒక త్యాగి వెల్లువలో కొన్నంతిని ముంచెత్తివేస్తుం దనిపిస్తుంది... సీతా, నీ కళ్ళల్లో లోతు నీ కర్థం కాదు. అద్దంలో చూసుకుంటే కన బడదు. నీ చిట్టివేపు నువ్వు చూస్తోంటే కనబడుతుంది..."

సీత మెల్లిగా తలెత్తి, సుమిత్ర కళ్ళలోకి చూడ్డానికి ప్రయత్నిస్తోంది. ఏముందో వెతకాలనుకుంది. సుమిత్ర తన అర చేతులు చెంపల కదుముకున్నది.

"నేనేమిటో పైకి వచ్చావంటావు—కానీ నీలాగా పైకి రాలేదు సీతా నేను. నీకు భవిష్యత్తు వుంది. అనంతమైన భవిష్యత్తు వుందనిపిస్తుంది. మూడు జీవితాలు నిన్ను ఆధారం చేసుకుని, నిన్నల్లుకుని వున్నాయి. రెండు జీవితాలు మలచి, వ్యక్తిత్వాలు రూపొందించి—యింక ఎన్నో చెయ్యాల్సిన భవిష్యత్తుంది. నీ జీవితానికి ఒక అర్థం, ఒక పరిపూర్ణత్వం వున్నాయి. నాకు ప్రాణం విసిగిపోతోంది—ఈ హోదా, జీతాలు, గౌరవాలు—కాని నేను జీవితంలో ఒకభాగాన్ని చూస్తున్నాను. ఆ భాగం యింక యిక్కడికి అంతంచేసి యింకా ఎన్నో చూడాలి అనిపిస్తుంటుంది నాకు. లేకపోతే ఎన్నో అనుభూతులు, మమతలు, నాకు అర్థం కాకుండా వుండిపోతాయి."......సీత కిదంతా అర్థమౌ నంది. కానీ—ఆమె యింకా నిర్ధారణ చేసుకోవా లన్నట్లు సుమిత్ర ముఖంలోకి చూస్తోంది.

"సీతా, నేను స్వేచ్ఛగా వున్నాననుకున్నావు—ప్రచండమైన ఎడారిలో విడిచేస్తే నువ్వనుకొనేటంత స్వేచ్ఛ వుంటుంది— అల్లాంటిదే నాదీ. ఆస్వేచ్ఛ భరించడం కష్టం సీతా!......" సుమిత్ర కంఠం వణుకుతోంది. సీత ముఖంలోకి వెతుకుతూ, తడిచి తడిచి చూస్తున్న కళ్లు, చీకట్లోకూడా మిలమిలలాడుతూ కనిపిస్తున్నాయి.

లోపల నానీ కదిలినట్లు అలికిడైంది. సీత చిట్టిని భుజాన వేసుకుని లేచింది "కొంచెం కాలం ఓమూలైనా రాత్రి నిద్రపోగొట్టాలి వాడిచేత. దాహం వేస్తోంది పాపం!" అంటూ లోపలికి వెళ్ళింది. ఐదునిముషాల తర్వాత తిరిగివచ్చింది.

ఒక్కక్షణం ఆగి సుమిత్ర నవ్వింది "చూశావా మరి—అది నీకు తెలీదు-చూడు, అన్నీ మర్చిపో. పసిపిల్ల నిద్రలో నిశ్చింతంగా. చిర్రు లేస్తుంటుంది నువ్వు పక్కన లేకపోతే...పద. బాగోరనే యింత" అన్నది.

—మద్రాసు రాత్రి రైలు హైదరాబాదు విడిచిపెట్టి మెల్లిగా నడుస్తోంది. కను మరుగయ్యేదాకా సుమిత్రని చూశారు సీత, సుందరరావు. లోపలికొచ్చి తలుపు వేశా డతను.

సీత అతనివంక చూసి నవ్వింది. అతనుకూడా నవ్వాడు.

"ఎందుకు నవ్వుతున్నావు?" అన్నాడు.

"మీరెందుకు నవ్వారు?" అంది సీత యింకా చిలిపిగా నవ్వుతూ.

"నువ్వు నవ్వవ తర్వాత, నేను నవ్వకపోతే, నువ్వు ఏడుస్తా వేమోనని—" ప్రక్కనవచ్చి కూర్చున్నాడు,

"ఏడవలేక పోయాను లెద్దురూ!" కిలకిల నవ్వింది సీత.

"చూడండి—మన వేణుకి మీరు చెప్పిన సంబంధం చేద్దాం. ఏం?" అన్నది.

సుందరరావు ముఖంలో ఆశ్చర్యం తొంగిచూచింది. ఎల్లాంటి మనిషిని అర్థంచేసుకోవడం అన్నట్టుగా ప్రశ్నార్థకంగాకూడా వచ్చింది. మరుక్షణం నవ్వి "అల్లాగే" అన్నా డతను.

శిశిరవేదన

శ్రీ సి. నారాయణరెడ్డి

సరస మాఘమాస సుందరి వేంచేసినది
బరిగత్తులను పదనుశరము చూపులతోడ.

నా యెదుట శిశిరకాంత నటించిపోయినది
జలతారు మంచు కుచ్చెలలు దుసికిళ్ళాడ.

చిటిలినది నా అధరపుట మొక్కటే కాదు
మెయిమడతలన్ దాగిన యెడంద సైతమ్ము.

ఘంము వడినది పేద గుండె యొకటే కాదు
పాలరెక్కల భావనా లలిత మూర్తులును.

అనలే వియోగ దగ్ధాకృతిని; అందులో
శిశిరనర్తకి చేల చెరగు గాడ్పులదాడి.

ఇక నేమి యుండిపోయెను గుండెపై క్రొత్త
కుంపటుల్ భుగభుగ రగుల్కొల్పి నటులాయె.

ఐన ఈ బాధ నా కీనాటిదా కాదు;
ప్రతి ఋతువులో ప్రజ్వలితమైనదే కదా!

ఇదిగో వసంతమని యెదపొంగ లేచితిని
అది పికీ కంఠమం దొదిగి కేరింతలిడె.

గ్రీష్మమని యూహించి ముంగిట నిల్చి చూచితిని.
కనులు రెండింట దుమ్మును గొట్టిపోయె నది.

జలద ఋతువంచు మిన్నులు క్రేవ కేల్సాచ
గ్రుడ్లెఱ్ఱజేసి పిడుగులు రాల్చి పోయె నది.

ఓహో శరత్తని మధూహాలను పెంచుకొన
అది చకోరికలకే అంకితమ్మైపోయె.

చివరి కొక చలికాచు చక్కనని ఉప్పొంగ
అది జంట కౌగిళ్ళయందే నలిగిపోయె

మిగిలినది యీ శిశిరమే కదా మరి! ఇదియు
నను దిగంబరునిగా నొనరించ కెటులుండు?

ఇంత కొండంత బాధాతిశయమ్ము నా
మది దాచి పెదవులన్ మల్లికలు పూయింతు.

కొండకోనల నంటుకొనెడు దావాగ్ని కా
దిది; అంతరాల మండెడు బాడబజ్వాల.

ఓ శిశిర హిమధర శిఖాంతలా! చల
న్నీహారికాంచలా! మేను పరచితి రమ్ము.

నడిచిపో నా మొండి యొడలిపై; కాదేని
విడిచిపో ఈ పూలపెండ్లి పందిరిని.

పదేండ్లలో దొరికిన అపూర్వ శాసనాలు

శ్రీ కొల్లూరు హర్షవర్ధన శర్మ

భారతదేశ చరిత్ర నిర్మాణమునకు గల ఆధారము లన్నింటిలో నతి ముఖ్యములు, ఎక్కువ ప్రామాణికములైనవి శాసనములు మాత్రమే. ఉపలబ్ధమైన శాసనాధారములను చక్కగా పర్యాలోచనముచేసి తగిన రీతిని చరిత్ర రచన సాగించవలెను. గత దశాబ్దములో కేంద్రప్రభుత్వ ఆర్కి. శాసన పరిశోధనశాఖల కృషి ఫలితముగ దేశమునందనేక నూతన శాసనములు బయల్పడినవి. అందు ముఖ్యమైనవి కొన్ని శాసనములను గూర్చి ఈ క్రింద వివరింతును.

ప్రపంచమున మహోన్నతములైన శాసనములు చెక్కించి 'భారత శాసన పితా' యని ప్రసిద్ధిగాంచిన మౌర్యవంశీయుడగు అశోకుని కాందహార్ శాసనము మొదట గమనింపదగినది. 1958 సంవత్సరము ఏప్రిల్ మాసమున కాందహార్ (ఆఫ్ఘనిస్తాన్) వద్ద స్కూలు ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ శే అవ్వ యనువాడు దీనిని కనుగొనెను. ఇది గ్రీక్, అర్మాయిక్ భాషలలో కలదు. 'పియోదసస్' అని యుండుటవలన కొందరు ఫ్రెంచి శాసనపరిశోధకులు దీని అశోకుని శిలాశాసనమని ప్రపంచమంతటికి వార్తాపత్రికలద్వారా అందజేసిరి. శాసనలిపి అందముగను స్ఫుటముగను చెక్కబడినది. భాషలుకూడ స్వచ్ఛముగ నున్నవి. అందలి సారాంశమిది.

"ప్రియదర్శిరాజు 10 వ రాజ్యవర్షమున దయా, ధర్మము గలవాడై ప్రపంచమునందలి ప్రజలను మిక్కిలి సుఖింప జేయుచుండెను. అధర్మము క్రమముగ నశించుచున్నది. కొద్ది జంతువులు మాత్రమే ఆహారమునకై చంపబడుచున్నవి. జాలరులు వేటగాండ్రు కూడ జీవహింస మానివేసిరి. తల్లిదండ్రులు వృద్ధులయెడ విధేయులై యుండవలెను. ధర్మవిరతులైనవారి కెట్టి శిక్షయు లేదు. నేటి జీవనము మిక్కిలి సుఖమైనది."

అశోకుని ఇతర ప్రాకృత శాసనములవలె నిదియు ధర్మబోధకమే యయినను అక్షరశః అనువాదము మాత్రము కాదు, మూలమునందు బ్రాహ్మణులు, శ్రమణులు విడిచిపెట్టబడిరి. కారణము ఈ శాసనమెవరికై యుద్దేశింపబడినదో ఆ ప్రాంతమున వారు లేకుండుటయే. చారిత్రకముగ నిది మిక్కిలి ముఖ్యమైనది. అశోకుని శాసన మా ప్రాంతములో దొరకుట ఏమంత అసంభవము కాదు. అలెగ్జాండరుచే పూర్వ మా ప్రాంతమున గ్రీకులకై కొన్ని నివాసములు కల్పింపబడి తరువాత సెల్యూకస్ నికటార్ చే అవి అశోకుని పితామహుడగు చంద్రగుప్తమౌర్యున కిచ్చివేయబడినవి. ఇట్లా ప్రాంతము అశోకునకు పూర్వమునుండియే మౌర్యులపాలనక్రింద నుండెను. అశోకుని శాసనములో యవన, కాంభోజులని పేర్కొనబడినవారీ ప్రాంతమువారే. ఈ ప్రాంతములో తన ఏలుబడిక్రిందగల యవన, కాంభోజులకై ఈ శాసనము గ్రీకు, అర్మాయిక్ భాషలలో వేయించబడినది.

కర్నూలుజిల్లా రాజులమందగిరిలోను, వింధ్యప్రదేశ్ ఝాన్సీ వద్ద గుజర్రాలోనుకూడ అశోకుని మరి రెండు క్షుద్ర శిలాశాసనములు బయల్పడినవి. రాజులమందగిరి శాసనము మాత్రము జబ్బుపడి దీని పరిమాణమును తెల్పుచున్నది.

శ్రీకాకుళముజిల్లా శాలిహుండమువద్ద చైత్యవిహారములో బ్రాహ్మీలిపిలో చిన్నశాసనముగల శిలాఫలక మొకటి దొరికినది. అందు "సంమరాక్షో అశోక సిరితో"—అని కలదు. మౌర్యవంశీయుడగు అశోకుడు కళింగమును జయించిన సంగతి విదితమేగదా. కాని దీని లిపి క్రీ. శ. రెండవ శతాబ్దమునకు చెందినదగుటచే నిందు పేర్కొనబడిన దాత వేరొకడా యని సందియము కలుగుచున్నది.

గుంటూరుజిల్లా అమరావతిలోని మహాచైత్యమునకు దాపున త్రవ్వుచుండగా బ్రాహ్మీలిపిలో ఈ క్రింది శాసనముగల ఫలకమొకటి బయటపడినది "రాజక మరిగాన సంమలిగాన సరివేవకో ం ఉష్ణీసం"—సంఘాలి రాజకుమారి పరివారముతో దానమిచ్చిన రాతిని తెలియుచున్నది. ఈ సంఘాలి రాజకుమారి యెవ్వరో విచారింపదగిన .

మధురా వస్తుప్రదర్శనశాలలో శిథిలావస్థయందున్న ఒక శాసనము కుషాణలిపిలో రెండు పంక్తులలో కలదు. కుడిపై పున శాసనాక్షరములు కొన్ని విరిగిపోయినవి. కుషాణ చక్రవర్తియగు కనిష్కుని పాలన రాజ్యకాలమున బొప్ప వర్మ్యాసి యను ధర్మనందివార్త మునకు చెందిన భిక్షుడు చేసిన ప్రతిష్ఠను తెల్పుచున్నది.

1. "సిద్ధం. మహారాజస్య కనిష్కస్య సం 8 హే ౧ ది ౧ ఏతస్య పూర్వాయాం భిక్షుర్ధర్మనందిస్య ధర్మకథికస్య బాహ్యసహారస్య...

2. ప్రతిష్ఠాపయతి........."

కనిష్కుడు క్రీ. శ. 78 లో సింహాసనము నధిష్ఠించుటచే నిది క్రీ. శ. 81-82 నాటిది. మధుర వద్ద కుషాణచక్రవర్తి యగు వాసుదేవుని 64 వ రాజ్యకాలమున (క్రీ. శ. 142) మహాసేనాపతి వారిచే ఆలయ మొకటి నిర్మించబడి అందు శాక్యముని (బుద్ధుని) విగ్రహము ప్రతిష్ఠింపబడెనని శాసనము కలదు. దీనిబట్టి వాసిష్కునకు నీతనికి గల అంతరము నాల్గు సంవత్సరములు మాత్రమే యని తెలియుచున్నది.

గుంటూరుజిల్లా నాగార్జునకొండలో అచిరకాలములో కృష్ణానదీజలప్రవాహముచే పూర్తిగ కప్పివేయబడును గాన నా స్థలమందలి పురాతనశిథిలములను రక్షించవలెనని పది సంవత్సరములనుండి కేంద్రప్రభుత్వ పురాతత్త్వశాఖవారు అధిక వ్యయము నొనర్చి అతిత్వరితముగ పనిచేయుచున్నారు. తత్ఫలితముగ నచట అనేక నూతనాంశములు తెలియవచ్చెను. పూర్వము దొరికిన ఆధారములను బట్టి ఇక్ష్వాకురాజుల బౌద్ధమతమును గూర్చియే తెలిసి

నది. కాని ప్రస్తుతము లభ్యమైన సాక్ష్యములచే వారు అశ్వమేధ, వాజపేయాది కర్మానుష్ఠించిన వైదిక మతావలంబకులని నిర్ధారణగా చెప్పగలము. బౌద్ధమతమునకు సంబంధించిన వారి శాసనములన్నియు ప్రాకృతమునను, వైదిక మతమునకు సంబంధించినవి సంస్కృతమునను గలవు. ఇటీవల దొరికిన మూడు ముఖ్యమైన శాసనములగూర్చి వివరించగలను. నిర్దుష్టమైన చక్కని సంస్కృత శ్లోకములలో ఏహువల చాంతమూలుని ఏకాదశ రాజ్యవత్సరమున నొక శాసనము గలదు. కార్తికేయ భక్తుడు, తలవర శ్రేష్ఠుడు, సేనాపతి అశ్వకాత్రుడు, గణ పుత్రుడు నగు ఏలి శ్రీ అనువానిచే చక్కని విశాలమైన శివాలయ మొకటి నిర్మించబడినదని కలదు.

"దేశే సుపూజ్యతిథౌ హారీతకహారితసయే దణ్ణకేస్తే కుమారే
సాత్రిస్సేనాపతేయ్యః స్సమరవిజయినః ఖ్యాతకీర్తే రణేక్కః,
ప్రాసాదం గోష్ఠిపుత్రిస్య తలవరవరః కార్తికేయ ప్రసాదాత్
ఏలిశ్రీ శ్రీవిశాలం శుభమతి రకరో త్సర్వ దేవాధివాసం."

దీనిని రచించిన కవిపేరు తెలియదు. కాని ఆది ఇక్ష్వాకురాజుల ప్రాపున నుండెననుటకు సందియములేదు. మహాంధ్ర దేశమున మూడవ శతాబ్దమున నిటువంటి చక్కని కవిత్వము చెప్పగల కవులుండుట మన కెంతయు గర్వించదగినది.

ఏహువలచాంతమూలుని 16 వ రాజ్యకాలమున మరియొక శాసనము గలదు. మహారాజ కుమారుడు మహాసేనాపతి యగు హారితి పుత్ర వీరపురుషదత్తుడు శ్రీ పుష్పభద్రస్వామి ఆలయము కట్టించి, ధ్వజ స్తంభము నెత్తించి, ఆలయస్థితికై గ్రామము నొకదానిని దాన మిచ్చెనని యున్నది. వీరపురుషదత్తుని మాతృ పితృ వంశముల మూడు తరములవారిందు పేర్కొనబడిరి. అగ్నిష్టోమ, వాజపేయ, అశ్వమేధ, బహుసువర్ణకాది యాగములు చేసినట్టియు, స్వభుజబల పరాక్రమలబ్ధరాజ్యశ్రీకుడైన ఇక్ష్వాక వాసిష్ఠీపుత్రచాంతమూలుని ప్రపౌత్రుడును, సగర దిలీపాంబరీష యుధిష్ఠిర రామాదులతో సరియైన వాసిష్ఠీపుత్ర ఏహువలచాంతమూలుని పుత్రుడుగ చెప్పబడెను. ఏహువల చాంతమూలుని రాణియు వీరపురుషదత్తుని మాత మహాదేవి. కురుణ్ణక పువ్వకండీయ శాఖకు చెందిన మహాతలవర స్కందగోపుని పౌత్రి, మహాతలవర ఖంవహోలుని పుత్రికయని గలదు. మరియు నీమె కొలులుడు ఈ తిర మహాతలవరుడట. ఇట్టి శాసనముబట్టి ఇక్ష్వాక పువ్వకండియులకుగల పరస్పర వివాహ సంబంధము తెలియుచున్నది. వీరపురుషదత్తుడు హారీతిపుత్రుడనుటచే ఈ పువ్వకండీయులు హారీతి గోత్రజులని స్పష్టము. ఈ రెండు శాసనములలో శివాలయములను నిర్మించుట, వానికి గ్రహారాదికములు దానమిచ్చుటనుబట్టి ఇక్ష్వాకురాజులు శైవమతస్థులని చెప్పుట కవకాశము గలదు.

వీరరుద్ర పురుషదత్తుని ఏకాదశ రాజ్యకాలమునాటి శాసనమొకటి చక్కని శిల్పము చెక్కబడిన కంబమునకు గలదు. శిల్పాను కొంచెము చెరగిపోయినది. ఉన్నతపీఠముపై స్త్రీ యొకతె ఆసీనురాలై తన పాదములను దిగువనొక చిన్నపీటపై నుంచియున్నది. ఆమె దక్షిణహస్తమున దర్పణము, పార్శ్వమున పరిచారిక లిద్దరు గలరు. శాసనములో రాణి వర్మభట్టారిక (వమ్మభటా) ఛాయా స్తంభ మెత్తబడినదని గలదు. సామాన్యముగ నీ ఛాయా స్తంభములు మృతినొందినవారికై వేయింతురట. కావున పై శిల్పములోని స్త్రీ శాసనములో చెప్పబడిన మృతినొందిన రాణి వర్మభట్టారికయే. ఈమె మహారాజ ఏహువల చాంతమూలుని రాణి, వీరరుద్ర పురుషదత్తుని మాతయని చెప్పబడెను. మరియు నీమె బృహత్పలాయన గోత్రజుడగు మహాక్షత్రపుని ఆడుబిడ్డ. పశ్చిమదేశపు మహాక్షత్రప శకరాజులకు ఇక్ష్వాకులకు గల సంబంధ మిదివలనకే మనకు తెలియును. మాఠరీ పుత్ర వీరపురుషదత్తుని రాణి మహాదేవి రుద్రభట్టారిక ఉజ్జయిని మహారాజ కుమార్తెయని చెప్పబడినది. గుంటూరిజిల్లా పెట్లూరిపాలెములో శకరాజుల నాణెములుకూడ దొరికినవి. నాగార్జున కొండలోని ఇతర సాక్ష్యములనుబట్టి శకమనుష్యులిక్ష్వాక రాజధానిలో నుండినట్లు తెలియుచున్నది. కావున రాణివర్మ భట్టారిక శకరాజ పుత్రిక యగుటలో సందియము లేదు. ఈమె తండ్రిపేరు తెలియదు. దీనినిబట్టి పశ్చిమదేశపు శకమహారాజులు బృహత్పలాయన గోత్రజులని మొదటిసారిగా తెలియవచ్చినది. రుద్రపురుషదత్తుడు వాసిష్ఠీ పుత్రుడని తెల్పుకొనుటచే నీమె అతని సవతితల్లి కావచ్చును. పై రెండుశాసనములనుబట్టి ఏహువల చాంతమూలునికి ముగ్గురు రాణులు, యిద్దరు కుమారులు గలరని స్పష్టమగుచున్నది.

కొద్దిమాసముల క్రిందట దొరకిన నాగార్జున కొండలోని ఆభీర వసుసేనుని శాసనము ముఖ్యముగా గమనించదగినది. బ్రాహ్మీ లిపిలో సంస్కృతభాషలో చక్కని శిలా ఫలకముపై చెక్కబడి యున్నది. దీని లిపి సరిగా ఇక్ష్వాకరాజుల లిపినే పోలియున్నది. మరియు వారి శిథిలములపై గన్పించుటచేతను అకాలమునకే చెందిన దగుటకు నిదర్శనము. వాసిష్ఠీపుత్రుడగు ఆభీరవసుసేనుని 8 వ రాజ్యకాలమున అష్టభుజస్వామి విగ్రహ మొకటి స్థాపించబడినది. ఆ సందర్భమున మహాగ్రామిక, మహాతలవర, మహాదండనాయక పరివిదేహకులజుడు కౌశికగోత్రుడగు శివసేనుడు, సంజయపుర యౌవరాజులు, అవనీశ్వరుడగు శకరుద్రదాముడు, వనవాసక విష్ణురుద్రశివలనంద శాతకర్ణి మున్నగు రాజులు పేర్కొనబడిరి.

1. నమో భగవతో దేవ పరమదేవస్య పురాణపురుషస్య నారాయణస్య రాజ్ఞో వాసిష్ఠీపుత్రస్య ఆభీరస్య వసుసేనస్య సంవత్సరే 8...

2. మహాగ్రామికేన మహాతలవరేణ మహాదండనాయకేన కౌశిక గోత్రేణ పరివిదేహానాం శివసేనేన సంజయపురితో యౌవరాజభిః.

3. అవన్తికేన శకేన రుద్రదామ్నా వనవాసకస్య విష్ణురుద్రశివలనంద శాతకర్ణినా...అష్టభుజస్వామి.

4. అన్యత్య స్థాపితా—

ఇందు పేర్కొనబడిన ఆభీరవసుసేనుడు స్వతంత్రరాజుగా చెప్పబడుటచేతను దీని లిపి పల్లవుల శాసనలిపికంటె ప్రాచీనమైనదియు సరిగా ఇక్ష్వాకుల శాసనలిపినే పోలియుండుటచేతను, మరియు ఈ శిలాఫలకము అష్టభుజస్వామి విగ్రహము మున్నగు శిథిలములు ఇక్ష్వాక శిథిలములతో కన్పట్టుటనుబట్టియు ఇక్ష్వాకు లాతనిచే జయింపబడిరనుట నిస్సందేహము. నాటినుండి ఇక్ష్వాకు లాభీరులకు సామంతులైరో లేక మరల అతని దండయాత్రానంతరము స్వతంత్రించిరో తెలియదు. ఈ ఆభీరవసుసేను డెక్కడనుండి దండెత్తివచ్చెననునది ప్రశ్న. బొంబాయి రాష్ట్రములోని నాసిక కొండలలో ఆభీర ఈశ్వర

శిలా శాసన మొకటి కలదు. దానినిబట్టి వారా ప్రాంతమును పాలించుచుండినట్లు తెలియుచున్నది. ఈ ఆభీర వసుసేనుడు బహుశః ఆనాసిక ప్రాంతమునకు చెందిన ఈశ్వరసేనుని సంతతివాడు కావచ్చును. ఈ శాసనములో నాతని సమకాలికులు బహుశః అతనిచే జయింపబడిన రాజులు కొందరు పేర్కొనబడిరి. మొదట మహాగ్రామిక, మహాతలవర మహాదండనాయక శివసేనుడు కలడు. ఈతడు కౌశికగోత్రజుడు, హరితీపుత్రుడుగా వర్ణింపబడెను. బహుశః ఈతడు ఇక్ష్వాకుల సామంతుడగు ఆంధ్రరాజేమో యనిపించుచున్నది. రెండు: సంజయపుర యవనరాజులు. వీరుకూడ ఇక్ష్వాకుల సామంతులని చెప్పుటకు వీలగా నున్నది. మూడవవాడు అతి దీర్ఘుడైన శక రుద్రదాముడు. ఈతడు పశ్చిమదేశపు మహాక్షత్రపస్వామి రుద్రసేనుని తండ్రియగు రెండవ రుద్రదాముడు. ఇంతవరకీతని మరొకని శాసనము బట్టియే తెలియును గాని నిజముగ నీతడు పాలించినట్లు తెలియదు. ప్రస్తుత శాసనముబట్టి ఇతడు ఉజ్జయినీ నగరము రాజధానిగా పాలించినట్లు ఆభీర వసుసేనుని సమకాలికుడైనట్లు నిర్ధారణ చేయవచ్చును. పశ్చిమ దేశపు మహాక్షత్రపులకు ఇక్ష్వాకు రాజులకు వివాహ సంబంధములు కలవని పైన నిరూపించబడినది. నాల్గవవాడు వనవాసక విష్ణుకుద్ర శివలానంద శాతకర్ణి. ప్రస్తుతము మైసూరురాష్ట్రములోని వనవాసియే అది. కదంబులకు పూర్వ మిచ్చట శాతకర్ణులు పాలించుచుండిరి. ఈ వనవాస రాజులకు ఇక్ష్వాకులకు కూడ సంబంధము గలదు. ఏహువల చాంతమూలుని సోదరి కొడబలిసిరి వనవాస మహారాజ భార్య. బహుశః ఆభీర వసుసేనుడు ఇక్ష్వాకులపై దండెత్తినప్పుడు తమతమ సంబంధములను పురస్కరించుకొని శకరుద్రదాముడు, వనవాసి శాతకర్ణి మున్నగువారు తోడు వచ్చియుండవలెను. కాని అతనిధాటి కాగలేక యందఱు ఓడిపోయి యుందురు. ఈ ఆభీరుని దిగ్విజయము సముద్రగుప్తుని దక్షిణదేశ దిగ్విజయమును పోలియున్నది.

గుంటూరుజిల్లా పల్నాడు తాలూకాలోని మంచికల్లువద్ద పల్లవ సింహవర్మ శాసన మొకటి దొరికినది. దీని లిపి పైన చెప్పిన ఇక్ష్వాక, ఆభీరశాసన లిపుల తర్వాతది. మైదవోలు, హిరహడగల్లి శాసన లిపులకంటె ప్రాచీనమైనది. ఇంతవరకు లభ్యమైన పల్లవ శాసనములన్నింటిలోను ఇదియే మొదటిదని చెప్పవచ్చును. భారద్వాజగోత్రుడైన పల్లవ సింహవర్మ ధర్మాయుర్బలవృద్ధ్యర్థము చేయబడిన శాసనమిది. వసిష్ఠ గోత్రజుడైన జీవస్వామి తీర్థవాసులకు గోహలాదిదానములు చేసినట్లు కలదు. దీని భాష ప్రాకృతము.

1. "సిద్ధం. భారదాయన గోత్రేణ...ధరేణ పల్లవానాం సీహ
2. వమ్మణా అప్పణో విజయికే సంవచ్ఛరవద్ధనికే మాసపఖ
3. యాజణం కాదూణ ధగకడ సిరి జీవశివసామి వతేధికో
4. వ షు క్షేత్రోపహారకాది కారం"—

మైదవోలి, హిరహడగల్లి తామ్రశాసనములలోని శివస్కంద వర్మకంటె నీతడు పూర్వుడు. ఈ రెండు శాసనములలోను శివస్కందవర్మ తన తండ్రిపేరు చెప్పుకొనలేదు కాని ధాన్యకటకము రాజధానిగాగల ఆంధ్రపథమంతయు పల్లవరాజ్యము క్రింద నున్నదని తెల్పబడెను. సరిగా అచ్చటనే ఈ సింహవర్మ శాసనము దొరకుట, లిపి, భావములపై రెండు శాసనములకు దగ్గరలో సంబంధముబట్టి ఈతడే శివస్కందవర్మ తండ్రి కావచ్చునని ఊహించుట కవకాశ మున్నది. పల్లవులు తమ శాసనములలో "కలియుగ దోషావసన్న ధర్మోద్ధరణ నిత్యసన్నద్ధ"—అని చెప్పుకొనుటబట్టి ఇక్ష్వాకు రాజులు బౌద్ధమతము నాదరించుట చూచి పల్లవసింహవర్మ వైదిక మత పునరుద్ధరణ మను నెపమున ఇక్ష్వాకు రాజధానిపై దండెత్తి యుండును. ఆభీర వసుసేనుని దండయాత్రతో ఇక్ష్వాకు రాజ్యము కూడ బలహీనమైనది. ఆ సమయమును పల్లవసింహవర్మ సద్వినియోగము చేసికొని ఇక్ష్వాకులను పూర్తిగా రూపుమాపి వారి ఏలుబడి క్రిందగల ఆంధ్రపథమునంతయు కాంచీపుర పల్లవరాజ్యమున చేర్చియుండును.

శ్రీకాకుళముజిల్లా పెద్దదూగాములో నొక తామ్రశాసనము లభ్యమైనది. ఇందలి లిపి సుమారు 5 వ శతాబ్దమునాటిది. సింహపురము (సింగుపురము) నుండి మహారాజ శత్రుదమనునిచే గిరికలింగ రోమాహాగ్రహారమున మూడు గ్రామములు పట్టుక గ్రామవాస్తవ్యులు, తైత్తిరీయ శాఖకు చెందినట్టి కౌండిన్య గోత్రజులైన సర్వశర్మ, విష్ణుశర్మలకు దానమీయబడినది. ఈ శాసనమునుండి మొట్ట మొదటిసారిగ సింహపురమునుండి శత్రుదమన మహారాజు పాలించుచుండినట్లు తెలియవచ్చినది. ఈ సింహపుర మొకప్పుడు ముఖ్య కళింగమునందలి ముఖ్యపట్టణము. ప్రాయికముగ నా కాలమున నీ ప్రాంతమును పాలించిన రాజులందరు తాము స్వతంత్రులమని చెప్పుకొనుచుండిరి. కాని ఈ శాసనములో శత్రుదమనుడు "భట్టారక పాద పరిగృహీతః"—అని వర్ణించబడెను. దీనినిబట్టి అతని సామంతత్వము వెల్లడి యగుచున్నది. ఆ సార్వభౌముని పేరందు పేర్కొనబడలేదు. ఆ కాలమున ఆ ప్రాంతపురాజులకు గుప్తరాజులు సార్వభౌములు. తన సార్వభౌముని పేర్కొనకుండుట, గుప్తరాజ్య కాలములో గాక స్వరాజ్యకాలమున దానము చెల్పుట బట్టి శత్రుదమనుడు క్రమముగ స్వతంత్రించుటకు ప్రయత్నించుచుండెనని తెలియుచున్నది. సముద్రగుప్తుని అలహాబాదు విజయ స్తంభములో ఏరండపల్లి దమనుడొక్కడు ఆ ప్రాంతమునుండి పేర్కొనబడెను. ఏరండపల్లి దమనుడు, సింహపుర శత్రుదమనుడు నొక్కరే యనుట కాధారములులేవు. మరియు సింహపురము చాల కాలానంతరము ప్రసిద్ధిచెందినది. కావున ఈ శత్రుదమనుడు సుమారు 5 వ శతాబ్ద ప్రాంతమున సింహపురమునుండి పాలించిన వేరొకరాజై యుండును.

గుంటూరుజిల్లానుండి విష్ణుకుండినవంశజుని తామ్రశాసన మొకటి లభ్యమైనది. ఏకాదశాశ్వమేధములు చేసిన మహారాజ మాధవవర్మ సంతతివాడగు విష్ణుకుండిన విక్రమేంద్ర భట్టారకుడు తన 14 వ రాజ్యకాలమున అకివాస్తవ్యుడు, ఆపస్తంబసూత్రుడు కౌండిన్యగోత్రజుడైన స్వామి శర్మకు ఈరుట్టి గ్రామమును దానమిచ్చెను. ఈ వంశజుల తామ్రశాసనము లింతవరకు రెండు మాత్రమే దొరికినవి.

నెల్లూరుజిల్లా పొదిలి తాలూకాలోని సురవాయపాలెములో పల్లవ తామ్రశాసన మొకటి గలదు. పల్లవ ప్రభువు పరమేశ్వర వర్మ పూమిరాష్ట్రములో మన్నేరునది దక్షిణ తీరమున గల కుడు మూరు గ్రామమును ఉత్తరాయణ సంక్రాంతి పుణ్యకాలమున ఉద్యా

టూరు గ్రామ వాస్తవ్యుడు, మౌద్గల్యగోత్రుడు, ఆపస్తంబ సూత్రుడు, వేదవేదాంగవిదుడునగు స్వామిశర్మకు పౌత్రుడు, ద్రోణశర్మ పుత్రుడునగు దేవశర్మకు అగ్రహారముగ నిచ్చెను. దీని కాలము అతని 19 వ రాజ్య వర్షమున మాఘ శుద్ధ త్రయోదశీ భానువారము. ఇంతకు పూర్వమైన పరమేశ్వరవర్మశాసనములలో కాలమును చెప్పనవి యొక్కటియే. ఇందు గల తిథివారములు సరిగా క్రీ. శ. 687 డిసెంబరు 22 వ సరిపోవును. ఇది అతని 19 వ రాజ్య వర్షముగాన అతడు క్రీ. శ. 669-70 లో సింహాసన మధిష్ఠించి యుండవలెను.

మైసూరురాష్ట్రములోని చిత్రదుర్గజిల్లా గంజగట్టి గ్రామ వాస్తవ్యునివద్ద చాళుక్య అభినవాదిత్యుని తామ్రశాసన మొకటి కలదు. రెండవపులకేశి పౌత్రుడు, ఆదిత్యవర్మ పుత్రుడగు అభినవాదిత్యుడు భాద్రపద పౌర్ణమినాడు ఉచ్ఛృంగ విషయము (బళ్లారి జిల్లా ఉచ్ఛంగిదుర్గ)లోని పెల్కుండ గ్రామమును దేవరతి కౌశిక గోత్రజుడగు పుష్పశర్మకు దానమిచ్చెను. క్రీ. శ. 642 లో రెండవ పులకేశి మరణానంతరము చాళుక్యసామ్రాజ్య మరాజకమైనది. అతని పుత్రు లెవ్వరికి తమ శత్రువులగు పల్లవు లాక్రమించగ మిగిలిన సామ్రాజ్య భాగములలో వేర్వేరు రాష్ట్రములనుండి పాలించుచుండిరి. వారిలో జ్యేష్ఠుడగు ఆదిత్యవర్మ కర్నూలు ప్రాంతమును పాలించుచుండెను. ప్రస్తుత శాసనములోని అభినవాదిత్యు డాతని పుత్రుడే. దీనినిబట్టి బళ్లారి, చిత్రదుర్గ జిల్లాలు కూడ అతని ఏలుబడిక్రింద గలవని తెలియుచున్నది. అభినవాదిత్యుని శాసన మింతవరకు లభ్యమైన దిది యొక్కటియే. దీని కాలము క్రీ. శ. 650 ప్రాంతము. క్రీ. శ. 655 లో విక్రమాదిత్యుడు మరల చాళుక్య సామ్రాజ్యమును స్థాపించుటతో వీరందఱు అనామకులైరి.

ఈ విక్రమాదిత్యుని తామ్రశాసన మొకటి మహబూబ్‌నగరు జిల్లా ఆలంపూరు సమీపములోని అముదాలపాడులో దొరకినది. మహారాజాధిరాజ పరమేశ్వర విక్రమాదిత్య సత్యాశ్రయ పృథివీవల్లభ మహారాజు తన 5 వ రాజ్యకాలమున (క్రీ. శ. 660) వైశాఖ పౌర్ణమినాడు శివమండలదీక్షానుగ్రహమున వంగూరవాడి విషయములోని ఈపటుంగలు అను గ్రామమును సుదర్శనాచార్యులకు గురుదక్షిణగా నొసంగెను. ఆ గ్రామమును 37 గురు బ్రాహ్మణులకు పంచియిచ్చెను. విక్రమాదిత్యుని పితృపితామహులందఱు పరమ భాగవతులని, విష్ణ్వాలయములకు దానము లొసంగిరని శాసనములవలన తెలియుచుండ ఈతడు శైవాచార్యులవద్ద శివమండలదీక్షను పొంది పరమ మాహేశ్వరుడని వర్ణించబడుట మిక్కిలి ఆశ్చర్యము. విక్రమాదిత్యుని కొమరుడగు శ్రీ వినయాదిత్యుని సావనూరు తామ్రశాసనములో నితడు పరమ మాహేశ్వరుడనియు శ్రీ నాగవర్ధనుని పాదయుగ మర్చించువాడనియు గలదు. ఈతని చేతనే తలమంచి శాసనములో వాసిష్ఠగోత్రుడగు మేఘాచార్యులను వ్యక్తిగా గురువుగా పేర్కొనెను. ఈ రెండు శాసనములు ప్రస్తుత శాసనమునకు తర్వాతివి, మరియు ఈ శాసన ప్రతిగ్రహీతలలో నాగవర్ధన మేఘాచార్యులు కారు. కావున సుదర్శనాచార్యుల తర్వాత విక్రమాదిత్యునకు వారు గురువులనిగాని లేదా ఈతని దీక్షాగురువు,

గాగ శిష్యోపాధ్యాయులని యైన చెప్పవచ్చును. ఈ శివయుండల దీక్ష యొక ప్రత్యేకమైన వీరశైవ దీక్షవలె కన్పించుచున్నది. అట్టివ వీర శైవము బసవునకు పూర్వము చాలకాలముముందేయే కర్ణాటకమున నుండి ఆతని కాలమున విజృంభించి యుండవచ్చును.

అదే తాలూకా వల్లెపాడులో విజయాదిత్యుని తామ్రశాసనము కూడ లభ్యమైనది. దానికాలము శకవర్షములు 604 వైశాఖ పూర్ణిమ. అతని రెండవ రాజ్యకాలమని చెప్పబడినది. ఇది క్రీ. శ. 682 ఏప్రిల్ 27 నకు సరిపోవును. ఇది అతని రెండవ రాజ్యవర్షము గాన అతడు క్రీ. శ. 680 లో రాజ్యమునకు వచ్చెనని నిర్ధారణ చేయ్య గలము. స్వామికరాజుకొరకు చెన్నస్వామి యను బ్రాహ్మణునకు కృష్ణానది ఒడ్డునగల పణిచులు గ్రామము దానమీయ బడినది. అనంతపురం, కర్నూలుజిల్లాలలో ఈ చాళుక్యుల శిలా శాసనములు తెలుగుభాషలో గలవి చాల దొరికినవి. వీటి నన్నింటిని దక్కన్ పరిష్కరించి ప్రకటించిన ఆంధ్రవాఙ్మయ చరిత్రకు మిక్కిలి యుపకరించును.

కర్నూలుజిల్లా నర్నూరు నాగేశ్వరస్వామి ఆలయములో ఎనిమిదవ శతాబ్దమునకు చెందిన ప్రాచీన శిలాశాసన మొకటిగలదు. అందు నరియనగారి తుకేశ్వరునకు మున్నూర్వురు మహాజనులచే ఇరువది మర్తురు భూమి దాన మీయబడినదని గలదు. సాంకబు నోబ్రతుడైన నాగనందస్వామి తిప్పన పేరుచే ఆలయము కట్టబడినది. దానికి కపిలుకామని కూడ పేరు. మాచెర్ల, గుర్జాలలోని నాగుల శాసనములకంటె ఇది ప్రాచీనమగుటచే ఆంధ్రదేశమున ఎనిమిదవ శతాబ్దమునుండి నాగులపూజ గలదనుటకిది యొక తార్కాణము.

కర్నూలుజిల్లా నాయకల్లులో శకవర్షములు 889 ప్రభవ మార్గశీర్ష గ్రహణము (క్రీ. శ. 967) నాటి ఆకాలవర్ష పృథివీవల్లభుని శాసన మొకటి దొరికినది. ఈతడు రాష్ట్రకూట శాఖకు చెందిన రాష్ట్ర కూట తృతీయ కృష్ణరాజు. దీనికాలముబట్టి ఈతని రాజ్యకాలము మరి కొన్నిమాసములు పొడిగించవచ్చును. దీనిలో మహాసామంత నన్ని చాళుక్య రాచమల్లదేవుడు పేర్కొనబడెను. ఈతడు చాళుక్య ప్రభువు కావచ్చును.

రాయచూరుజిల్లా లింగసుగూర్ తాలూకాలోని బన్ని గోళలో శకవర్షములు 947 (క్రీ. శ 1025) నాటి శాసన మొకటి దానిలో త్రైలోక్యమల్ల విజయాదిత్యుడు మిరకనూరు ప్రాంత మును పాలించుచున్నట్లు గలదు. ఆకాలమున పశ్చిమ చాళుక్య రాజులలో విజయాదిత్య నామధారు లెవ్వరును లేరు. మరియు జగ దేకమల్ల బిరుదాంచితుడగు రెండవ జయసింహుడు ఆప్రాంతమునకు సార్వభౌముడు. ఈ సందర్భమున నొకవిషయము జ్ఞప్తికి వచ్చు చున్నది. పూర్వ చాళుక్యరాజగు విమలాదిత్యుని పుత్రులు రాజ రాజ, విజయాదిత్యులు వేంగి సింహాసనమునకై యుండగులు పోరాడుచుండిన కాలాన. రాజరాజు తన మేనమామయగు రాజేంద్రచోళుని, విజయాదిత్యుడు పశ్చిమ చాళుక్య ప్రభువగు జయసింహుని ఆశ్రయించిరి. ముసంగి (మాస్కి)వద్ద చోళ చాళుక్యులకు ఘోరయుద్ధము జరిగినది. జయసింహుడు పూర్తిగ యోడిపోయెను. ఇక విజయాదిత్యునకు వేంగిదేశమున నిలుకడకాపు లేక పశ్చిమ చాళుక్య ప్రభువగు జయసింహుని ప్రాపున మహా మండలేశ్వరుడుగా లింగసుగూర్ ప్రాంతమును పాలించుచుండె నచ్చును. అందుకే త్రైలోక్యమల్ల బిరుదమునుకూడ ధరించెనేమో!

విశాఖపట్నము జిల్లా సర్వసిద్ధి తాలూకాలోని మదుమ్రుద భీమేశ్వరాలయమున నొక శిలాశాసనము గలదు. పెట్లు గొంతమంది భీమేశ్వరాలయమును నిర్మించి అందు భీమేశ్వరుని ప్రతిష్ఠించి ఆ దేవుని అంగరంగభోగములకు కొంత భూమిని దానమిచ్చిరని గలదు. దీనికాలము అనంతవర్మ రాజరాజదేవుని మొదటి రాజ్య పాలన వర్షమగు శక సంవత్సరములు 1119 కన్యా శుద్ధ ఏకాదశి మంగళవారము. అనగా క్రీ. శ. 1197 సెప్టెంబరు 28. ఈతడు తూర్పుగాంగ వంశజులలో అనంతవర్మ నామధేయులలో మూడవ వాడు. శ్రీకూర్మములో ఈతని 11వ రాజ్యకాలమున శకవర్ష ములు 1128 కుంభ బ. 2 శుక్రవారమునకు సరియగు క్రీ. శ. 1207 ఫిబ్రవరి 6న మరియొక శాసనముగలదు. ఈ రెండు శాసనములనుబట్టి ఈతడు క్రీ. శ. 1196 డిసెంబరు 28, క్రీ. శ. 1197 ఫిబ్రవరి 6 [illegible] సింహాసన మధిష్ఠించి యుండవలెనని నిశ్చయించగలము. ఈ తూర్పుగాంగవంశజుల శిలాశాసనములు, అనేక తామ్రశాసన ములు గూడ శ్రీకాకుళము జిల్లానుండి బయల్పడినవి కాని వాటి నన్నింటిని తెలుపుట కిచ్చట తావు చాలదు.

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురంలోని మదనగోపాలస్వామి ఆలయప్రాంగణములో నాల్గు చాళుక్యశాసనములు బయల్పడినవి. అందొ కటి సర్వలోకాశ్రయ విష్ణువర్ధన వీరభద్రేశ్వర చక్రవర్తి 15వ రాజ్య కాలమున గలదు. పాలకొల్లు, జుత్తిగ శాసనములనుబట్టి చాళుక్య వీర భద్రుడు ఇందుశేఖర ఉదయాంబల పుత్రుడనియు, కాకతి రుద్రాంబ భర్త యని తెలియుచున్నది. పాలకొల్లు శాసనమున అత నికి అన్నయాంబ యను మరియొక భార్య యుండినట్లు గలదు. ప్రస్తుత శాసనములోని విష్ణువర్ధన వీరభద్రేశ్వర చక్రవర్తి ఈతడే యనియు, ఈతడు సుమారు పదిహేను సంవత్సరములు రాజ్యము పాలించినట్లును చెప్పవచ్చును.

నాగార్జునకొండ కెదురుగా కృష్ణానది కావలియొడ్డునగల ఏలే శ్వరమువద్ద శిథిలములను ఆంధ్రప్రదేశ ప్రభుత్వ అన్వేషణమున త్రవ్వ చుండగా కొన్ని ఆయక స్తంభములు, వానిపై శాసనములు బయల్పడి నవి. ఇవి ఇక్ష్వాకు రాజుల శాసనముల తర్వాతివి. చాళుక్య లిపిలో రణ విక్రమ, రణమర్దన, రణమల్లన, గుణధిగుణ మున్నగు బిరుదములు కొన్ని, కేసమంచి, నందిమంచి, సింగమంచి మున్నగు కొందరి పేర్లు గలవు. పదియవ శతాబ్దమునకు చెందిన నాగరిలిపిలో నొక చిన్న శాసనము గలదు. నరేంద్రవిషయాధిపతియగు ఉగ్గవల్లభరాజ పుత్రుని పేర్కొనుచున్నది. నరేంద్రవిషయము మనగా ఇప్పటి యుత్తర తెలంగాణ ప్రాంతము. దీనినిబట్టి పదియవ శతాబ్దములో ఆంధ్రదేశము లోని ఏలేశ్వరమునకు కంఠమూరమునుండి తీర్థయాత్రికు లరుదెంచుట గనుపింపదగినది. అచ్చటనే శివాలయమునకు దగ్గరలో దక్కిన రెండు శిలాఫలకములపై సుమారిరువది శాసనములు వేర్వేరు కాల ములకు, వేర్వేరు రాజులకు చెందినవి సంవత్సరక్రమములేక వరు సగా చెక్కబడియున్నవి. అందు కందుకూరి గోకర్ణదేవ చోడ మహారాజ, భీమదేవ చోడమహారాజులవి. కాకతి గణపతిదేవ, రుద్రదేవులవి, యాదవ సింగనవి, పల్నాటి హైహయవంశజులవి

అను నాగరాజాది, కెలూరి మనుమసిద్ధిరాజాది, ఇంకను నరి కొంతమంది శాసనములు గలవు. ప్రస్తుత మివి యన్నియు నగు నగా ఈ శిలాఫలకములపై వ్రాసియుండుటబట్టి పూర్వమవి వేర్వేరు శిలలపై చెక్కియుండి ఏ ప్రమాదముననో నశియగు సమయమున బుద్ధిమంతులగు మన పూర్వులు వాటిని నకలుగా ఈ రెండు శిలా ఫలకములపై చెక్కించి భద్రపరచినట్లున్నది. శాసనముల ప్రాముఖ్యమెరుగుని పూర్వులెట్లు గ్రహించి శ్రద్ధ వహించుచుండిరో తెలిసి కొనుటకిది చక్కని తార్కాణము. ప్రస్తుత కాలమున అట్టి అందమైన శాసన శిలయే గాన్పించిన పరు లెఱుగకుండ గృహ నిర్మాణమునకై దానిని వినియోగించి సంతసించెదరు.

పూర్వము హైదరాబాదు రాజ్యమున రాష్ట్రకూటుల మాన్యఖేటము, చాళుక్యకలచుర్యుల కల్యాణి నగరము, యాదవుల దేవగిరి, కాకతీయుల యోరుగల్లు మున్నగు రాజధానులం దనరియున్నవి. మన తెలంగాణా ప్రాంతము శాసనములకు గనియని చెప్ప వచ్చును. గత సంవత్సరము నూతన శాసనములకై వరంగల్లు ప్రాంతమున పర్యటించుచుండ, చక్కని సంస్కృత కావ్య మొక కొండకు చెక్కబడినది కాన్పించినది. కావ్యమంతయు 62 శార్దూల విక్రీడితములలో సిద్ధసంపతుల చరిత్రము వర్ణింపబడి యుండెను. చక్కని సారాంశము యమున సరసీ ప్రాంతమునకు గాలికై చెలులతో వచ్చిన యువతి యొకతెను సిద్ధయువకుడు జూచెను. ఇరువురును పరస్పరానురాగముగలవారగుదురు. ఇంతలో బాలుడొకడామెను పిలుచుకొని అంతఃపురమున కేగెను. తరువాత విప్రలంభము, సూర్యాస్తమయ చంద్రోదయ వర్ణనలు. చెలికత్తె యొకతె అతనికడ కరుదెంచి ఆమె విరహమును దెల్పి అతని నెట్లైనను రహస్యముగ నంతఃపురము చేరమని ప్రార్థించెను. గాఢాంధకారములో నాతడు కోటగోడ నొక త్రాడుచే దాటుచుండగా రాజభటులచే దొంగయని పట్టుకొనబడి కారాగారమునం దుంచబడెను. చెలికత్తె యీ విషయ మంతయు నామె తండ్రియగు కనకాంగదున కెఱిగింప అతని కులగోత్రములు తెలిసి మిక్కిలి సంతసించి వారి వివాహమున కంగీకరించెను. తరువాత వివాహము, సంభోగశృంగార వర్ణనములతో కావ్యము ముగియును. శాసనాంతమున "నరసింహ బుధేః కృతిః"—యనుటను బట్టి దీని కర్త నరసింహుడని తెలియుచున్నది. అదే కొండకు మరియొక ప్రక్క నాగరిలిపిలో వేరొక శాసనముగలదు. అందు "ఇతి రాజగురు విశ్వేశ్వర దుహితృ సూనో నరసింహమహార్యస్య కృతౌ"— అని యుండుటచే ఈ రెండు శాసన గ్రంథముల కర్త యొక్కడేయనియు నాతడు రాజగురువైన విశ్వేశ్వరపండితుని దౌహిత్రుడనియు స్పష్టమగుచున్నది. రాజగురు విశ్వేశ్వరపండితులు కాకతి గణపతిదేవుని దీక్షాగురువగు సుప్రసిద్ధ విశ్వేశ్వర శంభువే. వరంగలుకోటలోని చిన్నవి రాళ్ల శాసనములలో నొక నృసింహ లేక నరసింహ కవి చెక్కబడెను. దానినిబట్టి అతడు కాకతి రుద్రప్రతాప రుద్రుని కాలము (క్రీ. శ. 1294-1323) వాడనియు, ఋగ్వేద వ్యాఖ్య, కాకతీయ చరిత్ర, మలయవతీయను గద్యకావ్యము, అనేక రూపకములు రచించినట్లు తెలియుచున్నది. కాదంబరీ నాటక కర్త యగు నృసింహుడొకడు ప్రతాపరుద్రుని కాలమున గలడు. పైన చెప్పిన నృసింహులందరు నొక్కడే యనియు నాతడు కాకతీయ ప్రతాపరుద్రుని ఆస్థానమున సుప్రసిద్ధ విద్యానాథుని సమకాలికుడనియు నా యభిప్రాయము. ఈతని శైలి చూపుటకు రెండు శ్లోకములు మాత్ర మిచ్చట ఉదాహరించెదను.

సార్ధం చేటినయా సముత్సుకతయా ముగ్ధం గతో యామునం
కాన్యమా సహేన సమం తమాంసి పరితః కాన్తాః వనం దద్రిరే.
వామైః కామకలోదయైః స్వపతి తత్ స్థానాంతరాణాం ప్రస్ఫురత్
కంఠాభ్యంతర సేవనా ముదయం యాతిః కలానాం నిధిః.

2. త్వద్వక్త్రోత్పలతి ప్రయాతి పునర ప్యాయాతి సంభావతే
తూష్ణీంభావ ముపైతి పశ్యతి దిశః పద్మాలయా త్యక్షతి,
ఉద్బాష్పీస్య త్యధికం దదాతి దశ్యతిం నిశ్చేష్ట తే చేష్టతే
సోఽస్మిన్ మనసి శేన దారుణ తరం కింకిం నవా కార్యతే.

కథ ఎంత సమంజసముగ నున్నదో ఈతని వర్ణనలు అట్టివి గలవు. ఇట్టి కావ్యమును చక్కగా పరిష్కరించి శిలయందున కల్పించు భారము ఆంధ్రులమగు మనపై నున్నది.

గుంటూరుజిల్లా కనపర్తి సీతారామస్వామి ఆలయ స్తంభముపై నొక శాసనము గలదు. పూర్వము రాయలవారిచే కనపర్తిలో చేయబడిన దానము మహామండలేశ్వర సంబెట ఆలగొండల సూంకయదేవచోడమహా రాజపుత్రుడును వీర ఔభళదేవచోడ మహారాజుచే విరదేవరాయమహా రాజు అతని భార్య దేమాఅమ్మంగారు, యువరాజు విజయబుక్కరాయ లకు పుణ్యముగా పునరుద్ధరింపబడినది. దీని కాలము శకవర్షములు 1348 పరాభవ మాఘశుద్ధ ఏకాదశి గురువారమునకు సరియగు క్రీ॥ శ॥ 1427 జనవరి 9. చిత్తూరుజిల్లా పుంగనూరు తాలూకా, కర్ణపల్లెలోని శాసన మొకదానిలో శకవర్షములు 1332 (క్రీ॥ శ॥ 1410) నాటి వస్మృతి (సంబెట) నిగనౌభళదేవ మహారాజు విజయరాయ ఉడయర్ కాలమున చెక్కబడెను. దంతేపల్లి తామ్రశాసనమునందు యీ విజయభూపతి సూర్యవంశోద్భవుడైన మాకభూపాలుని దౌహిత్రుడును గను దేమాంబికా పుత్రుడుగను తెలియుచున్నది ప్రస్తుతశాసనమునందు చెప్పబడినట్లు ఈతని పూర్తిపేరు విజయబుక్కరాజనియు, దంతే పల్లి తామ్రశాసనములోని మాకభూపాలుడు ఇందులోని సూంకయ దేవచోడ మహారాజు నొక్కరేయనియు స్పష్టము. అతని కుమార్తె దేమాంబిక విజయనగరరాజుల భార్య యగుటచే సంబెట ప్రభువులకు విజయనగర రాజులకు గల సంబంధము వ్యక్తమగును.

గోదావరి వరదలలో రాజమహేంద్రవరమునొద్ద మూర్కొండ గజపతులవి రెండు తామ్రశాసనములు బయల్పడినవి. అవి గజపతి కపిలేశ్వరుని పుత్రుడును ఆంధ్రప్రాంతమును పాలించుచుండిన రఘుదేవ నరేంద్రునివి. ఆంధ్రదేశమును కొంతకాలము పాలించిన గజపతుల చరిత్రకివి చాల ముఖ్యములు. మహా బలపరాక్రమవంతుడును, గంగానది మొదలు శ్రీరంగమువరకు గల దేశమున కంతకు సార్వభౌముడగు కపిలేశ్వర గజపతి తండ్రి పేరెవ్వరికి తెలియక అతడొక సామాన్య డగు గొల్లపిల్లవాడనియు, పూరి జగన్నాథుని కృపవలన నాతనికి రాజయోగము పట్టినదనియు ఎక్కువ పుక్కిటిపురాణము లింతవరకు కల్పింపబడినవి. ఈ రెండుశాసనములబట్టి అతని, పితృపితామహులు జాగేశ్వర, కలేశ్వర, నాదగాలకు బారువాయ. గరుడగాన నామ నామధేయులందరు మహాబలపరాక్రమవంతులు విజయ ప్రకాశా

డుము వసువులు గోల్పోయినట్లు తెలియుచున్నది. మరియు వ్యవల పరాక్రమములచే గాంగరాజాని త్రోసిపుచ్చి సింహాసన మధిష్ఠించినట్లు వర్ణింపబడెను. ఓరుగల్లు కోటలోగల రఘుకీర నరేంద్రుని శిలాశాసనములో కూడ ఈ సంకీర్ణకృతియే గలదు. ఇందోర తామ్రశాసనము ఆడువిర్కి నరసింహకవిచే దక్షిణ సంస్కృత శ్లోకములలో గలదు. కపిలేశ్వరుని పుత్రుడగు హంవీరదేవుని శీయల్హోలి తామ్రశాసనము శ్రీకాంత, తిమ్మయార్యులను జంటకవులచే రచింపబడినట్లు చెప్పబడెను.

“శ్రీశా దక్షిణ భాగిభ్యా మహంవీర నృపాజ్ఞయా,
శ్రీకాంత తిమయార్యాభ్యాం కథితం ధర్మశాసనం.”

ఆంధ్రదేశమున 16వ శతాబ్దముననే జంటకవులు గలరనుట కిది నిదర్శనము కాగలదు.

ఉత్తర హిందూస్థానము బీహారులోని సుప్రసిద్ధ గయాక్షేత్రమున నెల్లూరు దేశపు రాజులవి నాల్గుశాసనములు దొరకినవి. అందు మొదటిది కాకతి ప్రతాపరుద్రుని కాలము నాటిది. అతని సామంతుడగు మల్లికార్జునుని భార్య గౌరియను నామె గయాశ్రాద్ధాదికములు నిర్వర్తించినట్లు గలదు. మల్లికార్జునుడు సుప్రసిద్ధ గోదావరి ప్రాంతమున గల మంత్రికూట నగర (మంథన) వాస్తవ్యుడుగ చెప్పబడెను. పరిగా మంథనలోని యొక శాసనములో ఈ మల్లికార్జునుడు, కాకతి మొదటి రుద్రదేవుడు పేర్కొనబడియుండిరి. దీనిని బట్టి కాకతి మొదటి రుద్రునికూడ ప్రతాపరుద్రు డనుపేరుగలదనియు, విశ్వేశ్వర శంభు నట్లు గణపతి దేవునకు శైవగురువో అట్లే మల్లికార్జునుడు మొదటి రుద్రునకు గురువనియు తెలియుచున్నది. రెండవది హాలాహుపతి వీర నారసింహదేవుని పూజారి యొకడు గయాక్షేత్రమును గట్టించి తన ఋణములు తీర్చికొనెనని గలదు. మూడవది విజయనగర శ్రీకృష్ణదేవరాయల తెలుగుశాసనము. ఇతని అష్టదిగ్గజకవీశ్వరుడు ముక్కు తిమ్మన తన ముద్దులొలుకు పలుకులతో

తిరుమల దేవి వల్లభ!
కరుణామయ హృదయ! రాజకంఠీరవ! యీ
శ్వర నరపభూపురందర
వరనందన! బాసదప్పువర గండాంకా!

అని దక్షిణ తెలుగుపద్యమును గయలో చెక్కించెను. ప్రసిద్ధమైన ప్రబంధములలోని పద్యము లిట్లు శాసనములలో నుండుట చాల అరుదు. నాల్గవది విజయనగర అచ్యుతరాయలది. తన పితృ, పితామహ, ప్రపితామహులగు నరసింహ, ఈశ్వర, తిమ్మభూపతులను గయాముక్తము చేయుటకు తిమ్మణ్ణ యనువాని పంపెనని గలదు.

శ్రీరంగములోని రంగనాథాలయపు కోట్లు ప్రాకారమునకు తెలుగు శాసనమొకటి గలదు. అందులో సంస్కృత శ్లోకమున సింగభూపతి ప్రతాపుడును, నాగాధిపురి ప్రాణుడును, మాదక్ష్మపతి పుత్రుడునగు శ్రీ వల్లభరాజు (వల్లభ సింగరాజు) చేసిన కొన్ని దానములు వర్ణింపబడినవి. ఈతడు దామెరగోత్రజుడనియు, కన్నకంబ, లాటి రాయరాహుత మున్నగు బిరుదులుగల్గి గంగాతటమున గాంధారిగిరి ప్రాంతమునకు ప్రభువని చెప్పబడెను. ఈతడెవ్వడో వివరముగా కూడ తెలియుటలేదు. రంగనాథాలయమున పసిండిబంగారపు పల్లకి యొకదానిపై నున్న శాసనము తెలుగులో చెక్కబడియున్నది. పూర్వము విజయరంగ చొక్కనాథునిచే దానమీయబడి ప్రస్తుతము శిథిలముకాగా శకవర్షములు 1740 బహుధాన్య కార్తీకశుద్ధ ఏకాదశి భృగువారము (క్రీ. శ. 1818 నవంబరు 4)న ఆ జిల్లా కలెక్టరు జార్జి ఫ్రాన్సిస్ ట్రేవర్స్ అనువానిచే అది క్రొత్త చేయబడినది. ఆంగ్లేయులకు హిందూదేవాలయములందును, వారి దానధర్మములందును గల భక్తిశ్రద్ధల కిదియొక తార్కాణము.

స్థాలీపులాక న్యాయమున పైని కొన్ని శాసనములు మాత్రమే ఇచ్చట వివరింపబడినవి. మన తెలుగు శాసనసంపుటములను గూర్చి రెండుమాటలు మనవి చేయుట అప్రస్తుతము కాదు. ఇప్పటికి 12 సంవత్సరముల క్రిందట 1948లో కళాప్రపూర్ణ శ్రీ జయంతి రామయ్య పంతులు గారి ఆధ్వర్యమున తెలుగుశాసన సంపుటమొకటి వెలువడినది. అందు శాసన పరిశోధనశాఖ వారిచేత 1904 నుండి 1928 వరకు సంగ్రహింపబడిన తెలుగు శాసనములు మొత్తము 81 గలవు. విజయనగరరాజుల శాసనములు మాత్ర మందు చేర్చబడలేదు. ఆ దేసంవత్సరములోగల విజయనగర రాజుల శాసనములను సుమారు మూడేండ్ల క్రిందట పరిష్కరించి ప్రత్యేకసంపుటముగా సిద్ధము చేసి ఆంధ్రప్రభుత్వమునకు దానిని ప్రకటించుటకివ్వగా వారి వద్దనుండి యెట్టి సమాధానము లేదు. మద్రాసు, మైసూరు ప్రభుత్వములు వారి వారి తమిళ కన్నడ శాసన సంపుటములను ప్రకటించుట కంగీకరించి అచ్చు వేయుచుండెను. గత్యంతరములేక తెలుగు శాసన సంపుటము కూడ మద్రాసుప్రభుత్వమునకే ప్రకటించుట కివ్వబడినది. కాని ఇంకను అది ప్రారంభింపబడలేదు. ఆంధ్రదేశ రాజకీయ, సాంఘిక వాఙ్మయ చరిత్ర పూర్తిగ తెలియవలెనన్న సమగ్ర తెలుగు శాసన సంపుటములు త్వరలో ప్రకటింపబడవలయును. ఇతర రాష్ట్రప్రభుత్వములవలె ఆంధ్రప్రభుత్వము తెలుగు శాసన సంపుటములను ప్రకటింపవలసినదిగా అభ్యర్థించుచు నాకీ అవకాశము కల్పించిన ఆంధ్రపత్రిక సంపాదకులకు కృతజ్ఞతాపూర్వకవందనము లర్పించి దీనిని ముగించుచున్నాను.

“తమసో మా జ్యోతిర్గమయ”

త్రిశంకుఁడు

శ్రీ కొత్త సత్యనారాయణచౌదరి

[త్రీణి, పితుః కోపః - వసిష్ఠ ధేనోర్వధః - వృథా గోమాంస భక్షణం చేతి శంకుని శంకుతుల్యాని పాపాని యస్య - సః త్రిశంకుః — అని మహాభారతము]

*పరదార వ్యవహారము - గుర్వాజ్ఞోల్లంఘనము - నిషిద్ధవస్తు భోజనము — ఈ మూఁడు శంకులు - అనఁగా మేకులు - అనఁగా దోషములు కలిగియుండుటవలన ఆ రాజునకు త్రిశంకుఁడని పేరు వచ్చినదఁట. పూర్వ పుణ్యమువలన తుదకీ దోషములనుండి బయటపడి సింహాసనమునకు వచ్చి సర్వ ప్రజారంజకముగ రాజ్యమేలెను. అతని బిడ్డయే మన మెఱిఁగిన హరిశ్చంద్రుఁడు.

పురుకుత్స్యుం డనువాని వంగడములోఁ బుట్టెన్ మహాశూరుఁ డౌ
త్ర్యారుఁ డవ్వాఁ డరుణుండు నాఁ బరఁగి లోకం బెల్ల నగ్గించ వి
ద్ధగ సౌఖ్యంబుగ నేలుచుండెను మహోదర్యంబుతో వాని కి
క్ష్వాకు లావేరగు పాటి - వాని గుణముల్ వర్ణింతు రవ్వారిగా.

అతనికి లేక లేక యొక యగ్ర్యభవుఁ డుద్భవ మొందె - వాఁడు స
ద్గతి యొసఁగూర్చి శాశ్వత సుఖంబు లొసంగు నటంచుఁ బెద్దగా
మతిని దలంచి కానియు మన్నన లెల్లను సంతసంబు భూ
పతి యొనరించు ముద్దు మురిపంబులు లెన్నగఁ గ్రొత్త సేయుగన్.

తనయుం డింతయు రాజసింహుఁడని యౌవనం డంత నిత్యావతుం
డని గారాబిడ్డకుఁ దేగువట్టి సగతం బావంతయును లోపమున్
గనరానట్టి వశిష్ఠ మార్గమున విజ్ఞానంబు సేకూర్చ్చి ధో
రణిలోఁ బెంచునుగాని వాని నుదుటన్ వ్రాఁతల్ పరీక్షింపకే!

అతఁ డొకనాఁడు బ్రాహ్మణ గృహంబున కేఁగి వివాహ వైభవం
బతి ముద మొందఁ జేయు సమయంబునఁ బెండ్లి కుమారి కంటి కిం
పితముగ నున్నదంచు నవివేకిగ నామెను బట్టి తెచ్చెఁ గు
చ్చితముగఁ గోటలోని కిఁకఁ జింతలు వందలు యయ్యె నయ్యెడన్.

అంగలుఁ గొంపలంటఁబడి రయంబున రాజును గాంచి యార్తులై
వంగి విన్నవింప గుణవంతుఁడు కావున ఱేఁడు వైళమె
కంటనుఁ బీల్పఁ నంపి కఠినంబుగ వానిని మందలించె ని
ట్లందఱిలోన - మందుఁడవురా! యిఁక నిన్ను సహింపఁ యుందునా?

నీ వొక దొడ్డబిడ్డవయి నేల సమస్తము నేలఁ జాలి యు
ద్భావచ ధర్మకార్యములు సల్పి యశంబు గడింతువంచు నా
భావమునం దలంచితిని పార్థివజన్మము నెత్తలేదె? దు
ష్టా! వృథ నీవు నాదు మకుటా! నిను సైఁచుట దోసమే కదా!

ఒక నిముసంబుగాని యిట నుండఁగరా దిఁకఁ బొమ్ము నీవ స్వ
త్రికి నిటఁ జోటు లేదని మదిం గుఱుతింపుము; చూడరాదు ని

కొఱమని తిట్టిపోయెఁగ నపూర్వ పరాభవమొంది యాతఁడున్
దళముతలై యెదర్చిన యదింబదిగాఁ బదియుండ ముండఱన్.

తేలికఁ గోపముం బొంగి యీర్ష్యనఁ జెన్దలఁ బ్రోవు చేసి శి
ష్యానియమంబు లేర్పఱుపఁగావలె నన్న - వసిష్ఠుఁడే సమా
ధానము చెప్పఁగాఁ దగిన దక్షుఁ డటంచు వచస్స్వలంపటున్
బూని వచింప నయ్యెడ నృపుండతఁడు మిచ్చె యుగ్రమింపఁగా.

గురువు వసిష్ఠుఁ డిట్టి దొక ఘోర దురాగతమంచు సూటిగా
గుఱిచేసి యింటి వాయుకముఁ బూర్చిన యట్టులు తిన్ననెప్పు - భూ
వరుఁ డది పట్టించి పౌరవాలుగ రాజకుమారుఁ డట్టు లొం
దఁగ నడనున్న భావము మనంబున లేక విధించె నిట్టులన్.

శ్వపచులు నైన మన్నఁడును వచ్చని దుష్కృతి చేసి నాకు నీ
వాయుచి పంటఁగట్టితివిరా! యిఁక నిట్టులు నైతువు నట్టి నీ
విపుడె యుగమ్ల భూములకు నేఁగి శ్వపాకుఁ దొడంగూడి నీ
చ ప్రబతుకున్ బితార్చి చవి, పాపము చచ్చి మొలంగు మాచ్చటన్.

అని యూ వెంటనే తేఁకు పిడలుక చే నశ్యాని గొంటించి వై
చిన దక్కేమియు లేక తిక్కముగ మై చేష్టలు తోడ్పాలుగాఁ
జనియెన్ గాఢ మరణ్యముం గకున్; శాపంబుగాఁ దండ్రి నే
వనటం బూర్చినఁ బ్రోచువా రెవరు నిర్భాగ్యున్ బరాభూతునిన్ ?

అట్టులు రాకుమారుఁ డనయంబు నానరించుటచే నరణ్యముల్
వట్టి ధనుర్ధరుండయి శ్వపాకులె నెయ్యముఁ బూర్చి నిచ్చలున్
బట్టములై తిరిగ్గఁ దన మాద్కిఁ దగ్గ కిరాతవృత్తి చే
పట్టి వసింపఁగాఁ దొడఁగె; బాతక మట్టు లొనర్చు కుంతు నా?

అరుణాఁకు పిమ్మటన్ దనయుఁ డిట్టులు పోవుట కాత్మఁ గుందు మొ
త్యాగు నిన కోర్కె తీర్పఁగల వారలె లేక సుపుత్రుఁ బొందఁగా
వగగొద పో వనంబులకు; నక్కడ రాజ్యములోన వర్ణసం
కరము ధర్మవిప్లవము కల్గియు వర్షము పోయె బొత్తిగా.

కఱవును దాపరించె నధికారులు పాయము సిన చేని గూ
దరమునఁ జేయఁగాఁ దగిన దిక్కెఱఁ బూర్తిగఁ గోలుపోయి రా
త్రిటఁ బదలెల్ల రాకటికిఁ బల్లడిమంగుచుఁ గూడుగుడ్డలన్
దొరకక బాధ నొంది రొక స్త్రోతయుఁ బొంకయు లేక యెల్లెడన్.

వరిగా ద్వాదశ వత్సరంబు లిటు వర్షంబన్నదే లేక యుం
డిలు గబ్బిబ్బయిపోయె; రట్టి పెనుభూకంబైన క్షామంబు తీ
వరమున్ నైఁపక గాధిజుండు తనయొక్క భార్యాసుతున్ వీడి యొ
క్కరికిం జెప్పక యేడకో యరిగె దౌర్భాగ్యంబు ప్రాపింపఁగా.

బండెఁడు బిడ్డలుం గలిగి భర్త యమాంతము లేచిపోవ నే
యండయు లేక భార్య, మరియాదకు లోఁగినదాటఁ దిండికై
మొండుచుఁ గాఁపురంబు భరియింపఁగ లేక విషణ్ణచిత్తయై
గండములందు మున్గె; మును కర్మము లెట్టివి చేసియుండెనో!

ఆఁకట నవ్వగం బాగిలి యాత్మజులెల్లరు ప్రుక్కిపోలి యు
ఱ్ఱాఁకలఁ బెట్టుచుండ నదిమానలు మాని గృహాంతకర్మమున్
జేకొనియుండఁగా దిటవు పెందక కౌశికుభార్య, బిడ్డలన్
సాఁకుట కొక్క మార్గము విచారణచేసె నపూర్వవైఖరిన్.

ఎవనికిఁ జెప్పుకొందు నను నెవ్వరు చూతురు? చీకుచింతలున్
దవులనివారె లేరట! ధర్మము పోవఁగఁ జాలి గోలు పా
ర్థివుఁడును లేఁడు-దైవము విధించిన యానతి మీఱఁజాలు ప్రా
భవము బలమ్మునుం గలుగువారెవ రుందురు లోకమం దికన్!

ధర్మ మధర్మమో యొక విధాన మెఱుంగఁగ దప్పదిప్పుడీ
కర్మము తీర్పఁగా సులభఁగావఁగఁ దోఁచిన మార్గమంతయున్
ధర్మము కాదనిత్తఱి వ్యథం బడరా దొకబిడ్డ నింటిలో
బర్మిలి వీడి యమ్ముకొనదైన భరింతును దక్కువారలన్.

అని యా కౌశికుపత్ని దీనదశచే నల్లాడి యీరీతి నా
యెను నాకర్మము దాపురాదె యని యెంతేఁ జింతిలో స్రుగ్గి సొం
యున్న డెందంబునఁ జాయిచేసికొని యయ్యాపత్తుఁ బోకార్ప ను
త్తుఁని దానే యొకచోటఁ గట్టి నడచెన్ దూరంబుగా నేడకో!

తక్కినబిడ్డ లందఱును దల్లి చెఱం గిగుగేల లాగుచున్
గుక్కలు పట్టి బిట్టడలి కోయనియార్చుచు విహ్వలింప న
ల్దిక్కుల నెల్లవారలు వసింబడిగాఁ బరికించి నవ్వఁగం
బొక్కుచునుండ దారిఁబడి పోవుచునుండెఁ గుటుంబ మంతయున్.

వనటం గూర్చెడి తల్లి-బిడ్డలను ద్రోవం బోవు నత్యవ్రతుం
డను నింపాదిగఁ జూచి, బిడ్డమెడ త్రాడుంగట్టఁగా నేల యం
చును బ్రశ్నించి విచారము దెలుపఁగా-శోకంబు రేకెత్తి యు
వనితారత్నము వల్కె నిట్టు తనదౌర్భాగ్యంబు వర్ణించుచున్.

ఎల్లరి మెప్పుఁబొందిన మునీంద్రుఁడు గాధిజుఁడంతవాఁడు నా
వల్లభుఁడయ్యు నిట్టి దురవస్థకుఁ జిక్కితి; బిడ్డ లాఁకటన్
దల్లడ మందఁజూచియును దాను దవం బొనరింప నేఁగనీ
పిల్లల దిక్కుమొక్కు కనిపింపక యిల్లును వీడివచ్చితిన్.

కాపుర మీఁద లేక కడగండ్లకు నాఁగక ప్రోవయేదియున్
జూపెడివారు గానక కుసుల్వడు బిడ్డల నోముఁజాలకే

పాపపుఁజేష్టకుం గడఁగి పైనము గట్టెను జేరికేని యా
పాపను విక్రయించి తగుపాటి సహాయము మూటఁగట్టఁగా.

అనవుడు నా నృపాలసుతుఁ డక్కట! యిట్టి యవస్థ యేలొ? నా
మనవిని శ్రద్ధగా వినుము మానినిరో! యిఁకనుండి బిడ్డఁ గన్
పెనుచుటలో రవంతయును భీతిలఁ బోకుము-చాలినంత తిం
డిని గొనివచ్చి యిచ్చెదను నిచ్చలు మీకని యూఱడించియున్.

వారిని వీడకే, విజనివాసము చేర్చి సుఖంపఁ జేయఁగా
భారము మీఁద వైచుకొని పార్థివపుత్త్రుఁడు నిత్య మాదటన్
వారు భుజింపఁగాఁ దగిన వన్యమృగంబులఁ గొట్టి మాంసము
వారికిఁ దెచ్చియిచ్చు; నిది వాని విధాయకకృత్యమాయెనన్.

మునివరు ధర్మపత్ని తనుమోదముగూర్చెడి యా విధానముం
గని పదిమంది మెచ్చుకొనఁగా నిలుదిగ్గుచు నమ్మె పుత్త్రపో
షణమున శ్రద్ధతీసికొనె నా గన; త్రాటను గట్టఁబడ్డ యా
తనయుఁ గాలవుఁడనుచుఁ దద్‌జ్ఞులు పిల్తురు త్రాడుగట్టుటన్.

అక్కడ ఱేఁడులేని సమయంబునఁ బొంది వసిష్ఠమౌనియే
చక్కఁగఁ జేరి న్యాయ్యమును విచారణ సేయుచు నెల్లవారికిం
జిక్కులు దీర్చి పెత్తనము సేయఁగఁ జిక్కియు నాఁడునాఁడు పెం
పెక్కుచు నుండెఁ గొందఱ కనిష్టము గూర్చెనదేమి చిత్రమో!

తన యిటువంటి దుర్గతికిఁ దప్పక యాతఁడె మూలమంచు న
మ్ముక వరుమీఁద క్రోధము వహించి యథావిధి రాజపుత్త్రుఁ డుం
డన జగడాలు మానదలఁ డీకొని; యావల నొక్కనాఁడు కా
ననమున నేమృగంబును గనంబడదయ్యెను గొట్టి చంపఁగా.

అతనికి బెంగపుట్టె తన యాఁకలిమాట యటుండి, తానె యా
శ్రితగతి చూపెనంచుఁ బరికించియు నమ్మునితల్లి-బిడ్డఁ గ
ట్టుబడుకఁగఁ జేయుటే తగినపద్ధతిగా నగఁడొంచి కంటి కిం
పితముగఁ గానవచ్చు నొక పెయ్యను బట్టి వధించెఁ దిండికై.

వారికిఁ జూడఁగా నది వసిష్ఠుని ధేనువయంచుఁ దెల్పె; గా
రవముచు జూపనేలయని రాజకుమారుఁడు దానిఁ గోసి యా
త్త్రమునఁ దాను గొనెదని తక్కినదానిని మూటగట్టి స
త్యవిధిగ వారికిచ్చె; హృదయంబున న్వవస్థ చిక్కనాఁటికిన్.

నాఁడు మహోంత సంబరమునం దిని గల్లియుఁ బిల్లలాపుఁడై
వాఁడు పోషించుదానికి నవశ్యపు గౌరవమిచ్చి, దైవ యా
గోదురు దీర్చనిని ననుకూలుఁగా సమకూర్చె - త్రుడ్డలోఁ
జూడఁగ నెల్లమెలనెడి చొప్పున నొందియు నుండె; రంతటన్.

తన సూనుం బరిమార్చెనంచు విని యాతం డెంత దుర్మార్గుడో
యని సూటింబుగ నా వసిష్ఠముని క్రోధావేశముం బూని సూ
తిః వెన్వెంటనె పిల్వఁబంపి యవురా! దౌరాత్మ్య మాగితి నా
పిన విన్నేమని యందు మిట్టి పెనుఁ బాపిం గానమే యెన్నఁడేన్!

నీ చరితంబు నింద్య మవినీతుఁడ! నాఁడొక బ్రాహ్మణాంగనం
దోఁచితి వావయిఁ బరగు ధూర్తుఁడవై జగదేకవంద్య ధ
ర్మాచరణవ్రతున్ జనకునట్లు లవజ్ఞ యొనర్చి తిప్పుడీ
నీచతఁ జూపినాఁడ విక నిన్నొక మానవుఁడన్నఁ జెల్లునే?

ఇదిగో! శపింతుఁ గాచుకొను మిట్టివి తప్పులు మూఁడు చేసి మూ
యాదపున మంచివైతివి సుమా! యిఁక నీవు త్రిశంకునామము
న్యాదమునఁ బొంది రాక్షసుఁడవై ఎదిమందికి భీతిపుట్టఁగా
మెసలుము పొమ్ము-నావు దది మేలని కీడని యాడఁ డతఁడున్.

కదలెఁ బిశాచరూపమును గైకొని యాతఁడు-వానికర్మ మి
ట్టిదియని వ్రాసిపెట్టెను గడింద విధాత; విపన్నచిత్తుఁడై
మెదయును దోఁపకే యొక యుక్తియు నాశ్రయభూమిఁ జేరి యు
ద్యానయముకోన మాతనికి నూడిగముం బచరించు నిచ్చలున్.

అతఁడు వనుగ్రహించి పరమార్థము గూర్చెడి మంత్రమిచ్చి స
ద్గతి కవకాశమైన వమాకారము జూపఁగ నాతఁ డొక్క స
ద్వ్రతముఁ దిటుగా నెఱసి రాక్షసరూపము నాఁడు నాఁటికి
ద్వ్యతముగ మార్చుసెంది ముదముం బొరవొంది మెలంగ నయ్యెడన్.

పదపడి బ్రాహ్మణోత్తముల పజ్జకుఁ జేరి నమస్కరించి యి
య్యదనున నాకు మీరలకొ యక్కట కీర్చఁగ వేడికొందు స
మ్మదమున హోమకార్యము - సపూర్వవిధంబునఁ జేయఁబూని యు
య్యది నెఱవేర్ప మీరె కల రంచుఁ దలంచియు నిట్లు వచ్చితిన్.

అనవుడు వారు వాని కథయంతయుఁ బుట్టువుఁదొట్టి నట్టనన్
విని యవురా! యిదేమి యవివేకము చూపెదు? హోమకార్యముల్
పనువడ సేయఁగాఁ దగిన భాగ్యము నీ కెవ రిచ్చిరోయి? నా
మ్మని బెదరించి పైగ వెతు కాడక వెండియుఁ బల్కి రిట్టులన్.

కులగురుఁ డా వసిష్ఠమునికుంజరుఁడే శపియింప నీకుఁ గా
వలసిన దాని నీయఁగలవా రెవరుందురు భూమియందు? ని
ష్ఫలమిఁక నీ ప్రయత్నము; శుభం బొనరింపఁగ నర్హభావమే
కలుగదు నీకు-రక్కసివిగావున బొత్తిగ సైఁప మిత్తతన్.

అని కడుమాటి యుద్ధవడి నాతని నట్టన నెట్టివైవ జీ
వన మిఁక దుర్భరంబగుటఁ బ్రాణము లేటి కటంచు సాహసం

బాలుఁ గొని యేగఁ డొక్కఁడొకఁ బాందిక కట్టెలు పేర్చి యగ్నియుం
జేఁపి హరీయటంచు నటఁ జొచ్చియుఁ జావఁదలంచె - నంతలో.

మనమున నేదొ తోఁచి యనుమానముతో క్షణకాల మట్టె ని
ర్జనవనమందు నుండి నరునిం బొడఁ జూడ్కు నువార్త యాకసం
బున వినవాయె నిట్లు—లిది పోలదు రాజకుమార! రేపె వ
చ్చును శుభవార్త! యందుకు సుస్థిరచిత్తుఁడవై మెలంగుమా!

నా పని వాఁడు పాతనమునన్ మరణోద్యమ మెల్లమాని పో
నీ విరమించి నేఁడు గమనించుచు - రిక్తకు రిక్తమైన చో
నా వలెఁ జావరాదె యని యత్తఱి నిబ్బర మూనిపిల్ల స్వే
చ్ఛాస్థితిఁ గాలముంగడుపసాగెఁ; బరంపడి [illegible] పట్టణంబులో.

కొలఁదిలు పుట్టి ప్రెగ్గడ లెక్కాయెకఁ బోయి నృపాలుఁ బ్రేమఁ దో
యిలి గుదిచుంచి భక్తి కురియించుచు నర్థము విన్నవించె నా
వలఁ దనజీవితం బిటులు వ్యర్థము కావుట కాత్మ రోసియున్
బలికెను వారితో నతఁ డుభావముసూపుట చెల్లదియ్యెడన్.

పోమ్మనినంతఁ గిమ్మనక పోయి వనమ్మున నొంటిగా విచా
రమ్మునఁ గాలముం గడుపు రాజకుమారుని జీవితమ్ము వ్య
ర్థమ్మయిపోయెఁ; బైగ - నపరాధము కల్గినదాని కల్గి శా
పమ్ము నశిమ్మఁ డిచ్చె; నిది పాపము పుణ్యము చర్చ యేటికిన్?

కొలఁదుల చేసితేయని మదిం గుబులింపక కన్నబిడ్డకే
యుంనుట కూర్చి యీ యడవులం దిటు లొంటరిగాంబు మేయఁగా
నింపికదా! [illegible] పరితాపముతోఁ జని మీరు లాతనిం
గొలిచియుఁ దెండు రాజ్యమునకున్ బ్రభునాతనిఁ జేసి పోయెదన్.

అది విని చిత్తమందు వినయంబునఁ దాఁగి మ్రొక్కి మంత్రు ల
య్యెడఁ దమ నంబరంపడి ప్రయాణము చేసి యరణ్యసీమ నా
వగఁ దిమురింగి రాచసిరిఁ బాసిన రాజకుమారుఁ జేరి యు
య్యెదె వినిపించి తండ్రికడ కప్పుడ వానిని దెచ్చి చూపిరన్.

అవురుసుమంచు బిట్టుపలి యారటఁ గౌఁగిట వాని గ్రుచ్చి చిం
త [illegible] కొమ్మ తపమ్ముఖు దాంతిభూషణు వానిఁ జూచ్చి న
ద్భానము చూపి, వాఁడు పరపాటుగ నత్యమయుంగ లేక మే
ధావిని గంటివై దియు వృథా యొనరించితి నింతకాలమున్.

అని విలపించి సిగ్గొసి యా ధరణీశుఁడు వ్యగ్రచిత్తుఁడై
గొనకొని సింహాసనమునకున్ శుభవేళఁ గుమారుఁ జేర్చి న
మ్మనమున నిబ్బరంపడి క్రమంబున నర్థము రాజనీతి యా
తని కుపదేశమిచ్చి బహుధా పరిశీలన చేసి యుమ్మగన్.

భావము, సంఘటన: ఏది ముందు?

శ్రీ కామరాజుగడ్డ రామచంద్రరావు

మహావేగంతో పరుగెత్తుకొని పోయే యీ విశ్వం క్షణక్షణానికీ ఆకాశంలో చోటు మారుస్తూనే వుంటోంది; క్షణక్షణానికీ ఘటనా పరంపరల్ని కలిగిస్తూనే వుంటోంది. ఒక్క విశ్వమే కాదు ఈ పని చేస్తున్నది. విశ్వంలో వున్న సర్వస్వం కూడ యేవో ఘటనల్ని కలుగజేస్తూనే వున్నయి. గడియారం ఒక్కొక్క సెకండుకు ఒక్కొక్క ప్రత్యేకస్థితిని చూపిస్తూ కాలాన్ని కొలుస్తూనే సంఘటనల్ని లెక్కిస్తూనే వుంటోంది. చీమపిల్ల దగ్గర్నుంచీ సింహం వరకూ, బిచ్చగాడి దగ్గర్నుంచీ భూమీపతి సార్వభౌముడి వరకూ అంతా సర్వసాధారణంగా యేవో ఘటనలకి కారణ మవుతూ నేవుంటారు. ఈ ఘటనల సంఖ్యకు అంతూ పొంతూ లేదు.

ప్రతి సంఘటనకీ యెవరో ఒకరు కారకు లుంటారు: మనుష్యులు కావచ్చు, దూతలు కావచ్చు, పశువులు కావచ్చు, పక్షులు కావచ్చు. అలాగే ఆ ఘటనల ఫలితాన్ని యెవరో ఒకరు అనుభవిస్తూ వుంటారు. ఒక్కొక్క సంఘటన కొందరికి సుఖం కొందరికి కష్టం కొందరికి జుగుప్స కలిగిస్తుంటుంది కూడాను. ఆ ఘటనల్ని కలిగించేది ఒక వేళ యెవరో మనిషే అయినా అతను సుఖం, కష్టం లాంటి అనుభూతుల్ని ఇతర్లలో కలిగించాలని అనుకోనుకూడ అనుకోకపోయివుండవచ్చు, అయినా ఆ పర్యవసానం వుంటూనే వుంటుంది.

జరిగిన ప్రతిపనీ ఘటనే అవవచ్చు. చెట్టుమీద నుంచి పండు క్రిందపడిం దనుకొందాం. అదొక ఘటన. దీనివల్ల ఆపండు ఏరుకొన్న పనివారి కానందం; రేపువచ్చి కోసుకుపోదామనుకొన్న తోటమాలికి మనః క్లేశం; దానివల్ల న్యూటను వంటి గొప్పశాస్త్రజ్ఞునికి మహోద్బోధ కలిగితే అప్పుడు ఆ సంఘటన గురించి సర్వకాలమూ జ్ఞాపక ముంచుకొంటాము.

ఒక ఘటనకూ, యింకో ఘటనకూ యేదో సంబంధం వుందనే మాట వాస్తవమే. కాని యీ రెంటికీ మధ్య సంబంధం కలిపిన తంతువు యేమిటని ప్రశ్నిస్తే, శరీరతత్వశాస్త్రజ్ఞులూ, మనస్తత్వశాస్త్రజ్ఞులూ పోటీపడి భిన్నమైన సమాధానాల నెకయువెట్టి మనకు విప్పిచెప్పటానికి ప్రయత్నిస్తారు.

శరీరశాస్త్రప్రకారం మస్తిష్కంలో మెదడనే పదార్థం వుంటుంది. బహుశః, మెత్తగా బూడిదరంగుతో, ప్రతి చిన్న విషయానికీ స్పందిస్తూ, కంపిస్తూ నేవుంటుంది. చిన్న శస్త్రపరీక్ష చేసి పరిశీలించవచ్చు ఈ మెదడు శరీరంలో కలిగిన ప్రతి మార్పుని కాని విశేషాన్ని కాని తనలో నమోదు చేసి వుంచగలదు. ఒక సంఘటన లేక ఒక సంగతి కన్ను, ముక్కు, చెవి లాంటి జ్ఞానేంద్రియాల ద్వారా యీ మెదడుకు తెలియజేయబడితే దానివల్ల కలిగిన ఫలితాలతో సహా మెదడులో ఆ ఘటన రచించబడుతుందని శాస్త్రజ్ఞుల మతం.

పందొమ్మిదో శతాబ్దంలో ఈ శరీర శాస్త్రజ్ఞులు మన కర్తవ్యత ఉన్న "మనస్సు" అనేదది శరీరంలో లేదనే సమయంకూడా వుంది. వీరు చెప్పే మెదడనే పదార్థం పైన చెప్పినట్లు తన శరీరంలో జరిగిన విశేషాల్ని జాబితాచేసి దానిపై జరిగిన ప్రతిక్రియతో సహా దాచిపెట్టి దస్తరం తయారు చేస్తుందేకాని మన మనుకొనే "మనస్సు"లా యుక్తాయుక్త వివేచన శక్తిని కనపరచలేదు. ఐతే యీ సకల సంఘటనలు మనుష్యుల కెలా అనుభవాన్ని కలిగించి వుపయోగిస్తున్నాయి? ఈ విషయం చెప్పటానికి డార్విన్ కూడ సాహసించలేదు. అతని సిద్ధాంతం ప్రకారం ఒకరకపు జీవుల్నుంచి మరోరకపు జీవులు తయారు కావటానికి కారణం వాటి చుట్టూవున్న వాతావరణంలోని మార్పులే—వాతావరణంలో మార్పు, శరీరాల్లో మార్పు—అన్నీ భౌతికమైన కారణాలే. అదృష్టం అనే దైవత్వం కూడ కారణమని కర్మ సిద్ధాంతం చెప్పినవాడు మనువు. ఇక ప్రాణం అనేది యేమిటి? ఈ చైతన్యానికి మూలం యేమిటి అంటే, అది పదార్థమే; శరీరంలో యే గుండెలోనో యే మూలలోనో చోటో వుండి వుంటుంది; తెలుసుకోలేక పోతున్నామని పదార్థవిజ్ఞానులు అంటారు.

ఇలా యీ శాస్త్రజ్ఞులు చెప్తుంటే సంఘటనవల్ల భావం పుడుతోందని అలా పుట్టిన భావం తిరిగి సంఘటనలకు తిరుగు పని చేసి ఘటనా పరంపరలకు దోహదాన్ని కలిగిస్తుందని అనిపిస్తుంది.

భావం అంటే మూలంగా సంకల్పమని సోహని అవచ్చు. ఈ భావం నిజంగా సంఘటనలవల్లనే పుట్టేటట్లయితే అది రాతిలో పుట్టదేం? ఒక ద్రవ్యాతిసముద్రంలో జరిగే వేలాది సంఘటనలు రాతిలో యే మాత్రం చైతన్యాన్ని పుట్టించ గలుగుతున్నాయి? చెట్లల్లో మొక్కల్లో యేమాత్రం భావాన్ని కలిగించ చేయగలుగుతున్నాయి? అనే ప్రశ్న వచ్చింది. దానికి జగదీశచంద్రబోసు సమాధాన మిచ్చాడు. బొమ్మలకు బొమ్మలు చిగుర్లని ఆకాశంలోకి సాచుకుపోయి తలకాయ లాడిస్తున్న చెట్లకి పైకి బరువు నెత్తగలిగిన శక్తి వుందనేమాట మరచిపోవద్దన్నాడు. స్పృశ్యజాలంలో కూడ భావం, రసం వగైరాలు వున్నయి. తిలామాత్రంగా ప్రయోగాల ద్వారా చూపిస్తాను. చూడండన్నాడు. ఆ మాటకు వస్తే, అసలు జడపదార్థాలయిన రాళ్లల్లో కూడ భావం వుండి వుండవచ్చు నేమో! ఆ భావాల్ని మనకు తెలియజేయడం అంతగా వాటికిష్టం లేక పోయి వుండవచ్చు అని కూడ అనిపిస్తుంది. ఇలా అనిపించి అనిపించి సంఘటనలే భావాల్ని కలిగిస్తున్నాయనే భావం నిజమనిపిస్తుంటుంది కూడాను.

ఐతే భరతఖండంలోని ఋషు లిలా అనలేదు. వారిపుస్తకాల్లో భావమే ఘటనకు అంకురం. అపరిమితం మంతా యిలా తయారు కాకుండా వున్నప్పుడు అదంతా అంధకారబంధుర మై అణిగి మణిగి

ఆకాశమై విస్తరిస్తూ యే పదార్థమూ లేక కదలకుండా, కనీసం గాలి కైనా కాకుండా ఈథరు (ether) లేని పట్టి ఆకాశమల్లే వుండి పోయినప్పుడు సంఘటనకాని సూర్యులుకానీ యేవీ లేవు. ఐతే అప్పుడు భావమనేదిమాత్రం ప్రత్యేకంగా వున్నదా అంటే అది సుప్తమై ఆ అంధకారంలో కలిసిపోయివుంది. అంటే అంతపదార్థ మున్నూ (Matter) యీ వివేచనశక్తి మొదలైన చైతన్యమున్నూ (life) అన్నీ యేకమై ఒకటైపోయినయి. ఆ పరిస్థితి అలా వున్న సమయంలో సృష్టికి ముందు వుపక్రమించిందెవరంటే, సంకల్పమని ఆ ఋషులన్నారు. ఇది యెలాగ? సంకల్పం వేరు, మరొ కటి వేరుగానున్నప్పుడు ఎవరన్నా వచ్చి 'సంకల్పమే ముందు సృష్టికి వుపక్రమించింది నేను చూశా"నని చెప్పితే ఆ మాటలు నమ్మ అవు నకపోవచ్చు. కాని అన్నీకలిసిపోయిన ఒకటే పరిస్థితి వుండగా సృష్టికి మొదలుపెట్టింది "భావమే"ననటంలో ఔచిత్యమేమిటని లేక.

సృష్టియెలా అయిందీ అనే విషయాన్ని యిలా చెప్పారు. "అసలు మొదటి అంధకారమయిన పరిస్థితే యిప్పుడు మనంవున్న పరిస్థితిగా మారింది" అన్నారు. ఇదే ఆది అన్నారు. అయితే అప్పటి పరిస్థితికి బ్రహ్మమని హిరణ్యగర్భుడని పేరుపెట్టారు. Law of Indistructability of the matter అనే ఇంగ్లీషు పదాలను వాడిన మీదట అతిపన్న అర్థం చెప్పినట్లయితే బాగా తెలిసేది. అలా అర్థం చెప్పటానికి యూరపులో "డాల్టన్" అనే మనువు మళ్ళీ పుట్టాల్సివచ్చింది. "అలా అంధకారంగావున్న పరిస్థితిలో—బాహ్య చైతన్యశక్తి మేల్కొన్నది కాబోలు—ప్రాణం పోసుకున్నట్టుగా అయింది, తడిపి ఆరబెట్టిన శనగగింజల్లే. అప్పటి ఆ పరిస్థితికి మనుషు యే పేరుపెట్టినా అది ఒక పరిస్థితే గాని మనిషి గాని మనిషిలాటివాడు గాని కాదు. ఇంతవరకూ అయోమయంగావున్న ఆ స్థితి తనను తను అర్థంచేసుకున్నట్టు, ఆ అయోమయాన్ని వదిలించుకోవాలన్నట్టు, ఏదో తెలివితేటలుపయోగించగలిగినట్లు, మార్పుకోరుకున్నట్టు అనిపించింది. ఎవరికలా అనిపించిందంటే, ఆ పరిస్థితికే; కాదంటే దాన్ని యిప్పుడు వూహించే మనకు. అలా తెలివితేటల్ని సారించిన ఆ స్థితి కామం చెయ్యాలంటే అది చేయగలననే ధీమాకూడా కల్గింప జేసుకొన్నది. చైతన్యం, అహంకారం రెండూ అక్కడే కలసు కట్టి నిల్చినవి. ఆస్థితిలో కొన్నిచోట్ల సుఖం, తృప్తి, శాంతి, హాయి కలిగివున్నట్టు, ఇంకోచోట ప్రేమ, ఆశ, యేమిటో తెలుసు కోవాలన్న ఆశ అన్నీ వున్నట్టు, మరోచోట మత్తు, నిద్ర, విస్మృతి మొదలైనవన్నీ వున్నట్టు తోచింది. వీటిని సత్త్వరజస్తమో గుణాలంటారు మనువు. ఇవన్నీ దేనిలో యిలా వున్నాయన్న విషయం ఆ స్థితికి తెలియటం మొదలైంది కూడాను. అంటే ఇవ న్నీ వేరు దానికి ఒకటే వుండవన్నమాట.

ఆ మనస్సుతో అప్పుడు ఆ స్థితి శబ్దాన్ని వూహించింది—స్పర్శనూహించింది—రూపాన్నూహించింది. ఇలా యివన్నీ వూహిస్తూండగానే ఆకాశం, గాలి, మంట, నీరు, భూమి అన్నీ ఆయా

ప్రవహించిన యుగాలతో పుట్టినయి. ఇవి నిజంగా మనం చూసి గానీ ... కాని స్థాపకమయినకొంది. అవి శక్తి పేర్లు. వాటిని ... పేరు పెట్టుకొన్నాం మంచిది. ఎలెక్ట్రాన్లు, ప్రోటాన్లు, న్యూట్రాన్లు, పాజిట్రాన్లు, ఇంకా, మెసోన్లు, అన్లు- ఏమన్నా అనండి చిక్కులేదు. వీటిని సత్త్వరజస్తమో గుణాలతో కలిపి యాటమ్ములు, మాలిక్యూల్లు, రసాయనిక వికారాలు కలిగించి పదార్థాన్ని సృష్టించటం ఆ పరిస్థితే జరిపింది. ఇవన్నీ యిలా కావటం ఆ హిరణ్యగర్భమని పేరు పెట్టబడ్డ అప్పటి పరిస్థితిలోని చైతన్య విశేషంవల్లనే. అప్పటి చైతన్యం ఒకటి యిప్పటి చైతన్య మొకటి కాదు. చైతన్యం అప్పుడూ యిప్పుడూ కూడా ఒకటే. ఆ చైతన్య శక్తి విశేషంవల్లనే యీ ప్రపంచం జరుగుతుందంటారు. ఆ శక్తి భావమే. భావం సంఘటన అవుతోంది. "యద్భావం తద్భవతి."

ఇంతకూ చెప్పవచ్చే దేమిటంటే "భావం పుట్టినతర్వాతనే సృష్టి మొదలైందనే మాట నిజమయితే భావమే సంఘటనకు మూలం అనే మాటా నిజమై ఈ తర్కానికి మద్దతుగా మనం వున్నాము" అని.

సృష్టికి ముందరిమాట అటుంచి సృష్టితరువాతి సంగతులు గమనిస్తాం. అలా పరిశీలించిచూస్తే భావంలో మొదలైన సంఘటన కొత్త భావాల్ని పెంచగా భావం, సంఘటన ఒకదానివెంట ఒకటి గుఱ్ఱపు పందెమాడినట్లు తేటతెల్లమవుతుంది. రాజకీయ ఆర్థిక సాంఘిక రంగాలలో యీరెండు పరస్పర మైత్రి నిరంతరాయంగా నడిచింది. ఒకటి ముందు, రెండోది తర్వాత అని చెప్పే అవకాశం లేనంత మేర ద్వైవిధ్యంగానూ ఏకపదంగానే వుంటుంది.

ఉదాహరణకు రాజకీయ సిద్ధాంతాలు ముందెవరు పుట్టించారు? రాజకీయాలు తరవాత కలిగినాయేమో చెప్పమంటే యేం చెప్పగలం? రాజకీయ సిద్ధాంతాలు యెప్పుడు పుట్టినాయో అప్పుడే - లేదా అవి పుట్టకముందే - రాజకీయాలు మొదలైనవని తప్పదు. రాజకీయాలు లేకపోతే అసలు రాజకీయ సిద్ధాంతం అనేది కలిగిన అవసరమే లేదుగా. రాజకీయ సిద్ధాంతాలు కూడా రాజకీయాల్లో భాగమని అందుకే అనటం. ఒక రాజకీయపు వ్యవస్థ ... కరించిన భావం అలా కోరిన ఫలితాన్ని పొందేమార్గం, దానికైన నీతులు, వీటన్నిటిని నడిపాల్సిన యంత్రాంగములు రాజకీయమైన కార్యక్రమాలు అన్నీ కూడా రాజకీయాల్లో చిన్న చిన్న భాగాలైన అంగాలు - అంచేతనే అసలు వీటన్నిటిని గూర్చిన భావం మొదలయిన తక్షణమే తత్సంబంధమైన రాజకీయాలుకూడా సంభవించినాయని అనటం.

క్రీస్తుకు పూర్వం 507 సంవత్సరాల క్రితం ఎథెన్సు అనే గ్రీసునగరంలో ఒక చక్కటి నగరసంస్థ నెలకొల్పబడ్డది. ఆ సంస్థ కొంతకాలానికి చాలచిన్నది. కాని యెంతో చక్కని పరిపాలనం చేసుకొంది. ఆ రోజుల్లో ఆ నగరవాసులు తమందరికి సంబంధించిన ముఖ్యమైన విషయాలు ఒకరినొకళ్లు కనుక్కోకుండా అన్నీ చేసుకుంటూ నిర్ణయించేవాళ్లట. ఈ గుణం ఇప్పటికీ ఎన్ని సంస్థల్లో ప్రత్యక్షమా ఒకటి రెండు సంస్థల్లో పట్టుబడుతూ వుండే సభలను చూసి నయినవాళ్లకు తెలుస్తుంది. వాళ్లు అలాటి ప్రత్యక్ష సంస్థను అంత బాగా యేర్పరుచుకోగలిగారంటే దానికి కారణం వాళ్ళ మనస్సుల్లో వున్న వాళ్ల రాజకీయ ఆశయాలు. ఆ నగరం గొప్పదిగా పరిగణింపబడటానికి కలాంతరే ప్రతి రక్షకులన్నవే వాళ్ళ తరఫున ఎథెన్సును వాళ్లు అంతగా ప్రేమించేవాళ్లు.

పెరిక్లిస్ అనే ఆయన వ్రాసిన అప్పటి రచనల్లో ఎథెన్సు నగరాన్ని యెందుకు ప్రేమించాలి అనే విషయం బాగుగా ప్రచారం చేయబడ్డది. అతను వ్రాసిన ఒక చిన్న ఉపన్యాసంలో నగరవాసులకోసం ఇలా వివరించబడివుంది: "దినదినం మీ దృష్టిని ఎథెన్సు నగరపు గొప్పతనం మీదనే కేంద్రీకరించండి. మీ హృదయాల్ని ప్రేమతో ఆర్ద్రం చేయ్యేదాకా చూడండి. ఈ నగరపు విస్తృతమైన కీర్తి మీ హృదయంలో నప్పనీయండి. ఈ రాజ్యం, గొప్పవారైన నగరవాసులచేత—ధనవిధులు తామని, వాటిని పాటించే ఉత్సుకత కలిగినవారిచేత నడపబడుతోందనీ, ఇతరులతో వైరం కలిగినప్పుడు కూడా తమ పక్షం మర్యాదయినట్లయితే యెంత తెలగంపు లను ధిక్కరించి తలపెట్టినందుకో నిరంతరం మనస్సులో భావపడుతుంటేట సహాయులూ, విధినిర్వహణచేత ఒక విషయంలో కాలజారితే దాని కారణంగా తమ దేశోన్నతికి పనికిరాకుండా పోయేటట్లు ప్రత్యక్షంగా పాడుచేసుకోకుండా జీవితాన్ని త్యాగం చేయగలిగిన మంచివారిలా ఈ రాజ్యంలో వున్నారన్న విషయం జ్ఞాపక ముంచుకొండి. మీ సమగ్రంచేతనే ఈ ఎథెన్సు రాజ్యం యింత గొప్పదై నిలుస్తోంది. మీ పౌరసత్వం, విజ్ఞానికి ఈ నగరపు కీర్తి." అన్నాడు. ఆ రోజుల్లో ఆ పౌరుడికివాళ్ళు ఎల్లప్పుడూ స్వంతవిషయాల్లోకే మక్కువవుతుంటే అతడ్ని యీగలు విలువలు తెలియని ఒక అవివేకంగా లెక్కకట్టేవారు. అది ఆనాటి చైతన్యంలోని వైశిష్ట్యం. సంఘ జీవితపు కీలకం తెలిసినప్పుడున్న ప్రాధాన్యం అంతటిది. ఇది భావం. ఈ భావం వాళ్లల్లో వుండటం—ఈ ఎథెన్సు గొప్పది కావటం—గొప్పగావుతున్నకొద్దీ ఈ భావం దృఢతరం కావటం ఇది ఒక గుఱ్ఱపు పందెం. ఇవి ఆదియుగంలోని మాటలు.

కాలం గడిచినకొద్దీ పాశ్చాత్యులలో గొప్ప గొప్ప వక్తలు అసలు రాజ్యసంస్థ ఎలా వుండాలో అనే అంశంలో పెరిగి ఎలా వుండాలో గ్రంథాలు వ్రాయటం మొదలెట్టారు. సోక్రటీసు, ప్లేటో, అరిస్టాటిల్ లాంటివారు, సిసిరో, సెనెకా మొదలైనవాళ్లు వాళ్ల వాళ్ల భావాల్ని వదిలారు. రాజకీయాల్లో మార్పులు రాజ్యాంగంలో మొదలైనయి. దీనితో, ప్రకృతికి మొదలైన భావాలపై పురాణులు ... మంచి, చెడు, సర్వోపయోగము దగ్గరా మానవస్వత్వాల పక్షంలో నీతులు చెప్పటం ఆరంభించారు. ఇంతలో క్రైస్తవమతం వచ్చింది. దీని మూలక్రమం ప్రకారం రాజ్యపాలకులు కొందరు పరమమోక్షం కూడా జరిగింది. ముఖ్యంగా రోములో ప్రకృతి ననుసరించిన నీతిశాస్త్రం వుండాలనే పట్టుదల వుండేది. ఒక్క ఆ నిపుణుమాత్రం మనుష్యులుగా పరిగణింపబడేవాళ్లు కాదు. ఎందుకంటే, మరేంకాదు. ఆ వాళ్ళని కొనాలని వారికి పనికిరాదన్నట్టు- ఇప్పటికీ కొన్ని దేశాల్లో ఒకింతవాళ్ళ ఇన్నటున్నట్లే. ఇంతకూ ఆనాటి సఖల విషయాల్లో తప్ప మిగతా విషయాల్లో Jus gentium, Jus naturale(రోమునగర శాసనాలు) ఒకేరకంగా వుండేవి. ఇది కొందరు వేత్తల వాక్కుల ఫలితం; వాళ్ళ భావాల ఫలితం.

ఐతే కాలక్రమాన ఈ క్రైస్తవపీఠం ... మతప్రవక్తలు ఘనులై స్వర్గాలు చూసుకోటానికి ప్రక్రమించారు. తమకు వైరంయిచ్చే వాళ్లకే, తమని పాగించేవాళ్లకే పాపపరిహారపత్రాలు అమ్మి వాళ్ళ పాపాల్ని నిర్మూలం చేస్తున్నట్టూ ఇంకా వాళ్ల మీద శాపాల వరం వదలుతున్నట్టూ వుండేవారు. చివరకు రోమునగరంలో వున్న అత్యున్నత మతాధిపతి, ఇంగ్లాండు వంటి రాజ్యాలన్నీ. యూరపులోని క్రైస్తవమత రాజ్యాలన్నీ తమకు లోబడాలని స్థితి

వచ్చారు. ఈ స్థితి, రాజకీయవేత్తల్లో కొత్తభావాన్ని రేకెత్తించింది.

బేకను మొదలైన ఆలోచనాపరులు తీవ్రంగా తమ మెదడులోనుంచి విప్లవాత్మకమైన ఆలోచనలు సృష్టించడం మొదలెట్టారు. మతం వేరు, మతకార్యాలు వేరు అన్నారు. రాజకీయాలు వేరు మత సూత్రాలు వేరు అన్నారు. ఈ మతప్రవక్తలుచేసే పనులకు సహించలేక ఇంచుమించు అన్ని రాజ్యాల్లోని ప్రజలూ యీ మతావుల లోపల్లో వింటూ పైకి అనలేక లోపల దాచుకోలేక పిడుక్కు చచ్చేవారు. భావం యెలా ప్రజాబాహుళ్యంలో మొలకెత్తి సంఘటనలకు దారితీస్తుందో పరీక్షగా చూస్తేగాని దానికి అర్థం తెలీదు. అయితే యీ మాత్రపు భావాలకే చింతకాయలు రాలాయని దానివల్ల మాత్రమే యూరపులో పునరుజ్జీవనం వచ్చిందని అనటల్లేదు. చిత్రకారుల దగ్గర్నుంచి మతసంబంధమైన చిత్రాల్ని వదిలేసి, ప్రపంచంలో జరిగే సామాన్యమైన ఘట్టాలు రచించటం మొదలెట్టారు. ఆనాటి ప్రపంచంలో విజ్ఞానమెలా వృద్ధి అవుతోందో తెలియజేశారు. కోపర్నికస్ భూమికూడా ఒక గ్రహమని కనిపెట్టాడు. కెప్లర్ గ్రహగమనాలకి లెక్కలు కట్టాడు. గెలీలియో అద్దాలయంత్రంతో ఆకాశంలో స్వర్గం చూపించాడు. అచ్చుయంత్రం కొత్త అన్నపూర్ణలా, అద్భుతమైన ఆలోచనాపరులకు ఆప్తమై నిలచింది. కోకొల్లలుగా పుస్తకాలు ముద్రింపబడాయి. [illegible] మాత్రమే అందే విజ్ఞానం సామాన్యమానవునికి సునాయాసంగా దక్కింది. దిక్సూచియంత్రం కనిపెట్టబడింది. తీరాన్ని పట్టుకొని నడిచే పడవలు, ఓడలు నడిసముద్రంలోకి వెళ్ళగలిగినాయి. కొలంబసు వెళ్ళివెళ్ళి ప్రపంచపు కొత్త భూభాగాన్ని కనిపెట్టాడు. పోర్చుగీసులు ఇండియాకువచ్చి వ్యాపారంచేసి అంతులేని ధనం, ముడిసరుకులు సంపాయించారు. ఇక యీ మతప్రవక్తలు చేసే దుండగాలు వర్ణింప విమర్శించటానికి కావలసినంత అవకాశం జనానికి దొరికింది. అంతే దాంతో మతంతో నిక్కమైనట్టి మట్టిపెళ్ళ ఒక్కసారి లేచి బోర్లపడ్డట్టు క్రైస్తవమతం తల్లక్రిందులయింది. ఉడిక్, కాల్విన్, నాక్స్. ప్రతిపాదించిన భావాలు ఏవిధంగా "ప్రొటెస్టంటు" క్రైస్తవమతాన్ని తెప్పించిపెట్టాయో చూడండి.

మార్టిన్ లూథర్ ఈ కొత్తమతాన్ని పెద్ద జెసూట్లను తయారుచేసి అన్ని దేశాలకు మత ప్రచారానికి పంపాడు. ఈ సర్వతోముఖమైన చైతన్యంతో యూరోపులో మధ్యయుగం దాటిపోయి నవయుగం వచ్చింది. ఈ చైతన్యం ఆవిర్భవించటమనే సంఘటనకు కారణం మతస్థుల దౌర్జన్యభూయిష్టమైన సంఘటన అనవచ్చు. బేకను మేధ అనవచ్చు. గెలిలియో తెలివి, కాక్స్టన్ పరిశ్రమ, ఇరాస్మస్ తీవ్రభావాలు అన్నీ కారణమే అనవచ్చు. భావాలూ సంఘటనలూ అన్నీ కలగలిపై ఈమార్పు తెచ్చినయి.

ఫ్రెంచివిప్లవం అనే సంఘటన చర్చనీయమైన సంఘటన. అప్పుడు ఫ్రాన్సు రాజ్యంలో ఓమదుమదులు వచ్చి లటలాడి తిరుగుబాయాలు దుర్లేవయి. ఈ సంఘటనకుముందు ఎంత గూఢమైన ప్రచారాలు జరిగాయో, మనసులోపల ఎన్ని స్వయంపాకాలు ఉడికాయో, ఎలాంటి భావతరంగాలు పగిలిపడ్డాయో ఒక్కసారి చరిత్ర తిరగేసి చూస్తే తెలుస్తుంది. విప్లవానికిపూర్వం అధికారంలో వున్న కొద్దిమందికే అనేకవసతులు వుండేవి. మిగతావాళ్ళు పన్నులు కడుతూ శ్రమచేస్తూ బాధలుపడుతూ తక్కువవాళ్ళుగా చూడబడుతూ [illegible] కొరికేవాళ్ళు. లేమనింగ్ గోజాల్లోలాగా గొప్పవారి విందుల్లో పారేసిన పదార్థాలు కుక్కలుమాత్రమే తింటుంటే ఎండిన పెదవులు చప్పరిస్తూ, లోతుగాటి కళ్లలో ఘూర్ణ్యాముల గుండెల్లోంచి దూసుకుపోతున్న [illegible] కేకలు మింగేవాళ్ళు. ఇవి ఘటనలరూపాల్లో వ్రాసుకున్నా ఇవన్నీ వాళ్ళ బుర్రల్లోని భావపరంపరలని మరవవద్దు. ఈ భావాలకు రూపం కల్పించింది రూసో. వాల్టేరు రచనలు మనుష్యులందరికీ సమానహక్కులుండాలని సమానత్వాన్ని రాజ్యపాలకులు పాటించాలని వాళ్ళు చెప్పిన సిద్ధాంతాలు యీ బాధితుల బుర్రల్లో పీఠం వేసుకున్నాయి. అవే ఫ్రెంచి విప్లవానికి కారణమయినాయి. జరిగిన సంఘటన [illegible] కోటలు కూల్చటం. ప్రజానీకంలో ప్రచండమైన 'ధిక్కారం' ఒక్కటే దానివల్లవచ్చిన ఫలితం, ఈ ఫ్రెంచి విప్లవానికి కారణం రూసో వాల్టేరుల తత్వమా! లేకపోతే అప్పటి ఘనుల సామాన్యుల అవ్యవస్థా?......

1760-1860 మధ్య యూరపులో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇది ఒక సంఘటన కాదు. అనేక సంఘటనలు. బ్రిటిషువారికి భారతదేశం మొదలైన వలసరాజ్యాలలో విరివిగా ముడిపదార్థాలు దొరకటం జరిగింది. ఇదొక సంఘటన. అవి యెలా వుపయోగించాలా అనుకున్నారు. ఇది భావం. ఇంగ్లండుకు తీసుకుపోయారు. ఇదింకో సంఘటన. వాటిని వుపయోగించేందుకు కుటీర పరిశ్రమలు చాలక పెద్దపెద్ద యంత్రాలు కనిపెట్టారు. అవి తయారుచేసే సరుకు తిరిగి కాలనీలకుపంపి చాలా ప్రియమైన ధరలకు అమ్మేవాళ్ళు. ఇది లాభసాటిగా అవుతుంది. దీన్ని పురస్కరించుకొని ఒక కొత్త సిద్ధాంతం రేగింది - కొత్తభావం - ఇది రాబోయే రాజకీయ ఆర్థిక రంగాలలో పునాదిగా యేర్పడింది, దీని అంతర్యమేమిటంటే ఎవరి మట్టుకు వారు స్వలాభాన్ని చూసుకొని వ్యాపార వ్యవహారాలు నడుపుకోవచ్చు వచ్చేలాభాలన్నీ ఎంతవరకు పుచ్చుకోగలిగితే అంతవరకు పుచ్చుకోవచ్చు (Laissez faire policy)-విధానం పెట్టుబడి పెట్టటం - ఎంతవరకైతే అంత పనిచేయించుకోవటం - వచ్చిన లాభాలు అనుభవించటం. ఇలా యెంగారు ఒప్పుకున్నారంటే యంత్రాలు నిర్మించటానికి తగిన పెట్టుబడి పెట్టవలసివచ్చింది. ఆ యంత్రాగారల్లో కూలీలు లేక కార్మికులచేత పని చేయించుకోటానికి పెట్టుబడి కావలసివచ్చింది. ఇంగ్లండులో వుండే రాజ్యవ్యవస్థ యీ మిల్లుల్ని నడిపే వ్యాపారి చెత్త వేసుకోలేదు. మిల్లులు నడక తప్పదాయెను. ఈ పెట్టుబడి అనే దాని వివాదవిపరీతంగా విజృంభించింది. యంత్రాలు నడపటానికి పెట్టుబడిదారీ విధానం తప్పితే మరేదీ లేదనే పరిస్థితి ప్రభుత్వం తెచ్చింది. అంతే. దాంతో యంత్రాగారాలు పోటీలుపడి లేచినయి. పత్తిరాట్నాలుపోయి ప్రచండమైన మిల్లులు వచ్చినయి. వందదారాలు ఒక్కసారి వడికే తయారుచేసే యంత్రం వచ్చింది. ఇనుము బొగ్గు కనిపెట్టబడి బరువు యంత్రాలు తయారు కాబడ్డాయి. ఆవిరిశక్తిని విద్యుచ్ఛక్తి వుపయోగించి యంత్రాలు నడపటం కూడా వచ్చింది. ఈ యంత్రాలు తక్కువ వస్తువులన్నిటిని తక్కువ చోటకు తీసుకుపోయేందుకు కావలసిన రవాణా సౌకర్యాలు కనిపెట్టబడ్డాయి.

ఈ పారిశ్రామిక విప్లవం వస్తున్న కాలంలో వ్యక్తిగతమైన స్వలాభాలు చూసుకోటానికి ప్రతి ఒక్కరికీ హక్కున్నట్టు జనబాహుళ్యంలో యెన్నబడుతూ ఈ భావమె పెట్టుబడిదారీ విధానానికి దోహదమై వుందని పైన చూశాం. ఇంకా యీ విప్లవపు ఫలితం చిలవలు పలవలు వేసింది. ఆ మాటకొస్తే యీ విప్లవ ఫలితాన్ని తెలుసుకోవటమే ఒక విద్యావ్యాసంగ మనవచ్చు. వ్యవసాయదార్లు భూములు, గ్రామాలు వదలి పట్నాలకు వెళ్ళి యంత్రాగారాల్లో పనిచేసి డబ్బు సంపాయించటం మొదలెట్టారు. గ్రామాలు నశించినా పట్నాల్లో పదిమంది ఒకచోట కలిసి, తమ సాధకబాధ

తాలు దర్శించుకోవటం ఆరంభించారు. ఇకే వాళ్ళ పరిస్థితి చూ- దాను దూరిమారి యంత్రాగారాలకు అధికారులైన వాళ్ళ కరకు చేతుల్లో నలుగుతూ హీనంగా నలిగిపోవటం దాకా వచ్చింది. స్వార్థం కోసం యజమాని నిరంతరం పని చేసే పనివాడి బాగోగులెన్నడూ చూడగలడు? రోజుకు 18 గంటలు కూడా పనిచేసేవాళ్ళు. తమ బిడ్డలు కూడా చేతులాడిస్తూ తాము చేసేపనిని చూస్తుండేవాళ్ళు. అమాయకమైన బిడ్డలతో వాళ్ళు చేసే యీ పనిని కనీసం దయాదృష్టితో చూడగలిగే యోగ్యత ఆ యజమానులకు లేక పోయింది. మాస్తే అలా చింతించేవాళ్ళు కారు. వాళ్ళు ఒకవేళ అలా చింతించినా అది మనుష్యత్వం అంటే పిల్లల్ని కదలికలు కూడా యంత్రాగారాల్లో యెలా వుపయోగింపబడవచ్చో అనే. ఇది వ్యక్తి స్వార్థం కదా! ఒంట్లో బాగుండక పని వల్లకపోతే నిన్ను తీసి పారెయ్యటానికి చర్య తీసుకుంటున్నామని యింటికి ఒక ఆజ్ఞాపత్రం వచ్చేది. ఇవన్నీ కార్మికులకు చాలా విసుగును కలిగించాయి. తమకు తాము ప్రత్యేకంగా ఆలోచించుకోవటం మొదలెట్టారు. పని చేసేవాళ్ళు—చేయించుకునేవాళ్ళు—రెండు తెగలయినాయి.

మార్క్స్, ఏంగెల్సు అనే మేధావులు సామ్యవాద సిద్ధాంతాన్ని లేవదీసి, కలిగినవాళ్ళు, కలగనివాళ్ళని ప్రజానీకాన్ని రెండు తెగలు చేసి, ప్రచారం చేశారు. ఇదొక ఉద్ధృతమైన కెరటం. ఆ కలిగినవాళ్ళు అలా ప్రవర్తించకపోతే యీ సిద్ధాంతము ఏది యిలా వచ్చేదికాదేమో! ఘటనే భావానికి దారి అనిపిస్తుంది!!

కొన్ని సంఘటనలు భావాల్ని కలిగించకపోవచ్చు. కొన్ని భావాలు అలాగే పుట్టవని పుట్టినట్టు చెప్పలేకపోవచ్చు. కాని యీ మార్క్సిస్టు భావం మాత్రం బలిసి 1917 నాటికి రష్యాలో విప్లవంగా జార్ ప్రభువు చేయాలనుకున్న యుద్ధాన్ని ఆపించి అతడ్ని పారద్రోలి క్రొత్త ప్రభుత్వం ఏర్పడేదాకా జరిపింది. అంతటితో పోలేదు. లెనిన్ అనే అతను అద్వైత కమ్యూనిస్టు సిద్ధాంతాలు చెప్పి ఆ క్రొత్త ప్రభుత్వాన్ని నలిపేసి మరొక నూతన ప్రభుత్వాన్ని నిలిపాడు. కొందరు వాళ్ళని తీవ్రంగా శిక్షించారు. దయావంకాని, భక్తిభావంగాని ప్రదర్శిస్తున్నవాళ్ళే కమ్యూనిజంను ఒప్పుకున్నవాళ్ళే. సామ్రాజ్య పద్ధతిలో యంత్రాగారాలన్నీ ప్రభుత్వం పుచ్చుకున్నది. పని వాళ్ళకు మైనంలో కూడా ఎదార్థాల్లో జీతాలు ముట్టచెప్పటం సాగించారు. ఆఖరికి మొత్తం పొలమంతా ప్రభుత్వానికిచ్చివేయాలన్నారు.

దీంతో యెక్కడలేని దుమారం అంతర్గతంగా రష్యాలో రేగింది. బ్రహ్మాండమైన ప్రతిఘాత భావం మరొకటి పెను భూతమై కనపడటం మొదలెట్టింది. ధీవుడైన లెనిన్ తమాయించాడు. ఈ ప్రతిఘాతభావానికి అనుభూతి భావం ఒకటి చూపుకొని మళ్ళీ చిన్నచిన్న యంత్రాగారాలు యెవరివి వాళ్ళకు అప్పచెప్పుకోమన్నాడు. ఎవడి పొలంలో పండించుకున్న పంట వాడిని మెచ్చినట్టు అమ్ముకోమన్నాడు. మళ్ళీ ద్రవ్యం వినిమయంలోకి తేబడింది. మటి అయిపోయిన ధనికుల్ని పాతకరన్సీ నోట్లకు విలువలుగట్టి క్రొత్త ప్రభుత్వంచేత వర్తింపచేశాడు. ఆ ఏళ్ళపాటు కాపురాలచేత తీవ్రంగా సంక్షేమ కార్యక్రమం మొదలెట్టాడు. కాపురంతో వున్నవాళ్ళకు కష్టాలు తీర్చటం పెంపులూ ఇళ్ళలూ యివ్వటం దగ్గర్నించి మిలిటరీవాళ్ళ తర్ఫీదువరకూ అత్యంత జాగ్రత తీసుకొని కమ్యూనిస్టు ప్రభుత్వమంటే 1928 నాటికి ప్రజల్లో నమ్మకం కలిగించాడు. అప్పటికి, అతడు చెప్పేదేదో వింటామని, వినక అతడ్ని విసిగించుకోవటం మానేశారు కమ్యూనిస్టులు—ఇలా భావం ఘటన, ఘటన భావం అనగా పెనగొంటున తడి పోవబడి "ఇది గుండ్రటి బంతా" "అసలు ముందు ఏది వెనక" అని మాట్లాడుకొనే విధమైన ప్రశ్నించి పోగొడుతున్నాయి!!

మనుషులో అనవుగా వచ్చిన మాటలు నమ్మటానికి అగినంత ఆధారం దొరకకుండా అనే పోయినా గొప్పి నిదానంగా తీసుకున్నా అసలు విషయం అగోచరంగానే వుంది. దానికి సమస్త భూతి ఒక్క చేతులు అవ్వదాని బహుశ అవకాశం లేదు—ఇలా ఈ దాన్ని గురించి చూడటం!!

మానవకోటి పారిశ్రామికత కొలబద్దలకు; పైగా పంటలు కర్మే. జనాభాలో చాలామంది మధ్యతరగతి వాళ్ళే. ప్రభుత్వం సామ్యవాద సిద్ధాంతాల ఆరిగింది. కార్మికులకు కొలమానంగా కొన్ని చోట్లకేసి సమ్మెలు జరుపుతున్నా గనుకే జీతాలు యెక్కువ చేశారు. పని చేసే గంటలు నిర్ణయం చేశారు. కార్మికులకు నిర్ణీతమైన సెలవు దినాలయించి ఫుచ్చుకోవటం చేశారు.

ఇక ప్రభుత్వం మాధ్యమంగా సంక్షేమ కార్యక్రమాన్ని తలమునకలుగా భరించటానికి మొదలెట్టింది. పంచవర్ష ప్రణాళికలు రచించి అమలుపర్చటానికి ప్రభుత్వం పూనుకుంది. ప్రణాళిక ననుసరించి పెద్ద పెద్ద పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి కేంద్రాలు, ఫెర్టిలైజరు ఫ్యాక్టరీలు లాటివి ప్రభుత్వమే యేర్పాటు చేస్తున్నది. సామాన్యులు కూడా తమ స్వార్థంకొరకు పెట్టుబడి పెట్టి భారీ పరిశ్రమలు కూడా ఎక్కువ చెయ్యవచ్చు కాని. కార్మికుల గురించి చేయవలసిన సదుపాయాలు తగ్గరాదని పాటించవలసి వుంది. ప్రభుత్వమే పిల్లలకు బళ్ళు, ఇల్లాళ్ళకు యిళ్ళు, రోగులకు ఆస్పత్రులు, పెళ్ళిడాదికి నిధులు, వైద్యానికి విద్యాలయాలూ అన్నీ కట్టించటానికి పూనుకొంది. ఒకపక్క వ్యక్తుల స్వార్థ వృత్తికి విలువనిచ్చి, మరొకపక్క ప్రభుత్వం సామాజికప్రయోజనాలను పరిరక్షిస్తోంది. ఒకపక్క పెట్టుబడిదారీ విధానం మూర్తిభవించివున్నా, మరొక పక్క సామ్యవాదానుకూలమైన వనంచి—లేదా—సంక్షేమమైన రాజ్యాలకు మరింకా అతి మూర్తిభవించి వుంది. ఇది ఒక కలగలుపు వ్యవస్థ అవుతోంది.

ఐతే యీ వ్యవస్థ యివ్వాళం లేదు చాలా? ఇంకేమీ అక్కర్లేదనగలమా? ఈ మధ్యతరగతివాళ్ళ గతేమిటి? వాళ్ళకి కావల్సినంత తిండి కావాలి, బట్ట కావాలి. తలదాచుకోవటానికి గూడు కావాలి. పిల్లలకు చదువు కావాలి. శరీరంలో ఒపిక కావాలి. అన్నిటికంటే అతి ముఖ్యమైంది పాడుకున్న పరువు నిలవాలి. దీనికోసం ఒక బ్రహ్మాండమైన సంఘటన జరిగేదాకా నోళ్ళు తెరుచుకు కూర్చుంటామా? ఏ సంఘటనకోసం? దేనికోసం వేచి వుండటం? అలా అని యేం చెయ్యాలి? ఏం చెయ్యాలని యోచించటమే భావప్రకరణం. అనూకొస్తే ఇప్పుడు ప్రభుత్వం తయారు చేసిన ప్రణాళిక అంతా భావమే.

ప్రణాళిక తయారు చెయ్యటానికి చర్చలు జరగాలి. భావం విశదించాలి. సుస్పష్టాభిప్రాయం ప్రజలో కలగాలి. అప్పుడుకదా రద్దు నిర్దిదగాలి. భావం అనే పునాదు మీద కట్టిన సంఘటనకు విలువెక్కువ. పటాపంచలు అయినప్పుడల్లా అసలు వేసి కలిగే సంఘటనకి దుష్ఫలితమే వుంటుంది. ఆలోచించిన అసలు వేసే అంతులేని ఆనందం పొందవచ్చునంటారు. అందుచేత ఒక దివ్యమైన ఘటన కావాలంటే భావం అవసరం.

ఎంత సంక్షేమకరమైన రాజ్యమే అవుగాక—జరిగే సంఘటనలు క్రొత్త భావాలు కొలను కలిగించటం—క్రొత్త సమస్యలు వస్తూ వుండటం మామూలు. సంఘటనలు చూసే భావాలురాకుండా యెలా? భావాలు నశించేదెట్లా? సంఘటనలు జరగకుండా యెట్లా? మహావేగంతో సాగిపోయే యీ విశ్వంలో కూడా కాలానికి అనుగుణంగా పోటీపడుతూ భావాల్ని, సంఘటనల్ని కలిగిస్తూనే వుంటుంది. అది తప్పదు.

గంగః కాశ్యపి

శ్రీ శ్రీరంగం నారాయణబాబు

[ఒక గది ఆ గదిలో కాశ్యపి, గంగ కింబాగాన గంగ అక్కడవుండే వస్తువులన్నీ సర్దుతూ వుంటుంది. కాశ్యపి కిటికీలోంచి ఆకాశంప్రక్క చూస్తూవుంటుంది.]

మొదటి రంగం

గంగ: ఎంత గొప్ప బహుమానాలొచ్చాయ్. కళ్ళు మిరిమిట్లు గొల్పుతున్నాయ్. రకరకాల చీరలూ, నగలూ, వాద్యాలూ, చూస్తే కళ్ళు తిరిగిపోతున్నాయ్ స్త్రీకి యీ లోకంలో కావలసినవి ఎన్ని వున్నాయో అన్నీ యిక్కడ వున్నాయి కాశ్యపి అందంచూసి ఎవరూ ముగ్ధులు కాకుండా వుండలేరు! నీకు మల్లె అందమైన స్త్రీ బాగుంటుంది—వీటన్నిటిని అలంకరించుకుని ఆనందిద్దువు. నా కాశ్యపి అందాలే వేరు. ఎవి అక్కర్లేదా. స్త్రీ ప్రకృతికి ఒక్క కిరీటము కావలెను. ఏ దైవం పుట్టించాడో కానీ కాశ్యపి!...

కాశ్య: ఎందుకక్కా అస్తమానం అలా పిలుస్తుంటావు? కాస్త ప్రశాంతంగా నిలబడి ఆలోచించుకుంటూంటే.

గంగ: అస్తమానం ఆ కిటికీదగ్గర నిలబడి ఆకాశంలోకి చూస్తూ ఏమిటి ఆలోచిస్తుంటావ్? వయస్సులో వున్నదానివి, అందగత్తెవి. ఓహోహో, ఎంతెంత ఎన్ని బహుమానాలు వరదగా వచ్చి పడ్డాయో, యిల్లు నిండిపోయింది కొంచెం చూడు. రా, వచ్చి చూసుకో, నీకు నచ్చినవేవో—

కాశ్య: నాకు వస్తువులూ వద్దు, వాహనాలూ వద్దు చీరలూ వద్దు. శింగారాలూ వద్దు. నా మనస్సులో వుండేది వేరు.

గంగ: నాకు తెలుసును లేగాని, నీ మనసులో వుండేది—అది ఎన్నటికీ జరగదు. ఈ పిచ్చి పిచ్చి వూహాలన్నీ మానేసి వచ్చి చూడు, ఏం నీకు నచ్చినవేవో!

కాశ్య: వచ్చిన బహుమానాలన్నీ నువ్వే తీసుకో. నాకు ఒక్కటి కూడా అక్కర్లేదు. బహుమానాలకి మోసపోయి, వ్యాపారం వరం నా మనసుకి వ్యతిరేకంగా అంగీకరించను, నేనెంత మాత్రం అంగీకరించను.

గంగ: బాగుంది కాశ్యపి వరస. చాలా బాగుంది. రేపు స్వయంవరంలో కూడా ఇదే వరస. ఏం చెయ్యాలనుకుంటున్నావు ఈ ముద్దు నీ మనసు పాడు చేసుకుంటున్నావు—నాకు తెలుసు. నీకు రాకూడని తలంపులూ, వూహలూ దానికి మించిన కోరికలూ పుట్టుకొస్తున్నాయి. అది నీకు తగదు. కానీ, గర్వపడకు చూస్తే నీకే తెలుస్తాయి ఇంటిలో. ఆ బహుమానాలు పంపినవాళ్ళు ఎందరెందరొచ్చినారో తెలిస్తే వదిలిపెట్టవు గాక!

కాశ్య: వచ్చి చూసేందుకు నాకేం అభ్యంతరము లేదు కాని పంపిన వజ్రాభరణాలబట్టి పంపినవాని అంతస్తు తెలుసుకోవడం దుర్లభం. విలువైన వస్తువులు అందమైన చీరలూ పంపినవాడు, వ్యాపారంలో, పేదవాడు కావచ్చు.?

గంగ: అలా అనుకోవడం పొరపాటు. నిమీద అభిమానం, ప్రేమ వున్నవాడే తన అభిమానానికి, ప్రేమకు చిహ్నంగా లోభం లేని బహుమానాలు పంపుతాడు. బహుమానాన్ని బట్టి అతనిలో ఎంత ప్రేముందో చిటికెలో తెలుసుకోవచ్చు.

కాశ్య: అక్కా. నువ్వు వట్టి పూర్వాచారపు మనిషివి. ఇంకా నువ్వు మీ వారున్నట్లే లోకమనుకుంటున్నావు లోకమంతా తిరిగి మారిపోయిందన్న సంగతి నీకు తెలీదు. బాహ్యాన్ని బట్టి హృదయానికి విలువకట్టే మోసపోయే మనిషి ఎన్నోడో గుణాన్ని పోయింది. సంప్రదాయాన్ని బట్టి మనిషి విలువ, అంతరంగం తెలుసుకుంటాం. అంతేగాని, పై మెరుగుల్ని బట్టే, బహుమానాల్ని బట్టి కాదు.

గంగ: సరే. ఈ మాటలకేంగాని, నా తల్లి, 'ఒక్కమారు వచ్చి చూడు.' వృథాగా కాలం గడపకు. ఒక్కొక్కటే చూపిస్తూ ఎవరు పంపించారో నీకు చెపుతా.

కాశ్య: ఒక్క మాటు మీదయితే చూస్తా— యోగ్యతని బట్టి కాకుండా, సొగసును బట్టి కాకుండా. వచ్చినవన్నీ నాకు చూపిస్తావంటే - అన్నమాట తప్పకూడదు సుమా—నీవు బాణగారి వర్తకొక్కవుగా అని నుడికి. అన్యాయం చేయకూడదు సుమా! పాపం తగులుతుంది సుమా!

గంగ: అపురూపమైనవి. అనన్యసామాన్యమైనవి, కళ్ళు చూసినా తృప్తి చెందని సుందరమైనవి, ఒకటి యోగ్యమైనవి నీకు అస్తమానం, చూడాలని వుంటుంది కానీ, ఎందుకూ పట్టుకోవే, బ్రహ్మచీరలు, గన్నేరు పువ్వులూ - చూడవేం?

కాశ్య: బట్టలకే తెగువ తగినన్ని కానుకలా స్త్రీ వీటన్నిటిని మాటెందుకు యేస్తూ పూస్తూ కావాలిగదా, దీనికేమైనా సాధనం కనిపెట్టావా?

గంగ: మేటులుగా వచ్చిపడ్డ యీ బహుమానాలన్నీ పొద్దస్తమానం నీకు చూపిస్తూ కూర్చుంటూ వున్నావా? దింట్లో మహా శ్రేష్ఠమైనవి ఒక్కొక్కటే ఎవరెవరు పంపారో అని చెప్పే పెట్టా. అందులో చలువరాయి లేదు. ఆ చలువరాతి వ్యయం వరానికి అద్దాలు కూడా. ఆ నలుగురికే స్వయంవరం వేదిక మీద ఆసనాలు వేయిస్తున్నా. వారే స్వయంవరానికి రావాలి. మరెవరినీ లోపలకు రానీయం. అందుకే స్వయంవర మంటపం తలుపులన్నీ మూయిస్తున్నా, మూకలు మూకలు వచ్చి

వెలికుండా. స్వయంవరమంటే బిచారి సంతర్పణకాదు. ఆ వలయుగాలో శేషమైనవాణ్ణి నువ్వు ఎన్నుకోవాలి. ఇదుగో మూడు త్రిమూర్తి త్రయ అంశాలకు చెందిన ఆ శేష మహారాజులు పంపిన బహుమతులివిగో. ఇందులో ఏ మహారత్న ప్రభ ఉండకపోతే వున్నాడు. చూడు యీ చీరలు - తళ్ళు తళ్ళ మెరిసి పోతున్నాయి. పొద్దు పొడుపు వేళల్లో, సంధ్యాకాంతుల్లో, బంగారు ఏరించిన వంతెన మేఘం ముక్కల్లాగ ఎంత మెత్తన. దేవతలకే కూడా, యింత మృదువైన వస్త్రాలు దొరుకుతాయని నేననుకోను!

కాశ్య : నిజమే అక్కా. పువ్వుల్లా మెత్తగా మేఘాలను మించిన వెలుగు. కాని నాకు మాత్రం అక్కర్లేదు.

గంగ : ఆ మహారాజు పంపిన యీ రత్నాలతో చెక్కిన ధగధగ లాడిపోయే కిరీటం. ఈ కిరీటంలో మెరుగులు వెదజల్లుతున్న బ్రహ్మాండమైనంత రత్నం నీవు ధరించినప్పుడు నీ నుదుట బ్రహ్మజ్యోతి లాగ కాంతులు పోస్తుంది. ఆ రాజుని నీవు వరిస్తే అయి దేశ రెండు ఖండమాల కోట దక్కుతుంది. నీ ముఖమే చంద్రుడు. నీ ఫాలంమీద ఆ రత్నపు కాంతికి విస్తుపడి అందాలమామ ఆకాశంమీదికి రాడులే. ఇంతకూ ఎవరికి కావాలి అంతిమూరంగా వున్న కాముది భూషణము?

కాశ్య : అక్కా, యీ కిరీటంలో పొదిగిన ఆ మహారత్నం ఏమి మాట్లాడుతుందో నీకు తెలుసునా? వ్యక్తిత్వాన్ని నశింపజేస్తుంది. వ్యక్తిత్వంలో కాంతి — మానవహృదయంలో ప్రేమ ఎంతుంటే ఏం ప్రయోజనం? మూర్ఖంగల మనస్సు నాకు కావాలిగాని, అమూల్యమైన రాళ్ళూ రప్పలూ నాకక్కర్లేదు.

గంగ : ఈ ప్రపంచంలో వున్న సరి అందాలన్నీ, నీ వటింటి రత్నాల రూపమై వెలుగుతోం ఓ వద్దనేవా రుంటారా! దివాణకాలే మరీతబుద్ధి అవ్వాగా అందుకే.

కాశ్య : ఏది విలాసమో, ఏది అవిలాసమో, మీరంతా నిర్ణయించిన పద్ధతుల్లోకాన్నో చూచుకొని, నా జీవితం పాడుచేసుకోడం నాకిష్టంలేదు. కాలంతో మారుతూ వస్తున్న ఎవరి వ్యక్తిత్వాన్ని బట్టి వారు ఆలోచించి, నిర్ణయించుకోడం మంచిది. కాని — యింతకూ చంచలచిత్తవు నీకేం తెలుస్తుందిలే యిది.

గంగ : ఆహాహా — యిదుగో. గరుడపచ్చలు తాపి, అంచుల అణిముత్యాలతో ఎర్రాలుగ కుట్టిన. బంగారుపు పళ్ళెరంలో చంద్రహారాన్ని మించిన కైజారును కానుకగా పంపెను ఒక మహావీరుడు. అతుల తేజోనిధి, రణరంగమార్తాండుడు. సేనాధిపతులలో తలమానికం వంటివాడు. సంపదలకు మరికి సౌందర్యానికి కానిపట్టే రాణులు రాజ్యాలని స్త్రీలుండకపోవచ్చు కాని అధికారాలే! కృతతేజమై ప్రదేశమై మెరయు కీర్తిని వరింపని కన్యక ఉంటారా ఎక్కడైనా! — కాశ్యపి, ఏమంటావ?

కాశ్య : ఇప్పుడే స్వయంవరంలాగ, నా ఎరుకగా వున్నట్లూ, ఎందుకలా అనుకుంటూ అక్కా? సైనికుల్నీ, సైన్యాధిపతుల్నీ కూడా తెలుసు. ఆ మొక రకమైన గుణములు ధరించి అన్యమైనవారిలు వారింతే తమను కీర్తు

వులవి. మానవత్వానికి ఉరవా వేసి తమకు ఏ అపకారమూ చేయని పాటిపాదగాలను శత్రువని పేరుపెట్టి ఉక్రోషంతో, కళ్ళు నలిపుకొని కామసంతో, ఎంతమందినో హత్య చేసి, ఆ రక్తపు కీలాలంగా ధూమపానాన్ని కడిగితే గాని, యోధుడినా, సైనికుడన్నా, సైన్యాధిపతి అన్నా. ఇంతకన్నా ధర్మంకర మానవత్వముంటూ వుండదు. ఇంతకన్నా క్రీతపతి నయం.

గంగ: "పతిమీద యుద్ధం లేకపోతే నీ కూరలో ఉప్పు ఎక్కువ" అన్నాడు ఒకాయన. కాశ్యపీ! నీ మనస్తత్వం చెడింది. సృష్టి పుట్టిన దగ్గరనుంచి ఇంతవరకూ, ఎవరూ చెప్పని ఏవో ఆదర్శాలూ అంటూ. సందని సంది, పదిని వందిగా చూడ్డం యీ కాలమాహాత్మ్యం అయిపోయింది. అందుకే అన్నారు "ఉవిదలకు బుద్ధి పిఱుందంట"...సరే, నీయిష్టం. ఇంకొక్కటి మాత్రం మాడమ్మా! ఒకటే కాదు. కొత్తదేమీ కాదు. దిగ్గింతాలకూ పాకిపోయిన వ్యాపారం చేసే ధర్మంలో స్త్రీలు ఏవేవి అందమైనవంటారో వాటినన్నింటిని, అపూర్వమైనవాటిని అపరిమితమైన ధనం వెచ్చించి కొని, వ్యాపార పారంగతుడు ఒక కుబేరుడు.

కాశ్య: అక్కా, నన్నింక విసిగించకూ! నీవు అనుకుంటూన్న దాన్ని కూడా కట్టి పుణ్యతీర్థంలో నే వుండిపోయినవాణ్ని చెప్పాలన్నా. ఎంత పూర్వోత్తరమూ ఐనా కాలాల పరిస్థితి సమీపించి తినూ మాగుతూ సుఖపెడుతూ తన సుఖాన్ని చూడకోవే మనుగడలోనమే మనం ఎల్లప్పుడూ చూసుకోవాలి. మానసికంగా నేనింతవరకూ పడిన కష్టాలు చాలు — వాటంటే భయపడి తిరిగివారెవరూ లేరు. కంటికి కనిపించేది కాదది. నా గర్భంలో సిద్ధి క్షేమాలున్నాయి. ఏ స్త్రీ గర్భంలో అయినా అంతే; తెలుసుకో గలగడం మామూన్యుల ధర్మం కాదు!

గంగ: కావాన్ని చెప్పినా నే విసుగు చెందనం, నన్ను విసిగించడమే అవుతోంది కాని, లాభం లేకపోతూంది. ఇక మానేస్తున్నాను. ప్రయోజనం లేదూ అని తెలిసికూడా అంతే చెప్పడానికి ప్రయత్నించడం బుద్ధిమంతుల లక్షణం కాదు. నా చెల్లెలివి కదా అని అభిమానించే ధర్మబద్ధమైనదానివి గాబట్టి నా కంటె వయస్సులో చిన్నదానివి కాబట్టి బుజామార్గం చూపించడం నా విధి. ఇక నిన్ను విసిగించను. ఈ ఒక్క విషయం మాత్రం చెప్తా—ఇదివరకు చెప్పినవారంతా నీకు వస్తే పోతున్నప్పు - యీ మన మాత్రం నీకు వచ్చేటట్లు తాను. నాకు వచ్చేదాకా నామే యీతను వద్దాడన్న మాట.

కాశ్య: ఎవరి కర్మానికి ఎవరు కర్తలు? ఇన్ని విని మాచినదాన్ని, యీ ఒక్కటీ విని చూడలేనా. చెప్పు.

గంగ: దేవమంతటిలోనూ ప్రఖ్యాతి వహించి, యీ కలికాలంలో కూడా పరమేశ్వరుడున్నాడని, నిదర్శనం చూపించిన ఆ పుణ్యక్షేత్రంలో, ఆ దేవాలయంలో అహర్నిశం భగవంతుని సేవ జీవితంలో ప్రధానంగా స్వీకరించి, ఎన్నెన్ని వందో సంవత్సరాలలో, పరమేశ్వరునికి కట్టబెట్టిన పట్టుపుట్ట

ములు, అతి పవిత్రమైనవి నీవు ధరించాలనే సంపాదం ఒక అద్భుతం! పుణ్యపురుషుడు! ప్రపంచదేశాల రాజులని రంగ వీరులని వ్యాపారస్తులని తృణప్రాయంగా చూచిన నీ మనస్సు పరంపోసం ప్రాకులాడుతూందని విదితమైపోయింది. ఇహం వర్జించినవాళ్ళు పరాన్ని కోరక తప్పదు. అందుకే యీ అప్పుడు నన్ను, నీవు అర్పించుకోవాలి, ఇహ పరాలరెండూ సాధిస్తావని నా విశ్వాసము!

కాశ్య: అక్కా, యీ విశ్వమే దేవుడివుని ఆలయం. ఈ సృష్టే ఆయన విలాసం. గుడి, దేవాలయం, విగ్రహాలూ మానవ నిర్మితాలు! అయినా, పరమేశ్వరునికి కట్టబెట్టిన పట్టువస్త్రాలు కట్టుకునే అర్హత, పవిత్రత నాలో లేదు. అయినా అర్పించుకు కూడా నేనంటే ఎంత ఆశ. నా తలోదరలో అనంత కోటి జీవరాసులున్నాయి. నా బ్రతుకంతా ధూళిలో నా మనసు పాతాళంలో. నా పునికి నా అందం, ఒక పాము పడగ మీద మణి. నా బ్రతుకే నాకు అయోమయంగా తోస్తుంది యీ రోజుల్లో. నేను అక్కరలేనివారికే నామీద మనసు - మరి నా—అక్కా ఒక్క విషయం మాత్రం విన్నావుగదా - రకరకాల మనుష్యులూ, నాకు నాకోసం పంపిన బహుమానాలూ అన్నీ అయిపోయాయా? అంతేనా. మరేం లేదా? నిజం చెప్పు!

గంగ: చెప్పలేనన్ని బహుమానాలూ, చెప్పలేనన్ని మనుషులూ వచ్చిన ధనము చీరలూ, గన్నెరుదండలు చూస్తే కల్యాణం వచ్చినట్టుంది.

కాశ్య: నీ మాటనే పరమప్రమాణంగా తీసుకుంటున్నాను.

గంగ: ఉండుండి కిటికీదగర కెళ్ళి ఆ ఆకాశం వైపు, వంగిన తరి చేలవైపు చూసి ఏమిటలా తలోదిగా వుంటావ్? నేను నీ అక్కను. నీదగ్గరే ఎల్లప్పుడూ వుంటున్నాను. ఇంక ఆకాశంలో ఏముంది ఆలోచనకి?

కాశ్య: ఏముందా???—నీకు తెలియదని అర్థం కాదు. నన్ను నువ్వు తెలుసుకోలేవు నీది వృత్తి ప్రవృత్తి వ్యాదనం. నాది ఘనీభవించిన స్థాణువు. మనిద్దరం అక్కాచెల్లెళ్ళం. అయినా ఒక్క విషయంలో తప్ప, అన్ని విషయాల్లో మన ప్రకృతే వేరు. భిన్న ప్రకృతి కలిగినవాళ్ళమైనా కలసి వుండక తప్పదు. విధివిధాన మది అంతేకాదు—ఎప్పుడైనా ఫలించాలంటే—

గంగ: నే తెలుసుకున్నాను. నీ మనసులో వున్నది. కాని, అది ఎన్నటికీ జరగదు.

కాశ్య: తెలుసుకొంటే చెప్పు మరకో?

గంగ: ఆకాశం భూమి కలుసుకుని పరస్పరం ఆలింగనం చేసుకోవాలని నీ తలంపు అది ఎన్నటికీ జరగదు. ప్రకృతి విరుద్ధం తప్పు.

కాశ్య: కలుసుకుని తీరతాయి. అంతే కాదు—అక్కా, గంగా, ఆ ఆకాశం యీ భూమి కౌగిలించుకొనే ముహూర్తం దగ్గరకొచ్చింది ఆ గాఢపరిరంభంలో నీవు ఒక ఘర్మ బిందువు అయిపోతావు. దీనికి పెద్ద భిన్నప్రయత్నం

అక్కర్లేదు. కాలం పరిపక్వమైంది. ఒక రకమైన ప్రతీకారమే—

గంగ: చాలమ్మా. నీతో వాదించి ప్రయోజనం లేదు. స్వయంవరానికి వేళ అవుతూంది. వచ్చినవాళ్ళు నలుగురే అయినా నీవు వరించినా వరించకపోయినా జరగవలసిన కార్యక్రమం జరిగితీరాలి కదా. పద. అలంకరించుకో......ఆఁ......నాకు తెలుసు—నువ్వెందుకలంకరించుకుంటావ్—పోనీ, ఆలోచించుకో—వ్యవధి చాలదు.

తెర

రెండవ రంగం

(స్వయంవర మంటపంమీద, రాజు, సైన్యాధిపతి, వ్యాపారస్థుడు, అర్చకుడు సుఖాసీనులై ఉంటున్నారు)

గంగ: ఈ వచ్చిన మహానీయులని, మేము వేళకుమీదకి రావడం కొంచెం ఆలస్యమైనందుకు క్షమాపణ వేడుకుంటున్నాను. స్వయంవర పత్రికలో మేము ముందే ప్రకటించాము. బహూకృతులు పంపినవారందరిలో అత్యుత్కృష్టమైనవి పంపిన వారిని మేమెంచి, వారికే ఆహ్వానాలు పంపుతామని, వారే స్వయంవరానికి వచ్చేందుకు అర్హులని. అందుకే మీ నలుగురికే ఆహ్వానాలు పంపడం జరిగింది. మీగా వచ్చేయవలసి ఉంది. కాశ్యపి. వీరు ఉత్తమ క్షత్రియ సంజాతులు, రాజాధిరాజులు. అఖండ తేజోశాలులు.

రాజు: ఈ అఖండ దిగ్విజయాన్నంతా జయించి పరిపాలన సుగంధమునిచ్చిన పేరెన్నికగన్న నా రాజ్యాన్ని, నన్ను మానవ ఎవరూ మోహించరు? నా రాజ్యంలో నా కీర్తిని చాటే వెన్నెల విస్తృతమౌతుంది. సూర్యుని తేజస్సు నా కరవాల తేజస్సుకు బరాబరౌతుంది. పక్షులు నాటి కలకలల్లో మన పేరే ఉచ్చరిస్తూంటాయి. గాలి నా సౌందర్య గాథల్ని నిరంతరం వచిస్తూ వుంటుంది. నన్ను వరించినవారిలో ఒక్కరో, పట్టపురాణి అవుతారు! నీవు నన్ను వరిస్తే నిన్ను పట్టపురాణిని చేయటమే కాక, ఇంతవరకూ ఏ రాజూ చేయని పని, గౌరవం నీకు చేయదలచుకున్నాను. నిన్ను నా రాజ్యానికి మంత్రిగా కూడా చేస్తాను. అప్పుడు రాత్రింబవళ్ళు మనిద్దరికీ వియోగముండదు.

గంగ: కాశ్యపి, స్త్రీకింతకంటె గౌరవమేముంటుంది? ఆడది అడుగుకాక, మగవానికి చెడోడు వాదోదే కాక, పురుషునికి హితచేయి కూడా, అని మంత్రిగా నిన్ను నియమింపదలచిన యీ మహారాజు స్త్రీజాతిని ఎంత ఉదాత్తంగా చూస్తున్నాడో కనుపించలేదా నీకు? వీరిని వరిస్తే స్త్రీజాతికే మహోపకారం చేసినదానవవుతావు. పూర్ణాశనేం... సరే, ఈ మాటానికి అర్థం నాకు తెలుసునులే. ఎవరి భుజస్కంధాలమీద రాజులూ రాజ్యాలూ కూడా ఆధారపడి ఉంటాయో ఎవరేని క్షాత్రతేజం ప్రతాపాగ్నియై శత్రు సమూహాన్ని భస్మీపటలం చేయగలదో అట్టివీరులు అతుల తేజోనిధి సైన్యాధిపతి.

సైం. పతి: శక్తిసంపన్నులైన వారిలో ధైర్యం ఎక్కువ ... ఆహవరంగంలో ప్రాణాలను ఆహుతి చేయగలిగే ధీరులుగా సౌభాగ్యవతం నాకు తెలుసును కాని, రమణీయమైన రాముల వ్యాపకులలో పైన ఉల్లాసంగా బాగా తెలిసిన వాణ్ణి గాదు. శత్రుసైనికులున్న ఆహవరంగంలో వ్యూహాలు నిర్మించి, విజయాన్ని సాధించగలను కాని, మనోహరమైన రమణీయమణుల హృదయసామ్రాజ్యాన్ని గ్రహించి, స్వయంవరాల్లో జయం సంపాదించడం తెలీదు. ఈ రాజులూ, మహారాజులూ నామీద ఆధారపడి వుంటారు. రాజులూ, రాజ్యాలూ పోయి ఏనాడో అయింది. పరిపాలన సైనికాధిపత్యం హస్తగతమైంది. వారి అధికారాన్ని తోసిరాజని, సైనిక పరిపాలన తీసుకొచ్చాం. నా పరిపాలన కడు నియంతృత్వం. తిరుగులేనిది. నామాటే శాసనము. ప్రజలు పిపీలికలు. ఎదురు చెప్పి ఎవ్వరూ బతికి మనలేరు. నన్ను వరిస్తే నిన్ను రాణిని సైన్యాధికారిణిని చేసి నేను నీకింద సైనికుడనై తిరుగుతాను. నీ పూలమాలకోసం నా కంఠం పరికంపమై ఎదురు చూస్తున్నది.

గంగ: ఈ లోకంలో తేజస్సూ, క్షాత్రతేజం కలవడం కడు అపురూపం. మీ రిద్దరూ ఒకరినొకరు వరించుకుంటే నక్షత్రాలు తొంగిచూడాలి, పసుపుతేరిన కత్తి పాణిగ్రహణం చేసినట్లు వుంటుంది. శౌర్యాన్ని దర్శించిన ఖడ్గానికి తేజం పూత పూసినట్టుంటుంది. కఠినమైన కరవాలానికి పరిమళాలు విరజిమ్మే పుష్పాలు మగ్గి. పుష్పాలతో చేతులు ఒరలా వుంటుంది. కత్తివాతి కఠినం, మృగులాతి మృదులం, కలసి నీటు, సౌమ్యత జన్మిస్తుంది. యీయనమాటాడక వినివరించి సుఖపడు. ఎం ముఖం దాచుకున్నావు? పరశే. గంగా నీగాని చెయ్యెందుకు, నా చేతి నా పని? కొంతి మోజు పడితే ప్రయోజనం వుంది? ఈ భూవలయంలో యీయన వ్యాపారసంస్థలని లేనిగాని, పట్టణాలు గాని లేవు. ప్రపంచానికంతటికీ ధనవంతుడని పేరెన్నిక గన్నవాడు. రాజులకన్నా సైన్యాధికారులకన్నా యీయనకున్న సిరి ప్రభల బలవంతురాలు. ఈనాడు ప్రపంచంలో అది చేయలేని పని లేదు. సమస్త మానవులూ దీనిని పొందుకోవడం, నిత్య పూజ చేయడం జీవిత పరమావధిగా తలుస్తున్నారు. యీయనను వరించి ఎనలేని భాగ్యాన్ని, గౌరవాన్ని సంపాదించు.

వ్యాపారి: మాబోటివారికి ఎంత ధనమున్నా గణనకు రాదు. ఎంచేత అంటే, అనాదిగుంచి రాజులే ధనాధ్యక్షులని లోకానికి ఒక గుడ్డి నమ్మకం. ఈ భూవలయాన్ని యేలిన రాజులైనా, వెలం వస్తే సులువుగా కొనేయగలను. నా దగ్గర అప్పు తీసుకోని రాజులూ, ప్రభుత్వాలూ మచ్చుకైనా లేరు. నా నుంచి ప్రజలకి ఎంతో సౌఖ్యం జరుగుతున్నది. ప్రతివారికీ కావాల్సినవి, అక్కర్లేనివి, దేశదేశాల్లో వున్నవి తీసుకొచ్చి, ప్రజల సౌఖ్యానికై పాటుపడుతున్నాం మేము. అయినా అన్ని వర్గాల వారికీ మేమంటే కంటకోపం. ఎవరివృత్తి వాళ్ళు చేసి, ధనమార్జించటం తప్పా? అతీతంగా కాదు, నా వృత్తి నేను చేసి, నాకుంటే తెలివితేటల్ని వినియోగించి, ధనాన్ని ఆర్జిస్తున్నాం. నన్ను ఎగా ... మా ధనాన్ని చూసి, సహించక, అన్ని వర్గాలవారూ కూడా, మమ్మల్ని నిందిస్తారు. నిందించిన కొద్దీ పెరి

మనుష్యుణ్ణి గనుగొంది. నిగనిగలాడే సౌందర్యమైనా వగలోకుతూ. లక్ష్మి వరించి వృద్ధు నిత్యం అధ్యయనం చేయటంలో—నన్ను వరించేందుకు. నన్ను వరిస్తే నిన్ను భూమిమీద వసతివిస్తాను. ప్రేమ విహంగాలతో, ఎప్పుడూ కూడా ఆకాశంలోకి ఎగ పెట్టుకుందాం. ఉదయాన్నే ఢిల్లీలో కాఫీతాగి, తొమ్మిదో గంటకి బహామాసులో ఫోటా పాటి తరగించి. ఒంటిగంటకి హైదాబాదులో దివ్యగా తినుకుని, నాలుగు గంటలకి పేరిస్ లో టీ, ఆరుగంటలకి స్విట్జర్ లాండ్ లో వాహ్యాళి జరిపి. రాత్రి భోజనం ఇంగ్లండులో తినుకొని, అమెరికాలోని ఆకాశ హార్మ్యాల్లో వందించి. ఉదయం కాఫీ మళ్లా ఢిల్లీలో పుచ్చుకుందాం. రోజులో ప్రపంచం. విశేషాల పంటలు గని రోగాల అనుభవాలు నా వ్యాపార సంస్థ కంపెనీకి, నిన్ను కార్యదర్శిగా కూడా చేస్తాను. నా గురించి చెప్పుకోవలసిందేముంది? అందరికీ తెలిసిందే — తెలియని వాళ్ళుంటారు కాని. అంచేత నీ యిష్టం ఆలోచించుకో!

గంగ: స్త్రీ జన్మకు యిది చెల్లదు కావ్యపు లోకంలో ఉండే మహానుభావులందరిలోనూ ఎక్కువ పేర్పున్న సుందర మంటపం మీద కూర్చునికి ఒక్కరు కూడా ఎప్పటికీ సరికావారు. ఆరోగ్యంలో, అందంలో, వీరిని మించినవారు లేరు. మీరే సర్వశక్తులో నిలకడో, మానసిక ఆరోగ్యం బాగు లేకున్నా. కాని అలోచించగా నాకొకటి స్ఫురిస్తోంది ఇంత మంది మహానుభావుల్ని చదివి, నీవు యీయన్ని వరించి ఉన్నావు. ఇవాళ ఇంతకంటే అంతంటూ ఉండదు అంగీటని కొలనన్నే నిత్యకాలం ప్రాపులౌతున్నారని నిజమైపోయింది. ఈయన గుణం ఎల్లప్పుడూ పరమేశ్వర ధ్యానాన్ని స్ఫురిస్తుంది. ఈయన చూపుల్లో పరమేశ్వరుని విగ్రహం అంటి వుంటుంది. ఈయన సేవలు అనవరతం పవిత్రమయ్యాయి. ఈయన ముఖవర్చస్సు యీలోకానికి చెందని, అనన్యసామాన్యమైన బ్రహ్మవర్చస్సు. ఈయన్ని వరించి నీ జీవితం పునీతం చేసుకో. పరాన్నానికి అండగా చేసుకో. వేయి దండాలు—యీయన కాళ్లకు...

అర్య: ఎన్నాళ్ళు ప్రతికినా యీ బతుకు శాశ్వతం కాదు. ఈ సిరి సంపదలు కొంతకాలం. అందుకే తెలుసుకుని బుద్ధిమంతులవుతాను. ఈ అనంత భోగభాగ్యాలన్నీ కూడా మనస్సుకి అంటవు. పశుపక్షికీటకాదులై ఎన్నెన్నో జన్మలెత్తి పుణ్యం చేస్తే గాని మానవజన్మ ఎత్తడం దుర్లభం. అందుకే వాగ్దేవి కటాక్షం... ఎన్నో నోములు నోచగా కాని కొందరికి యీ వరజన్మ... అన్నారు. అంతేకాదు—మానవ జీవితాన్ని ఆ పరాత్పరుని సేవలో గడిపి కొందరు బ్రహ్మపదార్థాన్ని దర్శనం చేసుకున్న మహనీయులు. నా జీవితాన్ని ఆ జగద్రక్షకుని అలయానికే—ఘంటానాదంగా నాదిస్తాను. గంగా పద్యాలైన నా వాక్కుతో ఆయన కీర్తనం చేస్తున్నాను. ఆ పరమేశ్వరుని సేవచేసి ప్రతిదినం ఆ పరాత్పరుని విగ్రహానికి పట్టు పుష్పములు కట్టే పవిత్రమైన హస్తాలు నీ కరగ్రహణం చేయడానికి ఉవ్విళ్ళూరుతున్నాయి. నీవూ నేనూ కలిస్తే ప్రకృతి పురుషుడూ కలిసినట్టన్నమాట. పరమేశ్వర సంకల్పం యీ తీరిందన్నమాట. మానవుని గుణగణ మహిమార్థాన్ని సాధించినట్టున్నమాట. ఇది గ్రహించు. గ్రహంలో అంగడు చూసిన యీ మహానుభావుణ్ణి, ఎప్పుడు తృణప్రాయంగా చూశావో అప్పుడు నన్ను వరించి తీరుతావని. నేననుకున్నది యథార్థం. భక్తపరాధీనుణ్ణి. భక్తపారిజాతుణ్ణి నమ్మినవారికి యథార్థం అద్దంలా కనబడుతుంది. అందుకే యింతర్ని దాటుకుని, దగ్గరకొచ్చావు తులసివనంలా! (స్వయంవరమంటపం లోపు పెద్దగా చప్పుడై ప్రశ్నలవుతాయి. కర్షకుడు ప్రవేశం. అందరూ నివ్వెరపడి చూస్తున్నారు.)

రాజా: తలపాగ పగుల కొట్టి కళాకాంగుల లేకుండా, బక్కచిక్కి దొంగలా ప్రవేశించావు సోమరిల్లించే రూపు నీవు దొంగలా ఉన్నావు. స్వయంవరానికి వచ్చావా! దొంగతనానికి వచ్చావా!

రైతు: దొంగవాడో, దొరవాడో లోకం తెలుసుకుంటుంది, రాజా వైంది కూడా. సంఘంలో దొంగలు మీరా? నేనా? అంతా తెలుసుకున్నారు. నా రూపం యిలా అయినందుకు మీరంతా కారకులు. పైరూపంలో ఏం లేదు. లోపల వుండాలి కాని. దొంగలు చేస్తారా మూడు రకాల—నాకేం భయం.

సై. పతి: ఒంటినిండా కప్పుకు నేందుకు బట్టయినా నీకు లేకుండా బక్కచిక్కి—పిల్లి నడుమూ—కళ్లలో నెత్తురు పుడిస్తూ, చేతిలో కొడవలి—నీ వెందుకొచ్చావు—స్త్రీ అంటే పంచేవ చేసుకున్నావా!

రైతు: అవును. భగవంతుడు పుట్టించి పెంచితే. పెద్దవాణ్ణి చేస్తే, కారణం లేకుండా మమ్మల్ని దోచుకొని, మీరు తిమ్మరిగారెందుకు. ప్రభువులయ్యేందుకే, కత్తులూ కటార్లూ మీరు ఆయుధాలు. పుట్టలు పుట్టేచోట గట్లు వేసి కాయకష్టపడి ఫలసాయాన్ని కోసి మీ అందరికీ అన్నం పెట్టకపోవాలేం! నా ఆయుధం ఇది మీ ఆయుధాలు వలెం చేయకే, నా ఆయుధాలు సంఖ్య పెరిగింది. కాలం మారింది కామరులొండి.

వ్యాపా: రైతులతో మాట్లాడ్డం తప్పులో. ఫలసాయంతో బాగా పంటనీకేమైనా వుంటే, నాతో అప్పు మాట్లాడుకుందికి వచ్చావా యిక్కడికి? భుజంమీద ఆ నాగలెందుకు? భూమి గూడా ఏమిటి?

రైతు: అహం, భూమునం, ఆయుధం కూడాను. ఇంతవరకూ రాయి రప్పలతో నిండి పంటకు పనికిరాని బంజరు భూములన్నీ గున్ని ఫలప్రదం చేశాను. ఇప్పుడు ప్రాణవుల్లైపోయిన మీ వ్యాపారాలు, గొప్ప, మీ స్వతంత్ర్యంలో పెరిగిన ముళ్ళ డొంకలూ పేదగాతుండెంతో పిన్నలుల చేసుకొన్న మీ జీవితాలు, మీ వ్యాపారాలు, మీ మనస్సులు గున్ని కష్టపడి నా కరుణమీద పాటుపరించిన చేయితో తడిపి సేద్యం చేసి, న్యాయం పండించేందుకని, నాగలి కూడా తెచ్చా. ఇప్పుడర్థమైందా!

అప్స: ఏం పెద్దగారా, కన్నె కత్తిమీద సాముచేయా నీవు—ఇలాగ మీ సర్వస్వాన్ని అతిక్రమిస్తున్నావు కాబట్టే, అతి క్రమించి పెద్దలకి చిన్నలకి తెలిసినవాడిలా కాయకూరలు కూస్తున్నావు కాబట్టే, యింత పంట పండిస్తున్నా నీకు

అన్నం తింటోందా చూస్తున్నాడు భగవంతుడు. పాదాలు పట్టి ముఖాన్ని తుడుస్తున్నాయట. జాగ్రత్తగా మాట్లాడకపోతే కాలం చెడుతోంది. జాగ్రత్త.

రైతు : పూజారిగారూ, దేవుడు పేరుచెప్పి మీరు చేస్తున్న వ్యాపారం, దగాకోరుతనం నమ్మకం కూడా దేవుడిమీద అందరికీ పోతోంది. మనుషులకు ఆకలి వేస్తుంది. అన్నం కావాలి. గుడిలో ఉన్న రాతిబొమ్మకి భోజనం కావాలని, భోగాలకి కావాలని మనుషులకు ఉపయుక్తమైన ధాన్యం అన్నీ దోచుకుని కొవ్వుపెరిగి ఉంచుకుని ధర్మంమీద కప్పేసి ఎలాగాయనుంతా దిగమింగి, కోటలో, మమ్మల్నందర్నీ భయపెట్టి ధనంతో మీ ఇళ్లు నింపుకుంటు న్నారు. శరీరంకంటే ప్రాణంకంటే మనప్రాణంకంటే అతి పవిత్రమని ఏది అనుకుంటున్నామో దాన్ని వ్యాపార వస్తువుగా, చేయడంకంటే పరమపాపం లేదు. మీ సుఖం నా నష్టపూర్వం కాదు—పాపం వస్తుంది.

కంస : కర్షకుడిని పిలువబడే మూర్ఖుడా, నిన్నెవరు రమ్మన్నా రిక్కడికి? వ్యయాంతరమంటే విధిభాగోతి మనుకున్నావా? కళ్యాణమంటపం అంటే రచ్చాయి అనుకున్నావా! తలు పుల బ్రద్దలుకొట్టి దొంగతనంగా యిక్కడ ప్రవేశించి నందుకు యిక్కడున్న నాయంతులైనవాళ్ళు నీకేమి శిక్ష విధించుదామా అని ఆలోచిస్తున్నారు. నే 'హుం' అంటే నీ ప్రాణాలు ఎగిరిపోతాయి. నిజం చెప్పు. నీ విక్కడికెందుకు వొచ్చావో—నీకుండే అర్హతేమిటి యిక్కడికి వొచ్చేందుకి?

రైతు : నాకు కలిగిన ఉపాయాలు నీకూ పంపుతున్నాను. రమ్మంటుంటావేమో అని చూసేను. పైన నిలబడ్డా, పిలుస్తా వేమో అని. పిలవలేదు సరికదా, తలుపులు కూడా మూయిం చేశా. వ్యయాంతర కాలం మించిపోతున్నాదికదా అని తలు పుల బ్రద్దలు కొట్టుకు మరీ వచ్చాను. శిక్షకో నేను అవధి వించి. శాన్ని రక్షించేది నేను. నాకంటె తగినవాడు యీ వ్యయాంతరానికి యిక్కడవాళ్ళలో ఎవరూ లేరు.

కంస : (పకపకా నవ్వుతూ) కూటికిలేనివాడా! అందానికి దిష్టి బొమ్మ. చదువులేని బుద్ధిలేనివాడివి. నీవు పంపినదేమిటో, ఉపాయాలంటే ఏమిటో నాకు తెలుసు. ప్రయత్నాలు, నాయంతులు వినండి. అమరలోకంలో లేని ఆభరణాలు, ఇంద్రధనుస్సు విరిచిన కిరీటాలూ, అణిముత్యాలూ, దేవతస్త్రీలకి లేని వస్త్రాలూ రత్నఖచిత కిరీటాలూ మోసం తో పంపితే, ఖద్దరు చీరా, గన్నేరు పూవులూ పంపిన మహానుభావు డీయన— అవును మహానుభావా. నీకంటే, అన్నలోకంలో ఎవరి కంటుంది? సుప్రయుడా, వెళతావా? ఇక్కడనుంచి వెళ్ళవా?

రైతు : వెళుతున్నాను. కాని, కాత్యని ఒక్కమాట చెప్పి మరి వెళతాను. అలా చెప్పకపోతే వెళ్ళను. ఇంతకూ వరించేది ఆవిడ కాని నీవు కాదు కదయ్యా. నీకెందుకీ కడుపుమంట?

కంస : అప్రతిహతంగా. నంజర్లూ, విషమాసులూ అయిన యీ మహామహుల్ని వరించని కాత్యని నిన్ను వరిస్తుందా—

రైతు : కాత్యని నన్ను నీకు తెలుసు. నన్ను నాకు తెలుసు. కాని యిది లోకానికి తెలియదు. నాకోసం నీవు పుట్టావు. నీకోసం నేను చిన్నప్పట్నుంచి చమటోర్చిన పొట్టతో, ఎముకలు విరిగి, నరాలు తెగి, గుండె స్తంభించేటుగా, ఎల్లప్పుడూ పాటుపడుతున్నాను. నీకోసం పుట్టించి, కొత్తమై మానవులు చేసి ఆహారాన్ని ధరిస్తూ ఎండిపోయిన కృషిలా నిల్చున్నాను. ఒంటిగా, నా ఆశ నాకు తెగ వనువ మానకపోతే నీ చేసి వ్యవసాయం సాగిస్తేనే. నా అన్నం తింటూ తింటూకూడా నా మీద ఒక్క అభిమానం గాని, గౌరవం గాని, ప్రేమగాని లేవు. నాకన్నీ తెలుసు. నా పాటితో అన్నపూర్ణవవు, నీవూ నేనూ, కలిసుంటే నా కింత అన్నం పెట్టి పోషించమని నేను ప్రార్థించవలసి వస్తున్నాను. మన కళ్యాణం లోకకళ్యాణం అవుతుంది. అనాదినుంచి, నా కళ్యాణం చేస్తున్న నాయవులకు శిక్ష అవుతుంది నా వివాహం. నన్ను నీవు సుఖపెట్టావు. నిన్ను నేను సఫలీకృతను చేస్తాను. ఎన్ని జన్మలనుంచో నే చేస్తున్న తపస్సు యీ నాటి ప్రమోద ప్రభారాజ్యంలో జరిగి తీరుతుందని నాకు నమ్మకముంది. దీనికి అంతరం కలిగించిన వాళ్ళందరూ ఉపాయాలతో నాకు గాని నువు పెండ్లి ఆగిపోదు. నిన్ను ప్రతిమాలుకుంటున్నా. తరువాత నీ చిత్తం.

కంస : ఛీ! మూర్ఖుడా!

కాత్యని : అక్కా, వారి సేవకుడు. నేను నా జీవితం సఫలమైంది. నా నోములు పండాయి. నన్ను సుఖపెట్టే, నా గర్భాన్ని ఫలింపచేసేందుకి తగినవాడు నాకు దొరికాడు. నేను భూమీ ఆకాశం కలుసుకున్నాయి. అధికుడూ సామాన్యుడూ కళ్యాణం వరించింది. ఇక యీ భూమికి రాజులు రైతులు. నిరాడంబరమైన రైతురాజ్యం వచ్చేస్తూంది. యిది కలికాలం. వలె నా తో బాటు మీ రంతా కూడా ఆ కుబేరుని ప్రార్థించమని.

కంస : ఎంతపని చేశావు! ఈ పశువును వరించి నీకూ నాకూ వుండే రక్తబంధుత్వాన్ని మంటకలిపావు. ఇక నా తో ప్రత్యక్షంగా నీవు నా పాదరివిగావు. నేను అగ్రణించకపోతే నీ కాపురం అద్వాన్నపు అవని అవుతుంది. నేను సంగతి. నేను మీ యిద్దర్నీ శపిస్తున్నాను. నేను మీ దగ్గరుంటాను. మీకు కనుపించకుండా యోగ్యముఖంగా పోతాను. మీరు వచ్చినా దివినుండి దిగిరాను భువికి.

కాత్యని : అక్కా, ఆ నీ జాలు పెళ్లిపోయాయి. నువ్వు అలిగి వెళ్లి పోతే అంతర్యామింలో మా సంసారం చిట్టుబడి పోవుటం దనకోసం పూర్వకాలం కాదది—శాస్త్రాలకి భయపడి భక్తితో నిన్నర్పించేందుకు. విజ్ఞానయుగం ఇది. నువ్వెక్కడికి వెళ్లి పోయినా, ఎక్కడ దాగినా జాతుకట్టుకుని మా దగ్గరకు నిన్ను తెచ్చుకోగలం. అప్పటికి నీవు మా లక్ష్యం కావా, నీ లాంటి దాన్ని మా అవలు ఎంచేసేందుకు, మా వాహం తీరేందుకూ, మా కష్టపు చలి బడే గుడూ, మా బుద్ధి కుశలతక్షతంగా నిన్ను తమ అచేయాలికి సాధించం సృష్టించి పాపాలు సంపాదించు కున్నాను. నీ వొక్కడికి చెడితే పోదు. ఇక నుండి

ద్వితీయ ప్రణాళిక నేర్పిన పాఠాలు

శ్రీ బులుసు వేంకటసుబ్బారావు

భారతదేశ చరిత్రలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో కలిగినంతటి మహత్తరమైన ఆర్థిక చైతన్యము ఇప్పటివరకు ఎన్నడు కలిగి ఉండలేదని చెప్పవచ్చును. ఈ ప్రణాళికలో అనేక దోషా లుండవచ్చును. ఆశయాలు అనేక రంగాలలో నెరవేరక పోవచ్చును. కాని ప్రజలలో అది ఒక నూతన చైతన్యాన్ని తీసుకువచ్చింది. దేశముయొక్క పురోభివృద్ధి కార్యక్రమాలు, జటిలమైన ఆర్థిక సమస్యలు, వాటి పరిష్కారమార్గాలందలి వైవిధ్యం ప్రభుత్వవిధానముయొక్క సాఫల్య వైఫల్యములు, క్రమక్రమంగా విస్తృతమౌతూన్న ప్రభుత్వరంగ వ్యవహారాలు, ఇవన్నీ కూడా సామాన్యప్రజల ఆలోచనలలో, సంభాషణలలో, వివాదాల్లో స్థానం సంపాదించుకొన్నాయి. "మనదేశపు పురోభివృద్ధి విషయం ప్రభుత్వం చూసుకొంటుంది మన కెందుకు?" అనే ఉదాసీనత్వం పూర్తిగా అంతరించిపోయింది. దేశపు ఆర్థిక వ్యవహారాలలో వారెక్కువ ఆసక్తిని కనపరుస్తున్నారు. రాజకీయాలు ఆర్థిక పరిస్థితులపై ఆధారపడుతున్నాయి. ఒక రాజకీయ పక్షాన్ని ఎన్నిక చేసేటప్పుడు, వారి రాజకీయ ఆశయాలనుబట్టేగాక, ఆ పక్షపు ఆర్థిక కార్యక్రమాలనుబట్టి ప్రజలు తమ నిర్ణయాలను స్థిరపరచుకొంటున్నారు. ఆర్థిక సమస్యలు ప్రజలపై మహత్తర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఉదాహరణకు: సహకార వ్యవసాయం ఆదరణీయమా, కాదా అనే విషయం, ఏ ఇద్దరు పౌరులు ఎక్కడ సమావేశమైనా తీవ్రమైన చర్చనీయాంశంగా మారుతున్నది. ఈ నవచైతన్యంవలన దేశంలో ప్రణాళికావిధానంపై మూడు విభిన్నాభిప్రాయాలు ఏర్పడినాయి. ప్రణాళికా పరిధులను అమితంగా విస్తృతపరచి, చైనా రష్యాలందువలెనే ప్రభుత్వ ప్రమేయాన్ని అత్యధికంగా పెంచివేయాలనేది వామపక్షీయుల అభిప్రాయం. దీనికి సంపూర్ణంగా భిన్నమైనది రాజాజీ అనుయాయుల అభిప్రాయం. ఇప్పటికే ప్రణాళికలలో ప్రభుత్వ ప్రమేయం ప్రబలమై, వ్యక్తిగత స్వాతంత్ర్యానికి తావులేకుండా పోతోందని, కాబట్టి, స్వేచ్ఛా వ్యవస్థను రూపొందించాలని వారి వాదం. ఈ రెండు వాదాలకు మధ్యమమార్గాన్ని నేడు ప్రభుత్వం అనుసరిస్తోంది.

వివిధ రంగాలలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సాధించిన జయాపజయాలను ఒకసారి స్థూలంగా పరిశీలించి, ఆ ప్రణాళికానుభవాన్ని పురస్కరించుకొని తృతీయ పంచవర్ష ప్రణాళికలో లోటుపాట్లు కలగకుండా ఎట్టి విధానాన్ని అవలంబించవలెనో తెలుసుకొందాం.

పరిశ్రమలు

మొదటి పంచవర్ష ప్రణాళికయందు వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమివ్వ రెండవ ప్రణాళికయందు పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్య మొసగేరు. మొదటి ప్రణాళికయందు భారీ పరిశ్రమలకు రూ 148 కోట్లను, గనుల అభివృద్ధికి రూ ఒక కోటి, గ్రామ, కుటీర పరిశ్రమలకు రూ 30 కోట్లను కేటాయించారు. అనగా మొత్తం వ్యయం రూ 179 కోట్లు. ప్రణాళిక వ్యయంలో సుమారు 7.6%. రెండవ ప్రణాళికలో పరిశ్రమలకు మొత్తం రూ 890 కోట్లు. (భారీ పరిశ్రమలకు రూ 617 కోట్లు, గనుల అభివృద్ధికి రూ 73 కోట్లు, గ్రామీణ, కుటీర పరిశ్రమలకు 200 కోట్లు.) కేటాయించారు. అనగా ఇది ప్రణాళికావ్యయమంతకు సుమారు 18.5%. ఇది కాక ప్రైవేటు రంగంలో సుమారు రూ 575 కోట్లు, రెండవ ప్రణాళికలో పరిశ్రమాభివృద్ధికి కేటాయించినారు. ప్రథమ ప్రణాళికలో కేటాయింపు రూ [illegible]00 కోట్లు. రెండవ ప్రణాళికలో రూర్కెలా, దుర్గాపూర్, భిలాయి ఇనుము, ఉక్కు కర్మాగారాలను పూర్తిచేసి ఉత్పత్తి ప్రారంభించాలని, తద్వారా ఉక్కు ఉత్పత్తిని 6.0 మిలియను టన్నులు అధికం చేయాలని అనుకొన్నారు. ఆ ఆశయం నెరవేరింది. 1960-61 నాటికి ఈ అధికోత్పత్తి ధారాళంగా లభించగలదు. సిమెంటు ఉత్పత్తి 18 మిలియను టన్నులు అధికం కావాలని మనం లక్ష్యంగా పెట్టుకొన్నాము. ఇదికూడా దాదాపు నెరవేరవచ్చును. గంధకామ్లము, దాహకసోడా, సూపర్ ఫాస్ఫేటు, రంగులు, అగ్గిపెట్టెలు, రేయాన్, సిమెంటు, అల్యూమినమ్, కుట్టుమిషనులు. విద్యుత్పంకాలు, యంత్రసామగ్రి, కాగితం, రిఫ్రిజిరేటర్లు, సైకిళ్ళు మొదలైన అనేక పరిశ్రమలలో ఉత్పత్తి, ఉత్పాదకశక్తి కూడా అధికంగా పెంపొందినాయి. స్థూలంగా పారిశ్రామికోత్పత్తి 1951లో 100 అనుకొన్నట్లయితే, 1956-57 సంవత్సరంలో 1 5.7 కు, 1957-58 లో 187.9 కు, 1958-59 లో 141కి పెరిగింది. 1959-60, ఆ సంవత్సరపు మొదటి భాగమందు పారిశ్రామికోత్పత్తి ప్రోత్సాహకరంగా ఉంది. జనుము, ప్రత్తివస్త్రాలు మొదలైన కొన్ని పరిశ్రమలందు తప్ప మిగిలిన పరిశ్రమలందు విశేషాభివృద్ధి సూచనలు కనబడుతున్నాయి.

వ్యవసాయం

ప్రథమ పంచవర్ష ప్రణాళికయందు, ఆహారసమస్య చాలవరకు పరిష్కృతం కాగలదని, కాబట్టి ద్వితీయ ప్రణాళికయందు పరిశ్రమలకు అధిక ప్రాముఖ్యం ఒసగవచ్చునని చాలామంది భావించారు. దానికి మొదటి ప్రణాళికయందు ఆహారోత్పత్తి, ఏ కారణాలవలన నైతేనేమి చాల పెరిగింది. 1954 వ సంవత్సరానికే, లక్ష్యం కన్న సుమారు 7.1 టన్నులు అధికంగా ఉత్పత్తి అయింది. 1953-54 ఆహారధాన్యాల ఉత్పత్తి 68.7 మిలియను టన్నులు. కాని 1954-55 లో ఉత్పత్తి 66.6 మిలియను టన్నులకు, 1955-56 లో 65.8 మిలియను టన్ను

లకు తగ్గిపోయింది. అయితే ద్వితీయ ప్రణాళికా ప్రారంభ సంవత్సరంలో (1956-57) 68.7 మిలియను టన్నులకు పెరిగింది. కాని వరదల వలన, అతివృష్టి, అనావృష్టి మూలంగా 1957-'58 లో సుమారు 10% ఉత్పత్తి తగ్గిపోయింది. అయితే 1958-'59 వ సంవత్సరంలో ఆహారోత్పత్తి అత్యధిక స్థాయికి పెరిగింది. 73.5 మిలియను టన్నులకు; అనగా 1957-'58 ఉత్పత్తికన్న 16% 1956-'57 కన్న 7% అధికము. 1958-'59 సంవత్సరంలో ఆహారపు దిగుమతులు 3.4 మిలియను టన్నులు, అనగా 1957-'58 లో కన్న 0.2 మిలియను టన్నులు తక్కువ. ప్రభుత్వపు నిల్వలు కూడా తగ్గేయి. 1958 ఏప్రిల్ నాటికి అవి 1.1 మిలియను టన్నులు. 59 మార్చి నాటికవి 1.15 మిలియను టన్నులు. వాణిజ్య పంటల ఉత్పత్తి కూడా 1958-'59లో ప్రోత్సాహకరంగా ఉంది. 1956-57 లో ఉత్పత్తి 123.6 అయితే 57-'58 లో 114.6 కు తగ్గి, 1958-59 లో 128.2 కు పెరిగింది.

నిరుద్యోగ నివారణ

రెండవ ప్రణాళికలోని వివిధ నిర్మాణ కార్యక్రమాల మూలంగా సుమారు ఎనిమిది మిలియనుల మందికి నూతనంగా ఉద్యోగం లభింపగలదని భావించారు. ఉద్యోగుల సంఖ్యను నిర్ణయించేందుకు, నిరుద్యోగుల సంఖ్యను నిర్ణయించేందుకు సరియైన గణాంకాలు మన కింకా విస్పష్టంగా లేవు. ఉద్యోగాన్ని పొందేందుకు దేశంలో ఉద్యోగ సంస్థలను 19 నుండి 228 దాకా పెంచేరు. ఈ సంస్థలలో ఉద్యోగార్థుల సంఖ్య 1959 మార్చి నాటికి 1,237,000. అనగా 1957 వ సంవత్సరం కన్న 288,000 ఎక్కువ. వివిధ ప్రణాళికా కార్యక్రమాల మూలంగా దేశంలో ఉద్యోగావకాశాలు ఎక్కువైనప్పటికీ, నిరుద్యోగుల సంఖ్య అధికమౌతున్నది. అది అంతగా తగ్గించలేక పోతున్నాయి. దీని కారణం మొదటి ప్రణాళికలో నిరుద్యోగ సమస్యను నిర్లక్ష్యం చేయడమే. ఈ జటిలసమస్యను పరిష్కరించడానికి ఒక విస్తృతమైన ఉద్యోగవిస్తరణ విధానం అవసరం. కేవలం ఉద్యోగ సంస్థలను పెంచినంత మాత్రాన లక్షలకొలది నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడం సాధ్యమైన పని కాదు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికయందు విస్తృతమైన ఒక విస్తృత విధానం లేకపోవటం వలన లక్ష్యాన్ని సాధించలేకపోయాము. దీనివలన తృతీయ పంచవర్ష ప్రణాళికలో నిరుద్యోగ సమస్య అతివిషమంగా మారగలదు.

విదేశీ మారకద్రవ్యం పరిస్థితి

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కారణంలో అనుకోని చాలా ఇబ్బందులు తోచి, అతిజటిలసమస్య విదేశీ మారకద్రవ్యం సమస్య. రెండవ ప్రణాళిక కాలంలో, దేశమంతటా ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులు, భారీ ఎత్తున కర్మాగారాలు, ఇతర నిర్మాణ కార్యక్రమాలు అమలు జరపడం వలన దిగుమతులు అధికంగా పెరిగిపోయాయి. దేశంలో ధరలు పెరిగిపోవడం వలన ఎగుమతులకు గిరాకీ తగ్గి, పరిస్థితి మరింత విషమించింది. దీనితోపాటుగా ఆహారసమస్య తీవ్రతరం కావడం వలన, ఆహారధాన్యాల దిగుమతులకొరకు అధికంగా వ్యయం విదేశీ ద్రవ్యాన్ని ఖర్చు చేయవలసివచ్చింది. 1956 ఏప్రిల్ నాటికి రిజర్వు బ్యాంకులో విదేశీ ద్రవ్యపు నిల్వల మొత్తం విలువ రూ. 7,461 మిలియనులు. 1957 మార్చి నాటికి ఇది సుమారు రూ. 5,268 మిలియనులకు అనగా రూ. 2,193 మిలియనులు తరిగి పోయింది. ఈ కాలంలో అంతర్జాతీయ ద్రవ్యనిధినుండి రూ. 607 మిలియనుల ద్రవ్యం వాడుకొన్నాము. మరొక సంవత్సరంలో, అనగా, 1958 మార్చిలో రూ. 2,598 మిలియను తరిగింది. అంతర్జాతీయ ద్రవ్యనిధినుండి మరల రూ. 345 మిలియను వాడుకొన్నాం. మరొక సంవత్సర కాలంలో అంటే 1959 మార్చి నాటికి నిల్వలు రూ. 2,131 మిలియనులకు తరిగెను. ఈ విధంగా విదేశీ ద్రవ్యస్థితి క్రమక్రమంగా విషమస్థితికి దిగజారింది. ఎగుమతుల విలువ దిగుమతుల విలువకన్న 1955-56 లో రూ. 1,212 మిలియన్లు, '56-'57 లో రూ. 4,648 మిలియను 1957-58 లో రూ. 4,085 మిలియన్లు తక్కువ ఉంది. అయితే 1958-'59 సంవత్సరంలో ఈ లోటు రూ. 4,704 మిలియనులకు తగ్గింది. దీనికి కారణం ఆ సంవత్సరంలో దిగుమతులపై విధించిన నిర్బంధమే.

విదేశ సహాయం

మొదటి ప్రణాళికలో లభించిన విదేశీ ఋణాల మిగులు ద్రవ్యం రెండవ ప్రణాళికయందు రూ. 1,934 మిలియను లభించింది 1956 ఏప్రిల్ నుండి 1959 జూలై వరకు. ఋణరూపమైన, ధనరూపమైన విదేశీ సహాయం మొత్తం రూ. 11,092 మిలియన్లు. దీనియందు ప్రపంచబ్యాంకువారొసగిన ఋణం రూ. 350 మిలియను డాలర్లు. 1958 నాటికి మొత్తం సహాయంలో రూ. 7,000 మిలియన్లు ఖర్చు కాగా ఇంకా రూ. 6,026 మిలియను మిగిలింది. ఈ విదేశసహాయం వలన రైల్వేలు రంగంలో కూడా నూతన అభివృద్ధి పథకాలను అమలు జరపడానికి అవకాశం ఏర్పడింది. ప్రపంచబ్యాంకు, అమెరికా సంయుక్త రాష్ట్రాల ఎగుమతి దిగుమతుల బ్యాంకు, అమెరికా సంయుక్త రాష్ట్రాల అభివృద్ధి ఋణనిధి, మన దేశంలోని ఇనుము-ఉక్కు ఉత్పత్తిదారులకు ఋణ సహాయాన్ని ఒసగాయి. ఇట్టి భారీ సహాయం వలననే మన విదేశీ మారక ద్రవ్య సమస్య తీవ్రతరం కాకుండా పోతే కొంతైనా ఉపశమించడానికి అవకాశం కలిగింది.

ధరల పరిస్థితి

ద్వితీయ పంచవర్ష ప్రణాళికయందు భారీ ఎత్తున (రూ. 1200 కోట్లు) బడ్జెట్టు లోటు విధానాన్ని అనుసరించడం వలన, దిగుమతులను అధిక పరిమాణాలలో నిషేధించడం వలన, ఆహార ధాన్యాల గిరాకీ పెరిగిపోవడం వలన, దేశంలో ధరలు బాగా అధికమయ్యాయి. సాధారణపు ధరలస్థాయి 1952-53 లో 100 అయితే 1956-57 సంవత్సరానికి 106 కు పెరిగింది (6%). తిరిగి 1957-58 లో 109.8 పెరిగింది (9%). 1958-59 నాటికి ఆహారధాన్యాల ధరలు మాత్రమే గాక మరొక 4% పెరిగాయి ధరలు. ఆహారధాన్యాల విషయాలలో మాత్రం 8% పెరిగాయి. 1958-59 సంవత్సరంలో పండిన పంటల మూలంగా ఆహారధాన్యాల ధరలను కొంతవరకు అరికట్టడానికి అవకాశం కలిగింది. అయినప్పటికీ ఆ అవకాశాలు అనుకున్నంత ఎక్కువగా లేవు. పంట ఎక్కువైనప్పటికీ ప్రత్యేకంగా బజారులో అమ్మకానికి వచ్చిన సరుకు పెరగకపోవడంవలన ధరలు

అంతగా తగ్గలేదు. పెద్ద కర్షకులు తమవద్దనున్న సరుకంతటిని అమ్మివేయడం మన్నయిరగతి, పెద్ద వర్తకులు సరుకునంతటిని సంగ్రహించి, నిలవ చేసివేయడం జరిగింది. ధరలు ఇంకా అధికంగా పెరిగి, లాభాలు పెరుగుతాయని వారి ఆశ. వీరు ఇంతగా అత్యాశతో నిలవ ఉంచుకోడానికి ఇటు ప్రభుత్వ నుండి, ఇటు కొన్ని పరపతి సంస్థల నుండి చౌకగా లభించే ఋణాలు చేయూతనిచ్చాయి. ఈవిధంగా ఉత్పత్తి చరిత్రలో కని విని ఎరుగనంతగా పెరిగినప్పటికీకూడ ధరలు మాత్రం అధికమౌతూనే ఉన్నాయి. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం కొన్ని చర్యలను తీసుకొంది. రాష్ట్రాలవారిగా ప్రభుత్వపు ఆహార ధాన్యాల నిలువలు వృద్ధిచేయబడ్డాయి. ఆహారపు దిగుమతులు అధికమయ్యాయి. పైవిధమైన ఋణాలసరఫరా తగ్గింపబడింది. తమవద్ద ఉన్న ఆహారపు నిలవల వివరాలన్ని పెద్దవర్తకులు ప్రభుత్వానికి తరచు తెలియజేసేటట్లు ఉత్తరువులు జారిచేయబడ్డాయి. 1958-వ సంవత్సరంలో చౌకడిపోల సంఖ్య 45 000 కు పెంచబడింది. అయినప్పటికి ధరలు అంతగా అదుపులోనికి రాలేదు. ఇప్పుడు లభిస్తున్న పాఠాలు, ఇదివరకే సకాలంలో బజారులోనికి తీసుకొని రాబడినట్లయితే ఆహారధాన్యాల ధరలు, తద్వారా ఇతర వస్తువుల ధరలు చాలవరకు తగ్గిఉండేవి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మూలంగా కలిగిన వృద్ధిని, ముఖ్యంగా 1958 59 ఆర్థికపరిస్థితిని పరిశీలిస్తూ కొలంబో ప్రణాళిక సలహా సంఘం కొన్ని ముఖ్యవిషయాలను క్రిందివిధంగా సూచించింది. "ద్వితీయ ప్రణాళిక పెట్టుబడి లక్ష్యాలు చాలవరకు నెరవేర్చబడగలవు అయితే, ధరల అనిశ్చలత, కొన్ని రంగాలందు కలిగిన లోటు పాట్ల మూలంగా, ప్రణాళికా లక్ష్యసిద్ధి నాటికి పదిహేను లేక ఇరవైపాళ్ళు తక్కువగా ఉంటుంది. ఈ కారణంవలన జాతీయోత్పత్తియందు అనుకొన్నదానికన్నా తక్కువ వృద్ధి జరుగుతుంది. మొదటి ప్రణాళికలో యథార్థపు పెట్టుబడి జాతీయాదాయంలో నూటికి అయిదుపాయింటులనుండి ఏడుపాయింటులకు పెరిగింది. తరువాతి క్రమంగా ఈశాతము పది పదకొండువరకు పెరిగింది. ఈ పెట్టుబడి వ్యవహారాలు కొన్ని ఫలవంతములయాయి. మిగతావన్నీ కొద్ది కాలంలోనే ఫలితమివ్వగలవు. దేశంలో అభివృద్ధి కార్యక్రమం స్వయంపోషక స్థితికి ఇంకా రాకపోయినప్పటికి, కొంతవరకు పటుత్వాన్ని పొందింది. అయితే రానున్న రెండవప్రణాళికా కాలంలో మహత్తరమైన బాధ్యత నిర్వహింపబడవలసి యుంది. జాతీయోత్పత్తి నిరంతరాయంగా అధికమయ్యేట్లు కృషి చేయాలి. పొదుపు ఉద్యమం పెంపొందింపబడాలి. ఎగుమతులు ఇప్పటికన్నా బాగా అధికమయేందుకు తగిన కృషిచేయాలి. ద్రవ్యవనరులను అధిక ఫలదాయకంగా వినియోగపరచుకోవాలి. ఇన్ని విషయాలందు మహత్తరమైన, బాధ్యతాయుతమైన కృషి జరుగుతేనే మూడవ పంచవర్ష ప్రణాళికను విజయవంతంగా ప్రారంభం చేయడానికి వీలు కలుగుతుంది." స్థూలంగా పైఅభిప్రాయాలను ఆసంఘం వెలిబుచ్చింది.

లోపాలు

మూడవ ప్రణాళికను రూపొందించేటప్పుడు, రెండవ ప్రణాళికాకాలమందు జరిగిన అనేక దోషాలు పునరుక్తం కాకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలి. సంగ్రహంగా ద్వితీయ ప్రణాళికా కాలంలో ఈక్రింది లోపాలు స్థూలంగా పరిగణింపవచ్చును.

ఒకటి. రెండవ పంచవర్ష ప్రణాళికలో లోటు విధానాన్ని హద్దుమీరిన స్థాయిలో వాడారు. నిపుణులు మున్నగువారి అభిప్రాయాల ప్రకారం దేశంలో ఉత్పాదకశక్తులన్నీ పూర్తిగా వినియోగం కానప్పుడు లోటువిధానం అధిక ప్రయోజనకరమౌతుంది. అట్టి స్థితిలో మాత్రంగా ఆర్థికవ్యవస్థలో ప్రవేశపెట్టబడ్డ ద్రవ్యంవల్ల, ఆర్థిక చైతన్యం ఎక్కువై, ఉత్పత్తి అధికమై, ధరలు అధికం కాకుండా అభివృద్ధిసాధ్యమౌతుంది. అయితే దేశంలోనూతనద్రవ్యంతో అధికోత్పత్తి కొంతకాలం కానిది సమయంలో లోటు విధానాన్ని హద్దుమీరకుండా ఉపయోగించుకోవాలి. లేకపోయినట్లైతే ధరలు తారాస్థాయినంటుతాయి. ఈ ధరల పెరుగుదలవలన అనేక తీవ్రమైన అరిష్టాలు సంభవిస్తాయి. ప్రథమంగా ఎగుమతులు తగ్గిపోతాయి. ఎందుచేతనంటే మనదేశంలో తయారైన వస్తువుల ధరలు పెరిగినకొద్దీ, మన వస్తువులకు విదేశీయుల గిరాకీ తగ్గిపోతుంది. దీనివలన విదేశీ ద్రవ్య మారకపుస్థితి మరింత విషమతర మౌతుంది. అంతేకాక, ఈ ధరల పెరుగుదలవలన ఒక రకమైన అనిశ్చలత ఆర్థిక రంగాన్ని ఆవరించుకొని, వర్తక, వ్యాపారాలకు అధికోత్పత్తి కార్యక్రమాలకు పెద్ద ఆటంకంగా పరిణమిస్తుంది. ధనికులకు అధిక ధనం సంప్రాప్తించడం, పేదలకు పేదరికం అధికమవడం జరుగుతుంది. ధరలు పెరిగినా జీతాలు పెరిగేందుకు అవకాశంలేని మధ్యతరగతివారు కష్టనష్టాలకు పాల్పడతారు. కాబట్టి లోటు విధానాన్ని పరిమితంగా వాడుకోవాలి. దీని పరిమాణం ద్వితీయ ప్రణాళికలో సుమారు రూ 1200 కోట్లు. ఇంత పరిమాణాన్ని, నూతనంగా పెంపొందుతూన్న మన ఆర్థిక వ్యవస్థ భరించలేకపోయింది. కాబట్టి ముందు ప్రణాళికలలో ఈ విధానానికి కొంతకాలంపాటు స్వస్తి చెప్పడమో, పరిమితుల్లో ఉపయోగించుకోవడమో చేయాలి.

రెండవది: ఆహార సమస్యా పరిష్కార విధానం వాస్తవిక పరిస్థితులకు అనుగుణ్యంగా లేదు. దీనివలన ఆర్థిక వ్యవస్థంతా తీవ్ర సంచలనాలకు గురై, అయోమయస్థితిలో పడింది. ఒకవంక అధిక ధనవ్యయంతో ఆహారధాన్యాల దిగుమతి జరుగుతూనే ఉంది. మరోవంక పంట చారిత్రక ప్రమాణాలు నంటుకొంటూనే ఉంది. అయితే అంకెల్లో విశ్వాసంమాత్రం కొరవడింది. మన ఆహార ధాన్యాల ఉత్పత్తికి సంబంధించిన లెక్కలు మహా అస్తవ్యస్తంగా ఉన్నాయి మన వ్యవసాయిక గణాంక వివరాలను అనేకమంది ప్రముఖ గణాంకశాస్త్రజ్ఞులు తీవ్రంగా విమర్శించారు. అయితే వీటిని సంస్కరించి ఈ లెక్కల్లో ఎంత సత్యం వుందో తెలిసికోడానికి ఇటు రాష్ట్రప్రభుత్వాలకు, అటు కేంద్రప్రభుత్వానికికూడా తీరికా లేదు, ఓపికా లేదు.

అట్టి సత్యదూరములైన అంకెలాధారంపై రూపొందించబడిన మన ఆహారధాన్యాల ధరల అదుపు విధానం ఎంత ప్రయోజనకారిగా ఉంటుందో వాస్తవిక పరిస్థితులే నిరూపిస్తున్నాయి. దేశంలో ఎక్కడెక్కడ ఎంత పంట పండుతోంది, అది ఎవరి చేతుల్లో కేంద్రీకృతమౌతోంది, ఏవిధంగా అమ్మకానికి వెలువడుతోంది అన్న విషయాలపై కేంద్రప్రభుత్వం విశదంగా ప్రకటించి, ఈ విపరీత పరిస్థితులకు కారణమైన వర్తకులందరిని సంఘద్రోహులుగా, నిశ్చయంగా శిక్షిస్తేగాని ధరల స్థితి కొంత మెరుగౌవచ్చును. ఇప్పటి వరకు మన ఆహారమండలాలు, ధరల అదుపువిధానాలు, ప్రభుత్వ

వ్యాపారం ఇవన్నీ కూడా అసలు సమస్యలను అలాగే ఉంచి, ఇప్పటికే ఉన్న అధోగామయ స్థితిని అధికం చేస్తున్నాయి. కాబట్టి ఇక మీదనైనా ఒక నిశ్చితమైన విధానం అవసరం.

భూసంస్కరణల విషయంలో కూడా ద్వితీయ ప్రణాళికలో అంతగా నిశ్చితమైన కృషి జరగలేదు. నాగపూర్ కాంగ్రెసు తీర్మానం ప్రకారం 1959 సంవత్సరానికి గరిష్ఠ పరిమితుల నిర్ణయం పూర్తి కావాలి. అయితే ఇప్పటికీ ఏ రాష్ట్రప్రభుత్వం కూడా గరిష్ఠపరిమితి ఎంత ఉండాలి అన్న ప్రాథమిక విషయంపైనే ఒక స్థిరాభిప్రాయానికి వచ్చినట్లు కనబడదు. ఇవన్నీ సిద్ధపడకుండానే అప్పుడే కొన్నిచోట్ల సహకార వ్యవసాయం పరిశోధనాత్మకంగా ప్రారంభించబడుతోందని వార్తలు వస్తున్నాయి [illegible]. నాగపూర్ సమావేశంలో కాంగ్రెసువారు కొన్ని తీర్మానాలు చేసుకొన్నారు. తీర్మానాలు, ఉపన్యాసాలు అద్భుతంగా ఉన్నప్పటికీ వాటికి, వాస్తవంగా జరుగుతున్న కృషికి అట్టే సంబంధం కనబడదు.

మొత్తంగా చెప్పాలంటే ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో దేశంలో వ్యవసాయరంగంలో ఒక అనిశ్చితస్థితి ఏర్పడింది. ఈ అనిశ్చితస్థితి ఏ ఒక్క విషయంలో కాక అన్ని విషయాలందు ఉంది. భూసంస్కరణలు, ప్రభుత్వ వ్యాపారం, సహకార సంఘాల వ్యవహారాలు, వ్యవసాయ పరపతి, ధాన్యపు ధరలు, ఆహార మండలుల ఆర్భాటం, ధాన్యం కొనుగోలు పథకాలు, ఇవన్నీ మన వ్యవసాయానికి [illegible] లాగుతున్నాయి. తృతీయ ప్రణాళికలోనైనా ఈ అనిశ్చితస్థితి తొలగేట్లు చేసుకోవాలి.

మూడవది: మన ప్రణాళికా వ్యయానికి లక్ష్యాలకు అభివృద్ధి లక్ష్యాలకు సంబంధం ఉండటంలేదు. అనగా మనం ఖర్చు చేస్తున్నంతగా అభివృద్ధి తగినంత కలగడంలేదు. ఆయా రంగాలలో ప్రణాళికలో అనుకొన్నంత వ్యయం చేస్తున్నాము. అయితే మన మనుకొన్నంత ఉత్పత్తి వృద్ధి కావడంలేదు. దీనికి కారణం ప్రణాళికా కార్యక్రమాల నిర్వహణలోని అసమర్థత. దానిమూలంగా డబ్బు దుబారా అయిపోతోంది. మనకున్న ప్రకృతివనరులే చాలా తక్కువ. వాటిని సాధ్యమైనంతవరకు, అత్యధిక ఫలోత్పాదకంగా వినియోగపరచుకొనేందుకే మనం ఈ ప్రణాళికలను రూపొందించుకొన్నామనే సంగతి జ్ఞప్తికి తెచ్చుకొంటే ఈ లోపంయొక్క తీవ్రత తెలియగలదు. ద్వితీయ ప్రణాళికలో ఈ దుబారా షుమారు నూటికి ఇరవై వంతులవరకు ఉండవచ్చునని అంచనా వేసినా నిర్వహణాసమర్థత ప్రణాళికా [illegible] కాబట్టి దాన్ని శీఘ్రంగా తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి. ఈ లోపం అంతే ఖర్చుకు తగిన ఫలిత లభ్యం కాకపోవడంవలన [illegible] ధరలు విపరీతంగా పెరిగాయి, అనిశ్చితస్థితి పెంపొందిస్తాయి.

నాలుగవది: ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో, దేశంలో నిర్మాణ కార్యక్రమాల వలన, ధరలు పెరిగి ఎగుమతులు తగ్గడంవలన, అనుకొన్నంతకంటే ఎక్కువ దిగుమతుల వలన, మన ఆర్థిక వ్యవస్థ విదేశీయ మారక ద్రవ్య విషయంలో విపరీతమైన ఒత్తిడికి గురియైంది. దీనికితోడు ఆహార ధాన్యాలను అధికంగా దిగుమతి చేసుకోవలసి వచ్చింది. ఈ క్లిష్ట పరిస్థితిని పరిష్కరించడానికి అనేక పద్ధతులుగా (దిగుమతుల నిర్బంధం, ఆయా ఎగుమతులందు నిర్బంధాల సడలింపు, ఎగుమతి ప్రోత్సాహక సంస్థల స్థాపన) కృషి జరిగినప్పటికీ, సమస్యయొక్క ఉధృతి అంతగా ఉపశమించలేదు. ద్వితీయ ప్రణాళికాంత సంవత్సరంలో విదేశీ ద్రవ్యమారక రంగంలో మనస్థితి కన్నా తృతీయ ప్రణాళికారంభ సంవత్సరంలో చాలా దిగజారుతుంది. కాబట్టి తృతీయ ప్రణాళికా వ్యయాన్ని అంత అత్యాశయుతంగా కాకుండా చూసుకోవాలి. అయితే 1959-60 సంవత్సరంలో జరిగిన అభివృద్ధి అపారోత్పత్తి. ద్వితీయ ప్రణాళిక చివరలో ఉత్పత్తి ప్రారంభించే భారీ కర్మాగారాలు, పరిస్థితిని చూసి ప్రణాళికలో కొంత [illegible] వచ్చును. అయినప్పటికీ తృతీయ ప్రణాళికా విజయానికి రెండవ ప్రణాళికలో వలె విదేశీ సహాయంపై ఆధారపడకుండా ఉండాలంటే, ప్రణాళికా వ్యయాన్ని మితంగా ఉంచుకోవడం అవసరం.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికయందలి మరొక పెద్ద లోపము నిరుద్యోగ సమస్యా పరిష్కార విధానంలో గోచరిస్తుంది. తృతీయ ప్రణాళికయందు నిరుద్యోగ సమస్య అతివిషమంగా మారడానికి మొదటి రెండు ప్రణాళికలలోను అవలంబించిన విధానపు లోపమే కారణమవుతుంది. నిరుద్యోగ సమస్యాపరిష్కారానికి దేశానికంతకూ ఒకే ఒక్క విధానాన్ని అనుసరించడం తగదు. ఎందువలనంటే ఈ సమస్య దేశంలో అన్ని రాష్ట్రాలయందు ఒకే మాదిరిగా లేదు. ఆంధ్రవంటి వ్యవసాయిక రాష్ట్రాలయందలి గ్రామీణ నిరుద్యోగ సమస్య వేరు. బెంగాల్, బీహార్ మొదలైన రాష్ట్రాలలోని పారిశ్రామిక నిరుద్యోగ సమస్య వేరు. ఒరిస్సా మొదలైన వెనుకబడిన ప్రదేశాలలోని సమస్య వేరు. అస్సాం, మధ్యప్రదేశ్ మొదలైన ప్రాంతాలలోని గిరిజనుల నిరుద్యోగ సమస్య వేరు. ఇవన్నీ కాకుండా చదువుకున్నవారి సమస్య ఒకటి ఉంది. ఉద్యోగాభివృద్ధికి, రెండవ ప్రణాళికలో అవలంబించిన విధానమందలి ముఖ్యమైన లోపం పైన పేర్కొన్న ప్రాంతీయ వ్యత్యాసాలను గమనించకపోవడమే. మరొక ముఖ్య లోపమేమంటే, నిరుద్యోగ సమస్యను ప్రత్యేక సమస్యగా కాక, దేశాభివృద్ధిపైన ఆధారపడిన ఉపసమస్యగా పరిగణించడం. దేశాభివృద్ధి ప్రణాళికల మూలంగా జరుగుతూంటే, నిరుద్యోగ సమస్యా పరిష్కారం అవుతుందని భావించారు. ఈ భావం సత్యదూరం కాకపోయినా, అది పూర్ణసత్యం కాదు. కాబట్టి ఈ సమస్యపై ప్రత్యేక పరిశీలన అవసరం. రెండవ ప్రణాళికలో ఈ లోపం వలన, ప్రణాళికా లక్ష్యమైన ఎనిమిది మిలియనుల మందికి ఉద్యోగ కల్పించడం సాధ్యంకాలేదు. రెండవ ప్రణాళికారంభానికి దేశంలో 15 మిలియనుల మంది నిరుద్యోగులున్నారు. కాబట్టి తృతీయ ప్రణాళికలో ఈ సమస్య విషమతరమౌతుంది. ఇకమీదనైనా ఆ లోపాలు సవరణ అయ్యేట్లు ప్రభుత్వం కృషి చేయాలి.

ద్వితీయ ప్రణాళికయందలి మరొక లోపము స్థానిక పరిస్థితులను, స్థానిక ప్రణాళికలకు ప్రాధాన్యం ఈయకపోవుట. భారత దేశంలో సత్వర ఆర్థిక పురోభివృద్ధికి స్థానిక ప్రణాళికలు అత్యవసరం అని ఏనాడో గాంధీమహాత్ముడు ప్రబోధించాడు. ఏ ప్రాంతంలోని స్థితిగతులు ఆ ప్రాంతపువారికి, ఎక్కడో ఉన్న కేంద్రప్రభుత్వముకన్నా సమగ్రంగా తెలుస్తాయి. ఆ ప్రాంతంయొక్క ప్రత్యేక ఆధారాలను, అవసరాలను ఒక చక్కటి పద్ధతిద్వారా, అత్యధిక ఫలదాయకంగా సమన్వయపరచడంవలన సత్వర ఫలితాలు కలిగి అభివృద్ధి సాధ్యమౌతుంది. అటుకాక ఆ ప్రాంతపు అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రమందు చేయబడినట్టయితే స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఉండడం కష్టం.

మొత్తంమీద, అనేక లోపాలు ఉన్నప్పటికీ రెండవ ప్రణాళిక చాలావరకు విజయాన్ని సాధించిందని చెప్పవచ్చును. లక్ష్యాలను బట్టి చూస్తే ఈ విజయం నూటికి డెబ్బైఅయిదు, ఎనభై పాళ్ళవరకు ఉంటుంది. అయితే మనం దీనితో సంతృప్తి పడకూడదు. ప్రణాళిక అన్నది ఆచరణలోనికి వచ్చినతరువాత [illegible] సాధ్యంకావాలి. ధరల విషయంలోను, విదేశీయ మారకద్రవ్యం విషయంలోను, ఆహారసమస్యా పరిష్కారం విషయంలోను ఇంకా ఇతర విషయాలందు ప్రత్యేకమైన కృషి అవసరం. పైన సూచించబడిన లోపాలు తృతీయ ప్రణాళికలోనైనా పునరుక్తం కాకుండా తగిన జాగ్రత్త అవసరం. ప్రణాళికోద్యమం అఖండమైన జాతీయ కార్యక్రమం. దానిని దేశంలో ప్రతివారు గుర్తించి, సహకరించినప్పుడే, సంపూర్ణ విజయం చేకూరగలదు.

దేవరకొండ దుర్గము

శ్రీ ముకురాల రామారెడ్డి

చుట్టూ పాతికమైళ్ళ మేరకు జనాన్ని కొట్టవచ్చేటట్టు కోటకొమ్మలతో నిలిచివున్న ఈ దేవరకొండ గిరిదుర్గం దాదాపు రెండు శతాబ్దాల పాటు వెలమప్రభువులకు స్థావరమైంది.

కాకతీయుల అనంతరం మొదటి సింగమనాయకుడు రాచకొండ రాజ్యాన్ని స్థాపించాడు. ఇతని కొమాళ్ళు అనపోతానాయకుడూ, మాదానాయకుడు రాచకొండ, దేవరకొండ దుర్గాలను దుర్భేద్యంగా నిర్మించి పాలిస్తూ, అటు గోలకొండ, ఇటు కొండవీడూ, అవలి తట్టు విజయనగరం, ఈ మూడు రాజ్యాలవారినీ ముప్పతిప్పలు పెట్టారు. మాదానాయకుని కుమారుడూ సర్వజ్ఞసింగమనీనికి సమకాలికుడూ అయినవాడు పెదవేదగిరి. సంగీతనాటక కళాపోషకుడైన కుమారమాదానాయకుడీ పెదవేదగిరి పుత్రుడే. ఇతని అనంతరం రాజ్యానికి వచ్చినవాడు లింగమనాయకుడు. కాలగతిలో ఇతడు స్వాతంత్ర్యాన్ని కోల్పోయి కళింగ గజపతులకు సామంతుడు కావల్సివచ్చింది. ఇది 15వ శతాబ్దం మూడో పాదం వరకూ లభ్యమయ్యే చరిత్ర. తర్వాత భీమారాయుడూ, పర్వతరాయుడూ మొదలైనవారు 16వ శతాబ్దం రెండవ పాదంవరకూ పాలించినట్టు తెలుస్తుంది. దాడిమీదదాడి చేస్తూవచ్చిన గోలకొండ ప్రభుత్వం దీన్ని ఎప్పుడు కబళించిందో సరిగ్గా తెలియదు. ఈ కొండకోటను కృష్ణదేవరాయలు కూడా ఓ సారి తాకిచూచినట్టు పారిజాతాపహరణం చెబుతూంది.

ఈ నా గేయకృతి కేవలం చారిత్రకసత్యాన్ని చాటేఅందుకు కాదు. దేవరకొండ పూర్వవైభవాన్నీ, వెలమ బెబ్బులుల వీర ప్రతాపాన్నీ స్మృతికి తెచ్చే ఒక భావవీచిక మాత్రమే.

విగంతుల్మకి కేత
హారవే! యెంత గ
ట్టిన కోట! యెంత న
ట్టిన కోట! యెన్న డే
మొనగాడు గట్టెరా
మూడు గుట్టల మూట?

ఈ కొట్టకొన కొండ
దాక రాళ్ళెత్తి యెం
దరి జవ్వనము కరిగిపోయెరా?
ఎన్ని భీ
కర గ్రీష్మములు తిరిగిపోయెరా?

తెలుగుబంట్లు కటారి
చిలుము బాయగనూరి;
తరిమాడి; పగల పొలి
మెర దాట; పులివేట
లాడిరట యొకనాట
నేడు భగ్నకవాట.
వాసి మాసినది దే
వరకొండ కోట.

చూడరా తమ్ముడా
వేడి కన్నీట.

ఒకనాటి మాట, వీ
ర కళింగపతి గద్దె
గదలించి, ప్రోలికన్
గదలుచో, దారిలో
గడసి, ఈ గిరిదుర్గ
గండమున మూరు రా
యర గండని నిశాత
కర ఖడ్గ మది ఖంగు
మనినంత, గుహాలలో
మాను మ్రోగినదిరా
హోకత్తి గాలిలో
మోకత్తి యీ కొండ.

ఇదియె దేవరకొండ, ఇదియె దేవరకొండ,
ఇట యెన్నడో వేసినట వెలమపులి గండ్ర.

పట్టి పన్నెండేండ్ల
ముట్టడికి యెద తెలిగి,
కుడి మీస మెక్కించ,

నోట జప్పరించి, లం
గోటి కెక్కి, ఫిరంగి
గుండ్లతో చెండ్లాడి,
ఆ నల్గి పాలారు,
'అల్లారె' యని దండు
మాలుపుకొని పోగ నుం
గలిగోట దాట వెం
టాడిరట ఈ పేట,
అది వెన్నెలకు ఆట.

వేయునగాని బొ
బ్బిలికోట, ముందు రెప
రెప లాడి మెరుగు పం
డెపు కోళ్ళు, కడుపు చిడి
కిటి మీద మొగదువ్వి
ఓటికేయి గడి దొరలు,
పదనిత్తి తాండ్ర పా
పయ కత్తి, నా కంటి
పాపలో ఒక కొంత
సేపు పాములు జూపు.

ఆరాచకొండలో
వారాచవాని గలి
రాడు మొలబాడు నా
జూడు భోగిని పోడు;
కవిరాజ రాజ సిం
గమహీని దర్బారు
కవులకే వాకట్టు
గట్టు వాక్యార్థములు;
తిరుగు నా కనులలో
గిరగిరన, నా యంత
రంగమున ఒక చిత్ర
రంగమై భ్రమియించు.
వేయిమలన్నంగ క
న్నులు మేలుకొని చూచు.

వేయను బిరుదులు గన్న
పులకలే మొలకెత్తు.
వేలములన కోడెపు
జాలకె యీకలు కక్కి
వేయను లన్నపుడె గుం
డెలు గుభాళించురా.
ఒకనాడు వేయమేకు తనికిరా యీ కొండ,
ఇదె కొండ, ఇదె కోట, ఈ కొంప ,
ఇట యెన్నడో యెగిరె నటరా తెలుగు జెండా,
ఏ నాటి దీ విరధాని దేవరకొండ.

ఏకి యిపుడు బహి
ర్ద్వారాలలో పల్వ
తలాలు జేసితి
కొను బెట్టు?
తు ముంగిళ్ళలో ని
రామాల పులి జూద
మాడ కేరింత లిడు
కోడె దొరలు?

బాను కెక్కిన మీను
పిక ముద్దిడగా పె
జాసు శెమ్లా గట్టి,
మీద మెక్కిన వెన్న
రాయందు కొలువున్న
రచ్చబండలు ఇవ్వి,
రాచనగరులు ఇవ్వి,
రాచనగరులముందు,
రచ్చబండలముందు,
బహు పరాకులు వంగ
భట్లు ఏరీ నేడు?
కేచెర్ల గోత్రాలు
కీచురాళ్ళ పాడు.

ఇదిగో యిదియే సువా
ర్ణవమి కోలాటాల

జడకొప్పులో, పట్టి
జడలలో మెలివోయె.

పేట్రాళ్ల క్రింద అ
బ్బిలి కలిబి దే ..ట్ల
తప్పలో, నాగులై
కన్ను బున్నట్లాడు.

ఈ రాల కేంగో
నే రాచఠిన్నమో
బంగారు ప్రాయాలో
తింగేపులై ఫ్రాటి.

ఈ ఘంటిపు మలో
నే యామ్యా ..శ్య
పిశిచి ముశిచిన కింట
జడలో శినుడుం మ్యో.

గోలి సంజలో యిసాట
'పలుగుట్ట' మూను దొర
శా బు లేరి? నక్ర
బావలే తిరుగాడు.

ఏ పచ్చని కాపురాల
ఈ పొదరిండ్లు పెరిగెనో?
ఈ వాకిళ్లు, ఏక చేరు,
కీ నళ్లుంటా, ఈ లో గిళ్లు,
ఏ గరిడీ, ఏ గవనుంటా,
ఈ కాడలు, ఈ మేడలు,
ఏ బూలె, ఏల రాలె?
'ఖం' గోడలు బరువై కొం
డ గుండెలు క్రుంగెనా?
కాక మరేమో విప్లవ
కాలువి కనుమండెనా?
ఏదిరా తమ్ముడా?
ఎచట? యే గడ్డలో
మొలకెత్తెరా నాటి

వెంగళ్ పురి మీనం?
ఏ పెండ్లి కేగరా
ఈ రాణివాసం?

మందిరోత్సవాని ప్రత్యక్ష నూత్న పందిరిచాలు యేవీ?
నూత్న పందిరి క్రింద బాసింగాల పెళ్ళి కొంబువుల వంగ చేవీ?
బాసింగాలకు నీడజేసిన నిమ్మ తేవీ కొమ్మ లేవీ?
నిమ్మకొమ్మల కలల గింకమునిచు కట్టిన నగరు యేవీ?
నగరు కై నడిబొడ్డు అందరు పాలగచ్చుల 'మాలు' యేవీ?

పాలగచ్చుల మాలు
చిల్లు కోళ్ల మగ సుంచాలు
కుంకుమపూల పగపులు
తాళ వృంతాల్
తమ్మ పనిగెలు తివకు చాలక
అగణ మందవ
ఆడపాపలు
పిలు పులో నే
కలిచి క్రొంగ
దూర్యోకమంపు చీరగట్టి,
జవలిపచ్చల రవక దొమిగి,
ఏను కారాల పాయు సెట్టి
కలువుటద్దపు నీడ విరిచి
ఏదిరా ఆనాటి నవీన వసంత మహోత్సవం?

మళ్ళీ పాదుసాదండు విడిచిన మాలి సుంగలితోట యేదీ?
బాగుబాడలపై ప్రవారి బెడ్డాలలో బబ్బాయి లేవి?
పిడిచి పిక్కల మడమలకు నరివెంట బట్టి బంటు లేరి?

జోహుకుమ్ సర్దారు లేరి?
జోము గుజ్జుపుదాము లేవి?
శాము నిచ్చెనలాడు గోడల
కాచిపెట్టిన మూసకాగులు
కట్ట బల్లెపు ..లి బంగం
నారపిరంగుల — తోపు రాశులు
మందుగుండు — మారుపడు

డప్పు దరువులూ—ఢాలు కత్తులూ,
ఏవి తమ్ముడ? ఎచట తమ్ముడ?
ఏదిరా ఆనాడు మ్రోగిన వెంమదొర ఢంక?

మల్లి పాదువదంకు చెదరిన మాట మంగలితోట యేది?
మంచినీళ్ళ బావి ప్రక్కన మల్లె పందిరిచాలు యేదీ?
కంజీకటులలోన గాలి బాగజాపై
ధగధగ మండెడి నగలు లేవి?
ఏమాయెరా కొండ రామాలయమ్ముపై
దివికి దారులు చూపు దీపకళిక?
రాణివాసపు మంగళారతు లేమాయె?

చావళ్ళముందు మహాలు లేవి?
దూరాలలో ధనాగారాలలో వెల్గు
పారా దివియ లెన్నడారిపోయె?
నిత్యదీపావళీ 'మహర్నిలయ'యగుచు
తెలుగు మునగాని వలచిన కలిమికన్న
లేకచెడి యేంకొ, అ మానకేల మునిగి
మూల్గుచున్నది చుక్కంల వెల్గు గనుచు.

కొక్కెగ రాని కుంకుమపూల గరిసెల
గబ్బురెట్టలు పైచు గబ్బిలాలు
పెనుమాళ్ళ గుళ్లు కొబ్బరనీటి కోనేళ్ళు
ముళ్ళకంచెలు అడ్డి మూతపడియె
రసరాజు మాధవప్రభుని నాటకశాల
కప్పబండలు నేల కరచుకొనియె
ఏనాటి కొండ కన్నరుగని పూబోండ్లు
తిరిగినకడ లేచె పరికి పొదలు
భూనరుడు లేని ఈ రుద్రభూమియందు
నిత్యతాండవ క్రీడ వినిరతుడగుచు
కాపలా కాయుచున్నాడు రేపుమాపు
కాళిసహితుడు మూడవ కన్ను దెరచి.

పొగగుపుగుగు మెదలు పోలిక లేదిట,
నేలదక్క పైన నింగి దక్క
సాగిపోవుచుండు సర్వకాలమ్ముల
గాలిపిల్ల వాని జాలి పాట.

ఆంధ్రప్రదేశ్ అవతరణానంతర సాహితి

శ్రీ దేవులపల్లి రామానుజరావు

ఇప్పటికి ఆంధ్ర ప్రదేశ్ గా అవతరణ జరిగి మూడు సంవత్సరాలు గడిచిపోయినవి; మూడు ఉగాది పండుగలువచ్చి పోయినవి; తెలుగు ప్రజల చిరకాల మనోరథము ఈ విధముగా సిద్ధించిన పిమ్మట ఆంధ్ర సారస్వతానికి కలిగిన అభ్యుదయమేమి యను ప్రశ్న సహజముగా ఉత్పన్నమగుచున్నది. ఎందుకనగా భాషారాష్ట్రాల యేర్పాటుకు సారస్వత సంస్కృతుల అభివృద్ధియే మూలకారణము; ప్రధాన ప్రాతిపదిక. ఈ ప్రశ్నకు సమాధానమునుగూర్చి ఆలోచించినప్పుడు, మనము సాధించిన ప్రగతిని గూర్చి నిరాశ చెందవలసిన ఆవశ్యకత లేదని విశదమగుచున్నది; కనుచూపు మేరలో మనకు కాంతివంతమైన భవిష్యత్తు గోచరించుచున్నది.

ఆంధ్ర ప్రదేశ్ అవతరణ తరువాత సంస్కృత భాషపట్ల సాహిత్యరంగమున ఇతోధికమైన ఆదరాభిమానాలు ప్రబలుచున్న తార్కాణములు మనకు కనిపించుచున్నవి. సంస్కృత కావ్యాల ఆంధ్రీకరణ కృషిని యిందుకు నిదర్శనముగా చూపించవచ్చును. ప్రసిద్ధ కవి పండితులు, బుధ సంసేవ్యము మేఘదూత వంటి కావ్యలను, ముద్రారాక్షసము, ఉత్తరరామ చరిత్రవంటి నాటకాలను, పండితరాజకృతులను తెనిగించి ప్రకటించియున్నారు. సరళమైన వచనములో భారత భాగవత రామాయణాల ఆంధ్రీకరణము జరిగినది. పూర్వపద్ధతి కావ్యాల రచన ఆంధ్ర సాహిత్యలోకమున సంస్కృతభాష మీదనే కాక ప్రాచీన వాఙ్మయముమీద కూడ వ్యాప్తి జెందుచున్న అభిరుచికి నిదర్శనమైయున్నది. విశ్వనాథ రామాయణము కిష్కింధ కాండము చాలమట్టుకు ప్రకటితమై ఆంధ్ర దేశములోని ముఖ్యపట్టణాలలో స్వయముగా కవి సమ్రాట్టుగారి చేత పఠితమగుచు, ప్రజల ఆదరాభిమానాలను చూరగొనుచున్నది; కంబరామాయణము తెలుగులోనికి వచ్చినది; తులసీ రామాయణము ఆంధ్రీకృతమైనది; పుట్టపర్తి కవి కృతియైన మరొక రామాయణము త్వరలో ప్రకటితము కానున్నది. గోవింద రామాయణము పూర్తి చేయు కృషి జరుగుచున్నది. చంద్రమౌళిగారు రామాయణ సుధాలహరిని తెలుగుసీమలో ప్రవహింప జేసినారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు శాంతోత్సవాలను, భాగవతోత్సవాలను ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భమున నిర్వహించి, ఆంధ్ర భారత భాగవతాలమీద ఉత్తమ విమర్శగ్రంథాలను ప్రకటించినది. ఇంకొక వైపున గాథాసప్తశతివంటి ప్రాకృత కావ్యముల తెనిగింపు జరిగినది; కంచుఢక్కవంటి ప్రౌఢప్రబంధములు ప్రకాశితమైనవి. ఈ రచనావ్యాసంగమంతయు ప్రాచీన సాహిత్యరీతుల పట్ల ఆంధ్ర దేశానికి గల అభిరుచికి ఉదాహరణలైయున్నవి. మరికొందరు కవిశ్రేష్ఠులు మధ్యయుగపు చారిత్రక గాథలను ప్రాచీన కావ్యధోరణిలో గానము చేసినారు. ఆంధ్రపురాణము, కృష్ణకథావిపంచి యీ శ్రేణికి చెందిన వాఙ్మయము. పోతన పవిత్ర జీవితమును వరదాచార్య కవి రసవంతమైన ప్రబంధముగా రచించినారు.

పూర్వసాహిత్య రీతులపైన అభిరుచి, అభిమానము ఒకవైపు ఈ విధముగా అభివృద్ధి చెందుచుండగా మరొకవైపు దివ్యకావ్య కుసుమాలు అనేకము యీ మూడుసంవత్సరాలలో వికసించి పరిమళించినవి. విశ్వనాథ, శ్రీశ్రీ ప్రభృతులైన కవుల రచనావ్యాసంగము సాగుచునే యున్నది; రాయప్రోలు తమ కావ్యావళిని పునర్ముద్రణము గావించినారు. తుమ్మల, జాషువా కవీశ్వరులు అప్పుడప్పుడు గొంతెత్తి పాడుచునే యున్నారు. ఈ కవీశ్వరులచే ప్రభావితులైన యువకవుల గేయము పాటలు ఆంధ్రావనిలో బహుళముగా జరుగుచున్నవి. గాయాలను గేయాలుగా మార్చి, అంగారవల్లరులను కావ్యవీధులలో ప్రజ్వలింపజేసిన స్వాతంత్ర్యము గూర్చి కావ్యగానము చేసిన రచయితలు, తెలుగుసీమలో మనకు కనుపించుచున్నారు. [illegible]న్న కావ్యకుసుమాలు, వానమామలై, నాయని సుబ్బారావు కృతులు, దాశరథి కావ్యపరంపర; సి. నారాయణరెడ్డి కృతిగేయ కావ్యముల పుంఖానుపుంఖ ప్రకటన కుందుర్తి వచనకవితా ప్రవాహము గడచిన మూడు సంవత్సరాలలో మన సాహిత్యరంగమున గమనింపదగిన విశేషములైయున్నవి. సమకాలిక రాజకీయాలపైన వ్యాఖ్యానాలు, వ్యంగ్యవిమర్శనలు, తిక్కనాది కవుల జీవితములు తెలుగు కవులకు ఇతివృత్తములైన ఉదాహరణములు మనకు ఈ కాలమున గోచరించుచున్నవి.

ఈ మూడుసంవత్సరాలలో ప్రకటితములైన ఉద్గ్రంథాలను ఈ సందర్భమున పేర్కొనవలసియున్నది. తెలుగుభాషాసమితి వారి విజ్ఞానసర్వస్వ సంపుటముల (అందులో ఆంధ్రసంస్కృతి సంపుటమును ప్రత్యేకముగా ప్రశంసించవలసియున్నది) తోపాటు ఆంధ్ర విజ్ఞానకోశ సంగ్రహము ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగిన తరువాత వచ్చిన ఉత్తమ గ్రంథములు. ఆంధ్రప్రదేశ్ అకాడమిచేత బహూకృతమైన నన్నెచోడుని కవిత్వము ఒక మేటి సాహిత్య విమర్శ; కళాపూర్ణోదయముపైన ఆంగ్లములో కృష్ణారావు గారు ప్రకటించిన సంపుటము మరొక ఉత్తమ సాహిత్య విమర్శ. త్యాగరాజ కృతులను చక్కగా, విశదముగా ఆంగ్లలిపిలోను వాని అర్థమును ఆంగ్లభాషలోను సంపుటీకరించి, సకల ప్రపంచానికి ఆంధ్రగా[illegible]ని, ఆంధ్రవాగ్గేయకారుని, భక్తాగ్రేసరుని పరిచయము గావించిన ప్రయత్నము మనరాష్ట్ర అవతరణ తరువాతనే జరిగినది. తెలుగులిపి పుట్టుపూర్వోత్తరాలను తెలియజేసిన పరిశోధన ఫలము ఈ కాలముననే మనయొడిలో పడినది. చాలకాలమునుండి నిరీక్షితమైన శబ్దరత్నాకర పునర్ముద్రణము యీవేళలనే జరిగినది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి సిద్ధము చేయించిన తెలుగు

నాటికల సంపుటము నుడికారాల సంపుటము రాష్ట్రావతరణ తరువాత ప్రకటితమైన ఉద్గ్రంథాలు. ఈ సంస్థపక్షాన నన్నయపద ప్రయోగకోశము, వ్యవసాయవృత్తికి సంబంధించిన మాండలిక కోశము సిద్ధమై అచ్చు గానున్నవి. మానవరామశర్మగారి నాట్య వేదము, అప్పారావుగారి నాట్యశాస్త్రము, రామరాజుగారి జానపద వాఙ్మయము, ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము ప్రకటించిన వ్యవసాయజ్ఞానము, శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారి ఆంధ్రకవయిత్రులు (రమణీ రమణీయ సాహిత్య సమితి) ఈ మూడు సంవత్సరాలలో ప్రకటితమైన ఉత్తమ వాఙ్మయము. ఈ వాఙ్మయము ఈనాడు మనభాషలో జరుగుచున్న బహుముఖమైన కృషిని వివరించుచున్నది

ఈ కృషితో పాటు సంస్థాగతమైన కృషినిగూడ ఈ సంవత్సరము పేర్కొనదగి యున్నది. కాకినాడ ఆంధ్రసాహిత్య పరిషత్తు సూర్యరాయాంధ్ర నిఘంటు ప్రకటన కార్యమును త్వరలో పూర్తిచేయనున్న కుథివార్తతో పాటు ఇతర సాహిత్య కార్యక్రమాలను నిర్వహించనున్న వార్తగూడ శ్రవణగోచరమై సంతోషమును కలిగించుచున్నది. హైదరాబాదులోని ఆంధ్రసారస్వత పరిషత్తు ఆంధ్రవాఙ్మయ చరిత్రను ప్రకటించినది. ప్రాచ్యపాశ్చాత్య తత్త్వ శాస్త్రములను ఆంధ్రీకరించి, ప్రకటించుటకు నిర్ణయించినది. సంస్కృతి వాఙ్మయచరిత్ర ప్రకటనముగూడ త్వరలో యీ సారస్వత పరిషత్తుపక్షాన జరుగనున్నది. లక్ష్మణరాయ పరిశోధక మండలి కేంద్రప్రభుత్వమునుండి కొంత ఆర్థిక సహాకారముపొంది తెలంగాణ శాసనముల రెండవ సంపుటమును అచ్చువేయుటకు పూనుకొనినది. దక్షిణభారత పుస్తకసంస్థ గ్రంథప్రకటనము ద్వారా తెలుగు భాషాభివృద్ధికి తోడ్పడుచున్నది. విశాలాంధ్ర ప్రచురణాలయము ఉపయోగకరమైన విజ్ఞానవాఙ్మయము, బాలవాఙ్మయము, ఆంధ్రదర్శిని ద్వితీయ సంపుటము, నృత్యరేఖ, గురజాడ రచనలు, గిడుగు పంతులు గ్రంథములు మొదలైన ఉత్తమ వాఙ్మయము ప్రకటించుచు చేయుచున్న కృషి ప్రశంసనీయమై యున్నది. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ యేర్పడి, నిర్ణీత కార్యక్రమముతో పురోగమించుచున్నది. రాబోవు సంవత్సరము చేనేతవృత్తికి సంబంధించిన మాండలిక కోశము, నన్నయ సమకాలిక కవుల శబ్దప్రయోగ కోశము, తిరువాతి తిక్కన పదప్రయోగ కోశమును సిద్ధము చేయించుటకు తీర్మానించి పురోగమించుచున్నది, ఉత్తమ సాహిత్య గ్రంథాలకు బహుమతులను ప్రకటించుచు రచయితలను ప్రోత్సహించుచున్నది కేంద్ర సాహిత్య అకాడమి యితర భాషలనుండి ప్రామాణిక సాహిత్యమును తెలుగులోనికి దీసికొనివచ్చు కార్యక్రమమును నిర్వహించుచున్నది. రవీంద్ర శతవార్షిక జయంత్యుత్సవము వరకు రవీంద్ర వాఙ్మయమును సమగ్రముగా అన్ని భారతీయ భాషలతో పాటు తెలుగులోనికి గూడ అనువదింపజేసి, ప్రకటించుటకు నిర్ణయించినది; ఆంధ్ర కథా సంపుటమును ప్రకాశింపజేసినది. ఆంధ్ర కావ్య సంపుటము త్వరలో రానున్నది. ఆంధ్ర సాహిత్య చరిత్ర తెలుగులోను, ఇంగ్లీషులోను వ్రాయించుట పూర్తియైనది. త్వరలో ప్రకటనగూడ జరుగగలదు. ఆంధ్ర విశ్వవిద్యాలయము పక్షాన శబ్దోత్పత్తికి సంబంధించిన నిఘంటువు సిద్ధమగుచున్నది. మద్రాసు

విశ్వవిద్యాలయము ఆంధ్ర వాఙ్మయ చరిత్ర సర్వస్వ ప్రకటనను ప్రారంభించినది. ఆంధ్ర భాషలోను, ఉర్దూలోను ఉత్తమ చరిత్ర వాఙ్మయమును, విజ్ఞాన వాఙ్మయమును ప్రకటించు ఆశయముతో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారి యాజమాన్యమున ఉర్దూ తెలుగు అకాడమి యావిర్భవించినది. దక్షిణభారత హిందీప్రచారసభ దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి జీవిత చరిత్రను ప్రకటించినది. శ్రీ కాళేశ్వరరావుగారు తమ జీవితచరిత్ర ప్రథమ భాగమును నవ్యాంధ్రము పేరుతో ప్రకటించినారు. ఈ విధముగా గడచిన మూడు సంవత్సరాలలో తెలుగుసీమయందలి సారస్వత స్థితిని, కృషిని స్థాలీపులాక న్యాయముగా పైన పేర్కొనట జరిగినది; ఈ కృషి సర్వవిధాల ప్రశంసనీయమై, ఉజ్జ్వల భవిష్యత్తును సూచించుచున్నదని చెప్పవచ్చును.

ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు జరిగిన తరువాత తెలుగుభాష ద్వారా పరిపాలన జరుగవలసిన ఆవశ్యకత గుర్తింపబడినది. శాసనసభ, ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన శబ్దకోశమును సిద్ధము చేయుటకు ఒక సంఘము నియమింపబడి పని చేయుచున్నది. ఈ శబ్దకోశము పూర్తయినదనియు, త్వరలోనే ప్రకటితము కాగలదనియు తెలియుచున్నది. ఆధునిక అవసరాల దృష్ట్యా తెలుగు లిపిలో చేయవలసిన మార్పులను సూచించుటకు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నియమించిన సంఘము తన పనిని పూర్తిచేసినదని తెలియుచున్నది. తెలుగుభాషకు మంచి టైపు యంత్రములను నిర్ణయించు విషయమైకూడ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము శ్రద్ధవహించుట ముదావహమైన విషయము.

గడచిన మూడు సంవత్సరాలలో ఆఫ్రికా జాతీయోద్యమము, ఈజిప్టుదేశచరిత్రము, తురుష్క ప్రజాస్వామికము వంటి చరిత్ర గ్రంథాలు ప్రకటితమైనవి. ఆంధ్రగాయకుల చరిత్ర, ఆంధ్రవాగ్గేయకారచరిత్ర, దక్షిణదేశములోని నాట్యములు, గృహాలంకరణము—ముగ్గులు, అంటువ్యాధులు, వంటలు—పిండివంటలు మొదలైన వివిధ విషయాలమీద విజ్ఞానదాయకమగు వాఙ్మయము ప్రకటితమైనది. సరోజినీదేవి, శరచ్చంద్రుడు, చలం మొదలైన సాహితీపరుల జీవితములు ప్రచురింపబడినవి. ఆంధ్ర భాషలో జరుగుచున్న సారస్వతాభివృద్ధియొక్క వైవిధ్యమునకు యీ కృషి మంచి నిదర్శనమై యున్నది. ఇతర భాషలనుండి సాహిత్యము—ముఖ్యముగా నవలలు యీ మూడు సంవత్సరాలలో చాల ప్రకటితమైనవి. ప్రేమ్‌చంద్, శరచ్చంద్రుల రచనలు పూర్తిగా తెలుగులోనికి వచ్చినవి. జైనేంద్రకుమార్, ఇలాచంద్రజోషీ, గోర్కీ, టాల్‌స్టాయ్. జోలా, హ్యూగో, పెరల్ బక్. మపాసా ప్రభృతుల రచనలు తెలుగు భాషలో పరివర్తింపబడినవి. కవితాంజలి, ఆదర్శ గ్రంథమండలి, దేశోద్ధారక గ్రంథమాల మొదలైన సంస్థలు తెలుగు భాషావృద్ధికొరకు చేయుచున్న పని గమనింపదగియున్నది. స్వతంత్ర నవలలు కొన్ని యీ మూడు సంవత్సరాలలో ప్రకటితమైనవి. కొడవటిగంటి, భాస్కరభట్ల, బుచ్చిబాబు, శ్రీదేవి, సాంబశివరావు, ధనికొండ ప్రభృతులను యీ నవలా రచయితలలో పేర్కొనవలసి యున్నది. నోరి నరసింహశాస్త్రిగారి కవిత్రయానికి సంబంధించిన తమ నవలలలో మూడవదైన మల్లారెడ్డిని ప్రకటించినారు. మొత్తము మీద యీ రంగములో గడచిన మూడు సంవత్సరాలయందు అనువాదాలకే హెచ్చు ప్రాముఖ్యము లభించినట్లు స్పష్టమగుచున్నది.

ఆధునికాంధ్ర సాహిత్యములో ప్రత్యేకముగా ప్రశంసింపదగినది కథావాఙ్మయము. ఈ మూడు సంవత్సరాలలో యీ రంగమున చక్కని అభివృద్ధి జరిగినదని చెప్పవచ్చును. చలం, దీక్షితులు, గోపీచంద్, మునిమాణిక్యం, పద్మరాజు, రామకృష్ణశాస్త్రి, మొక్కపాటి ప్రభృతులైన ప్రముఖాంధ్ర కథకులు తమ కథానికలను సంపుటాలుగా ప్రకటించినారు. ఈ కథకుల రచనలను పరీక్షించుచు, 'అక్షరాభిషేకము' జరిగినది. యువ కథకులు ఎందరో ప్రతిభావంతములైన కథానికలను వ్రాసి భారతి, ఆంధ్ర వారపత్రిక, స్వతంత్ర, ఆంధ్రపత్రిక, గోలకొండ మొదలైన పత్రికలలో ప్రకటించుచున్నారు. జాగృతి, చుక్క, ఆంధ్రజ్యోతి (యువ ప్రముఖ) మొదలైన పత్రికలలో కథాసాహిత్యము బహుళముగా ప్రకటితమగుచున్నది. నవ్యసాహితీ సమితి గడచిన సంవత్సరము కథానికల పోటీని నిర్వహించి, ప్రకటితములైన వానిలో ఉత్తమ కథను యెన్నుకొని, ఆ కథకుని సత్కరించి యున్నది. కథానికతోపాటు నాటిక మన యువరచయితలు ఈ మూడు సంవత్సరాలలో ప్రత్యేకముగా ఆదరించి, ఉపాసించిన వాఙ్మయ విశేషము. ఈ కాలమున శ్రీ రాజమన్నారు, శ్రీ గోపాలరెడ్డిగారల వంటి పెద్దలు తమ నాటికలను సంపుటీకరించి, ప్రకటించినారు. బాలసాహిత్యము యీ కాలమున విశేషముగా ప్రకటితమైనది; కేంద్ర ప్రభుత్వము కొన్ని పుస్తకాలకు బహుమానాలను ఇచ్చి ప్రోత్సహించుచున్నది. రచయితలు వ్యక్తిగతముగానే కాక, సంస్థలు గూడ బాలవాఙ్మయము ప్రకటనము పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసికొనినవి. తెలుగుభాషలోని ఉత్తమ ఖండకావ్యములను యేరి కూర్చి ఇంగ్లీషులో ప్రకటించుటకు ఈ కాలమున యువకులు కృషి గావించియున్నారు. East and West. త్రివేణి మొదలైన పత్రికలను యీ సందర్భమున ప్రత్యేకముగా పేర్కొనవలసి యున్నది.

ఈ విధముగా గడచిన మూడు సంవత్సరాలలో ఆంధ్రభాషాభివృద్ధికి వ్యక్తిగతముగాను, సంస్థాగతముగాను, జరిగిన కృషి గణనీయమై యున్నది. ఈ కృషిలోని వైవిధ్యము గూడ గమనింపదగి యున్నది. ఆధునిక అవసరాల దృష్ట్యా విజ్ఞానవాఙ్మయ ప్రకటనము పట్ల మనవారు ఇప్పుడిప్పుడే శ్రద్ధ చూపుట ప్రారంభించినారని చెప్పుటకు మనముందు తగినన్ని ఉదాహరణాలు కనుపించుచున్నవి. బహుముఖమైన యీ సారస్వత కృషి మన భాషను శక్తిమంతమును సంపన్నమును గావించుటకు తోడ్పడుచున్నది. ఇప్పటివరకు జరిగిన పని అల్పముగానప్పటికిని, యిక ముందు చేయవలసినది అపారము కాగలదు.

సింధు చరిత్రలో సిందూరరేఖ

శ్రీ "రంగారావ్"

ఓంగాగా సీమంతాన కుంకుమ. రానున్నది పశ్చిమాకాశం. మబ్బుల ముంగురులను గాలికెరటాలు దిద్దుతుంది. మహమ్మద్ బిన్ కాసిము నమాజ్ నుండిలేచి నిల్చున్నాడు. అరబిముఖం కనుపాడ్యి అల్లాకు మళ్ళీ తన కృతజ్ఞతను తెలుపుకున్నాడు. మోకాలి కిందికి పరచిన బట్టను వంగి తీసుకున్నాడు. తూర్పు వైపు తిరిగాడు.

రావాడ్ కోట బురుజుమీద హరితకేతనంపు పతాక గాలి తాకిడికి నాట్యంచేస్తూంది. వాలుగా జాలు క్రింద ఆ కోట రెపరెప లాడిన సూర్యధ్వజం అదృశ్యమయి హిందూదేశ చరిత్రలో మాసిన పుటగా మారింది.

మహమ్మద్ కాసిము తనచేతుల వంక చూచుకున్నాడు. ఎన్ని గాయాలు! ఎన్ని హత్యలు! మొక్కవోని పూవును గ్రహించి వంతి సుదాయాసంగా తిలలు తీసుకొలిన కాసిము— దేహం ఒక్క క్షణకాలం వణకిపోయింది. ధైర్యమే మూర్తీభవించి తన్ను దీవించగా, ఆ ధైర్యవాహినిలో చిలిచిన పాపాలిట కనుమయింది. 'సీసూం' కోట సాధించిన తర్వాత చిన్నచిన్న నావలతో ఉధృతంగా సముద్రమయిన సింధునదిని దాటడమూ, రణరంగంమీద రావాడ్ రాజా దహిగాడి నాయకత్వాన ధీరోన్నత రాజపుత్రులను ఓడించడమూ ఒకఎత్తయితే— రావాడ్ కోటను ముట్టడించి, బురుజుమీద ఖలీఫావలీద్ జెండా ఎగురవేయటం మరొకఎత్తు అయింది. అయినా ఈ రాజపుత్రులకు ఎంతపట్టుదల!! ఇంత రక్తంలోనూ స్నానం చేసి బురుజుమీద పచ్చాయను పతాక ఎగురవేసినా పరిపూర్ణత్వం విజయలక్ష్మిని వరించింది. దహిరుని అంతఃపుర కాంతలు అగ్నిలో దూకారు.

'ఇబ్రహీంఖాన్!' అని హఠాత్తుగా పిలిచాడు మహమ్మద్ కాసిం.

పరిగెత్తుకుంటూ వచ్చాడు ఇబ్రహీంఖాన్. నడుమునుండి కత్తిని వంచి సలాముచేసి నాల్గడుగుల దూరాన నిల్చున్నాడు.

"దహిగాడి కుమార్తెలిద్దరూ దొరికారా?"

"లేదు హుజూర్! మన సైనికులు ఒళ్ళంతా కళ్ళుచేసుకుని వెతుకుతున్నారు. పొద్దుపొడిచేలోగా వాళ్ళిద్దరూ మీముందు నిల్చోగలరు హుజూర్..."

"మాటలు కాదు ఇబ్రహీం, పనికావాలి!" అంటూ కోట వైపు నడిచాడు కాసిము. ఇబ్రహీంఖాన్ నవ్వుకున్నాడు.

"ఏమిటి ధర్మా, ఆనవ్వు?" అంటూ ఎదురయ్యాడు తోటి దళనాయకుడు సలీము.

"ఇంకేముంది సలీం! మామూలే! మదిరా – మగువ—"

"ఏమిటి కథ?"

"దహిరాయని రాజకుమార్తెలమీద కాసింగారి కన్ను పడింది."

"సహజమే కద!"

"అదికాదు సలీం! కాకలు తీరిన నాయకులోడిన రంగం మీద ఈ కుర్రవాడు జయించడమే అపూర్వం. అలాంటప్పుడు— సామ్రాజ్యం సుస్థిరం కాకముందే, శత్రుశేషం సమూలంగా నాశనం కాకముందే కోటబయట రాబందుల దప్పిక తీరకముందే, దహిగాడి రాణి దూకిన మంటలు ఆరకముందే – మన నాయకుడిలా దిగినవాడు తిన్నంగా కోటల కౌగిలిలో పడితే, మన సైన్యం ఏం కావాలి? క్రమశిక్షణ, శాంతిభద్రత ఏమయిపోవాలి? ఆలోచించు..."

"నీవంతా మరీ ముసలివాడవోయ్ ఇబ్రహీం! లేకపోతే ఇంతగా క్రమిం. యుద్ధం జయించిన తర్వాత కుర్రాళ్ళకు కొంతయినా ఉపహారం లేకపోతే ఉత్సాహం వచ్చేదా? నంద కాపడు కాసిమున్నంత కాలం శాంతిభద్రతలు గుండెమీద చేతులు వేసుకు కళ్ళు మూసుకోవచ్చు...... కదనరంగం మీదయినా, కామిని అధరం మీదయినా – ఎల్లప్పుడూ, కాదనటానికి వీలులేదని, కాసిము ఇంకా వైలాపచ్చిసుని దాటలేదని ఇంక తెలుసుకో ఇబ్రహీం!"

"కాఫరు కన్నియ కొటుకురేఖ విన్యాస పలకరించినట్లుందే సలీం..."

"నిజంగా ఈ హిందూ కన్యలను చూస్తుంటే దేహం కరదలా పొంగి పొంగిపులా కనుపిస్తుంది సుమా!" అని సలీం కళ్ళు మూసుకుంటే ఇబ్రహీంఖాన్ పెద్దగా నవ్వాడు; సలీము వీపుని చరిచాడు.

వారిద్దరి నవ్వుకూ రావాడ్ కోట కళ్ళు చెమర్చాయి.

* * * *

"మట్టినీ, రాయిని వైభవం చేసుకున్నావని వైభవంలోకి పోకు కాసిమ్! మేము మనుష్యులం; అందులో మా అగ్ని వంశజాలం. మాలో ప్రవహిస్తున్నది నీరు కాదు; రసపుత్రుల రక్తం. యుద్ధభూమి మీద జయం మాది కాకపోవచ్చు, కాని మా వ్యక్తిత్వానికి, మా జాత్యభిమానానికి నాశనం వుండబోదు. సెల్యూకసులవీర మా వీరసంపదమీద కొరివి చేతులు చాచిన దోపిడికాండు ఒక్కడు కాదు. ఇద్దరు కాదు. ఇలాటి దండయాత్రలూ, కంప యాత్రలూ మా చరిత్ర నిండా కన్నాము, దండిగా విన్నాము. అయినప్పటికీ మా లక్ష్యం అకలంకం, మా జాతీయత చిరంజీవి. నీలాటి రాహువుల ఆయువు అల్పమాత్రమే, మా సూర్యచంద్రులు కళంక రహితులు...మా నాన్నను చంపావు. మా అమ్మను అగ్నిలో

దూషించావు. మా వారిని నాశనం చేశావు. మా ఇల్లంతా కాదిగా వేసుకున్నావు. ఇక మిగిలింది మేము. మహావీరుడయిన మగధీరుడి ఎదుట ముకుళించిన హస్తాలతో నిల్చున్నాము—ముకుళం! నీ చేతిలోని ఆ కరవాలాన్నిలా పారవేస్తే......"

హుంకరించి దూకబోయిన ఇబ్రహీంని చిరునవ్వుతో వారించి ఇటు తిరిగి అడిగాడు కాసిము—"...పారవేస్తే ఏం చేస్తావు చందన్ దేవీ ?"

"నీ గుండె నెత్తుటితో మా తలిదండ్రులకు తర్పణ చేస్తాను. తర్వాత వాళ్ళను చేరుకుంటాను. మధు కలశాన్ని అందించే బలహీనులకు శాసకులకు గులయిన మీకు రాజపుత్ర కాంతలంటే కేవల స్వభావాలు కాదనీ, రాజపుత్ర నిప్పురవ్వలన్నీ క్రొత్త పాఠం నేర్పుతాను..."

"చందన్ దేవీ...అందం ఆకారంగా, ఆనందం ఊపిరిగా వున్న నీలో ఈ ఆవేశాన్ని చూస్తుంటే..."

"...చూస్తుంటే—?" అని మొదటిసారిగా పెదవి కదిల్చింది రాగిణీదేవి.

"మా చెల్లెలు ఫాతిమా గుర్తుకు వస్తున్నది..." అన్నాడు కాసిము మెత్తగా.

"ఛీ! దుర్మార్గుడా! సగం నిముషం తర్వాత కయ్యాకు చేరే పసిదానిని కూడా పాపరీ అనగల్గిన జంతువులు మీరు!"

"నోర్ముయ్!" అని గర్జించాడు ఇబ్రహీంఖాన్. మహమ్మద్ బిన్ కాసిము పలికాడు. అతడి కళ్ళలోని లాలన చూసి ఇబ్రహీము రసికత్వం మౌనం గవ్వకుంది.

"చందన్ దేవీ! రాగిణీదేవీ! మీ ఇద్దరికీ రానున్న భాగ్యాన్ని ఊహించారా?"

"బురఖాలు తొడిగి మొనకవీధి వారమై, నీ ఇంటిలో సేకంటి కింపుగా, మధుపాన మధుర గానాల మధ్య గడిపే జీవితం ఏనాటికీ మాపాలిటి భాగ్యం కాజాలదు కాసిం! ఈ మాట మరవకు!" అంది చందన.

"నీ ప్రేమ లాలన లాలించి, నీ హస్తస్పర్శకు పులకించేవి మా శవాలని తెలుసుకో!" అంది రాగిణి.

"మీ ఇద్దరి వివేకం ప్రశంసనీయమయినా ఈ విషయంలో మీరు పొరబడ్డారు. ఈ దేశమంతా మావారిదిగా చేసి, ఇక్కడి పౌరులందరిని ఏకం చేసి, వారందరికీ ఒక్కడే దేవుడి సేవ్వరవాలన్నది నా జీవిత ధ్యేయం. ఆ ప్రయత్నంలో ఆవేదానికి ఆనందానికి చోటు లేదు. నా శవం కూడా మిమ్మల్ని స్పర్శించదు. మీ భవిష్యజీవితం మరొక తీరున వుండగలదు."

అక్కచెల్లెళ్ళిద్దరూ ఆశ్చర్యంతో చూశారు. ఇబ్రహీం మొహం మీది ప్రశ్నను చూసి నవ్వాడు కాసిము.

జవాబు చెప్పసాగడు.

* * *

అటూ ఇటూ అశ్వికదళం అవరాగా సాగిపోతూంది పల్లకీ.

"అక్కయ్యా!" అంది చందనదేవి. రాగిణి చెల్లెలివైపు చూసింది.

"ఆ ఖలీఫా ఎలా వుంటాడో..."

"ఏమో...!"

"కోటదాటి ఎరగని మనం జన్మభూమిని దాటుతున్నామంటే వింతగా వుందక్కయ్యా!"

"నాన్నగారు వీరస్వర్గం అలంకరించిన తర్వాత జివి ఆలయంలో వుండకపోతే అమ్మావాళ్ళతో 'జౌహార్' చేసి వుండే వాళ్ళం. అయినా..."

"ఆ అవసరం లేదు మనకు...అక్కయ్యా...ఈ వుంగరాన్ని మింగి—"

"తొందరపడకు చందనా, తొందరపడకు! అమ్మను, నాన్ననూ మనలను దూరం చేసిన మహావీరుడికి జవాబు చెప్పొద్దా చందనా?"

"అంతేకాదు...మన కన్యల్ని నమయాసం చేసి మన ఆలయాలను కూల్చి—తన దేవుడిని, తన మతాన్ని, ప్రసాదిస్తాడట ద్రోహి!"

"చందనా! మన మతం ఎంత గొప్పదయినా మన ధర్మం ఎంత ఆదర్శనంతమయినా, మనవారు ఎంత వీరులయినా — లౌకికంగా ఘోరపరాజయాలు మనవవుతున్నాయి. అనైకమత్యమూ, అవనవ రత్ను ఆవేశమూ మనవారి పాలిట శని కాటయి మన చరిత్రను అపప్రథతో నింపి, మన భవితవ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయి. చనిపోయిన మన అమ్మ, ఆ మెలోటివారూ, ఒక్కొక్క తురక చొప్పున చంపి, పోయివుంటే ఎంత బాగుండేదో ఆలోచించు చందనా!"

"వందల వేల ప్రజల ప్రాణాలుతీసి, అబలలపై అత్యాచారాలు జరిపిన ఆ కసాయిమూకల, ఆ అవినీతిపరుడు, మనలను తన ఎదుట నిల్చోబెట్టి బుద్ధిమంతుడిలా నీతులు మాట్లాడుతుంటే నిప్పుల వర్షంలో తడిసినట్లయింది..."

"నీ కన్న పెద్దదాని అవమానభారం నీ వెరుగవా చందనా? పరువంపు ముదిసలు పరాయిచేతుల చిక్కి మరో దేశానికి వెళ్ళబోవడం కన్న ప్రాణాలు కోల్పోవడం వాంఛనీయమే — కాని ఆత్మహత్య - పాపమే కాదు, అజ్ఞాన శిఖరం కూడా. ముష్కరులు ముట్టడించినప్పుడు మూగలమై మన ప్రాణాన్ని మనమే చులకన చేస్తే వైరులకంటె బలహీనుల మవడంలేదా? తద్వారా వారి దురంతాలకు రాచబాటలు వేయడంలేదా?... అందుచేత — చందనా! నెమ్మదిగా ఆలోచిద్దాం. దేహంకన్న దేశం మిన్నగా యెంచుకుని పనిచేద్దాం. మన సుగవాగు ఎగిసచోట విజయధ్వజం నిల్పుదాం. చతుర్విధోపాయాలతో కూడి దానిమీద మేడ కడదాం. యాదవ కులంలోకి ముసలం విసురుదాం!" అంది రాగిణీదేవి—ఎల్లకిపరదాల గుండా అవలోకిస్తూ. అక్క కళ్ళలోని దింతవెలుగులను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించింది చందన.

"చేతికెక్కిన రాచిలుకల కదంటావే కాసిము! తెలివి తక్కువ కూడా రాజధర్తి! అంటారు కాబోలు—" అని నవ్వుకున్నాడు అశ్వదళాధిపతి అల్లాబక్ష్.

ఎదుట కల్పించ వచనాన్ని కాదని, గిరుగిరతిరి కకరాలకి, సయావరుయన జగాంధ్ర చిత్రములు తెలియక మీసాలు మెక్కు

అశ్వతరంగాలమధ్య పల్లకీ పడవ పక్షిలాగా సాగిపోయింది.

* * *

కిటికీగుండా ఎర్రగా, గుండ్రంగా స్తంభాలూ గోళాలూ కనిపిస్తున్నాయి.

రాగిణి పక్కకు తిరిగింది. కిటికీకి ఎదురుగా వున్న అద్దంలో పెద్ద మణిబింబం తొంగిచూసింది. రాగిణి అద్దందాకా నడిచింది. పావడకుచ్చెలను ఎగరేసి చూచింది.

ఎత్తుగా, నిండుగా వున్న అద్దంలో — మెత్తటి మేఘశకలమై తెల్లటి సాగరతరంగమై ప్రతిఫలించింది. పచ్చ యాకుతివాసీ; ఆ తెలుపువిూద, హృదయంలా చిలిపిన రాగిణి కాలి కల్లగా కదిలింది. ఆ సౌందర్యాన్ని, దాని లావణ్యాన్ని పోల్చిచూడలేక ఆగింది మూలగా కూర్చున్న బందీ.

రాగిణి చప్పట్లు కొట్టింది; దాసీది వచ్చింది.

"ఆ కిటికీని మూసెయ్."

దాసీది కవాటం మూసేసింది.

నిప్పు గిన్నెలు రెండువేసి, ఒక గండికలశాన్ని పాలరాతి పలక విూదవుంచి వెళ్ళింది దాసి. తొంగిచూసింది రాగిణి. కలశంలో బాదామీ కేశరం గంధం పరిమళించింది. మయూరాసనంమీది గాయకం కనుమూసింది. "ఈ పైజామా, కుర్తా నాకెంత అందంగా వున్నాయో తెలుసా?" అని నవ్వ ప్రయత్నించింది రాగిణి.

"అధీనింకా ఎంత కాలం భరించాలో?"

రాగిణి పలుకలేదు; నవ్వింది.

"క్షణం ఒక కల్పమనిపించటంలేదూ ఈ దుర్గకొంపలో?"

"చెల్లెలా! హిమాలయాల ప్రక్కన నదులెంత? హిందూమతం ఎదుట మతభేదమెంత? ఆలోచించు. దాశరథిపతి దర్శనార్థం దక్షిణంకు రాగానే అతనికి తోడుగుంది ఋష్యశృంగుని శృంగభంగం మొదలవుతుంది. హృదయానికి కల్యాణం కావాలి, మొదటను గోల్కొండీసి — వేసుకు చూడు!"

"శిఖరం చిగురించుని పరవాగా సముద్రంలోకి కొట్టిండగల స్థితప్రజ్ఞత్వం నాకి కాదక్కయ్యా!"

"చంపకా!" అని చెల్లెలిని అక్కున చేర్చుకుంది రాగిణి.

బిందిన గద్గదకంఠంతో పలికింది "కన్నవారిని కట్టుకున్నవాడిని అన్నతమ్ముళ్ళనూ తక్క మరొక్కరిని చూడరాని మనం ఇలా వుండటం జాతిసౌభాగ్యానికి విరుద్ధంకాదా అక్కయ్యా? అతి దూరం ఆయువుపట్టయిన సంప్రదాయానికి మన నీచప్రవర్తన కళంకం లేదా?"

"చంపకా! నువ్వన్నది నిజమే. కానీ — సుస్థిరమయిన పరిస్థితులకోసం మన జీవితాలను నిర్లక్ష్యంచి శాసించగల మన్నితంపు సూత్రాలోలోని రెండింటినీ ఆపత్సమయాన మీరినడవడం దోషం కాదని నా మతం. కనిపెక్కడవున్నా మన మనసు లెక్కడో వున్నాయి కదా......తలలమీద నిలిపి కొలిచే మన వెలపులను పోపాలను నేనుకున్న సౌభాగ్యాలకు ఒకపాతమయినా కోర్పగద్ది......"

— దాసీది రొప్పుతూవచ్చింది; వెళ్ళింది.

హెగ్గడిక త్తెల ఉగ్గడింపులు ఉచ్చైస్వరంగా లేచాయి. తర్వాత — పశ్చిమసామ్రాజ్యాధిపతి ఖలీఫా ఖలీల్ — తన సమ్మానంటు కానుకగా పంపిన వజ్రాభరణాల వయ్యారాల నేత్రపర్వంగా తిలకించడానికి విజయం చేశారు.

"రాచకార్యాల తొందరలో పాంసర్యారాధనకు జాప్యమయింది. ఇంతటి ఆలస్యానికి మన్నిస్తారు కదూ?" అన్నారు ఖలీఫా గడ్డం సవరించుకుంటూ.

మోటుప్రేళులు మీటిన తీగలా కంపించిన చెలెలి — గుమ్మాలా పాదిలిపట్టుకుంది రాగిణి.

"నా మందిరాలలో అత్యుత్తమమయిన హవామహల్ మీదిగా చేశాను. అన్ని సౌఖ్యాలూ అమరినాయా మీకు?"

"కొరత లేదని మా కంటున్నాయి."

"ఓహోహో!...కుతూహలం తీరుచి ఏందొరించినది రాగిణి దేవి కదూ?"

"చిత్తం" అన్న కంఠం ఖలీఫా హాలిలో నిర్ణీతమయింది.

"ఇలాంటి సంగీత గాత్రాలనూ, కుసుమకోమలులనూ సృష్టించగలిగిన భరతవర్షం ఎంత ఐశ్వర్యవంతమో కదా!"

"ప్రకృష్టమయినదినీ, చంద్రుడు పుట్టినీ కన్నదీ నా దేశమేనని తెలుసుకోవాలు!"

ఖలీఫా కనుబొమలు లెగిరాయి. గాదిరిపు సవ్వకటి అతడి అధరాలను కలచేసుకుంది. "ఓహో! నందనవనం అందానికి అగ్రహారంలాంటి మెరుపులు ఎంతో రమణీయంగా వున్నాయి?" అని రసికులాలసతో, రాగిణితో, మెరిసిన ఖలీఫా కింపు కరపులు అతడి అంగరక్షామీది రత్నాలతో సరాసరి కొంగాయి. పసుపువాల పవన ప్రాణ వతిచానూ, కెంపు వసక లొంప ముంపులూ గళీ మూండి వంచన

"జహాపనా!"

"రాగిణీ దేవి!"

"మేము మా దేశంలోని ఇన్ని వేల మైళ్ళుదాటి మీ నాట ప్రవేశించాము; మీ కోట నివసిస్తున్నాము"

"నమ్మండి దేవి! నా సర్వస్వమూ చేతులుకట్టుకుని మీ పాదాలచెంత నిలుస్తున్నాయి"

"సువిశాల సామ్రాజ్యానికి ఏకచ్ఛత్రాధిపతులు కదూ — మీరు?"

"మీ ఇద్దరి హృదయ సామ్రాజ్యం నాదని నమ్మలేకున్నాను రాగిణీ!"

"సకల జనసేవకులూ, సర్వ స్వతంత్రులూ కదు - మీరూ?"

"సున్నితగళ సన్నిధానంలో స్వాతంత్ర్యం సేవకవుంటది!"

"అంతిలో మొట్టమొదట మీకు కడ్డించడం రివాజుకదు జహాపనా?"

"శబ్దాలందుతున్నాయి కానీ, అర్థాలు చిదిపోతున్నాయి రాగిణీ!"

"మరొక్కరి పాదంలో గ్రుచ్చిన పుష్పాన్ని ఆఘ్రాణించడం మీకు అలవాటేనా, జహాపనా?"

"ఏవిటి రాగిణి నీ మాటలు?"

"ఎంగిలిపాత్రను పాదుశాహానికి అందిస్తున్న పురుషలక్షణం కాదేమో కదూ?"

"ఏమిటి?" అన్న ఖలీఫా కళ్ళల్లోని నిప్పులాంటి కాంతులు రాగిణి హృదయానికి తాకి జల్లుమన్నాయి.

అక్కడున్న దీప్తి విశ్వాసానికి ఉలిక్కిపడింది దంపతి.

* * *

"ఇబ్రహీం ఖాన్!" కాపలాదారు కేక దిగంతాలను తాకింది.

బాణంలా వచ్చాడు ఇబ్రహీం.

"ఇది చదువు."

చదివాడు ఇబ్రహీం ఖాన్ తలెత్తి చూసి అన్నాడు — "కాదు. కాదు. ఇది నిజం కాదు!"

నిర్వికారంగా నిల్చున్న మహమ్మద్‌ని చూసి నిర్విణ్ణు డయ్యాడు. కాలికింద నేల కదిలిపోతుంటే ఇబ్రహీం కమ్మలోని ఆఖరి వాక్యం మళ్ళీ చదివాడు — 'నీతికి, రాజనీతికీ అతీతమయిన సామ్రాజ్యంలో ఆఘ్రాతపుష్పాలను మాలికగా పంపడం మహాపరాధం; క్షంతవ్యం కాని అత్యాచారం. అందుకు మరణమే శిక్ష.' — శూన్య దృష్టితో చూశాడు ఇబ్రహీం.

"ఎద్దుచర్మం సిద్ధంగా వుందా ఇబ్రహీం?"

"హుజూర్! హుజూర్!"

"నిందను నా బిడ్డకు కల్పించకు!"

"ఆ మోసానికి తల......"

"ష్! ప్రస్తుతపు పని చూడు ఇబ్రహీం! ఇదిగో నా కరవాలం; ఇదిగో రాజముద్ర. విడిచి పెట్టు సేనలనుండి ఈ నాటు మన పిల్లకు అందించి పంపు..."

"హుజూర్!...ఇంత అసత్యం! ఇంత అన్యాయం!"

"రాజు శాసిస్తే దేవుడైనా కాదనడం సైనికధర్మం ఇబ్రహీం!"

"నా చేతులారా మిమ్మల్ని బంధించలేను హుజూర్!

"నువ్వు పురుషుడివి; అప్పైన సైనికుడివి — ఇబ్రహీం! వాడు కుడిగా నా ఆఖరి శాసనం పాలించు; నువ్వు నా ఆత్మీయం అందించు. నా నవ్వుగా నా ఆఖరి కోరిక తీర్చు. ఎద్దుచర్మంలో కుట్టి నన్ను మాతృభూమికి పంపించు.

* * *

"పరను నీముందు కాపలం కావాలి, కళ్యాణ సామ్రాజ్ఞి గాని దగ్గరికి రానివ్వకున్నది — రాగిణి. అంటున్నది ఆమె అనుంగపావురిమణి. దల్లని వెన్నెలకలశం రాగిణిలో నా కలలు పొంగనయ్యాలి; తెవయిన్నున్న విరజాజిపువ్వు దండవలె నా ఊహాలు తీయ్యాలలు కావాలి...మంచాలం నిండినా, ఎద్దు చర్మం ఎండినా ఆ పాపి ఆయువు ఆ సమయం లేదు...ఆ వార్త తెచ్చిన రెక్కలతో. విహంగమ్ముపై హమామువాళ్ళ వాలి. ఆనందంలో తేలి, ఆంతంలో వాలి పోగల సుముహూర్తం ఎన్నడో కదా?...ఆ అదృష్టం ఇవాళ రాత్రి నా దయితే..."

— ఆఖరుసారిగా గోడలోకి మట్టివిలో నీ తమ్ముంటూ కూల బడ్డారు చీకటి మనుష్యు లిద్దరు.

"జహాపనాహ్!"

"కబురు తెచ్చాడు ఖలీఫా."

"సింధురాష్ట్రంనుండి ఇబ్రహీం ఖాన్ కమ్మ పంపాడు!"

"వజ్రాలు వేళ కమ్మలు కమ్మటివి కావు వజీర!"

"ఇబ్రహీం ఖాన్ పంపిన సైనికుడు దారిలో చనిపోవడంచేత — దీనిరాక ఇప్పటికి ఆలస్యమయింది జహాపనాహ్! చాల అవసర మయిన వార్తను తెచ్చింది ఇది!"

"ప్రధానాంశం పఠించండి, వింటాం!"

'— అకుంఠిత విశ్వాసంతో మిమ్ము కొలిచి మీ ఆధిపత్యాన్ని అత్యంతశౌర్య సాహసాలతో విస్తరించి, అసమానమయిన రాజ పుత్రులను అవలీలగా జయించి, తన భక్తి నూతనంగా మీకు ఇద్దరు కన్నెల పంపిన పాతికేళ్ల మహమ్మదు, రాజనీతిజ్ఞుడు, మహమ్మద్ బిన్ కాసిము తను ఆగ్రహానికి పాత్రుడయినవార్త తమ భృత్యుడయిన నాకు ఆశ్చర్యాన్ని, బాధను, కల్గించింది. అప్పటికి అనందలుడై తమ ఆజ్ఞను నిర్వహించి బందీగా వెళ్లాడు మరలిన విశ్వాసపా త్రుడు, నిరపరాధుడు కాసిము! — ఆ దుర్వార్తవింటున్న తమ సేనకుడు పాత్రుడయిన కారణం అక్బదశాధిపతి అల్లాక్ ద్వారా ఇప్పుడే తెలిసింది. ఆ రాజపుత్రికన్నెల పల్లకిమోసిన సేవకులు చెప్పిన వివరా లివి......'

హంసతూలికలు కంటకాలుగా ఉలిక్కిపడ్డాడు ఖలీఫా.

వజీరుగారు వుత్తరాన్ని మడిచేసరికి ఖలీఫా స్థానం ఖాళీగా వుంది.

కోటబురుజులో నాలుగు ఘంటలు కొట్టారు. ఆ శబ్దానికి భయపడ హమామువాళ్లో గుండ్లురూబ కలవరించింది.

వెన్నెలకలశం పగిలి — రాలిన విరజాజిని కప్పింది.

తడిసి వేడిగ వున్న కత్తిని మద్దు పెట్టుకున్నాడు ఖలీఫా.

పశ్చాకంమీద చంద్రుడు వాలిపోతే, ఆకాశం ఎర్రగా కొప్పడింది.

నవ్వులు కురిపించే నేటి రచనలు

శ్రీ శిష్టా రామకృష్ణశాస్త్రి

నవ రసములలో హాస్య మొకటి. మిగిలినవి శృంగార, కరుణ, వీర, భయానక, రౌద్ర, భీభత్సాద్భుత, శాంతములు. నవ రసములందును శృంగారము సకల ప్రాణి సమ్మోదజనకమై, యాదరపాత్ర మైనదనుట యనుభవపూర్వకముగ నందఱకుఁ దెలిసిన విషయమే. కాళిదాసాదికవులచే రసలోకమున దీనికి కిరీట మొసంగఁబడి, యితర రసములకంటె శ్రేష్ఠమైనట్లిది ప్రతిపాదింపఁబడినది. శృంగారముపై నంతటికి గౌరవము మెండు. కాని, యీ రసము నెవరికి వారు ప్రత్యేకముగా, ఏకాంతమున ననుభవింపఁదగినది కాని, బహిరంగముగ నందఱు కలసి యనుభవింపఁదగినది కాదు. శృంగార రసానుభవమునకు నాయికకు నాయకుఁడో, నాయకునకు నాయికయో యుండి వారిద్దరకు పరస్పరానురాగములు మొదలైన కొంత తంతు జరుగవలయును. ఇది యెంత మనోహరమైనను నిందు స్వాతంత్ర్య మనుభవించువారికి తక్కువ. రహస్యము నిగూఢత్వము నిందుండును. ఇఁక కరుణరసము హృదయమును ద్రవింపఁజేయు ననుభూతి సంపాదించి భవభూతి మహాకవి చేతిలో 'ఏకో రసః కరుణ ఏవ' అను ప్రఖ్యాతిఁ గణించుకొనినది. కాని దీని స్థాయీభావమైన శోకము దుఃఖప్రాయము గాన దీని ననుభవించునపుడు మనస్సునకు వ్యాకులపాటు తప్పదు. ఈ రసము తీవ్రమైనకొలఁది సాత్త్వికభావముతో ననుభవించువారికి దుఃఖానుభవము కల్గింపకపోదు. కాన నిందు సంతోషానందానుభవము తక్కువ. వీర రౌద్ర భయానక రసములు మూఁడును క్రూర రసములగుటచే సుకుమారహృదయులు వీని ననుభవించుటకు వెనుదీయుదురు. ఇందు రామణీయకము మృగ్యము. కాన నివి విశేషాదరమును బడయజాలవు. ఈ మూఁడు రసములను క్రూరమైనట్లె, భీభత్సరస మసహ్యమై యనుభవింపరోఁత జనించునదగుటచే దీని నెవరును ప్రత్యేకముగ నాదరింపరు. ఇంక శాంతి రసమునకో దీనికే ప్రాధాన్యమే లేదు. కొందఱిది యొక రసమే కాదనిరి, పోతే యింక యద్భుత రసమున్నది. ఇది యనుభవించి యానందింపఁదగిన చక్కని రసమే. కాని యిందు వితథ్యసత్య భ్రాంతి కల్గి యింద్రజాలమువలె నుండును. కాన దీనివలనఁ గల్గు రసానందముగూడ భ్రాంతియేమో యనిపించును, ఇఁక మిగిలినది హాస్యరసము. ఇది బాహాటముగ శక్తికొలఁది, తాహతుకొలఁది, యెంతమందైన, నెప్పుడైన ననుభవింపఁదగినది ఇందు రహస్యముగాని, యుపద్రవముగాని, క్షోభగాని యనుభవించువారి కుండదు. ఇది యెవరి యంతస్తుకు, విజ్ఞానానికి, నాగరకతకుఁ దగినట్లు వారి కనుభవించుటకు వీలున్నది. ఈ రసము ననుభవించుటకు శ్రమప్రయాసలు పొందుట కాని, పరాధీనముగుట కాని యుండదు. ప్రపంచములో నుండు వస్తువులను గ్రహించుటలోను, పరిశీలించుటలోను నీ హాస్యరసదృష్టి కలవారి కిది ప్రత్యక్షమగును. లేనివారి కిది లేదు. ప్రత్యేకముగ చూపించిన వెంటనే స్ఫురణతో గ్రహించినవారు మాత్రమే దీని ననుభవించి యానందింపఁగలరు. ఇది దీనిలో విశేషము. కాని యీ రసమునకు తాత్కాలిక ప్రభావము మాత్రమే యుండును. హాస్యరస ప్రధానమైన రచనల నొకట రెండుమార్లు చదివిన తర్వాత దాని ప్రభావము చదువరులపై సన్నగిల్లును, శృంగార వీరము లట్లుగావు. హాస్యరసములేని యే కావ్యమైనను నాద్యంత మొక్కటే తీరుగ నుండి విసుగు జనింపకమానదు. అందుచేతనే వైవిధ్యముకొఱకు కవులు నవరస భరితముగా కావ్యమును వ్రాయ సంకల్పించుకొనుట.

హాస్యరస ప్రాశస్త్యము

హాస్యరసము నాస్వాదించి యనుభవింపనివాఁడు ప్రపంచమున నుండఁడు, దుఃఖభూయిష్ఠమైన యీ ప్రపంచమున హాస్యము జనులకుత్సాహము గలిగించు రసాయనము (Tonic) వలె నూతనశక్తి నొసఁగును. కాన నేమాత్ర మవకాశమున్నను గూడ మానవుఁడు నవ్వి యానందించుటను ప్రయత్నించును. ఇందుచేతనే జనులు వినోదముల నాశించుట హాస్యరసమయములగు వినోదములకే గౌరవమున్నది. హాస్య మారోగ్యమునకు కారణము. ఇది మనోవికాసమును ప్రదర్శించును. మనస్సుయొక్క యుల్లాసస్థితి కిది బాహ్యచిహ్నము. చక్కలిగింతలు పెట్టినచో హాసము గల్గును. మనస్సునకు గిలిగింతలు పెట్టునది హాస్యరసము. హాస్యరస మనగా మనస్సునకు వికాసము గల్గించి యాత్మానందము పెట్టునది. ఆంగ్లమున దీనికి హ్యూమర్, విట్ అందురు. హాస్యప్రియునకు నలుగురిలో గౌరవముగల్గుటయే కాక, తనకుఁ దానెప్పుడు నుల్లాసముగనుండి, చీకుచింతలు గప్పిపుచ్చుకొని కులాసాగ నుండును. హాస్యము మనస్సునకు వికాసము గల్గించుటచే, బుద్ధికి చాకచక్యము గూర్చును. ఇందుచే వాని ముఖ మెప్పుడుగూడ నాహ్లాదకరముగ నందఱికిఁ గనుపించి, చూచువారికిఁగూడ సంతోషము కల్గించును. ఇది హాస్యరస మాహాత్మ్యము. హాస్యరసప్రియుల కెట్టి యాదరము గలదో సంఘమున, హాస్యేతర రసప్రియుల కట్టి యనాదరముగూడఁ గలదు. శృంగార రసప్రియుని గిరీశమువలెఁ జూడఁబడి యనుమానింపఁబడును. వీరరౌద్ర రసప్రియు లుపద్రవకారకులని సంఘమునకు దూరముగ నుందురు. భయానక రసప్రియుఁ డనఁగా భీరువు సంఘములోనికి రా వెఱచును. భీభత్సరసకాముకునకు సంఘమున స్థానమే లేదు. కరుణరసప్రియుని ప్రవేశము జాలిగొల్పునే కాని సంఘమునకుఁ బ్రయోజనము లేదు. ఇఁక నద్భుతరస ప్రతిపాదకుఁ డైంద్రజాలకుఁడు గొంత వినోదము గల్గించును. కాని యది కనుకట్టు విద్య, నిలిచి యనుభవింపఁదగినది కాదు. మంత్రతంత్రములవాడని సంఘము కొంత జాగ్రత్తగా నుండు నతని విషయమై. శాంత రసప్రియుని లోకము నిర్లక్ష్యముగాఁ

...నుచు. కావున హాస్యరస ప్రియులయందుఁ గల యాదరాభిమానములు మిగిలిన వారియందు గోచరించవు.

ఆలంకారికుల హాస్యరస లక్షణము

హాస్యరసమునకు హాస్యము లేక నవ్వు స్థాయీభావమని యాలంకారికుల మతము. వికృతాకార, వాగ్వేష, చేష్టాదులవలన హాస్యరసోత్పాదన మగునని యభిప్రాయము.

"వికృతాకార వాక్వేషం యమాలోక్య హసేజ్జనః,
తమత్రాలంబనం ప్రాహుస్తచ్చేష్టోద్దీపనం మతం"

"ఆత్మస్థం పరస్థంచ యే వేష భాషాకార వికార విగ్రహాలంకారా ప్రవభాషణ కుబ్జత్వాదయ స్తద్దర్శన ప్రభవజన్యమనో వికారో హాసః" అని యాలంకారిక గ్రంథానికి వివరణము. నానావిధ సంఘములందలి యాచారవ్యవహారములందును, వేషభాషలందును, హావభావములందును సర్వసాధారణస్థితికి విపరీతముగా నుండుట హాస్యరసకారణ మగును. నిద్రాలస్యావహిత్థాదులు దీనికి సంచారిభావములు. అంగహాని పమోహాదులును, సౌందర్యహీనములును హాస్యమున కుద్దీపకములు. అందుచేతనే సర్వసాధారణ వైలక్షణ్యమును, వయోగౌరవాధిక్యాది దోషములును హాస్యజనకములని లాక్షణికులు దెలిపిరి. ఇందు సర్వసాధారణ వైలక్షణ్యము క్రింద ననౌచిత్యము గూడఁ జేరును. అనౌచిత్యమితర రసము లన్నింటికి రసభంగ కారణమే యగును. కాని యీ హాస్యరసమునకు మాత్రము పోషకమే యగును. అందుచేతనే వ్యుత్పన్నులైన నాటకకారులు లౌకిక నానౌచిత్యము లన్నియు హాస్యరస జనకములుగా నొప్పినవి. భరతుఁడు "శృంగారానుకృతిర్హాస్యః" మన్నాఁడు. ఇక్కడ యనుకృతి యనఁగా ప్రాప్తియు నాశ్రయించుకొని యగులు వెలసిన వైకృత్యమని వ్యాఖ్యానము చెప్పవచ్చును. శృంగారప్రాతికూల్యమైన హాస్యము. హాస్యరసములో శృంగారమంతర్లీనమైయున్నదని భావము. శృంగారప్రాతికూల్యమైన పన్నివేశము శృంగారమునకు సంబంధము లేకుండ ప్రదర్శింపఁబడినచో నది హాస్యరసపోషకమగును. అందుచేతనే శృంగారరసమునకును హాస్యరసమునకు నాలంకారికులు మైత్రిఁ గల్పించినారు. ఆలంకారికుల హాస్యరసలక్షణము చాల వరకు సంస్కృత నాటకములందలి విదూషకుని పాత్రను, ప్రహసనములలోని విటచేటాదులను దృష్టిలో నుంచుకొని చేసినట్లగపడును. కాని యందుకు మించి పోలేదు.

హాస్య భేదములను లక్షణికులు లిట్లు దెలిపినారు.

"స్మితమిహ వికాసినయనం, కించిల్లక్ష్యద్విజం తు హసితం స్యాత్,
మధురస్వరం విహసితం సాంసశిరఃకంప మవహసితం,
అపహసితం సాస్రాక్షం, విక్షిప్తాంగం భవత్యతిహసితం."

(ధనంజయుడు)

వీనిలో మొదటి రెండును విదములు ను త్తములు, తర్వాతి రెండును మధ్యమములు. చివరి రెండును అధమములు. వీని నే విద్యాకాలము పెద్దన కవి కావ్యాలంకార చూడామణిలో నిట్లాంధ్రీకరించినాఁడు.

క॥ స్మితమును, హసితము నను ని
వ్వితమును నుత్తమము గాఁగ దీపించు తగన్,
స్మితము వికాసి కపోలము,
మితవర్తిత రదన మైన మెరయు హసితమై.

క॥ విహసితమును బ్రహసితమున్,
మహి రెండును మధ్యములు మదిఁ బరికింపన్,
విహసితము మృదుల వినదము,
ప్రహసితము శిరఃప్రకంప పరిమిత మనయన్.

క॥ అపహసితము, నతిహసితము
నధమమను వగనుండుఁగ చేష్టాదిక
ప్రసలము స్రుతయుతంబును
నపహసితము, మేనుగదల నతిహసిత మగున్॥


అం. II. 94-96

గ్రామ్యనాగరక హాస్యము-వికృతిచమత్కృతులు


పైన దెల్పిన వికృతమైన యాకార వేషభాషా చేష్టలవలనఁ గలిగించు హాస్యము నాగరకులు మెచ్చుకొనునది కాదు. వికృతమైన వేషభాషా చేష్టలతోడ నవ్వింపఁజేయుట కష్టముకాకపోవుటయే కాక శ్రేష్ఠముకూడ కాదు. ఇటువంటి వీథిభాగవతము, పగటివేషగాండ్రలో హాస్యగాడు చేయునది. ఇది చౌకరకము హాస్యము. దీనిని గ్రామ్యహాస్య మనఁదగును. పరపమైన నాగరకహాస్యమునకు వికృతికి బదులు చమత్కృతి యుండును. వక్రోక్తి, రసోక్తి, ఛలోక్తి, వర్ణ్యోక్త్యను లిటిని. చమత్కారోక్తితో నవ్వింపఁగలుటయొక నేర్పు. ఇది యందరికి సాధ్యముగాదు. కాని కొందఱికిది సహజమైన శక్తి. ఇది కూడ నొకవిధమైన ప్రతిభ యని చెప్పవచ్చును. ఇట్టి హాస్యము ప్రయత్నమువలనఁ గూడ వదింపదు, ప్రయత్నపూర్వకముగఁ గూర్చిన హాస్యము కృత్రిమమై వికారముగ నుండును. ఉక్తి చమత్కారముగలవాండ్రు నోరుతెరచినచో హాస్యరస మొలుకునట్లు మాట్లాడగలరు. వారి వివరణమైనను హాస్యాస్పదముగ మార్చి పలుకఁగలరు. అవ్యాజమైన వాక్చమత్కారము మనోహరమై శ్రోతల నానందాబ్ధిఁ దేల్చును. ఇది యితరులమనసునకు నొప్పి గల్గింపదు; కేవల మానందదాయకమైనది. ఇదియే మందస్మితమును గూర్చు యుత్తమతరగతిఁ జెందిన హాస్యము. సున్నితమైన యిట్టి హాస్యమును సుకుమారహృదయులును, నాగరికులును మాత్రమే యభినందింతురు. ఇట్టి హాస్యమును మెచ్చుకొనుట కెంటటువందు వారు గూడ సమానమైన విద్యావంతులును, రసజ్ఞులును గావలెను. లేనిచో నది వ్యర్థమగును. వీరి హాస్యము స్మితముగనే యాగిపోవును.

కాని ప్రపంచమునందఱు నిట్టి సున్నితహాస్యప్రియులుగా లేరుకదా. హాస్యరసమును నాగరికులు మాత్రమే గుర్తిఁపుచ్చుకొనలేరు. గ్రామీణులలోని వారు కొంచెము నాటు హాస్యమును గాని యర్థముచేసికొని మెచ్చుకొనలేరు. కావున వారికి నాటు హాస్యము గావలసివచ్చును. దీనికిఁగూడ హాస్యకారుఁడును శ్రోతలు గూడ సమాన చిత్తసంస్కారము గల్గియున్నప్పుడే యది పొసగును. కాని యందు సభ్యత తక్కువగా నుండును. చమత్కారోక్తిగల హాస్యమునకును, వికృతోక్తి గల నాటుహాస్యమునకును బహు భేదమున్నది. ఈభేదమును గుర్తింపలేక ప్రతి వికారమైన రచనయు హాస్యరసమయమే యని కొందఱు భావింతురు. అట్టివి వైకృత్య ప్రలాపములే కాని, హాస్యప్రసంగములు గావు. సభ్యమైన హాస్యరస

యెట్లుండవలెనో తెలుపుటకంటె, ఏది యథార్థమైన హాస్యము గాదో తెలుపుట మాత్రము సుకరము. ఈ విషయమును స్పష్టపఱచుటకై వ్యపదేశరూపమున దాని వంశవృక్షము నిరూపింపఁబడును. దీనికి మూలపురుషుఁడు 'సత్యము'. అతనికి 'వివేకము' లేక 'సద్భావ' మను వాఁడు పుత్రుఁడు. ఆ సద్భావమునకు జనించిన చమత్కారము, స్మితమును బరిణయముగాఁగ వారిద్దఱకుఁ బుట్టినది హాస్యరసము. దాని వంశవృక్షమిది.



కాని యీ హాస్యరసస్థానము నన్యాయముగ నింకొకటి యాక్రమించి, దానిపేరితో వ్యవహరించి లోకమును మోసగించుచున్నది. దాని ప్రకృతినిబట్టియే యది గుర్తింపఁదగినది. దాని వంశవృక్షమిది.



దీనికి మూలపురుషుఁడు 'అసత్యము'. అతనికి దుర్భావము లేక యవివేకమను వాఁడు కుమారుఁడు. ఆ యవివేకికి జనించిన వికారము, వెకిలినవ్వును వివాహము చేసికొనఁగ వారిద్దఱకుఁ బుట్టినది దుష్టహాస్యము. ఇది గ్రామ్యహాస్యమని కూడ చెప్పవచ్చును. దీనిని గుఱించియే 'నవ్వు నాలుగువిధాల చేటు' అను సామెత యేర్పడినది.

హాస్యభేదములు

హాస్యమును బరుల మనస్సును నొప్పించు వ్యాజమునఁ బ్రయుక్తమైనచో నది యపహాస్యము, లేక యెత్తిపొడుపుగా పరిణమించును. ఇది నిందాగర్భితము. దీని నాంగ్లమున ఐరనీ (Irony) యందురు. ఇతరులపైఁ గసిదీర్చుకొనుట కుపయోగించు నట్టి హాస్యము. ఇందు హాస్యము నతిశయించును. ఉదా:— అర్జునుఁడు ద్రుపద మహారాజును గట్టి తెచ్చి తన కొసఁగు నవసరమున, ద్రోణుఁ డతని జూచి

వీరెవ్వరయ్య ద్రుపద మ
హారాజులె? యిట్లు కృపణులయి పట్టుపడెన్
మీ కిపు డెవరు? యహహా! మ
హారాజ్య మదాంధకార మది వాసెనొకో!

అని, తాను బూర్వము పొందిన యవమానమునకు సమాధానముగ జెప్పి కసి తీర్చుకొనెను. కాని యమాయకురాలైన దమయంతి యరణ్యములో సార్థవాహులను గాంచి 'నలుని జూచితిరా' యని ప్రశ్నింపఁగా, వారు

నలుఁ గాన మిక్కనంబునఁ
గల వెప్పుడుఁ గాంతు ముగ్రకరులను సింహం
బుల ఋక్షంబుల నిది మ
ర్త్యుల కవిషయము మాతపముఁ గూడను దీనన్.

అని "మఱికొందఱధిక హాస్యంబు సేసిరి, యనఁగ నేమి కోప్పెనని." ఇది మాత్రము నిందాగర్భితము గాదు. కాని విపరీతస్థితినిఁ దెలియుచున్న ద్రోణుని విషయమున నపహాస్యము గాఁగ, నిది యతిహాస్యమై, వెనుకఁ దెలిపిన యూహావిషయములైన హాస్యములలో రెండింటికి నుదాహరణము లగుచున్నవి.

అపహాస్యమును మించినది యువ్యాపదేశముగఁ జెప్పి దూషించుట. దీని నాంగ్లమున సెటైర్ (Satire) అందురు. ఇది తిట్టుహాస్యము. వ్యాజస్తుతి, వ్యాజనింద లిందికి పరికరములు. ఇది బాగుగ ముదిరిన హాస్యము. ఇందు వాఙ్మాధుర్యము, సున్నితత్వము నేమాత్రము నుండవు. హాస్యము వింతను బాగదీసి, సభ్యత పేటఁ గలపి బండబూతులతో హాస్యమాడువారుగూడఁ గలరు. కూచిమంచి జగ్గకవికృత చంద్రరేఖావిలాపము, పిండిప్రోలు లక్ష్మణకవికృత రావణదమ్మీయము, అడిదము సూరకవి, వేములవాడ భీమకవి మొదలైనవారి చాటువు లిట్టివి. ఇది హాస్యమును దుష్టముగా బ్రయోగించుట యగును. సామాన్యముగా సంఘములో నుండెడి యొకానొక వ్యక్తియందు మాత్రమే విశిష్టముగానుండెడి లక్షణమును గాని, రచనమును గాని, స్వరమందు గాని చేష్టయందు గాని యనుకరించి యావ్యక్తిని వెక్కిరించుట యొకవిధమైన యపహాస్యము. దీని నాంగ్లమున పారడీ (Parady) యందురు. కాని దీనియం దనుకరింపఁబడిన మూలవిషయముతో వినువారికిఁ బరిచయముండినఁగాని యది యర్థము గాదు. ప్రకృతిలో సహజముగానుండు వికృతిని మాపించి సున్నితముగా చెప్పుట మరియొకవిధ హాస్యము. దీని నాంగ్లమున 'హ్యూమర్' (Humour) అనవచ్చును. ఇది పరుల మనస్సును నొప్పింపదు. ఇది స్వాభావికముగనుండి, సంభావ్యముగా దోఁచును. ఉదా:— నాదు శ్రీరాములుగారి తెనుగువాడుకలో,

లేదను లెంక లేనివి, లేనివారయినం దటూఁజనం
బోవను పావుమున్ నిలిచి 'పోగుము-పోదుము త్రోవసుంచుమ' ని
చినదా పందు గేస్తు నలయింతురు పిండెలిలో సపస్య సం
భావనవాఁడు మాసవలె బాపనవాముల పామునన్నియున్.

ఈ లలితహాస్యమును మించినది చమత్కారహాస్యము. దీని నాంగ్లమున 'విట్' (Wit) అందురు. ఇందులో బుద్ధికౌశలము చే నొక విషయమున వికృతి యాకస్మికముగా నారోపింపఁబడి చమత్కరింపఁబడును. లేదా వాక్చమత్కారమైనను జూపఁబడును. ఒక వ్యక్తియందు వికృతి లేనిచోఁ గూడ వికృతి నారోపించి దానిపై పుష్టి కల్పించి, సంతృప్తిపఱచి, చమత్కరింపఁబడును. సామాన్యముగా చాటుపద్యములలోఁగల చమత్కార మిట్టిది. ఉదా:—

నల్లిబాధను గూర్చి చమత్కారముగా నొక కవి యిట్లు చెప్పినాఁడు చాటువున:

శివుఁ డద్రిని శయనించుట,
రవిచంద్రులు మింటనుంట, రాజీవాక్షుం
డవిరళముగ శేషునిపైఁ
బవళించుట నల్లిబాధ పడలేక సుమీ.

ఇంకను శివాదిదేవతలను గూడ వస్త్రాభావము తప్పించుకొనలేని యొట యుపాయాంతరమును గనిపెట్టి వారి తెలుపుటకు కారణములను చమత్కరించి చూపి కవి, మనలను సంతృప్తిపఱచి, సంతోషపెట్టి, మనకు చిఱునవ్వు దెప్పింపఁగల్గినాఁడు. ఇట్టిదే చాకలివారితోఁ బడిన బాధలనుగూర్చి క్రింది పద్యమున మఱియొక కవి చమత్కరించినాఁడు.

చాకివానితోడ జగడాలు పడలేక,
సిరిగలాఁడు పట్టుచీరఁ గట్టె
శివుఁడు తోలు గప్పె నీ యని మదిరోసి,
భైరవుండు చీర పాఱవైచె.

దీనిని జదివినను, వినినను నెవరు మందస్మితము చేయకుండ నుండఁగలరు. ఆ యా దేవతాపుంగవుల సహజగుణముల [illegible] గ్రహించుకొని, సందర్భమునకు సరిపడునట్లుగ సమన్వయించి, కారణమును కల్పించి వారియందలి వికృతిని వాక్చమత్కారముతో కవి యుత్ప్రేక్షించినాఁడు. ఇవి యెంతటి మనసులను నొప్పింపక పోఁగా, మిక్కుమిక్కిలి యానందింపఁజేసి నవ్వింపును. అవియు విరగఁబడి యట్టహాసము చేయనీయక, మృదువుగా మందహాసమును మాత్రము చేయించును. ఇట్టి మందహాసమే నాగరికులకు ఇష్టమైన మెప్పును గల్గించును. ఇటువంటిదే మఱియొక చాటువు, శ్రీనాథుని దని ప్రసిద్ధికలది యీ క్రిందిది.

సిరిగలవానికిఁ జెల్లును,
తరుణుల పదియారువేలఁ దగఁ బెండ్లాడన్
తిరిపెమున కిద్దఱాండ్రా,
పరమేశా! గంగ విడుము పార్వతి చాలున్.

శివకవులు, త్రిమూర్తులనే పరిహసించిన మన కవుల కెవరడ్డు? ధీమానా? లక్ష్మీపార్వతుల యన్యోన్యపరిహాసములను తిరుపతి వేంకటకవు లెట్లాలవుగా వర్ణించినారో చూడుడు.

బిచ్చగాఁడు నీ మగండని నవ్వంగ,
వేషధరుండు నీ పెనిమిటనియె,
ఎద్దు నెక్కును నీదు నెమ్మికాఁడని నవ్వ,
గ్రద్ద నెక్కును నీ మగండటంచనియె,
వల్లకాడిల్లు నీ వల్లభునకనంగ,
వడసంద్రమిల్లు నీ నాథునకనె,
నాట్యంబు సేయు నీ నాయకుండన వంకఁ
గాలించు నవ్వ నీ కాంతుఁడనియె,
ముష్టి కెక్కుడి కేగ నీయిష్టుఁడనిన,
బలిముఖంబున కేగ నోలలన! యనియె,
నిట్టు లన్యోన్య మర్మంబు లెంచుకొను
పర్వతాంభోధి కన్యలఁ బ్రస్తుతింతు

ఇంకను పురాణముల విభిన్నవిషయములను సముచితముగ సమకూర్చి కారణకలాపముగ నెంచుకొనుటలో కవుల ప్రజ్ఞ ప్రదర్శితమై, మన మెప్పును, చిఱునవ్వును గూడ సంపాదింపగల్గినవి. ఈ పూర్వవ్యాజమైనవి. వ్యాజనిందకాని, వ్యాజస్తుతి కాని లేదు. చమత్కారోక్తి మాత్రమున్నది. ఇక వ్యాజస్తుతిగల చాటువు నీ క్రిందిది ఆలకింప నగును. తిరుమలరాయనిఁగూర్చి చెప్పఁబడినది.

అన్నాతిఁ గూడ హరుఁడవు,
అన్నాతినిఁ గూడకున్న నసురగురుఁడవౌ
దన్నా! తిరుమలరాయా,
కన్నొక్కటి మిగిలెఁ గాని కౌరవపతివే.

ఇందు కవి తిరుమలరాయని యేకాక్షిత్వమును నధిక్షేపింపఁ దలఁచి వ్యాజపూర్వకముగ శివశుక్రులతోఁ బోల్చి స్తుతించి, ధృతరాష్ట్రునివలెఁ బూర్తిగ గ్రుడ్డివాఁడవుగాలేదని తిరస్కరించినాఁడు. ఈ యపహాస్యము, వ్యాజపూర్వకస్తుతిగా నుండుటచే చమత్కారమున్నది. కాని ద్రుపదుని ద్రోణుఁడు చేసిన యపహాస్యమున వ్యాజస్తుతి లేకపోవుటచే పచ్చిగానుండి, తిరస్కారము కనిపించునట పట్టపగలైనది. ఇదియే భేదము. దీనికంటె చాటుమాటులేని యవమానపూర్వకహాస్యము కుష్ఠరోగియగు శ్రోత్రియుల కోడి యింటికి మరలి వచ్చినప్పుడతని భార్య యాతనికి స్నానమునకై ముఱుఁగుపట్టిన నూలకమందమున్ను పెట్టి పసపుటుండ దానిపై నుంచి నీళ్ళబిందె తెచ్చిపెట్టఁగ నిదేమని యాతఁడడిగిన ప్రశ్నకు నామె సమాధానము.

తగుఁటకు వెన్నెచ్చినచో,
వగకెవ్వు మగతనంపు నాయకు లెందున్
ముందాడువార మైతిమి,
వగపేటికి జలకమాడ వచ్చినచోటన్.

తరువాత భోజనము వేళ విరిగిన పెఱుఁగు తీయనని తల్లిపోయఁగ, నిదేమి యని ప్రశ్నించిన యాతనికి

అపద్యశముగ నరిదిపల.
ముసిపుచ్ఛక విఱిగినచ్చు మగసంపర్కియన్
గసవున్ మేయఁగఁబోయిన.
పసులున్ విఱిగినవి తిక్కా! పాలున్ విఱిగెన్.

అని పల్లియు భార్యయు చేసిన పరిహాసము తిక్కనను వలయుత్తనియ లేదు; గోడపలుఁకు కాల్చి వాతపెట్టినట్లయినది యాతనికి.

దరిద్రగ్రహ మనఁబడు భార్యాతిరస్కారగాముండై గృహస్థునకు కష్టపాటు గల్గినపుడు వ్యాజనిందాపూర్వకమైన హాస్య చాటూక్తి యిది.

అల్లుఁడు వహరూవస్తుఁడు,
అల్లున కొకపసియుఁ జెప్పనైనంగానీ
చెల్లును యాఁడుపసులకై
యిల్లలుకను చేసఁజేసి యెంగిల్లెతన్.

ఇంకటివో నాతనివిసుకు దీనది. అన్యాపదేశముగ నీ క్రింది చాటువునఁ గొంత అధిక్షేపింపఁబడెరి. ఇది స్పష్టమైన యుదాహరణము కాదగును.

ఉష్ట్రములచిన వైవాహికోత్సవమున
గాన మొనరించినవి వేశ్య గార్దభములు,
ఎంత చక్కనిది మెచ్చు, మఱెంత సుస్వ
రమ్ము నా మెచ్చుకొనిరియును బరస్పరమ్ము.

విద్వాంసాపన్నముగా నూతిపనుగలె తిట్టఁబడు 'గాడిదకొడుకు' ను పదముపై చమత్కరించినాఁడొక చాటుకవి యిట్లు.

అడిగినమాటలు దప్పిన,
గాడిదకొడుకంచుఁ దిట్టఁగా విని మదిలో

పిండాకూడుకని యేడ్చెను,
గాడిదయను కుంటకుంపు చౌకప్పా.

ఇట్టి వనేక చాటూక్తులు గలవు.

హాస్యరసమును ప్రతిపాదించు మార్గములు

ఇక హాస్యమును ప్రతిపాదించు పద్ధతులేవో విచారింపవలసి యున్నది. శబ్దగతముగా వికృతిని కల్పించి హాస్యమును ప్రతిపాదింపవచ్చును. ఇందు శ్లేషప్రయోగము ముఖ్యమైన సాధనముగ నుపయోగించును. సినిమాలయందు నట్టిచమత్కారమైనను చేయవచ్చును. సంభాషణలో నిది విశేషముగ లాభకారి. కాని దీని నుపయోగించు వక్త మంచి మాటకారియైయుండి, సమయోచితమైన యర్థమును జెప్పగల సమర్థుడు కావలెను. చమత్కారముగా మాట్లాడగల్గినవారలలో గడిమింటి సర్వేశ్వర శాస్త్రిగారును, తర్వాత గుంటూరు పురవాస్తవ్యులు శ్రీ సీతారామశాస్త్రిగారును ప్రసిద్ధికెక్కినారు. గుంటూరు మిషనరీ కాలేజిలో సంస్కృతపండితులుగా విశేషకాలమునుండి పనిచేయుచున్న సీతారామశాస్త్రిగారి నుద్యోగమునుండి విశ్రాంతి నిప్పింపగోరి యా కాలేజీల ప్రెసిడెంటుగా నుండు దొరగారు రాయనవద్దకు వచ్చి 'మీ కెన్నేండ్లు' అని ప్రశ్నించిరట. అంత శాస్త్రిగారు వెంటనే 'తొమ్మిదేండ్లు' అని జవాబిచ్చిరట. వారికి దొరగారు విస్మయము చెంది 'ఏమిటి తొమ్మిదేండ్లా' యని ప్రక్కనున్న వారితో గొంచెము కోపముతో ననిరట. అంత వారు 'తొమ్మిదేండ్లు అరవై మూడు' అని వ్యాఖ్యానించిరట. అందులకు దొరగారు చకితులై చిఱునవ్వునవ్వి శాస్త్రిగారిని మరికొన్ని సంవత్సరము లుద్యోగములో నుంచిరట. ఇది శ్రీవారి 'విశిష్టవ్యక్తి' యను వ్యాసములో చెళ్ళపిళ్ల వేంకటశాస్త్రిగారు ముచ్చటించిన విషయము. ఇందు 'ఏండ్లు' శబ్దముపై శ్లేషింపబడినది.

ఒకనాడు సీతారామశాస్త్రిగారు శిష్యులకు పాఠము చెప్పుచుండగా నింటివద్ద కొక రైతైన తాపీలావాడు వచ్చి తనకు సంస్కృతము చదువుకోవలెనను కాంక్ష కల్గినదని తెల్పి, యందు చక్కని ప్రవేశముగల్గుట కేమి కావలెనని యడిగెనట శాస్త్రిగారిని. అంత శాస్త్రిగారు 'మంచి లింగబలమును, ధాతుపుష్టియు గల్గినచో నేలేక ప్రవేశముగలుగును' అని సమాధానమిచ్చిరట. అంత ప్రక్కనున్న శిష్యులు ముసిముసి నవ్వులు చేయసాగిరి. కాని యా రైతు తాపీలువాడు మాత్రము గ్రహింపలేక యొక్కిరిబిక్కిరై పోయెనట. ఇట ధాతు లింగ పదములపై వర్ణశ్లేష. హాస్యరసప్రియు లెంత విద్యావంతులైనను, పాండిత్యముతోబాటు కొంటెతనము, గడుసుతనము కూడ బాగుగ గల్గియుందురు. శాస్త్రిగారు జ్యోతిషపండితులు కూడ నగుటచే వారి కొంతవారగులు కొందరు ఆయనను దమకు జ్యోతిషమును జెప్ప వేధింపగా వారిని 'ఖరమునందు పుట్టితివా వికృతి పుట్టితివా' యని ప్రశ్నించిరట. అంతవారు చిన్నబుచ్చుకొని వెడలినారట. ఇందు 'ఖర' శబ్దమునకు గాడిదయనియు నాపేరిటి సంవత్సరమనియు నర్థద్వయము గలదు. ఇటువంటి వింక ననేకములు గలవు శాస్త్రిగారి వాక్చమత్కృతిని దెలుపునవి.

ఒకమారు సీతారామశాస్త్రిగారింటికి తిరుపతి వేంకటకవులు వచ్చినారు. అప్పుడక్కడ కాశీ కృష్ణాచార్యులుగారు కూడ నుండిరట. కొంతసేపు పిష్టాగోష్ఠియైన తర్వాత తిరుపతి వేంకటకవులలో నొకరిదంక నుండిన శాల్లాయి జారి క్రిందపడినదట. అంత కృష్ణాచార్యులుగారు చమత్కారముగ 'మీ రుమాల' యనిరట. వెంటనే కవిగారు, "ఆ, మాదిగా" యనిరట. వారిద్దరి వాక్చమత్కృతిని ప్రక్కనున్న పండితు లభినందించినారట. ఇది ప్రతిభావంతులైన వారి హాస్యరస చమత్కారము. ఇందు సభంగ శబ్దశ్లేష పాటింపబడినది. ఒక మారొక విద్వత్సభలో నొక ప్రతిభావంతు డధ్యక్షుడుగా నుండ గొందఱు వక్త లుపన్యసించిరి. తర్వాత నొక హరిజనకవి కార్యక్రమము ననుసరించి వేదికపై రావలసియుండెను. అంత నా యధ్యక్షు డతని నాహ్వానించి 'ఇక పంచమస్వరము వినవలయు' నని నుడివెను. అంతట నా హరిజనకవి 'కాకస్వరమును వినుటకు ముందు పంచమస్వరమును వినుడుగాక' యని యుపక్రమించెనట.

హాస్యరసము వక్రోక్తి, వ్యాజనింద, వ్యాజస్తుతి మొదలైన వానిచేగూడ ప్రతిపాదింపవచ్చునని యనేక చాటుపద్యముల నుదాహరించిన సందర్భమున దెలిసికొంటిమి. శబ్దగతమైన హాస్యము ననేక భాషలను మిశ్రము చేసి కల్పింపవచ్చును. కాని యది యంత శ్రేష్ఠమైనది కాదు. అది చౌకబారైన హాస్యమే యగును. ఇది పామరులు, జనసామాన్యము చక్కగ తెలిసికొని, శీఘ్రముగ నాకర్షించి నవ్వించును. విద్యావంతులు దీని విశేషముగ నభినందింపరు. ఉదా—

"ఆదౌ దొమ్మరిమంగి గర్భజననం, దాసీగృహే నందనం,
మాయామంగల పోతిగాడి మరణం, ఏటొడ్డు రామాయణం,
పశ్చాత్ చాకలివాలితోడ జగడం, పపాఘు నిర్వాణం,
కాకచ్ఛేదన కల్మషాపహరణం ఏతద్ధి వ్యర్థభాగోతం".

(భామాకలాపమునుండి)

ఇందు సంస్కృతాంధ్రభాషలు మిశ్రము చేయబడినవి. ఈ క్రింది దానిలో తెలుగు నాంగ్లమును మిశ్రము చేసి గిరీశము మాట్లాడును.

"ఒపినియన్సు (Opinions) అప్పుడప్పుడు ఛేంజి (Cha ge) చేస్తుంటేనే కాని పొలిటిషను (Politician) కానేరడు. నాకు తోచిన క్రొత్త అర్గ్యుమెంటు (arguement) విన్నావా? ఇన్ఫెంటు మారేజి (Infant marriage)లు అయితేనే కాని యంగ్ విడోస్ (Young widows) వుండరు. యంగ్ విడోస్ వుంటేనే కాని విడో మారేజి రిఫారంకి అవకాశం వుండదు గదా! సివిలిజేషన్‌కల్లా గ్రేట్ విడో మారియేజ్ అయినప్పుడు యిన్ఫెంటు మారేజి లేకపోతే, సివిలిజేషన్ పోల్లవుతుంది. మా ముందు అడుగు పెట్టలేము. కనక తప్పకుండా యిన్ఫెంటు మారేజి చెయ్యవలసింది. ఇది నోవా కొత్త డిస్కవరీ. నంబరు టూ. చిన్నపిల్లల్ని ముసలాళ్ళకిచ్చి పెళ్లి చెయ్యడం కూడా మంచిదని నేను వాదిస్తాను." (కన్యాశుల్కమునుండి)

ఇట్లే, ప్రతాపరుద్రీయము, రామదాసు, రసపుత్రవిజయము మొదలైన నాటకములలో తెలుగు తురకము కలుపబడినవి. ఈ క్రిందిది రసపుత్రవిజయమునుండి (వనగుద్దీను మాటాడునది.)

"బలే! ఎన్ని రోజులకి నిఖా సెయ్యడానికి మాకి మంచి దఖాత్ వచ్చిందిరా భాయి. అల్లాకి మెహర్బానిసే అచ్ఛా జమానా నిక్కింది. అదృష్టంసే ఈ యిమీ మాకి నిఖాసే సి మక్కా లో ముసీక్ కట్టిస్తాన్ కిరకీ దగొంబస్తు పులాల్ బాల్ సేస్తాం. అయితే ప్రస్తుతం ఇమ్లీని వుదాయించే బందోబస్తు చేయవాల బహ్ పాం

జహూర్ మె హుంహార్ సే సైకిల్ వాలా. ఆగే కొజా సిద్ధీరాం. ఇధ్రావ్. మవం ఇదర్ రహా మె రొయింక్కి వచ్చినాం నీకే మాలుం?"

ఈ క్రిందిది తెలుగు తమిళము మిళితము చేయబడిన సంభాషణ "వ్యామోహ" మనే నాటకమునుండి (కర్త—వేదం వేంకట్రాయ శాస్త్రి) కూలి ప్రసంగము.

"సామీ, నిండా బరువు. ఎన్నా బరువుడా అప్పా. పాణ బరువాయిపుడు. అంతా నూపండి సామీ. ఎంచి లెక్క పూడండి. తిర్వాతి ఏమయినా పోయింది అని చప్తే నేను జవాబ్దారి లేదండీ... ఆఁ...ఆఁ.........నేను కూలివాడు సామీ కష్టం చేస్తాను సామీ. మీరు దొరలు సామీ. కడుపులో కొట్టగద్దు సామీ. వీపుమీద కొట్టు సామీ. మీరు ఇస్తేదానే మేం తినాల. మీరు ఆంధ్రవాళ్ళు సామీ నిండా దారాళం, నిండా దారాళం......సామీ, రండ, రండ పోతాము. (రండి యనుటకు)

కుటుంబరావు: ఎగ్రడా రండ. నీ అబ్బ రండ, నీ తాత రండ. నీవు నిదవముండ. రండ అంటావు రోగ.

కూలి: లేదు సామీ, లేదు సామీ, బుద్ధి బుద్ధి. అయ్యయ్యో, అట్లా కోపం చేస్తావే. నేను నిండా మర్యాదగా చెప్తే నువ్వు కోపం చేస్తావే. రండ అంటే తప్పాసామి. అయ్యో కడవులే. ఇదు ఎన్నాడా ఇదు. నల్లతుకు కాలమిల్లేడా కడవులె కాం మిల్లే.

జానకిరామయ్య: అంతేలే, ఇక్కడ రండలకే మర్యాద.

కూలి: అవును సామీ. వాళ్ళకి ఒక రోడ్డుకూడా వుండాది. రండాల రోడ్ అంటారు సామీ. రండి పంతులుగారూ. టాక్సీ వస్తాది.

సూర్యారావు: మళ్ళీ పందు ంటావేం? మేం పందులమైతే నువ్వేమాతావ?

కూలి: అయ్యో! మురుగా! ఏంపనిచే యారు యూంజిలే మలిచ్చుండా శివా. నాకు ఇదంతా తెలీను భగవంతుడా. (పదమధ్యమున తమిళులు పరుషాక్షరమును పలుకరు.)

ఇది కడుపు చెక్కలయేటట్లు నవ్వించే హాస్యమే. సందేహము లేదు. కాని ఇది యుత్కృష్టమైనట్టియు సున్నితమైనట్టియు హాస్యము కాదు. ఇందు చమత్కారముగాని, ప్రజ్ఞ గాని లేదు. పడ్డవిన హాస్యములలో కడజాతికిఁ జెందినది. ఈ నాటకమంగే యంతర్వాహినిగా నున్న ప్రధానవిషయము నాయికయైన సుశీలయే పారిజాతమను పేరుతోనుండి, నాయకుడగు కుటుంబరావున కామె తన స్వంతభార్యయే యను జ్ఞానము లేకపోవుట యను విషయ ముత్తమ హాస్యముగా నొప్పినది. ఇది చమత్కారయుక్తము, నుత్తమోత్తమ హాస్యమును. దీనివలన మందహాసము చిరకాల మనుభవింతుము. కాని పై శబ్దగత హాస్యము తాత్కాలికము మాత్రమై చౌకరకమైనది.

అనౌచిత్యమువలనఁగూడ హాస్యము పుట్టునని వెనుక గ్రహించితిమి. అదికూడ రెండవ రకమునకుఁ జెందినదే కాని యుత్తమ శ్రేణికిఁ జెందినది మాత్రము కాదు. ఏలన నది పిచ్చివాని యున్మత్త ప్రలాపములవలె నుండును. ఉదా: మృచ్ఛకటికము నుండి.

శకారుఁడు : వసంతసేనా! పల్లవ పరభృతికలే కాగా. వసంతమాస మంతముఁ దలఁచికొని యేడ్చుచు పరియు, పేఁడయును చుండ నిన్నుఁ గాపాడువా డెవ్వండు?

విను దుర్యోధనునివలె విభుఁడు నీకు,
కొప్పు దొంకొంను, జమదగ్ని కొడుకు భీమ
సేనుఁ జేరెంచి యాపునే? చాన కుంతి
కాత్మజుండగు దశకంఠుఁ డాపఁగలఁడో!

* * *

శకారుఁడు: బావా, బావా. నేను వసంతసేనను వెదకెదను. (చీకటిలో)

విటుడు: వెదకి కనుఁగొనుటకు గుర్తులేమైన తెలియునా నీవు?—

శకా: బావా, ఏమి గుర్తులవి?

విటుడు: పూవుదండల పరిమళమును, నగల చప్పుడును.

శకా: మాల్యగంధము వినఁబడుచున్నది. కాని ముక్కులలోఁ జీఁకటి క్రమ్ముటవలన నగలచప్పుడు మాత్రము స్పష్టముగాఁ గనఁబడుట లేదు.

ఇటువంటి యనౌచిత్యపు మాటలు, నసంబద్ధ వాక్యములు వినినప్పుడు గలుగు హాస్యము పిచ్చివాని మాటలు విన్నప్పుడు వచ్చు నవ్వువంటి విశేషము గాదు. కాన నిట్టి హాస్యము శ్రేష్ఠమైనది కాదంటిని. కోతిచేష్టలు చూచినప్పుడు గూడ నిట్టి హాస్యవినోదములే కల్గును.

మరియొక విధమయిన హాస్యము లోకమున సక్రమముగా నుండ వలసిన చోట వక్రముగా నుండినచో వికృతిగల్గి హాస్యము గల్గును. సామాన్యముగ నొకటే కుటుంబమున నేకమతస్థులుండుట సహజము, సక్రమమును. అట్లుగాక భిన్నమతస్థులుండుట యక్రమమై యాచార వ్యవహారములందు భిన్నమై మత సాంకర్యమునకుఁ గలహములకుఁ గారణమగును. దీని నిట్లు చమత్కరించినాఁడు వేణుగోపాల శతక కర్త.

"తండ్రి మధ్వాచారి తనయుఁ డారాధ్యుండు,
తల్లి రామానుజ మతస్థురాలు,
తనది కూచిరుతము, తమ్ముఁడు బ్రాహ్మండు,
సర్వేశ్వర మతము పట్టకునిది
ఆలు కోమటిజాతి, యక్క జంగమురాలు,
మరదలు కోడలు మాలవాడి
కలియుగంబున వర్ణ సంకరులు ప్రబలి,
యుత్తమ కులంబు లోకమూల కొత్తిగిల్లె
మదన భువిపాల మునిజన హృదయలోల,
వేణుగోపాల భక్తసంత్రాణ శీల.

ఇట్టి వికృతిని విని నవ్వఁ బోము. దీనిని చూచియే కాఁబోలు దీనికి పారడీ గా—

"తండ్రి కమ్యూనిస్టు, తనయుఁడు కాంగ్రెసు,
తల్లి ప్రజాపార్టీ, తాను సోషలిస్టు......"

అని కూర్పఁబడినది. ఇట్టి వికృతియందుఁగూడ చక్కని హాస్య మున్నదని యంగీకరింపక తప్పదు. ఇట్టి యనుకరణమే (Parody) చంద్రశేఖర శతకమునందు గలదు. ఈ క్రింది పద్యమున వికృతమైన పామరభావమును, మూర్ఖభావము గూడ ననుకరింపబడినవి.

సంగీతకాండ పాడకిక సాలిచు, నీవది పాడినంగుకున్
ఇంగితమెంచి నేను మరి యున్నదునుకున్ సతిపోయి వింటివా,

అంతవట్టి తలాపిపటి అన్నాకు గంబుర కాడ పెట్టిపో
బంగుడు బాపవాడ యని పక్కను మూర్చుడు చంద్రశేఖరా.

ఈ శతకమంతయు నిట్లే వ్రాయబడినది. ఆ పామర భాషాధ్యుని రసికతను నవ్వుపుట్టకపోదు, దానికింగినట్లే యతనిభావమున్నది.

మరియొకవిధమైన హాస్యరసప్రతిపాదన ప్రక్రియ గుణమును గూడ దోషముగా వ్యాఖ్యానించి పరిహాసము చేయుట. ఈ క్రింది పద్యమున భీముడు శ్రీకృష్ణుని వేళాకోళము చేయును.

మొంపెల నత్యంత కొమ్ముకు సవాలకు
 గొల్ల యిల్లాండ్ర గుబ్బ పాలిండ్లు పాకె,
యతిసిద రతికిలిగుటకు పాతిన
 కమతమూకర విగ్రహములు పాకె,
బహ్వాసిగుటకు బ్రహ్మాండకోట్లను
 బూంపలేని నీ బొజ్జపాకె
స్త్రీలోలుండగుటకు దైనికాత్మ్యము గలుగ
 ధరకు దెచ్చిన పారిజాతపుపాకె,
జనపముతో నహి నగుటకు జధిపాకె,
వామనుండగుటకు బలీశ్వరుడుపాకె,
మందయతి పాటబడి మొఱపెంచెదగాక,
వరదుడ శేషకృష్ణ నీ సదుటలు కృష్ణ.

ఒకప్పుడు శబ్దమును ప్రయోగించి హాస్యము చేయగా దానినే తిరిగ ప్రయోగించి ప్రతిహాస్యము చేయుట ఇంకొక పద్ధతి. ఒకప్పుడొక పండితయుపాధ్యాయుడు విద్యార్థుల 'ఎక్సర్ సైజ్' పుస్తకములను దిద్దుటకు బడినుండి ఇంటికి దినకొనిపోవుచుండగా నొకకొంటెవిద్యార్థి వారితో "ఒక గాడిదబరువును మోసికొనిపోవుచున్నా"రని ఎగతాళి చేసినాడట. అంత కుశలుడైన యా యుపాధ్యాయుడా విద్యార్థితో "ఒక గాడిదబరువుకాదురా, నలభై గాడిదల బరువురా" యని జవాబిచ్చినాడట. విద్యార్థుల తరగతిలో 40 మందుండుట వాస్తవ. ఇక్కడ 'గాడిద' శబ్దమే తిరిగి వాడబడినది. మరియొకమారొక సంస్కృత పండితుడు బడిలోన శకుంతల నాటకమును పాఠము చెప్పుచుండగా నొక కొంటె విద్యార్థి ప్రక్కవాని శాకుంతల నాటక పుస్తకమును తీసికొనగా వాడు "నా శకుంతల తీసుకొన్నా"డని చమత్కరించి యా పండితునితో పిర్యాదు చేసినాడు. అంత విచారింపగా నా పండితుడు తో నా మొదటివిద్యార్థి తన శకుంతలను విన్న వారిడింటికి తీసికొనిపోయినాడనియు, నడుగగా రేపిస్తానని చెప్పి యియ్యలేదని చెప్పినాడట. అంత నా పండితుడు రెండవవానితో "నాతని శకుంతల వానికి రేపే యిచ్చివేయుమని, రేపు చేయవద్దని" చెప్పినాడట. ఇది చమత్కారము. ఇక్కడ శాకుంతలమునకు బదులు శకుంతల పదమును సామాన్య స్త్రీవాచకార్థమున వాడబడి చమత్కారముగ, నా పదమునే తిరిగి యుపయోగించి పరిహాసము చేయబడినది. అట్లే 'రేపు' శబ్దముకూడ నాంధ్రాంగ్ల శబ్దభేదముగా వాడబడి చమత్కారము చేయబడినది. హాస్యము హాస్యముకొఱకుగాక యుపయోగింపబడినప్పుడు కలుగకుండ సహజముగా నున్నట్లు, యథార్థముగా వాడినప్పుడే యెక్కువ రక్తికట్టి కొల్పును.

కేమనయు, త్యాగరాజులవారు నింకొక క్రొత్తరకముగా హాస్యమును పుట్టించుచుందురు. కొన్ని పోలికలను జూపి యొకమారును, భేదమును జూపి కొన్నిమార్లును హాస్యమును గల్గింతురు. ఈ క్రింది పద్యములో పోలిక చూపబడినది:

"గొడ్డుటావును పిదుక కుండగొంపోయిన, పండ్లూడదన్ను పాలనీదు, లోభివాని నడుగ లాభంబు లేదయా, విశ్వ—"

ఇందు లోభివాడు గొడ్డుటావుతో బోల్పబడి చమత్కరింపబడినాడు. అట్టిదే మరియొక పద్యము నేమనది:

"మేక మెడకు బట్టి మెసదన్ను పిడుకగా, పాక లేకయును పాకగాక, లోభివానినడుగ లాభంబు గల్గునా, విశ్వ..."

'అజాగళ స్తనము' సామెతయే కలదు. ఇట్టివానిని విని చిరునవ్వు నొందకయుండలేము. ఇక భేదమును వివరించి హాస్యమును గల్గించు రీతి యిది:

"తలితండ్రివారు నా పబంధువులైరి, తల్లి వంకవారు తగినవారు తండ్రివంకవారు దాయాదిపగవారు, విశ్వ..."

ఇట్లే త్యాగయ్యగారుగూడ గొంత హాస్యప్రియత్వమును జూపుదురు:

ఆభోగిరాగము — ఆదితాళము

ప॥ మనసు నిల్ప శక్తిలేకపోతే —
 మధుర ఘంట విరులపూజ యేమి చేయును॥ మ॥
అ॥ ఘనదుర్మార్గుడై తా మునిగితే —
 కావేరి మందాకిని యెటు బ్రోచును॥
చ॥ సోమిదమ్మ సొగసుగాండ్ర నకోరితే —
 సోమయాజి స్వర్గార్హుడౌనో,
కామక్రోధుడు తపం బొనర్చితే —
 కాచి రక్షించునో త్యాగరాజనుత॥

అని త్యాగరాజులవారు పాడిరి. సోమిదమ్మను గూర్చి చెప్పినది హాస్యము పుట్టుచున్నది. అట్లే మరియొక కీర్తనలోగూడ నిట్లు దెలిపినారు:

ఉదయరవిచంద్రికరాగము—ఆదితాళము

ప॥ ఎంత నేర్చిన ఎంత జూచిన —
 ఎంతవారలైన కాంతదాసులే॥ ఎంత॥

పదములో శ్లేషప్రయోగము నుపయోగించి చమత్కారముగ హాస్యమును ప్రతిపాదించుట యొక పద్ధతి. చూడుడు. క్రింది తిరుపతి వెంకటకవుల రచన, గీతమునుండి:

కోడు పరాపరోక్తుల గతింగి విచారణ సేయజాలని యా
కోకును కోడె. తన్ను నుపాంచిన శ్రీ ఫలమిచ్చుచుండు, నే
రేడును కోడె. యయ్యది ధరింపగ ద్విజప్రకరమ్ము నెల్ల, బూ
రెడును కోడె, యయ్యది చరించెడు సత్పథమందు గాంచగన్.

ఒకప్పుడు హాస్యముగాని హాస్యముగూడ పుట్టుచుండును. ఇది సామాన్యముగా మాండలిక భాషాభేదమువలన గల్గును. కొన్ని ప్రాంతములలో భోజనము పెట్టు పూటకూళ్ళ ఇల్లక్కడ యా యనగినప్పుడు జవాబుగా "అటపో, గుడ్డుమ్మకొని వేస్తారు" అందురు. ఇం యుత్తరాదియాంధ్రులకు "ఆ పెట్టికొనవా"ని యర్థమును కొన్ని ప్రాంతములవారికి దుడ్డు అనగా డబ్బు అని యర్థము. పెట్టుదురనుటకు

గోపాలని మోటుగా సంబోధన. దీనిలో హాస్యము లేదు. కాని మాండలిక భేదముచే వర్ణాంతరము విపరీతార్థము స్ఫురించుటవలన హాస్యకారణ మగును. ఇట్లే యొకమారొక లావాటి స్త్రీ యొక్క గొంతెబరువైన సామానుతో నాడవాళ్ళ రైలుపెట్టెకొరకు వెదకుచు త్వరగా బోవు చుండగా, రైలుపోర్టరొకఁడా మెనుజూచి, "అవతల అమ్మా, అక్కడ ఆడవాళ్ళు లావుగావున్నా"రన్నాడు అంగులకామె చిన్న పుచ్చుకొని స్థలము లేకపోయినను దగ్గరున్న మొగవాళ్ళ పెట్టెలోనే యెక్కినది. ఇట 'లావు' పదమునకు 'చాలామంది'అని వాని యర్థము. కాని యామె తన్ను పరిహాసము చేసినట్లు భావించినది. ఇదీ భేదము.

ఒకచో సందర్భమున, వొకచో విషయమును వివిధ సంస్కార భేదములు గలవారు వివిధ రూపములుగ హాస్యమును వ్యక్తీకరింతురు. ఉదాహరణమునకు వైవాహికమైన విందు భోజనములలో భోక్తలు వడ్డించువారితో హాస్యము చేయుట పరిపాటియైపోయినది. ఈ విషయము నైషధమున నిట్లు వర్ణింపఁబడినది.

ఓమె యేమె యిదేమె మేలేమె యేమె -
మేఘుడ వ్వంబు దీనంచు మేలమాడె,
మేమె మేమేలు తెలియుడాయె మేలమేలు,
మేక మేకని పథవారు మిగులనగిరి.
పద్మరా మాణికంబుల పళ్ళెరముల,
బల్పొందని కూర లేర్పరగఁజూచి
పెట్టని పెండ్లి పెద్దలు పెసలు పెట్టఁ,
బెట్టు బటువు వంగపలకను బుటెదనవు.

ఇట్టి విందుభోజనము నే తిరుపతి వేంకటకవులు తమ శ్రీనివాస కల్యాణములో నిట్లు వర్ణించినారు.

గోయి రాల్పరగమి కి తాతసామి యం
దరచి యొక్కనిఁ జేతఁ జరచె నొకఁడు.
పప్పు దెమ్మన దేశ పరవత్తి రిమితో
గమని యొక్కనిఁ బట్టగడఁగ నొకఁడు.
ఓత్తిరాహులు వీరలని యెఱుంగవె యంచుఁ
దలఁచి నొక్కని చేతఁ దిగిచె నొకఁడు.
ఓత్తరాహుల కన్న విధముండవె యంచు
మించి యొక్కని విరసించె నొకఁడు.
తెమ్ము తెమ్మ ని కుయివెట్టి తెచ్చినంత,
వలగు చామ్మని నొకని నవ్వులకు నొకఁడు.
నృపులతోఁ జెప్ప నేఁడు నీ పక్క మాని
పించెద నటంచు నొకని బెదరించె నొకఁడు.

దొన్నెలలోఁ గల పప్పు నొక,
చిన్నమ్మను మిగులకుండఁ జెంబున నేనే
గిన్నెలకొల్పుచు లేదని,
దొన్నెలు బోర్లించె నొకఁడు దుండగ మెసఁగన్.

ఈ పెండ్లి విందుభోజనము నే స్త్రీల పాటలలోఁ గొంచెము చమత్కారముగ వర్ణింపఁబడినది.

పల్లవి — విందు చేసినారు విగ్యాలవారింట
విందుమాట చెప్పితే — వింతగా దోచును ॥ విందు॥

1. చ. పప్పు ఉడకలేదు.
2. చ. అరటికాయ కూర.
3. చ. నిమ్మపులుపు వచ్చి నెయ్యి వడ్డించింది.
4. చ. అప్పడాలు వడియాలు — అసలె కనపడలేదూ.
5. చ. గారెలడిగితే — పొట్లాట చేస్తారు ॥

ఈ విధముగ నేటికపు మనుష్యులారకముగ హాస్యమును వెలుగరించి యానందించుదురు. కాని గుర్తించి చూస్తే ఎంత యసహ్య కరముగా నుండునో, యసభ్యహాస్యము నెంత వికటము పుట్టించును. అయితే సమానమైన యంతస్తులో నివారికది బాగుగనే యుండును. స్త్రీల హాస్యములోఁ గూడ నగరములో సంస్కార వర్గములు కొంచెము నాగరకతతోఁ గూడినది యీ క్రింద రీతినుండును.

వదినె కాభారమంతున విడుదురటాకు,
కలికి కోడల యొబ్బంగిఁగలిగెఁ జెప్పుమ,
పలికి పలికించికొను లేమి ప్రాధికంబో,
అత్త నీ పిపు వెలిమిడి యంటె వేమె!

ఈ విషయమె గ్రామ్యముగా వ్యక్తీకరింపఁబడినపుడిట్లుండును :

"కోడలా, కోడలా, కొడుకు పెళ్ళామా —
కొడుకు మారిలో లేడు కోక యెక్కడిదె?
అత్తయా, అత్తయా ఓ అత్తగారా —
మామ ఊళ్ళో లేడు మట్టె లెక్కడివే?

వీధినాటకాలు సామాన్యముగా గ్రామాలలో నాడునపుడు పరమ పామరులైన స్త్రీ పురుషులు ముందు కూర్చుందురు. వారిని నవ్వించుటకు హాస్యగాడు మతి హాస్యమును వాడక తప్పదు. వారికి సున్నితమైన హాస్యములోనుండు చమత్కార మర్థము గాదు... వారు దానిని మెచ్చుకొనలేరు. నాగరికుడను విద్యావంతుఁడు గ్రామ్య హాస్యము నెట్లు మెచ్చుకొనడో యట్లే పామరుడుగూడ చమత్కార మును మెచ్చుకొనలేడు. కాన వారికిఁ దగిన హాస్యము యక్షగానము లందును, వీధినాటకములందును చోటు చేసుకొనినది. వీధినాటకము లలో హాస్యగాఁడు ప్రవేశించి పై యుత్తరీయమును పమిటగా వేసుకొని, స్త్రీత్వ మభినయించుచు నిట్లు పాడును :

బిందుకే నాకెవరు — ముంద్రోలి గండడు ॥
బిందుకే నాకే మొగుడు ॥
నొక్కొక్క యే కొడిక నొకగుడ్డ నేయిస్తే —
తలఁ గడా లేదని తన్నుకుంటాడే ॥ బిందుకే ॥
వారి వీరి పుణ్యాన నబ్బాయి పుట్టేను —
తండ్రి పేరూ పెట్టమని తన్నుకుంటాడే ॥ బిందుకే ॥

ఇట్టి హాస్యమే పామరులకు నచ్చి వారు మెచ్చుకొందురు.

నిత్య వ్యవహారములోఁ దలఁచని తలంపు గాఁగూడ నొకప్పుడు హాస్యము ప్రత్యక్షమగును. ఒకగురువున కిద్దరు శిష్యులట. అందులో నొకడు నిత్యమును గురువుగారి కుడికాలును పిసుకుచు నుపచారము చేయువాడు. అట్లే రెండవవాఁడెడమకాలును పిసుకుచుండెడివాడు నియమముగా. ఇది శిష్యులిద్దరు చేసికొనిన నియమము. గురువుగారికి తెలియదు. ఒకనాడు గురువుగారి కుడికాలు పిసుకు శిష్యుఁడుఁ రాలేదు. ఆనాఁడే యెడమకాలు నొప్పిపెట్టినది. ఎడమ కాలిని పిసుకు శిష్యుడా కాలిని పిసికి వెళ్ళిపోయిండగా వానిని

కుడికాలుకూడ పిసుకమని చెప్పినాడు. అంత వాడు "వాడికాలునే పట్టుకోనండి" అన్నాడు. అందుల కతడిది వాని కాలు, కాదు. తన కాలురా యని యెంత చెప్పినను మొరాయించి "వాడికాలు పట్టుకో మంటారేమి బండీ" అన్నాడు. ఇది గురువుగారికి చిరునవ్వు తెప్పించినది.

ఒకమారొక కోర్టులో సాక్షి దేవునియెదుట ప్రమాణము చేసి యంతా నిజము చెప్పుతానని చెప్పి సాక్ష్యము ప్రారంభించి తన వయస్సు 34 సం॥లని తెలిపినాడు. అంత నెదుటిపక్షపు ప్లీడరు క్రాసుపరీక్ష చేయుచు రెండు సం॥ల క్రితము నీ వయస్సు 34 సం. లే యని ఇలాగే కోర్టులో నీవు చెప్పినావా కాదా యని యడుగ, వతడు "అప్పుడొకమాట నిప్పుడొకమాట చెప్పుతానా అండి" అన్నాడు. అంత సందఱు నక్కిన నవ్వినారతని సత్యసంధత్వమునకు. కావున హాస్యమనునది యే రూపములోనైనా, యెక్కడనైనా, యెవరి యందైనను, ప్రయత్నపూర్వకమైనది యంత సహజముగా నుండదు. కొందరేవో కొన్ని హాస్యరసవచనములను పట్టుకొని వానినే వివిధ సందర్భములలో ననేకసార్లు దొర్లింతురు. అవి మొదట విను నప్పుడు మనోహరముగానుండును. కాని రెండుమూడు సార్లు వేవిను నప్పుడవి మొదటలేత వినోదముగా నుండునో, తర్వాత నవి యంత వికారముగా తోచును. కాన హాస్యమునకు నవ్యత సందర్భశుద్ధియు లేనిదే శోభించదు, మఱియు హాస్యరసము నప్పుడప్పుడు సంజాకొన దగినదే కాని, యాద్యంతము భుజింపదగినది కాదు.

వచనరచన - హాస్యము

19 వ శతాబ్దము చివరిభాగమున కందుకూరి వీరేశలింగముగారి కాలమునుండి యాంధ్ర వాఙ్మయమున నొక నూతనయుగ మారంభమైనది. ఆంగ్లభాషాపరిచయ ప్రభావ మాంధ్రభావముపై బూర్తిగ నెలకొని నూత్న సారస్వతాభిరుచులను నెలకొల్పినది. సారస్వతవికాసమునకు పద్యముకంటె వచనమే ఎక్కువ ప్రయోజనకారిగ దోచినది. ఆ వచనము కూడ దీర్ఘసమాసభూయిష్ఠమై, యలంకార రచనగల దీర్ఘవాక్యములతోగాక, సరళమైన శైలితో నేటతెలుగుమాటలతో సులభగ్రాహ్యమైన వచన రచన పరిగ్రహింపబడి యామోదింపబడినది. ఇట్టి వచనరచనా విధానము సమస్తమైన శాస్త్ర విషయ చర్చలకు, సారస్వత మీమాంసలకు, సాహిత్యశాఖలకు నవసరమని గుర్తింపబడినది. దానికి దారితీసి చూపినవారు వీరేశలింగముగారే. వచన రచనతోబాటు సారస్వత రంగమున నూతనశాఖలు మొలకలెత్తినవి. అట్టివానిలో నవల రచన, నాటకములు ముఖ్యమైనవి. నవలలాంధ్రసారస్వతమునకు క్రొంగ్రొత్తలు. ఇవి యాంగ్లభాషా ప్రభావ విలసితములు. ఆంగ్లదేశమున 18 వ శతాబ్దమున వెలసిన నూతన సారస్వతశాఖ లీకాలమున నాంధ్రదేశమున మొలకలెత్తినవి. ఆంగ్లమున Oliver Goldsmith రచించిన Vicar of Wakefield అను నవల ననుసరించి వీరేశలింగముగారు రామచంద్రవిజయమును నవలను సరళశైలిలో రచించిరి. Jonathan Swift రచించిన Gullivers Travel అను పరిహాసపూర్వకమైన (Satire) గ్రంథము ననుసరించి "సత్యరాజా దేశయాత్ర"లను గ్రంథమును సంఘసంస్కార ప్రయోజనమునకై వ్రాసిరి. ఇందు [illegible] చారములు పరిహసింపబడినవి. ప్రహసనములు నాటకములు కూడ నీప్రయోజనమునకే వీరేశలింగముగారుపయోగించుకొనిరి. ఇందుచే నిందలిహాస్యము గొందఱి మనస్సులను నొప్పికల్గించి కట్టుహాస్యముగ పరిణమించినది.

వీరి సమకాలికులు చిలకమర్తి లక్ష్మీనరసింహంగారుకూడ సంఘసంస్కారప్రియులేయైనను, నా ప్రయోజనమునకై యంత కంకణముగట్టుకొనక, సారస్వతవినోదమునకు నవలరచనను కొనసాగించి యాంధ్రసంఘమునగల లోటుపాటులను ప్రదర్శించి "గణపతి"యను చక్కని నవలను రచించిరి. గణపతి పరిహాసపాత్రమైన యొకపాత్ర. సోమరి, పోకిరి, మొద్దబ్బాయి వంటివాడు. వీని పాత్ర యిందుకొని యనేకవిధములైన హాస్యరసప్రతిపాదకములైన సన్నివేశములు, సంఘటనలు, సమకూర్చి, కథలో ననేకమైన వంపులు, సొంపులును కల్పించి, సంఘములోగల యవకతవకలును, లోపములను నిందు చిత్రింపబడినవి. ఇందు చక్కని హాస్యము జీవము పోసికొనినది. లక్ష్మీనరసింహంగారి ఇతర రచనలలోకూడ హాస్యము సుమారుగా బాగుగనే యున్నదని చెప్పవచ్చును. కాని హాస్యమున వీరు సిద్ధహస్తులని చాటినది "గణపతి"యే.

వీరితర్వాత పరిగణింపదగిన హాస్యరచయిత పానుగంటి లక్ష్మీనరసింహముగారు. ఆంగ్ల సాహిత్యములోని స్పెక్టేటరు (Spectator) వ్యాసముల ననుసరించి తెలుగున "సాక్షి" యను పేరుతో వ్యాసరూపమున హాస్యరసమును ప్రతిపాదించిరి యన. సంఘమునగల యవినీతి, యహంభావము, మోసము, డాంభికము మొదలైన యనేక దుర్గుణములను దురాచార దురభ్యాసములను నిర్దాక్షిణ్యముతో, నిర్మొగమాటముగా విమర్శించి, వెక్కిరించి, వేళాకోళము చేసి; పరిహాసముపాలు చేసిరి వీరు. వీరి వ్యాసములందలి హాస్యము కటువుగా గొన్నిచోట్ల మోటుగాకూడ నున్నది. సామాన్యముగా నాకాలమున ప్రబలియున్న సాంఘిక లోపములన్నింటిని వీరు విమర్శించి యాక్షేపించినారు. వ్యక్తిగత దూషణనెక్కడను చేయలేదు. కాన వీరి వ్యాసములు గౌరవింపబడినవి. కాని వీరివ్యాసముల కాంగ్లభాషలోని స్పెక్టేటరునకు వచ్చిన సాహిత్యగౌరవమున్మాత్రము పొందింపలేదు. కారణమేమన నాంగ్లమున ఎడిసన్, స్టీలు (Addison, Steele)ల శైలి మృదుమధురమై బహుసరసముగా నడచినది. సాక్షి వ్యాసముల శైలి మితిమీరి, వారి హాస్యమువలెనే కటువుగా తయారైనది. వీనిలో లాలిత్యము, మాధుర్యము తక్కువ. అందుచే వీనికి సాహిత్యగౌరవము రాదగినంతగా రాలేదు. పానుగంటివారి సాంఘిక నాటకాలు సుప్రసిద్ధములు. వానిలోకూడ హాస్యరసము తగినచోట్ల జొప్పించిరి. కాని వీరి సాంఘిక నాటకాలగు కంఠాభరణము, సరస్వతి, వృద్ధవివాహము మొదలైన నాటకాలలో చమత్కారము; సంఘమునందలి ఛాందసాచారములు, దుర్నీతి మొదలైన వానిని నవ్వులపాలు చేసి వారు హాస్యరసమును కడు సామర్థ్యముతో పోషించిరి. హాస్యరసమును పరిపాలించుటలో వీరు కడుదక్షులు. ఆరసమునకు దగిన పాత్రపోషణమును, సన్నివేశ నిర్ణయమును, పాత్రోచిత వాక్చమత్కారమును నిర్వహించుటలో వీరికి సాటి యాంధ్రలో లేరని చెప్పవచ్చును.

"వదరుబోతు" వ్యాససంపుటియు సాక్షి వంటిదియే. దీనిలో శ్రీ పప్పూరి రామాచార్యులు మున్నగు ముగ్గురి రచనలు గలవు. వీనిలో సున్నితమగు హాస్యము విద్యావంతులను రంజింపజేయును. దీనికి 'టాట్లరు' (Tattler) వ్యాసములు ఒరవడియైయుండును.

సాంఘిక దురాచారములను పరిహసించుచు నాటకములను వ్రాసినవారిలో గురజాడ అప్పారావుగారు సుప్రసిద్ధులు. వీరి కన్యాశుల్కము తెలుగని సాహిత్యప్రియుఁ డుండఁడు. ఇది మొదట సంఘసంస్కారదృష్టితో వ్రాయబడినను దీనికి సాహిత్యగౌరవ మెక్కువ సంప్రాప్తించినది. ఇందులో నైసర్గిక్యము తక్కువై, యేకాంకమున కొయంక మొక చిన్న నాటికగా నొప్పునది. ప్రారంభమున చిన్నదిగ వ్రాయఁబడినను నీ నాటకము క్రమక్రమముగా ప్రపంచింపబడి పెద్దది చేయబడినది. అందుచే దీని కౌదార్యము పట్టినది. ఇందు హాస్యము పాత్రపోషణమునను, సన్నివేశములందును, భాషయందును, సంఘటనలందును చక్కగ నిర్వహింపఁబడుటచే నిది నాటకశిల్పమునకు వన్నె పెట్టినది. గుర్తింతిని రూపుమాపవలెనని చేయు ప్రయత్నమునఁ గొన్ని యుపద్రవములు గూడ తటస్థిల్లును. అట్టివానిలో గిరీశం పాత్ర యొకటి. వీరి పాత్రపోషణము విశిష్ట లక్షణములతో నొప్పి పాత్రలను సజీవముగ చేసినది. మరియు వీరి భాష పాత్రోచితముగ నుండుట హాస్యరసమునకు ప్రాణముపోసినది. గిరీశము, మధురవాణి, లుబ్ధావధానులు, బుచ్చమ్మయు మరవరాని వ్యక్తులు. కాని గిరీశమునకు మాత్రము సంఘములో స్థానము లేదు. వీఁడు దుర్బుద్ధిపూర్ణుఁడు గానఁగిన వాఁడు. వీఁడొక నీతి నియమము లేని పోకిరి. వీని మాట్లాడుభాష యెంత సాంకర్యముగ నున్నదో వీడి భావాలు గూడ నంతే. వీడు వాడిన యాంగ్లాంధ్ర మిశ్రభాష తాత్కాలికముగ నవ్వు పుట్టించిన నుత్తమమైన హాస్యరసము దీనివలన జనింపలేదు. అప్పారావుగారి యీ మిశ్రభాషాప్రయోగమే తర్వాతి నాటకకర్తలకు గొందఱికి మార్గదర్శకమై చౌకబారు హాస్యమును గల్పించి, శీఘ్రముగ మెప్పును పొందుటకు దోహదమైనది.

అప్పారావుగారితో పోటీకి నిల్వదగిన నాటకకర్త వేదం వేంకటరాయశాస్త్రిగారు; సర్వవిధముల గూడ. వీరి ప్రతాపరుద్రీయ నాటకమును మరియొక యమూల్యాంశము కొఱకు హాస్యాంశసృష్టికి. రావుగారు సంఘసంస్కారప్రియులైతే, శాస్త్రిగారు సనాతనాచారపరాయణులు. రావుగారు వ్యావహారిక భాషాప్రియులైతే, శాస్త్రిగారు గ్రాంథిక భాషాభిమానులు. రావుగారు దేశభాషాకోవిదులైతే, శాస్త్రిగారు సంస్కృతభాషా పండితులు. ఇరువురు నాంగ్లభాషా పరిచయముగలవారే. ఇరువురును నాటకరచయితలే. కాని వీరిలో నొకరుత్తరాదివారైతే మఱియొకరు దక్షిణాదివారు. రావుగారు కేవలము సాంఘిక విషయమునే నాటకీకరించఁగా శాస్త్రిగారు చారిత్రక విషయములకు స్వకపోలకల్పనలు చేసినారు. రావుగారు తమ నాటకమున నాంధ్రాంగ్ల మిశ్రభాషతో హాస్యమును జనింపఁజేయఁగా శాస్త్రిగారు తెలుగు తురకపదములను కలిపిన భాషతో నవ్వును బుట్టించిరి. రావుగారు బాలవిధవను, సంకరమతస్థుని ప్రవేశపెట్టఁగ, శాస్త్రిగారు చాకలవానిని, తురకవాళ్ళను, పిచ్చివానిని ప్రవేశపెట్టినారు. రావుగారు శుద్ధశ్రోత్రియునికి, లుబ్ధునికి ప్రవేశమీయఁగా, శాస్త్రిగారు, ప్రజ్ఞాధురీణుఁడైన మంత్రికి, సార్వభౌముఁడైన రాజునకు, కవిపుంగవునికి ప్రవేశమిచ్చినారు తమ నాటకములందు. రావుగారు కేవలము వచనముతో నాటకమును నిర్వహింపఁగ, శాస్త్రిగారు వచనముతోఁబాటు పద్యములను గూడ రచించిరి. ఇందువలన రెండు నాటకములు నాంధ్రభాషలో తూర్పు పడమరలుగా పోయినను సమాన గౌరవస్థానములను సంపాదించుకొనినవి యాంధ్ర వాఙ్మయమున. దీనికి ముఖ్యకారణము కవుల ప్రతిభయే. తెలుగు తురక పదముల కలగాపులగము భాషతోనే కాక, చాకలివాని వికలిచేష్టలతోను, పిచ్చివాని యసంబద్ధ వాక్యములతోను, పసిడి నసపువారి మోటుమాటలతోను హాస్యరసమును పుట్టించినారు, నాటకమున శాస్త్రిగారు. ఈ హాస్యరసము వలన, కన్యాశుల్కమువలె లాఘవము నొందకుండ ప్రతాపరుద్రమహారాజు, యుగంధర మంత్రి పాత్రలుగల, ప్రసిద్ధ చారిత్రక కథావస్తు స్వీకరణమువలన నాటకము దాని గాంభీర్యమును నిలిపి మహా నాటకలక్షణ సమన్వితముగ శాస్త్రిగారు చేసినారు. ఇందలి హాస్యము కన్యాశుల్కమందలి హాస్యమువలె సంఘమందలి వ్యక్తులను వెక్కిరించుటకు గూర్పఁబడినది కాదు, సాహిత్యశిల్పము కేర్పడినది మాత్రమే. పాత్రోచిత భాషాభాగములతోఁ గూడినది హాస్యము. ఈ హాస్యము నాటక ప్రధానకథయైన గంభీరోదాత్త విషయమునకు చారిత్రక కాంతులమధ్య విశ్రాంతి కల్పించి వినోదమును గూర్చునదై యొప్పినది. అట్లని, నాటక కథాప్రవాహమున కడ్డుగా నిలిచి యౌచిత్యభంగమును గూడఁ జేయదు.

వాక్షితో నాంధ్రదేశములో వ్యాససంపుటములఁ గూడ హాస్యరసము నందఁజేయుట సాగినది. కథానికలు, నాటికలు గూడ బయలుదేరి హాస్యము కురవనలకు సాధనము లైనవి. ఇటువంటి వానిని శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి భమిడిపాటి కామేశ్వరరావు గార్లు బాగుగ ప్రచారములోనికిఁ దెసికొని వచ్చినారు. శ్రీపాదవారిది గృహసంబంధమైనది. భమిడిపాటివారిది సంఘములోని వికృతులను జెందినది. శ్రీపాదవారి హాస్యము కొంత ప్రయత్నపూర్వకముగా గల్పించినదా యనిపించును. భమిడిపాటి వారి హాస్యము బలాత్కారము గానుండక యొక విషయము సహజముగా తయారగును. పాత్రప్రవర్తనలో వైవిధ్యము తక్కువ. హాస్యము కృత్రిమమై తెచ్చిపెట్టుకొన్నట్లుగా సన్నివేశము లుండును.

20 వ శతాబ్ద ప్రారంభమున నాంగ్లభాషాప్రభావము తెలుగువారిపై బాగుగ పనిచేసినది. కళాశాలలోని యాంధ్రయువకులు ఆంగ్లమున Cervantes రచించిన Donquisote, Dickens వ్రాసినOliver Turist, Thackary రచించిన నవలలు మొదలైన వానిని చదివి యానందించి, వానిని బోలిన వాని నాంధ్ర వాతావరణమునకు నాచారవ్యవహారములకు సరిపోవునట్లుగ కూర్పవలెనని సంకల్పించిరి. తెలుగువారి సాంఘిక పరిస్థితియు, నాంగ్ల విద్యాభ్యాస లాభములును, విదేశీయాంగ్ల ప్రయోజనములను బాగుగ గుర్తించి తదనుగుణముగా నొక వినోదమయ పాత్రను సృష్టించి హాస్యరసమయ నవలారచనకు బూనికొనినవారు మొక్కపాటి నరసింహశాస్త్రిగారు. పరిహాసపాత్రుని చేయుట కొక యమాయకుఁడైన ఛాందస బ్రాహ్మణకుటుంబములోని పల్లెటూరి యువకుని గ్రహించి వానిచే సంఘము ప్రయాణమును చేయించబూని మధ్య ననేక హాస్యకలనలు, ప్రమాదములు గల్పించి, యతని యజ్ఞానమునకు, నవివేకమునకు నవ్వఁజేసినారు శాస్త్రిగారు. లోకజ్ఞానము లేని యీ పల్లెటూరివాడు తల్లిదండ్రులతోఁ జెప్పకుండ ప్రయాణమై గొప్ప నగరములనుఁ జేరి యక్కడఁ బడిన తిప్పలు

అవివేకమును సారవంతముగ ప్రతిపాదించుచు ప్రతి సంఘటనలోను హాస్యమును పుట్టించినారు. ఇంకొకవిధముగ చెప్పవలెననగా హాస్యోక్తిము పరియొక బుద్ధిపూర్వకంగ ఉండవలె. ఇతివృత్తమే శ్రోతయే ప్రతీయమానముగ కావలెనది. ప్రతిదానిలోఁ దన యౌచిత్యము, సహజత్వము ప్రత్యక్షమగును. కాని యితఁడు గణపతి యంత మోటుహాస్యముగ కనబడడు. గిరీశమంత తుంటరియు గాడు. ఇందులో మిశ్రభావములవలన గలుగుహాస్యముగాని, చమత్కారోక్తుల వలనఁ గలుగు నవ్వుగాని యుండదు. వివిధ సంఘటనలందు, సన్నివేశములందును హాస్యోక్తిము మాపు నవివేకమువలననే నవ్వు గలుగును. అట్లు నవ్వించు సందర్భములు మాత్రము విశేషముగా నీ నవలలోఁ గూర్చఁబడినవి. ఇదియే దీనిలో విశేషము. మొత్తముమీద సాంఘిక భావలో నిది శ్రేష్ఠమైన రచన యనుటచేతను, రచనయుఁ గూడ్పును త్యాగతితో నిర్వహింపబడుటచేతను జనుల యాదరమును బడసి కర్తకు కీర్తిని సంపాదించిపెట్టినది. ఇందొక వ్యక్తినిగాని సంఘమునుగాని వెక్కిరించిన ట్లుండదు.

ప్రాచీనతరమున కూచిపూడిభాగవతులలో వంపటి వెంకట నారాయణ, యీతరమున నాటకరంగమున స్థానం నరసింహారావు గార్లు స్త్రీపాత్ర నభినయించుటకు స్త్రీల కుచితమైన హావభావముల నంగుళీయకములో పెట్టి సమురులని పేరుగణించిరో, యీ కాలమున మధ్యతరగతి కుటుంబములలో గొంచెము నాగరికత కల స్త్రీల హావభావములు, మాటపొందిక, మృదుమధురవాక్కులతో ధరను మెప్పించు లక్షణము లన్నియు జీర్ణించుకొని, పుణికిపుచ్చుకొని హృదయంగమముగా స్త్రీస్వభావమును కథలలో ప్రతిపాదింపఁగల వారు మునిమాణిక్యం నరసింహారావు గారు. ఆయన గీసినమాటలన్నియు వలవరచుకొనివారు వీరు. వీని మూలముగా కాంతంకథలు వల్ల తెచ్చుకొనినవారు, స్త్రీపురుషు సందరిని వశ్యము చేసికొను హాస్యరచనా చాతుర్యమును సంపాదించినారు వీరు. ఇవి చాలా స్వాభావికములును, లలితములుగూడ నుండును. కాని కాంతం భర్త మాత్రము చియే హాస్యపూయినను తన భార్యను తెలివితేటలలో క్రిందు చేయుటయై యవివేకిగా పరిణమించును. ఇట్టిది రిప్ వాన్ వింకిల్ (Rip Van Winkle) వలె స్త్రీరాజ్యమున కధముడుగ డుగాని, చిన్నదియు సరసముగను, సమ్యగముగను సర్దుకొనిపోవును. సంసారములోఁ గల కష్టసుఖములను పంచుకొనుచు నిరువురు దంపతులు సరదాతో కాలమును గడుపుదురు. దినదినములు కొనసాగుచున్నను దాంపత్య సుఖము, పరస్పరగౌరవములను గలిగిన యనురాగమైన దాంపత్య సౌఖ్యము వీని కథలలోఁ ప్రతిపాదింపబడినవి. కాంతమురొక్క మృదు స్వభావము దగినట్లుగనే భావయుక్తమైనవి. ఈ కథలలోని హృదయాకర్షణత్వమునకుఁ గల కారణము భావములను మించిన చాతుర్యముగల భాషలలోనున్నదో, లేక భావమునుమించిన భాషాలిత్యములో నున్నదో నిర్ణయించుటకూడఁ గష్టమే. భావమునకుఁ దగినయంత రచనయున గాదు. భాషావ్యక్తీకరణవిధానమని నా యుద్దేశము. ఇది కాంతం కథలలోని మాహాత్మ్యము. ఈ కథ చదువు వారి మనస్సున నవ్వులు చిందని యుండలేవు గాని, వృద్ధిపొంద కుండగాని యుండవని నా తలంపు. ఇందలి భావములు, రచన హాస్యముగూడ నవ్యతమమనోహరములై, సహజసుందరములై, యనుభవింపదగినవి. ఇందు విశేషము కథకూడ నుండదు. కొన్ని సన్నివేశములు, సంఘటనలు చిత్రింపఁబడును. సుకుమారసుందరమైన స్త్రీజాతి విధి రచనలో ప్రతిబింబించును. ఈ కథలు హాస్యరసప్రతిపాదకై యలంకారము వంటివి.

కథలు వ్రాసి నవ్వించుటలో పేరుగాంచినవారు చింతా దీక్షితులు, డి. వి. నరసరాజు. కొడవగంటి కుటుంబరావుగార్లు మొదలైనవారు కూడ మరికొందఱు గలరు.

వ్యామోహ నాటకము

కాని సామాన్యముగా హాస్యరచనలోని నాయకుడు అవివేకియో, సోమరిపోతో, మూర్ఖుడో, లేక ఏ యనుచితలక్షణమో గల్గి హాస్యపాత్రుఁడై నవ్వింపగల్గుట జరుగును. కాని యీ వికార లక్షణములు గాని, వికారచేష్టలు గాని, మాటలు గాని లేకుండ హాస్యరసమును పోషించుటకు సాధ్యము గ నటుల నాటకకారులే లక్షణగ్రంథములలో తెలిపినారు. ఇంతవరకు పరిశీలించిన గ్రంథజాలమం దంతట నట్లేయున్నది, ఇందుచే వికారలక్షణములు లేకుండ హాస్యరసమును ప్రతిపాదింప వీలున్నదా, లేదా యనుభావముకూడ నప్పుడప్పుడు గలుగఁగలదు. ఈ సమస్యాపరిష్కారార్థముగ నొక చిన్న నాటక మిటీవల 1952 సం.లో వెలువడినది. కర్త విజయనగరము లో జనించి, ఎం. ఏ. పట్టభద్రుడై, నటుడు, నాటకప్రయోగదర్శకుడు గూడ నగువాడు. కొన విద్యాసంస్కారానుభవముల దు వారి తేరవ యుండకుండు, రసజ్ఞుడు కూడ.

అతి బాల్యమునఁ దలిదండ్రుల ప్రేరణమున నొక పల్లెటూరి సుందరి నిరుపేద కుటుంబములో నున్న బాలికను పెండ్లిచేసికొనిన తర్వాత కళాశాలలలో విద్యనభ్యసించి, నవనాగరికుఁడైయుండెను. పాశ్చాత్య నవ్యనాగరకతాప్రభావములలో పెరిగి కళాశాలలలో తనతోగూడ విద్యనభ్యసించుచున్న విద్యార్థినుల తళుకుబెళుకులు, నాగరక వ్యవహారములు చూచి వ్యామోహితుఁడై, చిన్ననాఁడు పెండ్లిచేసికొనిన పల్లెటూరిపిల్ల మోటుదనియు, నాగరకతాశూన్య యను నెపమున నామెను పరిత్యజింప నిశ్చయింపగా, నాతని వ్యామోహమును దీర్చి, యాతనికి సంతృప్తిచేసి, మరియొక నాగరక యువతియే యను భ్రాంతితో స్వభార్యనే పరిగ్రహించునటుల నాతనిని జేయుట నాటకమందలి యితివృత్తము. ఇందనేక చమత్కారములు కథాకల్పనమందు గలవు. కథానుగుణముగ యౌగంధర మంత్రి తంత్రమువంటి తంత్రము కూడ నిందు గలదు. తనభార్య చెలినతో ధనము, నామె స్త్రీయు నిచ్చెదనని యెంతమంది బంధువులును, స్నేహితులును ప్రతిమాలి చెప్పినను వినక, వారితోఁ గలహించి, దుష్టుఁడనిపించుకొని, యతి నాగరికురాలగు నవస్త్రీ యను భ్రాంతితో స్వభార్యయగు సుశీలను రహస్యముగా బుద్ధిపూర్వకము లేకుండ దీసికొనిపోయి, చెన్నపట్టణమున సంతోషముతో సుఖజీవనమును జేసిన బుద్ధిమంతుఁడు కుటుంబరావే నాటకమునకు నాయకుఁడు. ఈతని బుద్ధిలావణ్యజనితోన్మాదమునకుఁ జికిత్స చేసిన యౌగంధర ప్రజ్ఞాధురంధరాలు, కళాశాలా విద్యార్థినియు, నవ్యనాగరికురాలును, నాయికకు స్నేహితురాలునగు మిస్ సారిజాక్షము. యౌవనవతి యగు భార్య జీవితమును భ్రష్టము చేయఁదలఁచుకొనిన కుటుంబరావును మరల తన భార్యను స్వీకరించు

నటులచేసి కుటుంబరావు కుటుంబమును సద్ధరించి, నిలుకడ చెడుట యను మహోదాత్తి విషయము పవిత్రమైన గూఢాశయముగలది యీ నాటకము. స్వభార్యను స్వీకరింపుమని యెంతమంది నయమునను, భయమునను జెప్పినను వినక, తిరస్కరించి, యువ్వకుందరి యను భ్రాంతితో నామెను వెంటాడి, యామెకొంగు తగిలిన బంగారమని యంగలార్చి యామెకొఱకు దాస్య మొనర్చిన కుటుంబరావును తిలకముగొనిన వారికి చిఱునవ్వు పుట్టకుండ నెట్లుండగలరు. ఈ కథలో నాదినుండి చివరవరకు నిర్హాస్యరస విషయము ప్రధానమై యంతర్వాహినిగా సాగుచుండును. ఇందలి హాస్యము వికృతాకార వాక్చేష్టలవలన జనించినది కాదు. ఆంగ్లేయులు నెలవిచ్చినట్లు చమత్కారములవలన గూడ నా హాస్యము పుట్టలేదు. చిత్ర విచిత్ర సంఘటన లిందంతకు బూర్వమే లేవు నవ్వు దెప్పించుటకు. మిశ్రభాషాప్రయోగమున నొక్కచోట మాత్రము హాస్యము గల్గినను, ప్రధాన హాస్య విషయమున నీ సాధన ముపయోగింపబడ లేదు. ఇక నిందలి హాస్యము చమత్కార కథా కల్పనా చాతుర్యమున ప్రాణము పోసికొనినది.

ప్రతాపరుద్రీయ నాటకమునకును వ్యామోహ నాటకమునకు గొన్ని సాదృశ్యములును, గొన్ని భేదములును గూడ గలవు. ప్రతాపరుద్రీయ నాటకమున రాజ్యభ్రష్టుడగు ప్రతాపరుద్ర మహారాజు నుద్ధరించుట మహోదారాశయము కాగా, వ్యామోహ నాటకమున కుటుంబభ్రష్టము గానున్న సుశీలా కుటుంబరావుల నుద్ధరించుట యను నవి పవిత్రోదారాశయమైనది. ప్రతాపరుద్రీయమున యుగంధర మంత్రి ప్రజ్ఞా విశేషము కొంతకు ఫలము సాధింపబడగా, వ్యామోహమున విద్యావంతురాలగు మిస్ పారిజాతము యొక్క బుద్ధివిశేషమువలన నాయభీష్ట ఫలప్రాప్తి సిద్ధించినది. ప్రతాపరుద్రీయమున నాయకుడగు మంత్రి యుగంధరుడు తన కార్యసాధనకొఱకు చివరకు వేష ధరముగ పిచ్చివాడుగ నటించగా, వ్యామోహమున సాధకురాలగు మిస్ పారిజాతము, తన నామ రూప వేషములను నాయికయగు సుశీలకొసంగియు, తనకు తురక బూబు వేషమును నటించెను. ప్రతాపరుద్రీయమున కార్యసాధన మన్యదేశమగు ఢిల్లీ పట్టణమున జరుగగ, వ్యామోహమున కార్యసాధనము తమిళదేశమగు మద్రాసు పట్టణమున జరుగును. ప్రతాపరుద్రీయమున తెలుగు తురక పదములు మిశ్రితములై హాస్య ముత్పాదింపగ, వ్యామోహమున తెలుగు తమిళపద మిశ్రమము హాస్యమును బుట్టించినది. ప్రతాపరుద్రీయమున చాకలివానికి రాజు వేషము వేయించగ, వ్యామోహమున పాతరస్త్రీకి విద్యావతి వేషము వేయింపబడినది. ఇట్టి సంబంధమున్న యీ నాటకముల కర్తలు మాత్రము సంబంధము లేనివారనుకొనరాదు. తాతామనుమల సంబంధము— పేరును నొకటే. వేదం వెంకటరాయ శాస్త్రిగారు.

ఇందలి కథ ప్రస్తుత కాలమునకు సంబంధించినది. పల్లెటూరిలో పుట్టి విద్యావిహీనయై నాగరకతాశూన్యయగు మేనత్తతో, చిన్నతనమున మేనమామకూతురగు సుశీల యను బాలికను పెండ్లి చేసికొనిన కుటుంబరావను యువకుడు బి. ఏ. ప్యాసయిన తర్వాత నామెను చేరక, చదువుకొనిన తరుణి యొక యువతిని పెండ్లి చేసికొందునని యూహించిన విషయమును దెలిసికొని, బి. ఏ. ప్యాసయిన యామె (నాయిక) స్నేహితురాలగు పారిజాతమను నొక యువతి, యాతని పిచ్చికి దగిన చికిత్స చేయదలచి సుశీలకు తగిన తగిన శిక్షణ చేయించి, నాగరకత నేర్పి ఇంగ్లీషు ముక్కలు నేర్పించి, తన పేరామెకు మార్చి పెట్టి కుటుంబరావుపాలికి క్లబ్బుకు పంపించి, యాతనికి సుశీలయొక్క నూతన విద్యావతియను భ్రాంతి గల్పించి, యామెను ప్రేమింపజేసి, చివరకామెను రహస్యముగా వరించు లేచిపోయి చెన్నపట్టణములో రిజిష్టరీ [illegible]జి చేసుకొని సుఖముగా నుంచుటయే యిందలి కథ. ఈ తంత్రాంగములో పారిజాతమునకు సూర్యారావను కుటుంబరావు మిత్రుడు కూడ సాయపడును. (ఇది 19 రంగములుగల్గిన 80 పుటలుగల 1/8 క్రౌను సైజులో గ్రేటు పైమరు టైపులో ముద్రింపబడిన చిన్న గ్రంథము. కాని యిందలి దృశ్యకావ్యశిల్పమును, హాస్యమును దీని నొక గొప్ప గ్రంథముగా జేసినవి.) ఇందు నాటకాంశములన్నియు సంధి సంధ్యంగములు చక్కగ కుదిరినవి. కథ స్వాభావికతను యెక్కడను కుంటుపడలేదు. ఇందలి సమస్యా పరిష్కారము సహజమైనదైనను నిందలి వాక్యములును, పదములును పూర్వాపర వ్యాఘాతములుగాక చక్కగ యౌచిత్యముతో గూర్పబడి గ్రంథకర్త ప్రతిభానైపుణ్యముల వెల్లడించుచున్నవనుటకు సందేహము లేదు.

ఇందు 13 వ రంగమును, 18 వ దృశ్యమును పరమ ముఖ్యములైనవి. మిగిలినవన్నియు కథానిర్వాహమునకు మాత్రము పనికి వచ్చునవియే. 15, 17 దృశ్యములు రెండును తమిళ తెలుగు భాషా మిశ్రమము వలన గూర్పబడిన హాస్య రంగములు. ఇందలి 13 వ రంగమున గర్భసంధియు 18 వ రంగమున వనసూర్య నిర్వహణ సంధులును నిర్వహింపబడినవి. ఇందు రెండవ రంగమున సుశీల తండ్రి సుబ్బయ్యగారి మిత్రుడగు రామయ్య కుటుంబరావును సుశీలను గ్రహింపుమని ప్రార్థించి విఫలుడగుట ముఖ సంధిగా నిలచినది. ఏడవ రంగమున పారిజాతము సుశీలకు తన వేషమును వేయించి క్లబ్బుకు పంపి కుటుంబరావును మోహింపజేయుట ప్రతిముఖ సంధి యగును. అవమర్శసంధి చివర యగ్నృతాపము, యధార్థ మంతయు బయలుపడుటవలన నాయకుడగు కుటుంబరావు మూలమున ప్రతిపాదింపబడెను.

ఇందులో 18 వ దృశ్యములో నాటక చమత్కార శిల్పమును, నంగుమూలమున గొప్ప హాస్య మంతర్వాహినిగా సాగుచుండి నిర్వహింపబడినవి. పారిజాత సూర్యారావుల ప్రయత్నమూలమున సుశీలా కుటుంబరావులు పార్కులో నొక చెట్టుక్రింద గూర్చొని, పారిజాతమను భ్రాంతితో నామెతో కుటుంబరావు ప్రణయ సంభాషణమును గావించుటయు, సుశీలను నిందించుటయు జరుగును. ఇందు చక్కని నతకర్ష్వానము (Dramatic Irony) లందొల్లి యున్నము నాటక శిల్పముగా రూపొంది, కథా పరిణామమునకు చక్కగ తోడ్పడినవి.

కుటుంబరావు ప్రత్యక్షముగా సుశీల ప్రక్కనే కూర్చుండి మాట్లాడుచు "ఆ అమ్మాయిని (సుశీలని) ఇక ఎంతమాత్రం దగ్గర చేర్చుకోలేదు. ఆ విధిని నే వల్లను! అటు కొట్టి తమాడను" అని సుశీలతో చెప్పుచుండగా, సుశీల కొంత యాచె ప్రేమ

కుల కొంత వ్యక్తపరచును. సుశీల కుటుంబరావుతో "సుశీల ఫేస్ గా ఉండండి. వాళ్ళాగే ఉంటుంది చాలాకాలము. దూరంలో నుంచి చూస్తే నేనేనని అనుకుంటూంటారు వాళ్ళవాళ్ళ్ని చూస పోతే" (పుట 47) అని పలుకుటయూలయున చాలా చమత్కరింపబడినది. చిట్టచివరకు రామయ్య కుటుంబరావుతో 'నామె గూడ సుశీలయే' యని చెప్పినపుడు కుటుంబరావు నా మాటలు జ్ఞాపకము చేసికొని "ఔను. అన్నావు కాదూ, వాళ్ళిద్దరూ ఇంచుమించు ఒకేలా వుంటారని" (పుట 76) అని సమాధానపర్చుకొనినాడు. ఈ సన్నివేశ మొక 'కామెడీ ఆఫ్ ఎర్రర్స్' (Comedy of Errors) వలె తయారైనది. విజయవిలాసములో తాపసవేషములో నున్న వర్జునుడు ద్వారకలో సుభద్రతో మాట్లాడుచుండ నామె యాతని నర్జును డెక్కడ నుంటెనని యడుగగా నతడు

"ఎవని చెప్పవచ్చు నోకమ్మంచు శోధము లేక యాతడే
తానయి యున్నవాడు సుమీ, వికచాంబుజపత్రలోచనా."
(విజయ II, 16౯.)

అటువంటి సన్నివేశము తయారైనది ఈ నాటకమున. సుశీల పైమాటలను బట్టి, ఆమాటలు విన్న తర్వాతగూడ కుటుంబరావు తనభార్యను గూర్చి సుశీలతో నే "నాకు నమ్మకం లేదు. మీ రెక్కడ, అదెక్కడ ఉండి! నా దృష్టికి అంతరం. ఈ ఎడ్యుకేషను, ఈ పాలిషు, స్టైలు, ఈ తెలివి. ఎన్ని లైసెన్ మెంటు వస్తాయి! అకడమిక్ క్వాలిఫికేషన్, ఎక్స్ పీరియన్స్ వీటితో సమానమా!" (పుట 47) అని యనుట వినుచుండగా రసజ్ఞుడైనను నవ్వాపుకొనలేక యీ సన్నివేశ సంధానవిధానమునకు ముగ్ధుడై పోవును. ఇదియే యీ నాటకమందలి యుత్తమమైన హాస్యమును గల్గించు కారణము. ఈ సన్నివేశమందలి సంభాషణము బహుజాగ్రత్తగా నిర్వహింపబడినది. సుశీల ప్రత్యక్షముగా తనభర్తను తన్ను పరిత్యజించు విషయమై యడుగ వలయు కొనిన సందేహనివారణ ప్రశ్నలన్నియు నడుగుటకు మంచి యవకాశము గల్గినది. కాని పరస్త్రీని తనభర్త ప్రేమించినాడని తెలిసికొనినపుడు సామాన్యముగా స్త్రీలందరు పొందు నసూయాద్వేషములు గాని, భర్తలు దూషింపదగు మాటలు గాని పొందక, బహుజాగ్రత్తగ. నెమ్మదిగ నుండి యాతని పూర్వపు భార్యయగు సుశీలపై దయా దాక్షిణ్యములు గల దానివలె ప్రవర్తించి యాతని మెప్పుగూడ సంపాదించుకొనును. ఈ జాలి యన్నపూర్ణ వదిన యంటె యెంతయో ముచ్చటముగానే యుండును. అల్పభేదము సాదృశ్యమున సున్నను, ఈ సన్నివేశము భాసకృత స్వప్నవాసవదత్త నాటకమందు, తలవంచుకొని ముసుగువేసుకొని పద్మావతి వత్సరాజును కిరీ వేసిన భారమును, వింధు పద్మావతి మును భ్రాంతితో, నాతని కన్యపై పడుండిన వాసవదత్త, రాజకుటుంబిలను విను సన్నివేశముతోడను, ఉత్తరరామ చరిత్రమునందలి ఛాయాంకమున శ్రీరాముడు సీతకై పడు పరితాపమును సీత చాటుననుండి విను సన్నివేశముతోడను పోల్పదగినది. ఆ రెండు నాటకములందును పూర్వభార్యలపై నాయకుల కభిమాన ముండెను. నీ వ్యామోహ నాటకమున పూర్వభార్యపై తిరస్కారము జాపును నాయకుడు. అంతే భేదము. ఈ మూడు నాటకములందుగూడ నాయకులకు యదార్థము తెలియకపోయినను నాయికలకు మాత్రము ప్రత్యక్షముగా ప్రక్కనేయుండి నాయకుని యవస్థను చూచుచుందురు. ఇదియే వానిలోగల సాదృశ్యము. ఈ వ్యామోహ నాటకమున పూర్వభార్యయే దాసిగుట మరింత విచిత్రముగ నుండును. అట్లయ్యు నాటకతంత్రము చెడగొట్టకుండ ప్రథమభార్యను పరిత్యజించి కుటుంబరావు తన్ను వివాహమాడ దలచుట యనర్థమని సుకుమారముగా యాతనితో వాదించుచు, "తాను కుటుంబరావును వివాహమాడుట తన స్నేహితురాలకు నకార్యము చేయుటయే యగునియు, నట్టి యనర్థము జరుగకుండ జేసినతర్వాత తిరిగి ఆమెముఖము మెల్లు చూడగలననియు, చదువుకొనిన యాడువాళ్ళందరు నిలాగ చేయుదురను నిందపాలు కావా" యనియు, సుశీల కుటుంబరావుతో వాదించి, యాతని గౌరవాదరములను సంపాదింప గల్గును. ఇందుచే నీ సన్నివేశము బహు సుప్రసన్నమును. చమత్కారముగను, రసవంతముగను, హాస్యరసకరముగ నుండి, హాస్యపోషణముగూడ చాల సరసముగ నిర్వహింపబడినది. ఈ నాటకములో విశేష మిది. చూడండి కుటుంబరావు సుశీలతో నేమనుచున్నాడో:

కుటుంబరావు: 'నీవు నే ననుకొన్న దానికంటె కూడా చాల ఉత్తమురాలవి. నీలో ఇన్ని సుగుణాలున్నవని గ్రహింపలేక పోయినాను. నీ మాటలు విన్నకొద్దీ నాకు నీమీద గౌరవం ఎక్కువవుతూ వుంది. నీ అంటే సుగుణరత్నాన్ని సంపాదించుకోవడానికి నేను ఏ పాపమన్నా చేస్తాను. ఎంత అనర్థమన్నా చేస్తాను. నా భార్యతో నాకు స్నేహమే లేదు. పరిచయమే లేదు. నీ వెంత చెప్పినా అటువైపు నామనస్సు తిరగదు. నీవే నాగతివి. ఏమైనా సరే. నా ప్రార్థన కాలితో తన్నేస్తావా!...నీలో తప్పు లేదు. నాదే తప్పు...నాకుమాత్రం నీవు కావాలి." అను మాటలు ప్రేక్షకులొకచెవితో విని హాస్యమును, మరియొక చెవితో విని జాలియు పొందుదురు. సుశీలకూడ నాతనిమాటలు విని, ఒకవైపునుండి కోపావేశములును, మరియొకవైపునుండి లజ్జయు పొందగలదు. ఇదియే ఈ నాటకమున ముఖ్యమైన చమత్కారము. సుశీలగూడ లోలోపల నవ్వుకొనక యుండలేదు. ప్రేక్షకులవలె, మరియొకవైపు జాలియు పొందకుండ యుండలేదు. షేక్స్పియరు యొక్క ఉత్తరరామ చరిత్ర, స్వప్నవాసవదత్తల లోని సన్నివేశములలో నాయకుని కొరకై నాయికలు జాలిపొందలేదా అటే యిక్కడను. కాని ఇక్కడ కథలో కొంచెము విశేషము. పై రెండు నాటకములలో నాయిక చనిపోయినదని నాయకుని భ్రాంతి. వ్యామోహ నాటకములో పూర్వభార్య కాదని భ్రాంతి. కుటుంబరావునకు పూర్వపు భార్యయు, ప్రస్తుతము ప్రేమించుభార్యయు నొక్కటేయగుట చే పై నుదాహరించిన కుటుంబరావు వాక్యములకు రెండువిధములైన భావములు ప్రేక్షకులకును. నాయికకును గల్గుటకవకాశము గలిగిన దీ నాటకమున. ఇదియే ఇందలి ముఖ్యచమత్కారము. ఇదే యీ నాటకమున నుత్తమమైన హాస్యమును పుట్టించుటకు ప్రధానకారణమైనది. పై కుటుంబరావు వాక్యములే నాటకమున పతాకస్థానములై (Dramatic irony) గా పరిణమించి విగళితవేద్యాంతరత్వమును గల్గించుచున్నవి ప్రేక్షకులకు. చివరకు సుశీల కుటుంబరావుతో "మీరు చేయదలచిన అనర్థమని మీరే ఒప్పుకొంటున్నారు. కాబట్టి తమ అనర్థాన్ని ఒప్పుకోవడమే సగం మార్గానికి రావడం.

మీభార్య మీవద్దకు వచ్చి మీరు ఆవిడను గ్రహించేవరకు నేను మార్గం చూస్తాను. నా స్నేహితురాలి కోసం త్యాగం చేస్తున్నాను. మీ రిద్దరు ఒకటి కావటానికోసమే నేను మిమ్మల్ని వివాహం చేసుకొంటాను. మీరు ఒక కుటుంబం అయిన మరునిమిషం పారిజాతం మిమ్మల్ని వదలి ఆశ్రమప్రవేశం చేస్తుంది." అను మాటలలో ఎంతైనా వ్యంగ్యమున్నది. పై వాక్యములలో "మీ రిద్దరు ఒకటి కావటానికి......" అనుటకు బదులుగా "మే మిద్దరము ఒకటి కావటానికోసమే నేను మిమ్మల్ని వివాహం చేసుకొంటాను." అని వ్యంగ్యార్థము ప్రేక్షకులకు స్ఫురించి మరల నవ్వకుండ నుండలేరు. ఈ విధముగా ప్రసన్నముగా, ప్రశాంతముగా కుటుంబరావుతో నిద్దరి భార్యలకు సంధి (రాజీ) కుదిరింది. ఇదియే యీ నాటకములోని గొప్ప చమత్కారము. మఱియొక విషయము. కుటుంబరావు మాటలవలనఁ గలుగు ద్వివిధభావములు సుశీలకు స్ఫురించినట్లుగా, సుశీల వాక్యములలోఁ గల వ్యంగ్యము కుటుంబరావుకు దోఁచదు. ఏలన కుటుంబరావు పూర్వపు భార్యయు, ప్రస్తుతపు ప్రేయసియు నొకతేయను తంత్రాంగము సుశీలకును ప్రేక్షకులకుఁ దెలిసినట్లుగా కుటుంబరావుకుఁ దెలియకపోవుటే. ఇదుచేతనే 18 వ దృశ్యమున చివరకు కుటుంబరావు తబ్బిబ్బు పడతాఁడు. అక్కడకూడ (Comedy of Errors) వలెను, కళాపూర్ణోదయమందలి నిజరంభా మాయారంభలవలెను, మఱియొక సన్నివేశము జరుగును. కాని కళాపూర్ణోదయమునను, షేక్స్పియరు రచించిన కామెడి అఫ్ ఎర్రర్స్‌లోను మాయారంభ సత్యరంభలిద్దరును, రూపసాదృశ్యముగల సోదరు లిరువురు నుండిరి. కాని వ్యామోహ నాటకమున నా విషమైన కలత, చీకాకు పరస్కార లేకుండ, నిద్దరు నాయికలు నొకరయందే సంపర్చపడుదురు. ఇందుచేఁగూడ నీ నాటకము స్వప్నవాసవదత్త ఉత్తర రామచరిత్ర లందలి చమత్కారమును, కళాపూర్ణోదయము కామెడీ అఫ్ ఎర్రర్స లందలి చమత్కారము సమయోగించి, వానియందుగల మాయలను, చీకాకు కలతలు నిందు లేకుండ ప్రసన్నముగ భాసించినవి. ఇది మఱియొక విశేషము.

ఈ నాటకము చివరరంగము ప్రారంభమున రామయ్య మద్రాసు చింతాద్రిపేటలో నున్న సుశీలా కుటుంబరావులను జూచుటకు వచ్చుటతో నాటకకథ నిర్వహణముఖము పెట్టి అంత్య మంతయు సక్రమముగా నడచుచు వచ్చినది. సంవత్సరానంతరముగా, సర్వమెఱిగిన రామయ్యగూడ కుటుంబరావుతో "నువ్వు ప్రబుద్ధుడివి గనక పంక్కుండా అల్లసుహోబలం వెంకట్రావుగారి కూతురు పారిజాతాన్ని లేవదీసికొని చక్కా వచ్చావు." అని పరిహాసపూర్వకముగా ఎత్తిపొడుస్తాడు. ఇది యెంతయు చమత్కారముగా [...]దములో సరసము సాగినదైనది. అంతటిలో బాలక రామయ్య [...]ల్లాడి పోతున్నాడు వెంకట్రావు. పాపం పెద్దవాడు. మింగా[...]ు, కక్కా లేదు. నాతో నే వచ్చాడు. హోటల్లో ఉన్నాడు. [...]మాత్రం పిలుచుకొస్తానుగా ఇక్కడికి." అని దబాయించి [కుటు]ంబరావును భయపెట్టి, తన్ను పూర్వ మేడిపించినందుకు కసి [తీర్చు]కొనుటకో యనునట్లతని నేడిపించును. చెన్నపట్టణములో కుటుంబరావును కలుసుకొనుటకు దొంగదారిగా చేసిన యుపక్రమణ. హాస్యములో హాస్యముగా నున్నది. కుటుంబరావును లొంగదీసుకొని వచ్చుటకిది యొక పై యెత్తు. అంత కుటుంబరావు సుశీల యుపదేశించినరీతిగా "నేను నా సొంత భార్యతో కాపురము చేస్తున్నానుగాని, ఎవరినిగాని వాళ్ల యిష్టం లేకుండా, బలాత్కారంగా లేవదీసికొని రాలేదు. భగవత్ప్రీతిగా నేను ప్రేమించిన కన్యను వివాహమాడి సుఖజీవనం జరుపుతున్నాను. నాలో ఏ దోషమున్నూ లేదు. ఐతే సివిల్ రిజిస్ట్రీను మ్యారేజి చేసుకున్నాను." అని వాంఛికముగా చెప్పిన జవాబులో పతాకస్థానము (Dramatic Irony) ధ్వనించుచున్నది. తర్వాత మ్యారేజి సర్టిఫికేటులో 'సుశీల' యని యుండుటను చూసి 'మా సుశీలేనా' అని లోపలికిపోయి యామెను చూచి పలకరించి కుటుంబరావుకు విస్మయము గలిగించును. ఇక్కడ హాస్యాద్భుతరసములకు తావు దొరికినది. రామయ్య యేమియు తెలియనివానివలె "నేను ఈ మధ్య సుబ్బయ్యగారింటికి వెళ్లలేదు. వెళ్లింటే ఈ అమ్మాయి అక్కడ నాకు కనిపించి ఉండేది. నిజం తెలిసేది. అందుచేతే గావును సుబ్బయ్య ఖంగారేమీ లేకుండా హాయిగా ఉన్నాడు. లేకపోతే కలవరపడి ఉండేవాడు" అని అబద్ధమును గూడ నిజమువలె మాటాడినాఁడు. ఇదంతా చూచి కుటుంబరావుకు విస్మయముతో పై రామయ్యకు మతిపోయిందని చెప్పసాగినాడు. యథార్థమున కాతనికే మతిభ్రాంతి గల్గినది. తర్వాత వెంటనే పారిజాతము కుటుంబరావింటికి వచ్చి సుశీల తన స్నేహితురాలని చెప్పగా నతడు బిత్తరపోయి, "వాటీస దిస్. నేను నిద్రపోతున్నానా, మేలుకొన్నానా? పారిజాతం కాదు సుశీల లంటాడు రామయ్య. ఈ మెవరో వచ్చి తానే మిస్. పారిజాతం. బి. ఎ. అని అంటుంది. వీళ్ల మాటల ధోరణిచూస్తే అలాగే ఉంది. రిజిస్ట్రారాఫీసులోనూ, తనపేరు సుశీలని యిచ్చింది. నన్నేమన్నా వేళాకోళం పట్టిస్తున్నదా, లేకపోతే ఇద్దరిపేర్లూ ఒకటేనా." అని కుటుంబరావు వాపోవును. ఈ హాస్యాద్భుతరస మవమర్శసంధిలో చక్కగ కుదిరిపోయి మహానాటకలక్షణముగా సమన్వయింపఁబడినది. మఱియు, కుటుంబరావు "ఇదేమిటో, ఇదంతా నా కేమి అర్థం కావడంలేదు" అంటాడు. అందులకు రామయ్య "అన్నావుగా, నాకు మతిపోయింది, చిత్తచాంచల్యం, అని ఇందాకా. అదే, ఆ బాపతే" అని మాట ఒప్పగించును.. ఇంతలో సుబ్బయ్య వచ్చి యాశ్చర్యరసమును పూర్తిచేయును. అప్పుడు పారిజాతము సుబ్బయ్యతో "నే నిక్కడనే మద్రాసులో ఉన్నాను మామయ్యా, నా జాబులు మా నాన్నకి రెండుమూడు చేరలేదు. అందుచేత ఖంగారు పడ్డట్టున్నారు." అని సమర్థించి జవాబు చెప్పును. అప్పుడు కుటుంబరావు తనలో "ఈవిడ మిస్. పారిజాతం. నే నిన్నాళ్లు పారిజాత మనుకుంటూ వచ్చిన నా భార్య సుశీలే" అనుకొని (Comedy of Errors) లాగాను, కళాపూర్ణోదయములో మాయారంభా, సత్యరంభల స్థితివలెను భావిస్తాడు. కాని యిక్కడ యొక్కటే రూపములో నిద్దరు వ్యక్తులు లేరు కాని, యొకటే వ్యక్తి రెండుపేర్లతో వ్యవహరించినది. అందులో నొక పేరు గలవ్యక్తి మఱియొకరుగూడ నుండుటచే నిద్దరు వ్యక్తులు గూడ తయారైనారనే చెప్పవచ్చును. ఇది యీ నాటక

ముందలి శిల్పహాస్యము. తర్వాత కుటుంబరావు ప్రకాశముగా, "అయ్యా, రామయ్యగారూ, ఎదంతా ఏమిటండీ, నాకేమీ అర్థకావడం లేదు. మీరంతా మాట్లాడుకొని వచ్చి నా యింట్లో గల్లంతు చేస్తున్నారు. వాస్తవం చెప్తారా, లేదా!" అని ప్రశ్నముగా నడుగును. ఉక్కిరిబిక్కిరియగును. అప్పుడు రామయ్య "నీవు కావలసిన వస్తువు నీదగ్గర ఉంది...... అసలు వస్తువు నీ పేగు మార్చి అమ్మేశామనుకున్నాగ, నీ గృహలక్ష్మినే నీకు చూపించాము. నీవు పూర్తిగా నమ్మినందున పరిగ్రహించావు ...... ఏ పేరుతో స్వీకరిస్తే నేమి" అని సమాధాన పరచినాడు. అంతులకు కుటుంబరావు సంతోషముతో "అదా సంగతి. ఫలమేమో ఈ తిమ్మమే కాని, నేను మాత్రం గట్టి ఉపాధ్యాయుణ్ణి. చేతులో వెన్న పెట్టుకొని నేతికి ముసి కళ్ళాను" అని యనును.

ఇట్లే శాకుంతలోదయమున గూఢవిధాని ప్రేమించిన శకుంతల భావిని నారదశాప ధియంబున పొందరేక, పలువురగు కొలను దానుసు యాదృచ్ఛి రూపమును పొంది, మాయావలనూ బహు వేషములనున్న మణికంఠుని పొంది, చివరకు సత్యమును గుర్తించి,

శాపథియంబున కెలగంగ
వివాహితకు మరల్చి నాపతి సుతు నే
పాపపు కేలను జూచితి
నోపయి సొబగేను కతి తనుంగొనవలెగాన్.
అనుకొంటి తనయుండని ని
న్నేయే యొంగితిం దుష్యంతనిన్ మన భాగ్య
శ్రీయేమని చెప్పగు బచ్చ
బోయిన యూట దొరికినబడు బోలిక నయ్యెన్.

అనగా పిత్రికి కుటుంబరావు కూడా వచ్చినాడు. చివరకు కుటుంబరావు నిరహాతముగా "వస్తుతత్త్వం తెలియక లోకంలో నాలాంటి మూఢులు ఎందరు మోసపోతున్నారో, అందరికీ నీలాంటి కులీల దొరకదు. రోజువిరిగి నేతిలో పడింది" అని యనును.

కొంచెము మున్ముందు తమ్ముడగా నిట్టి సన్నివేశము నే షేక్స్పియరు దిన వింటర్సు టేల్ (Winters Tale) అను నాటకమున నాయకుడగు రాజు తన భార్యయగు హెర్మియోని దోషారోపణము చేసి యరణ్యములలోఁ దిగనంప నంతకే నాజ్ఞాపించి, కొన్ని సంవత్సరములైన పిదప సత్యమెరిగి యామెకొరకై పశ్చాత్తాపమును జెంది విలపించును. యథార్థమునకు మంత్రి యామె నరణ్యములో నవలక రహస్యముగా తన యొద్ద నే కాపాడుచుండె, రాజు పశ్చాత్తాపమును విలాపమును గ్రహించి. జాలిచెంది రాణి ప్రతిమయను పేరుతో నామెను నిశ్చలముగా నిలబెట్టి రాజునకు జూపి, యామె ప్రతిమను తాకవద్దని చెప్పి, రాజును కొంత సేపు వ్యాకులపెట్టి చివరకు వారిద్దరను గలుపును. ఇందు కూడ కొంత చమత్కారము చేయఁబడినది.

వ్యామోహనాటకమునఁ జైనఁ జూపిన చమత్కారము తక్కని హాస్యమునకు నిదర్శనము ఇందు మన్యగకమునకుఁ జెందిన హాస్యము గూడ ప్రతిపాదింపఁబడినది. రైలుస్టేషను వద్ద తిమిరి కూలీల సంకరభాషతోఁ జరిగిన సంభాషణ మొకటి. రెండవది కుటుంబరావు గృహము ముందు వేలను నౌకరు రామయ్యను పరిహాసము చేయు 17వ దృశ్యము.

రామయ్య : కుటుంబరావుగారుండడం ఇక్కడేనా!

వేలు : ఇక్కడ అట్టాంటివాళ్ళు ఒకరూ లేరండి.

రాము : ఈ ఇంట్లో అంధులున్నారని అయ్యారన్నారే. అల్ల ఆ కాఫీహోటలాయన.

వేలు : అది యేమి పితలాటమో, ఇక్కడింత తెలుగు వాళ్ళుదా, అంధ్రవాళ్ళు లేదండి.

రాము : ఏమిటోయి అంధ్రులు వేరూ, తెలుగువాళ్ళు వేరూనా?...............అయితే ఈ యింట్లో ఎవరున్నారు. మొగబ్లింటే కాస్త కిలా.

వేలు : మొగవాళ్ళా నీకు కావలె. నేను మొగవాణ్ణిదా. బాగా చూడుమి...... ఒకరులేరు సామి. అంతా బయటపోయి ఉన్నారా. నేను కావలి ఉండాను.

రాము : కావలి ఉండావా! చిల్లుకుంటలేవా? అయ్యగ్నా సాధారణంగా అబద్దాలాడరే.

వేలు : సర్దా, తెల్లవారితే ఆ అయ్యగారు అబద్ధాలు తప్పితే ఇంకోటి చెప్పడిలేదు. ఆయన ఒళ్ళంతా అబద్ధాలండి...... అది పోయ్యా నవ్వి నన్ను ఎగతాళి చేస్తారు. అదుగో తిరిగి చూడు నివంకాల నవ్వుతారు.

ఈ సంభాషణలో తగు రీతి హాస్యమున్నది. కాని, "కావలి ఉండావా! చిల్లుకుంటలేవా" అని హాస్యము యాయాసము మాత్రము తప్పగా నున్నది. ఇక్కడే వ్యుత్పుటం రుగు. వేలు చేసే హాస్యమే మేలుగా నున్నది రాముడు చేసిన హాస్యము కంటె. 4వ దృశ్యములో కుటుంబరావు సూర్యారావుతో ముచ్చటను గూర్చి "ఆ పిల్ల ఇప్పటికి సూర్యాలోకనం చెయ్యలేదని రామయ్య అన్నాడు." అని చెప్పగా సూర్యారావు "దానికి సూర్యాలోకనం ఉందో లేదో కాని, నీకు మాత్రం దాని అలోకనం దానికి మాత్రం నిలోకమనని చెప్పాను" అనును. ఇందులో "...లోకన" లోకా శబ్దాలమీద చమత్కరింపఁబడినది. ఈ హాస్యము బలవంతముగాఁ గూర్చఁబడినట్లున్నను కొంతకలను ఫలవాలేదు.

పానుగంటి లక్ష్మీనరసింహముగారి కంఠాభరణ నాటకము హాస్యరసమయముగనె యున్నది. కాని దానిలోఁ గొన్ని యసందర్భములు, తికమకలు, వెక్కిరింపులు నున్నవి. వ్యామోహ నాటకమునకట్టిలేక సరసముగా సరళముగా సంఘటన లున్నవి. దీనిలో సన్న భావ యాంగ్లాంధ్రమిశ్రమముగా సంభాషణ కళంకముగా దోఁచును. ఈ నాటకములో ముఖ్యమైన విషయము మాంగ్లభాషా పరిచయు వ్యామోహమే కనుక యిది యుండుట యుచితమే యగును సందర్భమును బట్టి. కాని కవ్యాకుల్యముబంధు నటె సాంధ్రాంగ్లశబ్ద సాంకర్యముచే హాస్యోదయమును ప్రతిపాదింప బూనుకొనలేదు నాటకమున కర్త. ఇందుచే నది సహింపఁదగినదే. సూర్యారావును, రామయ్యయుపారి జాతిను పన్నినతంత్రములో వారివాక్యములు హాస్యరస ప్రతిపాదకములేయైనవి. ఇవి కుటుంబరావునకు విస్మయము గల్గించి, యద్భుతరసమును పోషింపనవైనవి కూడ. ఈ నాటకము మోదాంతనాటక (Comedy) మనఁదగును గాని ప్రహసన (Farce) మనఁగూడదు. ఆంధ్ర నాటక కళాపరిషత్తువారు సాంఘిక నాటకము కాఁదగినవని కలల ఫలితమని దీనిని చెప్పవచ్చును.

మదనోత్సవమ్

శ్రీ ఆవంత్స సోమసుందర్

నాంది:

ఆగామి బ్రతుకున పూచెను,
కోమల మోదోత్సవాల కుందకుసుమాగుల్;
సీమలు, కోనలు, కొండలు—
సీమంతపు మిసిమి మీరి శ్రీల వెలార్చెన్!
అమ్రాంకురమ్ము లందాల లన్నిటి కోసి,
మేసి కోకిల మదే కూసె నేడు!
గ్రీష్మాగతాతప శ్రీ విహారమ్ముచే
ఎలదేని సెలయేగు లిగిరె నేడు!
పాయల్కొం దలంచు పూల చిక్కులినొక్క
వలపించి ఝుంకించె భ్రమరి నేడు!
కొనలి రాగాన్ నందించెను కీర
వాణీ మధురారి రవాలు నేడు!
సొగసులూరు పూలు, చుక్కలు, తావులు,
పులుకుమార రోదసి పొగరు రేలు,
వెలుపు టలల వగలు, వలపు కెరటాలు,
తోట గుబుగుబాగు తోచె నేడు!
అసవులు, పచ్చిక బీడులు,
తోటపుల మార్చిన విధాన తోచెను; వలపుల్
ముడిచిన పూ పడతులవలె
ఎక్కువలె చివురించె పల్లవి తరుపుంజకున్.

కాలాత్మ:

నవ వసంత మధుర స్వప్న
భవన బంధనములు వీడ;
జనవాశ్రములై ఉరికెను—
యువజన హృదయములు!
జ్యోత్స్నా పులకిత యామిని,
నవోత్సాహ పికకామిని,
రసతుందిలమైన వసుం
ధర రాగోదయ మామని!
నాకుననగు నేడు రంతు,
మ్రోగెను కోకిల కావాళి!
మీకోరకే పరికించెను—
కేదారాలను చిగురు వేసి!!

ప్రభాత కిరణాదిత్యాను
భోదయ భాగ్యమ్ములు మెరె—
సుహాసిని కృపాహేల
లావణ్య నవీన మాయె!
రండు రండు వగలారా—
గండుతుమ్మెద మ్రోతగ!
తెండు తెండు జీవన సౌ
వర్ణి పండు కాల మిదే!

కవి:

ఇదే ఋతువు మదీయ రస
హృది పొంగించేన్;
ఇదే ఋతువు పికస్వామి
ఎద కదలించేన్;
ఇదే లలిత సంగీతో
త్సవములు పంపేన్;
ఇదే రసత్ కవితా
వాహిని పొంగించేన్;
ఇదే మధుర మధుమాసము—
ఇదే హృదయ సంకాశము—
ఇదే మధుకర స్వనమ్ము—
ఇదే మరంద ప్రవాహమ్ము—
ఇపుడే నే నాలపింతు
జీవన సంగీతము!
బ్రహ్మానంద స్వరూప
సహోదరత్వమ్ము!
ఓహో మదనదేవా! నై
కానుము స్వాగతమ్ము!
ఓ వసంత ఋతు రాజా!
హృదయాంజలి గొనుము!

ఇదే మునికి కాముని—
కాముని కోలాహలము;
ఇదే ఉనికి కోమల
జలతరంగాళిరవము;
ఈ మధుమాసమ్మే—యెక వ
సంతుల నెల విందు;
వలపు చెలియ మధురాధర
రాగ రేఖ కందు;
ఇదే ఋతువు మదీయ గన
హృది పొంగించేది;
ఇదే ఋతువు పికస్వామి
ఎద కదలించేదీ!

చాతకం :

నేల విలయకాల మిప్పుడే తోచెనా ?
చల్లతనముపోయి—చిల్లమాన్పు ?
ఇది వసంత ఋతువు ఏగుదెంచెను పోలు.
నాదు హృదికి సమరనాద మగుచు!
చటుల నీహార హార సంచయము క్రేల—
. గగన గళసీమలో తారకాళి వెలసి—
జలద మాలిక లలవోక చదల కదల—
వెతల పోకార్చ నవతటిల్లతలు మెరసి!
దేహ మడలించుకొనను సందేహ వార్ధి
గళము వికసించబోగు మంగళము రాదు;
శ్రావణ సమూహములు రేగ; ధాత్రి రగిలె—
పికగళమ్ముల కాహళుల్ పెచ్చురేగ!
విలయ మిదియె, మృత్యువిన్యాస మిద్దియే—
చలన మణచు క్రూరసమయ మిదియె!
కొండగుహల మారి కొనప్రాణములనైన
నిల్పుకొందు సృష్టినియతి కలగి !!

పికస్వామి :

మన బ్రతుకుల కిది హోళీ !
మన తలపుల కిది మోళీ !!
వలపుల తొలకరి పాటలు...
చెలిమి మిటారుల తోటలు;
కోకిల తలిరాకు విందు—నేడే నాకు;
భారములు తొలంగు హాయి నేడే నీకు !

మరంద మవిరళ ధారా—
స్నపిత స్వాదు విహారీ !
రావె సఖి—మధుపాయీ;
వసంత సురభిళము తేవె!
రావె సఖీ—మధుపయీ!
మత్తస్వాంత చకోరీ !!

వికచ గళద్గళ సన్నాదమ్ముల—
ప్రకట మధుక్వణ విన్యాసమ్ముల—
నను పాలించవె మనోహారీ!
విగళిత గళ మధుంహారీ!
విచలిత శ్వాసల మనోజ మనస్వీ;
ప్రసరిత కోమల గాన సరస్వతి!
కొసరి కొసరి కోకిల సత్త్వావులు—
వినరి వినరి వినిపించిన నవ్వులు;
ఎలమావులు చివురించిన గనగన
తేనాగా ప్రియులారా రావే!
మన తలపుల కిదె మోళీ!
మన బ్రతుకుల కిదె హోళీ !!

ప్రసవమంజరి :

మధుర మధుర మరందాల—విఘశే తేనే!
విధుల విషాదాలగాధ్యు—లెపుడూ రావే!
మన్మథ మధురఝరీ—రావె!
విస్మృత శుభకరీ—తేవె!
రావె, రావె — మధుకరీ!
తేవె, తేవె — శుభకరీ!
వలపుల తొందరల మనసు—దోబూచులాడనో?
తలపుల ఒత్తిడితో యెద—మైరేయము మరగనో?
కొడగాలి ఈదురులో—దురుసుతనం హెచ్చెనే!
చేడియ మోదగనీదల—రాగరసము పంచెనే!
రావె, రావె — ప్రియంకరీ!
తేవె, తేవె-శుభంకరీ!!

మధువ్రతం :

చల్లని తెల్ల వెన్నెల సోకను ప్రణయారాధనమై—
పల్లవపాణులు హారతులిచ్చిరి ప్రసవస్తబకము లనే!
మత్తువాసనల నెగజిమ్మెనదే రాధామాధవము—
కుత్తుకనిండా తేనె పోసినది కోమలి చుల్లబనము;

చలిత సరోవర తరంగముల ముద్దిడెను పంకజములు—
మలయ పవన వీచుల చెలరేగెను మృగమదపంకములు;
కలనాదమ్ముల ఎలనాగలతో తోటయె నలరె పులకించెన్.
విలసంతిల క్రొంజివురులను రివముల తెరిమెను సురభిళముల్.

గులాబీ :

దక్షిణపుగాలితో తేలించి తగుల దగుల
చిక్కు విడదీసి ముస్తాబు చేయుచుండె;
కాని యిపుడేల నా హృదయాన భీతి
క్రమ్ముకొనుచుండె పెనువిషాదమ్ము భ తి!
ఎదలో గునగున లేవో
ముదమిది లెన్ నోచి, ముగ్ధమోహన కాంతుల్
విదళించుచున్న గీతిక
చెదరెను భవితవ్యాధులు: చేతన కాంతుల్!
అదె మనోహరమార్దవ హాసరేఖ,
అదియె హేమంత కామినీ హృదయసీమ;
అదియె హృదయశ్రీ యౌవ్వనసంపద కవాట
హాటకమ్ముది శృంగార నాటకమ్ము!

కవి :

హారతి నవవసంత ముదే —
అగరుదెంచెనే!
తగుల విగుల కన్నె తెత్తి—
మరుల గొల్పెనే!
ఓహో రండు పథికులార—
అహో రండు భ్రమరములార
రహో వనాంతర సీమల
సుహాసముల నేగకొందు!
త్రపామ్రద వీడి పిలిచె
పికీ నిస్వనములు!
శుకాకరుడు సహోత్పలిని
కపోలముల గీరెన్!
లోకము నవ్యాలోకన
రసకావ్యమ్మాయెన్!
తరుణి హృదయోద్వేగము
కరుణా ప్లుతమాయెన్.
హరుల, అచ్చరల—పుడమికి
పరువు తెత్తివారో?
సగుల విగహాజ్జలా—కద
తేర్చి నలిచినారో!
సకల జగజ్జీవులార—
వికల హృదయ వేల, రెండు!
అదే నుదరు దవతరించె
నోహో విరులార రండు:

పలిత ప్రతి :

చిరతరానంద సుఖమయ స్వప్నవీచి
శిశిరమే నాకు హృదయ వాంఛిత ముచితము!
మాఘ ఫాల్గుణ మాస సంజనితహాస
మృదుల శృంగార తల్పమ్ము మిథునములకు!,
నాకు ముక్తి నొసగి, చేకూర్చి సౌఖ్యమ్ము
బాధలేని ప్రజకు బాట లొసగి;
నవ రీతి జీవనానంద యాత్రలో
మనసు వెలుగజేయు మమత తెచ్చి!

మయూరి :

వసంత విలాస హేలీ—
హసంత వికాస వల్లీ!
హసన్మయూఖ విహారీ—
సనన్మరీచీ సింధోళీ!
పులకిత హృదయ విభావరి—
చలత్ చలిత మానస భ్రమరీ!
రండు, రండు—శారి, కీర!
తెండు విలసిత సుమాళిన్.
విధుగ విలాసము వలగా లెండు!
మధుమాస వికాస సురాళిన్.

మాకందం :

ఇదె వసంత మిదె సుశాంత
విపుల హాస సుమపథమ్!
ఇదే స్వప్న మిదే స్వర్గ
సుఖాశ్లేష ప్రమదమ్!
ఇదె వసంత మిదె హృదంక
శ్యామిత హాసరాగమ్;
ఇదె ప్రమోద మిదె వినోద
మిదె మరంద నాట్యమ్!
ఇదె గోకుల బృందావన
మిదే ప్రణయరాజ్యమ్!

ఇదె రాధానఖూటి హృద
యోత్సవ నవ తేజమ్!
ఇదె రసాల మిదె సుమాళ
మిదె మకరంద సారమ్;
ఇదె మయూర మిదె చకోర
మిదె ధరణీ లాస్యమ్!

మాధవి :

వికాసిత వసంత తరుణ యామినీ —
చుంబిత పులకిత రాగ తరంగిణి!
విపుల పరీమళ భావ తటిన్మణి —
శుభ్ర విహాయస వీథీ విహారిణీ!
నేటికేయి రావోయీ, సఖా—సుధాకరా!
రాగరసము చిందితి నోయీ—శుభంకరా!
తోట విడిది ప్రేమముడితో కై సేసితిరా —
పాటల గంధిని యౌప్రాయము దాచితిరా!

రాగలత :

ఈ ముని మాపున —
నా కనుపాపల —
ముసురుకొను నేవో రూపములు;
పాయని తలపుల —
తీయని గొంతుల —
ముసురుకొను నేవో కోరికలు;
తీయని మాపుల —
ఏవో రూపులు —
వలపుల తీవల ఉరికలు;
పాటల పాయలు —
తోటల మాయలు —
మునగకొను నేవో చోద్యములు;
ఎత్తున గుండెల —
హత్తిన మంటలు —
ఈముని మాపుల ముసురుకొనెన్;
ఈ మునిమాపున —
ఆమని రాగము —
మూగను నీరవ శకలముగా;
తామర కొలనుల —
మూగిన హంసలు —
రేగిన భావ పరంపరలు;
పూసిన కొమ్మల—
పూపుల చిమ్ముచు—
ఊగను కోర్కెల కిరణములు;
కిరణ ప్లుతమగు—
అరుణోదయముల—
సురుచిర హాసమయూఖములు;
తలిరు జొంపముల—
వలపు తొందరలు—
చిలిక హాసముల బరపెన్;
ఈ ముని మాపుల—
ఆమని తూపుల—
తారానివహము తోచెన్:
ఈ మునిమాపున—
జీవన యామిని—
కనుసైగ లెవో చూపెన్;
ఈ మునిమాపున—
నా మునివాకిట—
మదన మనోహర స్యందనముల్!

రసాలం :

మాసన విక్రాంతోత్సవ స్ఫూ
ర్జితములైనవి భూరుహాల్;
కోకిలోకము సర్వమున
ఘనవిజయ భేరీ నాదముల్;
కుసుమ లాస్య చ్చరణ చారణ
ప్రణయ లాక్షా రక్తిమల్;
వనము లే—కవనములుగా
సుమశరుని భవనములై;
కోమలీ ఘనకపోలమ్మున
సిందూర రాగ పరాగమై;
మ్రోగు మృదంగ ధ్వనుల గతులకు,
శాఖల కలనాద కళలకు,
దుందుభీ పటహాది ధ్వాన శ్రీ
కలస్వన మంజుశిక్వాణ గానమై;
అశాంత మధుర తరంగమై...
విక్రాంత లలిత లవంగమై...

అశోకం:

పల్లవములు సంఫుల్లమై, లో
కమ్ము లానందామృతములై
జీవములై సంజీవ కౌతుక
భావనా సమ్మోద తుందిల
సాంద్ర సౌరభమై; రుచి
రాసవాంజలులై; మనోరుచి
హార రసిత మంజరులై;
అభయ ముద్రాకలితమై;
కుసుమోత్సవోజ్వలమై; శో
భారామమై! సౌందర్యమై!

చంపకం:

మధుర మధుకరనికర
గాన ఝుంకులకు సొగయు —
నవనవోన్మిషిత ప్రసూనాళి నాట్యమై!
ప్రవిత మకరంద రస శీకర విలాసమై;
ప్రవిమల స్నిగ్ధతర
ప్రణయ స్వరూపమై;
ఘోషవతి కలనాద మానసామృతమాయె!
నా బ్రతుకు పరిమళించినది నీ దయవలన —
వేడుకొందును సుదన దేవా!...నీ కీర్తి
పాడుకొందును వసంతాన!...రాగిల
వార్ధిధుల తేలియాడెద సంతసాన!!

మధువ్రతం:

క్షణక్షణ ప్రవర్ధితము —
సుఖస్ఫూర్తి శుభప్రదము —
ఉద్యాన వనాంతరాత్మ
చిత్రవర్ణ శోభితమ్ము!
తరుణ తరణి కిరణ నివహ
కదుష్ణ పరిచుంబితమ్ము;
సరోరుహ ద్యుతి హారమ్ము;
ఇంద్ర చాప యష్టి భాతి
సముద్విగ్న మానసమ్ము —
పులకిత నవమాలికా
లతాకుడుంగము పోలెను;
పుష్పరజమె కుమారమై
ముకుళిత వకుళముల చేరె;

పల్లవ ప్రకాశాధర
కలికామణి నవ్వున
కలిగె చర్చరీ ధ్వానము —
జలధరానద్ధ్వకమాయె!
ఆర్ద్రీకృత గిరి సానువు
లందు చేరి మార్దవమున —
పటవాస చూర్ణపంకమాయె!

విరహిణి:

చుక్కలు త్రావిన కన్నీరా? మది
క్రక్కెడి దీ యిది లత్తుకవు?
ఆశల మోపిన ఆకసమా? ఇం
కేల దురాగత మ్మాకతము?
భూజము లెత్తిన ధ్వజమ్ములా?
మనసిజ చాప నిబద్ధములా?
లలిత శుభ్రపద రుచిరములా? నవ
లేల హృదయముల చీల్చెసివి?
కోకిల పాటల సొదరింక్లా? ఇం
దీపల మ్రోగలె వినిపించెన్!
పుష్పాడి కేసిన కుమారమా? ఇం
కేల విద్రవ మొలికసెవి?

కవి:

ఈ సుదన సంరంభ మీ మహోత్సవము,
ఇటులనే యిటులనే సాగించుకొందుము;
ఈ పురాజగతి కభయము లీయవోయి—
ఈ వసుంధరకు మంగళము కూర్పుము దేవ!
కధురాంధతమఃపటలి దూరీకృతముల్ బొనర్చి
సురల నరల నాగ్రహాంగణద్వారము తెరవనిమ్ము!
బాధా సంక్షుభిత కవిత మాహాయుధస్వరూపాలు
వ్యర్థమ్ము గరించి సుఖ శాంతులిమ్ము వసంగమా.
వికసిత మోహ నాశా! నవజగతీ సంకాశా!
దరహాసితాశా! మరుడా! ఉన్నతుడా! శ్రీకరుడా!
చైతన్య వశంకరుడా! సౌందర్య స్వరూపుడా!
రారమ్మా దేవా! ఈ వసుమతి పాలింపుమోయీ!!

భరతవాక్యం:

శాంతిలోకమమ్మువమ్ము-శాంతి మనోహారి సుమ్ము
నేడె లెమ్ము, నేడె లెమ్ము-కాంతి రేఖకనుమ్ము, కనుము
అదె జీవన మహానంద సుఖసంపద చేకొనుమా!
ఈ వసంత మహోత్సవమె ఒరశాంతి ప్రసాదమ్ము.

నవభారత రాజ్యాంగం: స్థూలపరిశీలన

శ్రీ చిత్తజల్లు వరహాలరావు

స్వాతంత్ర్య సముపార్జనానంతరం భారతదేశం సాధించిన ఘన విజయాలలో ఒకటి భారత రాజ్యాంగ నిర్మాణం. భారత రాజ్యాంగ నిర్మాణ పరిషత్తు ప్రథమ సమావేశం 1916 డిసెంబరు 9 వ తేదీన జరిగింది. 1949 నవంబరు 26 వ తేదీతో రాజ్యాంగ రచన పూర్తి చేయబడింది. ఈ రచనలో అత్యంత ప్రధాన మగు పాత్ర నిర్వహించిన వ్యక్తి, స్వర్గీయ డాక్టరు అంబేడ్కరు. మన రాజ్యాంగం 1950, జనవరి 26 వ తేదీన అమల్లోకి వచ్చింది. 1947 ఆగస్టు 15 వ తేదీ, 1950 జనవరి 26 వ తేదీ యివి రెండూ, స్వతంత్ర భారత చరిత్రలో సువర్ణాక్షరాలతో వ్రాయదగిన చారిత్రాత్మక ప్రాధాన్యంగల దినాలు.

భారతదేశ పరిస్థితులననుసరించి, ప్రజల ఆకాంక్షలకు తగినట్లుగా ప్రపంచములోని ప్రజాస్వామ్య రాజ్యాంగాలలోని ప్రధాన విశేషాలను స్వీకరించి మన రాజ్యాంగ నిపుణులు నవభారత రాజ్యాంగాన్ని రచన చేశారు. ప్రధానంగా ఈ రాజ్యాంగ రచనకు తోడ్పడినవి— అమెరికన్, బ్రిటిష్ ఐరిష్ రాజ్యాంగాలు. అమెరికన్ రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు చెందిన భాగం; బ్రిటన్‌లోని పార్లమెంటరీ ప్రభుత్వపద్ధతి, బ్రిటిష్ ప్రభుత్వం చే మన దేశంలో ప్రవేశపెట్టబడిన 1935 చట్టం; మన రాజ్యాంగ రచనకు కొంతవరకు దోహదం చేశాయని చెప్పవచ్చు.

స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, మన సర్వతంత్ర స్వతంత్ర ప్రజాతంత్ర రిపబ్లిక్‌కు మూల స్తంభాలని, రాజ్యాంగమందలి, ప్రస్తావన (ప్రియాంబుల్) ద్వారా విశదమవుతోంది. ఇండియన్ యూనియన్‌లోని పౌరులందరిలో, యుక్తపూర్వకంగానూ చట్టబద్ధంగానూ ఎన్నికలలో ప్రకటించిన అభిప్రాయం మీద ఆధారపడిన ప్రజారాజ్యంగా భారతదేశం రూపొందాలన్నదే మన రాజ్యాంగానికి ప్రధాన ప్రాతిపదిక.

రాజకీయ చైతన్యం, విషయ పరిజ్ఞానంగల వివేకులగు ప్రజల అభిప్రాయంమీదనే ప్రజాతంత్ర విజయం ప్రధానంగా ఆధారపడి వుంటుంది. ఒక దేశంలోని ప్రజలను, వారి సంస్థలను, పాలక పాలితుల చపలచిత్తములచేగాక చట్టబద్ధంగా పరిపాలింప వలెనన్న, ఆ ప్రజలు తమ ప్రభుత్వ కార్యకలాపాలను, నిర్వహించేందుకు ఒక ప్రాథమిక చట్టాన్ని అమల్లోకి తీసికొని రావాలి. రాజ్యాంగ చట్టానికి విధేయులై దాన్ని గౌరవించి, దాన్ని నియమ నిబంధనలను శిరసావహించుట, ఆ దేశ పౌరులు నిర్వర్తించవలసిన పవిత్ర విద్యుక్త కర్తవ్యం. ఇది పౌరునికీ రాజ్యాంగ చట్టానికీ వుండే నిరంతర మగు బాదరాయణ సంబంధం.

పురాతన గ్రీకుదేశ చరిత్రలో, ప్రపంచ ప్రఖ్యాత తత్త్వవేత్త అగు సోక్రటీసు రాజ్యాంగచట్టం ప్రకారం, నాటి ముష్కర ప్రభుత్వం విధించిన మరణశిక్షను స్వాగతపూర్వకంగా అనుభవించేందుకైనా సిద్ధపడ్డాడు గాని, ప్రాణరక్షణకై మోసంచేసి జైల్నుండి పలాయనం చేయుటానికిమాత్రం విముఖత్వం సూచించాడు. దీన్నిబట్టి ఆ మహోన్నతుడు రాజ్యాంగ సూత్రాల ఉల్లంఘనం ఎంతటి దుష్కృత్యంగాను నేరంగాను పరిగణించాడో స్పష్టం. ఒక దేశ రాజ్యాంగంలో అన్యాయ శాసనాలుంటే, అవి ప్రజల శాంతియుత పురోగతికి ప్రతిబంధకములై అడ్డుతుంటే, అట్టి దురన్యాయ శాసనాలను చట్టబద్ధమగు ఆందోళన ద్వారానే సవరించాలి. ఇలాంటి రాజ్యాంగబద్ధమగు పోరాటాన్ని చేసిన వ్యక్తులు బ్రిటిష్ చరిత్రలో కోకొల్లలుగా కన్పిస్తారు. రాజా జాన్ నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగానే, మాగ్నాకార్టా అను పేరుగల స్వాతంత్ర్య ప్రదానపత్రాన్ని బ్రిటిష్ ప్రజలు సాధించారు; అక్రమమైన పన్ను విధింపుకు వ్యతిరేకంగా జాన్ హాంప్డన్; నిర్హేతుకంగా వ్యక్తిని అరెస్టుచేసే జనరల్ వారెంటుకు వ్యతిరేకంగా జాన్ విల్కీస్; ఐరిష్ కేథలిక్కుల రాజకీయ విమోచనకు పాటుపడ్డ డేనియల్ ఓకొన్నెల్; బానిసల విముక్తిని సాధించిన అబ్రహాంలింకన్ చరిత్రలో అమరులు.

ఏ ప్రజాస్వామ్య ప్రభుత్వానికైనా, రాజ్యాంగం ప్రాథమిక చట్టం. (Fundamental Law.) ఒక రాజ్యముయొక్క ప్రభుత్వాన్ని పరిపాలించే ప్రాథమిక శాసనాల సముదాయాన్ని రాజ్యాంగమని వ్యవహరించవచ్చు. (A constitution is a collection of fundamental rules and regulations according to which a state is to be governed.)

ప్రపంచంలోని రాజ్యాంగాలను రెండుభాగాలుగా విభజించవచ్చు.

1. లిఖితపూర్వక రాజ్యాంగాలు; లిఖితపూర్వకం గాని రాజ్యాంగాలు.

2 రిజిడ్ రాజ్యాంగాలు; ఫ్లెక్సిబిల్ రాజ్యాంగాలు.

8. యూనిటరీ రాజ్యాంగాలు. ఫెడరల్ రాజ్యాంగాలు.

4. పార్లమెంటరీ ప్రభుత్వపద్ధతి అమల్లోవుంటే రాజ్యాంగాలు; ప్రెసిడెన్షియల్ ప్రభుత్వపద్ధతి అమల్లో వుండే రాజ్యాంగాలు.

ప్రపంచంలో బ్రిటిష్ రాజ్యాంగమొక్కటే "వ్రాయబడని" రాజ్యాంగం. అలా అన్నంతమాత్రాన, బ్రిటిష్ ప్రజలకు రాజ్యాంగ సూత్రాలే లేవని అనడంగానీ, అలా అవగాహన చేసికోవడం గాని శుద్ధతప్పు. అప్పుడప్పుడు పార్లమెంటులోనూ, బ్రిటిష్ రాజుల చేత ఆమోదింపబడిన, మహాస్వాతంత్ర్య ప్రదానపత్రం (Magna carta 1215); హక్కుల పత్రం; (The Petition of Rights-1628); హెబియస్ కార్పస్ చట్టం; (The babeas corhus Act-

1679); ఆంగ్లజాతి స్వాతంత్ర్యానికి మ్యాగ్నాకార్టా పిదప అంతటి ప్రధానమైనదైన బిల్ ఆఫ్ రైట్స్–1689; అర్ధశతాబ్దంపైగా, (1721–1783 వరకూ) ఎన్నో అంతరాయాలను, ఉపద్రవాలను ఎదుర్కొని అభివృద్ధిచేయబడిన కేబినెట్ ప్రభుత్వపద్ధతి; జాన్ విల్‌కీస్‌ను జనరల్ వారెంటుద్వారా అరెస్టు చేసినప్పుడు అలాంటి వారెంటు వ్యక్తిస్వాతంత్ర్యానికి విరుద్ధమని కోర్టు ఇచ్చిన తీర్పులు, 1832 పార్లమెంటు ప్రాతినిధ్యానికి సంబంధించిన ప్రథమ సంస్కరణల చట్టం; రహస్యపు బాలెట్ చట్టం; ఇత్యాదిచట్టాలు, ఆనవాయితీలు, సంప్రదాయాలు, ఇవన్నీ కలిసి బ్రిటిష్ రాజ్యాంగం రూపం దాల్చుతూ, వాటిద్వారా నేటి ఆంగ్లప్రభుత్వం పరిపాలింపబడుతున్నదని మనం గుర్తించాలి.

బ్రిటిష్ రాజ్యాంగం యొక్క శైలి లిఖితపూర్వకంగాని రాజ్యాంగం. మిగతా అమెరికన్, స్విస్, కెనెడియన్, ఐరిష్, సోవియట్, ఫ్రెంచి, ఆస్ట్రేలియన్ ఇత్యాది రాజ్యాంగాలు లిఖితపూర్వకాలు. సవరణను ప్రతిపాదించి ఆమోదించుటకు ఏ రాజ్యాంగంలో మిక్కిలి కష్టసాధ్యమో, అలాంటి దానిని రిజిడ్ రాజ్యాంగమనీ; సవరణలు ప్రతిపాదించి సులభసాధ్యంగా ఆమోదించుటకు వీలున్న దానిని ఫ్లెక్సిబిల్ రాజ్యాంగమనీ అంటారు. అమెరికన్ రాజ్యాంగం రిజిడ్; బ్రిటిష్ స్విస్, భారతరాజ్యాంగాలు ఫ్లెక్సిబిల్. రాజ్యపరిపాలనాధికారం. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలమధ్య ఏ రాజ్యాంగం ప్రకారం పంపకమై విభజింపబడుతుందో, అట్టిదాన్ని ఫెడరల్ రాజ్యాంగమని, రాజ్యాధికారమంతా ఒకే ఒక కేంద్రప్రభుత్వం హస్తాల్లో వుంటే, అలాంటి దానిని యూనిటరీ రాజ్యాంగమనీ అంటారు. అమెరికా, సోవియట్ రష్యా, స్విట్జర్లాండ్, కెనడా, ఆస్ట్రేలియా ఇత్యాది దేశాలలో ఫెడరల్ రాజ్యాంగపద్ధతి అమల్లో వుంది. బ్రిటన్, ఫ్రాన్సు, ఇండియావంటి దేశాల్లో యూనిటరీ రాజ్యాంగం అమల్లో వుంది. అయితే, కొంతమంది రాజ్యాంగనిపుణులు, మన రాజ్యాంగాన్ని, ఫెడరల్ రాజ్యాంగమనిఅంటారు. ఈవిషయంలో భేదాభిప్రాయాలున్నాయి.

నవభారత రాజ్యాంగం లిఖితపూర్వకమైనది; సవరణలు ప్రతిపాదించి ఆమోదింపజేయుటకు సులభసాధ్యమైనది; రాజ్యాంగం ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార పంపిణీ జరిగినప్పటికీ, మన రాజ్యానికి (State) ఇండియన్ యూనియన్ అను నామకరణం చేయుటంవల్ల, మనది తప్పకుండా యూనిటరీ రాజ్యాంగమే. మన రాజ్యాంగంలో ప్రతిపాదింపబడిన రాష్ట్రీయ స్వయం పరిపాలనాధికారం ఛాయామాత్రమే. దేశానికి సంబంధించిన సర్వాధికారం కేంద్రప్రభుత్వంలో కేంద్రీకృతమై వుండడమే, దీనికి కారణం.

ప్రస్తావన

నవభారత రాజ్యాంగ చట్టం, ప్రస్తావనతో ప్రారంభించబడింది. ఈ ప్రస్తావన రాజ్యాంగనిర్మాతల భావాన్నీ, వాంఛలను, సాధించదలచిన లక్ష్యాలను స్పష్టపరుస్తోంది. "భారత ప్రజలము మేము, ఇండియాను సర్వతంత్ర స్వతంత్ర ప్రజాతంత్ర రిపబ్లిక్‌గా నెలకొల్పుటకూ, పౌరులందరికీ ఆర్థిక, సాంఘిక, రాజకీయ, న్యాయాన్ని; భావ, భావప్రకటన, విశ్వాస, మత ప్రార్థనా స్వాతంత్ర్యాన్నీ; సమానమగు అవకాశ ప్రతిపత్తులను చేకూర్చుటకునూ; పౌరులందరిలోనూ వ్యక్తిగౌరవాన్ని, జాతి ఐక్యతను అభివృద్ధిచేయునటి సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు తీర్మానించుకొని, 1949 నవంబరు 26-వ తేదీన మా రాజ్యాంగ పరిషత్తులో ఇందుమూలంగా ఈ రాజ్యాంగాన్ని ఆమోదించి శాసనం చేసి స్వీకరించాం." ఈ ప్రస్తావన రాజ్యాంగములోని నాలుగు ప్రధాన లక్ష్యాలను వివరించుతోంది.

1. అంతర్గత, బహిర్గత స్వాతంత్ర్యములను కలిగిన సర్వతంత్ర స్వతంత్ర రాజ్యమై, ఇండియన్ యూనియన్ ఉండాలి. (Sovereign)

2. దేశమందు ప్రజాతంత్ర ప్రభుత్వం నెలకొల్పబడాలి.

3. వంశ పారంపర్యంగా వచ్చే రాజరికం గాక, ప్రజలచే లేక ప్రజాప్రతినిధులచే ఎన్నుకోబడ్డ వ్యక్తియే భారత రిపబ్లికునకు అధిపతిగ వుండాలి.

4. వ్యక్తి గౌరవాన్ని, జాతి ఐక్యమును పటిష్ఠం చేసేందుకు వ్యక్తులమధ్య సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పాలని, రాజ్యాంగము నిర్దేశించింది.

పౌరస్వత్వం

భారత రాజ్యాంగంలో అత్యంత ప్రధానమైన భాగాలలో ప్రాథమిక హక్కులకు (Fundamental Rights) సంబంధించిన భాగం ఒకటి. ఈ హక్కులను గూర్చి వివరించబడిన యీ భాగంపై ప్రతి పౌరుడు నిశ్చయముగా శ్రద్ధాసక్తులను కేంద్రీకరించాలి. రాజ్యానికి (State), వ్యక్తికి మధ్యనుండే సంబంధబాంధవ్యం; ప్రభుత్వాధికార వ్యక్తిస్వేచ్ఛల సమన్వయం; ఇత్యాది విషయాలు అత్యంత ప్రధానమైనవి. ప్రభుత్వం ఏ పౌరుని విషయంలోనూ జాతి, కుల, మత, లింగభేద, జన్మస్థానాలు కారణంగా, లేక వాటిలో దేని కారణంగానైనా, ఏలాంటి విచక్షణను చూపకూడదని, రాజ్యాంగమందలి 15-వ సూత్రం స్పష్టపరుస్తోంది. వాక్, సభా, మత, ప్రార్థనా, అంతఃకరణ, పత్రికా స్వాతంత్ర్యాలను పౌరులకు రాజ్యాంగం గ్యారంటీ చేసింది. అయితే, ఈ హక్కులను రాజ్యభద్రతకు భంగం వాటిల్లనంతవరకే, పౌరులు కలిగివుంటారు. ప్రభుత్వాధికారానికీ, స్వేచ్ఛకీ మధ్య, నిరంతరం ఘర్షణవుంటూ వుంటుంది. ప్రభుత్వం తనపోలీసు, రక్షణబలాల ద్వారా అత్యంత విశాలము, శక్తివంతము అధికారాన్ని చలాయిస్తుంది గాబట్టి, అలాంటి అధికారంబారినుండి వ్యక్తి స్వేచ్ఛను రక్షింపవలసిన అవసరం ఎల్లప్పుడూ వుంటుంది. ఈ విధమగు రక్షణను పౌరునికి కల్పించుటే, ప్రాథమిక హక్కుల బాధ్యత.

మనదేశంలో తరతరాలనుండి కొంతమంది వ్యక్తులు, అంటరానివారుగా, అస్పృశ్యులుగా, పరిగణింపబడారు. వారిని సంఘదూరులుగా చేయడం జరిగింది. వారికి కనీసమగు సాంఘిక న్యాయంకూడా ప్రసాదింపబడలేదు. అలాంటివారికి, మనరాజ్యాంగం సాంఘిక న్యాయం కలుగజేయ సంకల్పించింది. ఈ విషయం, ప్రస్తావనలోనే స్పష్టీకరింపబడింది. ఏ పౌరుని కూడా, జాతి, మత, కుల కారణంగా షాపులలో, పబ్లిక్ హోటళ్ళలో, వినోదస్థలాల్లో,

ప్రవేశించేందుకు ఎట్టివిశేషం వుండరాదనీ, పబ్లిక్ భవనాలు, చెరువులు, స్నానవాటికలు, వినోదస్థలాలు, మున్నగువాటిని ప్రతివారూ వుపయోగించుటకు హక్కున్నదనీ, చాటిచెప్పింది. తరతరాలుగా, కులతత్వం, అస్పృశ్యత, అధిక, అధమ, కులములనే వ్యత్యాసంలాంటి సాంఘిక దురాచారాలవల్ల, వెనుకబడిన వర్గాలు, ప్రధానంగా హరిజనులు అసంఖ్యాక కష్టనష్టాలకు గురయ్యారు. అందువల్ల, అట్టి పాలనుండి, వారిని తప్పించేందుకు, రాజ్యాంగం సాంఘిక న్యాయాన్ని సర్వోన్నతంగా ప్రసాదించింది. వ్యక్తిగౌరవాన్ని జాతిఐక్యతనూ, వ్యక్తులమధ్య సౌభ్రాత్రాన్ని పెంపొందించేవిగానే సూత్రము ఉద్దేశానికి. రాజ్యాంగం కలుగజేయదలచిన సాంఘిక న్యాయం అనుగుణ్యంగానే వుంది.

వ్యక్తి, ప్రైవేటు ఆస్తిని కలిగి వుండడానికీ, ఆస్తిని ఆర్జించడానికీ, అన్యాక్రాంతం చేయడానికీ, రాజ్యాంగం హక్కునిచ్చింది. ఒకవేళ, ప్రజాయోగక్షేమం దృష్ట్యా, ప్రభుత్వం వ్యక్తిగతమగు ప్రైవేటు ఆస్తిని, స్వాధీనం చేసికొన్నప్పుడు, ఆ వ్యక్తికి, నష్టపరిహారాన్ని తప్పక యివ్వాలని శాసించింది. వ్యక్తులు అమ్మకం, వెట్టిచాకిరీవంటి నిర్బంధ శ్రామికపద్ధతులు నిషేధించబడ్డాయి. అలాగే, అస్పృశ్యత నిషేధింపబడ్డది.

రాజ్యాంగం యీ ప్రాథమిక హక్కులను గ్యారంటీ చేసినప్పుడు, వాటిని వ్యక్తిగానీ, సంస్థగానీ, ప్రభుత్వంగానీ, అపహరించేందుకు లేదా అమలుపరచ నిరాకరించినప్పుడు, ఆ ప్రాథమిక హక్కులను అమలుజరుపుటకు, సుప్రీం కోర్టు, హైకోర్టువంటి ఉన్నత న్యాయస్థానాలకు అధికారమివ్వబడింది. వ్యక్తులు, సంస్థలు ప్రభుత్వం హరించిన ప్రాథమిక హక్కులను, వ్యతిరేకంగా ప్రవర్తించినప్పుడు హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, కోవారంటో, సర్షియోరారి, అనబడు రిట్టులద్వారా వాటిపై కోర్టులో దావా వేసి రాజ్యాంగం తమకు భద్రపరచిన హక్కులను సాధించవచ్చును. ఈ రిట్టులన్నిటిలోనూ, హెబియస్ కార్పస్ రిట్టు వ్యక్తిస్వేచ్ఛని పరిరక్షించు ముఖ్యసాధనంలాంటిది. ఈ రిట్టునకు ల్యాటిన్ భాషలో "వ్యక్తిని రప్పించుకొనవచ్చును" అని అర్థం. క్రీ. శ. 1660_1685 వరకూ, ఇంగ్లండును పాలించిన రెండవ ఛార్లెసు, ఏ కారణం చూపించకుండా, తనకు తోచినప్పుడల్లా యిష్టంలేని వ్యక్తులపై దొంగకేసులు బనాయించి జైలులో వుంచుతుండడంవల్ల, వ్యక్తిస్వాతంత్ర్య స్వేచ్ఛను రాచరిక నిరంకుశత్వంనుండి రక్షించేందుకు 1679 లో కేవలియర్ పార్లమెంటు ఈ చట్టాన్ని ఆమోదించింది. దీని ప్రకారం. ఏ వ్యక్తినీ విచారణలేకుండా అక్రమంగా జైలులోవుంచుట చట్టవిరుద్ధం. ఎట్టి ఆలస్యం చేయకుండా, ఖైదీలను, వారు చేసిన నేరాల్ని విచారించి తీర్పునిచ్చేందుకు కోర్టు యెదుట హాజరుపరచాలి. ప్రభుత్వం, లేక ప్రభుత్వోద్యోగులు, నేరారోపణగానీ, తీర్పుగానీ లేకుండా ఏ వ్యక్తినైనా, జైల్లో వుంచితే ఈరిట్ ను ప్రయోగించవచ్చు. అలాంటి వ్యక్తిపై మోపిన కేసును త్వరగా కోర్టుముందు విచారణకు తెచ్చుటయే దీని వుద్దేశ్యం.

ప్రభుత్వం తన అధికార పరిమితులను హద్దుమీరి, న్యాయమూర్తివలె ప్రవర్తించుచున్నప్పుడు, యింకా ఆ హద్దులను దాటి, ముందుకు సాగిపోకుండా అడ్డుపెట్టు కోర్టు ఆదేశాన్ని "ప్రొహి



పల్లె పడతులు — [illegible] వర్మ

"రిట్" (పరిశీలన) అంటారు. ప్రభుత్వానికి గాని, దాని సంస్థలకు గాని, కోర్టు ఇచ్చే ఆదేశాన్ని మాండమస్ అని పిలుస్తారు. ప్రభుత్వంగాని, ప్రభుత్వోద్యోగులుగాని, ఒక వ్యక్తిని శిక్షించుటకు గల తగిన కారణాన్ని చూపించమని కోర్టు ఆజ్ఞాపించడాన్ని "కో వారంటో" అంటారు. ఈ రిట్టులలో ఏదైనా ఒకదాన్ని ఉపయోగించుకొని, ప్రభుత్వంవల్ల గానీ, దాని సంస్థలవల్ల గానీ, వ్యక్తులవల్ల గానీ తమకున్న ప్రాథమిక హక్కులలో, ఏ ఒకదానికైనా అన్యాయం సంభవించిందని అనుకొన్న పౌరుడు, తనకు జరిగిన అన్యాయానికి పరిహారం పొందుటకు, దానికి నష్టపరిహారం కూడా సంపాదింప వచ్చును.

కేంద్ర ప్రభుత్వం - దాని సంస్థలు

ప్రభుత్వ మనగా శాసన నిర్మాణ (లెజిస్లేచర్), కార్యనిర్వాహక (ఎగ్జిక్యూటివ్), న్యాయాధికారం (జుడీషియరీ) కర్తవ్యాలు నిర్వహించే సమిష్టి సాధనం. ప్రభుత్వాన్ని రాజ్యమని పొరపాటు పడవచ్చును. రాజ్యానికి (State), ప్రభుత్వానికి (Government), మధ్య తేడా స్పష్టంగా వుంది. రాజ్యంయొక్క నాలుగు ప్రధాన అంశాలలో ప్రభుత్వం ఒకటి మాత్రమే. 1. జనాభా; 2. భూభాగం; 3. ప్రభుత్వం; 4. సార్వభౌమాధికారం; అని ఈ నాలుగు అంశాలు రాజ్యాన్ని ఏర్పరుస్తాయి. ప్రభుత్వానికి రాజ్యానికి మధ్య భేదాన్ని స్పష్టంగా వుంచేటు, ఫాసిజానికి అందులో స్థానం లేదు, వ్యక్తి స్వతంత్రం కన్న ప్రభుత్వ ప్రాముఖ్యం, మొదలైనవి నశించాయి. ముస్సోలినీ, హిట్లర్, ఫాసిస్టు రాజ్యంలో... మొదలైన నియంతలు, సోషలిస్టు, రూసో, హెగెల్ లాంటి వారు, యీ వ్యత్యాసం గుర్తించలేదు.

రాష్ట్రపతి

భారత రాజ్యాంగంలో కూడా ప్రతిపాదించబడిన కేంద్ర ప్రభుత్వం, దానికుండిన వివిధ సంస్థలను పరిశీలింతాము. భారత రిపబ్లిక్ అధిపతికి, రాష్ట్రపతియని, అధ్యక్షుడని పేరు. రాజ్యాంగ శాసనం ప్రకారం సర్వాధికారం (overeign authority) యీయన వశంలో నిహితమైవుంది. 53-1 వ ఆర్టికల్ ప్రకారం భారత ప్రభుత్వ కార్య నిర్వాహక కర్తాధికారం యీయన వశంలో వుంది. దీన్ని యీయన స్వయంగా గాని, లేక తనక్రిందనున్న ప్రభుత్వోద్యోగుల ద్వారా గాని, అమలు జరుపుతారు. ఇండియన్ యూనియన్‌లోని రక్షణ బలాలకు కూడా ఈయనే అధిపతి.

పార్లమెంటుకు చెందిన ఉభయసభలలోని సభ్యులూ, రాష్ట్ర శాసనసభలలోని ఎన్నుకోబడిన సభ్యులూ కలిసి ఏర్పడిన ఎలక్టోరల్ కాలేజి, భారత రిపబ్లిక్ అధ్యక్షుణ్ణి ఎన్నుకొంటుంది. ఈ ఎన్నికలో, అల్పసంఖ్యాకవర్గాలకు కూడా స్థానముంటుంది. దామాషా ప్రాతినిధ్య పద్ధతి ప్రకారం, సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు ద్వారా యీ ఎన్నిక జరుగుతుంది. ఎన్నికల ఫలితాలు వేసిన లెక్కల ప్రకారం. ఓటర్లయొక్క అభిమతాన్ని రాష్ట్రపతి పదవి ఎన్నికకు నిలబడ్డ ఏ అభ్యర్థి అధికంగా సంపాదించుకొంటాడో, అతడు ఎన్నికైనట్లు ప్రకటించబడతాడు.

రాష్ట్రపతి పదవీకాల పరిమితి ఐదు సంవత్సరాలు. ఆయన మరణించినప్పుడైనా, రాజీనామా చేసినప్పుడైనా, పార్లమెంటు అభిశంసన తీర్మానాన్ని ఆమోదించినప్పుడైనా, ఈ కాలపరిమితి ముందుగానే రద్దుచేయబడుతుంది. 35 ఏండ్ల వయస్సు గలిగి, లోక్‌సభకు ఎన్నుకోబడేందుకు అర్హుడైన ఏ భారతీయ పౌరుడైనా ఈ పదవికి అర్హుడే.

పార్లమెంటులోని ఉభయసభల్లో, ఏ ఒక్కదానిలోనూ, ఆయన సభ్యుడు కాకపోయినప్పటికిని, ఆయన్ని భారత పార్లమెంటులో ఒక భాగంగానే రాజ్యాంగం పరిగణించింది. పార్లమెంటు ఆమోదించిన శాసనాలన్నింటిపై, రాష్ట్రపతి ఆమోద ముద్రను వేయాలి. అలా ఆయన ఆమోదముద్రను పొందనిది, శాసనం కాజాలదు. అలాగే, ఆర్థిక సంస్థలలోని లెజిస్లేచర్లు లేక రాష్ట్ర మండలులు, ఆమోదించిన బిల్లులు, చట్ట రూపం దాల్చడానికి ముందు ఆయన ఆమోదించాలి. ఇంతటి ప్రతిష్ఠ గల్గినప్పటికీ, రాష్ట్రపతి భారత ప్రభుత్వ కార్యనిర్వాహక ముఖ్యాధిపతి మాత్రమే. పార్లమెంటరీ ప్రభుత్వ పద్ధతి, అమెరికాలోని ప్రెసిడెన్షియల్ ప్రభుత్వ పద్ధతి రెండూ మన రాజ్యాంగంలో మిశ్రమం చేయబడ్డాయి. పేరుకు ఏకవ్యక్తి పాలనలో అమెరికాలోని అధ్యక్షునివలె మన రాజ్యాంగంలో ప్రతిపత్తి కలిగివున్నా కేవలం నామమాత్రమే. ప్రపంచమందలి ఏ రాజ్యాధిపతికీ లేని విశేషాధికారాలు ఆయనకు ప్రసాదించబడివున్నాయి. కాని భారత రాష్ట్రపతి చరిత్ర ఏర్పాటు కొరకు ప్రభుత్వాధిపతి అయినా, నామమాత్రంగా లేక నామమాత్రపు వాడు.

"రాజ్యాంగ బద్ధ ప్రభుత్వ విధానం క్రింద ఆయన ప్రతి విషయంలోను మంత్రివర్గం యిచ్చే సలహాను అనుసరించాలి. మంత్రులతో అనవసర అభిప్రాయభేదం వస్తే ఆయన రాజీనామా చేయవలసి వుంటుంది. దర్బారు మర్యాదలకు సంబంధించిన ఆయన కార్యకలాపములు ముఖ్యమైనవి. ఇంగ్లండులోని రాజు లేక రాణిలాగ ఆయన రాజ్యానికి (దేశానికి) అంతటికి ప్రతినిధి." (ప్రాఫెసర్ శ్రీనివాసన్) బ్రిటిష్ రాజ్యాంగం ప్రకారం, బ్రిటిష్ రాజు (లేక రాణి) ఎట్లాగో, మన రాష్ట్రపతికూడా అంతే. ఒక విషయంపై బ్రిటిష్ పార్లమెంటు, మంత్రివర్గం తన ఆమోదాన్ని, పంపినప్పటికీ బ్రిటిష్ రాజ్యాధినేత కూడా అంగీకరించాలి. ఎందుకంటే అంగీకరించకుండా చేసేదేమీ లేదు గనుక. అలాగే, కేంద్ర మంత్రివర్గం తన సంతృప్తి, ఆమోదాన్ని ఒక ప్రధానవిషయంపై తెలిపితే, తప్పనిసరిగా భారత రాష్ట్రపతి ప్రకటించడం రాజ్యాంగం ప్రకారం సాధ్యంకాని విషయం. ఈ విషయాన్ని భారత ప్రధానమంత్రి ఒకసారి స్పష్టం చేయడం జరిగింది.

పార్లమెంటుని శాసనసభ సమావేశపరచడం, విలంబన, శిక్షాపరిహారం, శిక్షను తగ్గించడం లాంటి అధికారాలు రాష్ట్రపతికి వున్నాయి. కేంద్రప్రభుత్వ మంత్రివర్గ నిర్మాణంలో, ఆయనకు పాత్ర వున్నది. లోక్‌సభలో మెజారిటీ వున్న పార్టీ నాయకుని ఆయన ప్రధానమంత్రిగా నియమిస్తారు. కేంద్రంలో ఉన్నది,

లోక్ సభా విశ్వాసాన్ని చూరగొని, ఆ సభకు బాధ్యత కలిగివున్న మంత్రివర్గం కాబట్టి, ప్రతి విషయంలోను కేంద్ర మంత్రివర్గం యిచ్చిన సలహాను అనుసరించాలి. మంత్రివర్గ నిర్ణయాలతో ఏకీభవించలేకపోతే, పదవినుండి బయటికి రావాలి.

ఉపరాష్ట్రపతిని, పార్లమెంటులోని ఉభయ సభలూ, ఒకే సమావేశంలోకూడి, సింగిల్ ట్రాన్స్ఫర్ బుల్ ఓటు ద్వారా, దామాషా ప్రాతినిధ్యం ప్రకారం ఎన్నుకొంటారు. మరణంవల్లగానీ, రాజీనామా యివ్వడంవల్లగానీ, రాష్ట్రపతిస్థానంలో ఖాళీ ఏర్పడితే, మళ్ళీ కొత్త రాష్ట్రపతిని ఎన్నుకొనేంతదాకా, రాష్ట్రపతి తరఫున ఈయనే పనిచేస్తాడు. అపుడు రాష్ట్రపతికుండే అధికారాలన్నీ యీయనకుంటాయి. సాధారణంగా, రాజ్యసభకు యీయన అధ్యక్షుడుగా వుంటాడు. పదవీ కాలపరిమితి 5 సంవత్సరాలు. అమెరికాలో అధ్యక్షుని పిదప ఉపాధ్యక్షుడు వున్నట్టే, మన దేశంలోకూడా రాష్ట్రపతి పిదప ఉపరాష్ట్రపతి పదవిని ప్రవేశపెట్టారు. ఐతే, ఈ పదవుల్లో నామమాత్రమగు పోలిక వుంది గాని, వాస్తవానికి అమెరికాలోని అధ్యక్ష ఉపాధ్యక్షులకూ, మన రాష్ట్ర, ఉపరాష్ట్రపతులకూ అధికారాల్లోమటుకు ఏమాత్రం సామ్యంలేదు.

కేంద్ర ప్రభుత్వంలో మామూలుగా శాసనాలను చేయునది పార్లమెంటు. ఐనా, రాజ్యాంగంలోని 123 వ ఆర్టికల్ ప్రకారం, రాష్ట్రపతికి, శాసన నిర్మాణ విషయంలో అసాధారణాధికారాలు యివ్వబడ్డాయి. పార్లమెంటు ఉభయసభలు సమావేశమై వున్నపుడుగాక, ఏ యితర సమయంలోనైనా, తాను సత్వరంగా చర్య తీసికోవాల్సిన విపరీత విపత్కర పరిస్థితులు ఏర్పడ్డాయని నమ్మినయెడల, అపుడు ఆయన యీ అసాధారణాధికారాలను వుపయోగించి, ఆర్డినెన్సులను జారీచేస్తాడు. వాటికి, పార్లమెంటు ప్యాస్ చేసిన చట్టములకున్నంతబలం, అధికారముంటుంది. కాని, అలాంటి ప్రతి ఆర్డినెన్సును పార్లమెంటుయొక్క ఉభయసభలముందు ప్రవేశపెట్టవలయును. పార్లమెంటు సమావేశమైన పిమ్మట, 6 వారాల అనంతరం, ఆ ఆర్డినెన్సు వర్తించకుండా నిలిచిపోవును; లేక, ఆ వ్యవధి గడువకపూర్వమే, ఆ ఆర్డినెన్సుకు అసమ్మతి తెలియజేస్తూ, పార్లమెంటు ఉభయసభలూ తీర్మానాలు చేస్తే, దానికి ఏబలమూ వుండదు.

భారత ప్రభుత్వానికి న్యాయశాస్త్ర (లీగల్) సంబంధమగు విషయాలలో సలహా యిచ్చే వుద్యోగిని, ఇండియా ఎటార్నీ జనరల్ అని పిలుస్తారు. ఈయన రాష్ట్రపతిచే నియమింపబడి, ఆయన అనుగ్రహ పర్యంతం, తన పదవిలో నుండును. రాష్ట్రపతి, అప్పుడపుడు తనకు నిర్దేశించిన న్యాయశాస్త్ర సంబంధమగు కర్తవ్యాలను, నిర్వహించాలి. భారత ప్రభుత్వం, వాదిగాగాని, ప్రతివాదిగాగాని, ఏ కేసులోనైనా పాల్గొన్నప్పుడు, కోర్టులో ప్రభుత్వప్రతినిధిగా ఈయన వాదిస్తాడు.

భారత రాజ్యాంగంలోని 74వ ఆర్టికల్ ప్రకారం, ఇండియన్ యూనియన్ యొక్క కార్యనిర్వాహక అధికారాలను ఆచరణలో పెట్టేందుకూ, రాష్ట్రపతికి సహాయపడుటకూ, సలహా నిచ్చుటకు, లోక్ సభకు పూర్తి బాధ్యతను కలిగివున్న ఒక మంత్రివర్గం వుంటుంది. దానిలో ప్రధానమంత్రి ముఖ్యుడు. ప్రధాన మంత్రిని రాష్ట్రపతి నియమించును. ప్రధానమంత్రి సలహాతో, యితర మంత్రులను కూడా నియమించును. రాష్ట్రపతి, అనుగ్రహ పర్యంతం, ఆ మంత్రులు పదవుల్లో వుంటారు. బాధ్యతాయుత ప్రభుత్వానికి సంబంధించిన సూత్రాలను, కన్వెన్షనులనూ పాటిస్తూ, మంత్రివర్గం పనిచేస్తుంది.

పార్లమెంటు

రాజ్యాంగంలోని 79వ ఆర్టికల్, యూనియన్ పార్లమెంటును గూర్చి వివరించింది. పార్లమెంటులో, రాష్ట్రపతి అంతర్భాగంగా చేయబడ్డాడు; దీనిలో లోక్ సభ, రాజ్యసభ అనే రెండు సభలుంటాయి.

లోక్ సభ, ఇండియన్ యూనియన్లోని ప్రజల కందరికీ ప్రతినిధి. బ్రిటిష్ పార్లమెంటులోని కామన్సు సభకీ, లోక్ సభకీ, చాల సామ్యములున్నాయి. వివిధ రాష్ట్రాలలో, వయోజనులగు (ఓటు చేయుటకు అర్హులు) ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డ 500 మంది సభ్యులు దీనిలో వుంటారు. ఈ సభా కాలపరిమితి 5 సంవత్సరాలు. 25 సంవత్సరాలు గడచివుండి, భారత పౌరసత్వాన్ని కలిగియుండి, రాజ్యాంగం నిర్దేశించిన అనర్హతలులేకుండిన ఏ అభ్యర్థియైనా, ఈ సభకు సభ్యుడుగా ఎన్నిక కావచ్చు.

ప్రజలకుగాక, రిపబ్లికులోని వివిధ రాష్ట్రాలకు రాజ్యసభ ప్రాతినిధ్యం యిస్తోంది. విజ్ఞానశాస్త్రం, సారస్వతం, కళ, సాంఘిక విషయాలలో పాండిత్యాన్ని, అనుభవాన్ని గడించిన 12 గురు సభ్యులు, రాష్ట్రపతిచే ఈ సభకు నామినేటు చేయబడతారు. ఈ సభకు చెందిన మిగతా సభ్యులంతా, దామాషా ప్రాతినిధ్యం ప్రకారం సింగిల్ ట్రాన్స్ఫర్ బుల్ ఓటుద్వారా ఎన్నికవుతారు. దీనిలో 238 సభ్యులకు మించకుండా వుండును. భారతీయ పౌరుడుగావుండి, 30 సంవత్సరాలవయస్సు గలిగిన వ్యక్తి, ఈ సభకు ఎన్నిక కావచ్చు. ఐతే, పిచ్చివారూ, దివాలాదారులూ, ప్రభుత్వోద్యోగులూ, పార్లమెంట్లోని ఏసభ సభ్యత్వానికైనా, అనర్హులు. రాజ్యసభను డిసాల్వ (రద్దు) చేయడానికి వీల్లేదు. ప్రతి రెండు సంవత్సరాలకొకసారి, ఈసభలోని మూడవవంతు సభ్యులు, వీలైనంత త్వరలో రిటైర్ అవుతారు.

రాజ్యాంగమందలి, 85 ఆర్టికల్ ప్రకారం, పార్లమెంటు ఉభయసభలు, ప్రతి సంవత్సరం కనీసం రెండుసార్లైనా సమావేశమగుటకు ఆహ్వానింపబడాలి. ఏ రెండు సమావేశాలమధ్య 6 మాసాల కంటె అధికవ్యవధి వుండరాదు. ఐతే, రాష్ట్రపతి, తనకు యుక్తమని తోచినపుడెల్ల, పార్లమెంటునుగానీ, లేక ఉభయసభలలో దేనినైనా గానీ ఆహ్వానించవచ్చును.

పార్లమెంటు అధికారాలు

1. రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వానికి అప్పగించిన అంశాలపై ఇండియన్ యూనియన్ కంతటికి వర్తించే శాసనాలను చేసే అధికారం;

2. కేంద్ర ప్రభుత్వానికి విధానాలను సిఫారసు చేస్తూ తీర్మానాలు చేసే అధికారం; ఐతే ఈ సిఫారసులను ప్రభుత్వం తప్పకుండా అనుసరించాలనే నిర్బంధం మాత్రం లేదు.

3. ప్రభుత్వం పన్నుల రూపంలో ధనాన్ని వసూలు చేయడానికి, ఆయా ప్రభుత్వశాఖలు ప్రజోపయోగకరమగు పనుల నిమిత్తం ఖర్చు చేయడానికి అవసరమగు ధనాన్ని మంజూరు చేయడం.

పన్నులు విధించడానికి, ఖర్చు పెట్టడానికి ప్రభుత్వమే ప్రతిపాదనలు చేస్తుంది. పార్లమెంటుగానీ, దానిలోని ఏ సభ్యుడుగానీ ఈ ప్రతిపాదనలు చేసేందుకు వుపక్రమించకూడదు. ఐతే, సాంవత్సరిక పన్నులు, వ్యయం. యిత్యాది వ్యవహారాలు మాత్రం పార్లమెంటు ఓటుద్వారా ప్రతిసంవత్సరం పొందాలి. ఈ క్రింది వాటిని మాత్రం పార్లమెంటు తన ఓటుద్వారా మంజూరు చేయ నవసరం లేదు.

(ఎ) రాష్ట్రపతియొక్క ఎమాల్యుమెంట్సు (వేతనాలు), బత్తెలు, తదితర వ్యయాలు.

(బి) రాజ్యసభ అధ్యక్ష, ఉపాధ్యక్షులయొక్క, లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్లయొక్క జీతబత్తెలు.

(సి) భారత ప్రభుత్వం బాధ్యత వహించిన ఋణాలు, వాటి కయ్యే వడ్డీ, నిక్షేపనిధి మున్నగునవి.

(డి) సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల జీతాలు, బత్తెలు, పింఛనులు.

(ఇ) ఇండియా ప్రభుత్వ కంట్రోలరు — ఆడిటర్ జనరల్ కు ఇచ్చే జీతబత్తెలు.

(ఎఫ్) కోర్టుల నిర్వహణకయ్యే ఖర్చులు.

(జి) సంచితనిధి (కన్‌సాలిడేటెడ్ ఫండ్) నుంచి చెల్లించాలని రాజ్యాంగంగాని, పార్లమెంటుగానీ ప్రకటించిన ఋణాలు.

పైన ఉదాహరించబడిన, యీ ఖర్చులు శాశ్వతమైనవి, తప్పనివి. అందుచేత పార్లమెంటు ఓటుతో నిమిత్తం లేనివి. వీటిని సంచితనిధినుండి భరించాలి.

ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన చర్చ ద్వారా, పార్లమెంటు ప్రశ్నల సమయంలో తీర్మానాల ద్వారా, ప్రభుత్వాన్ని, మంత్రులను, ఆయా అంశాలలో పరిశీలించి ప్రశ్నిస్తుంది. మంత్రివర్గ విధానాలు, మంత్రుల పరిపాలన, లోక్‌సభకు అంగీకార యోగ్యం కాకుండా వున్నప్పుడు ఆ సభ ప్రతికూలమగు ఓటుద్వారాగాని, మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని పాస్ చేయడం ద్వారాగాని మంత్రివర్గాన్ని పదవినుంచి తొలగించగలదు.

కేంద్ర న్యాయాధికారవర్గం—సుప్రీం కోర్టు

ఇండియన్ యూనియన్‌లోని న్యాయనిర్వహణ వ్యవస్థ అంతా సుప్రీంకోర్టుచే నడుపబడుతుంది. ఈ కోర్టుయొక్క కార్యకలాపాలూ, వివిధ సమస్యలపై యివ్వబడిన తీర్పులూ, రికార్డు చేయబడి సాక్ష్యంగా ఉదాహరింపబడతాయి (Court of Record). కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మధ్య వుత్పన్నమైన వివాదాలనుగానీ; కేంద్రప్రభుత్వం కొన్ని రాష్ట్రప్రభుత్వాలూ ఒకవైపూ, మరికొన్ని రాష్ట్రప్రభుత్వాలు యింకొకవైపున వుండగా ఏర్పడిన వివాదాలనుగానీ; రాష్ట్రములమధ్య ఏర్పడ్డ వివాదగ్రస్త సమస్యలనుగానీ; చట్టం లేక యదార్థం—(Law or fact) వీటికి సంబంధించిన న్యాయశాస్త్ర సమస్యలనుగాని విచారించి తీర్పు యిచ్చేందుకు సుప్రీంకోర్టుకు సర్వాధికారం వుంది. ఏ రాష్ట్రమందలి హైకోర్టు యిచ్చిన తీర్పులపైనా, డిక్రీలు మున్నగు వ్యవహారాలపైనా, వ్యక్తులుగాని, సంస్థలుగానీ ఈకోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు (Court of Appeal). సివిలు, క్రిమినలు, వ్యవహారాలపైనా, రాజ్యాంగ చట్టానికి సంబంధించిన వివాదగ్రస్త సమస్యలు యిమిడివున్నాయని ఏ రాష్ట్ర హైకోర్టైనా సర్టిఫై చేసినట్లయితే అలాంటి ప్రధాన సమస్యలపైనా ఈ కోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు. రాజ్యాంగ చట్టంలోని 141—142 ఆర్టికల్స్ ప్రకారం సుప్రీంకోర్టుచే ఆమోదింపబడిన శాసనాన్ని తీర్పుని, ఇండియన్ యూనియన్‌లోని కోర్టులన్నీ శిరసావహించాలి. ఈ కోర్టుయొక్క తీర్పులూ, డిక్రీలు, ఆదేశాలు. ఇండియన్ యూనియన్ అంతటా అమలుచేయబడాలి. ఏ వ్యక్తినైనా హాజరగునట్లు చేయడానికి, ఎలాంటి దస్తావేజులనైనా ప్రవేశింపచేయడానికి, తనకు జరిగిన అవమానాన్ని (Contempt of Court) విచారించి వ్యక్తులను లేక సంస్థలను శిక్షించడానికి ఈ కోర్టుకు సర్వాధికారమున్నది.

సుప్రీం కోర్టుతో సమాలోచించడానికి, రాష్ట్రపతికి అధికారము ఇవ్వబడింది. ఒక అసాధారణమగు శాసనం, లేదా యదార్థము (Law or Fact) నకు సంబంధించిన సమస్య ఉత్పన్నమైనదని గానీ, ఉత్పన్నం కావచ్చునని గానీ, రాష్ట్రపతికి తోచినప్పుడే ఆయన ఈ కోర్టుతో సమాలోచించును. ఇలాంటి విషయాలపై సుప్రీంకోర్టు తన అభిప్రాయాన్ని రాష్ట్రపతికి నివేదించ "వచ్చును" అని అనడంద్వారా రాజ్యాంగం జాగ్రత్తపడినది. అంతేకాని "తెలపాలి" అని అనలేదు. ఎందుచేతనంటే, రాష్ట్రపతి చేసే అలాంటి సమాలోచన ద్వారా సుప్రీంకోర్టుయొక్క స్వేచ్ఛకు, నిష్పాక్షిక ప్రవర్తనకు భంగం వాటిల్లవచ్చు.

కార్య నిర్వాహక వర్గాధికారం దాడినుండి, న్యాయాధికారవర్గం లేక కోర్టుల స్వేచ్ఛను, (Independence of the Judiciary from the raid of the Executive) రక్షించేందుకు జడ్జీల జీతబత్తెలు, పింఛను నిర్వహణకయ్యే వివిధ ఖర్చులు. పార్లమెంటు ఓటుకు పెట్టకుండా, వీటిని నేరుగా కన్‌సాలిడేటెడ్ ఫండు—సంచిత నిధి—ద్వారా చెల్లించేందుకు రాజ్యాంగంలో ఏర్పాటు చేయబడింది. ఎగ్జిక్యూటివ్ అధికారవర్గంనుండి జ్యుడీషియరీ స్వాతంత్ర్యాన్ని కాపాడదలచిన ప్రతి, ప్రజాతంత్ర రాజ్యాంగంలోనూ యిలాంటి ఏర్పాటు చేసి తీరతారు.

సుప్రీం కోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి, అనుబంధ సాధారణ న్యాయమూర్తులు వుంటారు. ప్రధాన న్యాయమూర్తి సలహా తీసుకుని, రాష్ట్రపతి ఇతర న్యాయమూర్తులను నియమిస్తారు. 65 సంవత్సరాల వయస్సు వచ్చేదాకా వీరు పదవిలో వుంటారు. నిరూపితమగు దుష్ప్రవర్తన, అసమర్థత, అనే కారణాలను ఆధారంగా ఒక న్యాయమూర్తిని పదవి నుంచి తొలగించవచ్చును. పార్లమెంటులోని ఉభయ సభలూ, ఒకే సమావేశంలో హాజరైవున్నవారిలో ఆ సమావేశంలోని సభ్యులలో అధికసంఖ్యాకులచేతను, ఆ సమావేశానికి

హాజరైన మొత్తం సభ్యులలో ఓటు చేయువారిలో అధిక సంఖ్యచేత ఆ తీర్మానం ఆమోదింపబడి దానిని రాష్ట్రపతికి సమర్పించిన పిదప నే తప్ప. సుప్రీం కోర్టు న్యాయమూర్తిని పదవీచ్యుతుని గావించుటకు వీల్లేదు. న్యాయమూర్తి యొక్క స్వేచ్ఛను పర్యవసానము అధికార వర్గం దాడినుండి భద్రపరచుటకే యింతటి అసాధారణమగు ఏర్పాటును రాజ్యాంగం చేసింది.

ప్రజాధనం - రాజ్యాంగం అదుపు

“ధనమూల మిదమ్ జగత్” అనే ప్రాచీన అభ్యోక్తి ప్రకారం లోకవ్యవహారమంతా ప్రధానంగా ధనంమీదనే ఆధారపడి వుంది. యూనియన్ పార్లమెంటు కేంద్రప్రభుత్వానికీ, వివిధరాష్ట్రాలలో వున్న శాసనసభలు రాష్ట్ర ప్రభుత్వాలకీ, దైనందిన ప్రభుత్వ పరిపాలనా నిర్వహణకొరకు, అవసరమగు ధనాన్ని ప్రజల తరఫున మంజూరుచేస్తాయి. సైన్యం, పోలీసుశాఖ, సెక్రటేరియట్ ఉద్యోగ బృందం, జిల్లా ఆఫీసులు, మొదలగు వివిధప్రభుత్వ కార్యనిర్వాహక వర్గశాఖలను నిర్వహించేందుకూ, విద్యాసంస్థలు, ప్రజా ఆరోగ్యము కాపాడుట, హాస్పిటళ్ళ నిర్వహణ, రోడ్లు, బావులు, మున్నగు ప్రజోపయోగకరమగు కార్యములకు, కేంద్ర రాష్ట్ర శాసనమండలులు ధనాన్ని మంజూరు చేయును.

పన్ను చెల్లించే, ప్రభుత్వం కోరిన ఋణాలను చందా రూపంగా ఇచ్చేప్రజలు కూడా వారే. అంచేత, ఏ కార్యనిర్వహణ కోసం, ప్రభుత్వం ధనాన్ని మంజూరుచేయుమని కోరిందో ఆ పనుల కొరకే ప్రభుత్వం ఖర్చుపెట్టిందా, లేదా యని పరిశీలించుటకు; గ్రాంటు చేసిన మొత్తాలను పొదుపుగా వాడిందా లేక దుబారాగా ఖర్చుపెట్టిందా అని చూచుకోవడం వారి కర్తవ్యాలు. రాజ్యాంగ చట్టం, ప్రజాధనం నిష్ప్రయోజనం గాకుండేందుకు, యీ క్రింది పద్ధతుల్ని ప్రవేశపెట్టింది.

1. పార్లమెంటు శాసనసభలు, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు మంజూరుచేసిన మొత్తాలు, ప్రభుత్వం కోర్కెనిబట్టి, శాసనసభ ఆమోదించినట్టి, నిశ్చిత ప్రయోజనాల కొరకే, ఖర్చుపెట్టాలి. ఏ ఒక్క ప్రత్యేకపద్దులో గానీ, మొత్తంమీద గానీ, మంజూరు చేసినదానికంటె ఖర్చుచేసిన సొమ్ము ఎక్కువ కారాదు.

2. బ్రిటిషు కామన్సుసభ ఆచారాల ననుసరించి, కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ ఒక్కొక్క పబ్లిక్ ఎకౌంట్సు కమిటీని, ఏర్పరిచారు. ఆయారాష్ట్ర లెజిస్లేచరులు ఎన్నుకొన్న సభ్యులలో యీ కమిటీ, ఏర్పడుతుంది. రానున్న సంవత్సరపు అంచనాలను, ఖర్చులను, పరిశీలించి లెజిస్లేచరు ఆమోదించిన ఖర్చులకు, ఇచ్చిన ఆదేశాలకు, సూచించిన పాలసీకి భిన్నంగా ప్రభుత్వం లేక ఏదైనా పరిపాలనశాఖ ఖర్చుచేసిందా, యిత్యాది విషయాలను పరిశీలించి బహిర్గతం చేయడం, అనేవి ఈ కమిటీ కర్తవ్యాలు.

కంట్రోలరు - ఆడిటర్ జనరల్

ప్రభుత్వంచేసే వ్యయాన్ని తనిఖీ చేసేందుకు పబ్లిక్ ఎకౌంట్సు కమిటీతో బాటు, కంట్రోలర్-ఆడిటర్ జనరల్ అను పేరుగల, నిష్పక్షపాతమైన కేంద్రప్రభుత్వోద్యోగిని రాజ్యాంగం ఏర్పాటు చేసింది. ఈయనచేసే తనిఖీ, సమర్పించే నివేదికలు, సాధ్యమైనంత వరకు ఖండితంగానూ, నిష్పాక్షికంగానూ వుండేందుకూ, కార్య నిర్వాహకవర్గ అధికారుల దాడినుండి యీయన స్వాతంత్ర్యాన్ని కాపాడేందుకూ, ఈయన ఉద్యోగనియామక పదవీకాల పరిమితులు కేంద్రప్రభుత్వం చేతుల్లో వుంచలేదు. రాష్ట్రపతే యీయన్ని నియమిస్తారు. పార్లమెంటు ఓటుచేత తప్పితే, వేరవిధంగా యీయన్ని పదవినుండి తీసివేయడానికి వీల్లేదు. ఈయన జీత, బత్తాలు, కన్సాలిడేటెడ్ ఫండునుండి యివ్వబడతాయి.

ఫైనాన్సు కమిషన్ (అర్థిక సలహాసంఘం)

భారత రాజ్యాంగచట్టంలోని 280 వ ఆర్టికల్ ప్రకారం, రాష్ట్రపతి ఫైనాన్సు కమిషన్‌ను స్థాపిస్తారు. ఈ సంఘంలో ఒక ఛైర్‌మన్, నలుగురు ఇతరసభ్యులూ వుంటారు. ఇండియన్ యూనియన్‌లో, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వున్నవికదా. కస్టమ్సుడ్యూటీస్ వంటి సుంకాలనూ, ఇన్‌కంటాక్సులాంటి పన్నులనూ కేంద్రప్రభుత్వము విధిస్తే, వివిధ రాష్ట్రాలలోని ప్రజలు వాటిని కట్టాలి. ఈ పన్నులలో, ఆదాయపుపన్ను, కస్టమ్స డ్యూటీస్ లాంటివి, విపరీతమైన ఆదాయాన్ని తెస్తాయి. దేశానికంతకీ ప్రాతినిధ్యం వహించే కేంద్ర ప్రభుత్వానికున్నంత ఆదాయం, రాష్ట్రప్రభుత్వాలకుండదుగదా! ఎంచేతనంటే దేశంలోని ప్రధానమైన పన్నులన్నీ కేంద్రప్రభుత్వ ఖజానాలోకే ప్రవహిస్తాయి. అలాంటప్పుడు రాష్ట్రప్రభుత్వాలు తమఖర్చులను కొద్ది ఆదాయంతోనే పరిమితులలో లేక నేది నిర్వహించాలి. కాబట్టి, దేశంలో వసూలయ్యే పన్నుల ద్వారా వచ్చే నికరాదాయాన్ని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య, వాటి వాటి భాగాలను ఏ నిష్పత్తిలో, ఎలా పంపకం చేయాలో రాష్ట్రపతికి సిఫారసుచేయడం; కేంద్ర ప్రభుత్వాదాయం నుండి ఏ రాష్ట్రానికైనా మంజూరు చేయాల్సిన గ్రాంటులను శాసించే సూత్రాలను సిఫారసుచేయడం, ఫైనాన్సు కమిషన్ యొక్క ప్రధాన కర్తవ్యాలు.

రాష్ట్ర ప్రభుత్వం — దాని సంస్థలు

రాష్ట్ర మండలి ప్రజలకు ప్రాతినిధ్యం వహించేది రాష్ట్ర శాసనమండలి లేక స్టేట్ లెజిస్లేచర్. దీనిలో శాసనసభ, (Legislative Assembly.) శాసనపరిషత్తు (Legislataive Council) వుంటాయి. చిన్న రాష్ట్రమైతే శాసనసభయే వుంటుంది. రెండు సభలను (Two Houses - Legislative Assembly and Council కలిగివున్న దానిని ద్విసభా శాసనమండలి - బైకమెరల్ లెజిస్లేచర్ అని, ఒకే సభను, అనగా శాసనసభను మాత్రమే కలిగి వున్నదాన్ని యూనికమెరల్ లెజిస్లేచర్ అని రాజ్యాంగ నిపుణులు అంటారు.

రాజ్యాంగంలోని 160 వ ఆర్టికల్ ప్రకారం ఇండియన్ యూనియన్‌లోని ప్రతి రాష్ట్రానికీ ఒక శాసనమండలి లేక లెజిస్లేచరు వుంటుంది. బీహారు, ఉత్తరప్రదేశ్, మద్రాసు, ఆంధ్రప్రదేశ్ లాంటి పెద్ద రాష్ట్రాలకు ద్విసభా శాసనమండలి, చిన్న రాష్ట్రాలకు ఏకసభా శాసనమండలి లేక యూనికమెరల్ లెజిస్లేచరూ వుండాలనీ, ఈ లెజిస్లేచరులు గవర్నరుతో కూడ వుండాలనీ, రాజ్యాంగం ఆదేశిస్తోంది.

ప్రజోపయోగకరమైన ఉత్తమ శాసనాలను పాస్ చేయడం, సమర్థంగా ప్రజలకు ప్రాతినిధ్యం వహించడం, శాసన మండలి యొక్క ప్రధాన కర్తవ్యాలు. స్త్రీ పురుష విచక్షణ లేకుండా 21 సంవత్సరాల వయస్సు కలిగిన వయోజనులందరికీ ఓటు చేసే హక్కున్నది. రాజ్యాంగం నిర్దేశించిన అనర్హతలు లేని పౌరులు, ప్రత్యక్ష ఎన్నికల ద్వారా రాష్ట్రశాసనసభకు సభ్యులను ఎన్నుకుంటారు. శాసనసభకు ఎన్నికోబడే అభ్యర్థి పౌరుడై వుండి, 25 సంవత్సరాల వయస్సు కలిగి వుండాలి. శాసనసభకు ఎన్నికోబడే వ్యక్తిని, యం. యల్. ఏ. అని అంటారు (Member of the Legislative Assembly.).

శాసనసభతో పాటు, మద్రాసు, ఆంధ్రప్రదేశ్, ఇత్యాది పెద్ద రాష్ట్రాలలో, రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ కూడా వుంటుంది. దీనిలో వుండే మొత్తం సభ్యుల సంఖ్య ఆ రాష్ట్ర శాసనసభలో వుండే మొత్తం సభ్యుల సంఖ్యలో నాలుగోవంతు కంటె ఎక్కువగా వుండరాదు. అయితే, ఈ కౌన్సిల్లోని మొత్తం సభ్యుల సంఖ్య 40 మంది కంటె తక్కువ కాగానూ వుండరాదు. అలావుంటే, కౌన్సిల్ నిర్మాణమే జరగదు. దీనియందలి మూడవ వంతు సభ్యులను, మునిసిపాలిటీలు, జిల్లాబోర్డులు, ఇతర స్థానిక సంస్థల చేతను; పన్నెండవ వంతు సభ్యులు యూనివర్సిటీ పట్టభద్రుల చేతనూ, మరో మూడవ వంతు రాష్ట్ర శాసనసభా సభ్యుల చేతనూ, ఎన్నుకోబడతారు. సాహిత్యం, విజ్ఞాన శాస్త్రం, కళలు, సహకారోద్యమం, సాంఘిక సేవ, ఇత్యాది రంగాలలో విశేషానుభవమును కలిగిన వ్యక్తులను, గవర్నరు నామినేటు చేస్తాడు. లెజిస్లేటివ్ కౌన్సిల్ యొక్క సభ్యునికి, యమ్. యల్. సి. (Member of the Legislative Concil) అని పేరు. ఈ పోటీకి నిలబడే అభ్యర్థికి 30 సంవత్సరాల వయస్సుండాలి.

రాజ్యాంగములోని 172వ ఆర్టికల్ ప్రకారం, ప్రతిరాష్ట్ర శాసనసభ యొక్క కాలపరిమితి, దాని ప్రథమ సమావేశపు తేదీ మొదలు, 5 సంవత్సరాలు. అయితే, అసాధారణ పరిస్థితు లేర్పడినపుడు గవర్నరు ఈ సభను కాలపరిమితికి పూర్వమే రద్దుచేయవచ్చును. కాని రాష్ట్ర శాసనపరిషత్తు మాత్రం, రద్దు చేయబడదు. దానిలోని సభ్యుల్లో దాదాపుగా మూడోవంతు ప్రతి రెండు సంవత్సరాల పిదప, భారత పార్లమెంటు చేసిన నియమాల ననుసరించి, పార్శ్వమైనంతర్వరలో రిటైరుకావాలి.

శాసనసభ అధికారాలు

రాజ్యాంగపట్టం నిర్దేశించిన పరిపాలనాంశాలపై శాసనాలను పాస్ చేసే అధికారం రాష్ట్ర శాసనసభకున్నది. లెజిస్లేచరులో రెండు సభలు వున్నట్లయితే, ఆ రెండింటిచేతా, శాసనాలకు సంబంధించిన అన్ని ప్రతిపాదనలు ఆమోదింపబడాలి, పిదప, చట్టంరూపం దాల్చేందుకు అవి గవర్నరు ఆమోదాన్ని పొందాలి. పిదప, గవర్నరు, రాష్ట్రపతికి, ఆ బిల్లును పంపుతాడు. రాష్ట్రపతి ఆమోదాన్ని పడసిన అనంతరం, అది చట్టమై, అమలులోకి వస్తుంది.

ప్రభుత్వ దైనందిన పరిపాలన నిర్వహణకు అవసరమయ్యే ధనాన్ని, రాష్ట్ర ప్రభుత్వానికి మంజూరుచేసే అధికారం లెజిస్లేచరుకుంది. ప్రజాశ్రేయస్సుకు సంబంధించిన తీర్మానాలను ప్రవేశపెట్టి చర్చించేందుకు, ఆమోదించేందుకు లెజిస్లేచరుకు అధికారం వుంది. అయితే, ఆ తీర్మానాలలోని సూచనల ప్రకారం, ప్రభుత్వం తప్పకుండా నడచుకోవలెనన్న నిర్బంధం మాత్రం లేదు. రాష్ట్ర వ్యవహారాలను పరిపాలించునపుడు, ప్రభుత్వాన్ని అదుపులో పెట్టేందుకు, లెజిస్లేచరుకు అధికారం వుంది.

శాసనసభా కార్యక్రమాన్ని క్రమబద్ధంగానూ, మర్యాదగానూ, సమర్థవంతంగానూ నిర్వహించేందుకు, శాసనసభా స్పీకరు వుంటాడు. అలాగే శాసన పరిషత్ కార్యకలాపాలను నిర్వహించేందుకు అధ్యక్షుడుంటాడు. వీరిద్దరూ ఈ రెండుసభలను క్రమబద్ధంగాను, పార్లమెంటరీ సంప్రదాయానుసారంగాను నడిపేందుకు అధికారం కలిగివుంటారు. సభలోని ప్రతిసభ్యుడు తన అభిప్రాయాన్ని వెలిబుచ్చేందుకు స్పీకరు నిష్పక్షపాతంగా అవకాశమిచ్చి, సక్రమముగా పార్లమెంటరీ సభా సంప్రదాయాలను అతిక్రమించిన సభ్యులను నిర్బంధించి, తన మార్గంలో నడుపుతుంది. రాష్ట్రశాసనసభలో అనుసరించే కార్యకలాపం బ్రిటిష్ కామన్సుసభా సంప్రదాయాల ననుసరించి రూపొందించబడింది.

1. ప్రశ్నసమయం (ఇంటర్ పిలేషన్):— దైనందిన పరిపాలనకు సంబంధించిన అంశాలపై శాసనమండలి సభ్యులు, మంత్రివర్గ సభ్యులకు ప్రశ్నలు వేయడంతో, సభా కార్యక్రమం సాధారణంగా ప్రారంభమౌతుంది.

2 తీర్మానాలు:— లెజిస్లేచరులో ప్రతి చర్చా, నిర్ణీత సమస్యను గూర్చి చర్చించాలని కోరే తీర్మానం, లేక మోషన్ (Motion) మీద ఆధారపడి వుంటుంది. ప్రజలకు సంబంధించిన అత్యవసర సమస్యపై చర్చించవలసిన అవసరం వుంటే, ఆ సమస్యపై శ్రద్ధ కలిగిన సభ్యుడు, సభ జరుగుతున్న కార్యక్రమాన్ని వాయిదా వేయమని కోరుతూ, ఒక మోషన్ను ప్రవేశపెట్టవచ్చును. ఇలాంటి దాన్ని ఎడ్జర్న్మెంటు మోషను లేక వాయిదా తీర్మానం అని అంటారు దీనిని స్పీకరుగాని, శాసనపరిషత్తు అధ్యక్షుడుగాని, అంగీకరించినపుడు చర్చ ప్రారంభించవచ్చు.

3 బిల్లులు: ప్రతి చట్టంయొక్క ప్రస్తావన మూడు దశల ద్వారా సాగిపోతుంది. ఈ మూడుదశలను బిల్లుయొక్క మూడు పఠనాలు అని అంటారు.

మొదటి పఠనం: (ఫస్ట్ రీడింగ్): లాంఛనప్రాయంగా బిల్లును సభకు సమర్పించడం. సభా కార్యదర్శి, ఆయన యితర ఉద్యోగులు ఆసీనులై వున్న సభా మధ్యభాగంలో టేబుల్ పై బిల్లును బహిరంగంగా వ్రాసివుంచుతారు.

రెండవ పఠనం: ఈ దశలో బిల్లులోని సూత్రాలను వివరంగా చర్చిస్తారు

మూడవ పఠనం: ఈ దశలో బిల్లు సెలక్టు కమిటీకి పంపబడుతుంది. ఈ కమిటీ, బిల్లులోని వివరాలన్నింటిని పరిశీలించి, దానిపై శాసనమండలికి, రిపోర్టును యిస్తుంది. అపుడు బిల్లు, సభ్యుల ఓటుకు పెట్టబడుతుంది. అధిక సంఖ్యాక సభ్యుల ఆమోదాన్ని పొందితే, బిల్లు పాస్ అవుతుంది. లేకపోతే నిరాకరింపబడుతుంది. లెజిస్లేచరు ఆమోదించిన బిల్లుపై గవర్నరు తన ఆమోదముద్రను వేస్తే చట్టమౌతుంది.

4. డబ్బు బిల్లులు (Money Bills):—రాష్ట్రప్రభుత్వమే ఈ బిల్లులను శాసనమండలిలో ప్రవేశపెడుతుంది. వీటి రూపంగా విధించబడిన పన్నులను, వ్యయానికి సంబంధించిన యితర తీర్మానాలను (Motions) ప్రభుత్వంమాత్రమే ప్రవేశపెడుతుంది. శాసనమండలిగానీ, అందలి సభ్యుడుగానీ, ఈ బిల్లులకు సంబంధించిన దేనినీ ప్రవేశపెట్టరాదు. వ్యయాన్ని పెంచమనిగానీ, కొత్తపన్నును విధించమనిగానీ, ఏ తీర్మానం తేనుకు రాకూడదు. ఐతే, వ్యయాన్ని తగ్గించమనిమాత్రం కోరవచ్చును. శాసనమండలిలో రెండు సభలు వుంటే, మొదట శాసనసభలో ప్రవేశపెట్టి బిల్లును ఆమోదింపజేయాలి. పిదప శాసనపరిషత్తు ఆమోదాన్నికూడా పొందాలి. ఐతే శాసనసభ పాస్ చేసిన డబ్బు బిల్లులో శాసన పరిషత్తు ఏదైనా మార్పులు చేస్తే, అలాంటివాటిని శాసనసభ అంగీకరించకుండా, మర్పి వున్నబిల్లును యధాతథంగానే అంగీకరించినటయితే, పరిషత్తుచేసిన మార్పులకు ఎలాంటి ఫలితం (effect) వుండదు.

5. ఫైనాన్సుబిల్లులోనూ, ప్రభుత్వ సాంవత్సరిక పు బడ్జెటులోనూ వేయబడే పన్నుల్ని, చేయబడిన వ్యయాలకు సంబంధించిన తీర్మానాలు (Motions) రాబోవు సంవత్సరానికోసం ప్రతి సంవత్సరం రాష్ట్ర లెజిస్లేచరులో పాస్ కావాలి.

ఐతే గవర్నరు, ఆయన సిబ్బంది, ఆఫీసు ఖర్చులు, అలవెన్సులు, స్పీకరు, డిప్యూటీ స్పీకరు, శాసనపరిషత్తు అధ్యక్ష ఉపాధ్యక్షుల జీతబత్యాలు, హైకోర్టు న్యాయమూర్తుల జీతబత్యాలు, కోర్టు నిర్వహణకయ్యే ఖర్చులు, అప్పులు, వడ్డీలు, ప్రభుత్వ గ్యారంటీలు యిత్యాదిపద్దులు, లెజిస్లేచరు ఓటుతో అవసరం లేకుండా, రాష్ట్రప్రభుత్వ కన్సాలిడేటెడ్ ఫండు లేక సంచితనిధి నుండి ఖర్చుచేయబడతాయి. ఈ పద్దులకు సంబంధించిన ఖర్చులను శాసనమండలి ఓటునుండి మినహాయించుటలోగల కారణం ఏమిటంటే రాష్ట్రప్రభుత్వ గౌరవ మర్యాదలకు సంబంధించిన ఉద్యోగుల (గవర్నరు, ఆయన సిబ్బంది) గౌరవం, న్యాయ నిర్వాహకవర్గ స్వేచ్ఛనూ, న్యాయమూర్తుల నిష్పక్షపాత ప్రవర్తనను లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్ అధికార వర్గాలవారినుండి కాపాడి ధ్రువపరచటమే, వారి ఖర్చుకు సంబంధించిన పద్దులను లెజిస్లేచరు ఓటుకు పెట్టకుండా వుండడం.

కార్య నిర్వాహకవర్గం—గవర్నరు

రాజ్యాంగమందలి 104వ ఆర్టికల్ ప్రకారం, రాష్ట్రపతిచే నియమింపబడిన గవర్నరు రాష్ట్రప్రభుత్వానికి అధిపతి; రాష్ట్ర కార్యనిర్వాహక వర్గాధిపతి. గవర్నరు తనఅధికారాన్ని స్వయంగాగానీ, అధీనులైన వుద్యోగుల ద్వారాగానీ, చెలాయిస్తారు. రాష్ట్ర పరిపాలనా యంత్రాన్ని నడుపుటలో గవర్నరునకు సహాయపడేందుకు, సలహా యిచ్చేందుకూ రాష్ట్ర శాసనసభా విశ్వాసాన్ని చూరగొన్న మంత్రివర్గం వుంటుంది. దీనికి ముఖ్యమంత్రి నాయకుడు, శాసనసభలో మెజారిటీగల రాజకీయ పార్టీ యొక్క నాయకుని, ముఖ్యమంత్రిగా గవర్నరు నియమించును. ముఖ్యమంత్రి సలహా ననుసరించి ఇతర మంత్రులను కూడా నియమించును. గవర్నరు అంగీకారమున్నంతవరకూ మంత్రివర్గం అధికారంలో వుంటుంది. అంటే వాస్తవంగా చెప్పాలంటే, రాష్ట్ర శాసనసభలో మంత్రి వర్గానికి మెజారిటీ ఉన్నంతకాలం మంత్రులు అధికారంలో వుంటారు. కాని కొన్ని "అవాంతర పరిస్థితుల" సంఘటనలు ఏర్పడినప్పుడు శాసనసభలో మెజారిటీ వున్నప్పుడు కూడా మంత్రివర్గం రద్దు చేయబడగలదు.

రాష్ట్రవాసుల ప్రతినిధిగా లెజిస్లేచరు, రాష్ట్రాన్ని పాలించేందుకు అవసరమైన శాసనాలను పాస్ చేయుటానికి, ఏ జనరల్ పాలసీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన నిర్వహింపబడవలయునో సూచించడానికి అధికారం కలిగివుంది. అలాగే రెవెన్యూను వసూలు చేయడం, శాంతిభద్రతలను కాపాడడం, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు. ప్రాజెక్టులు మున్నగు ప్రజోపయోగకర కార్య నిర్వహణను రాష్ట్ర మంత్రివర్గం పూనుకొంటుంది.

బాధ్యతాయుత మంత్రివర్గం

రాష్ట్ర శాసనసభకు మాత్రమే మంత్రివర్గం సమష్టిగా బాధ్యత కలిగి వుండాలని రాజ్యాంగం ప్రధానంగా ఆదేశించింది. దీనికే కలెక్టివ్ రెస్పాన్సిబిలిటి, లేక సమిష్టి బాధ్యత అని పేరు. మంత్రివర్గంలోని ప్రతి ఒకమంత్రి, తనకు సంక్రమించిన పరిపాలనాశాఖకు వ్యక్తిగతంగా బాధ్యుడై దానిని నిర్వహించాలి. దానితోపాటు యితర పరిపాలనా అంశాలకు కూడా, తను ఇతర మంత్రులతో పాటు, సమిష్టిగా బాధ్యుడై వుండాలి. ఈవిధంగా మంత్రివర్గం అవిభాజ్యమగు ఏకైక నికాయం లేక బాడీగా (Single Body) వుంటుంది. ఇది అవిభాజ్యతను, సమష్టి తత్వాన్ని గవర్నరు యొక్క శాసనమండలి ఎదుట ప్రదర్శిస్తుంది. శాసనసభకు మాత్రమే బాధ్యత కలిగివున్న యిలాంటి మంత్రివర్గ ప్రభుత్వ పద్ధతికి కాబినెట్ ప్రభుత్వ పద్ధతి (Cabinet system of government) అని పేరు. ఇప్పుడు దానినే పార్లమెంటరీ కార్య నిర్వాహక పద్ధతి (Type) అని అంటారు. ఈ పద్ధతికి, రాష్ట్రపతి చేత నియమింపబడు కార్య నిర్వాహకపద్ధతికి వ్యత్యాసం వుంది. ప్రెసిడెన్షియల్ ప్రభుత్వపద్ధతి అమెరికాలో వుంది. అమెరికాలోని అధ్యక్షుడు ప్రజలచే ఎన్నుకొనబడతాడు. ఆయన క్రింద కార్యదర్శులుగా పనిచేసే వారు, ఆయనచేతనే నియమింపబడి, ఆయనకే బాధ్యులుగా వుంటారు. వారు అమెరికన్ కాంగ్రెసులో (శాసనమండలి) సభ్యులు కారు. అంచేత దానికి బాధ్యులూ కారు. కాని మనదేశంలోని ప్రభుత్వ పద్ధతి ప్రకారం, కేంద్ర ప్రభుత్వ మంత్రులు విధిగా పార్లమెంటు సభ్యులై వుండాలి. తద్వారా దానికి బాధ్యులై వుండాలి. ఇదే, పార్లమెంటరీ ప్రభుత్వ పద్ధతిలోని సుగుణం.

రాజ్యాంగం ప్రకారం గవర్నరు రాష్ట్ర కార్యనిర్వాహక వర్గాధిపతి ఐనప్పటికి, మంత్రులు ఆయనకి సలహా యిచ్చేవారే ఐనప్పటికీ, ఆ రాజ్యాంగం ప్రకారమే మంత్రులంతా శాసనసభకు బాధ్యులనియూ, గవర్నరు కేవలం నామమాత్రమగు రాష్ట్ర ప్రభుత్వాధిపతి అనియూ మనం గమనించాలి. గవర్నరు సలహా యిస్తాడు; హెచ్చరిస్తాడు; లేక ఒప్పించేందుకు ప్రయత్నిస్తాడు; అంతమాత్రమేగాని అంతిమనిర్ణయాన్ని చేసే బాధ్యతను, మంత్రి వర్గానికి వదిలివేస్తాడు. ఎంచేతంటే మంత్రులు రాష్ట్ర శాసన

సభకూ, తద్వారా ప్రజలకూ బాధ్యులు గాబట్టి. గవర్నరును రాష్ట్రపతి నామినేటు చేశాడే గాని, ఆయనను ప్రజలు ఎన్నుకొనలేదు." (ప్రొఫెసర్ రత్నస్వామి.)

న్యాయ నిర్వాహకవర్గం—హైకోర్టు

ఇంతవరకూ, శాసన నిర్మాణ, కార్యనిర్వాహక వర్గాల కార్యకలాపాలను పరిశీలించాం. ప్రస్తుతం రాష్ట్రమందలి న్యాయ నిర్వాహకవర్గం, రాజ్యాంగం ఆదేశించిన ప్రకారం ఎలా పని చేస్తుందో పరిశీలిద్దాం. రాజ్యాంగంలోని 214వ ఆర్టికల్ ప్రకారం, ప్రతి రాష్ట్రంలోనూ ఒక హైకోర్టు వుంటుంది. ఈ కోర్టుయొక్క తీర్పులు, డిక్రీలు, సలహాలు, యిత్యాది వాటిని రికార్డు చేయాలి (Court of Record). హైకోర్టు ఆజ్ఞలను, ఆదేశాలను, ధిక్కరించినవారినీ, దాని గౌరవప్రతిష్ఠలను కించపరచినవారినీ, (Cont of court) శిక్షించేందుకు, హైకోర్టుకు సంపూర్ణ అధికారం వుంది. రాష్ట్రంలో ఏర్పడే సివిల్, క్రిమినల్, అప్పిలేట్, కేసులను విచారించి తీర్పుల్ని యిచ్చేందుకు దీనికి అధికారం వుంది.

217వ ఆర్టికల్ ప్రకారం, (బి) సెక్షనులో వుదాహరించినట్లు ఈ కోర్టు న్యాయమూర్తుల స్వేచ్ఛ, దక్షత సంరక్షింపబడింది. పార్లమెంటులోని ఉభయసభల సభ్యులు. (మెజారిటీ సభ్యులు) హైకోర్టు జడ్జిపై దుష్ప్రవర్తన, అసమర్థత అనే నేరాలను ఆరోపించి, పార్లమెంటులో ఆమోదించి, రాష్ట్రపతికి నివేదించినప్పుడే, రాష్ట్రపతి అలాంటి న్యాయమూర్తిని పదవినుండి తొలగిస్తాడు. అంతవరకూ, ప్రతిజడ్జి, 60 సంవత్సరాల వయస్సు వరకూ పదవిలో వుంటాడు. తన వుద్యోగ ధర్మ నిర్వహణలో న్యాయమూర్తి ఏమి చెప్పినా, ఏమి చేసినా ఆయనపై ఎట్టి చర్య తీసుకొనకూడదని రాజ్యాంగం నిర్దేశించింది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధబాంధవ్యాలు

ఇంతవరకూ పరిశీలించినదాన్నిబట్టి, ఇండియన్ యూనియన్‌లో, రెండు రకాల ప్రభుత్వాలున్నాయని చూచాం. 1. యూనియన్ ప్రభుత్వం; 2. రాష్ట్ర ప్రభుత్వాలు. వీటిమధ్య ఎలాంటి సంఘర్షణ రాకుండా, మంచి సంబంధాలు వుండేట్లు రాజ్యాంగం నిర్వచించి తగిన ఏర్పాటులను గావించింది. రాజ్యాంగమందలి 245వ ఆర్టికల్ ప్రకారం యూనియన్‌లిస్టు అను జాబితాలో, ఏయే పరిపాలనాంశాలు వుల్లేఖింపబడినవో, ఆ అంశాలకు సంబంధించిన చట్టాలను కేంద్రప్రభుత్వం మాత్రమే పాస్ చేసేందుకు అధికారం యివ్వబడింది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన పరిపాలనాంశాలను మొత్తంమీద నాలుగు లిస్టులు లేక జాబితాలుగా, రాజ్యాంగము విభజించింది.

1. యూనియన్‌లిస్టు (కేంద్రప్రభుత్వం లిస్టు.)— ఈ జాబితాలో వుల్లేఖింపబడిన పరిపాలనాంశములు, భారతదేశానికంతటికీ, వర్తించునట్టి జాతీయ స్వభావాన్నీ, ప్రయోజనాన్నీ కలిగినట్టివి. ఈ అంశాలను వివిధరాష్ట్రప్రభుత్వాలకు వదిలివేస్తే, [illegible] కాక, [illegible]. రాజ్యాంగంలోని 7వ షెడ్యూలులో, యూనియన్ లిస్టుకు చెందినవి 97 అంశాలని, లెక్కించబడ్డాయి. వాటి నన్నింటిని ఈ క్రింది ఆరు ముఖ్యశీర్షికల క్రిందికి తేవచ్చును. 1. భారతదేశరక్షణ; 2. విదేశాంగవిధానం; 3. జాతీయ, అంతర్జాతీయ వర్తకసంబంధాలు; 4. రైల్వేలు, రహదారులు, విమాన మార్గాలు; 5. తంతి తపాలాలు; 6. దేశమందలి, వివిధప్రాంతాలలో జీవించునట్టి ప్రజల సంక్షేమానికి దోహదంచేయు శాసనాలను పాస్ చేయడం.

2. స్టేట్‌లిస్టు లేక రాష్ట్రప్రభుత్వ జాబితా :— రాజ్యాంగంలోని 7వ షెడ్యూలులో యీ జాబితాకు చెందిన 66 పరిపాలనాంశాలు చెప్పబడ్డాయి. వీ మొత్తాన్ని ఈ క్రింది ఆరు ప్రధానశీర్షికల క్రిందికి తేవచ్చు. 1. విద్య; 2. ఆరోగ్యం; 3. వ్యవసాయం; 4. పరిశ్రమలు; 5. అడవులు, రోడ్లు; 6. సాంఘిక సంక్షేమం. రాష్ట్రప్రభుత్వం, దానియందలి ప్రజల ప్రత్యేకపు అవసరాలను, పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, పై అంశాలకు సంబంధించిన చట్టాలను చేయుటం సబబని తలచి, రాజ్యాంగం వీటిని రాష్ట్ర ప్రభుత్వానికి అధీనం చేసింది.

3. కంకరెంటు లిస్టు లేక కేంద్రరాష్ట్ర ప్రభుత్వజాబితాలు :— పై రెండు జాబితాలకు తోడు, అదనంగా కంకరెంటు లిస్టు అను పేరుట మూడవ జాబితావుంది. దీనిలో మొత్తం, 47 అంశాలు చెప్పబడ్డాయి. క్రిమినల్ చట్టాలు; క్రిమినల్ చర్య; సివిల్ చర్య; వివాహ; విడాకులు; కార్మిక సంక్షేమం; కార్మికుల, సాంకేతిక శిక్షణ; పార్లమెంటు, జాతీయ ప్రాముఖ్యాన్ని, ప్రయోజనాన్ని కలిగి వున్నదని ప్రకటించిన పరిశ్రమలు (ఉదా॥ ఉక్కు, విద్యుచ్ఛక్తి, అణుశక్తి), కోర్టుల అధికారాలు, ఫ్యాక్టరీలు, పత్రికలు, గ్రంథాలు ధరాదాయాలు, ధర్మసంస్థలు ఇత్యాదివన్నీ ఈ జాబితాలో చేర్చబడ్డాయి. వివిధ రాష్ట్రప్రభుత్వానికి ఈ అంశాలపై చట్టాలను పాస్ చేయుగల అధికారం ఇవ్వబడినప్పటికీ, వీటిపై అవసరం వచ్చినపుడు తగుచర్య తీసుకొనుటకూ, శాసనాలను పాస్ చేయించుటకూ, రాజ్యాంగమందలి 254-వ ఆర్టికల్ పార్లమెంటుకూ కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది. ఈ పరిపాలనాంశాలలో ఏదైనా ఒకదాన్నిగూర్చి పార్లమెంటు చేసిన శాసనానికి, రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన శాసనానికీ మధ్య వైరుధ్యం, అసంబద్ధత ఏర్పడినపుడు పార్లమెంటు ఆమోదించిన శాసనమే అమలుజేసి తీరవలెనని 254-వ ఆర్టికల్ స్పష్టంగా చెబుతోంది.

4. రెసిడ్యుయరీ అధికారాలు: రాజ్యాంగంలోని 248-వ ఆర్టికల్ ప్రకారం, పార్లమెంటు అధికారాలు ఇంకా విస్తరించబడ్డాయి. రాష్ట్రలిస్టులోగాని, కంకరెంటు లిస్టులోగాని వుల్లేఖించబడని ఏ అంశంలోనైనా, అవసరమగు శాసనాన్ని పాస్ చేయించుటకు పార్లమెంటుకు అసాధారణాధికారం ఇవ్వబడింది. రాజ్యాంగ పరిభాషలో చెప్పాలంటే, శేషించిన శాసన నిర్మాణాధికారాన్ని (Residuary Powers.) కేంద్రప్రభుత్వానికి ఇవ్వబడ్డాయి. కాబట్టి మన రాజ్యాంగం ప్రవేశపెట్టిన పద్ధతి అమెరికా, స్విట్జర్లాండ్, కెనడా, ఆస్ట్రేలియావంటి దేశాల్లో ఉన్న ఫెడరల్ విధానం కాదు. మనది, ఫెడరల్ రాజ్యాంగపు మూసలో పోయబడిన యూనిటరీ రాజ్యాంగ విధానం. మనదేశంలో రాష్ట్రప్రభుత్వం

కంటె కేంద్రప్రభుత్వానికే అసాధారణాధికారాలు ఇవ్వబడ్డాయి. అంతేకాక 245, 246, 248, 249, 254, 256, 352, 355, 356 ఆర్టికల్సు కేంద్రప్రభుత్వం యొక్క స్థిరస్థాయి సందుకొన్న అపారమగు అధికారకేంద్రీకరణను స్పష్టంగా చాటిచెప్తున్నాయి. కేంద్రప్రభుత్వ అధికార కేంద్రీకరణముందు రాష్ట్రీయ స్వపరిపాలనా స్వాతంత్ర్యం రాహువు మింగిన సూర్యబింబంలా వెల వెల బోతుంది. పేరుకు రాష్ట్రాలున్నా, అన్ని ఫెడరల్ స్టేట్సులలో, రాష్ట్రాలకు ఎలాంటి స్వపరిపాలనా హక్కు వుంటుందో, అలాంటిది మన రాజ్యాంగంలో ఏదశలోనూ, రంగంలోనూ, అంశంలోనూ, అధికారంలోనూ కన్పించదు. అందుకనే. మనది, కేంద్రీకృత ప్రజాస్వామ్యమని, రాజ్యాంగనిపుణులు వ్యవహరించారు. భారతదేశ విస్తృత; విభిన్నమతాల, తెగల, జాతుల, భాషల, వునికివల్ల, అంత పటిష్టంగా లేని, చారిత్రకానుభవమే చాటి చెప్తోంది. విచ్ఛిన్నకర పోకడలలా, భారతజాతీయైక్యతను అంత బలవత్తరంగా లేవందుల్లా వుత్పన్నమయ్యే అవాంఛనీయ ఫలితంగా ఎలాంటి వుపద్రవం లేకుండా వుండేందుకు, కేంద్రప్రభుత్వ హస్తాల్లో యింతటి అపారమగు అధికారం వుంచడం జరిగింది.

రాష్ట్రాలలో క్లిష్ట పరిస్థితులుగానీ, అసాధారణ పరిస్థితులుగానీ వుత్పన్నమైనప్పుడు, రాజ్యాంగం కేంద్రప్రభుత్వానికి విపరీతమగు అధికారాలను యిచ్చింది. 352 వ ఆర్టికల్ ప్రకారం, యుద్ధంవల్లగానీ, బహిర్గత దురాక్రమణ, అంతర్గత కల్లోలాలవల్ల గానీ, ఇండియన్ యూనియన్, లేదా దానియందలి ఏ భాగంలోనైనా శాంతిభద్రతలకు ప్రమాదం కలిగే విపరీత విపత్కర పరిస్థితులు ఏర్పడ్డాయని రాష్ట్రపతి నమ్మినయెడల, అలాగని ప్రకటన చేయవచ్చు. ఈ అసాధారణ పరిస్థితియొక్క కాలపరిమితి రెండు మాసాల పర్యంతం వుండవచ్చు; లేదా కేంద్రప్రభుత్వం యీ వ్యవధిని యింకా పొడిగించవచ్చు. ఈ సమయమందు, రాష్ట్ర అన్ని శాఖలతో సహా, ప్రభుత్వాన్నికూడా రద్దు చేయవచ్చు. రాష్ట్రపతి, ప్రభుత్వాధికారాన్ని స్వాధీనం చేసికొని, కేంద్రప్రభుత్వ మంత్రులద్వారా పరిపాలన సాగించును. ఈ విధంగానే, పార్లమెంటు రాష్ట్ర శాసనసభాధికారాలను స్వాధీనం చేసుకొంటుంది. 355 వ ఆర్టికల్ ప్రకారం రాష్ట్రానికి బహిర్గత, అంతర్గత ప్రమాదం ఏర్పడినప్పుడు రాష్ట్రాన్ని కాపాడవలసిన బాధ్యత, దానికి కావలసిన అవసరసహాయం అందజేయవలసిన కర్తవ్యమూ, కేంద్రానిదే వుంది. రాజ్యాంగంప్రకారం రాష్ట్రప్రభుత్వం వ్యవహరించేటట్టుగా, చూడవలసిన బాధ్యతకూడా కేంద్రానిదే. 356 వ ఆర్టికల్ ప్రకారం, రాష్ట్రంలో రాజ్యాంగయంత్రం భిన్నమైనప్పుడు, రాజ్యాంగం ప్రకారం, ప్రభుత్వపరిపాలన కొనసాగించలేని పరిస్థితులు ఏర్పడ్డప్పుడు, రాష్ట్రపతి, శాసనసభలని, రాష్ట్రమంత్రివర్గాన్ని రద్దు చేయవచ్చు. ఇంతటి అసాధారణాధికారాలు, రాష్ట్రపతికి యివ్వబడినప్పటికీ. ఆయన కేంద్రమంత్రివర్గాన్ని ఎప్పటికప్పుడు సంప్రదించి, అది తృప్తిచెందినప్పుడే, యీ అధికారాలను వినియోగిస్తాడు. ఎందుకంటే ఆయన బ్రిటిష్ రాజ్యాధినేత మాత్రమే కాబట్టి. ఐతే, వ్యక్తిగతహోదాలో, మంత్రివర్గ యిష్టాయిష్టాలతో సంబంధంలేకుండా యీ అధికారాలు చలాయిస్తే, పదవినుండి బయటకు రావలసి వుంటుంది.

రాజ్యాంగ సవరణలు

సవరించడానికి వీలులేని, సవరణలకు అవకాశం యివ్వని రాజ్యాంగం అసలు రాజ్యాంగమే అనిపించుకోదు. అలాంటిది ప్రపంచ రాజ్యాంగాల చరిత్రలోనే యింతవరకు లేదు. సవరణలకు వీలివ్వని, అది కాలం కల్పించబడిన, రాజ్యాంగం ప్రవహించని మురికికాలవలాంటిది. పారక నిలిచిపోయినయెడల, దుర్గంధపూరితమైనట్టే, మారుతున్న పరిస్థితుల కనుగుణ్యంగా ప్రజాకాంక్షననుసరించి ప్రస్తుతం మారని, మారలేని రాజ్యాంగం కాలగర్భంలో కలిసిపోవడం తథ్యం. దానికి ఎదుగూ బొదుగూ వుండదు. మారలేని రాజ్యాంగం ప్రకారం పరిపాలింపబడే ప్రజల పురోగతి అడ్డంగా [illegible] వస్తుంది. ఎంత దూరదృష్టితో రాజ్యాంగశాసనం రచన చేయబడినప్పటికీ, అద్యతన భవిష్యత్తులో సంభవించు మార్పుల కన్నిటికి అనుగుణ్యంగా దానిలో ఏర్పాటులుండజాలవు. అంచేతనే, అవసరపరిస్థితులేర్పడినప్పుడు సర్దుబాటులు చేసికొనడానికి వీలుపడాలి. అలాకాక ప్రజాభ్యుదయంతో పాటు, అడుగులో అడుగు వేయలేని రాజ్యాంగశాసనానికి వ్యతిరేకంగా జనత తిరుగుబాటు చేస్తుంది. అది వారి పొరపాటూ కాదు; అంతకన్నా గ్రహపాటూ కాదు. మారిన పరిస్థితులనూ, ప్రజల ప్రగతిని దృష్టిలో వుంచుకొని, కాలానుగుణ్యంగా చేసుకొనే సర్దుబాటులనే రాజ్యాంగ సవరణలని అంటాము. అలా చీటికి మాటికి రాజ్యాంగ సూత్రాలను సవరించేందుకు యత్నించడం, వివే[illegible] కాదు.

ఈ చట్టం దేశంయొక్క అత్యంత ప్రధానమగు శాసనం (Fundamental Law of the Land). అది దేశంలోని ప్రజా ప్రాతినిధ్య హక్కుల్ని, ప్రజాతంత్ర సంస్థల కర్తవ్యాలనూ, నిర్వచించి వాటి పునాదులకు భద్రత చేకూర్చుతుంది. కాబట్టి, పాలకుల చిత్తం వచ్చినప్పుడల్లాగానీ, లేదా దేశంలోని అత్యంత శక్తివంతమగు ఒక వ్యక్తి లేక రాజకీయ పార్టీయొక్క తాత్కాలిక ఆవేశ కాంక్షలకీ, నియంతృత్వానికీ, సంకుచిత స్వార్థప్రయోజనాల సాధనకీ, రాజ్యాంగచట్టాన్ని సవరింప యత్నించడం, ఆ చట్టం మూలసూత్రోల్లంఘనమే గాక, ప్రజాతంత్ర జీవితవిధాన [illegible]. దారుణ నియంతృత్వ స్థాపనకీ మార్గం సుగమం చేయబడుతుంది. అంచేతనే, రాజ్యాంగ చట్టం-సవరణ వీలైనంత కష్టసాధ్యంగానూ, అసాధ్యమయ్యేట్టూ ఏర్పరుచబడుతుంది.

అమెరికన్ రాజ్యాంగంలోని ఏ భాగాన్నైనా సవరించాలంటే బహుదీర్ఘమైన అత్యధిక శ్రమప్రయాసలతో కూడిన ప్రొసీజరు అవసరం. కాని స్విట్జర్లాండులో గానీ, బ్రిటనులో గాని రాజ్యాంగ సవరణ యింతటి వ్యయప్రయాసలతో కూడినది కాదు. సాధారణ శాసనాన్ని ఎలా పాస్ చేయవచ్చో, అలాగే రాజ్యాంగాన్ని సవరించవచ్చు.

అదేవిధంగానే మనదేశంలోకూడా రాజ్యాంగాన్ని సవరించడం సులభసాధ్యమే. 368 వ ఆర్టికల్ ప్రకారం, పార్లమెంటు ఉభయ సభలలోని, ఏ సభయందైనా, రాజ్యాంగాన్ని సవరించేందుకు ఒక బిల్లును ప్రవేశపెట్టాలి. ఈ బిల్లు ప్రతి సభలోనూ దానియందలి మొత్తం సభ్యులలో అధిక సంఖ్యాకులతోనూ, హాజరై వోటు చేసే సభ్యుల్లో, మూడింట రెండువంతులకు తక్కువకాని సభ్యుల అధిక సంఖ్యచేతనూ, ఆమోదింపబడినప్పుడు బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పంపబడుతుంది; పిదప బిల్లులో నిబంధనలప్రకారం రాజ్యాంగం సవరింపబడుతుంది.

రాజ్యాంగ సవరణ యింత సులభసాధ్యంగా చేయబడింది గనుకనే చట్టం అమల్లోకి వచ్చిన [illegible] సంవత్సరాల కాలంలో, [illegible] సవరణలు ప్రతిపాదించబడ్డాయి. వీటిలో, రాష్ట్రపతి ఎన్నిక, కేంద్రరాష్ట్రప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాలు; హైకోర్టు సుప్రీంకోర్టులు; కేంద్రం రాష్ట్రాలమధ్యవుండే సంబంధ బాంధ

న్యాయం; పరిపాలనాంశాలకు సంబంధించిన జాబితాలలోని ఆర్టికల్సు; పార్లమెంటులో గల పార్టీల ప్రాతినిధ్యం; రాజ్యాంగ సవరణలు, లాంటి అత్యంత ప్రధానమైన రాజ్యాంగ సూత్రాలకు సంబంధించిన — 54, 55, 75, 162, 241, యిత్యాది ఆర్టికల్సును సవరణ చేయదలుచుకొన్నయెడల, మొదట పార్లమెంటులో ప్రవేశ పెట్టబడి పెద్ద రాష్ట్రాలలో సగానికి తక్కువ కాకుండా, ఆయా రాష్ట్ర లెజిస్లేచర్లు ఆ సవరణను పాస్ చేయవలసివుంటుంది. అప్పుడే ఆ బిల్లు రాష్ట్రపతి, ఆమోదానికి పంపబడుతుంది.

రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఒక్క సంవత్సరం అనంతరమే, 15 వ ఆర్టికల్ కు సవరణ పాస్ చేయబడింది. మద్రాసు రాష్ట్ర ప్రభుత్వానికి, చంపకం దొరై రాజన్ కీ మధ్య జరిగిన దావాలో, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పునిచ్చినందువల్ల. 15 వ ఆర్టికల్ కు సవరణ ఆమోదించడం జరిగింది. ఈ సవరణ, 15 వ ఆర్టికల్ ను సవరించి, అస్పృశ్యులు, ఆదిమజాతులు, షెడ్యూల్డు కులాలు, జాతులు, ముఖ్యంగా వెనుకబడిన పౌరుల పురోగమనం కొరకై ఒక ప్రత్యేక సదుపాయాన్ని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకి అధికారమిచ్చింది. ఇదే సంవత్సరంలో చేయబడ్డ మరో సవరణ, 31 వ ఆర్టికల్ కు అదనంగా 31-ఎ; 31-బి; అనే మరో రెండు ఆర్టికల్సును కలిపింది. 1952 లో పాస్ చేయబడ్డ రెండవ రాజ్యాంగ సవరణ జనాభాలోని ప్రతి ఒక 7,50,000 మందికి ఒక సభ్యునికంటే అధికం వుండరాదని, కాగా 1954 లో చేయబడ్డ మూడో సవరణ. జాతీయ ప్రయోజనార్థం, ఎంతకాలం కోరితే, అంత కాలం కూడా కొన్ని సరుకులను కంట్రోల్ చేసే అధికారం, కేంద్ర ప్రభుత్వానికి యివ్వబడింది. 1955 సంవత్సరంలో, 31 వ ఆర్టికల్ కి సవరణ ఆమోదించబడింది. ప్రజాక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల ఆస్తిని స్వాధీనపరచుకొంటే అందుకు నష్ట పరిహారాలు యివ్వవలసిన నష్టపరిహారం కూర్పు యుక్తాయుక్త విచారణ చేసేందుకు, ఈ సవరణద్వారా ప్రభుత్వానికి అధికారం యివ్వబడింది. ఇదే సంవత్సరంలో పాస్ కాబడిన మరో సవరణద్వారా, పదాల మార్పుతో రాయబడిన 5 ఆర్టికల్, పాత ఆర్టికల్ కు బదులుగా చేర్చబడింది. రాష్ట్ర ప్రభుత్వాలు స్వయంగా చేయదలచుకొన్న ఏ రకం వ్యాపార రంగాలలో గుత్తాధిపత్యాన్ని (State trading) కలిగి వుండేందుకు, ఈ సవరణ వీలు కలుగజేసింది. ఈ ఆర్టికల్ ప్రకారం ప్రభుత్వానికి సాఘీర్ అహమ్మదుకీ జరిగిన దావాలో ప్రభుత్వం ఓడిపోయింది. అందుచేత పార్లమెంటు యీ సవరణను ఆమోదించవలసి వచ్చింది. ఇది సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పుయొక్క ప్రభావాన్ని అంతమొందించేందుకై ఉద్దేశింపబడింది. పాత ఆర్టికల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఏ వ్యాపారంలోనైనా, గుత్తాధిపత్యాన్ని కలిగివుండేందుకు వీల్లేదు. ఎంచేతంటే, రాజ్యాంగంలోని పాత ఆర్టికల్, స్వేచ్ఛా వ్యాపారానికి హామీ నిచ్చింది. కాని. ఈ సవరణద్వారా వ్యాపార రంగంలోని స్వేచ్ఛ అంతమొందింపబడింది.

సంపద. వాణిజ్యం, ఉద్యోగం, వృత్తి యిత్యాది విషయాలలో, రాజ్యాంగంలో పేర్కొనబడ్డ సూత్రాలు సుస్థిరంగా అమలుపరచబడాలని; మొట్టమొదటిసారిగా భారత రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పునరుద్ధరించబడాలని అంటూ, తమ పార్టీ పోరాడి చేస్తుందనీ, స్వతంత్రపార్టీ నాయకులైన రాజాజీ, రంగాలు అంటున్నారు. రాజ్యాంగంలోని 31 వ ఆర్టికల్ ప్రకారం ఆస్తి సంపాదన విషయంలో చట్టంద్వారా నిర్ణయింపబడిన నష్టపరిహారం సమర్థనీయంగా వుండాలనీ. దాని తరువాత చేయబడిన సవరణలు ఆదర్శాన్ని ధ్వంసం చేశాయనీ, వీరు ప్రచారం చేస్తున్నారు. నవభారత రాజ్యాంగం ఆమోదించిన ప్రగతి శీలమైన కనీస సవరణలను సైతం, వీరు అంగీకరించక స్వేచ్ఛా వ్యాపారాన్ని పునరుద్ధరించాలని ప్రయత్నిస్తున్నారు. అయితే ప్రధాని శ్రీ నెహ్రూగారు స్వేచ్ఛా వ్యాపారం పేరిట స్వైర విహారాన్ని తాను సహించనని చెప్పారు.

భారత ప్రజల భవిష్యత్తూ సౌభాగ్యం, నవభారత రాజ్యాంగ చట్ట భద్రత పైనా. దాని క్రమాభివృద్ధి పైనా, ఆధారపడి వుంది. రాజ్యాంగం, పౌరులకు హక్కులు అధికారాలు యివ్వడంతో పాటు విధులనూ బాధ్యతలనూ కూడా నొప్పగించింది. కాబట్టి పౌరుల్ని విజ్ఞానవంతులుగానూ చైతన్యవంతులుగానూ చేయవలసిన బాధ్యత. ప్రభుత్వం పైనా, పత్రికా సంస్థల పైనా ప్రధానంగా ఆధారపడివుంది. భారతదేశంలోని సగం జనాభాకి—17 కోట్లమందికి, వయోజన వోటు హక్కు యివ్వబడింది. ఇంత భారీయెత్తున, స్వాతంత్ర్యం వొచ్చినప్పటినే, ఏ దేశమూ తన ప్రజలకి యీ హక్కునూ యివ్వలేదు. అయితే, యీ హక్కును సద్వినియోగం చేయడానికి కావలసిన విజ్ఞాన వికాసాలు, దేశంలోని అత్యధిక సామాన్య జనానీకానికి యింకా అమరలేదు. లేమితో, నిరక్షరాస్యతతో వారు యింకా సతమతమవుతూనే వున్నారు. మనకి స్వరాజ్యం వచ్చినా, సురాజ్యం రాలేదు. ఈ మహోత్కృష్ట లక్ష్యసాధనకు. భారత ప్రజలూ, ప్రభుత్వమూ యింకా తీవ్రతరమైన కృషి సాధించవలసి వుంది.

వయోజన వోటింగుపద్ధతి, ఆ పద్ధతిమీద ఎన్నుకోబడు శాసన సభ్యులు, కేంద్రరాష్ట్రాల్లో, బాధ్యతాయుత ప్రభుత్వాలూ, సహేతుకమైన వ్యక్తి స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులూ— యివి మన రాజ్యాంగానికి ప్రధాన పునాదులు. ఇటి పునాదులపై నిర్మింపబడిన ప్రజాస్వామిక భారతరాజ్యాంగాన్ని, భద్రపరచి, పరిరక్షించవలసిన బరువు భారాలు భారతపౌరుని భుజస్కంధాలపై వున్నాయి. ఎంచేతంటే, ప్రజా పౌరహక్కులకు, రాజ్యాంగ చట్టమే, మూలకందం. దేశమంత్రులు, న్యాయస్థానాలు, శాసనసభలు, రాజ్యాంగ మూలసూత్రాలు సక్రమంగా అనుసరింపబడి, అమలుపరుపబడుతున్నవో లేదో పరిశీలిస్తూనే వుంటాయి. అయితే, ఎవరైనా వ్యక్తిగానీ, సంస్థగానీ, తన, లేక తమపట్ల రాజ్యాంగ మూలసూత్రోల్లంఘనం జరగడంద్వారా, నష్టపడి కోర్టుకి వెళ్ళినప్పుడే, కోర్టులు కలుగజేసుకొంటాయి. అంతదాకా, నిమ్మకి నీరెత్తినట్లు కోర్టులు కిమ్మనకుండా వుంటాయి. కాబట్టి, రాజ్యాంగచట్టానికి నిరంతర రక్షణ పౌరుని అప్రమత్తతయే. కోర్టులు, శాసనసభలు, యిన్నేరకాలతోపాటు, పౌరుడుకూడా నిరంతర జాగరూకతతో వ్యవహరించాలి. "నిరంతర జాగరూకతయే స్వాతంత్ర్యానికి చెల్లించవలసిన మూల్యం" అని సుప్రసిద్ధ గ్రీక్ రాజనీతిశాస్త్రి, పెరిక్లస్ చెప్పిందాన్ని పౌరుడు రేయింబగలూ తన దృష్టిపథంలో వుంచుకోవాలి. రాజ్యాంగచట్ట మూలసూత్రోల్లంఘనం జరిగినప్పుడు, పత్రికలు, సభలు, సమావేశాలు. బహిరంగప్రదర్శనలవంటి చట్టబద్ధమైన ఆందోళనద్వారా అట్టి ఉల్లంఘనాన్ని శాసనసభల, ప్రభుత్వపు దృష్టికి తీసుకొనిరావాలి. అప్పటికీ ఫలితం లేకపోతే, కోర్టుకి వెళ్ళేందుకైనా సంసిద్ధమవ్వాలి. ఒక్కమాటలో చెప్పాలంటే, ప్రభుత్వం చట్టబద్ధంగా ప్రవర్తించేట్లూ, రాజ్యాంగం సక్రమంగా అమలు జేయబడేట్లూ చూడడం పౌరునిమీదనే ప్రధానంగా ఆధారపడివుంది. చట్టవిరుద్ధమైన అరాచకానికీ, రాజ్యాంగ విరుద్ధమైన ప్రభుత్వ నిరంకుశ ప్రవర్తనకీ వ్యతిరేకంగా జాగ్రత్త పడడమే ప్రతిపౌరుని పవిత్ర విధ్యుక్త ధర్మం.

నీరు పల్లమెరుగు.....!

శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం

"భవాని ఉత్తరం వ్రాసింది." అంటూ ఇన్‌లాండ్ కవరు పట్టుకు వచ్చింది అనసూయ. అప్పుడే కోర్టునుంచి వచ్చిన (శివరామ)కృష్ణ కోటూ, టై విప్పుతూ, "ఏమని?" అన్నాడు. "చదవండి" అని ఉత్తరం టేబిలుమీద పెట్టి వెళ్ళబోతున్న భార్యను "ఉత్తరం నీకా నాకా?" అని ప్రశ్నించాడు. "ఇద్దరికీ అనుకోండి!...ఏమైనా నేం, అయినవాళ్లు కాకుండా పోతారా? మీ రెన్నైనా చెప్పండి, భవాని నాకు నచ్చింది...ఉత్తరం చదవండి తెలుస్తుంది ఆ అమ్మాయి మంచితనం!...మీరనే చదువుకున్న గర్వం ఎక్కడా లేదు! ఊరికే ఏదేదో అంటారు!" అని లోనికి వెళ్ళింది అనసూయ.

ఆమె కాఫీ తెచ్చేలోగా ఉత్తరం సావధానంగా చదివాడు కృష్ణ. ఎం. ఎస్‌సి. చదువుకుని హైదరాబాదులో లెక్చరరు ఉద్యోగం చేస్తున్న భవాని తెలుగులో, ముద్దులొలికే ముత్యాల వ్రాతలో, అనసూయమీద ఆప్యాయతని ఒలకబోయటమూ!...పోతే, ఉత్తరంలో ఎక్కడా, చిట్టచివరకూడా తన మాటేలేదు! 'బావకు నమస్కారాలు...బావను అడిగినట్లు చెప్పండి' అలాంటి వాక్యం ఒకటి లాంఛనప్రాయంగానూడా ఎక్కడా వ్రాయలేదు! ఈ ఉత్తరం యిద్దరికీ వ్రాసినట్లెలా అవుతుంది? భవాని తనకు మేనమామ కూతురు; అనసూయకు ఏమీ కాదు! నాలుగేళ్ళనాడు తను భవానిని వివాహం చేసుకోకపోవటంతో రాకపోకలు, ఉత్తర ప్రత్యుత్తరాలు నిలిచిపోయాయి. ఇన్నాళ్ళకు, పదిహేను రోజుల క్రితం హైదరాబాదు వెళ్తూ భవాని, అత్తయ్య అనుకోకుండా తన యింటికి రావటం ఆశ్చర్యమే కలిగించింది...'నువ్వు చేసుకోకపోతేనేం? చదువుకుని హాయిగా ఉద్యోగం చేస్తున్న నాకేం లోటులేదని' తెలియబరచటానికే భవాని అలా వచ్చిందో, లేక చేసుకున్న అనసూయలో వంకలు వెదికి వెక్కిరించటానికే వచ్చిందో అనుకున్నాడు!...తల్లీ కూతుళ్ళు చెప్పిన కారణంమాత్రం — హైదరాబాదుకు రాత్రిళ్లు ప్రయాణంచేసే రైళ్ళు వర్షాకాలం అని రద్దుచేశారట; ముందు రోజు సాయంత్రం కర్నూలు చేరుకుని, ప్రొద్దుట మొదటిబండికే హైదరాబాదు వెళ్తే సౌకర్యంగా వుంటుందని వాళ్ళు వచ్చారట. ఆ విధంగా, కర్నూలులో ప్రాక్టీసు పెట్టిన కృష్ణను ఎన్నాళ్ళకో చూచి వెళ్ళటానికి సందర్భం కలిగిందట!...

బాగుంది! వాళ్ళకు లేకపోతే తనకేం అభ్యంతరం? అనుకున్నాడు కృష్ణ. ఏమైనా చిన్ననాటి భవాని, ఎమ్. ఎస్‌సి. భవానిగా మారిన తర్వాత ఎలావుందో చూడాలన్న కుతూహలమూ తీరింది...చమత్కారం, చొరవ, కలుపుగోలుతనం పూర్వంలేని గుణాలు భవానిలో యిప్పుడు జిగేల్ మనిపించటమేకాదు, ఆమె మాటల్లో చూపుల్లో ధ్వని, ద్వ్యర్థికూడా వున్నాయని అనుమానమూ కలిగింది!...పూర్వం, అంటే భవాని హైస్కూల్లో, తను కాలేజిలో, చదివేరోజుల్లో ఒకసారి వాళ్ల ఊరువెళ్లాడు—అప్పుడు భవానికి అసలు మాటలు రావేమో అనిపించేటంత వల్లమాలిన సిగ్గుతో తప్పించుకుని పారిపోయేది. ఉన్న వారం రోజులూ ఆ అమ్మాయితో చనువుగా మాట్లాడాలని ఎన్ని ప్రయత్నాలో చేసి చివరకు ఒక్కసారి కృతార్థుడయ్యాడు — "ఏమిటి, మాట్లాడనే మాట్లాడవ్?...పారిపోతావ్!...పెళ్ళిచేసుకుంటావనా?...వుండు, నిన్ను పెళ్ళి చేసుకుని అప్పుడు చెబుతాను నీపని!..." ఇవి కృష్ణమాటలు. "పో బావా!...సిగ్గులేకపోతేసరి!...ఊఁ...అప్పుడు చూద్దాంలే!" అని భవాని జవాబులు. "ఏమిటి చూసేది!...అలా అంటే యిప్పుడే పడుతుంది శిక్ష!" అంటూ తను చప్పున ముద్దుపెట్టుకోవటం, వెంటనే "అమ్మా" అని ఆ కోంటెపిల్ల కేక వేసి పారిపోవటం జరిగింది. నిజంగా అత్తయ్యతో చెబుతుందేమోనని గుండె దడదడలాడింది; కాని అలాంటి దేమీ జరగలేదు...ఆ భవాని ఆశన్నా, ఎమ్. ఎస్‌సి. చదువుకోవాలని పట్టుపట్టడం, మేనమామ కట్నం ఇవ్వననటం కారణాలుగా ఆ వివాహం జరగలేదు..."నేను చదివింది బి. ఏ; భవాని ఆనర్సు పూర్తిచెయ్యాలనీ ఎమ్. ఎస్‌సి. కి వెళ్ళాలని పట్టుపట్టుతూంటే, నాకు భార్య కావాలనుకోవటం లేదన్నమాట!" అని భవాన్ని తన కక్కరలేదన్నాడు. అదీగాక కృష్ణ తండ్రి అప్పటికే కట్నం కావాలని, అయినవాళ్ళా కానివాళ్ళా అన్న భేదం లేకుండా సంబంధాలన్నింటినీ 'సమదృష్టితో' పరిశీలిస్తున్నాడు. పర్యవసానం అనసూయ పదిహేనువేలతో ఆ యింటికి కోడలైంది.

అందువల్ల చదువుకున్న భవాని మారిపోయి వుంటుందనే అనుకున్నాడు కృష్ణ. కాని భవాని స్వయంగా తన యింటికి రావటమేమిటి, వచ్చిన తర్వాత వుండమంటే తీరిగ్గా రెండురోజులు వుండి వెళ్ళటమేమిటి, అనసూయను 'అక్కా' అని పిలవటమేమిటి, అన్నీ ఆశ్చర్యం కలిగించాయి. భవాని సంభాషణలో కొన్ని ధ్వన్యోక్తులు ఒకరకం అనుమానానికి కారణాలయ్యాయి...భవాని చిన్ననాటి సంఘటనను మరచిపోయినట్లు లేదు. బహుశా ఆమెలో కొంత విచారం వుందేమో పెళ్ళి తప్పిపోయినందుకు, అనిపించింది...ఆ ఊహ రావటమే తడవు అదిక్రమంగా బలపడిపోయింది కూడా. దానికి ఆధారాలు—భవాని, పిలవకుండానే యిన్నాళ్ళకు తనయింటికి రావటం, వచ్చిన తర్వాత చూపిన కలుపుగోలుతనం...భవానికి ఎంత అభిమానం, ప్రేమ లేకపోతే, స్త్రీ సహజమైన స్వాభిమానం అహంకారం అన్న అవధుల్ని దాటి అలా రాగలుగుతుంది! అహంకారం, అందులో చదువుకున్న యువతికి, ఎంత మేర వుంటుందో సులభంగానే ఊహించుకోవచ్చు. దాన్ని జయించి భవాని తన కోసం వచ్చిందంటే, ఆమె జరిగినదానికి ఎంతో పశ్చాత్తాప

వస్తూ వుండాలి!...ఈ కాలేజి ఆడపిల్లలందరూ యింతే. డిగ్రీ వస్తే ఏదో అంత ఎక్కువ, అపూర్వపుగొప్పన్నీ అంటుకుంటాయనుకుంటారు. తీరా అది వచ్చిన తర్వాత తెలుస్తుంది. ఎలా అవకాశాలు అందుకోలేక తమ దౌర్భాగ్యంవల్ల చేజారిపోయాయో!...అప్పుడు కాని గ్రహించరు చదువూ, ఉద్యోగమే పరమావధులు కావని!.. భవానిలో యిటువంటి పరివర్తనే వచ్చివుండకపోతే, మళ్ళీ తనని జ్ఞాపకం తెచ్చుకుంటుందా? తన యింటికి వస్తుందా? పైగా చదువుకోని అనసూయ నెంతపట్టుకొని 'అక్కా' అంటూ తిరుగుతుందా?...మళ్ళీ ఇద్దరూ ఇంచుమించు సమవయస్కులే!...

అయితే భవాని అనసూయపట్ల ఈర్ష్య, అసూయ కొంత పైన వ్యక్తం చేయటం లేదేమిటి? పైగా ప్రాసుకు తిరగట వల్ల లాభమేమిటి? అన్న సందేహం కలిగింది. కృష్ణకు దానికి సమాధానం- పరిస్థితులు అలావున్నాయి. బావ పరాయివాడైపోయాడు; యిప్పుడు బావతో సరాగాలాడటం ప్రారంభిస్తే ఏమనుకుంటాడు? ఆ అనుమానం వస్తే అనసూయ మళ్ళీ గుమ్మం తొక్కనిస్తుందా? అందువల్ల, తన ప్రేమ నిశ్శబ్దంగా ఏదో మాతృత్వరూపంలో ధ్వనిపూర్వకంగా చమత్కారంగా వ్యక్తం చెయ్యగలిగింది భవాని! అందుకే శభాష్! తనవాళ్ళ యిటువంటి విషయాల్లో చతురలు ఇక చాలావున్న భవానిలో ప్రజ్ఞకు లోటు లేదు! తనకు భవాని యిప్పుడు పూర్తిగా అర్థమౌతోంది అనుకున్నాడు కృష్ణ.

కుర్చీలో నిటారుగా కూర్చుని, టేబిలుమీదవున్న ఉత్తరం మళ్ళీ తీసి పరీక్షించాడు.

ఉత్తరాన్ని జాగ్రత్తగా అనసూయ పేర వ్రాస్తూ, అనసూయకు అంకితమిచ్చే విషయాలతో నింపింది భవాని! అందులో ఎక్కడా బావనుద్దేశించిన వాక్యం లేదు. కాని చిన్న చిట్టిబాబును గూర్చి వ్రాసిన వాక్యాల్లో ఒక విశేషం వుంది.

"...బాబు మాటలు ఎప్పుడూ జ్ఞాపకం తెచ్చుకుంటూ వుంటాను....నీతో బాగా ఆడుకుంటున్నాడా? నిన్ను అల్లరి పెడుతున్నాడా? బాబకు నా ముద్దులు..."

చివరి వాక్యంలో 'బాబు'కు బదులు 'బాబి' అని వ్రాయటం అబుద్ధిపూర్వకమైన పొరపాటా? లేక మనసులోనుంచి తెలీకుండానే దొర్లిపడిందా? 'బాబ' అంటే 'బావ' అనేగా ఉద్దేశ్యం? లేకపోతే యీ 'పొరపాటు' జాగ్రత్తగా వ్రాసిన ఉత్తరంలో ఎందుకు వస్తుంది? ఈ ఉత్తరం ఎలాగూ అనసూయ తనకు చూపిస్తుందని భవానికి తెలుసు; అందులో వ్రాసిన ఉలెన్ వర్క్ కోసమైనా చూపించి తీరుతుంది! అంతమాత్రం 'గ్యారంటీ' కూడానే వుంది ఆ ఉత్తరంలో!

కృష్ణ ఉత్తరం చూస్తూ వుండగానే అనసూయ టిఫిన్ కాఫీ తెచ్చి "అదేమిటి యింతసేపూ చదువుతూనే వున్నారా ఉత్తరం? ఏమిటి అంత కృత్యం అందులో?" అన్నది.

"ఆశ్చర్యం ఏమీ లేదు!" అంటూ ఉత్తరం మడిచి, టేబిలు మీదికి గిరవాటు వేసి లేచాడు కృష్ణ.

"ఆశ్చర్యం కాకపోతే, కాఫీ ముఖం కడుక్కోకుండా అలా కూర్చుండిపోయారేమిటి యింతసేపు?" అన్నదామె.

కృష్ణ బాత్ రూమువైపు వెళ్ళిపోయాడు.

తర్వాత టిఫిన్ తీసుకుంటూ వుండగా అనసూయ అన్నది.

"ఉత్తరం చదివారుగా, మరి ఊలు ఎప్పుడు తెచ్చి పెడతారు?"

"ఎందుకూ దండగ! ఎంతసేపూ బాబును చూసుకోవటంతో నావైపు చూట్టానికి తీరటంలేదు నీకు! మళ్ళీ యిదొకటి!"

"సమాచారాలు పంపిస్తుంటేను; బాబుకు ఒక స్వెటర్, మఫ్లర్ అల్లుకోవాలి."

"ఏం చేసుకోను? మనమేం ఇంగ్లండులో గాని, ఊటీలో గాని లేముగా! ఇదొక పెద్ద క్రేజ్ గా తయారైంది...ఇంగ్లీషు, అమెరికన్ ఆడవాళ్ళు చేస్తారంటే అది ఆ దేశాల్లో అవసరం; వాళ్ళకు పొద్దుపోతుంది. మనకు అనవసరం. అలవాటు లేనిది తయారుచేస్తూ కూర్చోవటం ఎందుకంట! ఎప్పుడైనా కావలిస్తే శుభ్రంగా కొనుక్కోవచ్చు! ఈ కర్నూలులో స్వెట్టర్ వాడు కనుకనే దెప్పుడు!"

"మీ ఉలెన్ సూట్ల మాటేమిటి?"

"అది వర్షాకాలం! నిజంగా అర్థంలేని క్రేజ్."

"పోన్లెండి; యింతలో నూరూ వేలూ ఖర్చైపోవటంలేదు గాని, ఆ ఊలుమాత్రం తెచ్చి పెట్టండి."

"చుట్టపుచూపుగా వచ్చి మంచిగొడవే తెచ్చిపెట్టిందే యీ భవాని!"

"భవానిమీద మీకెంత కోపం వచ్చిందే?...మిమ్మల్ని చేసుకోలేదనేనా?" అన్నది నవ్వుతూ అనసూయ.

"పాపం, చాల పొరపాటు పడుతున్నావ్! ఎం. ఎస్‌సి. చదివిగానీ ఏదో పెద్ద దేవతలా కనిపిస్తోంది నీకంటికి. మేమంతా కేవలం మానవమాత్రులం. అందుకే ఆ దేవతకు యింకా సరియైన దేవుడు దొరక్క దేవుళ్ళాడుతూ వుంది."

"అవును, తొందరేం? వచ్చినవాణ్ణే చేసుకుంటుంది!"

"తొందరేం! ఒక జీవితకాలం అంతా నిరీక్షిస్తూ వుండవచ్చు."

"పోనీ మీ రెక్కడైనా చూడండి సంబంధం."

"ఇది మరీ బావుంది! మన్మథుడు కొడుకున్నవాడికంటె యింకొకటి కోరికే వరాలంగావుంది. ఆ ఊలు ఏదో తెచ్చి పెట్టి చేసి తిప్పలంటూ; తర్వాత మన్యా భవానీ ఏమైనా అనండి నాకెందుకు?"

బజారువైపు పనులమీద వెళ్ళాడు కృష్ణ.

వెళ్ళేగాని ఊలు కొనా లభించలేదు. ఒంటరిగా షికారు వెళ్ళాడు.

బావకు ముద్దులు—అన్నమాట మనస్సులో మెరుస్తూ తయ్యారుతూ ఆశ్చర్యానికి కారణమౌతోంది...నిజమే, ఆరోజుల్లో భవాన్ని తను ప్రేమించాడు, భవాని కూడా తన్ను ప్రేమించింది. ఇష్టమే లేకపోతే "అమ్మా" అంటూ పారిపోయి తల్లితో చెప్పకుండా ఎందుకు ఊరుకుంటుంది? ఇద్దరికీ అది అనుభవం చాలరోజులు; భవాని చదువు ముఖ్యమని, లేక తనవాద పంతం నెగ్గాలని అప్పుడా ధోరణి అవలంబించింది, భవాని తట్టుపడ్డప్పుడే మామయ్య కట్నం యిచ్చి

వుండేవాడు; ఆయనకు సమలోపం ఏమీ లేదు! ఆ కాలం దాటి పోయినతర్వాత గాని అనుబంధమెటువంటిదో తెలిసిరాలేదు. ఇప్పుడు తెలిసినమాత్రం భవాని ఏం చేస్తుంది? భవాని దురదృష్టవంతురాలు, తనూ దురదృష్టవంతుడే! తన మనస్సేమిటో తనూ తెలుసుకోలేదు! అంత పట్టుదలమీద వివాహం చేసిన తండ్రీ బ్రతుకున్నదేమీ లేదు; ఏడాదైనా పూర్తిగా గడవకముందే యీ లోకంనుంచి దాటుకున్నారు...

అసలు వివాహానుబంధం మనస్సుల్ని, వ్యక్తుల్ని ముడివేసే బంధం; దానికి భౌతికమైన, శారీరకమైన ఆకర్షణలు, ప్రేరణలు కేవలం సోపానాలుమాత్రమే. అనసూయమీద పెళ్ళయిన క్రొత్తలో తనకెంత మమకారం! అదంతా ఇప్పుడేమైపోయినట్టు? ఇద్దరు పిల్లలు కలగటంతో కల కరిగిపోయిందా! పెద్దపిల్ల అమ్మమ్మదగ్గర ఉంచబట్టి కాని లేకపోతే ఇల్లు సాక్షాత్తు నరకమే...

“ఎప్పుడైనా హైదరాబాదు వస్తే రా బాబునా!” అన్నది అత్తయ్య బెంగక్కుతూ. భవాని తనతోటితో అనవలసినమాట నే తల్లి ద్వారా అనిపించింది! అవును ఎలా అంటుంది?

తనొకసారి హైదరాబాదు వెళ్ళి వస్తే! వెళ్ళితే భవానితో తీరిగ్గా మాట్లాడటానికి, భవాని మనస్సు తెలుసుకోవటానికి అవకాశం వుంటుంది...

తెలుసుకొని ఏం చెయ్యాలి?...ఏం చెయ్యాలి? తెలుసుకోవటం దానికది సార్థకం...సౌందర్యాన్ని ఆరాధించటం, ప్రేమ అన్న అనుభూతి—ఇవి ఎరుగని జీవితం ఒక ఎడారి; కేవలం శూన్యం! ఏమైనాసరే ఈ సందిగ్ధం తీర్చుకోవాలి; యదార్థమేమిటో తెలుసుకోవాలి! వీలైతే భవానితో హృదయం విప్పి నిష్కల్మషంగా చెబుతాడు—తన ప్రేమ ఎంత ఉదాత్తమైనదో! ప్రేమించుకున్నవాళ్లందరూ పెళ్ళి చేసుకోలేరు; మానవలోకచరిత్రలో ఎక్కడా కనిపించే విషాదమే అది; క్రొత్తేమీ కాదు! దానికెవరేం చెయ్యగలరు? కొన్ని సందర్భాల్లో సతిమతి మనటం కన్న ప్రేమికులు ఒకరిహృదయం ఒకరు తెలుసుకోవటంమంచిది. అందులో తప్పులేదు; ఒక సంతృప్తివుంది!...తగని కోరికల బరువుమోసే భవాని హృదయానికి కొంత తేలిక చేకూర్చినట్లవుతుంది. అంతమాత్రం చేయటం తనకవసరం! భవాని వ్యాకులమానసమున్నది దిగమ్రింగి తనకోసం ప్రయాణమై వచ్చినపుడు తను వాళ్ళయింటికి వెళ్ళటం, అది తనకు విధాయకమే!...

కృష్ణ ఇల్లుచేరుకోగానే అనసూయ “టోలు తెచ్చారా?” అని ప్రశ్నించింది.

‘లేదు, మంచిది దొరకలేదు...అయినా తిలుచుకోగానే గుర్తొస్తే? నాలుగురోజులు ఆలస్యం అయితే ఏం పోతుంది? నేను ఎల్లుండి కోర్టుపనిమీద హైదరాబాదు వెళ్ళవలసి ఉంటుంది’ అని క్రొత్తగా బుర్రలో కల్పించి అన్నాడు. అలా వెళ్లేటప్పుడు అక్కడనుంచే తెచ్చుకోవచ్చు.”

“అయితే భవానికూడా వయాలు ఇస్తుంది లెండి; భలే తిరింగ్ మీ ప్రయాణం!”

‘ఏం! చాలా సంతోషిస్తున్నావే? హైదరాబాదుకు వెళ్తున్నాను గాని, భవానిని చూడటానికి కాదుగా!”

“ఇకా చాలెండి!...సరాసరి వాళ్ళింటికే వెళ్ళండి!...ఒక వేళ మీ పనులన్నీ అలా వీలుపడకపోతే. తప్పకుండా తీరిక చేసుకొని వాళ్ళనొకసారి మాట్లాడించి రావాలండి! వాళ్లు మనింటికి వచ్చినప్పుడు మనమూ వెళ్ళటం బావుంటుంది...మీ లాగ హెచ్చులుపోవటం ఏం బాగులేదు!” అన్నది మందలింపుగా అనసూయ.

“అబ్బ! అన్నిబాగోగులూ నీకే తెలిసినట్టు మాట్లాడుతావే!” అన్నాడు కృష్ణ.

* * *

కృష్ణ మనస్సు ఉత్సాహతలూగుతోంది. ఎన్నోరకాలైన సంభావనలు—తనకూ భవానికీ—హృదయాలు విప్పిచెప్పుకునే మాటలు...అందులో విషాదం లిప్తమై, గంభీరమూ ఉదాత్తమూ అయిన పరస్పర సాన్నిహిత్యభావం...సంఘం యిద్దరిమధ్యా తెచ్చిపెట్టిన కృత్రిమమైన ఎడబాటు......ఆ అనుభూతిని ఎన్నో విధాల ఊహించుకొని హృదయంలో యిముడ్చుకోలేక, పిచ్చిగా యిటు అటూ తిరుగుతున్నాడు, ఆలస్యంచేసున్న రైలుకోసం ఎదురుచూస్తూ కృష్ణ...అరగంట ఆలస్యం అనేకయుగాలుగా వుంది...

“బావా!” అంటుంది భవాని దీనంగా, ఆర్ద్రంగా, తనకుండె చీలుతున్నట్టు...“ఏంచెయ్యను, భవానీ! ఇది విధి!”...బహుశా తను ఆమె హస్తాన్ని ప్రేమతో స్పృశిస్తాడు; గాజుల్ని కదిలిస్తాడు; అందులో ధర్మవైగర్హ్యం ఏమీలేదు!...అలా కాదు—భవాని కన్నీళ్లు చూడలేక ఆమె చెంపల్ని మృదువుగా తాకుతాడు; ముత్యాలవంటి అశ్రువుల్ని చేతికొనతో సంగ్రహిస్తాడు!...

“ఈ సంసారాన్ని, యీ లోకాన్ని వదిలి దూరంగా ఎక్కడికైనా వెళ్ళిపోదాం బావా!..” అంటుంది భవాని. “పిచ్చి భవానీ! ఎక్కడికి వెళ్తాం చెప్పు? లోకం మనల్ని అంత సులభంగా వదిలిపెడుతుందా? భ్రమ! గుమ్మెత్తిపోస్తుంది...వెంటాడుతుంది...”—సంప్రదాయం గర్వమెంతో చేసిన దట్టం వుండనే వుంది; ఎక్కడికి తప్పించుకోనివ్వగలం?...

“ఆంధ్ర వారపత్రిక, సార్” అన్నాడు పత్రికలమ్మే కుర్రవాడు. కృష్ణ వాడివైపు కోపంగా చూసి “వద్దు” అన్నాడు...వాడు వెళ్ళగానే పశ్చాత్తాపంతో ‘నిజమే. ఏదైనా పుస్తకం వుంటే బావుంటుంది!’ అనిపించి బుక్‌స్టాలువైపు వెళ్ళాడు. కాని నచ్చిన పుస్తకమేదీ దొరకలేదు...

“ప్రయాణంమీద వచ్చినట్లున్నారు? ఎందాక? హైదరాబాదేనా?” అప్పుడే ప్లాట్‌ఫారంమీద ప్రవేశించిన—సుబ్బారావు పలకరించాడు.

“అవును.”

“ఏమిటి విశేషం? కోర్టుపనిమీదనా?”

“కాదు! పర్సనల్...అంటే ఏమీలేదు, మా అత్తయ్యకు జబ్బుచేసిందట; వెళ్ళొకసారి చూచి వద్దామని...”

“అంటే మేనత్తేనా?”

ఒక అరక్షణం సందేహించి “అవును” అన్నాడు కృష్ణ. మరి మేనమామ భార్య మేనత్త కాకేమౌతుంది?

సుబ్బారావు ప్రారంభించిన బాతాఖానీ, రాత్రి ఎనిమిదింటికి కాఫీకూడా సిద్ధం వచ్చేదాకా ఎక్కడా ఆగలేదు.

“ఇంకా నయం, కోర్టుకని అని అప్పగానే చెప్పలేదు; తన వెంట రమ్మని పీడించేవాడు” అనుకుంటూ స్నానం చేసుకుని బయలు దేరాడు కృష్ణ, భవాని అడ్రెసు వెతుక్కుంటూ...

భోజనంచేసి గదిలో కూర్చున్న తర్వాత భవాని అడిగింది: “ఏం బావా! ఒక్కడివే వచ్చావు; అనసూయను కూడా తీసుకు రాలేకపోయావా?” ...అక్కయ్య అనకుండా, అనసూయ అంటోంది భవాని!

“రెండు రోజుల పనిమీద వచ్చాను, ఎలా వీలౌతుంది చెప్పు!...నువ్వు వ్రాసిన ఉత్తరం మొన్నటి రోజు చేరింది, చూశాము...” అర్ధాంతంగా అందించాడు.

“బాబు ఏంచేస్తున్నాడు? బాగా అల్లరిచేస్తున్నాడా?” అన్నది సుముఖంగా చిరునవ్వుతో భవాని.

“మొత్తానికి నీవు చాలా ఫేవరిట్ అయినట్టున్నావు...అన్నపూర్ణ వంటిదే!”

“అవును ఫేవరిటే మరి!...ఎంతకూ నిద్రా?...పోనీ వాడినైనా వెంట తీసుకుని రావచ్చు! ఎంతో ముద్దుగా వుంటాడు వాడిగ్గర...నీళ్ళు నువ్వు కోప్పడ్డావు అప్పజెప్పిదాన్ని.”

“వాడు అలా అన్నాడా? మళ్ళీ గుర్తొ ఎప్పుడో ఒకసారి వాణ్ణి చూడటానికి రావాల్సిందే!”

“అంతే వాళ్ళ నాన్న బుద్ధే వచ్చిందేమిటి వాడికి!...ఇంకా తల్లిపోలిక కాబోలు అనుకుంటున్నా!”

“బహుశా అందులో కొన్ని నీ పోలికలూ..”

“ఏం? నా మంచితనం ఎవరికైనా రావాలసిన గుణమే! నేను మంచిదాన్ని కాబట్టే మళ్ళీ మీ యింటికి రావటం జరిగింది...”

“నేను కాదనటంలేదు భవానీ!...అందుకనే నేనూ యిలా రావటం...”

“పోనీ బావా! గతాన్ని మరచిపోదాం...All's well that ends well అంటారు.”

* * *

ప్రొద్దున తొమ్మిదిన్నరకు భవాని కాలేజీకి వెళ్ళిపోయింది. సాయంత్రం అయిదింటికిగాని తిరిగిరాదు. అత్తయ్యతో కాసేపు మాట్లాడి, పన్నెండుకు భోజనంచేసి బయలుదేరాడు కృష్ణ. ‘కోర్టు పనిమీద వచ్చానని’ పగలంతా ఇంట్లోనే కూర్చుంటే ఏం బావుంటుంది?

బుక్ షాపుకువెళ్ళి ఒక ఇంగ్లీషు నవలకొని, పబ్లిక్ గార్డెన్స్‌లో ఒకమూల చెట్ల నడుమ చల్లగావున్న ఏకాంతప్రదేశాన్ని చేరుకొన్నాడు.

పుస్తకం చదివే నిలకడ మనస్సుకు లేకపోవటంతో, వెల్లకిలా పడుకుని ఊహల్లో తేలిపోయాడు...రాత్రి భవాని అన్నట్లు భవానిలో మంచితనం వుంది. ఆ మంచితనం భవాని చదువుకూ, అందానికీ వదిపోసిన వన్నె. భవానినే వివాహమాడివుంటే జీవితం ఎంత స్వర్గధామంగా వుండేది!...తను హైకోర్టులో ప్రాక్టీసు, భవాని కాలేజీలో ఉద్యోగంచేస్తూ, దర్జాగా కారు, బంగళా, స్నేహితులు అంతా హైదరాబాదు వాతావరణానికి తగినట్లు అమరివుండేవి!... సెలవురోజుల్లో, తీరిక సమయాల్లో ఇలా ఉద్యానవనాల్లో, ఉస్మాన్‌సాగర్ తోటల్లో, పచ్చికమీద, చెట్లనీడ, భవానితో...చీకూచింతా లేకుండా.. జీవితం సౌందర్యగానమూ, సౌఖ్యపానమూ అంకితమై మధుర మంజుల కావ్యంలా సాగిపోయేది!...ఒక్క పొరపాటు... తనలోని మూర్ఖత్వానికి, తండ్రి పంతుచితత్వానికి తను అప్పట్లో లొంగిపోవటం...అంతటితో దగ్గరగా వచ్చి పెదవుల్ని స్పృశించబోతున్న అమృతపాత్ర దూరంగా ఎక్కడికో గిరవాటు! ఇప్పుడిక తను చెయ్యగలిగిం దేమిటి?

భవానితో సంబంధం, అది శాశ్వతమైనది ఎన్ని పొరపాటు జరిగినా! అది సర్వసంగపరిత్యాగం కాని పవిత్ర ప్రణయబంధం; అలా వుండిపోతుంది. అది అంతరాంతరాల్లో వికసించిన ఒక పువ్వు; దానికి వసిలిపోవటమంటూ వుండదు; ఫలించటమూ వుండదు! భవానికి తన కొడుకుమీద మమకారం...కాస్త పెద్దవాడైన తర్వాత వాణ్ణి భవానికి అప్పజెప్పటానికి తనకేం అభ్యంతరంలేదు! ఇవ్వాళ రేపు ప్రేమ అనేది ఊహామాత్రమే; కథల్లో కావ్యాల్లో; ఇవాళ జీవితంలో ప్రవేశించి ప్రేమ తన యథార్థాన్ని రుజువు చేసుకుంటున్నది!

సాయంత్రం నాలుగ్గంటలకే ఇంటివైపు బయలుదేరాడు కృష్ణ. వచ్చేటప్పటికి తను సిద్ధంగా వుండాలి. తర్వాత ‘బజారుకు వెళ్దాం’ అంటూ చెప్పి భవానిని ఏదైనా సినిమాకు తీసుకొనిపోయి, నెమ్మదిగా ఆమె హృదయంలో దాచుకున్న రహస్యాన్ని చెప్పించాలి...

వెళ్ళగానే అత్తయ్య టిఫిను కాఫీ యిచ్చింది...“భవాని ఏ వేళకు వస్తుందో, కాలేజీలో మీటింగో ఏదో వుంటే ఆలస్యం అవుతుంది, నువ్వు తీసుకో నాయనా” అన్నదామె...అయినా దబ్బనా భవాని జాడలేదు...“బజారుకు వెళ్ళి రావాలన్నావు, వెళ్ళరాదా?” అంటోంది అత్తయ్య ...గదిలోకివచ్చి...ఏమీ తోచనటు, భవానికోసమేనంటూ అలా కూర్చోవటం బాగులేదని కృష్ణ యింటినుంచి బయలుదేరి, సుల్తాన్‌బజారువైపు నడిచాడు...

కొన్ని షాపులు తిరిగి, చౌరస్తాలో మనుష్యుల్ని చూస్తూ కొంతసేపు నిలబడి, మళ్ళీ ఎనిమిది గంటలకు యిల్లు చేరుకున్నాడు. ఇంటిముందు ఫియట్ కారొకటి నిలబడివుంది క్రింది భాగంలో వున్నవాళ్ళకోసం ఎవరో వచ్చారు కాబోలు అనుకుంటూ మెట్లు గదిని సమీపించేటప్పటికి. ఒక యువకుడూ అతనివెనుక భవానీ, ఏదో మాట్లాడుతూ నవ్వుతూ మెట్లుదిగి వస్తున్నారు. కృష్ణ అప్రయత్నంగా చటాలున ఒక ప్రక్కకు తప్పుకున్నాడు వాళ్ళకు కనిపించకుండా.

భవాని చక్కగా అలంకరించుకొని రతీదేవిలా వుంది. కృష్ణ ఆశ్చర్యంగా ఆమెను చూస్తూ వుండగానే, ఆమె కారులో ముందు సీటులో కూర్చోవటం, యువకుడు ఆమె ప్రక్కన కూర్చుని డ్రైవ్ చేసుకుని వెళ్ళిపోవటమూ జరిగింది.

కృష్ణకు పాదాలక్రింద భూమి జారిపోయినట్లయింది. కోపం వచ్చింది; అనుమానం కలిగింది...‘ఏమిటి ప్రవర్తన? ఈ ఆటలు?’

అనుకుంటూ మెట్లెక్కి పైకి వెళ్ళాడు. వెళ్లి వరండాలో కుర్చీలో కూలబడ్డాడు.

తర్వాత పావుగంటకుకాని అత్తయ్య, కృష్ణ వచ్చి వరండాలో కూర్చున్నాడని గమనించలేదు.

"ఎప్పుడొచ్చావ్ రామం? లే నాయనా, వడ్డిస్తాను!" అన్నదామె. కృష్ణను చిన్నతనంనుంచీ వాళ్లు 'రామం' అని పిలిచేవాళ్ళు!

"భవాని రానేలేదా?" అన్నాడు తనకేమీ తెలియనట్లు; ఆమె కెంత తెలుసో పరీక్షించాలన్న కుతూహలంతో.

"నువ్వటు వెళ్లిన కాస్సేటికి వచ్చింది...ఇవ్వాళ వాళ్ల కాలేజి లెక్చరరుగారి యింట్లో వాళ్ల అబ్బాయి పుట్టినరోజు పండుగ, విందుకురమ్మని యిందాక కారు పంపితే వెళ్ళింది...చాల మంచి కుటుంబం, మనవాళ్ళే..."

"అలాగా! వాళ్ల ఆడవాళ్లువచ్చి తీసుకువెళ్లారు కాబోలు."

"బావుంది, ఆడవాళ్లవసే అక్కడ ఏర్పాట్లేవరు చూస్తారు? వాళ్లు నిన్న వచ్చి పిలిచిపోయారు. నేనూ వెళ్దామనే అనుకున్నాను. నువ్వు ఊరినుంచి వచ్చావుగా, అందుకని అమ్మాయిని వెళ్ళి రమ్మన్నాను. లెక్చరరుగారి తమ్ముడు వచ్చి తీసుకువెళ్ళాడు. నువ్వు లేచి భోంచెయ్యి."

కృష్ణ ఎంగిలిపడి చెయ్యి కడుక్కునివచ్చి మళ్లీ వరండాలో కూర్చున్నాడు...

ఆ యువకుడి నవ్వులో కలిసిపోయిన భవాని నవ్వు అతని చెవుల్లో ప్రతిధ్వనిస్తూనేవుంది! తను ఊహించిన పరిస్థితి వేరు, అక్కడ యధార్థ స్థితి వేరు! ఎంత తెలివితక్కువతనంతో బాధపడ్డాడు!...కాని తన ఊహల్లో అసంబద్ధం ఏమీ లేదు. తనకు తెలిసినమేర ఊహ సరిగానే వుంది; పోతే తనకు తెలీని విషయంకూడా అందులో వుంది. అంటే విషయం సంపూర్ణంగా తెలీలేదు, అంతే!

కాలేజీలో అతన్ని చదువుకుని, లోకంలో ఒంటరిగా కలిగాక కూడా భవాని. భవానిగానే ఎక్కడైనా వుంటుందా...తనకోసం తపస్సు చేస్తున్న ముగ్ధ, దాగివున్న బుద్ధి తెలివి వికసించినా హృదయ సౌందర్యం కోల్పోకుండా తనకోసమే దాన్ని రహస్యంగా దాచి వుంచుకొన్న మనోజ్ఞ పుష్పం, భవాని తన ప్రణయమూర్తి అనుకున్నాడు కాని అదెలా సాధ్యం?...పరిసరాలు, సంఘం, ఆధునికతలు...భవానిలోని నిస్పృహ, నిర్వేదం, బావ భిన్నంగా కోరికలూ, అవన్నీ యీ విధంగా పరిణామం చెందాయి కాబోలిగాని!

అంతేకాదు! సాహసం ఒకటి వుందిగా! 'బావ యింకా పెళ్లి చేసుకోని కులకటం గదూ? నేనుమాత్రం మరొకరితో వివాహం చేస్తే తప్పేమిటి?'—వివాహం!...అది మొదట్లో మామూలే; తర్వాత చదువు; ఆ చదువు తీరా పతనానికి సర్వనాశానికి తీస్తే కాని తెలీదు...యీ వితండవాదం వల్ల కలిగే ఫలితం! లేకపోతే నవ్వుతూ, కారులో వాడి ప్రక్కన కూర్చుని వెళ్లటమేమిటి? వెనుక సీటులో కూర్చోవచ్చుగాని! ఇంతకూ ఉద్యోగరీత్యా పరిచయమైన వ్యక్తి అతను; అతనితమ్ముడితో యింత చనువు దేనికి?

కృష్ణ వెళ్లి పడుకున్నాడు. నిద్రరాలేదు...భవాని రాలేదే, యింకా ఏం చేస్తూవుందో! పెద్దావిడ యింట్లోవుండి లాభం ఏమిటి?...బావ వచ్చాడే, ఏమనుకుంటాడో అన్న జంకులేకుండా భవాని యిలా ప్రవర్తిస్తోందే, యిక మామూలుగా భవానికి యీ ఊళ్లో హద్దులేమిటి? తనవెంట చూడటం లేదన్న ధీమా, తల్లికి ఏవో కారణాలు కల్పించి చెప్పి సులువుగా మోసం చెయ్యగలిగిన ప్రజ్ఞ వున్న భవానికి అడ్డేమిటి?

తొమ్మిదిన్నరకు భవాని తిరిగివచ్చింది కారులో...

"బావ భోంచేశాడా అమ్మా?" అని అడుగుతోంది...ఒకసారైనా తను ఏమనుకుంటాడో అన్న సందేహం వుండచేవుంది, బయమే!

"ఆం."

"అప్పుడే పడుకున్నాడేమిటి?"

"పగలు తిరిగి తిరిగి వచ్చాడేమో, నిద్ర వచ్చినట్లుంది!"

కృష్ణ యీ సంభాషణ వింటూ కూడా మాట్లాడాలనుకోలేదు.

* * *

తెల్లవారింది. శనివారం. ఇంటికే వెళ్ళాలని వెళిపోదామా అనిపించింది కృష్ణకు. కాని యింతదూరం వచ్చినతర్వాత యీ సంగతేమిటో పూర్తిగా తేల్చుకుని వెళ్లటమే మంచిదనుకున్నాడు. రాత్రిసంఘటన జ్ఞాపకంరావటంతో భవానిని తను పెళ్లి చేసుకోకపోవటం మంచిదయింది అని తోచింది. చదువుకున్న యువతి తప్పకుండా ఉద్యోగం చేస్తానంటుంది; ఉద్యోగంచేసే యువతి ధోరణి యిలానే తయారవుతుంది. 'ఫలానావాడిభార్య' అని అందరూ వేలెత్తి చూపుతూవుంటే భరించి తలవంచుకోవలసి వస్తుంది...అందులో భవాన్ని కాపాడుకోగల తన కెక్కడిది?... అసలు భవాని మనస్తత్వంలోనే చపలత్వం వుంది! లేకపోతే తనను ప్రేమించి, తీరా పెళ్లిప్రసక్తి వచ్చేసరికి చదువుకుంటానని మొండిపట్టు పట్టటమేమిటి? అలా తనని వదిలిపెట్టుకున్న తర్వాత మళ్లీ తనమీద ఆసక్తి, అర్థాలు వచ్చేటట్లు మాటలూ, ఉత్తరాలూ!...ఏమిటిదంతా, కేవలం చపలత్వం కాకపోతే! భవాని అంటే ఒక తేలిక అభిప్రాయం ఏర్పరచుకున్నాడు కృష్ణ.

"ఏం భవానీ! నిన్న రాత్రి దర్శనమే లేదే!" అన్నాడు కాఫీ తీసుకుంటూ.

"కాలేజినుంచి వచ్చేప్పటికే ఆలస్యమైంది. తర్వాత మా కెమిస్ట్రీ ప్రొఫెసరుగారింట్లో అబ్బాయి పుట్టినరోజు విందుకు వెళ్లాను..."

"అవునూయి ఏదో ఊరూ అదీ చూడాలన్నది; నువ్వొస్తే సాయంత్రం బజారు వెళ్లాలనుకున్నాను."

"అలాగే, సాయంత్రం నేను కాలేజినుంచి రాగానే వెళ్దాం. ఇవ్వాళ తొందరగానే వచ్చేస్తాను." అన్నది భవాని.

సాయంత్రం ప్రోగ్రాం ఏమిటో తీరికగా ఆలోచించుకున్నాడు కృష్ణ. ఆ రోజు మ్యూజియంలో మధ్యాహ్నమంతా గడిపి ఎలాగైనా భవాన్ని సినిమాకు తీసుకువెళ్లాలి...ఆ మాట ముందుగా

చదివితే ఆ తర్వాతకూడా ప్రయోజనముంటుంది; అసలు చిక్కు! అందువల్ల బజారుకు వెళ్ళినతర్వాతనే ఆ విషయం కదపాలి......

అంతా కృష్ణ అనుకున్నట్లే జరిగింది...ఊరు అవి కొన్న తర్వాత ఆరుగంటలవుతూండగా యిద్దరూ ఒక రెస్టారెంటులో ప్రవేశించారు. ఐస్‌క్రీం తింటూ కృష్ణ, "భవానీ, సినిమాకు వెళ్దామా? ప్రక్కనున్న థియేటర్లో క్రొత్తతెలుగు సినిమా వచ్చినట్లుంది!" అన్నాడు.

"భూకైలాస్.. వెళ్దామా...సరే!" అన్నది భవాని.

అంత సులువుగా భవాని అంగీకరిస్తుందనుకోలేదు కృష్ణ. 'ఎలాగ? అమ్మతో చెప్పలేదు!' అని అంటుందేమో! లేకపోతే, 'ఏం సినిమా? తెలిసొస్తే, వద్దులే!' అని అభ్యంతరం చెబుతుందనీ, బులతంతి పెట్టాలసి వస్తుందని ఊహించాడు. కాని భవానికి అలాంటి జంకుగొంకులు ఏవీ ఉన్నట్లులేవు! నిన్నరాత్రి వచ్చిన ఆ యువకుడితోనూ, స్నేహితురాళ్ళతోనూ యిలాగే సినిమాకు తల్లితో చెప్పకుండా వెళ్ళటం బాగా అలవాటున్నట్లుంది భవానికి!......

థియేటర్లో చాలసార్లు భవాన్ని మాటల్లోకి దింపాలని ప్రయత్నం చేశాడు కృష్ణ. కాని భవాని 'సినిమా చూద్దాం!' అని వారించటంతో లాభంలేకపోయింది.

అసలు యీ మన సత్వపు స్త్రీలకు మాటల్లో ఏంపని? కావల సినవి అనుభవాలే! అనుకున్నాడు కృష్ణ. మెల్లగా తనచేయి భవాని చేతిని స్పృశించేలా చేశాడు; కాని భవానిలో ఏవిధమైన చలనమూ లేదు. తర్వాత నెమ్మదిగా తనభుజం ఆమెభుజాన్ని తాకేటంత మేర ఆమెవైపు ఒరిగాడు. భవాని క్షణం అలానేవుండి అటు వైపుకు ఒరిగి తప్పుకుంది...మళ్ళీ ఆమె యిటువైపు కదుల్తుందేమోనని నిరీక్షించాడు కృష్ణ. కాని లాభంలేకపోయింది.

సినిమా వదలి పెట్టిన తర్వాత భవాని, "టాక్సీలో వెళ్ళిపోదాం, తొందరగా వెళ్ళవచ్చు" అన్నది..."దారికి వస్తోంది; నేను వట్టి వట్టి మొహాన్ని కాకపోతే ఏదో మాట్లాడాలి, ఒకళ్ళభావాలొకళ్ళతో చెప్పుకోవాలి అనుకున్నానుగాని, యిందులో మాటలు నిజంగా అవసరమే! శరీరాలే మాట్లాడుకోవాలి!" అనుకొని ఒక నిశ్చయానికి వచ్చాడు కృష్ణ...టాక్సీలో భవాన్ని స్పృశిస్తూ ప్రక్కనకూర్చున్నాడు గాని ఏం చెయ్యటానికీ సాహసం చాల్లేదు; పదినిముషాల్లో టాక్సీ యిలు చేరుకోవటంతో ధైర్యమూ చాల్లేదు.

ఇద్దరూ భోజనానికి కూర్చున్నారు.

"ఎలావుంది బావా సినిమా? కథ చాల బాగుంది!" అన్నది భవాని

"రావణున్ని అమాయకుణ్ణిచేసి మోసం చేశారు దేవతలు; పాపం రెండుసార్లూ దగాపడ్డాడు."

"అది అమాయకత్వ మెలా అవుతుంది? రాక్షసత్వం. లేకపోతే శివుడు 'ఏం వరము కావాలి' అంటే 'నీ భార్యకావాలి' అంటాడూ! వాడిమనస్సుకు తగినట్టే పార్వతి కాళీమూర్తిగా కనిపించింది. భయపడి, అంతటితో వెళ్ళి మండోదరినే పార్వతి అనుకుని తృప్తి పడ్డాడు..."

"రెండోసారి అలాంటిదేమీ లేదుకదా, అప్పుడు జరిగింది మోసమేగా!"

"దానికి రావణుని గుణమే కారణం. ఆత్మలింగం, అటువంటి వస్తువులాగా దాన్ని కనిపించిన పిల్లవాడి చేతి కివ్వటమేమిటి? అంటే వాడికి దాని విలువ తెలీదు! మనకొక రత్నం దొరకుతుం దనుకో, దాని విలువ తెలీకపోతే పోగొట్టుకుంటాము, అంతే! అందులో మోసమేం లేదు. ఒక గేమ్ వుంది, దాని రూల్సు ప్రకారం ఆడాలి...ఆత్మలింగం క్రింద పెట్టకూడదన్న నిబంధన వుంది, అజాగ్రత్తవల్ల దాన్ని పాటించలేక ఓడిపోయాడు.. విచారించి లాభమేమిటి?"

భవాన్ని మాటల్లో అంతరార్థంకోసం వెతుకుతున్నాడు కృష్ణ...విలువ తెలీక భవాన్ని తను అలా పోగొట్టుకున్నాడు అంటోందా?

"అయితే రూల్సు తెలిసినంతమాత్రాన జాగ్రత్తగా వుండి కూడా గెలవకపోవచ్చుగా! అదృష్టంకలిసిరావాలి!"

"నిజమే దానికి అదృష్టంకాదు, చొరవా సామర్థ్యమూ వుండాలి. రావణుడికి అవి వున్నాయి, రూల్సే తెలీవు. కాని చాల మందిలో చొరవా, సామర్థ్యమే వుండవు, రూల్సు బాగాతెల్సినా!"

"మంచి సిద్ధాంతమే తయారుచేశావ్!" అన్నాడు కృష్ణ నవ్వుతూ, తనకు విషయం పూర్తిగా అర్థమైందన్నట్లు.

రూల్సు తెలియటమే కాదు, చొరవవుండాలి ఆడదాన్ని అనుభవించటానికి! అనుకున్నాడు కృష్ణ.

భోజనం ముగించి ముందుగదిలోకి వచ్చారు.

"నేను రేపు ప్రొద్దున వెళ్ళిపోతాను; నీదగ్గరేవో నమూనాలు వున్నాయి తెమ్మని చెప్పిందే!" అన్నాడు కృష్ణ, భవాని అభిప్రాయం కనుక్కుందామని.

"ఆ నమూనాలు నా ఫ్రెండు ఒకావిడ దగ్గరున్నాయి. నిన్న, యివాళ, ఆవిడ యింటికి వెళ్ళలేక పోయాను. ప్రొద్దునే వెళ్తాను. రేపు ఎలాగూ ఆదివారం; వుండి, ఎల్లుండి వెళ్ళుతావా?"

"అయితే వాటికోసం ఒక రోజంతా ఆగాల్సిందే!"

"ఏం? అర్జంటు పనులేమైనా వున్నాయా?"

"వుంటే ఏంలే! సర్దుకోవచ్చు...కాని ఏం తోచకుండా..."

"ఏంకాదు తోచదు? నేనింట్లోనే వుంటాను...మ్యూజియం చూట్టానికి వెళ్దామా?"

"నే నిదివరకే చూశాను."

"పోనీ మేటనీకి."

"సరే రేపు ఆలోచించుకోవచ్చు...అయితే వుండక తప్పదంటావ్!"

కృష్ణ పడుకున్నతర్వాత చాలసేపు నిద్రపోలేదు...ఏదైనా అలికిడైతే భవాని ఏదో నెపంతో తనగదివైపు వస్తోంది కాబోలు అనుకుంటూ చాలసేపు నిరీక్షించి, తను రేపు వుంటానని చెప్పటం పొరపాటనీ, అలా చెప్పకుండా వుంటే ఫలితం వెంటనే దక్కేదనీ ఆలోచించుకుని, చివరకు నిద్రపోయాడు.

* * *

ఆదివారం ప్రొద్దున భవాని స్నేహితురాలి యింటికి వెళ్ళి పదకొండు గంటలకు నమూనాలతో తిరిగివచ్చింది.

మధ్యాహ్నం నవరంగం ఆడుతూ కూర్చున్నారు భవాని, కృష్ణ. మొదటిసారిగా రెండు వేలా నవ్వి గల్పింది కృష్ణదృష్టి. ఆమె ప్రక్కమీద, గోడలమీద, కంచంమీద, నేపటిమీద చిత్రిస్తూ ఆశ్చర్యంగా మారింది. ఆటమీద ధ్యాస తక్కువై బాగా తప్పులు చేస్తున్నాడు.

మూడో ఆటలో భవాని, "ఈ గుఱ్ఱం చాలబంతో అలకట్టింది." అంటూ కృష్ణ గుఱ్ఱాన్ని తోసింది. కృష్ణ ఆమె వేళ్లని అరచేతిలో యిముడ్చుకుంటూ "పోహా...పొరపాటు" అన్నాడు. భవాని నవ్వుతూ "ఎప్పుడూ పొరపాటు అంటే ఎట్లా! తరులం కావా, గుఱ్ఱం దక్కింది." అంటోంది. తాంబూలంతో కెంపుల్లా వున్న పెదవులు, నవ్వుతూ కవ్విస్తున్న భవానిని వదలిపెట్టలేక, ఆమె చేయి తనకు దగ్గరగా లాక్కుంటూ కృష్ణ, "భయం కాదు, నేనే చిక్కుకున్నాను నీ 'వలలో'," అన్నాడు.

భవాని ఒక్క విదిలింపుతో చెయ్యి విదిలించుకొని, మెల్లిగా నవరంగం అటుమీది సైన్యాన్ని పెట్టెలో వేసి అట్టను మడిచి పెట్టింది.

'భవానీ, విధి ఎలా శాపం చేసినా మనం దంపతులమే...'

"ఇక చాల్లే! మనిద్దరం మంచివాడని అనుకున్నాను!...... పెళ్లాం, పిల్లలున్నారు, ఏమిటి బాబు!... ఏమి నీకు విధి చేసిన శాపం? నీ కొక్కలవాన అయాచ్యాయని కోరి చేసుకున్నావు. తెలుసుకోమిటి?... ఎప్పుడో పెళ్ళిమాటలు జరిగాయనే నకలో యున్నారు నన్ను వాళ్ళం చేయాలనా నీ తల్లికోరిక?... నీ పెళ్ళికి మన బంధుత్వానికి సంబంధం లేదని నీకు తెలియకే కాలనే పద్మాలతో నీ యింటికి, అమ్మకు వచ్చి చెప్పి. తిరిగొచ్చాను... నేను దగ్గరవుంటానంటే నీకు ఏ యింక లేని నన్ను చేసుకోవచ్చాను! ఇందుకు నేను వని ఏమిలేదు! ఇప్పుడు నీలుక్కి చూపిస్తున్నావ్... నాకు పెళ్లి కల్పుకుంది; నన్ను తాకటానికి నీకేమిటి హక్కు!"

భవాని నవరంగం వస్తువులు తీసుకుని అక్కడినుంచి వెళ్ళిపోయింది...

ఎంత ఆలోచించినా కృష్ణకు భవాని ప్రవర్తనలో కేలోపం కనిపిస్తోంది. ఎటువంటి వ్యక్తిత్వం భవానికి! ఆమె తనని ఏవిధంగా అలా ప్రవర్తించకపోతే తను యీ పొరపాటులో పడివుండేవాడు కాదు! అవమానం చెయ్యాలని, ప్రతీకారదృష్టితోనే యిలా దగ్గరగా ఆకర్షించి నాటకం ఆడింది భవాని! లేకపోతే ఆడదానికి, పెళ్ళైనవాడితో తనలో యీ చనువేమిటి?

భవాని చనువును చూచి భయంలేని తను చేసుకోవచ్చాడట! ఎంత చమత్కారం! నిజమే, యిలాంటి చాతుర్యంవున్న ఆడదాన్ని చూచి భయపడటమే మంచిదనిపించింది. తను చేసిందంతా 'పద్మాకరం. బహుమత్యం' క్రింద లెక్క తేల్చేసింది! ఇలాంటివాళ్లు కొంచరాని కొయ్యలు!

పక్క గదిలో పక్కమీద పడుకున్నాడు కృష్ణ...

ఈ ప్రయాణం తను ఎందుకు చేసినట్లు? భవాని అంటే తనకున్న భావం ఏమిటి? తను చేసిన పొరపాటేమిటి? భవాని ఎందుకలా అవమానించింది? అన్న ప్రశ్నలకు మళ్ళీ సమాధానాలు వెతుక్కున్నాడు...

భవాని అంటే తనకున్న భావం తనలో పాతుకుపోయిందని అనుకొని వచ్చాడు...కాని ఆమె అన్నట్లు ఆమె నేదో సర్వనాశనం చేయాలని తను రాలేదు! అసలు నిర్ధారణగా ఏమీ చెయ్యకూడదనే వచ్చాడు...కాని తను ఊహించిన దానికంటే ఆమెలో లేనిది తెలిసేసరికి తనదృష్టి మారింది; తనలా చెయ్యి పట్టుకోవటం తప్పే!...భవానిని ఒకప్పుడు తనెంత ఉదాత్తంగా ప్రేమించాడో ఆమె కెప్పుడైనా అర్థమౌతుందా? అసంభవం! భవానిలో యిప్పుడు గర్వం, అహంకారం తప్ప మరేమీ మిగల్లేదు...ఆ అహంకారంతో తనమీద దెబ్బతీసింది!

ఆ పెళ్లిచేసుకునే అనాయకుడు విన్న కోడలితోనే వచ్చిన వాడేనా? వాడికి యీ విషయాలతో సినిమాకు వెళ్లటం, నవరంగం ఆడటం, చమత్కరించటం, తెలిస్తే వాడు చేసుకుంటాడా?... తెలిస్తే చేసుకోలేదు!

అసలు జీవితం యింతే! దూరపుకొండలు నునుపు...అన్ని ఎండమావుల్ని అందుకోవాలని చేసే విఫల ప్రయత్నాలు... ఇదంతా ఒక చిత్రభ్రమ! భవానిలాంటి వాళ్లకు ఊహల్లో స్థానం కల్పించటమే ఒక పెద్ద పొరపాటు!...

* * * * *

రైలు దిగి యిల్లు చేరుకుని మధ్యాహ్న భోజనం తర్వాత విశ్రమిస్తూ అనసూయను పిలిచాడు కృష్ణ.

"ఏమిటండీ యింకా మీరు లేచున్నారని పిలుస్తున్నారు?"

"ఏం చేస్తున్నావ్? బాబు నిద్రపోయాడుగా."

"ఏంలేదు, ఆస్పత్రి యిప్పుడే ప్రారంభిద్దామని."

"కొం! యిలా కూర్చోరాదూ. కబుర్లు చెబుతా!"

"ఒక్క నిమిషం." అంటూ అనసూయ వెళ్లి పాలు అవి తెచ్చుకొని "చెప్పండి!" అంది.

"అబ్బ! అవి అక్కడపెట్టి యిలా రమ్మంటే!"

అనసూయ వచ్చింది. కృష్ణ ఆమెను కౌగిట్లోకి లాక్కున్నాడు..."ఊఁ...పోనీయండి!"..."అయితే భవాని వాళ్ళ యింటికి వెళ్లొచ్చినట్టు."

"ఇల్లే ఎందుకో కాదట! ఏదో వెళ్ళాను, వచ్చాను!"

"మీరు భలేవారండీ! మీ కలా వాదించినా ఎన్నాళ్లాడినా చివరకు నష్టం ఒక్కటైనా నాకు తెలుసుగా!...నిలుపల్లె మొగాడు...!"

నిజమే, తను ధర్మద్యూతుడు కాలేదు అనుకున్నాడు కృష్ణ!

తమిళ సాహిత్యంపై తెలుగు వెలుగు

శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ

దక్షిణ భారతమునందు వ్యవహరింపబడుచున్న భాషలలో తెలుగు తమిళము కన్నడము మలయాళము అనునవి ముఖ్యములు. ఈ నాలుగును బహుప్రాచీనములు. కాని క్రీ. శ. 11వ శతాబ్దమున రచింపబడిన కలింగత్తుప్పరణి అను ఒక చారిత్రక కావ్యమున తక్కోలయను జయంగొండార్ కన్నడభాషను గురించి యిట్లు పేర్కొనెను.

"...శిలైక్కుఱుం మొళిక్కే నిలవుమురుం వలదిమురుం
కుళిక్కే తిరు కణ్ణాడియార్ కళంగిక్కొండై..."

కొన్ని తెలుగుమాటలయు, పలు తమిళ శబ్దములయు కలయిక వలన కన్నడభాష యేర్పడెనని యా పంక్తులలో వ్యక్తము చేయబడినది. అంతేకాక కన్నడ శబ్దములు తక్కువపాలు గలవనియు చెప్పబడెను. ఈ సందర్భమున సుప్రసిద్ధ పరిశోధక విద్వాంసులగు శ్రీ ము. రాఘవయ్యంగారు 1 తమ ఆరాయ్చ్చి తొగుదిలో తెలుగు కన్నడములను గురించి వ్రాసిన వాక్యముల నిట నుదాహరించుచున్నాను. "అది (కన్నడము) తమిళము అను భాషకు తెలుగునకు ఏర్పడిన భాష అనియే ప్రాచీన తమిళ పండితుల విశ్వాసము .... ఈ ప్రమాణముల పూర్వాపరముగ గోడి చూచినచో తెలుగునకు తమిళమున కున్నంత ప్రాచీనత లేదని గ్రహింపదగును." కాని యీ విషయాదికము నంగీకరింపని వారును కొందరు కలరు. ఏమయినను, తెలుగు తమిళములు మాత్రము బహు ప్రాచీనములని చెప్పవచ్చును.

తమిళ వాఙ్మయమున ప్రాచీనము, ప్రశస్తమునగు గ్రంథము తొల్కాప్పియము. ఈ లక్షణశాస్త్రమును రచియించిన తొల్కాప్పియనారు కావ్యమునందు ప్రయోగింపదగిన తమిళ శబ్దములను ఇయఱ్చొల్ (మార్పుచెందని తమిళ శబ్దములు) తిరిచొల్ (మార్పు చెందిన తమిళశబ్దములు), దిశైచ్చొల్ (అన్యదేశ్యములు), వడచొల్ (సంస్కృత శబ్దములు) అని నాలుగు విధములుగా విభజించెను. ఇట్లనుటచే తొల్కాప్పియనారు కాలమునకే తమిళములో అన్యదేశ్యములును, సంస్కృత శబ్దములును చేరియుండెనని నిశ్చయింపగలము.

అన్యదేశ్యములను గురించి తరువాతి వ్యాఖ్యాతలిట్లు పేర్కొనిరి.

"సెందమిళ్ సేర్న్ద పన్నిరు నిలత్తుం
తంకుఱిప్పినవే దిశైచ్చొల్ కిళవి."

తమిళ దేశమునకు చెందిన పన్నెండు భాగములకు నాలుగువైపుల నున్న దేశములనుండి గ్రహింపబడిన శబ్దములకు దిశైచ్చొల్ అని పేరు కలిగెను.

ప్రాచీన కాలమున తమిళము మాటాడు దేశమును పన్నెండు భాగములుగా చేసిరి. తమిళ దేశమునకు ఉత్తర సరిహద్దుగా తెలుగు మాటాడు దేశమే యుండెనని తమిళ విద్వాంసులెల్లరు నంగీకరించిన విషయము. తొల్కాప్పియమునకు పాయిరము వ్రాసిన పనంపారనారు "వడవేంగడం తెన్‌కుమరి ఆయిడై తమిళ్ కూఱుం నల్లులగత్తు—" అని చెప్పెను. ఉత్తరమున వేంకటాచలము, దక్షిణమున కన్యాకుమారి—ఈ రెంటి నడుమనున్న ప్రదేశమున తమిళము వ్యవహారమున నుండెనని పై మాటలవలన తెలియుచున్నది.

కాక్కైప్పాడినియార్ అను ప్రాచీన పండితుడును "వడదిశై వడుగున్ వడుగు వరంబాగ" అని తెలుగు దేశమే ఉత్తర సరిహద్దుగా నిర్ణయించెను.

తెలుగువారు తమిళము నరవమనియు, తమిళులను అరవలనియు వ్యవహరించుచున్నట్లుగానే తమిళులు తెలుగును తొలుదొలుత వడుగు అనియు, తెలుగులను వడుగర్ అనియు వ్యవహరించిరి. వడుగు శబ్దము నేటిది కాదు. తమిళ వాఙ్మయమున తొలియుగముగా గణింపబడు సంగకాలమునకే వడుగు శబ్దము వాడుకలోనికి వచ్చెను. తరువాతి కాలమునకే తెలుగువారిని తెలుంగర్ అని వ్యవహరించిరి. నేటికిని బలిజకులస్థులను తమిళులు వడుగర్ అనియే వ్యవహరించుచున్నట్లు తెలియుచున్నది.

సంగకాలపు గ్రంథములగు అగనానూఱు, పుఱనానూఱు, కుఱుంతొగై మొదలగు వానిలో 'వడుగు' తొమ్మిది చోట్ల వాడబడినది. వడుగులు తమిళమునకు భిన్నమగు భాష మాటాడువారనియు, పగ్గము మోసేవారనియు, తమిళ సేనానాయకులకు శత్రువులనియు చెప్పబడినది. సంగవాఙ్మయములో తెలుగు నాయకుల పేరు కొన్ని కానవచ్చుట గమనింపదగు విషయము.

సంస్కృత శబ్దములతో పాటుగ తెలుగు మాటలు కూడ వ్యావహారిక తమిళమునందే కాక గ్రాంథిక తమిళమునందును ప్రవే

---

1 ఈ వ్యాసమునకు వీరు దివంగతులైనారని తెలుపుట చింతిల్లుచున్నాను.

2. [illegible] అనుట సమంజసము. తమిళ కావ్యములలో అరవ శబ్దమే వాడబడినది.

3. సంస్కృత శబ్దములు లక్షణములు తత్సమ తద్భవ రూపములతో సంగకాలమున రచింపబడిన గ్రంథములందే కానవచ్చుచున్నవని శ్రీ టి. పి. కుమారస్వామిగారు వారు తెలిపిరి. వీరు బహుభాషాకోవిదులు; ప్రసిద్ధ తమిళ రచయితలును. వీరికి కృతజ్ఞుడను. సంగవాఙ్మయమున ప్రవేశించిన కొన్ని సంస్కృత శబ్దముల నొసగుచున్నాను.

అంకుశం, అమరర్, అంజనం తిలకం పలాశం. పున్నాగం, తమాలం యూపం మొదలగు తత్సమములు.

అరశ (రాజ), అమిర్తం (అమృత), తవం (తపస్), అరం (ధర్మ), నేయం (స్నేహ), అమయం (సామర్థ్య) మొదలగు తద్భవములు...

కించినవి. మదరాసు విశ్వవిద్యాలయము వారు ప్రకటించిన తమిళ నిఘంటువు (Tamil Lexicon) నందు తెలుగునుండి 488 మాటలు తమిళమున ప్రవేశించినట్లు తెలుపబడినది. కాని శ్రీ యస్. వి. సుబ్రహ్మణ్యన్ గారు 450 తెలుగు మాటలే తమిళమున ప్రవేశించెనని తలచుచున్నారు.4 మరియే యితర ద్రావిడభాష నుండియు ఇన్ని మాటలు తమిళమున ప్రవేశింపక పోవుట గమనార్హము.

నేటికిని తమిళులు తమ దైనందిన వ్యవహారములో వాడుకొను కొన్ని తెలుగు మాటలను పరికింతము.

కోమటి (కోమట్టి)
కొంచెం (కొంజెం)
కొంచెమూ నంచమూ (కొంజెమూ నంజమూ)
పోయులు (పోయిల్)
ముద్దం (ముద్దు)
కోసరం
దొడ్డా (పెద్ద అను అర్థములో)
చిన్న (సిన్న)
లంచము (లంజం)
తల్లి
రవిక (ఇరవిక్కై)
రవ (ఇరవై)
లాహిరి (ఇలాహిరి)
కష్టం
ఉబ్బసము (ఉప్పసం)
(గ్రా) పాలుమాలు (పాల్మాగు)—వ్యావహారికాంధ్రములో కూడ ఈ ప్రయోగమున్నది)
నేరము (నేరం)
ఉగ్గము (ఉక్కిరం)

ఇక తమిళ కావ్యములలో తెలుగు మాటలకు తావొసగిన వారిలో తొలుతటివాడు కంబమహాకవి అనవచ్చును. కంబడు తన రామాయణములో యుద్ధకాండమున తెమ్మ, అక్కట అను మాటలు వాడెను. తిరుప్పుగళ్, విరలివిడు తూదు మున్నగు రచనములందును కొన్ని తెలుగు మాటలు కానవచ్చుచున్నవి. కొన్ని చాటువులందును తెలుగుమాటలు చోటుచేసుకొనెను. కాని చాల (శాల), చెప్పు (సెప్పు, మాట చెప్పుడు) వంటి కొన్ని మాటలు నేడు వ్యవహార భ్రష్టములయినవి; గ్రాంథిక తమిళమునందును వాడబడుటలేదు. కాని సింహళమునందలి తమిళులు నేటివరకు చాల, చెప్పు, చాల్ (పాల్, మా) అని వ్యవహరించుచున్నారు.5 అనగా తమిళుల టకార లేక శకార యుక్తములగు పలుకు మాటలను సింహళము నందలి తమిళులు తెలుగువారివలె చకారయుక్తముగా నుచ్చరింతురని నుడువవచ్చును.

---

4. చూడుడు "Telugu Loans in Tamil" అను వ్యాసము. S. K. Chatterji Jubilee Volume 1955.

5. ఈ విషయమును సుప్రసిద్ధ విద్వాంసులు, పరిశోధకులునగు శ్రీ కి. వా. జగన్నాథన్ గారి వలన తెలిసికొంటిని.

వ్యావహారిక తమిళమునందు – ముఖ్యముగా మదరాసు, ఉత్తర దక్షిణార్కాడు జిల్లాల తమిళమునందు – తెలుగు ప్రభావము మరింత స్పష్టముగ గోచరించును. మదరాసు ప్రాంతీయుల తమిళులు కొందరు తెన్నంచెడి (కొబ్బరి చెట్టు), వాళచ్చెడి (అరటి చెట్టు) అని వ్యవహరింతురు. చెడి అనగా మొక్క. చెట్టును మరం అని అందురు. చెట్టు, చెడి సరూపములుగా నుండుటచే తెలుగువారివలె మదరాసు ప్రాంతపు తమిళులు కొబ్బరిచెట్టు, అరటిచెట్టు అని వ్యవహరించ సాగిరని భావింపవచ్చును. కాని మధుర, తిరునల్వేలి మున్నగు ప్రాంతములందు తెన్నమరం, వాళమరం అనియే వ్యవహరింతురు. చెట్టూ చేమ అనినట్లుగా చెంగల్పట్టుజిల్లాలో కొన్నిచోట్ల చెడి చెట్టు అనునది వ్యవహారమున నున్నట్లు శ్రీ తి. నా. కుమారస్వామి గారు నాకు తెలియజేసిరి.

మరియొక ప్రయోగము : తమిళవిద్యార్థులు సెయ్‌గాకొండు (చేసికొని) అనుటకుమారుగా సెంజిట్టు అని వాడుదురు. సెంజిట్టు అనునది కేవలము వ్యావహారికరూపము. చేసికి ప్రతిరూపమే సెంజి అని పేర్కొనవలెను. కొన్ని తమిళ సమాసములలోను తెలుగు మాటలు ప్రవేశించినవి. అట్టుదొడ్డి, ఎరంగాడు మొదలగు మిశ్రసమాసము లీ తెగకు చెందినవే. వీనిలో దొడ్డి, ఎఱ్ఱ అనునవి తెలుగుమాటలని వేరుగ చెప్పనవసరము లేదు. ఇట్టి మిశ్రసమాసములు తమిళనిఘంటువునందు 38 ఉదాహరింపబడినవి.

భాషావిషయకముగా మాత్రమే కాక రాజకీయముగాను, సాంస్కృతికముగాను తెలుగువారికిని తమిళులకును సంబంధబాంధవ్యములు కలవు. ఈ సంబంధ మీనాటిది కాదు. సంగకాలము నుండియు అవిచ్ఛిన్నముగా వచ్చుచున్న సంబంధమిది. సంగవాఙ్మయమునందు కొందరు తెలుగునాయకుల పేర్లు కానవచ్చుచున్నవని తొలుతనే తెలియజేసితిని. ప్రప్రథమమున తెలుగులును తమిళులును శత్రువులుగానున్నను, కాలక్రమమున వారుభయులును స్నేహితులై సంచరించిరని విజ్ఞులు తలచుచున్నారు. యశశ్శరీరులగు శ్రీ ము. రాఘవఅయ్యంగారు నుడివినట్లు, చారిత్రకదృష్టితో చూచినచో తెలుగువారికిని తమిళులకును నడుమగల రాజకీయ సంబంధమును ముత్తెరగులుగ విభజింపవచ్చును.

తమిళులును తెలుగువారును స్నేహితులుగా సంచరించిన కాలము మొదటవిభాగము. సంగకాలమునకు పిమ్మట పల్లవమహీపతి నామములని సేనాధిపతియగు పరంజ్యోతి వాతాపిని ముట్టడించి వశము చేసికొనుటతో తెలుగువారికిని తమిళులకును మధ్య రాకపోకలు ప్రారంభమయినవి. పల్లవుల కాలమున భక్త్యుద్యమమునకు ప్రభుత్వాదరము లభించినది. ఈ యుద్యమనాయకులు దక్షిణాపథమంతటను పర్యటన సాగించి అంతకుపూర్వము దేశమున వ్యాపించియున్న జైన బౌద్ధమతములను పారద్రోలిరి. భక్త్యుద్యమముకూడ తమిళులను తెలుగులను సన్నిహితులనుగా చేసియుండవచ్చునని కొందరి యభిప్రాయము

రెండవవిభాగము చోళమహీపతులు తెలుగునాడును హస్తగతము చేసుకొని పరిపాలించిన కాలము. ఈ కాలమున చోళరాజులు చాళుక్యప్రభువులతో వైవాహిక సంబంధముకూడ నేర్పరచుకొనిరి. విమలాదిత్యుడు రాజరాజచోళుని కుమార్తెయగు కుందవిని వివాహమాడుటయు, విమలాదిత్యుని తనూజుడగు రాజరాజనరేంద్రుడు మొదటి రాజేంద్రచోళుని కుమార్తెయగు అమ్మంగదేవిని పరిణయమాడుటయు, కులోత్తుంగుడు తూర్పు చాళుక్య చోళ సామ్రాజ్యమునకు రాజగుటయు విజ్ఞులెరిగిన విషయములే. తత్ఫలితముగ తమిళులు పలువురు తెలుగుదేశమున స్థిరనివాసము లేర్పరచుకొనుటయు జరిగినది.

చోళులు బలహీనులయిన పిమ్మట విజృంభించినవారిలో ఓరుగల్లు నేలు కాకతీయ ప్రభువులు ముఖ్యులైనవారు. కాకతీయ కాలమునకూడ తమిళులు తెలుగు దేశమునకు రాకపోకలు సాగించుచుండిరని పేర్కొనుటకు కంబకవి మొదటి ప్రతాపరుద్రుని (1162-1197) యాస్థానమును సందర్శించుటయే సాక్ష్యము.

మొదటి ప్రతాపరుద్రుడు ఓరుగల్లు నేలుచున్న కాలమున మూడవకులోత్తుంగ చోళుడు చోళరాజ్యాధినేతగ నుండెను. ఎందువలననో తెలియదుకాని కంబనికిని చోళప్రభువునకు మధ్య వైమనస్య మేర్పడెను. అందువలన కంబనుకవి మొదటి ప్రతాపరుద్రుని యాస్థానమునకు పోయెననియు, కంబని కమనీయ కవితాకీర్తి నాలించి ప్రతాపరుద్రుడు ముగ్ధుడాయెననియు తెలియుచున్నది. ఆ సందర్భమున కంబకవి ప్రతాపరుద్రునిమీద ఈ క్రింది పద్యమును చెప్పెను!

“అవని ముళుదుం తుయిరానతున్
బవని తొడువార పసుగుం బువని
తరువరా నిన్నుడైయ ఒరంగనాటిల్
కురుత్తిరా వాళైక్కళామ్”

[అవనిగల జనులెల్లరు నీ కవిత్వము నాలకింపవలెనని, విరాళమును తలపించు పట్టపుటేనుగు నెక్కి యూరేగుచుండగా నిన్నుచూచి మనకెరులు మోహము చెంది మదనతాపోపశమనమునకై క్రిందవేసికొని వానిపై శయనించుటవలనను గదా! నీ ఓరుగల్లునాడున అరటియాకులు కరవయ్యెను.]

కంబడు తన కావ్యమున తెలుగుమాటలను వాడుటయే కాక తెలుగునేలను సుసంపన్నము చేయుచున్న గోదావరిని బహుముఖముల ప్రశంసించినాడు. ఉత్తమ కవిత గోదావరీ ప్రవాహమువలె నుండవలెనని పేర్కొనెను. గోదావరినడకలో కవితాలక్షణములను కనుగొనిన కంబని యీ పద్యమును పరికింపుడు.

“పువియినుక్కణికలాయ్......
....
కవియెనక్కిడన్ద గోదావరియినై వీరర్ కణ్డార్.”

(అరణ్యకాండము)

ఈ పద్యమున అణి, పొగళ్, తుఱై, తెణ్మై, ఒళుక్కం అను నైదుమాటలు గలవు. ఈ యైదును నదీపరముగాను, కవిత్వపరముగాను ప్రయుక్తములు.

నదీపరము :

అణి=సౌందర్యము

పొగళ్=నారికేళమను జలము, ప్రవాహవేగమున కొట్టుకొని వచ్చునట్టి మొదలగునవి.

తుఱై=వివిధ ఘట్టములు (రేవులు)

తిణై - నది ప్రవహించు మార్గము
ఒళుక్కు - నాగరిక జీవన విధి.
కవిత్వ పరము :
అణి - అలంకారము.
పొరుళ్ - విశాలభావము, ధ్వని.
గుణం - భావ వ్యక్తీకరణ విధానము
తిణై - (శృంగార వీరరస ప్రధానములైన) ఇతివృత్తము.
ఒళుక్కు - శైలీ మాధుర్యము.

తెలుగు రాజులు ప్రతాపరుద్రుడే కాక తెలుగు మాగాణమును సంపద్వంతముగా చేయుచున్న గోదావరియు కావేరిని మిక్కిలిగా ఆకర్షించెననుట నిస్సంశయము.

విజయనగర సామ్రాజ్యములును, నాయక రాజులును తమిళ నాడును కైవసము కావించుకొని పరిపాలించిన కాలము మూడవభాగము చోళుల కాలమున తమిళులు తెలుగు దేశమునకు రాకపోకలు సాగించినటులే విజయనగరాధీశ్వరుల కాలమున తెలుగువారు తమిళ దేశము నకు పోయి అట స్థిరనివాసము ఏర్పరచుకొనిరి. ప్రభువులు తెలుగు వారగుటచే ఆ వాతావరణములో తమిళులు కూడా తెలుగు నేర్చుకొనిరి. అంతటితో నిలువక కొందరు తెలుగున చక్కని రచనలు కూడా చేసి వెలయుంచి తెలుగు సాహిత్యమున స్థానము సంపాదించుకొనిరి. అట్టివారిలో మరుగేళంపిళ్ళె, త్యాగరాజ మొదలి, అప్పావు మొదలి మున్నగువారు చిరస్మరణీయులు.

నాయక రాజుల కాలమున మధుర తంజావూరాది ప్రాంతము లందు తెనుగు కవుల పెండ్లి పందిళ్లు వెలసినవి. మధుర రాజ్యమున తెలుగే రాజభాషగా నుండెనని చెప్పవచ్చును. కొరకు మేము విరాగా మధురనాయకులకు సంబంధించిన 25 శాసనములు తెలుగులో కానవచ్చినవి. ఈ దృష్టితో చూచినప్పుడు విరకాలమున మధుచరిత్ర, వసుచరిత్రకంటె రసవత్కావ్యములకు తమిళములో అనువాదములు వెలయుట సంగతి తోచదు. తంజావూరు నేలిన మహారాష్ట్రులు కూడా తెలుగు నేర్చుటయే కాక తెలుగున రచనలు కూడా చేయదొడంగుట హర్షింపదగు విషయము. పుదుక్కోట సంస్థానధ్వజ మునందు 'శ్రీ బృహదంబా సహాయం' అని తెలుగున వ్రాయబడుట గమనింపదగును. ఎట్టయాపుర సంస్థానమునందును తెలుగు పండితులు నిలచిరి. 6 ఈ విషయాదికమును చూడగా అలనాటి తెలుగువారు సాధించిన సాంస్కృతిక విజయము చాల మహత్తర మయినదని విదితమగుచున్నది.

ఈ రాజకీయ సాంస్కృతిక సంబంధముల వలన తెలుగు మాటలతో పాటు కొన్ని తెలుగు రచనములును తమిళ సాహిత్య మున ప్రవేశించెను.

తమిళమునందు యాప్పరుంగల కారికై అను ప్రశస్తమగు ఛందోగ్రంథము గలదు. ఇది క్రీ. శ. పదునొకండవ శతాబ్దమున రచింపబడెను. దీనిని అమృతసాగరుడను జైనుడు రచియించెను. గుణసాగరుడను జైనుడు దీనికి యాప్పరుంగలవృత్తి అను వ్యాఖ్యాన మును రచియించెను.

యాప్పరుంగలము వెలువడుటకు పూర్వమే తెలుగు కన్నడములందు వడుగుచ్ఛందం, గుణగాంకీయం అను ఛందోగ్రంథములు వెలువడెనని గుణసాగరుడు తన వ్యాఖ్యానమున పేర్కొనెను. వడుగుచ్ఛందమనగా ఆంధ్రచ్ఛందమని అర్థము. దీనిని వాంచి యారి 7 (రేచనకు) అను జైనుడు వ్రాసెనట. గుణసాగరుడే తెలుగు కన్నడ ఛందోగ్రంథములను పేర్కొనుటచే అమృతసాగరుడు యాప్పరుంగలమును రచించుటకు మునుపు ఈ రెండు గ్రంథములను సంప్రదించియుండెనోపునని చెప్పవచ్చును. ఈ విషయమును తొలుదొలుత గుర్తించి విద్వల్లోకమునకు తెలియజేసిన మహనీయులు శ్రీ ము. రాఘవ అయ్యంగారు.

ఈ సందర్భమున యశశ్శరీరులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు 'నన్నయకు మున్ను ఛందస్సు' అను వ్యాసమున వ్రాసిన వాక్యము నిట నుదాహరించుచున్నాను. 8 "వాంచియారు యను వాంధ్రచ్ఛందః ప్రణేత మనకు తెలియరాకున్నాడు. ప్రాచీన లిపి కీలు బరిశీలించినవారు వాంచియూరి అనుపదము రేచియారి గా సంస్కరించవలెనందురు. రేచియూర్ అని యుండెనని యాగ్రంథము రేచియ (రేచన) రచియించిన కవిజనాశ్రయము మగును." ఈ విషయమై పరిశీలన జరగవలసి యున్నది. గుణసాగరుడు పేర్కొనిన వడుగుచ్ఛందము రేచన రచనము కవిజనాశ్రయ మగుచో, తమిళము ఛందోగ్రంథ రచనమునకు తెలుగు రచన మొకటి మార్గదర్శక మయ్యెనని నిస్సంశయముగా నుడువవచ్చును.

తమిళ శైవసాహిత్యమును పరిపుష్టము కావించిన గ్రంథ ములలో బసవపురాణ మొకటి. తమిళ బసవపురాణమునకు మాతృక పాల్కురికి సోమనాథుని బసవపురాణ మని విజ్ఞు లంగీకరించిన విషయము. కన్నడ బసవపురాణమునకును మాతృక తెలుగు బసవ పురాణమే.

తమిళ బసవపురాణము క్రీస్తుశకము పదునాలుగవ శతాబ్దిలో వెలుగులోనికి వచ్చెను. ఇది పద్యకృతి. కవిని గూర్చిన వివరములు సరిగా తెలియవచ్చుటలేదు. కథాభాగ దృష్టితో చూచినప్పుడు తెలుగు తమిళ బసవపురాణములందు కొంత భేదమున్నట్లు కానవచ్చును. తమిళ బసవపురాణకర్త కన్నడ బసవపురాణమును కూడ ననుసరించుటచేత కథాకథనమున భేద మేర్పడినది. తెలుగున లేని కొన్ని కథలు కన్నడ బసవపురాణమున నున్నట్లు శ్రీ నిడుదవోలు వెంకటరావుగారు పేర్కొనుచున్నారు. 9 ఏమయినను. వీరశైవ సాహిత్యమున పాల్కురికి సోమనాథునిది ఆచార్యపీఠ మనవచ్చును.

రామరాజభూషణుని రమణీయకృతియగు వసుచరిత్రమునకు తమిళమున చక్కని యనువాద మొకటి వెలయుటయే కాక ఆ యను వాదమునకు తమిళసాహిత్యమున స్థానము లభించుట హర్షింపదగు విషయము. తమిళ వసుచరిత్రము క్రీ. శ. 16 వ శతాబ్దము చివరిభాగ మున గాని 17 వ శతాబ్దము మొదటి భాగమున గాని వెలసినట్లు తెలియు చున్నది. ఆరవీటి శాఖకు చెందిన విజయనగరాధీశ్వరుల ఆశ్రితుడును, తిరుచ్చిరాపల్లి జిల్లాలోని ముసిరి పరిపాలకుడు నగు తిమ్మభూపతి ప్రేరణచే శొండైనాట్టు అంబలత్తాడుం అయ్యాన్ అను కవి వసు చరిత్రను తమిళము చేసెను. తిమ్మభూపతి ఆదిపరుడిలాదియగు అనేక తమిళకృతులకూడా పొందెను. తిమ్మభూపతి తండ్రి

---

6. చూడుడు: శ్రీ నిడదవోలు వేంకటరావుగారి దక్షిణదేశీయాంధ్ర వాఙ్మయము.

7. వ్రాతప్రతులలో అవరంజియార్ అని కలదు.—'ఆరాయ్చ్చి తొగుప్పు'

8. రాజరాజనరేంద్ర పట్టాభిషేక సంచిక, పుట 80.

9 చూడుడు: ఆంధ్ర గ్రంథమాలవారి బసవపురాణ పీఠిక (పుట: 38)

శోధన సంచిక 1 సంపుటి 2 సం కూడా చూడుడు (పుటలు (12-19)

తిరుగులగారుడు. వసుచరిత్రమును తమిళ మొనర్చిన అంబలత్తాడుం అయ్యన్ తొండైమాన్నూరు అను గ్రామమునకు చెందినవాడగుటచే అతనికా పేరుకలిగెను. అతడు శివభక్తుడు!

అంబలత్తాడుం అయ్యన్ తెలుగున అంత పండితుడు కాడని తెలియుచున్నది. వసుచరిత్రవ్యాఖ్యాతలైన వారు వసుచరిత్రమునందలి విశేషములను తెలియజెప్పగా వానిని విని అంబలత్తాడుం అయ్యన్ తమిళమున వసుచరిత్రమును వెలయించెను. రామరాజభూషణుని శైలిని అనుకరించుట సులభము కాదు. అయినను అంబలత్తాడుం అయ్యన్ తన యనువాదమునందు మూలము లోని సౌందర్యమును తీసికొనివచ్చుటకు ప్రయత్నించి కృతకృత్యుడయ్యెనని చెప్పవచ్చును. ఈ తమిళ వసుచరిత్రమును చెన్నపురి ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారమువారు 1952 లో ముద్రించినారు. "తమిళమున చక్కని కల్పనలతో విలసిల్లు కంబరామాయణము, విల్లిభారతము, నైషధము మొదలైన కావ్యములకు దీటైనది దీనిని పేర్కొనదగును" అని తమిళ సచరిత్ర సంపాదకులు శ్రీ తి. చంద్రశేఖరన్ గారు తమ ముందుమాటలో పేర్కొనిరి. కంబ రామాయణము, విల్లిభారతము మొదలగు రసవత్కావ్యములకు తమిళ వాఙ్మయమునందు బహుళ ప్రచారము కలదని వేరుగా చెప్పనక్కర లేదు. తమిళ వసుచరిత్రము ఉత్తమకావ్య శ్రేణిలో చేరదగినదనుట నిర్వివాదము.

పెద్దనామాత్యుని స్వారోచిషమనుసంభవ మహాకావ్యమునకు గూడ తమిళమున అనువాదము వెలసినదని విదితమగుచున్నది. కాని అది యింకను అచ్చుపడలేదు. అట్లనే పుష్పగిరి తిమ్మనార్యుని భాగవతసారమునకు వెలసిన తమిళ పరివర్తనముగూడ అచ్చుపడలేదు.

ఇంకను తమిళ రచయితల నాకర్షించిన మరికొన్ని తెలుగు రచనలు గూడ కలవు. వెలగపూడి కృష్ణయామాత్యుడు రచించిన భానుమద్విజయము తమిళము చేయబడెనని జాను సేరవారు వివరించిరి. క్రీస్తుశకము 1600 ప్రాంతమున నివసించిన పరమానందయతి విరచించిన వేదాంతవాదము వేదాంతవచనరచనము సదాశివయోగి 'అద్భుతార్థోపన్యాస' మను పేర తమిళము చేసెను. ఇది మణిప్రవాళ శైలిలో నున్నది.10 వేమనపద్యములు గూడ తమిళము చేయబడెను. ఈ అనువాదము 1912 కు పూర్వమే చేయబడినట్లు తెలియుచున్నది.

ఎట్టయాపుర సంస్థానాధిపతులు, మహాదాంధ్ర ద్రవిడభాషా విశారదులు నగు జగవీర రామ కుమార ఎట్టప్ప మహారాజుగారి ప్రోత్సాహమువలన కవి తియగు వారి సహోదరతను తమిళమున మాన గ్రంథముగా వెలసినది. దీనిని సంగీత సాహిత్య మర్మజ్ఞులగు సుబ్బరామ దీక్షితులు వ్రాసెను. "(ఎట్టప్పమహారాజు) శ్రీ మహాభారతమందు బహుప్రవాహులై కవిత్రయమువారిచే తెనిగింపబడిన శ్రీ ఆంధ్ర మహాభారతము నీ మహారాజు అనుమతివలన వారేద్రవిడీకరింపబడి యచ్చొత్తింపబడినది (1904కి)" అని సుబ్బరామ దీక్షితులు సంగీత సంప్రదాయ ప్రదర్శినిలో వ్రాసెను. కాని నే నింతవరకు ఈ తమిళ పరివర్తనమును చూడలేకపోయితి.

శ్రీ ఏనుగుల వీరాస్వామయ్యగారి కాశీయాత్ర గూడ తమిళము చేయబడినది అని తెలిపినవారు శ్రీ రామలింగన్ పిళ్ల శ్రీనివాస పిళ్లగారు. ఆనాళ్లలో కాశీయాత్ర ఎంత ప్రచారములో నుండెనో గ్రహించుటకీ యొక్కవిషయమే చాలును.

తమిళ జాతీయకవిగా గణింపదగినవారు మహాకవి సుబ్రహ్మణ్య భారతి. తెలుగు భాషయందును, తెలుగువారియందును ఆదరాభిమానములుగల వారగుటకు ఆ విశాలహృదయుని సంకీర్తించిన పాట్లు రచనలే సాక్ష్యము. ఆ జాతీయ దృష్టిలో తెలుగు సుందరమగు భాషయై నాదమాధుర్యముగల భాష. భారతదేశ మను గీతమునందు భారతి తెలుగు గురించి చాటెను.

"సింధు నదియిన్ మిశై నిలవినిలే
శేర నన్నాట్టిళం పెణ్గళుడనే
సుందర తెలుంగినిల్ పాట్టిశైత్తు
తోణిగళోట్టి విళైయాడి వరువోం"

(వెన్నెలరాత్రిలో
చేర కన్నెల తోడ సింధునదిలో
సుందర తెలుగు పాటలు పాడుచు
పడవలను నడుపుచు ఆడుదాం——)

చంద్రికా అనుకథలోను. ఆంధ్రమహాసభ అను వ్యాసమునందును సుబ్రహ్మణ్య భారతి తెలుగువారి సంగీతసాహిత్యములను కొనియాడిరి. ఆంధ్రుల వెంకటప్పయ్యగారిని పేర్కొనెను. తెలుగుకవిత్రయపురాణ భారతి అభిమానపాత్రులైన ఆంధ్ర మహాపురుషులే యుండవచ్చును.

ఇక దక్షిణదేశమందలి వాగ్గేయకారులపై తెలుగు ప్రభావ మెంత అని చెప్పలేము. త్యాగరాజ శాస్త్రి పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ సద్గురులు తమిళులైనను తెలుగున చక్కని కీర్తనలు రచించి తమ సహృదయతను చాటుకొనిరి. త్యాగరాజ కృతులకు తమిళ వ్యాఖ్యానము రచించిన శ్రీ రామానాథపురం శ్రీనివాస అయ్యంగారుగారి సేవలు సంగీత రసికులు విస్మరింపలేరు.

శ్రీ కాళ్ళకూరి నారాయణరావుగారి చిత్రనళీయము, తెలుగున పేరు గాంచిన సుప్రసిద్ధ నాటకములలో ఒకటి. శ్రీమతి వేదవల్లి పీతాంబరంగారు తమిళమున చేసిరి. శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావుగారి 'రత్నమాల' అను పేరుగల నాటకమును తమిళమున పరివర్తన చేసినారు. డాక్టర్ పి. వి. రాజమన్నారుగారి నాటకములు, శ్రీ కొడవటిగంటి కుటుంబరావుగారి 'పునర్విద సంబంధం' మున్నగు నవలలు కూడ తమిళమున అనువదింపబడెను.

శ్రీ కోటి భాషయ్య చౌదరిగారి కన్యకాచరిత్రకు కూడ తమిళమున అనువాదము కలదని విన్నాను. ఇట్టి తెలుగుగ్రంథములు తమిళమున అనువదింపబడుట ఎంతయు హర్షింపదగిన విషయము. ఈ అనువాదముల వలన తెలుగువారును తమిళులును మరింత సన్నిహితులగుదురని నమ్మవచ్చును.

తెలుగు తమిళములు సోదరభాషలగుటచే వీని నడుమ అతి ప్రాచీనము. అట్టి సాహిత్యము నడు సంబంధమేర్పడుటలో ఆశ్చర్యములేదు. తెలుగు తమిళమునుండి కొన్ని పదములను గ్రహించినట్లు, తమిళము తెలుగునుండి కొన్ని పదములను గ్రహించుటలో వింతలేదు. ఇట్లు ఒక భాష మరియొక భాషనుండి నూతన విషయములు గ్రహించి సుసంపన్నము చెందుట వాంఛనీయము. నిజమునకిది అభ్యుదయ లక్షణము!

---

10. శ్రీ నిడుదవోలు వెంకటరావుగారి ఆంధ్రవచన వాఙ్మయము (పుట 45-46)

పరికానుక

శ్రీ త్రిపురాన వేంకటకృష్ణరావు

ఉదయగిరి దుర్గము అది హైదరాబాదు నవాబు నగరము; దర్వాజాలవద్ద ఖోజా దౌవారికులు పహరా లిచ్చుచుండిరి. ఎచట చూచినను దాసీజనంబులు బురఖాలు ధరించి తిరుగుచుండిరి. ఒక విశాలమగు రాజమందిరమునందు పర్యంకముపై రోగి పవళించియుండెను. ఆతడే శ్రీనాథ వైద్యరాజు.

అది బీగము సాహెబా జనానా మహలు. త్రిలోకగోత్రి వన్నియమెరయని సుఖములు అనుభవించు ఆమె సమర్పితయున్న మేలు పోషాకము ధరించి రాణి పర్యంకము డిల్లడి పన్నియుండె. బీబీకి బలయము సుపచారము లాచరించుచు పౌరజనులు మెలగుచుండిరి. సింగాణి పర్యంకమున సౌధమున బంగారునంబులు పెట్టి ఏకాంతముగ సాహెబా మందిరమందు బాలిక నిలిచియుండె. బాలకృష్ణుని నిశ్చలంబుగా విశ్వసించి యుండె. మంది రమునందు మార్గము వెంట మహా జ్ఞానిగ వైద్యరాజు ఆమె చెంత చేరి బోధించుచుండె. ...

రాణి సాహెబా నీరోగయైనది. వాడు వైద్య కుమారుడు వినయము బహుమానింపగనము; దానము పొందుటకు గల పెద్ద యుక్తులు కొలవు వలదని గ్రహించియుండెను; నవాబు సింహాసనాసీనుడై యుండె; శ్రీనాథుని ప్రత్యేకాసనమున నధిష్ఠించియుండె. రోగి యుక్తముగ లేచి సభను సంబోధించి యుపన్యాస మిడ బూనుకొని యిట్లనదొడగె.

"నగరి భిషక్ప్రవీణులు యునాని హకీములుఁ గూడఁ గోల్పోవలే
నగుడు వడంగ వీడిన మహామయ మిట్టి కుదర్చి రాణి పె
న్వ్యాధులను దీర్చి వారల మనోముదమందగ, మహోపకార మీ
సుగుణుఁ డొనర్చెఁ జూపెఁ దన సుస్థిర వైద్యకళాతిచాతురుల్.

రోగపరీక్ష లేక, ప్రతిరూప సమీక్షణ మాత్రనే, మహా
రోగనిదానముం గని, పరోక్షముగా ప్రతిక్రియాదులన్
బాగొనరించు నేర్పు వినంబడ దెందును; వీని వైద్య వి
ద్యాగరిమంబు భూవర సమాదరణీయము, పూజనీయమౌ.

మందు లేదు మనోవ్యాధి కందు రెందుఁ; బావనము వానివైద్యయంబు పాలకుని;
మెట్టిమధ చిందెనో యందు నిట్టి యోగనామమౌ ప్రభావమునం దదామయంబు.

విభవాదుకుణంబుగ శ్రీప్రభు వొసఁగెదు నెంత గొప్ప బహుమతికే నీ
శుభమతి తగు" నంచును తన యభిలాషను దెలిపి యాతఁ డధ్యాసించెన్.

ఉర్వీపతికిని దర్బారు సుద్యోగులకును నిలిచి వినయంబుమీఱ నంజలి ఘటించి
యా ద్విజుఁడు రాజభక్తి కార్యాచరత్తి, తనదు నావశక్తి తెలియఁగా వసయె నిట్లు.

"నా మీఁదన్ మహిపాలకుం గల నితాంత ప్రేమయే హేతు వి
యామం బొప్పిన నా చికిత్సకును; నా యందేమి లేదీ భిష
గ్గ్రామణ్యాళికి నేవి మెట్టి సుకళా ప్రజ్ఞాతి రేకంబు; శ్రీ
భూమీశుండు ముదంబు నందెనదె నా పుణ్యార్థికముం బిస్మటన్."

అంత సర్దారు కనకవన్న నవనిపాలు . మోల, లోని బంగరు మొహరీల తళుకు
వెలిని గప్పిన పన్నీరు విరులనుండి యొలుకఁ దెచ్చి పెట్టెను బల్లె మీఁద ఘటము.

అపుడు దివాను లేచి ప్రియ మారఁగ నిట్లు వచించు "ఱేఁడు మీ
యువకృతికిన్ బహూకృతియు నల్లన మంది, యొసంగె వేయి నూ
ఱు, పదియు, నాఱు మొహారల్ జలజారికిఁ బోఁగు వోలె; నీ
యుపదను స్వీకరింపుఁ డిది యుష్మదనుజ్ఞకు సూచకంబుగన్."

అని యా విప్ర కుమారునిం గని దివా నందీయఁబోఁగా, నతం
డను: "నో దేవ! క్షమింపుఁ డిట్టి యులుపాలం దేమియున్ లేదు నా
మన, మిప్పింపుఁడు మన్మనోహరము క్రొంబన్నీగ పూ వొక్కఁ డ
న్ననయే నాకుఁ బ్రియంబు, నమ్మఁగ; మదే నాపట్లఁ గట్నంబగున్."

"అగును, గులాబి క్రొవ్విరి ప్రియంబగు మీ కని తొల్లి వింట, మా
సొగసును, దీపులే వలపు జూచి రహింతురు గాని కాన్కఁగాఁ
దగునని పూవుఁ గోరుదురె? త్వాదృశు లెంత రసజ్ఞులైన; నీఁ
దగు బహుమానముం గొనుచు ధన్యుని జేయుఁడు నన్ను; వేఁడెదన్."

అని జనవరుఁ డత్యనునయమున వచియించి పది వేయి మొహరీలం ద
మ్మని యానతి యిడి, తేరఁగఁ గొనుఁడని యా యువ చికిత్సకుని నర్థించెన్.

ఒకరి మొగంబు నింకొకరు యోచనులై తెలఁబోయి పక్ష్మ సూ
చకముగఁ జూచుకొంచపుడు సర్వ సభాసదు లబ్రమంది యొ
క్కొక్క రొక రీతిగాఁ దలఁచి, "రొల్లక కాదిది చాల కంచుఁ, జా
లకయును గాదు నేరక ని లాఁతిగ" నాతని గూర్చి యీ గతిన్.

కడు నమాయికుని బలెఁ గన్పడుచున్నాఁడె! అగ్రహారమొ! జాగీరో! యడుగకుండ
వలరుఁ గోరుట యేమిటి? యడుగ నేర్వకున్న నిచ్చినదే కొంట యుత్తమంబు.

ధీనిధి యతండు, వానికిఁ దెలియకున్నె? యెట్టి తలఁపున నిట్టు లర్థించె నొక్కొ!
యుర్వరాంతరమున సాగరోదరమున నేమి యుండునో! యెవ్వర లెఱుఁగఁగలరు.

"ధనముతోఁ బనిలేదు, మీదయయె యున్న నొక గులాబి ప్రసూనంబె యొసఁగు దేవ!
యదియె పదివేలు, నాకుఁ బ్రియంబు సుమ్మ యన్న మేల"ని యతండంత విన్నవించె.

అనుడు దివాను పల్కెఁ: "ముద మంది నవాబిడు నీ బహూకృతిన్
గొనుటయొ! చాలదంచు మఱి కోరుటయో! యిది కాదటంచు వ
చ్చినయది తెల్పుటో! కరము శ్రేయముగాని ప్రసూన మొండె మా
కొవరు పటంచుఁ గైకొనమి యొప్పదు ధిక్కృతి కూడ దేనికిన్."

అనేటయుఁ శాగసా శశువు "నారసి కోరఁగ నింకు వాని, నీ
దినమున నేఁకో . యతఁడు తెంచ్చటకుం గను నంశియుంటే, కే
వనునయ మారఁగా నడుగ నాశియుమున్ వచియించు, నేఁటికీ
జనసభయున్ ముగింతి" యన సమ్మిళితం బయిపోయె గోష్ఠియున్.

ఇగాని నైర్మల్యంబు తోఁచ నా మొనాట మెఱుగు నతఁడమాయికుండైన, నత్యాగశీలమైన,
యోగ్యుఁడైనఁ గావలె, వానినొంటిఁ బిలచి నల్కు టూయఁగోఁ దెలియునుగా దె యంచు.

అమ్మొఱుగాఁడు జేదు తన యంఁపురానకు నా కుమారి నా
ప్రేమ్మనఁ బిల్చి తమ్ముఁగను సన్నఁ జేయ నుపాయనంబు గై
కొమ్మని విన్నవించె నటఁ గ్రొత్త గులాబి ప్రసూన మొండు పూ
ర్వమ్మునకంటె హెచ్చుగల బంగరు ఛాయ మొహరించు నుండఁగన్.

అన్యశేవ్వారు లేర్గాని యచటి యువని కాంతరమువంశి రవ కశీయముల రశ్మి,
విడియముల తావి పరిమళించి విల్లడించె సువిద లందుండి తిలకించుచున్న జాడ.

వినయము దోఁపఁగా నిలిచి నేడుకమీఱఁగ నంజలించి, తా
జనకుని రాయిడించి పిలుచం దనపట్టిన పట్టె కోగు నం
దనుబలె—సావాసం బనుఁడు, తిప్పటు కూడ దను దుఃఖోల్లి కో
రినయటె కోరి నాతఁడు పరిగిన్ ధృతిమైఁ బతి కద్భుతంబుగన్.

"ఇట శుద్ధాంతజనంబు దక్క నొకరింకేవ్వారలున్ రారు, మీ
రిటు సందేహము నొందనేల? ధృతిమై నర్థింపుఁ డిం-డైన చె
మిటి కాంక్షించితిరో! మతేమి వలెనో! యీ యుష్ట మేదేని యొం
తిటిదే గాదన కిత్తుఁ గోరుఁ"డని యంతన్ ఱేఁడు వాక్రువ్వఁగన్.

అనుచు ధరాసుతుం డపుడు: "ప్రాణపదంబగు నాకు నాగుబుల్
గొనబు గులాబి కెందళుకుఁ గ్రొవ్విరి, యయ్యది మన్మనోరథం
బనుపమ సౌహృదాస్పదము, నవ్యయ నవ్యరసప్రదంబునై
యనుపదమున్ ముదం బానఁగు నవ్యము లేశకే నాకు భూవరా!

హృదయాధీశ్వరిగా విదేశయయిసన్ బ్రేమింతు నా క్రొవ్విరిన్
మది, నా వల్పున కొల్కి యున్ నలచి యాత్మస్నిగ్ధముగ్ధాద్భుతిన్
బాదలించున్ నను, మా పరస్పర ప్రురాప్రురాగతంబైన నా
వ్యాస మాదర్శకమై, పవిత్రతరమై యేపారు నిష్కారమై.

అలయు రాకుమారి యా గులాబి తనకుఁ బ్రియతరంబు, నాకుఁ బ్రియతమంబు,
విరిసి వెఁపుఁగొన్న విరి రాణి నీయఁగా నింత యరయనేల? యిందు దేవ!"

తనక చూడ నీ గతి మతేమి గలించెనో! కాని సూర్యమున్
దోచిన కిరీటిశిఖయుఁ గోలెను భగ్గన లేచి తేఁపు నం
త్రాసదమూర్తియై మెలుఁగు రాచడుఁగా పరదార్లఁ బిల్చి "యీ
ఘాసుకు వైద్యునందు ననుపుండిది పొందుగ" నన యాన తీయఁగన్.

కోకిల కాకలీ ధ్వని యిదే! యనఁ గన్నెన నెః నాడు బం
ధీకృతుఁ జేయుఁడంచు ధరణీపతి యానతి యిచ్చునంతఁ జే
రాకుల పాటలన్ యువని కాంతమునుండి వినంబడెన్ వతి
లోకము వంచగింపఁ బతిలోనికి న్యాతము మీరఁ జేగఁగన్.

అవలి సుల్తాను లోనికి వచ్చినంతఁ జల్లి యొడిని కుమారి మూర్ఛిల్లి యుండెఁ
జెలులు శైత్యోపచారముల్ సేయుచుండఁ దల్లడిల్లి తల్లి పతి బిట్టులిల్లి మ్రొంగె.

చూచిన యంతనే నృపతి శోకము పట్టఁగలేక యేడ్పుగాం
చేసిన తత్తఱించుచు "నిదే మిటులున్నది రాకుమారి, నన్
బ్రోచెడువారు లేరె? రాజ వోల్చి ప్రతిక్రియఁ జేయరారె? ప్ర
త్యాచరణీయమేమి?" యని యచ్చటఁ గూలఁబడెన్ మహోగ్రమై.

చీకము సాహెబా యపుడు భీతిలి నాకొన మాట రాక మూ
ర్ఛాగతపోలె నుండె నొక యాలి వచించు: "నదేమి! మీరు ధై
ర్యాక నోపఁగల్గుడి ధరణీశన కుమారికకు నన్యతోడ మా
త్రాగ మదెట్టులున్నయదదో! మగ మూర్ఛితె నేమి సెప్పునన్.
అనిన బోద్ధ్యనివచ్చిన సత్ప్రభావను మూర్తియు నిలుల చూడఁగఁ జదకి
దతడే కుదుర్చఁగఁ గలఁడ"ని యతిన నుతున తేఁడు నటులె యాజ్ఞాపించెన్.

అంతయుఁ గాంచు నొక మహాద్భుతమై తా తనకట్టి నాగి యే
కాంత పరస్పర ప్రణయగాథ వియన్నదనాఁ గనర్చి దు
ర్దాంత నిజాభిజాత్యమునతో మగసిక్త్రమైన యా ప్రభు
వ్వాంతమునందుఁ బాటే యట నానిబ్రబన్నవి జేసి నంతటన్.

కాంతల శైత్యోపచారాలవలనఁ దెలివి గనియె రాసుత; ప్రభునాజ్ఞ గొనవేగింగ
వైద్యుఁ గొనివచ్చి తెరయానల వఱకుఁ బోవయని యనుజ్ఞకై వేచియుండె నపుడు.

నృపతి కుమారిఁ జేరి యను "నేమి వచింపవు తల్లి! నీ మనం
బెపుడును నాకు; నీకుఁ బ్రియ మెయ్యదియో యది నాకుఁ గాదె? నీ
కుపుడు సంతోషము మానిపుట్టు లగేను, నీకు నుతేమి బాధలే
దిపుడు గదమ్మ! నీ మనసు నిప్పుడ తీర్చెదనమ్మ తల్లిరో!

మీ దాంపత్యము దైవకల్పితము మీ మేలైన మేల్ దివ్యమై
కాదా? మాన్యము, మీ పరస్పర మనఃకాంతుల్ పవిత్రంబు, ఆ
త్యాదర్శార్హము, మీ వివాహమున కేలా? యింక సందేహ సం
ఘ దంబుల్ మతభేదముల్ తనయ! నీ స్వాంతం బిదేయౌఁ గదా."

అనుటయు రాణియు నారాట్తనయయుఁ దమ సమ్మతులను దమ చారువిలో
కనములనే తెలుపుటయును జనపతి పలుకున్ వెలుపలి సర్దారు వినన్.

"మనసు గలసిన తఱి మఱి మఱుఁ గదేఁ? యతని వినుపుఁడు లోనికి నగుఁగుడెంచు"
వనుడు రాణియు రాసుత చనిరి దవ్వు తెరలలోనికి శ్రీనాథుఁ డరుగుదెంచె.

పలుకు నవాబు: "మీరు ప్రతిభాసహాసీయు లటంచు ధర్మ వి
స్తృతమతులంచు నే నెఱుఁగుదున్ దొలి, యిప్పుడు మీ యచంచలా
చంచలమద్ధైర్యవర్తనము సత్యమయవ్రతమైక దీక్షయున్
దెలిసికొనంగ నేఁ గలిగితిన్ గడు ధన్యుఁడనైతి భూసురా!

కృపణుఁడనై యరయక మీ యుపకృతి కపకృతిని జేయ నూహించితి, నా
యపరాధమ్ము దలంపక కృప మీ తలఁపోక పరి నెఱిఁగింపుడు మఱఁన్"

అనవుడు విప్రకుమారుం డను: "నా సాహసమునకు సమాధానము నో
జనవర! నావల యీవలసినయది మఱియే నవాబు చెంగట నేవిన.

తనకు నింతపట్టు దయయున్న నామీఁద నొక గులాబి విరిమొగ్గ యొసఁగుఁ డదియ
నా కుపాయనంబు నా కిష్టమౌ; నదే నా మనోరథంబు నా ప్రియంబు."

నావుడు పాదుషా నుడువు: "నా కది జీవము, జీవనంబు, సం
జీవని, జీవితా పరమశేవధి; యీవిరి జీవిత ప్రథా
నావధి నే విధిన్ విడుతు? నైనను దత్పుసు వల్లికం బున
ర్జీవితఁ జేసి యిచ్చితిరి చెట్టిడుచోఁ బువు నీయఁ గష్టమే?"

అనుచుఁ దెరలోనికిని జని తనకుమారి విరి గులాబియౌ గుల్నారు దరిని జేరి
యొడలు వడఁకాడఁ గన్నీరు వొడమ నతఁడు మాటరాక గద్గదిక రాఁ గ్రేగులుకొనుచు.
"రమ్మిటు తల్లి! నా తనయ! రమ్మ మఱుంగిఁక నేల నీకు నీ
సమ్మన కాంతు పొంతను? ఋణం బిటు నేఁటికిఁ జెల్లె నీకు మా
కమ్మరొ! నీ మనఃప్రియుని కర్పణ చేసెన రమ్మ"టంచుఁ గం
పమ్మునఁ గూఁతుఁ దోడ్కొనుచు వచ్చి పొరిన్ వచియించు విప్రుతో.

"ఇదిగో! మీ విరికాన్క, యయ్య దనము బిడ్డాని శమ్యా దిహా
స్పదనాలంకృతి కాని కాక ప్రభు పూజావేదికం గూడ నా

ప్రద మాకృతి నలంకరించు నమునన్ విశ్వాసినై దీని మీ
కిదె! యర్పించుచు నుంటినం" చనవి కందిచ్చెన్ సుతాహాన్వమున్.

శరమును క్షీరమును గరణి వరభాగీరథియు గలశవారియు విధిన్
సగములు రెండున్ గలసెను బరమ పరస్పరము గాంగ వారల వలపుల్.

వ్రీడా వశలాలసయై చేడియ మేల్ముసుఁగిడి వంచెక్కిన కులుకున్
జేసినలన భ్రమరద్వాత్రిలు పోడిమి మాదుక్కలు చలించిపో నిలఁబడియెన్.

ఒడలు పులకింపఁ, గొంతెము రుద్ధంబింగ, స్వాప్నికమొ! సత్యమో! యీ యవస్థ నే నెఱుఁ
గలియక నరక ద్విజుఁడును నిలిచియుండె నెలమి శోకంబుఁ బాయఁ గొంప బలుకుతేఁకు.

"లలితమంజుల వత్సలా జన్మభూమియగు పారసీకోద్యాన వనముగంధ్య,
ప్రభు సిరాజారతో పాసనా నిలయంబులైన మసీదుల ప్రాంగణమున,
శక్తిసామర్థ్య ప్రశస్తపారంబైన శ్రీ తురుష్కమత సుక్షేత్రమునను,
నధ్యాత్మ విద్యా రహస్యనూ సూఫీ ప్రసిద్ధాగమామ్నాయ సేవనమున,
బూచిన గులాబి విరి యిది పూత నీదు భూమి యందాటు కట్టఁగాఁ బోలు నంచు
భక్తి మై కానుకగా నీయఁబడుచు నున్ననట్లు ప్రోచెదో! సుమ్ము నీ యిష్ట"మనుచు.

అంగీకారము మాపెను భంగిన్ ధరణీసురుండు వంగి నమస్సుల్
పొంగి ధరాపతి కిడుటయు నంగనయును జేసె నృపతి యాశీస్సు లిడన్.

తు ది ప లు కు

కంచు కూర్మిమను గమలూరు గ్రామంబు గల దంగఁ బరినర స్థలములందు
"శ్రీనాథ" మను పేరఁ జెలువారు నింటి పేర్గల బ్రాహ్మణ కుటుంబములు దశగ్రా
శత్రేని కరుణనో యిప్పటికిన్ వార లధికభూస్వాములై యలరుచుండ్రు,
లిందుండు వారల యిష్టదైవము, వారు చంద్రవతంబొందు నలుపుచుండ్రు,

సోదరులఁబోలె యువకుల నాచుచుండ్రు,
చక్కని గులాబి విరివంటి వారు గలిగి
లలితకళలందు వైద్య విద్యలను బేరు
గాంచుచున్నారు కోటిం గలరు వారు.

అమెరికను నవల: జాతీయత

శ్రీ బొడ్డపాటి కుటుంబరాయశర్మ

ఇంగ్లీషు ఫ్రెంచి నవలల స్వభావ గుణములను గమనించుటకంటె నేటి యమెరికను నవలా స్వభావ గుణములను గమనించుట కష్టసాధ్యము. ఏలన నమెరికను సాహిత్యమునకు నేడు ప్రత్యేకమైన యొక నైజమున్నదని యున్నది. ఈ యుగములో ఇంగ్లాండు, ఫ్రాన్సు దేశములయందు సాహిత్యధ్యేయము విషయమున విస్పష్ట ప్రామాణములు లోపించినను భావ సంకటము కలుగు నేడు వరకు మేధావంతులనేకులు కలసి సాహిత్యసృష్టి నిరంతరము చేయుచున్నారు. కాని, యీ దేశముల యందలి వారలయొక్క సమిష్టిస్వభావము కలిసి యీ యుత్పత్తికి దారితీసినది. వస్తువును గూర్చియు, విధానమును గూర్చియు నచట నూతన ప్రయోగములు సాగుచునే యున్నవి. కాని యీ దేశములలో నీవిధముగ నంతర్జాతీయ సారస్వత ప్రాధాన్యములు లేనందున నవలల నేటి సాహిత్య సంబంధము లేదు. ప్రథమ ప్రపంచ సంగ్రామానంతర మమెరికా యందలి నవలా సాహిత్యాభ్యుదయమును పరిగణించుచు దాని ప్రత్యేకత్వమును గూర్చి చెప్పవలెను. ఇంగ్లాండు ఫ్రాన్సులతో బోల్చగా నీ ప్రత్యేకతను గౌరవింపక మానదు.

కనుకనే యీ శతాబ్ది యారంభమునుండి యమెరికను నవల యాంగ్లేయుల సాహిత్యమున కొక శాఖయనియే చెప్పవచ్చును. ఆ కృతి మూలములనుండియే వారము కల్పనలోనిది; అదెట్లనగా చిన్నప్పటి తోడికివది వాషింగ్టన్ ఇర్వింగ్ దేశీయ జానపద గాథలను కథాసాహిత్యముగా మలచవచ్చును. అట్లే న్యూ ఇంగ్లాండుపై పూర్వమత్తాచార పరాయణులయొక్క రాజకీయ నాయకత్వ ప్రభావమును వెల్లడించుచు హాథర్న్ నవల వ్రాయవచ్చును. కూపర్ ఉత్తరకాలపు విషయములు తన కథలలో ప్రాచ్య సముద్రతీర వాసుల జీవితమును మెల్విల్ చిత్రింపవచ్చును. పసిఫిక్ ప్రాంతమునందలి జీవిత ప్రభావో ల్లాసములను గూర్చి "మార్క్ ట్వేన్", "బ్రెట్ హార్ట్" లు లిఖింపవచ్చును. రంగము, పరిసరములు, దృశ్యములును గూడ నమెరికా దేశమునకే చెందినవి గావచ్చును! అంతమాత్రమున నవి యాంగ్లేయుల కపరిచితములు కావు! విషయమునందుగాని, విధానమునందు గాని యాంగ్లేయుల కపరిచితములైన సారాంశములు మాత్రము నాటి యమెరికను నవలలలో లేవు. మాంచెలికము పరిచయించినది గాక పోవచ్చును. కాని 'డికెన్స్' దాటినవో యర్థముగాని రీతిగ 'హాన్స్ హార్డీ' వాడుక చేసిన సాంఘికముకంటె నెక్కువపరిచితము కాదు. ఆంగ్లేయుల ధార్మిక నైతికాది దృష్టి పథములే విద్యాయుగముగ పరిమాణించు నిత్యవృత్తము లమెరికనుల సారస్వతమునందా దినము లలో దృగ్గోచరములు.

ఇప్పటి యనటువంటి తొంగి చూచుటలో నూతనము. ప్రస్ఫుట మునకు స్వరచ్ఛందము గోచరించు రీతిని నాటికి ప్రత్యేక నవి మంత్రగంభీరము కూడ వచ్చెను. హెన్రీ జేమ్సు, 'విలియం డీన్ హోవెల్సు', 'ఎడిత్ వార్టన్', 'గెర్ట్రూడ్ డ్రెయిసర్' మున్నగువారు తమలోతమకు వ్యక్తిగత వ్యత్యాసము లెట్లున్నను, చరితలను లూనిదేశమునకు సుందరమెరికా దేశముపవనగా నట్టివాడెవన్న విషయమును గురించి పర్యాలోచింపక మానరైరి. ఆంగ్లేయునికంటె, యూరోపియనునికంటె, నెవరికంటె నమెరికాదేశస్థుని ప్రత్యేకత యేమి? అతని జీవిత విశేషపరిస్థితు లెట్టివి? అతడు వ్యక్తిగా యితరులకంటె భిన్నుడగుటకుగాని సంఘజీవి యగుటకుగాని ప్రతియొక్కటియొడ్డున్నదా? హోవెల్సు, డ్రెయిసరు ప్రభృతులు దేశీయ పరిస్థితుల కంటె విశాలమైనవి గల రంగములనెను పాత్రల ప్రవేశపెట్టి యీ ప్రశ్నల సమాధానింప జూచిరి. జేమ్సు వాస్తవపతి, గొడుగులనాగా యూరోపియనుల సంఘముకంటెను, సంస్కృతి కంటెను భిన్నమగు పూర్వరంగములందు దను పాత్రలను నిల్పి యీ సమస్యను బరిష్కరింప నెంచెను. అమెరికనునకు నిత గొప్ప వ్యత్యాసము కలదని వీరెల్లరకు దెలియును. పోలండ్, ఐర్లాండ్ మున్నగువానికి వలెనే యమెరికాకు నొక సమస్య గలదు. కాని నాటి సాహిత్యములోని రాజకీయ సమస్యలు; అమెరికాది సాంఘిక.

హోవెల్సు, డ్రెయిసరు అను వారు నవలాకర్తలుగా జేమ్సు, వార్టను లను వారికంటె పరిపూర్ణులుగారు. అయినను వీరికంటె వారు పాలించిన క్షేత్రము విస్తారమైనది. వీరు కృషి చేయు విధానము సర్వజ్ఞము. వైదేశికమైన రంగమెంతో సమృద్ధము; క్షేమము, సాధ్యాత్మకమగు జనకునకు గూడ గావచ్చును కాని. దేశీయమైన రంగములో నేడు జీవితయాత్ర నెట్లు గడుపుచున్నది సాధ్యమైనంతగ చిత్రించుట మిక్కిలి ముఖ్యము.

కాని యీ వ్యక్తిగత విదేశీయ రంగములతో నెట్టి సంబంధము లేని యొకానొక యంతస్సారమును మానవునియందు వ్యక్తము చేయుటయే నవలా కారుని కర్తవ్యము. పరిమితమగు సాంఘిక పరిస్థితులు చిత్రితములుగల రంగమునందు కృత్యమును గాని యథార్థత్వము సాధించవచ్చును; పాత్రల మధ్యభేదము గల్పింపవచ్చును; ఔత్సుక్యమును, సౌందర్యమును గూడ గల్పింపవచ్చును. కాని, యిట్టి యెడ నవలలో పాత్రపోషణముతో నది సమప్రాధాన్యము వహింపలేదు. హోవెల్సు, డ్రెయిసరు అనువారి పిమ్మట వచ్చిన నవలాకారులు ప్రముఖముగ నీ పాత్రపోషణ విషయమున నంతదృష్టి నుంచిరి. తమతమ కాలముల వారివారి ధ్యేయములను, సాహిత్య కార్యములను నైజము సంకుచితములైనవి. వీరందరును బాహ్య రంగమును చిత్రించుటయందే నిమగ్నులైరి. అట్లు విలక్షణతగల పాత్రల సృష్టి నంగీకరించిన కారణముచే వీరిని సృష్టికర్తలనుట కెంత వీలున్నదో ఘనులైన మానవులను బరిశీలించగలిగిన కారణముచే వీరిని విమర్శకులనుటకు నంతే వీలును గలదు.

అమెరికనులలో యువతరమున నిరుత్సాహము తోచుటకు తాము స్వేచ్ఛం చుటయు, దాని పైననే మార్పు లేనిపుటయు బుద్ధికంతగా రుచకుండుటయు, మనస్సున కంతగా సంతోషప్రదమును గాదు. ఈ యాన్వేషణము వలనను, వ్యగ్రత వలనను మిళితమైనవి. కేవు నంతకలవు. సాహిత్య (ప్రసిద్ధ) తివృత్తము, సువ్యవస్థ బంధము, సమన్వయము మనునవి లభించుట కీనవలని తొల్లిగా చెన్నదగును. ఇంగ్లాండులో యూరోపు కాలమున నవలాకారు యుగమునటకంటె నవలల యుగమనుటే చెప్ప కాని, అమెరికాలో నట్లు కాదు. సింక్లెర్ లూయీ, జోసఫ్ హార్జిమెసర్, విల్లాకేథర్, విలియం ఫాక్నర్ వంటి ప్రసిద్ధ నవలాకర్తలు కనీసము రెండు మూడుగలరు కలరు. వీరెవ్వరిని యొకరి యొక్క నవల ప్రవాహ పార వేసినట్టివారు పట్టికలో చేర్చువారు కారు. వీరికృతులు విశేషములైనవి. అవి యొక్కరిగలవని భ్రమపడుటకు వీలులేదు. వీరి కృతుల యందలి ప్రతిపాద్య మున వ్యాప్తి యుండును. అవి భిన్నముగ సంబంధరహితముగ నుండదు. అట్టే వీరి వ్యక్తిత్వ శక్తియు వేరొక్కరి కృతి నిర్మాణము చేతను మసిగివాపునది గాదు.

ప్రథమ ప్రపంచ సంగ్రామానంతర మేదాకలో పుట్టిన నిలబడిన సిన్‌క్లెర్ లూయీ నవల పేరు "రాజవీధి"[1] అది యెంత తీవ్రతర మాదకాలలో నుంచి ప్రమితగతి సంపాదితము, వింత యసాధారణమునకు సర్వ ప్రశంస్యము కలిగి. సిన్‌క్లెర్ నకు ముందు గతించిన డ్రైసర్ కంటెనో యెవలునుగా; కొలంది హాగా తెలుగు నుగు. లేదు ప్రమేయము లేనివారి కూడ జ్యోత్స్నముల కల్పించు కొను కొన్ని యనర్థకర పరిశీలనాంశ లాతిని తెలుపును. ఇతని నవల అమెరికనుల సంప్రదాయము పైనను, నవనీత పైనను నంత

యాత్రల. 'సిన్‌క్లెర్ లూయీ' నవలయైన "రాజవీధి" డ్రైసర్ నవలలకంటె తీవ్రతరమైనది. అమెరికనుల మాధవ్య స్వార్థ పరత్వ ములకది గొప్పకలి పెట్టు. అయ్యది చదివి లోకప్రసిద్ధి సంపాదించెను. ఈ ప్రజాభిమానమునకు ప్రధానహేతువు లూయీ నవలలలోని గుణము గాదు. సిన్‌క్లెర్ లూయీ నవల రచనము, డ్రైసర్ రచనము కంటె మనోజ్ఞముగా నున్నది. డ్రైసర్ నవలలోని నాయిక యెందుకంటె జెన్నీ నవలలోని నాయిక (జెన్నీ)[3] యెందున్ముఖమైన మానవత్వ మున్నది. కాని యిది యేదియూ వంటి ప్రధానమైనది గాదు. తనకు బూర్జువాడైన వాని గొప్ప నీ యందరకు, ప్రతోధిత మైన తత్త్వలిక సాంఘిక మనస్థితిని, యొకలతి గామును బాగు చు తరింపి వాంచు. అదియే యూతని కీర్తికి ప్రధానహేతువు సంఘము తన్ను గూర్చి తాను నిరుటకు చిన్నముగా నుంచును. ఆ నీతలము అంతస్థ తిరుగు గాగ; ఔత్సుక్యము. ప్రదర్శము, ప్రాంజలమైన భావలో దానికి దానినిగూర్చి మనము చెప్పవలెను. అదికా చెప్పడెట్లు రచనుతి కంటబడినదియూ వినరాదు. సంఘము, తాను సృష్టించిన జీవితము వాదన్యముతో దోర్పిగాని రచయిత వితర్కించ పని నుర్వీతు లు యువ. 'లూయీ'యూ, నతని యను గారములను ప్రకృతి

(1) 'Main Street' is the novel of Mr. Sincliar Lewis.

(2) 'Jennie Gerhardt' and 'The Financier' are the novels of Mr. Dreiser (3) 'Jennie' is the heroine in 'Jennie Gerhardt' of Mr. Dreiser, the fore runner of Mr. 'Sinc'air Lewis.'

నత్తములైన పాశ్చాత్యసంస్కృతిని అమెరికాదేశ పరిస్థితులఁ బరిశీలించిరి. అమెరికనుల నాగరిక వ్యవహారములు, వాదములును తమకుఁ గాని, యోగ్యములుఁగాని లేవు. ఈ విషయమును వారు ఘంటా మ్రోగించినట్లు చెప్పివేసిరి.

ఈ శాఖకుఁ జెందిన సాహిత్యము బాగు కొంతకాలము విశృంఖలించెను. కాని మొదటి యీ శతాబ్దియందు వాల్టవిట్మను యారంభించుటతో విస్తృతము కాఁజొచ్చెను. కాని, నాటి యాంకనయాత్ర తెల్లని దానియందొక స్వప్రయోజకమైన యుంతిస్ఫూర్తి గోచరింపఁ గలదు. నాటి నూతన సంస్కారుల యందొక ప్రతినిధిత్వము గోచరింపఁ గలదు. 'లూయీస్' నాఁడు. వారిలోఁ బ్రౌఢుడు కొకప్పుడు గనిచో నింక కవ్యుడైన 'అపని పిపర్' కుశాగ్రబుద్ధియైన కవ్యరూపము మున్నది. గ్రాంథికోంగ నవనవమా విముక్తత్వమునకై ప్రబలము మున్నది.

ఈ గ్రాంథిక భావప్రసురణ కేవలము లోపముగాదు నేటి నాటకు చేతన్నాఁటి నాగరికులు సంపదలేని వారి కోర్కె. ఈ కోరికచే వారికే బుద్ధి పాటు నవ్యంతనలకు వది మున్నింపఁ గినది! తాము ప్రతిఘటించు నాగరికజీవితమందు విసఁటను స్వార్థకకోంఠ విప్లవత్వములని పంజరైన శ్రోత్రి పాత్రి ప్రకటన ములకు యథార్థ విషయజ్ఞానము గ్రహింపలదా! తాదాత్మ్యంత మైనను వారి వ్యవహారము సామాన్యమగు యథార్థాన్వేషణము న్నది. అనిశ్చితముగ తమ్ము భూషాగమైన చక్రని గుర్భిగాచి దప నాఁటి రచయితలు క్రమముగ నాశిఁ దించుకొనిరి. అదియొక మూవలోఁ కళావుగటి ప్రాంతీయసన పంటని విరసమైన భావ తలె వసవి. వైవిధ్యము లేక నాఁటి యువకులకు విసుగు కొల్పెను. ముగుగ్గురూ మొక్కమై తంపుప్రిచే పెరుగుదిగు బునుపుతో నుం నాగరికమూల రక్తమూంప హీనమైన పంచు పలుకుకొంటు ప్రవర్తనము, నాగరికము కలదనుటలోఁ గొంత నిజము లేకపోలేదు. నిరంకుల ప్రాంతీయవన భావము ప్రాంతిబడిన నాటకాలఁ జెప్పఁ, తమకనువైనమలో నిక తప్పిన క్రొత్త భావమును క్రొత్త మాటలతోఁ జెప్పి, రావుయందుఁ గొన్ని మార్పులైన ప్రయోగములు చేసి మార్పుట యీ యువకుల యుద్దేశము

ఇర్వదియవ శతాబ్దియందు సంఘ విమర్శకులైన యమెరికను కథలా కర్తలలో 'లూయీస్' ఒకటూ గణనీయుడు. ఆలవాటు లేని వారినిఁ బోషించిరందురు కొందరు కథాసాహిత్య విర్మాణవిత్య విద్యుఁ గురుకులము; సహాయ్య సౌభాగ్యమునేని మాచుకొనఁదు కాని, నవలోవారుని తా వీనఁ దైనఫుఁ దాని రచనలో నీ తేజమైన శిల్పము నలవాటుగాఁ సంస్కృతిభావపేరుకుఁడై యాఁడు పాప పంకిల దూషితమైన సంఘజీవితపు లోఁతుపాఁతులకు మునిఁగి, విచారించి విచిత్ర మానవులను బట్టుకొనును. వారి లోపముల కొంచెంత తిట్టిపోయునో వారి కంతె ప్రేముడించును. అనిపారిన కొత్త కర్తలఁ గ్రేమాస్పదులు తిట్టుబడుట వింతగాదు కదా!

సాగిగ్రాము విప్లవమునకు బూర్వము గ్రీసు, ఫ్రాన్సు, ఇంగ్లాండు దేశములలో వెలసిన నాగరికతకుబట్టి ఈ విమర్శక నవలా కర్తలమెరికా దేశ నాగరికతను బరిశీలింపఁజొచ్చిరి. ఆ కొంతవిద్ద తలన నమెరికనులకు వారి పెక్కు తలలను, తమ లెక్కు తలను దలిసికొని.

ఇట్లు కలయ పెఱఁగియు నిజమూరతము నవపంపాదించుకొనఁ గోరఁగ యీ తిక్కు తదనము వే జాతీయత పీటఁ బెం పొందించుకొనఁగోరుట మొంగి విచిత్రమైన విరోధమున్నది. ఇతరుల ననుకరించుటయందుఁ గంటె నాత్మపరీక్షచే దమ జాతివిశిష్ట గుణమును దెలిసికొనుటయందె మోక్షమున్నదని వారు విశ్వసించిరి. తమ గ్రంథములన మన గతము సుగత ముకువనియు వారి భావము. సహజముగ నమెరికా సామ్రాజ్య వాదము గొక గతముని కలదు. అదియు బహుధా యోగ్యమైనది. ఎట్టకేల కట్టి మూర్తి జాతీయ భావవైచిత్ర్యము త్రిగ్యూగ్ర పేరిత మనస్కులైన నాఁటి రచయితలను, ఏమిటి కొరుఁతను వక్షపాహిత్య రూపమును కనెను "ఇది యేమిటను?" యని ప్రశ్నించి, "యిది యమెరికనుల జాతి గాధఁ గలదా?" యని పరిశోధింపఁబూనిరి. తొలుత నమెరికా యే యింగ్లాండు నుండి విముక్తిఁ గొనుటకై రాజకీయముగ స్వాతంత్ర్యముఁ బ్రకటించెనో, ఇప్పుడు నా యింగ్లాండు దేశము నుండి విముక్తిఁ గొనుటకై సాహిత్యపరముగ నీ స్వాతంత్ర్యము ప్రకటించెను. అమెరికను నవలలయందు వాడుకఁ జేయుఁబడిన భాష, నాఁటి యాలాధారములైన సంప్రదాయములు, న్యాయములు, కవితాసమయ ములు పాత్రల యాచార వ్యవహారములును సమస్తము నాంగ్లేయ మనందగును. అందుచే దమ నవలలో నీ యాంగ్లేయ లక్షణములు, ప్రభావమును తెగి స్వతంత్రరూపము ప్రకటించుట యావశ్యకమని యమెరికను రచయితలు చిరకాలము భావించిరి.

సాహిత్యక స్వాతంత్ర్యము, రాజకీయ స్వాతంత్ర్యము వంటిది కాదు. ఇది బహు గుహ్యార్థము. ఈ రచయితల ప్రయత్నము లన్నియుఁ బహిరంగాత్మకములు. పారతంత్ర్యము రాజకీయ విప్లవమునకు లొంగుఁనది. బహిరంగాత్మకము గాక తిరుగు గుప్తము తెలియక పోయినను దానికిఁ దొలుతట ప్రారంభము సాగిన మంచి దలెను కదా! ఆ రీతిగ నమెరికాలో యువరచయితలచే స్వతంత్ర రచనలకంతయు కొన్ని సార్లు తప్పిదము లుండిన నమెరికనుల కథా సాహిత్యమును జనన సాధారణంగాను పాఠకులచే ప్రశంసింపఁబడి నాఁడు నిది యీ యభ్యుదయపుపాటునను నాది యీ స్వాతంత్ర్యమునకు రక్షయే కొంతను. అంగ్లేయులుఁ దెచ్చిన పాఠకులచే సర్వ సమర్తమునఁ గిన యాచార్యుల కూడ నీయుత లెక్కింప రాని అంగ్లేయముకొనిపెట్టినఁ జాలదు. వీరి ప్రవిద్య తెలకత్తు కొనిపోనా.

ఈ తరముల నవలాకర్తల పెక్కు మంది పారిస్‌లో సాహిత్య శిక్షణ నొందిరి. తమ శియ్యాభిరుచులపైఁ బ్రసరించిన యాంగ్లేయ ప్రభావమును విడఁ బ్రత్యామ్నాయము లభించుట, యమెరికనులకు ముదావహమాయెను.

క్రీ॥ శ॥ 1778 లో రాజకీయ స్వాతంత్ర్య సమరమునందు తోడ్పడినట్టే ఫ్రాన్సు నేఁడుకూడ నమెరికనులకు సాహిత్య స్వాతంత్ర్యసమరమునందుఁ దోడ్పడినది. దీనితో నమెరికను నవలా సాహిత్యమిప్పుడు వెలువడుచున్న మేనమామ నాలుగల ఫ్రెంచి నవలా సాహిత్యమై పోయెను. ఏ సాహిత్యముగాని మూటికి మూఁడు పాళ్ళితర సాహిత్యము కాఁజాలదుగదా! ప్రతిన్యాయ ప్రపంచమందు నవలాకర్తలైన పెక్కుమంది యుత్సాహుల నాకర్షించినట్టే యీ యమెరికను యువక నవలాకర్తలనుకూడా ఫ్రాన్సు మహోదయము నాకర్షించెను. ఫ్రాన్సుదేశ సంప్రదాయమును బూర్వతరము నుండియుఁ గాపాడుచుఁ దమ జాతీయతను నిరూపింపఁ జెందిన హేన్రీ జేమ్సు, ఎడిత్‌ వార్టన్, మిస్. గెర్ట్రూడ్ స్టైయిన్ వంటి యాంగ్లేయులు

పైత మీ ఫ్రెంచి ప్రభావమునకు లొంగిపోయిరి. ఇట్టి యుదాహరణములు ఫ్రెంచి యువకులకు నవ్యతత్త్వవాదము, నూతన సమాఖ్యానమును కల్గించినవి. వీరా భావచ్ఛాయలలో నేకో త్రొక్కి దనము జూపింప నుత్సాహితులైరి. వీరి కాంగ్ల భాషయం దతిపరిచయముచే నవజ్ఞ కలిగినది. అందుచే నా భాష వారికి సమర్థమైన వ్యక్తీకరణ సాధనముగా దోచలేదు.

అటు సాంకేతిక ప్రతిభ త్రిం చూపగల 'ఎర్నెస్ట్ హెమింగ్వే' మొదలుకొని, యిటు పూర్వాచారపరాయణతకు చేరువైన 'లూయీ బ్రూమ్‌ఫీల్డ్' వఱకు నీ ప్రభావమునకు ప్రబోధితులగుటలో నాశ్చర్యము లేదు. ఏలన, వారు చాల కాలము పారిస్ నగరమునందుండిరి. కాని, చిరకాలము అమెరికా సంయుక్తరాష్ట్రముల యందే తమ జీవితమును గడిపిన విలియం ఫాక్నర్, 'జేమ్స్ కజన్స్' వంటి వారికి గూడ నీ ఫ్రెంచి ప్రభావము సంక్రమించుటలో నాశ్చర్యమున్నది. ప్రౌస్ట్ స్వీకరించు విషయముతో జాయిస్, హైయిమల విధానమును సంధానించి, పరిశీలింపగలవారికి యీ ఫ్రెంచి ప్రభావ మవగతమగును. మన యనుభూతికి సన్నిహితములుగాని, యాంగిక వాదకాభినయములు గల పాత్రలను భావికముగ సన్నిహితము జేయగల భూతద్రావణ యంత్రముతో వలె నా విధానమునందు పాత్రల పరిశీలనముండును. ఆ పాత్రల యాథార్థ్యమునకును, మన యాథార్థ్యమునకును నడుమనున్న వ్యత్యాసమును సూచించు తెరవలెగూడ నీ పరిశీలనా కటకము తోడ్పడగలదు. కాని యీ ఛాయగల రచనము లోకాదరమునకు నోచుకొనలేకపోయెను. అందు చిత్రీకరింపబడిన పాత్రలు, దృశ్యములు, నింతకు బూర్వము పరిచితములై నట్టివంత దుర్గ్రాహ్యములై నిరాదృతములైనవి. ఈ కారణమున నమెరికాలో గొప్పవాడైన నవలాకర్త విలియం ఫాక్నర్ స్వస్థానమున స్వభాషయందు సర్వప్రియత సంపాదింపలేకపోవుటకు గారణ మీ ఫ్రెంచి ప్రభావ మతనిలో స్ఫురించుటయే యనవచ్చును.

ఫాక్నర్ రచించిన పైదు నవలలు. ఈ యిరువదింటియందును సంయుక్తరాష్ట్రములలో దక్షిణభాగమె రంగభూమి. అచటి ప్రాంతీయులకును, మన్య ప్రతీచ్యులకును వలె నీ రంగనిర్దేశము పాఠకులకంత సుపరిచితము కాదు. భాషా విషమత్వము వలన నీ నవలలు తీవ్రబలాత్కారమును, ప్రబల దౌర్జన్యమును, సంకుచిత సాంఘిక శాఖాభిమానమును సూచించుటయే ప్రధానముగ గోచరించును. సురాపానము, పాశవిక కామము, మత్సరము, మున్నగు నీచమానవ దోషము లీ నవలలలో క్రియావేగమునకు దోహదమగుచున్నవి. వీనికన్నిటికిని గార్యరంగము 'మిసిసిపి' నది క్రింది పరీవాహప్రదేశములో నొక సూక్ష్మ భూభాగమన్న సంగతి నతడు మఱు రానీయదు.

అప్పటికప్పుడు నమ్మరానివై, భీతిగొల్పు రకరకములైన దౌర్జన్యముల నతడు చూపును. ఆ పాత్రలు 'డోస్టవస్కీ' పాత్రలవలె వికృతములు, హాస్యజనకములునై యుండును. ఫాక్నర్ రూపొందించిన కృతులు సామాన్యతేగముగ నెంత స్వచ్ఛతాశోభితములో జాతీయతచే నంత యమెరికా సంయుక్తరాష్ట్రీయములు. ప్రజాంతర్యుద్ధ ఫలితముగ బ్రబలిన స్వేచ్ఛావిహారముల నడుమ జిక్కుకొన్నవి. కాంప్సన్స (Compsons) కుటుంబము. క్షీణదశోన్ముఖమగు వట్టి శ్వేతజాతి కుటుంబమునకు జెందిన యితివృత్తము నందానికి క్రౌర్యము, మూర్ఖత, దురాశ, యాత్మహత్య, రక్తసంబంధుల కాముకవ్యాపారాదికము నుండుట యంత యసహజము గాదనవచ్చును. అపరిపక్వము, నపరిష్కృతమునగు భాష కొంత కొంతకు బరిపక్వము బరిష్కృతము గాగా, కృతకము నద్భుత విషయ విశేషములను గూడ భేదములవలె నందు ఘట్టములు పోనుపోను పరిశుద్ధములై నెగడిన యీతని నవలలును గలవు.

కేవల ప్రగతియందును, సంఘ ధర్మాభిజ్ఞతయందును 'లూయీ బ్రూమ్‌ఫీల్డ్' కంటె గించిదల్పుడయ్యు, ఫాక్నర్ జాతీయమైన నవలా నిర్మాణకళయం దధికుడు. అతని సాంఘిక శాఖాభిమాన మగణనమగుటకంటె సుగమమైనది. ఇంగ్లాండు నందలి యుగనుపంగులలో, మూల మూలలలో నివసించి వానియందు బుట్టి పెరిగిన, సభ్యమానవుని జూపినంతమాత్రముచే డికెన్స్, హార్డీ ప్రముఖులాంగ్ల నవలాకర్తలు కాకపోయిరా?

ఇట్టి కత్యోయింటుక వికృతి ప్రభావముల సాంకర్య ప్రవర్తనము. చాలవఱకు మాంపెలిము నీగ్రో జాతిది; వయాపముల జర్మనులవి.

ఈ వ్యక్తమైన సంకుచిత జాతీయత నిరసింప దగినదనియు, నవలలలో గాల్పనిక జగత్తులు సృష్టింపబడవలెననియు వాదించు వేల్మోత్రాఖవా రమెరికాయందు గలరు. మిస్ 'విల్లా కేథర్' వీరిలో లబ్ధప్రతిష్ఠురాలు. 'జేమ్స్ బ్రాంచి కేబెల్' కట్టుకథల లోను, 'జోసెఫ్ హెర్గ్‌షైమర్' ఐతిహాసిక కథలలోను, కాల్పనిక శాఖయందును ప్రఖ్యాతులు. తన జీవితకాలమునందే యనన్యసాధ్య ప్రచారమును జూరగొని విస్తృత కీర్తి సాంద్రయైన మిస్ విల్లా కేథర్ తొలుదొల్త రచించిన రెండు నవలలయందును హాథ్ జాన్స్ దుస్త్యజమగుచే మాన్య ప్రతీచ్య వాతావరణమున్నది. కాని, ఫాక్నర్ ప్రభృతుల సాంఘికాచార పరిశీలన నైశిత్యమును, సంకుచిత జాతీయతా పాక్షికతయు లేవు. భావసారళ్యమునకు శయ్యాసౌభాగ్యమునకు కేథర్ ప్రసిద్ధిగన్నది. కాని, యామె సమకాలిక జీవితమును జిత్రింపలేదు. భూతకాలిక చిత్రణమునకే తన ప్రతిభ సమర్థమని స్వశక్తిని గుర్తించుకొన్నదామె.(5) కుమారకావ్యము లనదగిన యుత్తమ నవలికలయందామె క్రమక్రమముగ సిద్ధహస్తురాలయ్యెను. ఈ తీరములో నింగ్లాండునందు విల్లా కేథర్ కంటె నగ్రస్థానము గలిగిన యశస్వినియైన వారి నమెరికాలో జూడలేము.

దివ్య వస్తువు, శిల్ప సౌందర్యము, వీరపూజ, విస్మృతిరవిభాగ భాషా పరమశము, నన్నియు నెప్పటికప్పుడే యున్నను నీమె కృతి రచనలలో పంజవెలుగులు వెండి వలవలలు విలవిలలాడినట్లు దోచును. ఇది యొక కేథర్ నవలలయందే స్ఫురించినచో నది సహజముగ శిల్పులందఱకు వార్ధక్యమునఁ గలుగు శమన దశయేమో యనుకొందుము. కాని యీమెయు 'థార్న్‌టన్ వైల్డర్', 'ఆలివర్ లాఫార్జ్', 'రాబర్ట్ నేథన్' ప్రముఖులగు యువకుల నవలలోని శక్తిగూడ క్రమముగ క్షీణించుచునే వచ్చినది. దీనిని బరిశీలింపగా సమకాలిక చిత్రణ మెంత వికృతము, నవిశితకరము, దౌర్జన్యపూరితము నైనను, దాని కంటె శక్తియుక్తులతో బరుగులిడి ప్రత్యక్ష జీవిత జలావర్తముల సుడులు తిరిగి మునిగి పరిసరముల నన్నిటంటల వేటాడుట యందే నవలాకారుల జవసత్త్వములున్నవా యనిపించును. ఏదను, దేశకాల వ్యవస్థాపరిచ్ఛిన్నములుగాని రచనలు సాగించు సముచిత భావనాపరులకు, భాషాసంప్రదాయాభిజ్ఞులకు, సుదాత్త ప్రతిభాశాలురకు, స్వచ్ఛశిల్పులకు, నే నాగరిక దేశమందైనను గౌరవస్థానముండుట యుచితము. అట్టిది, యమెరికనుల నవలాసాహిత్యమున నిటీవలి యేండ్లలో లేనట్లు దోచును. తాత్కాలిక నిత్యనైమిత్తిక పరామర్శకులకే యెక్కువ విలువ యున్నట్లు స్ఫురించును. కాని, యనుభవాతీతయు పరిపూర్ణమైన భూతకాల మనివార్యముగ భావికాలమున కమూల్యమగు శాసనరూప సందేశము నొసంగక మానదు.

నాలుగు స్తంభాలాట

శ్రీ బాదరాజు శ్యామసుందరరావు

వచ్చేవాళ్ళు

రాం......చిత్రకారుడు......వయస్సు 25 సం॥

కాంత్ } రాం స్నేహితులు { వయస్సు 30 సం॥
కిరణ్ } { వయస్సు 22 సం॥

శశికళ......రాం ప్రియురాలు...వయస్సు 20 సం॥

[స్థలం : విశాలమైన చిత్రశాల. సమయం : ఉదయం 9 గం॥లు (తెర లేచేటప్పటికి) చిత్రశాల గోడలనిండా బొమ్మలతో నిండివుంటుంది. రెండు మూడు కుర్చీలు. బల్ల. ఫోటో స్టాండు. పడక కుర్చీ దగ్గరా. రెండు మూడు సగం గీసిన చిత్రాలు వరుసగా స్టాండుమీద పడేసివుంటాయి. ఒక కాన్వాసు, సగం చిత్రం వ్రాయబడింది, స్టాండుమీద వ్రేలాడుతూ వుంటుంది.

సామాన్యమైన సౌందర్యవంతుడు రాం పడకకుర్చీలో కూర్చుని వుంటాడు. చేతిలో కలర్ పెన్సిల్, ఏదో ఆలోచిస్తున్నట్లు అతడికళ్ళు అరమూతలు పడిపోతుంటాయి. ఇంతలోంచి "అరె రాం" అని కేక వినిపిస్తుంది.]

రాం : ఎవరైనా స్వాగతం. (కళ్ళు తెరచి తలుపువైపు తిరుగుతాడు.)

కిరణ్ : (ప్రవేశిస్తూ) నేనురా కిరణ్ని. (అందమైన విగ్రహం. నీటైన ముస్తాబు. నటుడు ఇలా వుంటాడు.)

రాం : ఆ కుర్చీ లాక్కొని కూచోవోయ్. ఏం కథ? పొద్దున్నే బయల్దేరావు.

కిరణ్ : (కూర్చుంటూ) ఏం లేదు. ఊరికే బయల్దేరాను. ఏంచేస్తున్నావో చూద్దామని.

రాం : ఏదో మామూలు ధోరణిలో ఆలోచిస్తూ కాలం గడుపుతున్నా బ్రదర్.

కిరణ్ : మరచిపోయాను. పోటీకి బొమ్మ వేస్తానన్నావు. ఏంచేశావు?

రాం : ఇలా తొందరగా తేల్లేదోయ్. సరైన మూడ్ రావడంలేదు.

కిరణ్ : నాన్సెన్స్. ప్రతి ఆర్టిస్ట్ మూడ్ మూడ్ అంటాడు. ఏమిటో గొడవ!

రాం : అదంతా తీరిగ్గా ఆలోచిద్దాం. ఆ కాన్వాస్ పెయింట్ చూడు. ఇంకా పూర్తికాలేదనుకో—పరిపూర్ణ అభ్యుదయ భావాల్తో చిత్రింపబడ్డది.

కిరణ్ : (లేచి కాన్వాసు పరీక్షగా చూస్తుంటాడు) ఆ బావుంది, కాని—

రాం : (చిరునవ్వుతో) అబ్బా. నీ కానీ రానేవచ్చింది—ఏమిటి నీ సందేహం.

కిరణ్ : నువ్వు వేసినంతగా భావించటంలేదా వుంది—

రాం : ఎందుకలా అనుకోవాలి?

కిరణ్ : చిత్రంలో భావస్ఫురణ బాగానే వుంది.

రాం : మరి ఏమిటి లోపం?

కిరణ్ : తొందరపడతావేం? నీ చిత్రం స్వభావాన్ని బాగానే గాయపరుస్తుంది కానీ అర్థంగా చెప్పటానికి మాకే రకం కాదు. అసలు మామూలుగుందా అని నా అనుమానం.

రాం : పిచ్చివాడా! ఎందుకు అనుమానం? చిత్రాన్ని బాగా పరికించు తీక్షణంగా పరిశీలించు. అందులోని రంగులు—నా భావాలకు రూపకలు. ఈ చిత్రంలో తొంగిచూసే భావం—నా హృదయంలోని వెలుగు—కాంతి పుంజం (ఆవేశంగా) నా కన్నీళ్ళు—ఏ జాతో—దేనికోసం విలపించానో—ఆ జాతి—ఆ ఆశయం ఇందులో ప్రతిఫలించింది. అది గాఢమైన—అందని ఆ అనుభూతి. లంకో పం—తీరని దాహంలా. గంభీరమనస్సుతో ప్రాపంచమని చూపిస్తుంది. నన్ను హెచ్చరిస్తోంది.

కిరణ్ : నిజమే. నేను కాదనటంలేదు.

రాం : అలాంటప్పుడు. ఆ చిత్రంలో చూడు—అర్థంచేసుకో. ప్రపంచంలోని మానవుల క్రూరత్వాన్ని చాటుపట్టి బయటికి లాగి నిరూపిస్తున్నా. ఇందులో రాతిని ఒక మానవుడు. ఇంకో మానవుడిమీద—కత్తులెత్తి, క్రౌర్యాన్ని, మదించి, కళ్ళు వారలు క్రమ్మ నలాయించే భయంకర దృశ్యం, చూడు. అటుచేసుకో—వాడు—ఆ బక్కచిక్కి. డొక్కలు లాక్కుపోయి, డొక్కలు పీక్కుపోయి—కళ్ళు చుట్టుకున్న పిల్లల్తో, సోమరిపోయి తిన్న అనుకున్న ర్యలతో, దొరికిపట్టి, విచారదంతో వున్నాడే—వాడు అతనో లోకానికి త్రొక్కివేయబడ్డ మానవుడు. దరిద్రదేవత బంధి—ఒక మానవుడి దిక్కుటాటపోవడం—ప్రకృతియకోల కర్తవ్యకర్తలా దిక్కుపట్టి నలిగిపోతున్న శిథిలమానవుడు, తేల్చుకోలేకపోతున్నాడు.

కిరణ్ : (కాన్వాసును పరీక్షగా చూస్తుంటాడు.)

రాం : కిరణ్, అదుగో వాడు పిచ్చిదైన మానవుడు. ఏడిపించి గిలించలా? దృఢంగా వుండలా—ఇలా వుండి—ఇలా కాలేదూ—వాడు చూస్తున్నాడు బరువైనదానికి—ఈ కుళ్ళు సంఘాన్ని—పొగరెక్కి విర్రవీగే భయంకర చిహ్నాన్ని—సవాలు చేస్తున్నాడు. "నా దుస్థితి"—అంటున్నాడు. ఏ కిరణ్ ఈ చిత్రం ఉదయించదూ? నా ఆవేశం, నా ఆశ, దీన్లో ప్రతిఫలిస్తున్నాయంటావా? చెప్పవేం?

: నీవింకా ప్రపంచం [illegible] నా కోసం అర్థం చేసుకో లేదు. ఈ చిత్రాన్ని చూసిన స్త్రీ నన్ను ప్రేమించదు.

: కాని. నేను రసికుడ్ని కాను. పశుప్రవృత్తిని చూపిన మా ప్రేమ [illegible]. ప్రేమ కోసం [illegible] కాదు.

: నీ మొఖం. ఒక నాటకు [illegible] అంటావేం?

: కాకపోతే, ప్రతిపది స్త్రీ ప్రేమ కోసమే నాటకాలు చేసిందా? ఇంకా ప్రపంచంలో వేరే విలువలు అంటూ లేవా?

: ఆగాను. నేను చెప్పలేదు. ప్రతి జీవితం — ఒక్క [illegible]. ఒక్క [illegible] కోసం తపిస్తుంటుంది. అది లేనివాడి జీవితం వ్యర్థం.

: నేను కాదనను. అంతమాత్రాన ప్రపంచమంతా ప్రేమ కోసం స్త్రీ మాటా ప్రదర్శనం [illegible] ఎక్కడైనా [illegible] ఏమిటి?

[illegible] చూడు రాం. [illegible] సౌందర్యారాధకమైన [illegible] కలిగి ఉండడం అంత వ్యర్థం కాదని నా నమ్మకం. [illegible] చిత్రించు — [illegible] చిత్రించు. మొదటి చిత్రం [illegible]. రెండోది [illegible]. కాని రెండో చిత్రం [illegible] — ఆ [illegible]. ప్రతి [illegible] స్త్రీ [illegible] ఆ భావాన్ని [illegible] అనుభవించ [illegible] భావవ్యక్తి కోసం [illegible] కల్పించాను. ఆ భావంలో [illegible] — [illegible] లేదు. కేవలం [illegible] లేదు.

[illegible] అక్కడే పవ్వాలో [illegible]. నా [illegible] — నా [illegible] కోసం ఎదురు చూస్తుంటాను. అది సంపూర్ణ [illegible]. [illegible] అల్లుకునే [illegible]. అదే నేను [illegible] వ్యక్తి. నా భావవ్యక్తిని సాధనంలో చిత్రించే దినం — తప్పక వస్తుంది. ఆ దినం అహంకారానికి దినం — [illegible].

[illegible] సాధించలేకపోయాను. కాని నాకు మాత్రం [illegible] లేదు.

: ఎలా గ్రహిస్తుంది మనిషి [illegible] ప్రపంచాన్ని అర్థం చేసుకోవు. [illegible] నీవు [illegible] లేదు. నీవెప్పుడూ అరాక [illegible], [illegible] సౌందర్యం. అసమ్మసాఖ్యం అని [illegible]. ఇంక నీలో అభ్యుదయ భావాలు [illegible] అయ్యాయి. [illegible] చెప్పన్నా. నీలో [illegible] భావాలు [illegible] — నీ మనస్సులో గాఢమైన, తీవ్రమైన, బలీయమైన వ్యక్తిత్వం [illegible] — [illegible] — [illegible] జ్ఞాపకముంచుకో — ఆ నాడు [illegible] చిత్రాన్ని మెచ్చుకుంటావు. నా భావాల్ని, [illegible] అంతగా నీ ప్రయ [illegible] ఉన్నట్లు నువ్వు [illegible] కావడం.

కిరణ్ : ఓస్. నువ్వు "[illegible]" [illegible] అనుకుంటున్నావు. అంత [illegible] గ్రహించిన. నువ్వు ప్రేమ [illegible] తప్పు [illegible] వస్తుంది. ఆ ఘడియారాక తప్పదు. [illegible] [illegible] అర్థం చేసుకోలా —

రాం : పొరపాటుపడుతున్నావు. ప్రపంచం [illegible] తెలుసు నాకు.

కిరణ్ : నీకు తెలిసు నువ్వు "తెలుసు" అనుకుంటున్నావు కానీ, నిన్ను [illegible] — [illegible] ప్రకృతి [illegible]. [illegible] సౌందర్యపు [illegible] నీవు. [illegible] అంటావే —

రాం : అలా [illegible]. స్త్రీ [illegible]. కాని [illegible] అంతగా [illegible] నా దృష్టిలో.

కిరణ్ : నేను వాట్లు [illegible] ప్రకృతిని సృష్టించే. స్త్రీ [illegible] కాదు.

రాం : ఎందుకు కాకూడదు. ప్రకృతి — స్త్రీ [illegible] ఏమిటి? స్త్రీ [illegible] పిల్లల్ని [illegible]. ప్రకృతి [illegible] కలిపి పిల్లల్ని [illegible].

కిరణ్ : అంటే స్త్రీ పిల్లల్ని కనే యంత్రమని నీ అభిప్రాయమా?

రాం : [illegible] — అంతే

కిరణ్ : అంటే?

రాం : అంటే స్త్రీలలో [illegible]. [illegible] కాదు. [illegible] అది [illegible] కాముకత్వం [illegible] [illegible]. కాని రెండోది [illegible] అద్భుతమైన [illegible] ప్రేమను ప్రేమిస్తుంది. [illegible] ఆదరిస్తుంది [illegible] జయిస్తుంది. [illegible] అంతమాత్రాన [illegible] కాదు. [illegible] ప్రేమిస్తుంది. కాని [illegible] కామించదు.

కిరణ్ : [illegible] సిద్ధాంతం.

రాం : కాదు. ఎప్పటికీ కాదు.

కిరణ్ : తప్పకుండా [illegible] ప్రేమ [illegible]. నీ కలకల్ల. నిన్ను ప్రేమించిన స్త్రీ నీవు [illegible] అని [illegible].

రాం : అంతమాత్రమే నీకు తెలిసింది ప్రతిఫలాన్ని కోరని ప్రేమే [illegible] ప్రేమ True love అని నా నమ్మకం. [illegible] ప్రేమకు [illegible] దాంపత్యమని పేరుపెట్టారు గా మా [illegible].

కిరణ్ : (పెద్దగా నవ్వుతూ) ప్రతిఫలాన్ని ఆశించని ప్రేమికులు [illegible] —

రాం : [illegible] అంతా తెలిసినట్లే మాట్లాడుతున్నావు. ఇదిగో [illegible] — [illegible] — పుట్టాడు. [illegible] వాత్సల్యం,

కిరణ్: ఎలాగూ చూసావూ — వరేగాని. ఒక స్త్రీ ఏకాంతంగా నిన్ను కలుసుకుంటుం దనుకో — నీలో ఏం భావాలు జనిం చవా? ఏ కోర్కెలు రేకెత్తవా?

రాం : అంతవరకూ రానిచ్చేదెవరు? నే నే స్త్రీని ఏకాంతంగా కలుసుకోను. అందుకు ఇష్టపడను కూడా.........

("అది పిరికితనం" అంటూ కాంత్ ప్రవేశిస్తాడు. భూలభూల బుష్ షర్టు. చేతిలో పూవు. మంచి షోకిలాలా వుంటాడు. మధ్య మధ్య పూవు నాఘ్రాణిస్తూ పచార్లు చేస్తుంటాడు.)

కాంత్: రాం. నేనన్నది వినపడిందా? పిరికితనాన్ని అసహ్యించు కుంటాడు ఈ కాంత్.

రాం : అది పిరికితన మెందు కవుతుంది?

కిరణ్: ఎలా అవుతుందో నేచెప్తా.

కాంత్: నిన్నేం చెప్పగలవోయ్. పాలబుగ్గల పాపడి. నేచెపుతా విను రాం. ఈ కాంత్ ఎంత అనుభవశాలో నీకు తెలుసుగా?

రాం : ఆ. ఏకాంతంగా కాంతా కాలక్షేపం. తమరి దినచర్యలో ప్రధానఘట్టం. ఆ పై మహాత్మ్యం ఎలా మరిచిపోగలను.

కాంత్: ఇంకేం. అందుకే నే నిన్ను "పిరికివాడివి" అంటున్నాను. ఒంటరిగా స్త్రీని కలుసుకోడాని కెందు కంత భయం?

రాం : భయంకాదు. పిరికితనం అంతకంటే కాదు. ఎందుకు ఒకర్ని ఒంటరిగా కలుసుకోవాలి? ఏమిటి అవసరం?

కిరణ్: అవసరమో, అనవసరమో ప్రశ్న అడుగుదాం కాని, సవాన్ నీకు తటస్థపడిందనుకో — అప్పుడు —

రాం : అప్పుడు. ఆమె అనుభావాన్ని, అనుభూతుల్ని వివరించ మంటాను. అర్థమయ్యేదాకా ప్రశ్నల్తో ప్రాణం తోడ తెల్సు కుంటాను. ఆమె అనుభవాలకీ, ఆశలకీ, ఆశయాలకీ — నా జీవి తానికీ, ఆచరణకీ మధ్య అంతరం, ఎంత ఎంతవుంటో తెలుసు కుంటాను. ఆమెతో హృదయం విప్పి మాట్లాడుతాను.

కాంత్: Wonderful. పుటుక్కున కబుర్లు కబుర్లు కలుపుతావు. హాస్యాలు జోడిస్తావు. "ఓ నా ప్రణయదేవతా" అని అష్టోత్తర నామాలు జపిస్తావు. ఆమె పలుకులలో, తిరుగులలో, నెరు కులలో, హావాల్లో, చూపుల్లో మునకలేస్తావు. ముగ్ధుడవై మురిసిపోతావు. ఆమె వలపుమై, కంచుకమై. జడలో పువ్వువై, కంటిలో పాపవై, కనుకొలకులలో నలుపువై, చెరగులో అంచువై, కుచ్చెళ్ళలో ముడతవై, ముంగురుల్లో వంకులవై, నిట్టూర్పులో వేడివై, 'ఐస్'లో చల్లవై ఏమేమో ఊహం, తాదాత్మ్యం అని పలకరిస్తావు.

రాం : టక టకా! నీ అనుభవం అంతా కుమ్మరించేశావేం మా నెత్తిన, అంతా మీలాంటి యంబ్రహ్మలే అనుకున్నావా ఏమిటి ఖర్మ?

కిరణ్: అనుకోవ మేం. చూస్తాంగా రాం. నీ గొప్పదనం.

కాంత్: రాం బుద్ధుడు. వివేకానందస్వామి! ఇంకా — ఇంకా —

రాం : ఇంకా అను నీ యిష్టం వచ్చినన్ని.

కిరణ్: ఏమైనా "వనిత తనంత తా వలచివచ్చిన" అంత సులభం కాదు నన్ను ముట్టనాకు అనడానికి.

రాం : అబద్ధం. మీ వృథాప్రచారం.

కాంత్: కిరణ్. "తెలిసి తెలియని వయసుదెబ్బ ప్రమాదకరమైనది" అన్నారు పెద్దలు.

కిరణ్: అదీ చాలదు. "అనుభవంలోంచి వివేకం వస్తుంది. మరి అను భవమో? అవివేకంలోంచి" అన్నారు సైమన్ బోలివర్ బక్నర్.

రాం : అందరూ అన్నీ అంటూనేవుంటారు. అసలు మీకు ప్రపంచ జ్ఞానం తక్కువ. "ప్రపంచజ్ఞానం అంటే ఏమీ లేదు. మానవుల లోటుపాట్ల పరిచయం" అన్నారు డికెన్సు.

కాంత్: ఆఖరికి మాకే ఎసరు పెట్టావూ. నీవు ఎక్స్పెరిమెంట్ చేసి చూడు. నీకే తెలుస్తుంది.

కిరణ్: వీడికి తెలీటం కష్టం. మానవుడా, భోగమనం — ఆకలి మంటలు, ఆకలి చావులు — ఇవితప్ప ప్రపంచంలో కులాసాగా. హాయిగా ఎంజాయ్ చేయటానికి ఏమీ లేవంటాడు ఈ అభ్యుదయవాది. వీడికి ఆ పాడురొచ్చులో ఏం ఆనంద ముందో?

రాం : ఆ పవిత్రం కూడా రొచ్చే. ముద్దులో ఏముందోయ్ తీపి. పెదవులు కలుస్తాయి. ఒకరి పెదవి సిగరెట్ కంపు అయితే, ఇంకొకరిది "లిప్ స్టిక్" (Lip-stick) వాసన. పైగా లాలా జల ప్రవాహం. అంతకంటె '[illegible]' రుచిచూడొచ్చు.

కాంత్ : Hopelessly Dirty fellow. "The last puff of a cigarette is equal to the fist kiss of a lass" అన్నారు పెద్దలు. ఎంతమాధుర్యం చవిచూపనిదే అంతమాట అన్నారూ అని నా బాధ. నాసొద ఒకడూ ఆలకించడేం?

రాం : చెవుల తుప్పువదిలేట్టు వింటున్నా కాంత్.

కాంత్ : విన్నావన్నా అనుకో రాం. ఇంతకీ నే చెప్పదలచుకొన్నది ఏమిటి అంటే స్త్రీలని ఉద్ధరించాలి అని. ఆ ఆశయం నా చిర సంచిత ధనసంచయం లాంటిది. నన్ను వేధిస్తున్న తపన పెను తున్న మహత్తరమైన, మధురాతి మధురమైన వాంఛ.

రాం : ఉద్ధరించు. ఎవరు వద్దన్నారు?

కాంత్ : కాబట్టే, నా వాంఛకు బూజుదులిపి పాలిష్ పెట్టాలంటే — వాళ్ళను బుర్రగలవాళ్ళుగా సబలలుగా, స్వతంత్రాభి ప్రాయాలు గలవారుగా తయారుచేయాలి. ఆర్థిక స్వాతంత్ర్యం వాళ్ళకు వచ్చేందుకు తగినస్తోమత కల్పించాలి. కమ్మరిలా సాగగొట్టి వాళ్ళబుర్రల్ని మరామతు చేయాలి.

రాం : అంటే. పాతలాంతర్ని అలంకరించి ఉద్ధరించి, ఎలక్ట్రిసిటీ లేనిరోజున బాగుచేసుకున్నట్లా?

కాంత్ : ఎగతాళి చేయవాకోయ్. యుగయుగాలుగా స్త్రీ దుర్గతి అనుభవిస్తోంది.

రాం : నీకు కనువిప్పు ఇప్పుడు కలిగిందా?

కిరణ్ : నీ ఇష్టం వచ్చినట్లు ఉద్ధరించవోయ్. ఎవరు వద్దన్నారు?

కాంత్ : అదికాదు. రాం ఎగతాళిగా మాట్లాడుతుంటేను. కవి ఏమ న్నాడో తెలుసా?

నా కవిత్వం—

వేయి గులాబీల కళ్లు
ముగ్ధ వెన్నెల పరిచిన
వేయి బూరగదూది పరుపుల దొంతర్లు
నిజం. నిజం.

నా కవిత్వం—

మూర్త వధూ శ్రీకాల్లో
ఉజ్వలంగా వెలిగే
లేత చంద్రనిచేత
చీకట్లో దాగిన
ఇంద్రధనువు.

నా కవిత్వం—

ప్రేమ గాసి ప్రియుల హృదయోపకూపానమ్ముల మెలుగు
ఉన్నత శిఖర ఘర్షణమ్ము,
అంతేకాదు—
ఘర్షణమ్మున జారిన ఘర్మకణము.

రాం: శాంతించు మహాత్మా. ఇంతకంటే కవిచాపల్య శోకం బెట్టి పెట్టు.

కిరణ్: ఆనందించలేనివాడిముందు సౌందర్య ప్రదర్శన శుష్కదండుగ.

రాం: చిత్తం. తమ సూక్తులు వినలేక చస్తున్నాను.

కాంత్: ఓ త్రి పిరికివాడివోయ్. నిన్ను చూస్తే జాలేస్తుంది. నా ధోరణికే తట్టుకోలేనివాడివి—ఆడదాని పైకొంగు తాకిడికి ఏం తట్టుకోగలవు?

రాం: పరవాలేదు బాయ్యా. నా ధోరణిలో నన్ను బతకనీయుండి.

కాంత్: నీ కోరిక ఫలించుగాక. అరే చాలా టైం అయింది. నాకు పనివుంది. అస్తు Cheer you both (కాంత్ నిష్క్రమిస్తాడు)

రాం: అమ్మయ్య! సుడిగాలిలా వస్తాడు; ఏదో దుమారం లేపి పోతాడు.

కిరణ్: కాని లైఫ్‌ని పరిపూర్ణంగా ఎన్‌జాయ్ చేయాలనే తత్వం కాంత్‌ది.

రాం: ఇంతకన్నా చీకూ చింతా లేనివాడు ప్రపంచంలో వుండడేమో కిరణ్. జీవితాన్ని ఒక ఆటవస్తువులా చూస్తాడు. దొరికినంతమట్టుకు అనుభవిస్తాడు.

కిరణ్: అదోరకం పాలసీ.

రాం: సరేగాని కిరణ్. నీవు ఏదో బాధపడుతున్నట్లున్నావ్.

కిరణ్: ఏం లేదే!

రాం: ముఖాన్ని అద్దంలో చూసుకో. నా దగ్గర కూడా దాచగలవా ఏవిటి?

కిరణ్: ఏం లేదు రాం. కాంత్ చెప్పినదానిమీద ఆలోచిస్తున్నాను. నేనూ ప్రేమించాను "ఎవరిని" అని అడక్కు.

రాం: అనవసరంగా భయపడకు. ఇన్నాళ్ల నీ మాటల ధోరణినిబట్టి నేను ముందుగానే వూహించాను. ఆమెను సంపూర్తిగా అనుభవించాలని—ఆమె కోసమే సృష్టింపబడినని—అనుకునే వాకో వచ్చిందా—నీ ప్రేమ కష్టం?

కిరణ్: లేదు. ఇంకా అంత ఆధిపత్యాన్ని పొందగలిగేటంత స్వార్థపరుణ్ణి కాలేదు. కానీ—ఆమె కావ్యమయినపుడు—ఆ అనాఘ్రాత రసభరిత పుష్పసౌరభాన్ని ఆస్వాదించాలని ఉద్రేకంతో ఆశతో విలపిస్తున్నాను. వియోగాన్ని ఎలాగో భరిస్తున్నాను.

రాం: ఏమైనా—నివ్వరన్ని ప్రేమించినా—ఆమె ఎలాంటిదైనా—నా అభిప్రాయం చెప్పమంటే—ఆమెమీద కల్గిన, కల్గుతున్న, నీ తుచ్ఛవాంఛను సాధ్యమయినంత తక్కువ మోతాదులో తగ్గించుకో. ఒకవేళ నీ ప్రేమ ఫలించకపోతున్నా—దిగులు పడకు—అప్పటి పరిణామం నీ వ్యక్తిత్వంమీద ఎక్కువ దెబ్బతీయదు. ఏమీ జరగనివాడిలా మామూలుగా మసలగల్గుతావు. నిజంగా నీయత్నం లాభిస్తుందనుకో ఆ నాడు—ఆ మధుర క్షణంలో—నీవు వూహించే, ఊహిస్తున్న, ఎన్నడు ఊహించలేని సౌఖ్యాన్ని రుచిచూస్తావ్.

కిరణ్: ఏమో! ఏమవుతుందో! నేను అసమర్థుణ్ణి. ఈ విషయంలో మొండివాంఛను. ఫలితమెలా వుంటుందో నిర్ణయించలేని వాంఛను జయించలేక పోతున్నాను. క్షణికమైన యీ భ్రాంతి సుఖం కోసం నా శక్తిని, మేధను నిర్వీర్యంగా, బానిసగా, పతనం చేసుకుంటున్నాను.

రాం: తెలిసి బాధపడతావేం కిరణ్. మనోబలంతో మానవుడు జయించనిదంటూ ప్రపంచంలో లేదు. కాంత్ అన్నాడే "పిరికి" అని ఆ పిరికితనం నీలో చోటునీయకు. ఇన్ని కబుర్లు చెప్పి ఇంతలో డీలాపడతావేం.

కిరణ్: మళ్ళీ కలుస్తా రాం. నీ కాలం చాలా వృథా చేశాను.

రాం: ఫరవాలేదు మళ్ళీ కలుస్తావు కదూ? (కిరణ్ నిష్క్రమిస్తాడు)

రాం: పిచ్చి చూస్తే జాలేస్తుంది. శశి కోసం పిచ్చి బాధపడుతున్నాడు. అదీ నా కోసం బాధపడుతుంది. ఇవ్వాళ శశితో మాట్లాడాలి. అదీ వస్తే బావుణ్ణు. (కాసేపు నిశ్శబ్దం. కళ్లు మూసుకుని పడుకుంటాడు.)

("Mr. రాం" తెరలోంచి పిలుపు వినిపిస్తుంది.)

రాం: (విసుగా లేచి కూర్చుని) ఎవరు?

(తెరలోంచి) నేను శశిని.

రాం: శశివా! చంద్రుడివా?

(తెరలోంచి) కాదు వెన్నెల్ని.

రాం: నా జీవితాన్ని వెలిగించడానికి వచ్చావా?

(తెరలోంచి) అవును. నిన్ను వెన్నెల్లో, తేలిపోయే మబ్బుల్లో, తెల్లని ఇసుకతిన్నెల్లో, నీలిసంద్రతరంగాలమీద ప్రేమ డోలికల్లో ఊగించడానికి వచ్చా.

రాం: అంతే అయివుంటుంది. కాంత్ పంపించివుంటాడు నిన్ను. (తెరలోంచి కలకలనవ్వు వినిపిస్తుంది.) అవును. కాంత్ పంపాడు. నీ కౌగిట్లోకి. నీకు రసమార్గం ఎరిగించాలని— రమ్మంటావా! నీ జీవితనాటకంలోకి—నీ విలాసాల తోటల్లోకి—నీ ఆశల కోటలోకి—నీ భావాల అలల్లోకి—రమ్మంటావా?

రాం : నా సుస్వాగతం. ఇది సాధారణ ఆహ్వానం కాదు, ఒకడి చరిత్ర నిజాయితీ ప్రస్ఫుటమవటం కోసం—రా. నాకళ్ల జలుగుల్లోకి, నా ఆశాజ్యోతి నలంకరించడానికోసం—రా—నా మనోగవ్వారం విశాలం చేసి అలంకరించా—నా హృదయ కవాటాలు పూర్తిగా తెరిచా—రా. ఆహ్వానిస్తున్నా. నీరాజనం పడుతున్నా—నా జీవితకావ్య అధిరోహించడానికి—నాతో జీవితాన్ని పంచుకోడానికి—స్వాగతం. సుస్వాగతం.

(తెరలోంచి) వస్తున్నా. వస్తేగా— నేను శశిని. వస్తున్నా, (శశి ప్రవేశిస్తుంది. నిరాడంబరమైన వేషంలో అందంగా అగుపడుతున్న నాగరకత; ఆమె కళ్లల్లో పల్లెటూరి సహజసిద్ధమైన అమాయకత్వం తొంగిచూస్తుంటుంది.)

శశి : ఏం రాం. కవిత్వం మాట్లాడుతున్నావు?

రాం : నువ్వు మాట్లాడందేమిటి?

శశి : నువ్వు ఏదో భావంలో ప్రశ్నిస్తే—సమాధానం... (ఇద్దరూ గలగలా నవ్వుకుంటారు)

శశి : (కుర్చీ లాక్కొని అతడికి దగ్గరగా కూర్చుంటూ) ఇవ్వాళేదో క్రొత్తగా మాట్లాడుతున్నావు?

రాం : ఏం లేదు. కాంత్ చెపుతూంటాడే అరపాముసితం రుచి చూద్దామని—

శశి : నిజంగానా?

రాం : ఏం. నీదగ్గర కూడా అబద్ధమాడతా ననుకున్నావా?

శశి : (చిలిపిగా నవ్వుతూ) అప్పుడే ప్రేమఘటం ప్రథమసోపానాన్నధిరోహించావు.

రాం : నిజంగానే (శశితో ఆమె చిబుకాన్ని స్పృశిస్తూ) చెప్తున్నానో. ఏంచేస్తున్నానో, ఏంచెప్తానో తెలియనిస్థితిలో వుంది నా అవస్థ.

శశి : (నవ్వుతూ) రెండో మెట్టెక్కావ్.

రాం : ఏమో! నాకేం తెలీటంలేదు—అర్థంకావటం లేదు. ఏదో ఆనందం. ఏదో బలీయమైన వాంఛ నన్ను లొంగదీసుకుంటున్నది. ఇదిగో శశి. ఇలా చూడు. నాకళ్లల్లోకి చూడు. ఏమిటో నా నరాలు పట్టుతప్పుతున్నాయ్. నా చైతన్యం లుప్తమవుతోంది.

శశి : ఎందుకు రాం, అలా ఆవేశపడతావు?

రాం : ఆవేశం! ఆవేశం కాదు. ఏదో మహత్తరశక్తి—నీలో—నీలోంచి వుద్భవిస్తోంది. నన్ను సమ్మోహితుణ్ణి చేస్తోంది. నా హృదయవీణ అనంతానంత మూర్ఛనలు పలుకుతోంది. ఏదో అనివార్యమైన ఆవేశం—నన్నావరిస్తోంది. నీవు—నీవు నా స్వంతం—నాకోసం. నిజం. నువ్వు, నాకోసం సృజింపబడ్డావు. నా దానివి—నా ఆత్మవి—నా ప్రాణానివి. ఏమిటి ఆ పెదాలమీద. ఎందుకోసం—నన్ను వశంచేసుకుందామనా? నీ నేత్రాల్లో ఎందుకంత మాదకత్వం? ఎందుకంత ప్రభావం దాగివుంది? ఆ పెదాల్లో అమృతం—కాస్త నాకు భాగమీయవూ? (శశికేసి మరీదగ్గరగా జరుగుతాడు.)

శశి : (లాలనగా) ఎందుకంత తన్మయతం? ప్రేమలో—ఊబిలో... పంకంలో దిగబడతావెందుకు? పిచ్చేయన్నా నిన్ను వద్దు!—

రాం : అవును. నీవే దరిచేర్చాలి ఈ దీనుణ్ణి.

శశి : నేను నీదాన్ని రాం. ఎన్ని జన్మాలెత్తినా నీదాన్ని. ఎందుకింకా భయం?

రాం : ఇలా నిన్ను చూస్తూ, నీ అందం త్రాగుతూ, నిన్ను స్మరిస్తూ శిలనై పోకూడదూ!

శశి : అబ్బ ఎంత ప్రేమ. ఇంకా పరిపక్వం కావాలి.

రాం : ఇంకానా. అవుతుంది. నీ ప్రేమకోసం నా ప్రాణం బలిచేసే రోజు కూడా వస్తుంది అవసరమైతే.

శశి : తప్పు. ఎందుకంతమాటలు? మన ప్రేమాకాశానికి చంద్రుడువి నువ్వు; చంద్రికను నేను. కిరణ్, కాంత్ తారకలు. ఇంకా ఏంకావాలి చెప్పు? జీవితంలో హాయిగా ఆనందంగా నాలుగుస్తంభాలాట ఆడుకుంటున్నాం మనం. ఏదో తుదకాల ఎవరో ఒకరం "అవుటు" అవుతాం. ఇంకొకరోజు మిగిలిపోతారు. ఇంతకంటె రసవత్తరం, ఆనందదాయకం ఏముంటుంది? ఇంకన్నా అధికం మనం కోరేదేముంది? నీకంటి పాపలో నానీడ చూసుకుని మురిసిపోతుంటాను జీవితమాధుర్యం చవిచూస్తుంటాను.

రాం : నువ్వేమైనా అను శశి. నీపాదాలవెంత ప్రాణమైన విషయాలవి వుంది నాకు. చివరికి నీ పాదాలు కూడా శిల్పశాస్త్రప్రకారం చెక్కినట్లున్నాయి. ఎంత సౌందర్యం నిక్షిప్తమైంది నీలో!

శశి : ఎందుకలా పొగుడుతావు? ప్రేమికులకళ్ళు మసకలు కమ్ముతాయ్. ప్రేమాంధకారంలో దారీ, తెన్నూ గానక నిన్ను మళ్ళీ యథాప్రకారంగా మార్చాలి. ఎంత కష్టమో మరి! నన్ను బాధపెడతావా? నామాట చెల్లించవా? రాం నాకోసం—నీ మహాశక్తి నీ వ్యక్తిత్వశక్తి నాశనం చేసుకుంటావా? ప్రపంచం ఓ గొప్ప శిల్పిని—చిత్రకారుణ్ణి కోల్పోవలసిందేనా? నీ ఆశలు—ఆశయాలు అన్నీ బూజుపట్టి శిథిలమవాల్సిందేనా?

రాం : ఏమో నాకు తెలీదు. నా ఆశలు ఆశయాలు అన్నీ నీవే. నా సర్వస్వం నీవే. ఏ షాహ్ ప్రేయసికోసం దేవులపల్లి నా కేడ్సు మనల్నొడిపించాడో. ఏ ఊహాప్రేయసికోసం శేషుల వేదనాభరితుడై రోదించాడో, ఏ ఊహాప్రేయసి కోసం బాపిరాజు శిల్పం కవిత్వం అంతా అర్పించాడో—అలాంటి భావనారూపం—ప్రత్యక్షంగా నా కళ్ళ ముందు నాట్యమాడుతోంది. ఎన్నాళ్ళనుంచో ఇలాంటి అపురూపమైనరూపంకోసం నా మనస్సు తపిస్తోంది. ఆరూపం నువ్వే నువ్వేశశి—ఆ నీకోసం ఎన్నాళ్ళనుంచి కాచానో తెలుసా? ఎంత బాధపడ్డానో ఆ వియోగాగ్నులకు విషాదాశ్రులకు ఖరీదు కట్టే మగాడెవడైనా వున్నాడా?

శశి : ఎందుకంత బాధ? నీబాధకు నేనిలా ఉపశమనంగా అర్పించుకున్న వస్తే అలాగే ఉపయోగించుకో [illegible] అపుడం. అరచేతిలో స్వర్గం చూసుకొని మురుస్తావేం? ఈ రసానుభూతిలో నీ కానందం లేదా?

రాం : అదృష్టవంతుణ్ణి. ధనికుణ్ణి.

శశి : అదృష్టవంతుడు. కళాప్రియుడు అదృష్టవంతుడు కావటానికి వీల్లేదు. జీవిత సత్యాన్ని పరిపూర్ణంగా వివరించ చేసుకోగలిగేవాడైతేనా. మనిద్దరం ఒకటే. ఒకే రూపం రెండు ప్రతికృతులు.

రాం : నిజం. శశి నిజం. కళాప్రియుడు అదృష్టవంతుడు కావటానికి వీల్లేదు. వీల్లేదు (కొంతసేపు నిశ్శబ్దంగా కళ్ళు మూసుకొని వుంటాడు. శశి ఉత్సుకతతో అతడ్ని పరీక్షిస్తూవుంటుంది) అమాంతంగా రాం లేచి కాన్వాసు దగ్గరకు పోతాడు. కుంచె రంగులు తీసుకొని ఏదో దిద్దుతుంటాడు కొంతసేపు గడుస్తుంది శశి లేచి రాం చేస్తున్నపనిని ఏకాగ్రంగా పరిశీలిస్తూ వుంటుంది. రాం పనిపూర్తిచేసి శశి చేయి గట్టిగా పట్టుకుంటాడు.)

శశి : ఏమిటి రాం?

రాం : Thanks శశి నావని పూర్తయింది. నా కోర్కె ఫలించింది.

శశి : (సంతోషంగా) అయిందా? పూర్తయిందా? ఏది సామ్య వాదం వినిపిస్తున్నావా. ధన్యురాలిని, నీ సాంగత్యంవల్ల. ఎంత గొప్పగావుంది బొమ్మ. అబ్బా నీ మొదటిచిత్రం చూచినవాడు నాగుండెల్లో కల్గినగాయం మళ్ళీ రేగింది. ఏవో అవ్యక్తభావాలు తీగల్లా ఎల్లప్పుడూ ముసురుగొన్నాయ్. ఇహ చూడలేను (చిత్రాన్ని చేతులతో కప్పుతోంది.) ఇలా చూడు రాం. ఇప్పుడు నా అందం నీలో కోర్కెలు రేపడంలేదా. (రాం ముఖానికి ముఖం దగ్గరగా చేర్చి చూస్తుంది.)

రాం : లేదు.

శశి : ఎందుకని?

రాం : ఏమో!

శశి : అంత వికారంగా ఉన్నానా నేను?

రాం : ఛా—

శశి : మరి ఎందుకంత ఆవేశపడ్డావు?

రాం : అది కళాకారుని ఉద్రేకం. చిత్రం పూర్తికాకపోవటంవల్ల వస్తున్న సహజ రాకపూర్వం. ఎంత ప్రయత్నించినా 'మూడ్స్' రావడంలేదు. కాంత్ చెప్పిన మాటలన్నీ, నీ సహాయంతో కృత్రిమ వాతావరణం నిర్మించుకొన్నా. కాని సహజమైన నీమీది ప్రేమ ఉద్ధృతంగా బయటపడ్డం, నువ్వు దోహదం చేయటం—అంతా ఒక విచిత్రఘటన— ఎంతటి చిత్రం గీయించావు నాచేత! ఎందుకైనా సమర్థురాలివి. నీఋణం ఎలా తీర్చుకోగలను?

శశి : ఋణం. పిచ్చి రాం. నీ ప్రేమకంటే నాకేం కావాలి. నీలాంటి అద్భుతవ్యక్తి సాన్నిధ్యాన్ని నాకు ఎప్పుడు ప్రసాదించావో అప్పుడే నీకు ఋణవిముక్తి అయింది. కాని మన అనుబంధం అనంతకాలం ఇలాగే ఉండిపోవాలని దేవుణ్ణి మొక్కుకుంటున్నాను.

రాం : నా కోసం త్యాగపడతా వెందుకు శశి. నీ గొప్పతనంవల్లే నేనూ ఒకమనిషిగా నిలబడగల్గుతోంది.

శశి : నాకేం గొప్పతనం. సాయంగా ఏదో సాహిత్య రహస్యాల్ని చెప్పుకుంటూ, ఒకర్నొకరు పొగుడుకుంటూ, సముద్రపొడ్డున తిరుగుతూ వుంటే—సరదాగా ఉంటుంది.

రాం : నిజమేనురి. సాయంత్రం పోదాం.

శశి : సాయంత్రమేం లాభం? ఇవ్వాళ పూర్ణిమకదూ. రాత్రి పోదాం. కమ్మటి వెన్నెల్ని అనుభవిస్తూ పసిపిల్లలా ఇసకలో ఆడుకుంటుంటే ఎంత బావుంటుంది. చందమామను కాకెట్లో దాచుకోవాలనిపిస్తుంది.

రాం : అమ్మో! అంతపనే. నీ సహవాసంలో ప్రాణాలు కూడ పారేస్తాను.

శశి : (నవ్వి) మనసు నిరాశ పెక్కుడిది. మనిద్దరం ఒకటేగా. నా కా భయాలేం లేవులేవా.

రాం : పాపం! (ఇద్దరూ నవ్వుకుంటారు. హఠాత్తుగా కాంత్ ప్రవేశిస్తాడు.)

కాంత్ : (కోపంగా) శశి! లాభం!

శశి : ఏం. ఎందుకంత కోపంగా అరుస్తావు కాంత్?

కాంత్ : కోపంగా ప్రేమ పుట్టకొస్తుం దనుకున్నావా? (ఎగతాళిగా) నీ మూలంగానే బంగారం లాంటి మిత్రుడు మరణించాడు. అందంలో ఎంత విషంవుంది!

రాం, శశి : (ఆతుర్దాగా) ఏమిటి?

కాంత్ : (విచారంతో కూలబడుతూ) శశి! నిన్నరాత్రి ప్రేమికుడు కిరణ్ విషం పుచ్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

రాం, శశి : ఆ!

కాంత్ : అంతా తెలుసు.

రాం : అబద్ధం. శుద్ధాబద్ధం. కిరణ్‌కి అంత ధైర్యం లేదు. అంతపని చేయలేడు. నేను నమ్మను.

కాంత్ : నువ్వు నమ్మినా నమ్మకపోయినా జరగవలసింది జరిగిపోయింది.

శశి : (నిర్లిప్తంగా) ఇది నిజమే అయితే—ఒక మిత్రుడు రాలిపోయాడు. ఒక కాముకుడు నశించాడు. ఈ విశాలవిశ్వంలో ప్రేమకోసం చచ్చేవాళ్ళు లేరు. కామం కళ్ళుకప్పట్టి—ఒక అపస్వరం—ప్రేమంటే ఏమిటో అర్థం తెలుసుకోలేని— అల్పులు వాడు Poor Fellow!

రాం : అనవసరం. వ్యాఖ్య చెయ్యకు శశి—

శశి : వ్యాఖ్య కాదు. ఈ అపస్వరాల సంపుటం చూస్తే— వ్యావహారికంగా సాధారణ కప్పలేక—విలపించే గుణపాఠమవని వేదనా ప్రకటన—ఇది. అంతకంటే ఏమీ లేదు.

రాం : అబ్బ. కాంత్—అసలీ ఎందుకు జరిగింది?

కాంత్ : ఎందుకా—మొదట్లోనే చెప్పానే యీమెగారి 'దయ' అని.

శశి : అనవసరంగా నన్నంటావేం కాంత్. నీ కెప్పుడూ విను రాం. అతను నన్ను ప్రేమించానన్నాడు. సరేంది— అన్నాను. వివాహం చేసుకోమన్నాడు. కాలితో బంధిస్తే కట్టుబడివుంటే సౌఖ్యం నాకు లేదన్నాను. నన్ను కాదని నా స్వేచ్ఛ నాదిమీద వుందన్నాను. అంతే ఇంకేమీ జరగలేదు. (ఏడుస్తుంటుంది.)

రాం : ప్రస్తుతం నాతో మాట్లాడి వెళ్ళాడే. అప్పుడైనా ఏగా అని లేదు, అతన్ని గురించి శశితో మాట్లాడుదాం అనుకుంటున్నాను. ఇంతలో ఇలా జరిగిందేమిటి?

కాంత్ : కిరణ్ అంతిమ సందేశం వినే ధైర్యం వుందా మీకు వినగలరా?

రాం : తొందరగా చెప్పు. నా మనస్సు బాగాలేదు.

కాంత్ : నీ కోసం, నీ క్షేమం కోసం, నీ భవిష్యత్తు కోసం కిరణ్ మరణించాడు రాం. నువ్వు లేంది శశికి లేదు. శశిని లేనిది నీ భవిష్యత్తు శూన్యం. నీ కళాహృదయం మోడువారుతుంది. నీ సృజనాత్మకశక్తి నశిస్తుంది. నీ జీవితం, నీ గొప్పదనం వృథా అవుతుంది. తాను బ్రతికివుంటే ఏ క్షణానైనా శశి తన అనురాగానికి లొంగక తప్పదనే సత్యం గ్రహించాడు కిరణ్ నీ కోసం—నీ కోసం ప్రాణాలు వదిలాడు.

రాం : ఆఖరికి నా శశి ఒకరి ప్రాణాలు కూడా—ఒకరి ప్రాణాల్ని బలి తీసుకుందా! ఇంత స్వార్థపరుడ్నా నేను. కాంత్— విధి కసి, వినని గొప్ప. కిరణ్ లేనివాడు ఎందుకీ వింతా— (కాన్వాస్ చిత్రం చించబోతాడు)

శశి : కాంత్ : ఆ! ఆ! (దడాలున చిత్రం లాక్కుంటారు. శశి బొమ్మను తన వొళ్లో పెట్టుకుంటుంది.)

కాంత్ : ఏం పిచ్చెక్కిందా రాం? ఎంతో తపఃఫలితాన్ని నమ్ము చేస్తావా?

రాం : (గద్గదంగా) తపఃఫలితం. ఏ మిత్రుని ఆనందం కోసం ఇంత తపస్సు చేశానో—ఆ మిత్రుడే లేనప్పుడు—ఏం లాభం. ఎందుకీ తపస్సు? ఒట్టి స్వార్థపరుడిగా మిగిలి పోయాను

శశి : క్షమించు రాం. కిరణ్ ఇలా చేస్తాడని తెలీదు. నా ఆశల్ని విశదీకరించి చెప్పానతడికి. నిజానికి నా తప్పేమీ లేదు. ఇలా చేస్తాడనుకోలేదు.

కాంత్ : పోనీ రాం. కిరణ్ ఆత్మశాంతికి ప్రతిమార్గం కల్పిద్దాం. నీ బొమ్మ పోటీకి పంపించు. ప్రైజ్ రాగానే కిరణ్ స్మారక చిహ్నం ఏర్పరుద్దాం.

రాం : స్మారక చిహ్నం — స్మారక చిహ్నం — (అంటూ రాం నిష్క్రమిస్తాడు.)

శశి : కాంత్! ఏమిటి అసలు గొడవ?

కాంత్ : (పెద్దగా నవ్వుతాడు.)

శశి : (కంగారుగా) పిచ్చి పట్టిందా ఏం?

కాంత్ : నీకు తెలీదు శశి. రాం తత్వం నాకు బాగా తెలుసు. అతడి చేత పోటీకి బొమ్మ గీయించాలి. కిరణ్, నేను ప్లాన్ వేశాం. ఏదో ఒక షాక్ తగిలించాలి. లేకపోతే అతడు మనలాంటి మనిషే. షాక్ తిన్నాడా అద్భుతమైన వ్యక్తి. అద్భుతాలు సాధిస్తాడు.

శశి : అమ్మయ్య. బ్రతికించావు. హడలిపోయాను, రాం బాధ చూచి.

కాంత్ : నిన్నెందుకు ఇక్కడికి పంపించాననుకున్నావ్. ఆ కాన్వాస్ చిత్రం సగం గీసి వదిలేశాడు. ఆ పని పూర్తి చేయించాలి. అందుకోసం. అప్పటిదాకా అతడ్ని ప్రేమలోకంలో ముంచి ఎత్తేను. కిరణ్ కూడా సమయానికి తిండానన్నాడు. నీ సహాయం కావలసివచ్చింది. నిన్న ఉపయోగించుకున్నాం.

శశి : అందుకేనా రాం అంత తీవ్రంగా, ప్రేమకై ప్రకూతలు కూశాడు. ఎప్పుడూ లేనిది నా పిచ్చి రాం, ఇలా అయిపోయాడే అని భయపడ్డాను. నేను దగ్గరికి పోయేకొద్దీ— ఆత్మార్పణ చేసేకొద్దీ—మనిషి మారిపోయాడు. ఎంత కోరించినా, ఎంత ఒరుసుకున్నా ఎంత నిగ్రహం ప్రకటించాడు! నేను దూరంగావుంటే దగ్గరకు వస్తాడు. దగ్గరకుపోతే దూరంగా పోతాడు. వింత ప్రకృతి.

కిరణ్ —ఔను విచిత్రం (అంటూ ప్రవేశిస్తాడు)

కాంత్ :—రాంని అర్థంచేసుకోవడం చాలా కష్టం కిరణ్.

శశి:—కిరణ్. ఎంత గారడీ చేసేవు, పాపీ. రాం మంచిబొమ్మ గీసాడు. గొప్ప పేరు వస్తుంది.

కిరణ్ :—అంతేనా. పోటీలో ఫస్ట్ ప్రైజ్ రావాలి.

శశి:—అంతా కోరిక అలాగే.

కాంత్ —అమాయకపిల్లా! నీ కోసం ఏం బాధపడ్డావో...

శశి:...నిజం తెలీదు కాంత్. ఇలాంటి విచిత్ర ప్రకృతి అంటే నాకు ఇన్నాళ్ళప్పట్నించి చాలా ఇష్టం. మొదట్నుంచి నేను పిచ్చిమాని బాగుచేదాన్ని. ఇప్పుడు గర్వపడుతున్నా, నావల్లేగా ఇంత చిత్రకారుడు అయింది.

కిరణ్, కాంత్ :—అహా!

కిరణ్ :—మా ప్లాను అంతా వ్యర్థం అంటావు.

కాంత్ :—వేగు నీ పీకేస్తున్నావే.

శశి:—ఏం లేమైనా అనండి. రాం నావాడు. నావాడు.

కాంత్ :—వివాదం చేయటంలేదు. మేమిక్కడికి ఎత్తుకెళ్ళం.

కిరణ్ :—Innocent girl (ఇంతలో రాం తూలుతూ ప్రవేశిస్తాడు)

రాం:—(కిరణ్ని చూసి) కిరణ్ (బిగ్గరగా అరుస్తూ కౌగిలించుకుంటాడు. అతడి చేతి బొమ్మవేసిన డ్రాయింగ్ పేపరు క్రిందపడుతుంది)

కాంత్ :—(గాల్లో కాగితం తీసుకుని) Wonderfull! ఎంత బావుంది. రాం. శశీ. ఇలా చూడు. Beautifull Art! (శశికిస్తాడు.)

శశి:—అబ్బ! ఎంత బావుంది. రాం. నా పిచ్చిరాం. (రాం జుట్టు నిమురుతుంది.)

రాం : ఏమిటిదంతా. కిరణ్. నా కిరణ్ బ్రతికేవున్నాడా?

కాంత్ : అదంతా తరవాత చెప్తాం. ముందు చిత్రానికి పేరు సూచించు.

రాం : ఏం చెప్పను. నాకంతా అయోమయంగా వుంది. కిరణ్ నా ప్రక్కనే వున్నాడు. శశి నీవు అంతా వున్నాం. పోనీ. నాన బొమ్మ, పోనీ. ఏమైతేనేం?

కిరణ్ : నాకోసం వేసినబొమ్మకు నేనే నామకరణం చేస్తా. "మిత్ర వియోగం" ఏమంటావు శశీ?

శశి : నా ప్రాముఖ్యం పోయింది. ఇంక నే నేమంటాను.

కాంత్ : ఎక్కడికీ పోలేదు. రాం నీవాడు.

రాం : Much audo about Nothing.

కిరణ్ : All is well that ends well.

శశి : పాలుకు సంబోలాట.

కాంత్ : ట్రాజి కామెడీ.

రాం : ఏదన్నా కాని — అంతా సంతోషంగా జరిగిపోయింది. మీ తోటి శశి అన్నట్టు—సరదా "పాలుకు సంబోలాలాట". ఆట అయిపోయింది. అంతా సుఖంగా వున్నాం.

(తెర వాలుతుంది.)

కేరళమునకు వికారిచేసిన మేలు

శ్రీ రాళ్ళపల్లి గోపాలకృష్ణమాచార్యులు

గత వికారి సంవత్సరము కేరళదేశపు చరిత్రలో మరువరానిది. రాజకీయ రంగమునందేమి, ప్రజాపాలన తంత్రమునందేమి, జన సామాన్యశాంతి భద్రతా వ్యవస్థయందేమి, నానా వికారములు పుట్టించి వికటతాండవమాడినా ఆడినదికాని, వికారి సంవత్సరము కడకు కేరళభూమికి మేలే చేసిపోయినది. రెండు సంవత్సరములకు పైగా, భారత కేంద్రప్రభుత్వనిర్ణయములకు భిన్నమయిన పద్ధతిలో దేశపరిపాలనమును సాగించుచుండిన కమ్యూనిస్టు మంత్రివర్గపు రాజనీతి క్రమక్రమముగా విజృంభించి అప్రతిహతితో ఆనందభైరవిని ఆలాపించుచుండగా. పడుపాటుకు లోనై ప్రజాసముదాయము శోకతరాతితో విలపింపసాగినది. పరిస్థితులు సహింపుటకు అసాధ్యము కాగా. భిన్నభిన్నములగు ఆదర్శములు కలవారైనా, దేశమందలి రాజకీయపక్షములన్నియు అవసరమునుబట్టి కలిసికూడి, చేతులు కలుపుకొని, ఆ కమ్యూనిస్టు మంత్రివర్గమును స్థానభ్రష్టముచేయు దీక్షతో ప్రతినపట్టి నానా విధములుగా ప్రతిఘటనము చేయుచుండగా. కేరళదేశములో అశాంతిపుట్టి చెలరేగినమాట సుప్రసిద్ధ విషయము. శాసనసభలో సంఖ్యాబలమును, పలుకుబడిని, సంపాదించుకొని, గట్టిపునాదితో పాదుకొనియున్న పాలకవర్గమును కూలద్రోయుటకు సామాన్యమగు సక్రమ పద్ధతులు చాలమిచేత, విప్లవరూపమయిన విమోచనసమితిని ప్రతికూలపక్షములవారాశ్రయించగా, దేశము నానా మూలలా, అణపరాని అంతర్యుద్ధ రూపమయిన అరాజకస్థితి ఆరంభమయ్యెను. తత్ఫలముగా, సభలు, సమావేశములు, సమ్మెలు, క్రాంతి ఘోషణములు, విపరీత వాదములు, గృహదహనములు. తుపాకికాల్పులు, కారాగార శిక్షలు, రక్తపాతములు. అపమృత్యువులు—మితిమీరుటచేత కొన్ని నెలలపట్టు దేశము క్షోభించినది. సాధ్యమయినంత చెప్పి, చూచి, ఓర్చి, చాలించుకొని, ప్రజాసముదాయపు శాంతి భద్రతలను రక్షించు శక్తిలేని నంబూద్రిపాదు మంత్రివర్గమునకు. విధిలేక కేంద్రప్రభుత్వము స్వస్తి చెప్పవలసి వచ్చెను. 31-7-1959 వ తేదీన సాయం సంధ్యాకాలమున (6-0 p. m. I S. T.) రాష్ట్రపతి శాసనముతో కేరళదేశమందు కమ్యూనిస్టు పరిపాలనము అంతరించినది. మంత్రులు లేక, శాసనసభలేక. రాష్ట్రపతి తన ప్రతినిధిద్వారా పరిపాలనమును సాగించుచు వచ్చినాడు.

ఆరునెలల కడచులోగా, ఎన్నికల సంకులసమర మారంభమైనది. ఏమైనాసరే, కమ్యూనిష్టులకు శాసనసభలో స్థానబలము నియ్యరాదని కాంగ్రెసు పక్షము దీక్షపట్టినది. అగ్రనాయకులు నలుదిక్కులనుండి కేరళమునకు వచ్చి, మూలమూలలు తిరిగి, ఉపన్యాసములిచ్చి, ప్రజలలో ఉద్బోధము కలిగించినారు. కమ్యూనిస్టులతో పోటీచేయుటకై ఇతర రాజకీయ పక్షములవారు సహా వహములు బిగించి కత్తులు నూరుచుండిరి. కాని, అప్పటి పరిస్థితులలో, కమ్యూనిస్టు వ్యతిరేకులు వేరువేరుగా పోరాడుటకంటె అందరూచేరి ఐకమత్యముతో శత్రుజయమునకై ప్రయత్నించుట హెచ్చుగా ఉపయోగకరమని యుద్ధనీతి విశారదులగు నాయకులకు తోచినది. కాంగ్రెస్సు, ప్రజాసోషలిస్టు, ముస్లిములీగు పక్షముల నాయకులు మంతనములాడి అన్యోన్య సహాయసంపాదకమగు తాత్కాలిక సంధిని కుదుర్చుకొని రణభేరి వాయించినారు. కేరళదేశమునకు అంటియున్న కమ్యూనిస్టు పరిపాలన పంకమును కడిగివేయుటకు ఈ 'త్రివేణీ' సంగమము వారికి ఎంతో పనికి వచ్చినది. నానావిధోపకరణములతో, ఎన్నికలలో యుద్ధము చేసి, ఈ మిత్రమండలి 1-2-1960 వ తేదీనాడు కమ్యూనిస్టుల బలము నణచి శాసనసభలో సంఖ్యాబలమును సంపాదించుకొనగలిగెను. చేతనైనంత పోరాడిచూచి, పరాజయము నంగీకరించి, "మీరే ఏలుకొండి" అని చెప్పి, కమ్యూనిస్టులు ప్రక్కకు నిలిచారు.

కాని, ఇంతటితో కథముగియలేదు. క్రొత్తగా మంత్రివర్గము నేర్పరచు సందర్భమున మిత్రమండలిలో అభిప్రాయ భేదములు వచ్చుట తప్పలేదు. అధికార వ్యామోహము చెడ్డది కదా! ఆసనములనుగురించి, సంధి షరతులనుగురించి. వాదోపవాదములు, సంప్రతింపులు. చర్చలు, మంతనములు యథేచ్ఛగా జరిగినవి. ఢిల్లీ నగరమునకు వాయువిమాన ప్రయాణములతో రాకపోకలకు విరామములేదు. మిత్రమండలిలో వ్యత్యాసకలహములు బయలుదేరు సూచనలు పుట్టినవి. ఇన్ని దినములు, ఇన్ని విధములుగా, ఇందరు పడిన కష్టమునకు రావలసిన ఫలము రాక "ములుతీసి, కొరడా కొన్నట్లు" అగునేమో, అని దేశము మరల ఆందోళనము పాలయినది. నాయకులు తల్లడిల్లిరి.

కాని, అఖిలభారత జాతీయ సంస్థానాయకుల నిపుణతాక రాజనీతిజ్ఞతకు ఫలముగా, ఏదో ఒక విధముగా మిత్రమండలివారికి ఐకమత్యము కుదిరి, శాంతియుత వాతావరణ మేర్పడినది. కాంగ్రెస్సు పక్షమునుండి ఎనమండ్రు, ప్రజాసోషలిస్టు పక్షమునుండి ముగ్గురు మొత్తము పదకొండుగురు మంత్రులతో పాలకవర్గము ఏర్పరచబడెను. 22-2-1960వ తేదీనాడు పగలు 11-0 A. M. (I. S. T.) గంటల సమయములో స్థానిక రాజప్రతినిధి శ్రీ బూర్గుల రామకృష్ణరావు మంత్రులతో ప్రమాణములు చేయించినాడు. వయోవృద్ధుడు, అనుభవశాలియునగు ప్రజాసోషలిస్టుపక్ష 'భీష్మాచార్యుడు' శ్రీయుత పట్టం థాను పిళ్ళై ముఖ్యమంత్రి పదము నలంకరించి సేనాపతి అయినాడు. కేరళములో శాంతి ఏర్పడి ప్రజలు ఆనందించినారు. దేశపరిపాలనమును మరల కమ్యూనిస్టులపాలు చేయకుండ, వికారి సంవత్సరము కడకు కేరళదేశమునకు మేలే చేసిపోయినది.

వికారి సంవత్సర మాఘ బహుళ దశమీ సోమవారమున, మూలానక్షత్రపు మూడవపాదములో చంద్రుడుండగా, (22-2-60వ తేదీ) 11-0 A. M. (I. S. T.) వేళలో, ఈ నూతనమంత్రివర్గ పరిపాలన ప్రారంభమగుట!

అప్పటి గ్రహస్థితిని ఈ క్రింది కుండలి చూపగలదు.

శ 26-51 బు 20-30 పుష్య 15-28 ర 2-37		L 15.47 గురు 19.53	రాహు 8-44
X 8-8 కు 1-54	[సాయనము] శ్రీ తాను పిళ్లై మంత్రివర్గ జాతకము		[illegible] 2-10
చ 29-17 శ 15-11 ర 2-18			[illegible] 12-28 (వ)
గు 28.48	ఇంద్ర 9-6 (వ)		యమ 5-0 (వ) రా 25 51

ఏమి దైవానుగ్రహమో కాని. సాధారణముగా, ప్రతి శ్యాధి కొరకు స్వీకారము జరుగుచున్న గాజుల్యంకములను విస్మయించి ఇచ్చు ముహూర్తముతో పోల్చిచూచినచో, ఈ ముహూర్తము ఎంతో మేలనిపించుచున్నది. కేవలభూమి అదృష్టబలము కాబోలు!

లగ్నము స్థిరరాశి యగు వృషభము. అంశలో, వృషభ నవాంశ (వర్గోత్తమాంశ). అధికార స్వీకారమునకు ఎంతో యోగ్యమయిన లగ్నమిది. స్థైర్యము దీనిఫలము. చరరాశిలో, ద్విస్వభావ నవాంశలో, ఆరంభమయిన కాంగ్రెసు మంత్రివర్గపు లగ్నమునకంటె ఇది ఎన్నియోరెట్లు విలువ కలది.

లగ్నాధిపతి శుక్రుడు స్వనవాంశలో దశమ కేంద్రమందు ఉచ్చస్థితిని ప్రకాశించుచుండుట గొప్ప సుగుణము. సప్తమ వ్యయాధిపతి అగు కుజుని సంయోగమునుండి తప్పించుకొని తిరిగి తన రాజ్యస్థానము చేరుకొన్నాడీ శుక్రుడు. ప్రబల ప్రతిపక్షముతో యుద్ధములో గెలుపొందిన, ఈ లగ్నాధిపతి ఆవశ్య స్థానమును సాధించినాడని ఈ గ్రహస్థితి ఎంత స్పష్టసంకముగా చాటుచున్నదో గదా! మరి, ఆ కుజుడేమి, సామాన్యుడా? కాడు. స్వనవాంశభాగమందున్న ప్రబల ప్రచండమూర్తి! ఎంత స్వయం పోషక పాత్రధారి! ఎంతటి పోరాటము సల్పినవాడు (సప్తమాధిపతి), చివరకు ఓడిపోయిన కుజుడు! అతనితో పోరాడి గెలుపందుకొనుట కై, సాధారణముగా, కృపాశీలురు, శాంతిప్రియులు నగు శుక్రునికి చాలదని దౌష్టికులు మూలముగా తోచవచ్చును. రాయబారములలో, సంధి సంధానములలో, నీతియుక్తులకు శుక్రుని సామ్యము. అహింసావాది అతడు; శాంతిప్రియుడు.

“పగ యడగించు టెంతయు శుభంబది లెస్స; యడంగునే పగన్,
పగ; యడగొన్న మూర్ఖుల వలన్ ప్రబలుండయుండగ నమ్మి పెరికి కనుక్,
దగ నెమ్మది తెత్తిపోవ పగ దీర్పగవచ్చిన కార్యమెంతయున్; అ
మిగతి దలంచిన పగకు మేలిమి లేదు; ప్రభుందు. కేశవా.”

[భారతము, ఉద్యోగపర్వము]

అతడు సర్వవ్యాపకుడితి ఈ శుక్రునిది. అయినా, యుద్ధము తప్పని కారణమున సాహాయ్యమును సంపాదించుకోవలసి వచ్చినది. భాగ్యభావమునందలి చంద్రుడు, లాభభావమందలి సూర్యుడు. ఈ ఇరువురు పరస్పరము అర్ధకోణ మిత్రదృష్టితో నుండగా, వారి యొక్క బింబముల అర్పించి పునర్గమనము చేయుచు శుక్రుడు మంచిమాటలతో, నీతులతో, తన కార్యమును సాధించినాడు. స్వక్షేత్రమున లోనుండి నరుణుని సాహసోపేత కేంద్రవర్తి ఉచ్చక్షేత్ర స్వభావముల చంద్రుడు మహాదేవ 'మనోస్థానా'లకు మద్దతిచ్చు సాయములను (చంద్రబింబాలను) తెలుపగలడు. అదే ధర్మస్థానములో, వర్గోత్తమాంశలో నున్న గురువునుండి అర్ధకోణ మిత్రదృష్టి సాహాయ్యమును సంపాదించుచున్న చతుర్థాధిపతి యగు మీన రవి నాన బలమును, మహాభాగ్యాల సానుభూతిని సాధించిన ప్రజా సోషలిస్టు పక్షమును సూచించును. ఈ మిత్రుల సాహాయ్యమును శుక్రుడు విగ్రహములను హయించి అధికార నిర్వహణము చేయబూనుట. సమాజవాదికాంగ్రెస్సు పక్షమును ఈ శుక్రుడు రహస్యముగా తెలుపుచున్నాడు. శాసనసభలో చాలినంత సంఖ్యాబలము సంపాదించియుండినా. స్వతంత్రముగా రాజ్యమును పరిపాలించు శక్తి సామర్థ్యములు కలిగియుండినా, 'కొంచెమైనను, నీకు పంచి కుడువ మేలు' అను నీతిని పురస్కరించుకొని, ముఖ్య మంత్రిత్వమును ప్రజాసోషలిస్టు పక్షమునకు ఒప్పగించి, తాను కొన్ని పాటలకు తాళము వేయుటకు పూనుకొను నీతిచాతుర్యము ఈ శుక్రునికి తగినది.

ఈ ముహూర్తచక్రములో సంపత్ స్థానమును దానివర్గములు చిత్రింపగా. ఈ సహాయము లాభభావమందలి రవితో ఇద్దరిల యోగము చేయుచు, ముఖ్యమంత్రిపదము ప్రజాసోషలిస్టు పక్షమునకు పోయినదని చూపుచున్నది కదా! అదే సహాయమునకు సముచిత వేతనస్థానమున చంద్రుడు నిలుచుట కారణముగా, మంత్రివర్గములో ముస్లింలీగు పక్షమునకు, ఎంత ప్రయత్నించినా, స్థానము లభించదు కొని సందర్భమును ఈ ముహూర్త లగ్నము సూచించుచున్నదో, సాతుమహాశయులు సహృదయత్వముతో మన్నించ గల్గుదురు.

ధర్మ కర్మాధిపతి యగుటచే ప్రబల రాజయోగ కారకుడై, భాగ్యభావమందు లగ్ననవాంశ నాశ్రయించియున్న బలవంతుడగు శని కేంద్రమందలి ఈ లగ్నమునకు సమృద్ధిగా శుభదృష్టి సాంగత్యమున్నది. మంత్రివర్గమునకు దక్కిన స్థైర్యమును, రాష్ట్రమునకు అభ్యుదయమును నదస, తెలుపు యోగ మిది యనుటకు సందేహము లేదు

నవమ పంచమాధిపతియై లాభభావములోనున్న బుధుని మిత్ర దృష్టి ఈ లగ్నమునకు కలదు. దేశములోని జనతంత్రము యొక్క సామాన్యము, విద్యాసంస్థల యొక్క ఆక్రమణము. విద్యార్థుల సానుభూతి సహా, ఈ మంత్రివర్గమునకు అండగా నుండగలదని సూచన.

చతుర్థభావపు అధిపతియైన చంద్రునితో సార్ధకేంద్ర విషమ దృష్టిగల గురుడు భూసంస్కరణముల విషయము మునుపటి మంత్రివర్గపు కార్యములను త్రోసి రాజని, నూతనాశయములతో ఈ మంత్రివర్గము పరిపాలనము సాగించునని తెలుపుచున్నాడు. తృతీయ, చతుర్థాధిపతులగు చంద్ర శుక్రులవలన లగ్నాధిపతియగు శుక్రునికి లభించియుండుటచే, వార్తాపత్రికల యొక్క, భూస్వాముల యొక్క సహాయసంపత్తి ఈ మంత్రివర్గమునకు సమృద్ధిగా నుండగలదు. దశమ కేంద్రమందలి షష్ఠాధిపతి శుక్రుడు సామాజిక జీవితోద్ధృతికి, సహకారోద్యమమునకు, దోహదము నిచ్చుటే కాక స్త్రీలకు ప్రాముఖ్యము హెచ్చునటులను, సాంఘిక జనుల శ్రేయస్సును గూర్చియు సూచించగలదు.

పుణ్యస్థానము లాభభావములోనికి వచ్చుట మంత్రివర్గపు పుణ్యపరిపాకము. "లాభే పుణ్యస్థానే, లాభేశే త్రికోణగతే" (జాతక సుధానిధి) కేంద్రము లాభస్థానముగా కేంద్రముగా పరిపాలనము కొనసాగగలదు. ఈ పదవిని పాలకవర్గమునకు చేయూతగా నుండును.

ఈ యోగములన్నియు చాలా రమ్యముగా నున్నవి. కాని, వేరొక కొన్ని లోపములు లేకపోలేదు. సప్తమాధిపతి (ప్రబల ప్రతిపక్షము) కుజుడు అనుకోని మెప్పును లభించునని కాముకోని లగ్నాధిపతి శుక్రుని వీపుమీద నున్నాడుకదా! శత్రుస్థానములో ఆ కుజునికి నిండుగా త్రికోణ మిత్రదృష్టి! మంత్రివర్గముపై అసూయాకులవాదంగా ఆ కుజునికి సాయపడుగు. అష్టమ భావమందే కోతిదూరముగా నిలిచియున్నవాడు. వహో యూరాని, ఇంద్రుడు! ఇతడు వక్రుడై. రాజ్యస్థానము పై పూర్ణముగా కేంద్రదృష్టిని బాపును జరుపుచున్నాడు. సమయమునకై కాచియుండి, అవకాశము దొరికినపుడు ఏదో మాయ వేషములు వేసి, మంత్రులను పరిచి, కుట్రలు పన్ని, కుతంత్రములతో మిత్రభేదము చేయుటకు సిద్ధముగ వారు శత్రువులలో నున్నారని యీ యోగము హెచ్చరించుచున్నది. చతుర్థభావమందు త్రుర్యగ్రహము ఉండె వేని, కుప్రభంశము చేయుశక్తి దానికి కలదంగురు "సం చ్యుతిః, వప్రజయుగ్మైః" అని శాస్త్రవాక్యము. ఇట్టి చతుర్థ భావమందున్న వ్యధికరణగాలి వరుణుడు మంత్రివర్గమునకు చిక్కులు తెచ్చి పెట్టవచ్చును.

దేవయానవేళలో దశమకేంద్రము చలించి, 1961 వ సంవత్సరపు ఆరంభములో శని గురునితో కేంద్రవేధకు రాకతప్పదుకదా! అప్పుడేదైనా కొంత కుట్రలు జరుగవచ్చు. కాని, అది అంత ప్రమాదకారి కాదు. 1958 వ సంవత్సరములో చలిత కుజుడు శుక్రుని నాక్రమించుట. చలిత రవికి మృగముని సమసప్తక వేధ దాపరించుట, చలిత చంద్రుడు వరుణుని ప్రత్యక్షదృష్టికివచ్చుట, అను విషమవేళా యోగములు స్వల్పము కాగలవు. ఆ కాలమందే, చలితలగ్నము చతుర్థ వరుణుని కేంద్రవేధ సంభవించుటచే విమోచనము భూస్వాముల అతృప్తి మంత్రివర్గపాలనమునకు బెంగకలిగించవచ్చును. ముస్లింలీగువారు కలిసివున్న, మొరకుపట్టు పట్టవచ్చును; అధికార వ్యామోహముతో స్వయంపోషకవాదులు పుట్ట అంటకలిగించవచ్చును. ఏ కారణమైననేమి అది కొంత కష్టకాలము కాగలదు. అయినా, తిరిగి జాగరూకతతో, గొప్పగా ప్రమాదపరిస్థితులు రాకుండు నట్టుగా నిర్వహించుట మంత్రివర్గమునకు అసాధ్యము కాదు.

ఈ దేశమునకు సౌందర్యము మాత్రమే కాక, ప్రబలమయిన మహాదార్శియ సంపత్తి సమయము కలదు. స్థానిక గవర్నరు శ్రీయుత బూర్గుల రామకృష్ణారావుగారి జాతకమున చతుర్థ లగ్నాధిపతి గురుడుచే రాజయోగప్రదుడై. లగ్న భాగమందే యున్న శుభగ్రహము శుక్రుడు! కాపునే. ఆ మహనీయుని ప్రశాంత మనస్తత్వము, సహనశీలత, మత్రశక్తి, విశాలదృష్టి, ఔదార్యము, సామంజస్య సంపాదన ప్రవృత్తి, మున్నగు గుణములు సుప్రసిద్ధములు. అట్టి శుక్రుని స్థానమందే నికరముగా, ఈ మంత్రివర్గపు రాజ్య (దశమ) స్థానముండుటయని కనుగొనిరి. ఈ మంత్రివర్గమునకు అతని సజీవ స్ఫురణము ఎంత చేయూతగ నున్నదో, సామాన్య మహాశయులు గుర్తింపగలరు. ఇంతేకాదు, ఆ మహనీయుని చలిత రాజ్యస్థానమందే, స్పష్టముగా, ఈ మంత్రివర్గ జాతకము దశమ భాగ్య రాజ్యాధిపతి కని నిలయియుండుట! ఈ సంస్థ యొక్క భాగ్యము అతి పురాతనకాలపు ఫలమని ఈ యోగము చాటుచున్నది. అతని సహకారము మంత్రివర్గమునకు అనుకూల్యము. క్లిష్టపరిస్థితులు ఎప్పుడైనా వచ్చినచో, దాని ఆసరాపున సులభముగా వాని నెదుర్కొని ఈ మంత్రివర్గము తమకు అభ్యుదయము చేకూర్చి ప్రజాభిమానము పడయగల దనుటకు సందేహము లేదు.

మరియొక్క అంశమును మనము ఎమరరాదు. ఏమందురా? ఇప్పటి రాజ్యాంగ పరిస్థితులలో మన దేశములోని ఏ రాష్ట్రమందలి పాలకవర్గమైనా భారత కేంద్ర ప్రభుత్వపు దయ, ఆశ్రయము, లేక రాజ్యభారమును నిర్వహించుట కష్టము. కడచిన నంబూద్రిపాదు మంత్రివర్గమే దీనికి ప్రబల నిదర్శనము. ఆ మంత్రివర్గ జాతకమందలి 1 లగ్నమునకు (కర్కాటకము 18°) నికరముగా కేంద్ర వేధాస్థానములో—(తుల 18°) ఇంద్రుడు, సమసప్తక వేధతో (మకరము 18°) బుధుడును, కేంద్ర భారత కేంద్ర ప్రభుత్వ 2 జాతకమని జ్ఞప్తియుంచుకొంటమేని, చిట్లిపోకల మేనవలె, ఆ మంత్రివర్గము ఉప్పున కూలిపోవుటకు మూలకారణము ఎందున్నదో,

(1) హేమలంబ సంవత్సరమున చైత్ర శుక్ల పాడ్యమీ శుక్రవారమునాడు (5–4–1957) పగలు 12–32 గంటలలో పుట్టినది నంబూద్రిపాదు మంత్రి వర్గము.

(2) గత విరోధి సంవత్సర మాఘశుక్లాష్టమీ గురువారము నాడు, అనగా, 28–1 1960 నాడు. 10–30 A M (I S T) కాలములో ఏర్పడినది భారత కేంద్ర ప్రభుత్వము.

స్పష్టము కాగలదు. ఆమంత్రివర్గమునకు స్వస్తి చెప్పబడి 31-7-1959 న లేకున్న, రాష్ట్రపతి ఆజ్ఞాపత్రముపై సంతకాలు చేసిన క్షణమందు (సాయంకాలము 6-0 గంటలు P. M. I S T.) భారతకేంద్ర ప్రభుత్వ జాతకపు వ్యయస్థానమే - (మకరము 18°) లగ్నముగా నుండినదన్నచో, ఇది కాకతాళీయ మనజాలముకదా ?

ప్రకృతాంశమునకు వత్తము. ప్రశంసలోనున్న మంత్రివర్గ జాతకమందలి రాజ్యభావము సాక్షాత్తుగా రాష్ట్రపతి శ్రీయుత రాజేంద్రప్రసాద్ బాబుగారి జాతకములో రాజయోగకారకుడగు శుక్రుని దశమ స్థానమందే (కుంభములో 8°) నిలుచుట కేరళదేశపు భాగ్యము. అటే, భారత కేంద్రప్రభుత్వ జాతకమందలి లగ్నాధిపతి కుజుడు (తుల 9°) ఈ మంత్రివర్గ జాతకపు రాజ్య (దశమ) స్థానమునకు త్రికోణ (ప్రత్యక్ష మిత్ర) దృష్టితో నుండుట సయితము అమూల్యమగు సాక్ష్యము. కేంద్రప్రభుత్వ జాతకపు వరుణ మహాశయుడు (కర్కాటకము 2°) ఈ మంత్రివర్గ జాతకపు రవితో కోణదృష్టిలో, చంద్రునికి సమసప్తక కేంద్రస్థానములో, మండలేశ్వర సమూహముపై నుండుట! శాసనసభలో సంఖ్యాబలము అల్పమయినా, ప్రజా సోషలిస్టు పక్షనాయకుడు శ్రీపట్టం తాణుపిళ్ళె ముఖ్యమంత్రిపద మధిష్ఠించుటకును, అతడెంత పోరాడినా ముస్లింలీగునకు పాలకవర్గమున స్థానము లభించక పోవుటకును, మూలకారణ మెందున్నదో, ఇపుడు సూటిగ ప్రేలితో చూపినట్లు అగుపడుచున్నది కదా ! భారత మహాప్రధాని శ్రీ నెహ్రూపండితుని జాతకమందలి కుజుడు (యోగకారకుడు) తులారాశిలో 2°లో నుండి, మంత్రివర్గజాతకపు చంద్రుని కేంద్రమిత్ర దృష్టితో లగ్నాధిపతి శుక్రుని ప్రత్యక్షమిత్రదృష్టితో, కటాక్షించుచుండుటకు ఎంత విలువయున్నదో, సహృదయు లూహింపగలరు.

మరియొక్క విశేషము అఖిల భారత జాతీయ మహాసంస్థ కాంగ్రెసు అధ్యక్షుడగు శ్రీయుత నీలం సంజీవరెడ్డి జాతకములో బృహస్పతితో కూడియున్న లగ్నమెందున్నదో, నిశ్చయముగా ఆ భాగమందే ఈ మంత్రివర్గపు రవి, అనగా, రాజ్యభాగ్యవిధాత! అన్యోన్య కోణ దృష్టి అనుకూల్యముగల అతని రవి శశులు ఈ మంత్రివర్గపు రాజ్యభావమునకు ప్రాపు. అతని చంద్రునితో మంత్రివర్గపు బుధునికి వింశుగా ప్రత్యక్షమైత్రి. మంత్రివర్గ నిర్మాణములో అతని రాజనీతికి గొప్పవిలువ యుండవలెను కదా! అతని నీతిచాతుర్యము 'విదురనీతి' యందలి ఈ క్రిందిసూక్తినిపుణతకు తెట్టించునట్టిది:

"అరిది విలుకాని ఉజ్వల
శర మొక్కని నొంచు; తప్పిదనిన్ జనుచు; నే
ర్పరియైన వాని నీతి
స్ఫురణము పగరాజు, నతని భూమిన్, చెరచున్."

(భారతము-ఉద్యోగపర్వము)

ఈ మంత్రివర్గమున కితని సాహాయ్యము ఎంతో ప్రయోజనకారి. కావున నే, 1961, 1958 సంవత్సరములలో ఏవో బాలారిష్ట యోగములు వచ్చినా, మహాదాత్రి గురు భాగ్యముకల యీమంత్రివర్గము గండములను కడచి గట్టెక్కుట అంతకష్టము కాదు.

కాని, మహాలార్థమెట్టిదైనా, ముఖ్యమంత్రి జాతకము సమష్టింపజేయు తన ప్రభావమును చూపగలదు. కనుక, అతని జాతక దశాక్రమమును గమనించనిదే, ఈ మంత్రివర్గపు ఆయుర్దాయమును చెప్పుట అసంగతము. ఆ జాతకసామగ్రి లేదు కనుక, ప్రకృతమింత చాలును.

శ్రీ తాణుపిళ్లె మంత్రివర్గము ప్రజారంజకముగా పరిపాలనము సాగించి కీర్తి వహించును గాక!

"స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః."

శి వ యా త్ర

శ్రీ కోట సుందరరామశర్మ

కాళిదాస వచోవిభూషితమహాకాళేశ్వరా, మత్పురా
పారోపార్జితపుణ్యలోకమున, దేవా, తావకజ్యోతిరా
కార ప్రాకటలింగ ముజ్జయినిలో గన్గొంటి, దత్సత్ఫలా
కారం బౌనిది వ్రాయగంటి మనసార్గ్గన్, సర్వేశ ప్రభూ!

శ్రీ తంజాపురిలోన నాకు లభియించెన్ ప్రాణలోకం గల్పనా
తీతంబౌ బృహదీశ్వరాఖ్యభవ దద్దివ్యన్మహాదర్శనం
బేతాన్మృజ్యయనాప్తపుణ్యఫలితం బెంతే కల్పించి నా
కేతత్పద్యశతంబు వ్రాయ ననువయ్యెన్, సర్వేశ ప్రభూ!

గురుతాపత్రయహారి కామిత ఫలప్రోత్పాద్యనంతోధనం
బిగుర్చా చిత్తములోన మేటిభాగ మూరింపంగ జ్వాలించె నే
యరుదారన్ దక్షిణపురస్థ భవదీయాకారి మచ్ఛింగమున్
దరిసింపంగ నె చిక్కె నత్కరుణ, నన్నా, సర్వేశ ప్రభూ!

వరగల్ కట్టి యఖండగాత్రమి యనన్ వర్ధిల్లు గోదావరీ
వరకుం బుట్టినయిట్టి మేటిదొరవై వాసించు నీ త్ర్యంబకే
శ్వరం రూపంబున నన్న దివ్యభవదైశ్వర్యమ్ము సేవింపగా
నరుదై పొంగను గాదె నా హృదయ, మప్పా, సర్వేశ ప్రభూ!

కృష్ణావాహిని వాన్తరంగములలో క్రీడింపగా శ్రైతలో
నిష్ఠానిత్యము కొంత కల్గినది; తన్నిరంబు మూలంబు రో
చిష్ణు గ్రామమహాబలేశ్వరమునన్ సేవించి నీ మూర్తినిన్
దృష్టాహారిగ భక్తిమై గవిత మెత్తెన్, సర్వేశ ప్రభూ!

దక్షారామము సర్వదేండ్లపుడు నే దర్శించితిం గాదె, నీ
యక్షయ్యాంబకు చూపు జూచితిని భీమాఖ్యంబు; వెన్వెంటనే
యక్షుణ్ణంబుగ రెండు పద్యముల నీశా, నాడె వర్ణించుచో
దక్షత్వం బిడినావు నిన్ గొలువ శ్రైతన్ సర్వేశ ప్రభూ!

దండం బాకట్టికాశ నిర్ధనుని యొద్దం గల్గునే బంగరుం
బెండేరంబులుగ రాజమహేంద్రపురిలో నేంచేసి యున్నట్టి మా
ర్కండేయేశ! త్వదీయ దర్శన ఫలాకారంబులౌ నీ స్తుతుల్
మెండై పొంగుచు నీశ యర్పితము సుమిమ్మా, సర్వేశ ప్రభూ!

నాపుణ్యంబులరాశి గాశిపురిలోనన్ విశ్వనాథాఖ్యమౌ
నీ పారమ్యము జాటు లింగమును గంటిన్, గంగలో ముంచితిన్

నాపాపిష్ఠఘటంబు పంకమెడలంగా, నంత పెల్లెడ్డ నా
యే పుణ్యంబులు నీతో యీ శతక మయ్యెన్, సర్వేశప్రభూ!

ఏతన్మాత్రవిలాసమంబులు నివాళింపంగ నానాటి నీ
పాతాళేశ్వర రూపదర్శన విధా ప్రాబల్యమే గాక, యే
హేతూహాం బచరింపలేను; నిన సేవింతున్ భవత్కాగమ
ప్రాతర్మందసుగంధవాహముల ప్రోలన్, సర్వేశప్రభూ!

నటరాజేశ్వర, నీ చిదంబరములోనం గల్గె నీ దర్శనం,
బటుపై చూచెద 'చిత్రమిద్ది, యిదిగో' యంచెల్ల భక్తాళి ప్రా
కట భక్తిం గనుగొంగ, నమ్మినది 'నాకాకాశాంగమం'గుండె యు
త్కట గంభీరమ మత్కవిత్వ మురుకంగా, సర్వేశప్రభూ!

అమరన్ నా కొకనాడు హంపిని విరూపాక్షేశ సందర్శనం
బు, మహాస్ఫారకమైన నీ నెనరు శంభూ, నాకు సాక్షాత్కృతిన్
విమలానందము గూర్చె, నేను వెలుగన్ నేనొక్క గైవారముల్
స్వామిన్ ప్రీతిగ, సన్నుతించి పరమేశా, సర్వేశప్రభూ!

'చండిగఢ్' శిఖరాగ్రదర్శన సువైశాల్యాత్మసౌందర్యముల్
పండెం బో, భవదీయ మైశ్వరము భావంబెల్ల భావంబులో
నిండై నీయిదుభిత్తిక యిడగా నీకోన్న నాకైత పూ
చెండై నీపదసీమ నద్దుకొనగా, శ్రీ సర్వేశప్రభూ!

వినదించున్ హిమవన్మహానగహిమానీ సంభవంబైన యు
ద్యద్ధారావళిగాగ యున్మదమహాపావ్యండకోంకారముల్;
కని యా పంచనదప్రదేశమున విన్ గున్మదీయాదిమూ
ర్తిపై జోహారిడుదున్ 'నమోస్తు జలమూర్తే' సర్వేశప్రభూ!

హిమవత్పర్వతసానుభాగముల దర్శింపంగ జేకూరి నా
సమయంబందు మనోజ్ఞహంబరమునన్ జూపైన నీ యింటి వ
న్నె మెరుంగుల్ తిలకించి హత్తుకొన గట్టుల్ రేని యుల్లంబునే
నె, స్మరింతున్, మదిలోన నెవ్వనలెగా, హే సర్వేశప్రభూ!

బిరలామందిరమందు ఢిల్లిపురిలో బేర్మిన్ ప్రతిష్ఠించిరో
స్థిరయోగీశ్వర ముద్రకంబగు భవద్దివ్యప్రభాయుక్త శాం
తరసోదంచితమూర్తి, నీ కరుణ నాథా, నా పయిన్ వచ్చెనో
సరిన చిన్నిన్నిటు వందనద్యముల గోర్వన్, సర్వేశప్రభూ!

అరయం జూడగలేదె యింతవఱకు, దేవా, దగ్నవ్రాపాస్తియున్
సిరి నాకందక; క్షేత్రరాజముల నా శ్రీశైల రామేశ్వరా
మరనాథాదులు; గావునన్ గుడిని సంభావించి సేవింపగా
వర మీ ఏవలె నాకు నిప్పటికి, దేవా, సర్వేశప్రభూ!

నూతనాంధ్ర తెలుగు వ్యాసము

శ్రీ నిడుదవోలు వేంకటరావు

'వ్యాసా' శబ్దమునకు సంస్కృతమున, విస్తారము, విగ్రహము అను పర్యాయపదములు గలవు. 1 విస్తృతి ర్విస్తార: వ్యాస: అమరము. విశేషముగా చెప్పకొనుట. 2 విశేషేణ గ్రహణం విగ్రహ: గ్రహ ఉపాదానే విశేషముగా గ్రహించుట. 3 వివిన్యసనం వ్యాస: అస ఉపవేశనే. అనేక ప్రకారములుగా నుంచుట. అని యివి వ్యుత్పత్త్యర్థములు. ఈ మూడును విశదీకరింపబడియున్నవి. నేను పై మూడింటిలో వ్యాసము 'అనునది అను సాహిత్యశాఖలో నొక ప్రత్యేక రచనకు గుర్తించినది.

సారస్వతి వజ్ఞానిక సకల వ్యాఖ్యాన నిరూపణమునకు నీ నాడు వ్యాసము ప్రధాన స్థానమైనది. వ్యాసమునకు, పత్రికా వాఙ్మయమునకు అవినాభావసంబంధము. వ్యాసరచయిత లేవిషయమును గూర్చి వ్రాయుటకు ప్రారంభించిన నది యుక్తిమాత్రమున నడపించు చున్నారము లేదు, పత్రికా ప్రత్యేకశీర్షికలలో దానిని ప్రపంచించుటకు తగిన అవకాశము, వ్యాసరచనలో గలదు. అట్టివి పత్రికలలో ప్రకటితములగుట చేత, వాని యందలి భావోద్వేగము లోకము గ్రహించును. రచయితలు వానిని సంస్కరించుటకు వీలగుచున్నది. అందుచే, వ్యాసము లన్నియు గ్రంథరూపమును దాల్చుచున్నవి. కావున నవీన కాలమున గ్రంథరచనలో ముఖ్యాంశ ముఖ్యసము వ్యాసములే యనుట యతిశయోక్తి కాదు. "అంతా రామమయం బీజగమంతా రామమయం" అన్నట్లుగా నీనాడు 'అంతా వ్యాసమయం బీ పత్రికలంతా వ్యాసమయం" అని చెప్పవచ్చును.

సంపాదకీయము లనుచు, ఉపసంపాదకీయము లనుచు, సారస్వతానుబంధములనుచు మరియు యనుచు వ్యాసములే, పత్రికకు నియతా విశ్వాసార్హ రూపకములుగా పరిగణించినవి వార్తలు వ్యాసములు రెండును పత్రికకు ముఖ్యాంగములైనను, వ్యాసములు, వార్తలకంటె సాహిత్యమున స్థాయిత్వము గడించినవి.

ఆంధ్రవాఙ్మయ చరిత్రను పరిశీలించినవ్యాసము అను రచనా ప్రక్రియ, నవీనయుగమునందే యారంభమైనట్లు నాంగ్లేయుల పరిపాలనమున దేశమున నెలకొనిన వెనుక క్రైస్తవమిషనరీలు సంస్థాపించిన శాలలలో ముద్రణయంత్ర ప్రారంభమును డియు కాలముననున్నది. రాజకీయచరిత్ర ననుసరించి యీ యుగమునందలి సాహితీ పరిణామమును వర్ణించిన నిట్లు యీ క్రిందవిధముగ చేర్చడును.

క్రీ.శ. 1800–1857– కుంఫిణీపాలన – గ్రాంథికయుగము – వ్యావహారిక భాష 1857–1947– విక్టోరియారాణి విక్టోరియా యుగము– గ్రాంథిక భాష. 1947–స్వతంత్రయుగము. వ్యావహారిక భాష.

బ్రౌను దొరవారు తమ నిఘంటువున (ఇంగ్లీషు–తెలుగు) Essay అనుమాట వ్యాసము అనుపదము నిచ్చిరి (నూతన 1880 Supplement) Essay n. s. (add) is commonl ycalled in Madras వ్యాసము. Essayist n. s. he who makes an attempt. who writes an Essay, an author ప్రయత్నము చేసినవాడు (In Madras Commonly Called వ్యాసము వ్రాసినవాడు గ్రంథకర్త.)

అనగా క్రీ. శ 1852 ప్రాంతమునకే నవ సారస్వతమున వ్యాసరచనాప్రక్రియ మొదలిడినట్లు తెలియుచున్నది. కాని యా నాటి 'వ్యాసరచనలు' మనకు లభించలేదు.

నేను ముందు చెప్పినట్లుగా పత్రికలకు, వ్యాసములకు, అవినాభావసంబంధ మున్నదిగదా. బ్రౌను దొరవారి కాలమున భాష వ్యావహారికము. కావున యా కాలమున పత్రికలు వ్యావహారిక భాషలో వెలువడుచుండెడివి. 'వర్తమాన తరంగిణి' (1842–1850) విషయము తెలియ మున్నదిగాని నేటి వ్యాసరూపమున నది లేదు. ఇక ఆ కాలమునాటిదే "వృత్తాంతి" అను పత్రిక మనకు లభ్యము కాక పోవుటచే నందులో నే వ్యాసము లున్నవో తెలియుటలేదు.

ఆ వెనుక క్రీ. శ. 1860 నాటికే పుస్తక వామికేని ముద్దు నరసింహులు నాయుడుగారి "హితసూచని" క్రీ. శ. 1862 లో ముద్రితమైనది. అదియే తెలుగు వాఙ్మయ చరిత్రలో వ్యాస రచనా ప్రక్రియకు నాంది కాబట్టి, వ్యాసరచన చరిత్ర నేటికి నూతనాంధ్ర నాటిది.

నవ్యాంధ్రసాహితీ జగత్తులో, నింత ప్రాముఖ్యము వడిసిన "వ్యాసరచనను" గూర్చి ప్రత్యేక పరిశీలన జరుగలేదు. అందుకే కారణము మనకు వాఙ్మయ సారస్వత చరిత్ర లేకపోవుట సాహితీ చరిత్ర పరిణామమును దెలుపు చరిత్ర లేకపోవుటయేనని ప్రాజ్ఞులకు విదితము ఈ వ్యాసమున తొలిసారిగా నూతనాంధ్ర వ్యాసరచనా చరిత్రను నివేదించుటకు ప్రయత్నించుచున్నాను.

ఆధునికాంధ్ర వచనవాఙ్మయ చరిత్రమున, వ్యాసరచన ప్రధాన స్థానము నాక్రమించినది. వ్యాసమునకు సాధారణముగ నీ క్రింద వివరించిన లక్షణము లుండునని గ్రహింపవచ్చును.

1. అతి దీర్ఘముగను లేక అతి విపులముగను నుండకుండుట.
2. సంగ్రహముగా గాని, సంక్షేపముగా గాని యుండుట.
3. వక్తవ్యాంశములను విషయ విభాగము చేయుట.
4. ప్రత్యేక ప్రత్యేక శీర్షికలుండుట.
5. క్రమము మొదలను గాని, విస్తృతముగా గాని యుండుట.
6. నియమితమైన పుటలలో నిముడుట.

పై లక్షణములు వ్యాసముయొక్క వస్తువునకు సంబంధించినవి ఇక వస్తువివరణమైన వెనుక భాషకు సంబంధించిన విధి.

1 భాష, నిర్దుష్టమై, సులభగ్రాహ్యమైయుండుట.
2 వాక్యావ్యయములు, కారకములు – వీనిచే వర్ణస్ఫురణ కల్గించుట.

3. ఉత్క్రమణిక, ఉపపాదనము, ఉపసంహారము—అను మూఁడంగములు కలిగియుండుట.

పై లక్షణముల ననుసరించి తెలుఁగున వ్యాసరచనా చరిత్రను పరిశీలించినచో నందు నాలుగు విధములైన పరిణామములు కానవచ్చుచున్నవి.

వ్యాసము : 1 ప్రమేయము, 2 సంగ్రహము, 3 ఉపన్యాసము, 4 పత్రికా వ్యాసము, 5 ప్రత్యేక సంచిక — గ్రంథరూపము.

సలక్షణములు గల యీ యభినవసాహిత్యశాఖ యందలి రచనలు, నవల రచనలోఁ గొన్నింటివలె క్షణికములుగాక, నిత్య నవనవ్యాప్తితో నిలఁబడించుకొన్నవి. ఈ సలక్షణములను సంగ్రహించిన, 1. విషయ సంగ్రహణము, 2. రచనా సౌలభ్యము, 3. విన్యాసపరిమితి అను మూఁడును వ్యాసరచనకు మూలములని చెప్పవచ్చును.

వ్యాసరచయిత, తన యాలోచనలనుగాని, భావములనుగాని స్పష్టముగా తెలుపుటలో కొంత కొంత చదువరుల యూహకు వదలి వేయుట తప్పనిసరి గుణము. అట్లు వదలకుండ, అంతయు తానే చెప్పుచో ఆ రచన పేలవమై, విసువు పుట్టించి, బింకము నశించును. చదువరుల యూహా శక్తి నుపయోగించునవి ధ్వని, కాకువు, వాక్య విరామ చిహ్నాదులు, కొంతవరకు ముఖ్యములు. వాక్యమునందలి మాటలను యథేచ్ఛగా వాడుకొనగల వ్యాసరచయిత ఆ మాటలనే, ఒక భంగిమతో, ఒక గమనికతో వ్రాసిన, నది శక్తివ్యాపకమును చవిచూపునదిగా ధ్వనింపఁజేసి మనసునకు హత్తుకొనునట్లు చేయును.

ప్రమేయము

ఈ విభాగమున ప్రథమముగను, కడపటిదిగను పేర్కొనఁదగినది, శ్రీ సామినేని ముద్దునరసింహనాయుడుగారి హితసూచని. ఇందు 1 వ్యాసరూపమున ఎనిమిది ప్రమేయములు కలవు — 1. విద్యా ప్రమేయము, 2. వైద్య ప్రమేయము, 3. సువర్ణ ప్రమేయము, 4. మనుష్యేతర జంతు సంజ్ఞా ప్రమేయము, 5. ఋతుప్రవృత్తి ప్రమేయము, 6. మంత్ర ప్రమేయము, 7. పరోక్షాది జ్ఞాన ప్రమేయము, 8. వివాహ ప్రమేయము. ఇందలి రచన శిష్ట వ్యావహారికము. ఉదాహరణము :

"స్త్రీలకు విద్యలు సాధ్యము కాకున్నవి. విద్యలు నేర్చుకొనుటకు హిందూదేశములో గ్రంథములు మిక్కిలి సదుపాయముగా నేర్పడియున్నట్లు కొందరు తలంచుకొనుచున్నారు కాని, యిదివరకు వెలసియున్న గ్రంథములు ఏమి, వాటిని బాలురకు చెప్పించు పద్ధతులేమి, యోగ్యతలేనివారిచేత జరిగించబడుచున్న కృషికి తగిన ఫలములు ఇవ్వడము లేకుండుచున్నది, శరీరారోగ్యమునకు జరూరైన వైద్యాంశములు గ్రహించడము సర్వ ముఖ్య కార్యమైనప్పటికిన్ని, హిందూ జనులకు, అందునుగూర్చి తగిన పేక్ష చేయబడకున్నందున వారికి వ్యాధి ప్రయత్నములున్ను, వ్యాధికాలక్షేపమున్ను అధిక వ్యయమున్ను హానియున్ను కలుగుచున్నవి."

గ్రంథకర్త తాను వాడిన భాషనుగూర్చి యిట్లు చెప్పుచున్నాడు :

"గ్రామ్యోక్తి ఆంధ్రభాషకాలాంతర అంశములలో నొకటిగా లక్షణగ్రంథములయందు చెప్పబడియున్నది. ఈ పదములు ఛందోబద్ధములైన గ్రంథములయందు చేర్పడము అయుక్తమైయున్నదిగాని, వాక్యగ్రంథములయందున్ను, భాషయందున్ను వీటి వాడిక తగుతైయున్నది. ఇందువల్ల భాషారచన మిక్కిలి ధారాళముగా నుండున్నది. గనుక సాధారణమైన భాషయందు వాడుకలోనున్న గ్రామ్య పదములు చాలామట్టుకు సరసమైన వాక్యరచనలో అంగీకరింప తగినవిగా నేను ఎంచుకుంటున్నాను." (హితసూచని 1862.)

సంగ్రహము

వ్యాసములను సంగ్రహము లను పేర తెలుఁగున వెలయించినది భారతదేశ ప్రథమ మహామహోపాధ్యాయ పరవస్తు వేంకటరంగాచార్యులుగారు. వారీక్రింది సంగ్రహవ్యాసములను రచియించి ప్రకటించిరి. ప్రాచీన భారతీయమత సాహిత్యసంస్కృతి విశేషములను సర్వజన సుబోధ గ్రామ్యమైన శైలిలో సప్రామాణికముగ తెలుఁగులో వ్యాసరూపమునఁ బ్రకటించినవారిలో రంగాచార్యులవారు ప్రథములు. ఆయా విశేషములుగల వ్యాసముల నీ క్రింద పేర్కొనుచున్నాను.

1. అలంకార సంగ్రహము; 2. వర్ణనిర్ణయము; 3. అర్హమత సంగ్రహము; 4. ఆత్మసంగ్రహము; 5. శాఖాసంగ్రహము; 6. శ్రుతి సంగ్రహము; 7. స్మృతి సంగ్రహము; 8. ధర్మసంగ్రహము; 9. వేద సంగ్రహము; 10. వివాహసంగ్రహము; 11. దేవతా సంగ్రహము; 12. ధర్మజన్యసంగ్రహము; 13. గుణసంగ్రహము; 14. ఆచార సంగ్రహము; 15. కాల సంగ్రహము; 16. కర్మసంగ్రహము; 17. ముక్తి సంగ్రహము; 18. ముక్తిమార్గసంగ్రహము; 19. ప్రమాణ సంగ్రహము; 20. ప్రాయశ్చిత్త సంగ్రహము; 21. పునర్వివాహ సంగ్రహము; 22. రహస్యసంగ్రహము; 23. హిందూ స్త్రీ సంగ్రహము.

ఉపన్యాసము

వచనసాహిత్యరంగమున 'ఉపన్యాసము' అను రచనకు నొక ప్రత్యేకస్థానమున్నది. నేటి వ్యవహారములో, సాధారణముగ ప్రత్యేక సమావేశములయందు, సభలయందు, లిఖితరూపముగా గాక వాగ్రూపముగా చెప్పినవానికే, ఉపన్యాసములు అను వాడుక యున్నను, నొకప్పుడిది 'వ్యాసము' అనుపదమునకు పర్యాయపదముగా నుండెడిది. ఈపరిస్థితి క్రీ. శ. 1870 ప్రాంతమునుండి వాఙ్మయమున నేర్పడినది. దానికి కారణము నాఁటి కళాశాలవిద్యార్థులే. వ్యాసములైనను, ఉపన్యాసములైనను మనకు పాశ్చాత్య నాగరికత, సంస్కృతి, సంస్కారములవలన వచ్చినవియే యని వాఙ్మయచరిత్రకారులకు, విమర్శకులకు విదితమైయున్నది. ఈ సంస్కార యుగమునందే మన తెలుఁగుదేశమున వ్యాసరూపమునఁ 2 ఉపన్యాస

1. గద్యచింతామణి. గిడుగు పంతులుగారిచే సమకూర్పఁబడింది. ఇందలి గ్రంథము 'వ్యాసము' గానే పరిగణితమైనది. మూఁడవ విషయసూచిక పుట 25: వ్యాసము. హితసూచని—సామినేని ముద్దునరసింహనాయుడు.

2 ఈ యుపన్యాసశాఖాచరిత్ర వివరము తెలుఁగు [illegible] నేను రచించిన ఆంధ్రవచన వాఙ్మయము 146, 147, 148 పుటలు చూడవలెను.

పద్ధతి ప్రారంభమై వ్యాప్తిలోనికి వచ్చినది. దీనిని ప్రారంభించిన వారు, ఆంధ్రదేశాంధ్రవాఙ్మయమున యుగపురుషుడు వీరేశలింగము పంతులు. వారు మొదట యుపన్యసింపబోవు విషయమును వ్యాసములవలె సుప్రకరణ సంహారాదిలక్షణముల ననుసరించి దిద్ది తీర్చి వానిని, సభాసమావేశములయం దుపన్యసించి, ఆపై వానిని గ్రంథరూపమున ప్రకటించువారు. వారా యుపన్యాసములు చేసిన స్థలములు రాజమహేంద్రవరమున ప్రార్థనసమాజము, విజయనగరమహారాజావారి బాలికాపాఠశాల. ఇవి[3] ప్రథమమున ముద్రితములై ప్రకటితములైనప్పుడు, వాని ముఖపత్రమున నిట్లుండెను: "ఏకసత్యము: తే 15-8-1875 దిని రాజమహేంద్రవరమున, విజయనగరము మహారాజావారి బాలికాపాఠశాలయందు కందుకూరి వీరేశలింగముచే నియ్యబడిన యుపన్యాసము."

వీరేశలింగ కవివ్యాసములను నాలుగువిధములుగా విభాగింపవచ్చును. (1) మతము (2) స్త్రీ పునర్వివాహవిషయము (3) సాంఘిక ప్రవృత్తి (4) రాజకీయములు.

1. మతము: హిందూమతములు - వర్ణములు, జన్మాంతరము, విగ్రహారాధనము—ప్రార్థన, వైరాగ్యము, దానములు, ఈశ్వరదత్త పుస్తకములు, ఈశ్వరోపాసనము.

(2) స్త్రీ పునర్వివాహవిషయము: అతిబాల్య వివాహములు, స్త్రీ పునర్వివాహవిషయకోపన్యాసము, ప్రథమ విజ్ఞాపనము, ప్రవర్తక సమాజవిజ్ఞాపనము. (ప్రథమ ద్వితీయములు), స్త్రీ పునర్వివాహ విషయశాస్త్ర సంగ్రహము.

(3) సాంఘిక ప్రవృత్తి: ఏకసత్యము, విద్యాధికారిణుల యర్హకృత్యములు విద్యార్థినుల ధర్మములు, సకాయకమకర్మలు, స్వయంకృషి, జీవిత పరమార్థము—దానిని పొందు లాభములు.

(4) రాజకీయములు: దేశీయ మహాజనసభ దాని యుద్దేశములు, సంఘసంస్కరణ, మహాసభాధ్యక్షోపన్యాసము, గోదావరీ మండల సాంఘిక సభాప్రసంగము.

[4]వీరేశలింగకవి వ్యాసముల యందు (1) సులభగ్రాహ్యశైలి (2) వైశద్యము (3) సమత (4) జీవము ముఖ్యలక్షణములు. మరియు నీ వ్యాసారంభమున నేను వివరించిన లక్షణము లన్నియు వీరేశలింగకవి రచనలయందు పొందుపడియుండుటచే, నీతనిని "వ్యాసరచనాచార్యుడు" అని యీశాఖాచరిత్రమున పేర్కొనవచ్చును.

కందుకూరి వారికాలముననే వెలువడిన యుపన్యాసములును, వ్యాసములును రెండుపేళ్లతోను వ్యవహరింప బడుచున్నట్లుగా నీ ప్రచురణములనుబట్టి గ్రహింపవచ్చును. కర్మోపన్యాసము - దుర్భాక వెంకటాచలశాస్త్రి - 1892. ఇది కర్మను గూర్చిన వ్యాసము. బేకనుపన్యాసములు - ఇంగ్లీషు భాషలో ప్రసిద్ధవచన రచయిత తాత్త్వికుడును నగు బేకను మహాశయుడు వ్రాసిన వ్యాసముల కా భాషలో Bacon's Essays అని పేరు. కాని తెలుగులో తొలుత దీనిని భాషాంతరీకరించిన శ్రీ కిడాంబి రామానుజాచార్యులుగారు దీనికి 'బేకనుపన్యాసములు' అని పేరు పెట్టియున్నారు. రెండవ భాషాంతరీకర్తయగు సుసర్ల అనంతరావు గారు "బేకనుని వ్యాసములు" అని వ్యాసమునకు పర్యాయపదముగా వాడియున్నారు.

ఉపన్యాస పయోనిధి—కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు: 'కావ్య విమర్శనమునందు యమునికవా కడు నిష్ణాతుడని' గిడుగువారిచే కీర్తితుడైన కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు ప్రసిద్ధ వ్యాసరచయితలు. వారు వీరేశలింగముగారికి ప్రతిస్పర్ధులై, ఆర్యమతబోధిని పత్రిక ద్వారమున మత సాంఘిక విషయములపై పెక్కు వ్యాసములు వ్రాసిరి. సాహిత్యమునందును పరిమితములుగా వ్యాస వ్యాసంగము చేసిరి. అయినను క్రీ. శ. 1910 లో వారి వ్యాసములొక సంపుటముగా ప్రకటింపబడినప్పుడా గ్రంథమునకు "ఉపన్యాస పయోనిధి" అను పేరే యుంచుట గమనింపదగినది.

ఇట్లే, వల్లూరి జగన్నాథరావుగారి ఉదకమును గూర్చిన ఉపన్యాసము (క్రీ. శ. 1881), మన్నవ బుచ్చయ పంతులుగారి కామినీ గర్హణ దూషణము అను నుపన్యాసము (1891) వ్యాసములే. పైవానిలో ఉదకమునుగూర్చిన వ్యాసము శాస్త్రీయ పద్ధతిని, శ్రుతి స్మృతి ప్రమాణ పూర్వకముగ రచితమైనది. తిరిగి ముద్రణము కాదగిన ప్రశస్తరచన.

పత్రికా వ్యాసము

వార్తాపత్రికల స్వరూపమును మార్చి, ప్రత్యేక సంచికా రూపమున వెలువరించిన ప్రథమ పత్రిక తత్త్వబోధిని. ఇది క్రీ. శ. 1865 లో ప్రారంభమై మాసమున కొకతూరి సంచికారూపమున వెలువడుచుండెడిది. నేడు మనము "వ్యాసము" అని పరిగణించుచున్న పత్రికయందు ప్రకటింపబడిన దీ పత్రికయే. క్రీ. శ. 1868 సంవత్సరమున ప్రకటింపబడిన యీ క్రింది వ్యాసము వెంత సమూల్యములో వివరించుచున్నాను.

సారస్వతము:—శతావధాన వివరణము 5 ఇందు శతావధానము చేయునట్టి పద్ధతులు సంపూర్ణముగ వివరింపబడినవి. అవి

1.	కవిత్వభేదములు.	65
2.	ఖండ పత్రికా భేదములు.	12
3.	చతురంగ భేదములు.	18
4.	గణిత భేదములు.	4
5.	ప్రకీర్ణక భేదములు.	4
6.	నిర్బంధ భేదములు.	6—104 భేదములు

3. ఇట్లు ప్రథమముద్రణమునందలి విషయములన్నింటిని సంగ్రహించి పై గ్రంథమున వివరించితిని. వీరేశలింగముగారే తాము సంపుటములుగా ప్రకటించునప్పుడు వీనిని విడిచివేయుటచేత, తరువాతి ముద్రణములలో నివి చేరలేదు.

4. వీరేశలింగముగారి వ్యాసములను క్రీ. శ. 1879 మొదలు క్రీ. శ. 1897 వఱకును రచించియున్నారు. వారి చివరవ్యాసము. వారు చనిపోవుటకుముందు క్రీ. శ. 1918 లో వ్రాసినది, "ఐశ్వర్య పాతివ్రత్యము" అనునది. ఇది యా సంవత్సరముననే, ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికయందు ప్రకటితమైనది.

5. శ్రీ వేలూరి శివరామశాస్త్రి మహోదయులు ఆంధ్ర వారపత్రిక స్వర్ణోత్సవ సంచికయంది వ్యాసమునుగూర్చి సూచించిరి.

కేటి 'శకారభాషయన కొన్ని పద్దెములు మాత్రమే సంపమైనవి గుణము - కాని తక్కినవి మున్నియు విస్మృతములు. ఈ వ్యాస ములు నా విదిగనములన్నియు గలవు. ఈ విషయమును గూర్చి ప్రత్యేకముగ దెలుపు వ్యాసము కేటించుట పలనపడేదు.

సాంఘికము :—1. స్త్రీ పునర్వివాహ విషయము. 2. బాలి కా విద్యావిశ్యయము.

మతము :— ఈ పత్రిక బ్రాహ్మమత సంబంధమైనది యగుట చే ఆ మతమునకు సంబంధించిన వ్యాసములు వెలువడినవి. 1. పర శుద్ధాత్మిక మతిస్వరూపము, 2. పరమాత్మ స్వరూపము. 3. జీవాత్మ స్వరూపము. పరిశుద్ధాత్మిక తత్త్వము.

వైజ్ఞానికములు :— 1. సూర్యగ్రహణము, 2. పైర్యము, 3. వికమత్యము.

ఈ పత్రికలో ప్రకటితమైన "స్త్రీ పునర్వివాహ విషయము" అను వ్యాసమే వితంతువివాహముల నుద్ధరించిన వీరేశలింగము పంతులు గారికి నా యుద్యమమున చేయూత నిచ్చినది. ఇది వారి స్వీయ చరిత్ర చదివినవారికి తెలియగలదు. మరియు వారు బ్రాహ్మ సమా జికులగుటకును నీ పత్రికయే కారణము. పైని పేర్కొన్న వ్యాస ములలోని కొలది కొలియే వీరేశలింగముగారి బాల్య చదువరవను మూలమైనది.

"తత్త్వబోధిని" తరువాతనే, బందరున 'పురుషార్థ ప్రదాయిని', రాజమహేంద్రవరమున "వివేకవర్ధని" (వీరేశలింగము పంతులు గారిది) సంచికారూపమున వెలువడుచుండెడివి. ఆ పత్రికలలో వివేక వర్ధనిలో మాత్రము వీరేశలింగము పంతులుగారి వ్యాసములు కొన్ని ప్రకటితములైనవి. కాని యీ నాటి పత్రికలలో భాషాసాహిత్య వివాదములు కొన్ని చిన్న కృతులతో ప్రచురము లగుచుండెడివి. అవి నాటికిని నేటికిని విస్మృతిప్రాయములు. ఉదాహరణము—వివేక వర్ధనిలో వీరేశలింగము పంతులుగారు, శ్రీ పన్నాల సీతారామ బ్రహ్మశాస్త్రి (వీరు వీరేశలింగముగారి ఆంధ్రభాషా గురువులు) రచితమైన 'గూఢార్థపుష్పిక' కృతికను ప్రచురించిరి. ఈ శాస్త్రిగారు గాని, కృతికము గాని నేటివరకు కవుల చరిత్ర కెక్కలేదు.

క్రీ. శ. 187 ప్రాంతమునుండి. సంచికారూపమున నిట్టి రూపపత్రికలను, కల వార్తలను, విశేషములను ప్రకటించు పత్రిక లను వేఱు వేఱుగా వచ్చినవి.

ప్రతి మాసమును, కేవలము పత్రికారూపమున వెలువడు వానికంటె, ప్రతి మాసమును నొక గ్రంథరూపమున వెలువడు సంచికలయందు "వ్యాసములు" ప్రకటించుటకు నవకాశములున్నను, అప్పటి దేశకాల భాషపరిస్థితుల ననుసరించి, వానియందు అముద్రిత ప్రాచీనాంధ్ర కావ్య ప్రచురణము ప్రధానస్థాన మాక్ర మించెను. అముద్రిత గ్రంథ చింతామణి, సరస్వతి, మంజువాణి మొదలగు పత్రికలు ఆంధ్ర ప్రబంధముల నెన్నింటినో వెలుగు లోనికి దెచ్చినవి. వానిలో సరస్వతి. మంజువాణి పత్రికలు కేవలము గ్రంథప్రకాశమునకే వినియోగమైనవి అముద్రిత గ్రంథ చింతామణి పత్రికమాత్రము, ప్రాచీన ప్రబంధములతోపాటు "వ్యాసము"లను ప్రకటించినది. అవి కేవలము ఛందోవ్యాకరణ ములకు సంబంధించినవి. ఆ వ్యాసములు నేటి వ్యాసలక్షణముల ననుసరించినవియే.

శాబ్దికములు : 1. పరిభాషా పరిభాషాద్వయ విచారము 2 రేఫ ద్వయవిచారము 3. జ్ఞ. క్ష. కారవిచారము 4. ఉకారాంత విచారము 5. బిందుపూర్వక టవర్గయతి 6. గసడదవాదేశవిచారము వివరింపు మొదలగువాని చర్చ శ్రీ వేదమువారి 7. క్రమంతిక, స్వయంతికశబ్ద విచారణ 8. సమాసాబ్ద విచారణ 9 యాక్ష కర్త కేవలవ్యాసము.

ఛందస్సు : సన్నమువృత్తాంతమువి కవిత్వమునందలి ఛందో విశేషములు.

ఆ కాలమునందలి పత్రికలలో సాహిత్యవిషయమే ప్రధానము. అప్పటికింకను సాహిత్యేతర వైజ్ఞానిక విషయములు తెలుగులోనికి దిగ్పియుండనికపోవుటచేతను. విషయములు తెలిసియు తెలుగు భాషలో వానిని తెలుపు నాత్యల్పసంఖ్యాకు లగుటచేతను సారస్వత విషయములే ప్రధానములైనవి.

వైజ్ఞానిక, శాస్త్రీయ విషయములను వ్యాసరూపమున నెరి పిన తొలిపత్రిక అనంత వెంకటరామ సాంఖ్యాయనశర్మగారి 'కల్పలత.' ఇది సాధారణ విషయ్కమే యైనను, ప్రత్యేకముగ శాస్త్రీయ విషయములను ప్రసంగించినది.

1. భూమితత్త్వము. 2. ఖనిజములు, 3. అగ్నిగ్రహము, 4. వాయువిమానములు, 5. విద్యుచ్ఛక్తి మున్నగు వ్యాసములందు ప్రకటితములైనవి.

'కల్పలత' పత్రికాప్రకటనకుపూర్వమే అనగా క్రీ. శ. 1894 లో సాంఖ్యాయనులు 'రహస్య నిర్ణయము' అను పేర, తొలితి వైజ్ఞానిక శాస్త్రీయగ్రంథమును వ్యాసరూపమున ప్రక టించిరి. అందు 1. సృష్టిప్రపంచ రహస్యములు, 2. క్రిమికీటక రహస్యములు, 3. పక్షిరహస్యములు, 4. జంతుయాత్రా రహస్య ములు అను వ్యాసకిర్తనలు గలవు.

శాస్త్రీయమైన సాంకేతికపదములను సాధించి, సర్వజన గ్రాహ్యముగ తేటతెలుగు మాటలలో వైజ్ఞానిక విషయములను వివరించిన పద్ధతికి సాంఖ్యాయనశర్మగారే ప్రథములని చెప్ప వచ్చును.

'శారద కళానిధి' యనునొక పత్రిక క్రీ. శ. 1916 లో బెంగుళూరినుండి వెలువడుచుండెడిది. ఆ పత్రిక ప్రథమ సంచిక యందు "ఆంధ్రభాష"నుగూర్చి యథార్థవ్యుత్పత్తి విషయమును దెలుపు నొక వ్యాసముగలదు. అందు "ప్రపంచలహరి" యను గ్రంథ ము: భాషాధికారము 18వ ప్రకరణమున కృతియోగమునుండి కవి యోగమునకు తీర్పడిన యీ క్రింది యాంధ్ర భాషాభేదము లీయ బడినవి. 1 ఆంధ్రము, 2 ఆంధ్రోద్యమము, 3 కోసలాంధ్రము, 4.

---

6. ఈ వారు, భాషాతత్త్వమునుగూర్చి, తెలుగు వ్యాకరణ ములనుగూర్చి, ఛందస్సునుగూర్చి వ్రాయబడ, వ్రాయబడుచున్న వ్యాసములలోని సంఖ్యను చెప్పజాల వలయుచుండెను. క్రిందటి పై వ్యాసములలో సుబ్బంగతము లైనవి నేటి భాషాసాహిత్య పరిశోధకు లెరుంగుదురు గాక.

కారంబకాంధ్రము, 5. కళింగాంధ్రము, 6. మల్లకాంధ్రము, 7. ద్రమిళాంధ్రము. 8 సహ్యకాంధ్రము 9 కాంచికాంధ్రము, 10. సుహాకాంధ్రము, 11 క్రౌంచకాంధ్రము, 12. పీఠకాంధ్రము. ఇవి యెవరెవరిచేత ఏయే యుగముల ప్రవర్తితమైనవి యుండు మూల శ్లోక తాత్పర్యములలో వివరింపబడినవి. నేటి భాషా చారిత్రకైతిహాసిక సంస్కృతి పరిశోధకు లిట్టివానిని విధిగా పరిశీలింపదగిన విషయము. ఈ పత్రిక సంపాదకుడు పండిత టి. సుబ్బారాయశాస్త్రి

పూర్వపు పత్రికలయం దెట్టి గ్రంథములు ప్రకటితమగుచుండెడివో తెలుపుటకు పై విషయము లుదాహరించితిని.

ఒకప్పుడు తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురమునుండి 'ముద్దుల మూట' అను పత్రిక వెలువడుచుండెడిది. ఆ పత్రికలో, తెలుగు దేశస్త్రీల కుంద సౌభాగ్యమునుగూర్చి వాఙ్మయమునందలి కవి వర్ణనల నాధారము చేసికొని, కీర్తిశేషులు కొటికెలపూడి బ్రహ్మయ్య శాస్త్రిగారొక ప్రశస్తమైన వ్యాసమును వ్రాసిరి. నేడది విస్మృతి ప్రాయమైనది. మన ప్రాత పత్రికల పరిశోధించిన నిట్టి యమూల్య వ్యాసరత్నము లెన్నొ లభింపగలవు.

పానుగంటి - సాక్షి వ్యాసములు

సాక్షి వ్యాసముల మూలమున సారస్వత జగత్తును చైతన్యవంతముగ జేసి తన రచనయందు ప్రత్యేక ప్రతిభా వ్యుత్పత్తులను ప్రదర్శించినవాడు పానుగంటి. వస్తు సంగ్రహణమున, వాక్య నిర్మాణమున, శబ్ద ప్రయోగమున, సన్నివేశ సంవిధానమున, పానుగంటి వలన తెలుగు వచనమున కొక క్రొత్త పోకడ, తెలుగు రచనమున కొక క్రొత్త పుంత లభించినవి. పానుగంటి వ్యాసరచన పాఠకుల్ని ప్రోత్సహించుచు, హాస్య భంగిమముల ప్రదర్శించుచు పాఠకులను తన్మయత్వమును జెందించును. పాత్రోచిత సంభాషణములతో, యమక గమకములతో, అసాధారణ ధారావాహికతో, అఖండ లోకజ్ఞాన సంపత్తితో, అనుపమాన హాస్య ధోరణితో, అచ్చ [illegible] వలన, పానుగంటి రచన లాంధ్రవాఙ్మయము నలంకరించినవి. ఉపజ్ఞా సహితమగు నిట్టి యుత్తమశైలి యాతని వ్యక్తిత్వాత్మక శక్తికి నిదర్శనము. అతని రచనములో కొట్టవచ్చిన కొన్ని వాక్యములు మచ్చునకు దీసి చదివినను "ఇది పానుగంటివారిది" అని చెప్పగలిగినంతటి ప్రత్యేక వ్యక్తిత్వము గలది. నేటి తెలుగు రచయితలలో నిట్టి వ్యక్తివిశిష్టత గలవారు వ్రేళ్ళపై లెక్కపెట్టదగినవారే కలరు—ఈతని రచన ననుకరించుట కలవి గాదు.

సాక్షి యుపన్యాసముల ముఖమున వారికి విమర్శింపని సమాజము లేదు; ఖండింపని యనర్థాచారము లేదు; వెక్కిరింపని కుటిలవృత్తి లేదు; త్రొక్కని నాటక ఫక్కి లేదు; ఎత్తిచూపని మనఃప్రవృత్తి లేదు; తెగడని జీవితము లేదు; పొగడని సాంఘిక వ్యవస్థ లేదు; చూపని వాక్యరచనా వైచిత్రి లేదు; వదలని ప్రగల్భత లేదు. పత్రికలను మెప్పించుటకు దల్లి సాన్నిధ్యము చేసికొనుటలో "అతని కతండే సాటి." ఆనాడి పాత్రలున్నయూ జీవత్పాత్రములు. కర్మకుల మున్నగు గిరీశము వంటి పాత్రల సాక్షి సంఘమున జంఘాలశాస్త్రి పాత్ర సార్వజనీనత్వము సంపాదించినది.

పానుగంటి వ్యాసరచన యందలి లక్షణములు: 1. పద్యము సంగతివలె గద్యము కావ్యమున్నట్లు కల్పించుట, 2. పాత్రోచితముగా వారి సంభాషణ [illegible] గాదించుట...ఉదా: (పిఠాపుర వర్ణనమున) 'మాంధాతృ [illegible] మంటచే ధర్మశక్తి. మహోన్నతమగు మకుటచే రక్తి, మహారాజా స్థానముకుటచే భుక్తి నిపురము కౌపురము. 3. పామెతల యందును ఏమాదముల యతిప్రాస లప్రయత్నముగ రచనయందు భావింపజేయుట. 4. సంస్కృత సమాసముల నుచిత స్థలములలో నుపయోగించి, శైలికి యౌదాత్తి కల్పించుట. సమాసము లెంతదీర్ఘములైనను సులభముగా వర్తన్ము ర కల్పించుట 5. సమాసబంధుర శైలియైనను దనువగాలు విచ్ఛ కల్గింపకుండుట 6 విశేషణముల నొకదానివలె గూర్చి వర్ణ్యవస్తు విశేషమును ప్రస్ఫుటము చేయుట. ఉదా: నీ చేప్పుచున్న, గలిబి తస్కరత, నిర్భాగ్యపు బల్లరి చిలని యవితలి అసమ్మ సొంపమ్మ గారి చొప్పములందు సిద్ధకవిత్వమును జెప్పలేక మానివేసితిని. 6. ఉపమలను మాలికవలె నుపయోగించి యర్థము హత్తుకొనునట్లు చేయుట. ఉదా: వాణిదాసుడును, జంఘాల శాస్త్రియును, కోడి పుంజులవలె కాలు గావ్యము, గొర్రె పొట్టేళ్ళవలె తలలుకుంచి, బుసలుకొట్టుచు ఆబోతులవలె రంకెలు వేయుచు, మల్లురవలె తొడలు దట్టుచు సంజాటీ మైదానము వంటి వ్యాసపు గమనికలలో జేయు కలపుకొన సిద్ధమై. 8. అతి స్వల్ప వస్తువులను అత్యంత దీర్ఘ సమాసములతో వర్ణించి, విలక్షణత్వమునేని హాస్యము గూర్చుట జేయుట. ఉదా: శ్రీమాన్ మహామండలేశ్వర రాజాధిరాజ గండర గండాది బిరుదాంకితులైన శ్రీ కృష్ణదేవరాయల యాస్థాన మండలి నిర తత్రర పటీరపారద చంద్రికా పారదోద్గార జగద్విఖ్యాత యశోవాన్విత అష్టదిగ్గజ కవిదోషము—ఇది ఏకాంగ్రదేశ ముళక, ముష్కరణ, యూష్మ మహాపథ లోనిది. 9. రేఖా సాదృశ్యములైన గారికవర్ణనలచేత సంపూర్ణ రూపచిత్రము మనో వీథిని మెరయునట్లు చేయుట. ఉదా: సరస్వతీ సంపుటములను పట్టుకొని కంటి జోటతో ముందునకు లోవు చున్న ఆ భావావేశ తేజమే బ్రాహ్మణ ప్రభునితో పరిశీలించి గారి—ఇది సరస్వతీ పత్రికాధిపతి యగు కొచ్చెర్లకోట రామ చంద్ర వేంకట కృష్ణారావుగారి వర్ణన.

సాహిత్య వ్యాసములు : మానవల్లివారు

సాహిత్యవ్యాసములను గూర్చి చెప్పునప్పుడు వారిలో ప్రథములు, మహావిద్వాంసులైన మానవల్లి రామకృష్ణ కవిగారిని గూర్చియే తొలుత చెప్పవలసియున్నది. ఆంధ్ర పత్రిక ప్రథమ సంవత్సరాది సంచిక మొదలుగ, పదిపదునైదేండ్లును, భారతి పత్రిక ప్రారంభమువెనుక, నా వెనుక వచ్చినవారును, తమ యమోఘ ప్రజ్ఞతో మేలుసాహితీ విజ్ఞానమును ప్రదర్శించు వ్యాసరాజముల వాని నలంకరించిరి. భారతి పుట్టుటకు పూర్వమే ఆంధ్ర పత్రిక సారస్వతానుబంధమున వారు మహాకవి దండి, కాళిదాసు మున్నగు వ్యాసములు ప్రకటించిరి. అవి యావాటి ప్రాచ్యవిద్యా పరిశోధకులు తప్పక కన్నులు దెరువని కాలమున గణితములైనవి. 'శ్రీ కృష్ణకర్ణామృతము లీలాశుక కవి', అను వ్యాసము సాహిత్య వ్యాసములలో నెల్ల మకుటాయమానమైనది.

కవిగారి శైలి, సంస్కృతాంధ్ర పదబంధ పటుత్వము గలిగి, ప్రసన్న గంభీరమై నలయును. అట్టి శైలి యితరులకు నసాధ్యమై, వన్నెపడినది. వారి వ్యాసము లన్నియు నింతవఱకు నొక సంపుటముగ వెలువడకపోవుట సాహిత్యోపాసకుల దురదృష్టము.

వారి రచన కొక యుదాహృతి: "మయూరకవి వాగ్గుంఫనము మిక్కిలి ప్రౌఢమై, అర్థము గంభీరమై పాండిత్య వైదగ్ధ్యములకుఁ దావలమై, శబ్దరచన యతికఠిన బంధమై, యాక్షేపమై, ప్రతిపదరసగ్రాహి అయి యుండును. ఈతని కవితయందు రచనాపాటవముతోపాటు సందర్భశుద్ధియు, అర్థగాంభీర్యముతోపాటు శ్లేషవాదైదుష్యమును గలవు. పదగుంఫనము లలిత మధురమై, యర్థము ప్రసన్నగంభీరమై యనువాదమే మూలగ్రంథమని భ్రమింపఁజేయుట ప్రథమ క్లేశము. రెండవది మరొకానువాదము మూలచ్ఛందస్సునకు సాజాత్యముగా లేక పద్యాన పరిమితముగా త్వర్త జాతుల నేర్చుకొనుట. మూడవ క్లేశము. మూలపద్యములలోఁ గల ధ్వని విశేషములకు శాస్త్రాంతర రహస్యములును, చరిత్రాంశ సంఘటనలును, నైవధింపల నేకదేశ త్రితిసందాగమక విధానములును అనువాదమునకు దిమ్మలు. ఈ మూఁడును నమకరణములలో సాధారణలక్షణములు."

విమర్శనదృష్టి నడకుగుణికి వీరరాజుగారి సాహిత్యవ్యాసములు తీరుతీ గలవి. ఇవి విమర్శకులంగికే యందు వేర ముద్రితములై యున్నవి. నిగ్రహముగు రచన, భావవైశద్యము వీరి వ్యాసములలో ప్రామాణికములై యుండును

శ్రీ వేలూరి శివరామశాస్త్రి: విశ్వతోముఖప్రజ్ఞతో, మహావిద్వాంసులుగా, విఖ్యాత శతావధానులుగా, పేరుమిగిలిన కవికథకులుగా, విరాజిల్లి, తమ పేరులోనే, హరిహరాద్వైతసిద్ధిని సంపాదించిన భాషాసాహితీ విభూతులు శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు. వీరి వ్యాసరచన లాంధ్రభారతికి వెలలేని భూషణములు.

అతినిగూఢమును గంభీరమును నగు నద్వైత వేదాంతమును ఆంధ్రభాషలో నతిసులభముగ కరటి పండ్లోలిచి చేతికిచ్చిన రీతిని వివరింపగల సిద్ధహస్తులు శ్రీ శాస్త్రిగారొక్కరే. మాయావాదము, అరవిందదర్శనము మున్నగు వ్యాసములు వారి రచనకు దర్పణప్రాయములు. ప్రాచీన ఖగోళము మున్నగునవి వారి వైజ్ఞానిక ప్రతిభకు తార్కాణములు. ఉదాహృతి:

"కార్యము భవిష్యత్తు. కారణము భూతము, తిరిగి కార్యము వర్తమానము. కారణము భూతము. కావున కార్యకారణములే సువిభూత భవిష్యద్వర్తమానములు. కుమ్మరి ఒక కుండ చేయబోవుచున్నాడనుకొందము. అతడు మొదట నేమి చేయును? కుమ్మరి, నీరు, బూడిద సారెకోల మొదలగువానిని చేత్రకించి నుంచుకొనును. కుండకివి యన్నియు కారణములే. ఆరంభవాదు లీ కారణములలో మట్టిని మాత్రము సమవాయి కారణమని యందురు.

"ఈ సృష్టికి పూర్వము ప్రత్యక్షముగా కానుపించు వస్తువేదియు లేదు. నిత్యములగు గాలి నిప్పు నీరు మన్నుల పరమాణువులును దిక్కాలాకాశములును ఈశ్వరుడును లెక్కలేని జీవాత్మలును ఈ సృష్టికి పూర్వమున్నవి."

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ: శర్మగారి వ్యాసశైలి నవీనమైనది. మనసుమీఁద ముద్ర పడినట్లు చెప్పఁగల శక్తి దానికి గలదు. వాక్యములు చిన్నవైయు పటుత్వము గలవి. భావబంధురమైనవి. పదములు హాస్యముతో జాతీయతను ప్రకటించునవి. సారస్వతాలోకమున ప్రకాశితమైన వీరి వ్యాసములలో ననుకరణమునకు నలవి యని "రచనాశిల్పము" కలదు. కావుననే శ్రీ శర్మగారు వ్యాసరచయితలలో ప్రత్యేక వ్యక్తిత్వము గల మనీషి.

చారిత్రక వ్యాసము

చారిత్రక వ్యాసరచనమున కోవిదగ్రామణులు కొమర్రాజు వేంకటలక్ష్మణరావుగారు. పరిశోధకులు. సంస్కృతాంధ్ర మహారాష్ట్ర భాషలయందు విద్వాంసులు. వీరి వ్యాసశైలియందు సమత, సౌలభ్యములు సమానముగ నుండుటయే గాక ఎట్టి నిగూఢ, క్లిష్ట, గహన విషయము నైన నిష్పక్షపాతముగ, తేలికగ విప్పవచ్చును. వీరి శైలియందు నూతనత్వము నాపాదించు వైశద్యము గలదు.

చరిత్ర, శాసనములు, భాషాశాస్త్రము, కళ మొదలుకొని విజ్ఞానసర్వస్వము వఱకును వీరి వ్యాసరచన విస్తరిల్లినది. వివిధ విషయగుంఫితములగు వీరి వ్యాసములు సంపుటములుగా ప్రకటితములు.

చరిత్ర రచనలలో వీరభద్రరావుగారి వ్యాసరచన వాద ప్రతివాదములయందు నూతనత్వమున వెలుగొందుచుండును. పటుత్వము గలిగి సరళమగు రచన.

మల్లంపల్లి వారు: ఆంధ్రదేశ చారిత్రక పరిశోధనాచార్యులగు మల్లంపల్లి సోమశేఖరశర్మగారు చారిత్రక వ్యాసరచనయందు సిద్ధహస్తులు. శర్మగారు తొలుత చక్కని గ్రాంథికభాషలో వ్యాసరచన సాగించిరి. వీరి రచన భావోద్రేకము గల్గించి, పాఠకులకు మన చరిత్రయెడల సదభిమానము గల్గించును. అజంతా శిల్పములు, చారిత్రక వ్యాసములు, బౌద్ధయుగము చాల ప్రసిద్ధమైనవి.

కుందూరి ఈశ్వరదత్తు: సరసమును, వైశిష్ట్యమును గల శైలిలో చారిత్రక వ్యాసములు వ్రాయుటయందు కుందూరి ఈశ్వరదత్తుగారు ప్రత్యేక ప్రతిష్ఠ బడసినవారు. వీరి వ్యాసములన్నియు సంపుటముగా ప్రకటితము కాలేదు.

నేలటూరివారు: "కవిష్ఠ కాధిష్ఠిత కాళిదాసః" అన్నట్లు చారిత్రక వ్యాసరచనలలో డాక్టర్ నేలటూరి వేంకట రమణయ్యగారు వరిష్ఠులు. నిర్దుష్టమగు గ్రాంథిక రచనతో, నిండైన విషయసంపదతో నిశితమైన పరిశోధన దృష్టితో వీరి వ్యాసములు విరాజిల్లుచుండును.

సాహిత్యరంగము నందు వలెగాక, ఒక యుగమునకు సంబంధించిన చారిత్రక వ్యాసము లేక సంపుటము వెలువడు నవకాశము ఆంధ్రదేశచరిత్రకు, రాజమహేంద్రవరము ఆంధ్రేతిహాస మండలి వారివలన చేకూడినది. వారు ప్రకటించిన సంపుటములు వెలయించిరి. ఆ సంచికల సంపాదకులు చారిత్రక వ్యాసరచనయందు దిట్టలైన పేరుగలవారే గాని, సామాన్యులు గారు. ప్రతిభాశాలురు—సుప్రసిద్ధ చారిత్రకులు.

1. రాజరాజనరేంద్ర పట్టాభిషేకసంచిక: సంపాదకులు కీర్తిశేషులు శ్రీ భావరాజు వేంకటకృష్ణారావుగారు. ఇదియే యిట్టి వానిలో

వెంగీసంచికగా ముద్రితమైనది. 2. కళింగసంచిక : సంపాదకులు శ్రీ గాళ్లింపి సుబ్బారావుగారు. 3 కౌముదీసంచిక : సంపాదకులు డాక్టరు మారేమండ రామారావుగారు. 4. రెడ్డిసంచిక : సంపాదకులు శ్రీ బద్దాది అప్పారావుగారు 5. గౌతమీసంచిక : డాక్టర్ మారేమండ రామారావుగారు సంపాదకత్వము వహించిరి.

వ్యాసరచన—అచ్చతెలుఁగు

నవ్యాంధ్ర వాఙ్మయమున నచ్చ తెనుఁగున కూడ వ్యాసములు లేకపోలేదు. 'ప్రాఁదెనుఁగుఁ గమ్మ' అని పేరితో శ్రీ శేషగిరిరావు పంతులుగారు అచ్చ తెనుఁగున నొక వ్యాసమును వ్రాసియున్నారు. అది యొక లేఖ రూపమున, సంబోధనతో నున్నది. దానిని యుపవ్యాసమని, వ్యాసమని చెప్పవచ్చును. దీనిని తొలుత ప్రకటించిన సూర్యాంధ్ర సాహిత్య పరిషత్పత్రిక వ్యాసముగానే పరిగణించినది. (సూ. తె. సం. సంపుటము—2 పుట 274 1918)

"ఈ వ్యాసము పలుకుబడాంధ్ర భాషపైఁ గత్తిగట్టి పోరుచున్న కావు సాహేబు గిడుగు వెంకట రామమూర్తి పంతులుగారిచే రచియింపఁబడినది. పలుకుబడిభాష గ్రామ్యమని త్యజించువారికి యీ భాషకు మాదిరిగ నీ వ్యాసమును పంతులవారు రచించినట్లు తోఁచుచున్నది." ఇందలి రచనకు కొన్ని పంక్తు లుదాహరించెదను.

"అలుగకుము నాతోడ కలహాపు నీను విన్నవింతును. వినుము చెవియొగ్గి మీరు. తొంటి పెద్దల బాస పాతంపుబాస. సొంపు మించు పొంకము గల నొడువులు. వారలుఁబడు దవిలి, ఎక్కుఁగాఁ బోక కట్టె పంగెలి విసెఁగు ఒటువంపు వలతప్పలోని, పెద్దకయిరి గాంగ్రెంచు చెట్లఁ దిక్కుఁ గొండ్లలోని పక్కుబాణలు వదిలి, పెక్కుఁ జోతముల వలికిన మాటల నొగిఁ బ్రోవుసేసి, పసనుగాఁ దడిపియుఁ దిసికియు గుచ్చి, పండు లాదిగా నాగసుమములను టోలుదు నెఱసున్న అరసున్న విడిచి, యున్నియు నేర్పుమై కలియంగ దంచి, దంచిన యా ముద్ద పక్కపై నూటి. యొక్కకుంకులపోలె నుండలు సేసి, దానినిఁ దడిగూర్ల నింపనుంచి, యొక పిడికెలు దిప్పి యొల్లఁగా నేర్పు పదిలముగఁ బెట్టి యను ఒడికెను దాచి, తొలుత తిమతోడఁ బెరవసువారు పంతులు తీపార పలు అగొతిక నచ్చిలేని తియ్యఁగ నములుచుండెదరు.

"ఎన్నియు కట్టిన కట్టు ఉండెపెనరకే చదువు సానిని బోడి గానింత్రె యెంచు—చెప్పదొరలు నిజము నుతికి. ప్రాఁత ట్లయ్యరి పెద్దయుం బ్రోదోనుఁ గ్రొత్తపోరులు లేమి బ్రదికె దాము. ఇఁక కొన్ని వికు కపఁ దళ్ళం లికగ తెలియమిఁ బెద్దల యేమి సెప్పి ప్రాఁదొన వారాబ్యఁ జాటెంపరెర.

"కట్టుబొత్తాల నూచి వ్రాసిన బాస యెంత మిటేయయునది. తెనుఁగుఁ దెయ్యా? ఆలఁపుతో వాతికేన, చేతికి న రాద. కాపకి నా నేఁగి మాద తెప్పినవేని మిన్నుట నిల్లులేన మేటవిని, దప్పినాఁ బ్రాకంగఁ జగునె యెల్లరకు?"

"మంచిబతుకు" - అచ్చతెనుఁగు వ్యాసము: ఆదిభట్ల నారాయణదాసు. (ప్రమోదూత సంవత్సరాది సంచిక 291-297 పుటలు) ముచ్చటకుఁ గొన్ని వాక్యములు.

'చిన్న తమ్ముండులు, పెంగిన పెదలు, తను యాతనాగా, తమ కన్నపిల్లలు ముప్పదక్కము, లిగురువాపుకు తిరు మూగవాగా తమ పాటివారలుం దిట్టువాతల నమ్ముల నతికియుఁ నెమ్మి చేందియు నెవ్వరైన వానిఁ తనుకఁ జేసిన మేలు మఱువఁబో. యటువంటి మంచి వారి యొసఁగుల మిక్కిలి యడుకుతో నెల్లప్పుడుంట తగువారఁకు గుఱుతు. తొంగూర్పు సొమ్ము తన పుట్టిన యూరిలోనే వెచ్చించుట తన కింతో మేలు చేకూర్పును."

"నాయేలుక' - నారాయణదాసు. (శ్రీముఖ సంవత్సరాది సంచిక 289-292 పుటలు.)

'అన్నే నేఁ దలిపకొఁ జాలనప్పుడు నాకు కకైన యీగుంటి మింటదిమ్ముల కుట్టు విప్పి చెప్ప నా తరమా? ... నా తెల్వికిని మఱియు నా వడతిరు పరిపడకుండునయే యిపుడున్న పెద్ద చిక్కు గదా! ఇటు యిటి చిక్కు నుల్పులోని పెనిరువున బతుకుటకుఁ బలు దెతో నేను చేయదగిన పనులి రెండు. మొదటిది: చిన్న తప్పులఁగూర్చి బాసమిక తలంపులఁ దెంచుకొనుట. రెండవది: నా తలిదండ్రులు మొదలగు పెద్దలు చెప్పిన మంచినడవడి విడువక, యొజ్జ యుదుములంబ నేర్పిన నాతోటివారల నెఱమున నెన కీడు ఎలప పనుండుట. ఈ రెండు తెరువులే యివ్వగకైన నిప్పటికైన యెుడికి గము తెరువులని నా నమ్మకము. నా యెన్నికొన్న గొప్పవాల కొక్కపై నే నిల్లు వల్లడించిన వ్రాఁత తప్పులు నా యెలు వేల్పు ప్రోదు మన్నించి నా యెఱుక వలరించుఁగాత."

'మాటకారి లకుకొడు.' అనెడు నచ్చతెనుఁగు వ్యాసము, ప్రజోత్పత్తి సంవత్సరాది సంచికలో ప్రకటితము.

వ్యాసములు - చిత్ర రచన

శ్రీ మున్నంగి శర్మ: వ్యాసరచనలో చిత్రశాలను నిర్మించి, తెలుఁగు పలుకుబడికి భావబలిమి చేకూర్చిన మనిషి మున్నంగి. చిత్రశాలలో, వేదము, వీరేశలింగము, పానుగంటి. కాశీనాధుని మొదలగువారిని తన ప్రత్యేక రచనాపాటవముతో 'భారతి' నిధిని ప్రవేశించినాడు. వ్యాసుని కూర్పు, తిక్కన తీర్పు, కలిమికయి కాను, తెలుఁగు నాడులు. సమకాలీన కవులు మున్నగు వ్యాసములు మున్నంగి యెన్నికయైన రచనావిన్నాణమునకు దిన్నెలు. ఈతని రచనలో వాక్యములు చిన్నవి. అల్పాక్షరముల ననల్పార్థస్ఫూర్తి కలది. గద్యశైలికి పద్యపు వడితో, పద్యస్ఫురణమును తెలుఁగు పలుకుబడికి చైతన్యము కూర్చినాడు. మచ్చుకు క్రింది యుదాహృతులు:

'శ్రీ వేదము వేంకటరాయశాస్త్రి: దవ్వునకు ధియంకరుఁడు; దాపునకు అభయంకరుఁడు విమతులకు ప్రు; విద్యాసభాజనములకు చెలి; మాట పెద్ద, మనసు పేద. చదువక విడిచిన పంక్తియుండదు, చదివి గ్రహించిన యక్షరముండదు."

"శ్రీ కాశీనాధుని నాగేశ్వరరాయఁడు: జన్మమున ఆరాధ్యుఁడు; కర్మమున వైశ్యుఁడు; బ్రాహ్మణ వ్యాసము; క్షత్రియ ... ; వ్యవసాయమున కర్షకుఁడు; సంఘసేవయందు కంకణుఁడు;
"అడిగిన వానికి లేదన లేదు; అదరించినవానిఁ బొమ్మన లేదు'

“గ్రాసానికి లోటులేని చెల్లుబడి కా-నా-చీటికి గలిగినది.

“లౌకికుడు అలౌకికుడు; కార్యసాధనలో కాముకుడు; కర్తవ్యభోగించిన విరక్తుడు; లాలసత్వమును వశపరాయుండిన విజ్ఞుడు.

“భోగియై, త్యాగియై, యోగియైనాడు.

“నేడు అమృతాంజనము తెలియని యతిరాజ్యముగాని లేదు.”

సంపాదకీయములు

పత్రికా సంపాదకత్వమున ప్రత్యేక ప్రతిభను ప్రదర్శించిన వారిలో శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు, శ్రీ [illegible] గారు, శ్రీ ముట్నూరి కృష్ణారావుగారు, శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు ప్రత్యేకముగ గణింపదగినవారు. 7 నాగేశ్వరరావు పంతులుగారి యుదాత్త గంభీరశైలి, ఆంధ్రపత్రిక సంపాదకీయములు, సంవత్సరాది సంచికల ప్రస్తావనల మూలమున ప్రస్ఫుటమైనది. వారు సంపాదకీయ వ్యాస పరమేశ్వరులు.

నేడాంధ్ర సచిత్ర వారపత్రికలో లలితముగ, భావస్ఫోరకముగ, తెలుగుదనము ఉట్టిపడునట్లుగా రేఖామాత్రముగ, [illegible] ప్రదర్శింపబడుచు, తెలుగువెలుగులను దిద్ది తీర్చగల “తెలుగు వెలుగులు” శీర్షిక ప్రత్యేకముగా పేర్కొనదగినది. మచ్చునకు ముచ్చటగూర్చు నొక తునక:

“రాజాజీ రచనలను చూచి ముగ్ధుడై వారి సువాసింపబడటం సాగించాను. ఆ యుదాత్తుని పరికించి పలకరించాలనుకున్నాను. అది ప్రసాదించింది. ఆయన కవిగాయకవి. సాహిత్యమంతటి దారా ధారణ చక్రవర్తి. నా మనుమడుగారి నాయకుడు. రాజకీయాల్లో ఒక మాదిరి ఉదుగ పుణ్యం. బుద్ధిరహస్య రేఖల రమ్యత. పోయినదాన్ని గూర్చి విచారించక ఉన్నదాంతో సుఖించి ఆనందించేయ్యాలన్నది వేదాంతి.”

శ్రీ ముట్నూరి కృష్ణారావు: శ్రీ కృష్ణారావు-కృష్ణా పత్రిక అవినాభావసంబంధముగలది. సంపాదకీయ వ్యాసములలో ముట్నూరి వారిదొక ప్రత్యేక స్థానము. బంగాళీయ సంస్కృతిప్రభావము, వారి రచనలలో గోచరించినను శైలి నిదాత్తమే. భావబంధురమై నాటి దినము గలిగి నూతనత్వము ప్రదర్శించుచు. వీరినిగూర్చి పత్రిక యిట్లు వ్రాసినది.

“సర్వ విషయాలలోను సర్వ శాఖాంతరాలలోను సామాన్య జ్ఞానంతో కాక, కూలంకష పరిజ్ఞానంతో విమర్శించేవారు. రసావ్యాదనకు తెక్కలు విప్పి విహార్చిని పాంగము కృష్ణారావుగారు. రససిద్ధి పొందయడానికి విసుపు లేకుండా అందమైన వేసిన ఒక మూర్తి.”

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు: ఇటు కందుకూరివారి సుగంధ గ్రాంధిక శైలికి, అటు గిడుగువారి వ్యావహారిక భాషా శైలికి సంగమస్థలి నవనవోన్మేషమైనది, నవ్య విజ్ఞాన ప్రచార సాధనమైనది అయిన శైలి నార్లగారిది. అది వారి సంపాదకీయములలో, వారి వ్యాసములలో ప్రస్ఫుటమగుచుండును. కొంది మాటలలోనే గొప్పయర్థము గూర్చగలరు. కూర్పు నేర్పుతో కొవిదుల మనము నలరింపగలరు.

వ్యాసములు - వ్యావహారిక భాషోద్యమము

వారుకభాషలో వ్యాసములు రచించి, వ్యాకరణ నొకటికిగా దిద్ది తీర్చిన మనిషి గురజాడ అప్పారావు. వ్యావహారిక భాషలో సాహిత్య విమర్శనాత్మక రూపములైన వ్యాసములను రచించుటలో గురజాడ గురజాడయే!

గురజాడ రచనకొక యుదాహరణ: “చిన్నతనంలో తొమ్మ్లాట నేర్చుకుంటినము చేత లోకము నిరంగం చిక్కొటి రీతులను ఆటాడే మనుషుల పాత్రముల సొగసు కనిపెట్టినము ఆ సొగసు లేని మనిషే ఉండడు. స్నేహము, ప్రేమా, అనాది అయినప్పటికి పరిశ్రద్ధగా వుంటే రెండు జలములు వగనిమీదికి తిప్పి కాంచితే రంగసొగసులు బయలుదేరితివి—అయినా అనీ అంతకొంతలో అంతా ఏకనలుపే.”

గిడుగువారు: వ్యావహారిక భాషను స్థిరస్థాయిని గా నొనర్చి, యుభిన తాగమగాననులైన రామమూర్తి పంతులుగారు వ్యావహారిక రచనలోనే వ్యాసములు వ్రాసి యాంచనకు మార్గదర్శకులైనారు. వారి “తెలుగు” పత్రికలో మొదట వ్యాసరూపములుగా వెలువడిన—ఆంధ్ర పండిత భిషక్కుల భాషా భేషజము—అను శీర్షికతో వారి గ్రంథరూపమును దాల్చినది. వారు సూర్యరాయాంధ్ర నిఘంటు ప్రథమ సంపుటము పై వ్రాసిన సమీక్షా వ్యాసము చాలా గొప్పది. అందలి రచన మనోహరముగా చమత్కారముగా నుండును. చూడుడు: “ఈ రకమైన వ్యావహారిక భాషానిఘంటువులు, జవాభా పట్టీలవలెను గైలుటెల్లి రాకపోకల క్రమములవలెను, జేకపంచాంగములవలెను పుష్పాలు కాయలు పండూ పంటకములు కాని గతేకొత్తగా ఉండకపోవు. పంతులవారు విశ్వామిత్ర గోత్రులైనా సంకల్పమాత్రాన మరొకరి యింగ్లీషు నిఘంటువువంటి ఆంధ్ర నిఘంటువు పుట్టించగలరా?”

శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి: ఆంధ్రతన కవులగురువులగు చెళ్లపిళ్ల వారు—‘గిడుగా పిడుగా’ అను వ్యాసముతో మొదలుపెట్టి, కొత్తకొన్ని గడియల పర్యంతము, వర్తమాన వ్యావహారిక భాషను సంస్కృతముగా వ్యాసములు వ్రాసియున్నారు. ఆ శైలి పటిష్ఠమైన వ్యావహార పాళిలో ఉదాత్తముగా నుండును. వెంకట శాస్త్రిగారి మూలమునకే, వ్యావహారిక భాష వ్యాప్తి చెందినదనుట అతిశయోక్తి కాదు. 9

కవి పరమేష్ఠియగు చెళ్లపిళ్ల వారి పద్యకవితాధార యెంత యుజ్వలముగ నాంధ్రావనిని ప్రవహించినదో అదేరీతిని వారి గద్య

7. క్రీ. శ. 1929 వ సంవత్సరమున, ఆంధ్రపత్రిక, కృష్ణా పత్రికలకు సన్మానము చేసిన సందర్భమున శ్రీ నాగేశ్వరం పంతులుగారు, ఆను సంపాదకత్వమున ఏపోయముఖాలైన, శ్రీ అనపల్లి నారాయణరావు గారిచే వారిపాత్రము, చెల్లా శివగిరిరావు గార్లను ప్రత్యేకముగా ప్రశంసించినారు.

8. గురజాడ వ్యాసరచనను విశాలాంధ్ర వారు ప్రకటించిరి.

9. వెంకటశాస్త్రిగారు వ్రాసిన వ్యాసములు అప్పులో పసుపైనాటి కలపు లగునని మాటలల ఆరి పనిలో తెలుపుచు చెప్పినారు. (మూ. వారంగి - ఫిబ్రవరి సంచిక)

వ్యాస ప్రమాణాలను, భాగవత వ్రతి కొమ్ముఖమున, చమత్కృతముగ పాటి వాఙ్మయ ప్రపంచమును పావనము చేసినది. వారి యింత మాహాత్మ్యము. వ్రతిమం ధరత్వము, లోకోత్తర విజ్ఞానము, కించి గున్నలిత కావ్యము వారి కలయికకు విధేయములై, వారి వ్యాసములయందు, వారి మూర్తిని సజీవముగా మనకు ప్రదర్శింపజేయుచున్నవి. గ్రంథ విస్తరభీతి నుదాహరణముల నీయజాలకుంటిని. వారి తుదిరచన 'భారతి' యే ప్రకటించినది.

శ్రీ ప్రభాకరశాస్త్రి: తొలుత వ్యాసములు గ్రాంథిక భాషలోనే వ్రాసినను, నవ తేటతెనుగున జిగిబిగి గలిగి తేనెవంటి కారముతో నొప్పుచుండెడివి. కాని తరువాతి పాండిత్య ప్రకర్ష చేత, నిశిత ప్రజ్ఞ చేత గిడుగువారి వాదము నామోదించి వ్యావహారిక రచన చేసినారు. వారి వ్యాసములలో కొన్ని మాత్రము ముద్రితములైనవి. అవి మూడు సంపుటములైనవి: (1) తెనుగు మెఱుగులు (2) మీగడ తరకలు (3) సింహావలోకనము.

శ్రీ పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి: వ్యావహారిక భాషలో వ్యాసములు వ్రాసినవారిలో పంచాగ్నులవారు ప్రథమ గణ్యులు. వారి సద్యసాహితీ సమితి ప్రథమవార్షికోత్సవమునకు అధ్యక్షత వహించి, అధ్యక్షోపన్యాసము వ్యావహారిక భాషలోనే కావించినారు. వారు గిడుగువంతులుగారి యభినందన సంపుటమున వ్రాసిన "ప్రాకృత గ్రంథకర్తలూ-ప్రజాసేవానూ" అనే వ్యాసము వారి వాగుపన్యాస భాషా శైలికి ప్రశస్తమైన యుదాహరణము.

మల్లంపల్లి సోమశేఖర శర్మ: సుప్రసిద్ధ చారిత్రకాచార్యులు మల్లంపల్లివారు తొలుత గ్రాంథిక భాషలో వ్యాసములు వ్రాసినను, నారాయణ వ్యావహారిక భాషావాదమును చేపట్టి, ఆ భాషలోనే వ్రాయుచున్నారు. నిడదవోలు శ్రీ వేంకటరావుగారి అభిప్రాయము నిట్లు పొందుపఱచుచున్నారు: "శర్మగారి రచన రచనమనోహరమైనది............ కాని వ్యావహారిక భాషావాదు తం టెను పాలలోని పాండు శేషమును బోలి, విరి రచనల నీ వ్యావహారిక భాష కళంకితము చేయుచున్నది."—(భారతి రజతోత్సవ సంచిక 16 పుట.)

స్మృతికా ప్రాంగణమున నే, జీవితస్మృతులను గ్రుచ్చుచున్న ఇగూపురి వ్యావహారిక వ్యాసరచనను ని సందర్భమున ప్రశంసింపుట భావ్యము. విరికాపురాలో నొకగా, 'సాహితి సుగతుని స్వగతము' తోను, రెండవవారు, "అవీ ఇవీ"తో అను దినముల పాఠకులకు విందు నిచ్చుచున్నారు. చక్కని చిక్కని వ్యావహారిక భాషలో నమత. జీవము, తెలుగుదనము ఉట్టిపడునట్లుగా, భావ స్ఫోరకముగ సాహితీవరేణ్యుని పేరిగదన భాసిల్లును. విరిగూపురి రచనలు రెండుదిక్కులుగా స్మృతికా ప్రపంచము ప్రశస్తికెక్కినవి." సాహితీ సుగతుని స్వగతము"నుండి ఒక ఉదాహరణ: "మాలికతను సదింపు చేయుచుండవచ్చు. సదింపు చేయుదానికి సూక్ష్మతర పరిశీలన, శ్రద్ధగా ఔదార్యం ముఖ్యమైన అర్హతలు. అప్పుడే మాలికత ఏ గూడెంలో, ఎంత మోతలలో ఉందో గుర్తించి గౌరవించడం సాధ్యమౌతుంది.

" ఈ అనుశీలనను సాహిత్యరంగానికి-అందులోను ఈ శతాబ్దాపిక సాహిత్యమే అన్వయించి కొన్ని నేటిపాత్రలను పరిశీలిస్తే వాటిలో ప్రాచీనపాత్రల పోలికలు - వాలకాలు కనిపిస్తాయి. అంతేనా, కొన అవి మాలికాలు కాకపోవు గిరీశంలో శకారుడు గిరీశలు కొడుకూ వుంటాడు మనుసు వాణిలో వసంతసేనవాణి వినిపిస్తుంది. ప్రతాపరుద్రీయం యుగంధరునిలో భాసుని యౌగంధరాయణుడు భాసిస్తాడు. అంతేనా, కొన, అవి వాటికి నకళ్ళగానూ కి?"

"అవీ ఇవీ" శీర్షికలో దర్శనమిచ్చే విద్వాన్ విశ్వం వచన రచనకు ఒక్క ఉదాహృతి:

"ఆయనలోని సూక్ష్మబుద్ధిత్వం అన్నిటికన్నా నన్ను ఆకర్షించి వేసింది. రాజర్షిలాంటి ఆయన ఆధ్యాత్మిక జీవితం నాకు తెలుసు. కులపతిలాంటి ఆయన పాండిత్య ప్రశస్తి నేనెఱుగుదును. ధీరుని లాంటి ఆయన రసప్రజ్ఞ నాకు తెలిసినదే. శాపవాలు మొదలు చాటువులదాకా వీకరించి వ్యాఖ్యానించి వ్యక్తీకరించిన ఆయన చరిత్రాది పరిశోధనల లోతులు నాకు పరిచితమైనవే. కాని ఈ అన్నిటికన్న ఆయన ఆర్ద్రహృదయం నన్ను విస్మయుని చేసింది."

సాహిత్యవ్యాసములు—పత్రికలు

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక, ప్రత్యేకము సాహిత్య వ్యాసంగమునకే జన్మించినది. అది యొక యేడాది తప్పక వెలువడుచున్నది. అందు ప్రథమమూర్తిమున ప్రకటితములైన వ్యాసములన్నియు నమూల్యములు. ఈ నాటివారి పరిచితములు-చూడుడు

1 కేవలకవిత్వము—కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారిది. ఇది సంస్కృతాంధ్ర భాషలలోనే కాక, ఇంగ్లీషు ఉర్దూ భాషలలో కేవలయున్నదని నిరూపించిన ప్రశస్తవ్యాసము.

2. భారతీకవులు - నన్నెచోడుడు - తంజనగరము దేవరాజ సుధి తెలుగువ్యాకరణయతిలలో దేవరాజసుధిమతము కొక ప్రత్యేక శైలి యున్నది. తెలుగు పలుకుల సొంకము, నుడి కొరము సొంపు, సమతి యుంగు కొనబడును. కవిపకు సంస్కృతపదముల సమ్మేళనము జిగిబిగితో నుండును.

" కవిని రచనలయందు, శృంగారరసము సొంగారివలె రసము పారముండదు. శబ్దములు సుగ్రీకించి దిద్దినట్టి సంస్కృత సమాసధారలు గంగాయమునలవలె మించియుంచుకొని పారవు. తిక్కన వలె నచ్చతెలుగు సాగించుట యుండదు, సుద్ధతెలుగు పదగుంభనము యుండే యుతనికిం గన్న. రసము ధింకమునందు గన్నవిసెను. నుడి కొరవు ధింకమున సటువంలెగా."

3 తెలుగునందలి దేశ్యాన్యదేశ్యపదజాలము: తి. సు. సుబ్బ గోటింపిళ్ళె. అన్యముచే తమిళులకు యెక్కువ సంపర్కముచేత తెలుగు సాహితీ క్షేత్రయోధుడు శ్రీ పిళ్ళె ద్రావిడభాషా తత్త్వమును సలుగదేంట్ల క్రిందనే చేయుంచు చక్కగా నిరూపితమైనది.

4. ఆంధ్రచ్ఛందస్సు, వరుల చినసీతారామస్వామిశాస్త్రి గారు.

5. ఆంధ్ర - తద్విశపతి - 6. తెలుగు సొంపు 7. పాశ్చాత్య విజ్ఞాన సమితులు విమర్శన పథకము. ఇవి యన్నియు, సాంఖ్యభాషా విమర్శక తత్త్వమును విశదీకరించు ఉత్తమ విమర్శక వ్యాసములు. మహాకవి శ్రీ కాశీభట్ల కృష్ణరాయశాస్త్రి రచితములు.

8. పరిషత్తువారు 1933లో రజతోత్సవ సంచిక ప్రకటించిరి. అందు—సామగంటి పార్థసారథిరాయణింగారి ఆంధ్రాంకములు అనునది ఉత్తమ వ్యాసము.

9. కంబమహాకవి జీవితము—ప్రసిద్ధ తమిళ రామాయణకర్త కంబమహాకవి చరిత్ర. తి. సు. సుబ్రహ్మణ్యంపిళ్ళె రచితము. కంబని చరిత్ర తెనుగునకు తెచ్చుట కిదియే ప్రథమము.

ఇక సాహిత్య వ్యాసము లీక్రింది విశేషించిన సన్మాన సంపుటములలో చాల గలవు.

1. వ్యాస సంగ్రహము—శ్రీ గిడుగు రామమూర్తి పంతులుగారి సప్తతిపూర్తి సమయమున సమర్పింపబడినది. ఇదొక భాగము తెలుఁగు.

2. మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి సన్మాన సంపుటము.

3. అయ్యంకి వేంకటరమణయ్యగారి సన్మాన సంపుటము.

4. కళాప్రపూర్ణ జనమంచి శేషాద్రిశర్మగారి సన్మానసంపుటి.

5. త్రిలింగ రజతోత్సవ సంపుటము.

6. భారతి రజతోత్సవ సంపుటము.

7. శ్రీ వావిళ్ళ వేంకటేశ్వరశాస్త్రిగారి షష్టిపూర్తి మహోత్సవ సంచిక.

8. శ్రీ మాడపాటి హనుమంతరావు సన్మానసంచిక.

9. శ్రీ కల్లూరి సుబ్బరావు సన్మాన సంచిక.

వ్యాసరచన కల్పకమున కభంగముగా దోహదము గల్పించినది ఆంధ్ర పత్రిక సంవత్సరాది సంచికలు. 'భారతి' అనునది రెండవ దనుట సత్యోక్తియే. వీనియందు ప్రకటితములైన వ్యాసములు కొన్ని గ్రంథరూపమున ముద్రితమైన వాటివలెనే యింకను నిలుచుచున్నవి. ఇట్టి వానిలో కొన్ని యైనవి:

శ్రీ పెండ్యాల వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రిగారి వ్యాసములు. సంవత్సరాది సంచికలలో - ఆపస్తంబుడు - భారతిలో వేదకాలపు స్మృతికాలపు పురాణకాలపు వ్యవసాయచరిత్ర - మన ప్రాచీన వైదిక సంస్కృతిని వివరము చేయునవి.

శ్రీ ఒంగోలు వెంకట రంగయ్యగారి వ్యాసములు మన ప్రాచీన సంప్రదాయములు, సంస్కృతికి సంబంధించిన వివిధ వైజ్ఞానిక విషయము లెన్నియో యీ వ్యాసముల గాన నగును.

శ్రీ గొబ్బూరి వేంకటానంద రాఘవరావుగారి వ్యాసములు: నక్షత్రమండలము అను పేర వెలసిన హైందవశాస్త్ర గ్రంథములు మున్నగు వైజ్ఞానిక వ్యాసముల నెన్నియో, రాఘవరావుగారు భారతి నలంకరించిరి. వీరి వ్యాసముల యందలి విశేష మేమనగా ఖగోళ శాస్త్ర, జ్యోతిష సంప్రదాయములను, మన యాంధ్రసాహిత్యముతో సమన్వయించి చెప్పుట. సాధారణముగ మన ప్రబంధము నుండియే యుదాహరణ లీయబడుచుండును. భారతి రజతోత్సవ సందర్భమున, కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు రాఘవరావుగారినిగూర్చి ప్రశంసించుటయే వ్యాసవిశిష్టతకు తార్కాణము.

విశ్వనాథవారనగనే మనకు, 'నన్నయ ప్రసన్నకథాకలితార్థ యుక్తి' జ్ఞప్తికి రాకమానదు. మహోత్తమ సాహిత్య విమర్శ శైలిలో గణ్యత వహించిన యీ వ్యాసావళి, భారతిలోఁ దొలుత ప్రకటితమై యీ వెనుక గ్రంథరూపమున వెలువడినది.

పూర్వపు సంవత్సరాది సంచికలలో కొన్ని కొన్ని వ్యాసములు ఆయా కవుల విశిష్టతను ప్రప్రథమమున లోకమున వెల్లడించుటకుఁ బాగాఁ దోడ్పడినవి. దుందుభి సంవత్సరాది సంచికయందు ప్రకటితమైన శ్రీ బండారు తమ్మయ్యగారి "పాల్కురికి సోమనాథ మహాకవి" యను వ్యాసము, ఆంధ్రగ్రంథముల యందు బసవపురాణ పండితారాధ్య చరిత్ర ప్రకటనలకు హేతువై సోమనాథుని ప్రతిభా విశేషముల నాంధ్రదేశీయులకు వ్యక్తపరచినది.

ఇంకను నా యీ సంవత్సరాదిసంచికలలో ప్రకటితములైన దువ్వూరి రామిరెడ్డి సాహిత్య వ్యాసములు కవికోకిల సారస్వత వ్యాససంపుటముగను, బసవరాజు అప్పారావు వ్యాసములు ఆంధ్ర విద్య చరిత్రముగను రూపొందినవి. ప్రసిద్ధ వాఙ్మయ విమర్శకులు కొమర్ల అచ్యుతరావుగారి వ్యాసములు భారతిలో తొలుత ప్రకటితమై, ఆ వెనుక విజయనగరసామ్రాజ్యాంధ్రవాఙ్మయగ్రంథముగా రూపొందినవి.

చిరకాలము నిలువక, కొన్ని సంవత్సరములు మాత్రమే నిలచిన పత్రికలలోని కొన్ని వ్యాసములు నేడు విస్మృతప్రాయములైనవి.

సారస్వత సర్వస్వము: తెనాలి. ఎల్లూరిపాటి రామభద్రదయాళులుగారు దీని సంపాదకులు. అమితవ్యయముతో నీ పత్రిక రెండేండ్లు నడచినది. ఇందు శ్రీ అనంత సాంఖ్యాయనశర్మగారి ఆంధ్ర సాహిత్యపరిషదుపన్యాసము (ఈ పరిషత్పత్రికలో ప్రకటితము కాలేదు.) (పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారి రాజశేఖర మహాకవి కావ్యమీమాంస, కాళిదాసుని నిరంకుశత్వము, జంధ్యాల శివన్నశాస్త్రిగారివి.) ఇట్టి యపూర్వవ్యాసములు గలవు. మఱియు భారతమునకు లక్ష్మీపతిగారి సభాపర్వవ్యాఖ్యానము నిందు ప్రకటితము.

విభూతి: ఇట్లే శ్రీశ్రీ ఉదయగిరి వీరభద్రదీక్షితులుగారు ప్రకటించిన విభూతి పత్రికలో శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారి రామాయణ వ్యాసము మున్నగు నమూల్యవ్యాసరచనలు వెలువడినవి.

త్రైమాసములు శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారి త్రిలింగ పత్రికలో (37 సంపుటములు) సాహిత్య వ్యాసములు చాల గలవు.

'ప్రతిభ' 'కిన్నెర' 'ప్రబోధిని' పత్రికలయందు ప్రాచీన, నవీన సాహిత్యమునకు సంబంధించిన వ్యాసములు పెక్కు గలవు. ఇట్లు పత్రికలే గాక కట్టమంచి వారి వ్యాసమంజరి, విస్సావారి వ్యాసావళి, శ్రీ నండూరి బంగారయ్యగారి శాకుంతల విమర్శన వ్యాసావళి, బూర్గులవారి వ్యాసముక్తావళి మన కందుబాటులో నుండుట ముదావహము.

ఇట్లే మానవల్లి, పంచాగ్నుల, పెండ్యాల మొదలగు సహృదయుల వ్యాసరచనలను నా వ్యాసములను వారసులైన, ఆంధ్ర పత్రిక సంస్థవారు త్వరలో నే ప్రకటింతురు గాక!

ఇంకను నా దృష్టిపథమున బడనివానిని దెలిపిన కృతజ్ఞతతో నిందుచేర్చెదను.

ఇందు ప్రధానముగా సాహిత్య వ్యాసముల గూర్చిన చర్చయే గలదు. కాలక్రమము స్థలాభావమున. భాషాశాస్త్ర, చిత్రలేఖన, శిల్ప సంప్రదాయములను గూర్చిన వ్యాసములను, ప్రాచ్య పాశ్చాత్య వైజ్ఞానిక, వేదాంత, దర్శనాది విషయిక వ్యాసములను గూర్చి తెలిపితిని.

ఇట్లు వ్యాసములను గూర్చి చెప్పబూనిన అది వ్యాస భారతమంత గ్రంథమగును. మొదట నేనాంధ్రపత్రిక భారతి మరికొన్ని యితర పత్రికలలోని వ్యాసములు వర్గీకరణము చేసి వ్రాయుటకు నుద్యమించితిని. కాని యిప్పటికే వ్యాసము పెద్దదియైనందున దానిని విరమించుకొనవలసిన యావశ్యకత యేర్పడెను.10 'శతరూపం భారతి' అనునట్లు నూరేండ్ల తెలుగు వ్యాసరచన సమగ్ర చరిత్రమును నాంధ్రలోకమున కందింపగలను.

ఇట్టి మహాకార్యమునకు బూనుకొనుటకు నాకీ వ్యాసరచన మూలమున నవకాశము గల్పించిన శ్రీ ఆంధ్రపత్రికా సంపాదకులకు నా మనఃపూర్వక కృతజ్ఞతా వందనము లర్పించుచున్నాను.

---

10. పైకారణముచేత యీనాటి సుప్రసిద్ధ వ్యాసరచయితలను పేర్కొనలేకపోయితిని. విజ్ఞులు మన్నింతురు గాక.

ఊరి చివర యిల్లు

శ్రీ బాలగంగాధర తిలక్

హోరున వర్షం కురుస్తోంది. ఆకాశమంతా నల్లమైన నల్లని మబ్బుతో నిండివుంది. ఊరికి చివరగావున్న ఆ పెద్ద పెంకుటిల్లు వర్షంలో మరి ఒంటరిగా నిస్సహాయంగా కన్పిస్తుంది. దూరంగా వంగిపోయింది. గోడలనుండి పెద్దపెద్ద పెళ్లలు విరిగిపడిపోయాయి. కాలంతో ప్రయాణించిపోయే కాలానికి. ప్రశ్నార్థం నుండి తిరస్కరిస్తూన్న అనాది [illegible] చిహ్నంగా నిలిచివున్నది ఆ యిల్లు.

ఊరికంత దూరంగా ఆ యిల్లెందుకు వుందో ఎవరికీ తెలియదు. కొత్తగా చూసేవాళ్లు ఈ యింట్లో ఎవరూ నివాసం వుంటారని అనుకుంటారు. కాని [illegible] చూస్తే ద్వారాలకి కిటికీలకి తలుపులూ, తెరలూ వేసివుంటాయి. ఇటూ అటూ [illegible] పొదలు పరుచుకుని వున్నాయి. అక్కడక్కడ పెద్దపెద్ద చింతచెట్లూ గున్నమామిళ్లూ కూడా భారంగా భూమిమీదకు వంగి వున్నాయి. వారంరోజులనుంచి వర్షం అవిరామంగా ఏకధారగా కురుస్తూన్నందువలన ఆ ప్రదేశమంతా జలమయమైపోయింది. పొలాలన్నీ నీటిలో మునిగిపోయివున్నాయి. [illegible] కొన్నిచోట్ల నీటిపైకి కనబడుతున్నాయి.

సాయంత్రం నాలుగుగంటలయినా నల్లని మబ్బుల మూలాన్ని చీకటిపడిపోయినట్టు వుంది. ఇంట్లో చీకటి మరీ చిక్కబడుతోంది. ముందువసారాలో ముక్కాలిపీటమీద ఒక యువతి కూర్చుని కిటికీలోంచి ఎదురుగా వున్న రోడ్డుకేసి చూస్తూవుంది. ఆమె అలాగ చాలాసేపటి నుంచి చూస్తోంది. [illegible] ముప్ఫై సంవత్సరాల వయస్సుంటుంది. తెల్లని చీర కట్టుకునివుంది. ఆమె చూపులో [illegible] ఏ విధమైన సంతోషం కాని లేదు. శూన్యంగా నిర్లిప్తంగా ఉన్నాయి ఆ చూపులు. ఎదురుగా వున్న వర్షదృశ్యం ఆమెలోని దిగులుని మరింత ఎక్కువ చేస్తోంది. రోడ్డంతా గతుకులతో గోతులతో అసహ్యంగావుంది. గోతులన్నీ బురదనీటితో నిండివున్నాయి. రోడ్డుకి యింటికి మధ్యనున్న పల్లపు నేలలో వర్షపునీరు చేరుకుని చిన్న చెరువులా తయారయింది.

ఆమె అలాగ చాలాసేపటినుండి చూస్తూ కూర్చునివుంది—గంటనుండి రెండుగంటలనుండి—బరువుగా బరువుగా దీనంగా దిగులుగా—చూస్తూవుంది [illegible] వర్షం పడుతూ [illegible] సూటిగా [illegible] వర్షం ధారలు [illegible] నేలమీదకి పడుతోంది. మధ్య మధ్య వర్షపు జోరు తగ్గుతోంది. కాని అంతలోనే హెచ్చిస్తోంది వర్షం [illegible] గాలికూడా [illegible]...విసురుగా వీచే చలిగాలికి తగలకుండా ఆమె వొంటిమీదికి పైట లాక్కుంటోంది. మొహాన పడిన ముంగురుల్ని చేతివేళ్లతో వెనక్కి నెట్టుతోంది.

ఇంటిలోపలనుండి నడవాలోకి ఓ ముసలి కనిపించింది. ఆమె దేహంలో ఎక్కడా రక్తమూ మాంసమూ వున్నట్టు లేదు. చర్మం ఎండి ఎముకలకి కట్టి లాగినట్టుగా వుంది. మొహం వికృతంగా వుంది. నోరు పెద్దదిగా అసహ్యంగావుంది. గుంటలాంటి కళ్లు ముడతలుపడిన రెప్పల సందుల్లోంచి [illegible] తెల్లని పురుగుల్లాగ కదులుతున్నాయి.

ముసలిది యువతిని కొంతసేపు పరీక్షగా చూసింది. నాలుగడుగులు వేసి ఆమె దగ్గరగా వచ్చింది. చిన్నగా దగ్గింది. యువతి ఆమె రాకని గమనించలేదు. ముసలిది ఆమె భుజంమీద చెయ్యివేసి 'ఇదేమిటలా [illegible] లోపలికి పోయి పడుకో. ఎవరికి చూస్తావిలాగ?' అంది. యువతి మాట్లాడలేదు.

'నీకు చెప్తున్నాను [illegible] వచ్చిందంటే [illegible]. లే, లోపలికెళ్లి పడుకో.'

యువతి కిటికీలోంచి నిశ్చలంగా రోడ్డువైపే చూస్తూవుంది.

'నా మాట వినవే. ఎందుకని [illegible]. ఎప్పుడేనా విన్నావు కనక. పోనీలే నా కెందుకు' అంటూ ముసలిది లోపలికి వెళుతూ వెనక్కి తిరిగి 'కాఫీ తీసుకురానా పిల్లా?' అని అడిగింది.

'వద్దు' అంది యువతి. ఆమె గొంతులో కూడా అదే శూన్యత, అదే [illegible].

ముసలిది గొణుక్కుంటూ లోపలికి వెళ్లింది. మళ్లీ ఓ నిముషంలో తిరిగి వచ్చింది.

'[illegible] పిల్లా కొంచెం టీ చేసి తీసుకురానా' అంది.

'ఊఁ' అంది యువతి ముక్తసరిగా.

'[illegible]' అంటూ ముసలిది లోపలికి వెళ్లిపోయింది. వాన ఎక్కువయింది. వానతో పాటు గాలి ఉధృతంగా వుంది. [illegible] కిటికీలు తలుపులు [illegible] కొట్టుకున్నాయి. దూరంగా ఉరుములు మెరుపులు.

పది నిముషాలలో ముసలిది చేత్తో టీ కప్పు పట్టుకుని వచ్చింది. యువతికి ఎదురుగా వున్న కిటికీలో పెట్టి 'తాగు పిల్లా తాగు. [illegible] టీ నీళ్లు చాలా మంచివి.' అంది. యువతి విసుగ్గా ఆమెకేసి చూసి తల పక్కకి తిప్పుకుంది.

'వచ్చేవాడికోసం [illegible] పిల్లా. [illegible] వాడికోసం బెంగెట్టుకుని ఏడ్చేదాన్ని ఎప్పుడూ చూడలేదు.' అంది ముసల్ది.

ముసలిది ఆగి ఆగి నిలిచినిలిచి మాట్లాడుతుంది. మాటల్ని [illegible] తిరుగుతూన్నట్టు అనిపిస్తుంది. కీచుగా వున్న గొంతు వొంటిమీదపడి ప్రాకుతూన్నట్టుగా [illegible]

'నాక పరిచితమైనట్టుగా యిటువంటి జ్ఞాపకం వస్తాయి. కావల్సిన వాళ్ళకోసం దగ్గరవాళ్ళకోసం ఎదురుచూస్తూనే వుంటాం. వానలో తడిసి ఉంటారేం పిల్లా ఉండరేం—నాకు తెలుసు. అయితే అటువంటి ఆలోచనలవల్ల లాభం వుండదు పిల్లా. వానంటే భయం నాకు. వానొచ్చిన వానొచ్చిన...' అంటూ ముసలిది ఆగింది. ఆమె కళ్ళల్లో కోపం నుసి లాగా కుండబోయి మాడిపోయింది. 'ఎందుకీ యీ విచారం వచ్చినవాడికోసం. అసలు నీకు పిలలెందుకే తెలియదక్కా సానిది కనీ. అనుమానం కలగ్గానే ఏం చెప్పావు నీవు. ఎవరికలదానిదగ్గర ఆలోచనలున్నాయి తీసుకోస్తానంటే విన్నావా? నువ్వేంగాను వింటావులే నా వనాకీ అలాగ పుట్టాడు అర్ధాయుష్షువేసిన—ఇలాగ మూడు నెలలకే చచ్చాడు.'

యువతి కళ్ళల్లో బాధ ఆకాశంమీద నల్లని మబ్బులాగా కమ్ముకుంది. ముసల్ది వూరుకోలేదు.

'నీ వయస్సులో పిల్లలు పుడితే ఆకలి ఎక్కువ చూస్తావే యీ రోజుల్లో. వొంటికి కొరువుపోయాక ఏడింటో నవ్వు అంతే.' అపహాస్యంగా నవ్వింది ముసలిది.

'పోద్దువ్వయ్యి' అంది యువతి కోపంగా.

'పోస్తాను పోస్తానులే. నాగా చూసుకుంటే నవ్వు కేనా ఆడుక్కు తినాలివుండగా. ముసలిముండనైనా ఆపైను నాకు బుర్రలో తెలివున్నాదే పిల్లా.'

ఓ నిముషం ఆగి ముసలిది. 'ఇదిగో పిల్లా నీకొక్కదానికు పుట్టే నా శాపం కల్పి అడిగాను. ఆ వంటి నాపపిల్లలు బతికరని తిరగని చెప్పింది పోడ. ఒక తండ్రీ ఒక తల్లీమూ లేని ముదనష్టపు పిల్లలకి దేవు శాపం వుంది, శాపం. నీకొక్కదానికే కాదు. ఈ యింట్లో ఎప్పుడూ ఏ పిల్లాడూ పుట్టి బతికివుండలేదు.' అంది.

యువతి భయంతో ఆశ్చర్యంగా చూసింది 'నిజంగానా? నిజంగానా అవ్వా?' అని అడిగింది.

'ఆ భయమే వద్దన్నాను. నీ తరువాతే అందరూ వుంటే భయపడిన ఆపదాన్ని చేసాగను. ఇప్పుడు వాళ్ళెవరూ లేరు... పోతే యింకెప్పుడే పిల్లా. వచ్చిన ప్రతివాణ్ణి పెళ్ళికోసమే వు. ఎవరో ఒక జమానాయింట కాని నీకు వచ్చేది... ఆనగా వుంటూ నిన్ను ఉయ్యాలలోని కాల్చుకుంటున్నాను. నా మాటా, నీమూ కూడా నీకు చేదయ్యింది.' ముసలిదానికి తీవ్రంగా వొచ్చింది. చేతులు వూపుతూ యింకా యిలాగ అంది. 'వచ్చిన వాళ్ళకోసం ఆగలేం పిల్లా. నన్ను నమ్ముకోకు. నా మాటలకీ అని చూస్తుంటే ఆగిపో మాడి చస్తా. నీకేం కొరవాడిలాగ ఎవరు చెప్పరనీ. ఇప్పుడు నే ఎవరికో నానే నీకని ఎనుమ్మికి. నాలాంటి వాళ్ళే తలవకుంటే మాటాడక్కరు. మూడు నెలలు మంగిపేసిన. చచ్చాడు కూడా వదలిండి.'

యువతి కోపంతో బాధతో వేపురించి మొహంతో కటికలా ఉన్న ఆస్తతివి ముసలిదానిమీద విసిరింది 'ఛీ ముసలి ముండా! ఛీ దరిద్రపుముండా! నా ఎదుట నిలబడకు...' అంటూ ... ఒక్కపురి ... 'పోతను పోతాన్లే. నే బ్రతికవున్నాన్లే నీ కష్టం సుఖం చూసేదం. తిన్నావా నీ పూరు ఎవరు పట్టించుకోలేదో చూస్తావు!' అంటూ కిటికీ చేస్తూ బయటకి వెళ్ళిపోయింది.

యువతి మొహం కోపంతో మలినమైంది. కంటిచివరల రెండు నీటిముక్కలు నిలచాయి. గుండె బరువెక్కింది. ఇంతలో తెరమూసిన ఎవరో తెరచి పెట్టి కొట్టుకున్నట్టు, బాధతో 'అవ్వా!' అంది.

చీకటి పడింది. పొలాలన్నీ అస్పష్టంగా నల్లరంగులో కలిసిపోతున్నాయి మిణుగుర్ల ప్రకాశముంతో నిరాశామయంగా భయంకరంగా వుంది. యువతి అక్కడే అలాగే కూర్చుని కిటికీలోంచి చూస్తోంది.

ముసలిది మామూలుగా లోపలికి వచ్చింది. 'అన్నంలోకి ఏం వండమన్నావే పిల్లా?' అంది.

'ఏదో ఒకటి.'

'ఇప్పుడేనా చెప్పినవాలు విను. గాలివాన ఎక్కువయింది. కొంచెం మంచిదిగా... నువ్వు. లోపలి నువ్వు.'

'ఎట్లో.'

'చీకటిలో దండెలేసి పిలుస్తాను. వేడివేడిగా కూడు తింటే బలం వస్తుంది. లోపలికి పోయి కాలువాకట్టుకో.' అంటూ ముసలిది వెళ్ళిపోయింది.

యువతి బరువుగా నిట్టూర్చింది. కాని అక్కడినుంచి కదలలేదు. అలాగ కిటికీలోంచి చూస్తూనే వుంది. కొంచెంచిరుదీపంలాగ మెరిసి తిరిగి తిరిగి చీకట్లో కలిసిపోయిన రోడ్డుపైపు కొంత సేపటికి దూరంగా రోడ్డుమీద ఏదో ఆకారం అస్పష్టంగా కనిపించింది. దగ్గరౌతున్న కొద్దీ చేతిలో లాంతరు కనిపించింది, చేతిలో గొడుగుతో బురదలో కాళ్ళు జారకుండా నడుస్తున్న వ్యక్తి కనిపించాడు. గాలికి గొడుగు తిరగబడి పోతూంది అతి ప్రయత్నంతో గొడుగుని అదుపులో పెట్టుకుంటున్నాడు. ఇంత వానలో యీ ప్రయాణం సాగించే బుద్ధిహీనుడెవరో అనుకుంది యువతి. అడవికొండ గోడంత గోతులు పడివుంది. చీకటి పడ్డాక యీ దారిని నడవడం ప్రమాదకరం. ఆ వ్యక్తికి తన యిల్లుకూడా దాటిపోగూడదు. యువతి దగ్గర లేచి వరండాలోంచి గుమ్మం వరకూ వచ్చింది. తలుపు తీసింది. 'ఏవండోయ్. మీరు లోపలకి రండి.' అని పిలిచింది గట్టిగా.

ప్రయాణికుడు కొంచెంసేపు తటపటాయించాడు. మెల్లగా యింటివైపు తిరిగి వస్తున్నాడు. ఇంటిముందు పల్లంలో మోకాలి బంటి నీరు వుంది. ప్రయాణికుడు గొడుగుమడిచి చంకన పెట్టుకుని మోకాళ్ళకి పంచె ఎగ్గట్టి దబుం దబుంగా అడుగుమీద అడుగు వేసుకుంటూ కొంచెం నడుస్తూ అరుగుమీదకి వచ్చి నిలిచి గొడుగుని కింద దించి 'హమ్మయ్య!' అన్నాడు. ఆ వ్యక్తి ఆజానుబాహువు. తెల్లని అతని బట్టలమీద బురద చింది అసహ్యంగా మాసిపోయివుంది. అతని మొహం సరిగా కనుపించలేదు యువతికి.

'వస్తానని చెప్పారా?' అన్నాడు పలకరింపుగా.

'అవును. ఎక్కడికి వెళ్తున్నారు మీరు?' అంది యువతి.

'రైలు స్టేషన్‌కి.'

'అక్కో—స్టేషన్ యింకా చాలాదూరం వుంది.' అంది యువతి.

'అయినా వెళ్ళక తప్పదుగా.' తడిసిన బట్టల్ని పిండుకుంటున్నాడతను.

'ఈ చీకట్లో యీ రోడ్డుమీద వెళ్ళడం ప్రమాదకరం. రోడ్డంతా గోతులు. పైగా పైన ఎక్కడో గండి కూడా పడిందట. ఆ మాట చెబుదామనే పిలిచాను.'

'కృతజ్ఞుణ్ణి. కాని నేను వెళ్ళక చేయగలిగిందేముంది చెప్పండి. ఈ రైలు బయలుదేరడమే బుద్ధి పొరపాటు. మధ్యాహ్నం కొంచెం తెరిపియిస్తే ఇక వానరాదుకదా అని బయల్దేరాను. ఎడతెగని నాలుగమైలు వేస్తే స్టేషన్ వస్తుందని చెప్పారే! ఏం మనుషులండీ వీళ్ళు! అబ్బ! చేతులు నొప్పి పెడుతున్నాయి.' అంటూ వేళ్ళు చాచి ముడుచుకున్నాడు కళ్ళు పడలేందుకు.

'మీకు దూరమని తెలియదా?'

'తెలియదు. నేను యీ దారిని రాలేదుగా వచ్చేటప్పుడు. అసలు నేను ప్రాంతాలకి కొత్తవాణ్ణి. అందులో ఈ వర్షాకాలంలో పల్లెటూళ్ళకి వెళ్ళడం తెలివితక్కువ.'

యువతి చిన్నగా నవ్వింది. 'అయితే యిప్పుడేం చేస్తారు మీరు?' అంది.

'ఏం చెయ్యను! ఎలాగో అలాగ తంటాలుపడి స్టేషన్ చేరుకుంటాను.'

'మీ గొంతు విన్నట్లుగా ఉంది ఎప్పుడో ఎక్కడో!' అంది విస్మయాన్ని సూచిస్తూ.

'కంఠ ధ్వనిలో పోలికలుంటాయిలెండి. కాని మీరు నన్ను కాని, నేను మిమ్మల్ని కాని కలుసుకోలేదని నిక్కచ్చిగా చెప్పగలను.' అన్నాడా వ్యక్తి.

'ఎలాగ చెప్పగలరు?' అంది యువతి కుతూహలంతో.

'ఈ ప్రాంతాలకి నేనెప్పుడూ రాలేదని చెప్పాను కదా. అదీగాక చాలాకాలం యీ దేశంలో కూడా లేను.' అంటూ ఆ వ్యక్తి తిరిగి పెట్టెని గొడుగుని చేత పట్టుకున్నాడు. 'నమస్కారం. నేను వెళ్తాను. రోడ్డు విషయమై మీరు చేసిన హెచ్చరికను మరచిపోను.' అన్నాడు.

'మీరు నా మాట వినిపించుకోలేదు. మీరింక ప్రయాణం సాగించడం శ్రేయస్కరం కాదు. ఈ రాత్రికి యిక్కడ పడుండి పొద్దుటే వెడితే మంచిది, మీ కభ్యంతరం ఏమీ లేకపోతే.' అంది యువతి.

నూతనవ్యక్తి ఆలోచించాడు. 'అంతే నంటారా?' అన్నాడు.

'అవును. ఉదయం పదిగంటలకి రైలు వుంది. అప్పటికి వర్షం కూడా చాలామటుకు తగ్గొచ్చును.'

వర్షం మళ్ళీ హెచ్చింది. వానజల్లు వరండాలోకి వచ్చి పడుతోంది. నూతనవ్యక్తి కాతరుడై 'సరేసరే. మీరు సూచించిన

మూర్తీ ఉత్తమంగా కనపడుతోంది. తెల్లవారాక మళ్ళీ స్వస్థపరిచిన వాళ్ళు, ఎక్కడినుంచో ఊబిలో కూరుకుపోయిన నా శరీరాన్ని పైకి తీయడం అంతగా ఆశించదగినదిగా లేదు. మీ దయకు కృతజ్ఞుణ్ణి' అంటూ సంకోచంగా నవ్వుతూ అన్నాడు.

ఇంతలో ముసలిది దీపం పట్టుకుని వచ్చింది. దీపు వెలుగులో అతని ఆకారం మరింత స్పష్టంగా కనపడింది. మనిషి ఒడ్డూ పొడుగూ వున్నాడు. బుగ్గలు కొంచెం పీక్కుపట్టున్నా మొహం అందంగానే వుంది. చామనచాయ. మొత్తంమీద విగ్రహంలో గాంభీర్యం స్ఫురిస్తోంది. ముఖమంతా గడ్డంతో నిండివుంది. ముసలిది దీపం పైకెత్తి దగ్గరగా పట్టుకుని పరీక్షగా చూస్తూ 'ఏవూరు బాబూ మీది?' అంది. దీపకాంతిలో మెరిసిన అతని వదనాన్ని చూసి యువతి ఉలిక్కిపడింది. తెల్లబోయి రెండుక్షణాలు అప్రతిభురాలై అలాగ చూస్తూ నిలబడింది. ముసలిది మోచెయ్యితో యువతిని పొడిచి 'దయ్యం పట్టినట్టు ఏమిటే ఆ చూపు పిల్లా?' అంది.

యువతి ఇంకా తేరిచూస్తూ 'మీ పేరు?' అంది.

'జగన్నాథం' అన్నాడా వ్యక్తి.

యువతి కళ్ళల్లో ఆశాభంగం అద్దంలా కనపడింది. అది గమనించిన అతనికి సంకోచం ఎక్కువయింది. 'మీరు నన్నాహ్వానించడంలో ఏదో పొరపాటు జరిగిందనుకుంటాను, మీ ధోరణి చూస్తే. ఈ వర్షపు తీవ్రత తగ్గగానే వెళ్ళిపోతాను. నేనేమీ అనుకునేవాణ్ణి కాను.' అన్నాడు.

యువతి తనలో కలిగిన ఉద్రేకాన్ని అణచుకుని సహజ స్వరంతో 'కాదు కాదు. మీరు నే తెలిసిన ఒక వ్యక్తిలాగ ఉన్నారు. అంతే. మీరు అపార్థం చేసుకుని వెళ్ళిపోతే నేను చాలా బాధపడతాను.' అంది. యువకుడు నిట్టూర్చి పెట్టెని కింద పెట్టాడు. ముసలిది తేలికగా పెట్టెని ఎత్తి లోపలికి తీసుకువెళ్ళింది.

యువతి జగన్నాథాన్ని ఒక గదిదగ్గరకు తీసుకువెళ్ళి 'అక్క ఈ గదిలోనే మీ పెట్టెని పెట్టింది. మీరు బట్టలు మార్చుకుని విశ్రాంతి తీసుకోండి. మీకు భోజనం ఏర్పాటుచేసి వస్తాను' అని వెళ్ళిపోయింది. జగన్నాథం గదిని నలువైపులా పరీక్షగా చూశాడు. పాతకాలపు పందిరిమంచం ఒకటుంది. దానిమీద తెల్లని పక్క వేసివుంది. మంచానికి పక్కగా ఒక ఎత్తయిన ముక్కాలిపీట వుంది. పేముతో అల్లిన కుర్చీ కూడా వుంది. ఒక మూలగా హరికేన్ లాంతరు వెలిగించివుంది. అతను తొందరతొందరగా దుస్తులు మార్చుకున్నాడు. అతని ఆకలి ఎక్కువగా వుంది. ఒళ్ళంతా చలితో తేమతో ముద్దకట్టుకుపోయినట్టుంది.

ముసలిది వచ్చి భోజనానికి రమ్మని పిలిచింది. అరిటాకులో అన్నమూ పదార్థాలూ వడ్డించివున్నాయి. ముసలిది నిశ్శబ్దంగా వడ్డిస్తూవుంది. ఏదో చెప్పాలని నోరు తెరుస్తుంది. కాని తలుపు చాటుకి చూసి మానివేస్తుంది. ఆకలితో వున్న అతనికి భోజనం రుచిగా వుంది. ముసలిది మాట్లాడబోయి మానివేయడం గమనించి తలుపు చాటుకు చూశాడు. తలుపుచాటుగా యువతి కూర్చునివుంది. అతని కేదో విచిత్రమైన అనుభూతి కలిగింది. తనలో తాను నవ్వుకున్నాడు.

భోంచేసి గదిలోకి వెళ్ళగానే ముక్కాలిపీటమీద తమలపాకులూ, వక్కా అమర్చబడిన వెండిపళ్ళెం కనపడింది. అగరు వత్తులు వెలిగించబడి గోడకున్న ఒక చిన్న చిల్లులో గుచ్చబడి వున్నాయి. తలవనితలంపుగా లభించిన యీ ఆతిథ్యానికీ ఆదరానికీ అతనికి విస్మయానందాలు రెండూ కలిగాయి. కాసేపట్లో సుస్వరబద్ధ గాజుల చప్పుడు విన్నాడు. తలపైకెత్తి 'రండి. జన్మలో మీరు చూపిన ఆదరాన్ని మరచిపోలేను. రైల్లోనో, రైలుస్టేషన్లలోనో తిండీ తిప్పలులేక పడివుండవలసిన విధినుండి తప్పించారు మీరు.' అన్నాడు.

ఆమె సిగ్గుపడుతూ వచ్చి కుర్చీలో కూర్చుంది. జరీఅంచు లేతనీలంచీర ధరించింది. జుట్టుని వదులువదులుగా జడవేసి చివరలు వదలి వేసింది. నొసట పన్నిన ఎర్రని తిలకం ఆమెవదనానికి ఆకర్షణతోపాటు ఉదాత్తత నాపాదిస్తోంది. ఆమెకళ్ళు పెద్దవిగా, జాలిగా, మంచులో తడిసిన పద్మాల్లా వున్నాయి.

'మీరు నామాట మన్నించి ఆగినందుకు నాకు చాలా ఆనందంగా వుంది.' అందామె తలవంచుకుని.

'ఏదో. ఏదో. ఆనందించవలసింది నేను కాని మీరు కాదు. శ్రమంతా మీది. చివరికి మీరు పడుకునే మంచంకూడా నాకిచ్చివేసినట్టు కనపడుతోంది. నిజానికి ఓ చాప దిండూ యిస్తే వసారాలో పడుకుని నిద్రపోతాను. అనవసరంగా నన్ను చాలా గౌరవిస్తున్నారు.' అని అతను నిర్మలంగా నవ్వాడు.

'కాదు. కాదు. నేనూ అక్కా యింకోగదిలో పడుకుంటాం. మీరు చాలా దూరంనుంచి వచ్చినట్టున్నారు.' అందామె.

'అవును అయిదారు మైళ్ళపైన నడిచాను. ఉదయం అంతా నడిచి '——' పల్లెటూరికి వెళ్ళాను. రోడ్డయినా ఏమీ బాగూలేదు. ఈ పెట్టెని గొడుగునీ మోసుకుంటూ యింతవర్షంలో నిజంగా చాలా అలసిపోయాను. మీకు నిజం చెప్పమన్నారా?' అని ఆగాడు జగన్నాథం.

'చెప్పండి.' అందామె ఓరగా చూస్తూ.

'ఈ రోజంతా నాకు భోజనం లేదు. నేను పల్లెకివెళ్ళిన పనీ జరగలేదు.' అన్నాడతను విచారంగా.

'ఏం జరిగింది?'

'నా మిత్రుడొకడు కష్టంలో వున్నాడు. నా అన్న వాళ్ళ వగైరా లేరతనికి. జబ్బుతో తీసుకుంటున్నాడనీ, ఒకవెయ్యి రూపాయలు పంపాలని ప్రాధేయపడుతూ ఉత్తరం రాశాడు. ఆ తారీఖు నాకు చాలా ఆలస్యంగా అందింది. నేను ఒక్కొక్క ఊరు తిరుగుతూంటే ఆ ఉత్తరం నావెనకాలే వచ్చింది. చివరికి మొన్ననే ఉత్తరం చేరింది. నేను సామ్యుతిముకని యాకొయకని డబ్బులుతీసి ఈ రోజునే పల్లెకి వెళ్లాను. కాని...'

'కాని...?'

'నా మిత్రుడు కాలగర్భంలో కలిసిపోయాడు. పూటకి నన్నాగమన్నారు ఊళ్ళోవాళ్ళు. కాని నాకు మనస్కరించలేదు. డబ్బులుతిరిగి వచ్చేశాను.'

ఇద్దరూ కొంచెంసేపు మౌనంగా ఉన్నారు. ఈ విహార కథ వారికి ఏదో కొంత కూడా కొంచెం తగ్గక బాధించింది వారికి. ఆమె కంగారుగా పైట సర్దుకుని లేచిపోయి కూర్చుంది.

'ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం మాస్టారు. ఆ పెట్టెలో విలువైనవి పోయాయిలా వున్నాయి. కాని అతనుమాత్రం యెక్కడా లేడు.' అన్నాడతను నిట్టూరుస్తూ.

గది తలుపు చప్పుడయింది 'ఎవరూ?' అంటూ యువతి గుమ్మం దగ్గరకు వెళ్లింది. పక్కగా ముసలిది వుంది. 'ఏం?' అంది కోపంగా యువతి.

'పాలు కావాలన్నారా పిల్లా?' అడిగింది ముసలిది.

'ఇందాకే చెప్పాను కదూ కావాలని.' అంటూ యువతి వచ్చి కుర్చీలో కూర్చుంది.

అతను దిండుకు చేరగిలబడి కూర్చున్నాడు. ఒకసారి యింటి కప్పుకేసి గోడల్ని చూసి 'ఊరికింత దూరంగా ఈ యిల్లు వుండటం విచిత్రంగా వుంది.' అన్నాడు. అతను వచ్చే ఆవులింత ఆపుచేసుకుని 'మీకు వివాహమయిందా?' అని అడిగాడు.

హఠాత్తుగా వేసిన యీ ప్రశ్నకి ఆమె ఉలిక్కిపడి 'ఏమిటీ?' అంది.

'మీకు వివాహమయిందా?'

ఆమె జవాబు చెప్పలేదు. తలవంచుకుంది.

'తెలిసింది. తెలిసింది లెండి. వివాహమైతే యిలాగే ఒంటరిగా వుంటారా! మీకు పెళ్ళికాలేదు. అంతేనా?'

ఆమె కాలి బొటనవేలుతో నేలని గీస్తోంది.

'మీరు చాలా సిగ్గుపడిపోతున్నారే' అంటూ అతను ఆవులింత ఆపుచేసుకోబోయాడు. కాని ఆవులింత అతని ప్రయత్నాన్ని జయించి శబ్దం చేసుకుంటూ వచ్చింది. అతను చిటికవేస్తూ 'ఇంకా మీరు పెళ్ళి చేసుకోలేదేం?' అని అడిగాడు.

యువతి కుర్చీలోంచి సంభ్రమంగా లేచి 'మీకు నిద్ర వస్తున్నట్టుంది. ఇప్పుడే పాలు కాచి తీసుకువస్తాను' అంటూ తొందరగా గదిలోంచి వెళ్ళిపోయింది. తృప్తియైన భోజనమూ, మెత్తని పరుపూ అందిన అతని అవయవాలని లాలిస్తూంటే, నిద్ర ముంచుకు వచ్చింది. హోరున వర్షమూ, ఒంటరిగా ఉన్న యీ యిల్లూ, యీ రాత్రి, యీ ఆతిథ్యమూ గురించి వింతగా తలచుకుంటూనే నిద్రలోకి జారిపోయాడు. చలిగాలి మాగాని జంఝ్యాని శబ్దం చేస్తూ కొట్టుకుంటోంది. ఇంటిముందు మడుగులో కప్పలు బెకబెకమని గొప్పడు చేస్తున్నాయి. వర్షం మాగాని మీద వున్న రేకుమీద పడి టపటప ధ్వనిచేస్తోంది అయినా వీటన్నింటిని మించిన నిశ్శబ్దం ఆ ప్రదేశాన్ని ఆవరించుకుంది.

కునుకు పట్టేటప్పటికి అతనికి మెలకువ వచ్చింది. గది తలుపులు తెరచిన చప్పుడయి ఒక కన్ను కొంచెం తెరచిచూశాడు. యువతి అడుగులో అడుగు వేసుకుంటూ చప్పుడు కాకుండా వచ్చింది. ఆమె చేతిలో పాలగ్లాసు వుంది. మెల్లగా 'పడుకున్నారా?' అంది. జగన్నాథం నిద్రనటించాడు. ఆమె మళ్ళీ 'ఏమండీ పాలు తీసుకుంటారా?' అంది. అతనికి మెలకువ రాలేదనుకున్నదానిలా పాలగ్లాసు ముక్కాలిపీటమీద పెట్టి ఆ మూలగా ఉన్న పేటు ... తీసింది అడుగులో అడుగువేస్తూ గుమ్మం వరకూ వెళ్లింది. ఆమె కేసి పూర్తిగా తిరిగి ఆగిపోయింది. సంకోచంతో ముందుకు చూసింది. అతనింకా కళ్ళుమూసుకునే ఉన్నాడు. ఆమె కాలుతున్న దీపం తీసుకుని వత్తి పెద్దదిచేసి మంచం దగ్గరకు వచ్చి దీపాన్ని అతని ముఖానికి దాపుగా పెట్టుకుని పరీక్షగా చూస్తూ నిలుచుంది. అతని కుతూహలం ఎక్కువయింది కాని అనుకోకుండా దటుక్కున కదిలాడు. ఆమె కంగారుగా దీపం కింద పెట్టి వెళ్లిపోబోయింది. అతను కళ్ళుతెరచి ఏమీ ఎరగనట్టు 'ఎవరది?' అన్నాడు. ఆమె ఆగింది. అతను లేచి కూర్చుని కళ్లునులుముకుని 'ఓహో-మీరా?' అన్నాడు. తన చేష్టల్ని పరిశీలించాడేమో అన్న శంకతో తడబడుతూ 'మీకు పాలు తీసుకువచ్చాను.' అంది ఆమె.

పాలు తాగుతూ 'మీ రెందుకింత దయచూపిస్తున్నారో అర్థం కావటం లేదు.' అన్నాడు.

ఆమె నవ్వి 'మీరు గోరంతలు కొండంతలు చేస్తున్నారు. ఇం దేమిటి దేముంది చెప్పండి. ఇంత భోజనం పెట్టి పడుకోవడానికింత జాగా చూపించడం కూడా ఘనకార్యమంటారా?' అంది.

అతను నిట్టూర్చి 'నిజంగా ఘనకార్యమే. నా జీవితంలో ఎన్నో రాత్రులు భోజనమూ వసతి లేక గడిపినవి ఉన్నాయి' అన్నాడు.

నిద్రవల్ల చిక్కని స్వప్నంతో బరువుగా అతనిలో ఉత్సాహం ప్రవహించింది. ఈ అంగీకారం యువతిపైన తను నిముష నిముషానికీ గ్రహించలేకున్నట్టు తెలుసుకున్నాడు ఆమెను పరీక్షగా చూశాడు.

నొసట ముంగురులు చెదరిపడి వున్నాయి. ఇందాక వగలుగా ఉన్న ముఖం కాంతివంతంగా మెరుస్తోంది. ఆమె దేహంలో సౌకుమార్యము, యౌవన సౌష్ఠవమూ రెండూ పోటీపడుతున్నాయి. లేత నీలంచీరలో ఆమె వొంపుసొంపులు స్పష్టంగా అగుపిస్తున్నాయి అన్నిటికన్నా ఆమె కళ్ళు ఎక్కువగా అతన్ని ఆకర్షించాయి. ఆ కళ్ళలో అపారమైన జాలి దీనతా స్ఫురిస్తున్నాయి. ఏ స్వర్గలోకంలోనో, స్వప్నలోకంలోనో విరిసిన ఆ కన్నులు భూమిమీద ప్రవాహ వేగంలో కొట్టుకుపోతూ ఏదో పోగొట్టుకున్నటుగా దీనంగా వెతుకుతున్నట్టు అనిపిస్తోంది. జాలిగా మెత్తగా నవ్వుతుంటే పువ్వులాంటి గొంతుతో పిలుస్తున్నట్టు ఉంటాయి. తనవైపు జగన్నాథం పరీక్షగా చూస్తున్నట్టు గుర్తించిన ఆమె బుగ్గలు సిగ్గుతో ఎరుపెక్కాయి. ఆ బాల కిసలంతో ఎర్రపడిన పెదవుల మధ్య చిన్నినవ్వు తెల్లని ముత్యంలా మెరిసింది.

'అన్నట్టు మీ పేరు ఇంతవరకూ తెలియనే తెలియదు.' అన్నాడు జగన్నాథం.

'రమ.'

'మీరు చదువుకున్న దానిలా కనిపిస్తున్నారు.'

'ఏం కాకపోలేదు. హైస్కూలులో ఆరవఫారం వరకూ చదివాను. అదికూడా పెద్దచదువే నంటారా?' అని ఆమె అతన్ని

దూకి 'వస్తే. కబుర్లుపెట్టి మీకు నిద్రాభంగం కలిగించాను. వెళ్లి పోతాను.' అని లేవబోయింది.

'నిద్ర లేదా యింది లెండి. అదీగాక కబుర్లు మొదలుపెట్టిన వాణ్ణి నేను. వాదోషాన్ని మీరు నెత్తిమీద వేసుకుంటున్నారు.' అన్నాడతను.

ఆమె నవ్వి 'భలేవారే!' అంది.

'మీ గొంతు హాయిగా వుంది. మీరు పాడగలరా?'

'అనాథాశ్రమంలో సభలలో వార్షికోత్సవాలలో తప్ప పాడను కదా. చెట్టులేనిచోట ఆముదం చెట్టని మరి.'

'అనాథాశ్రమమా?' ఆశ్చర్యంగా అడిగాడతను.

'అవును.'

'తల్లీ తండ్రీ చిన్నతనంనుండీ మీకు లేరా?'

'లేరు' ఆమె తలవంచుకుంది.

అనుచిత ప్రసక్తి తీసుకువచ్చానేమో అన్న సంశయంతో మాట మార్చాలని ఏమీతోచక 'చాలా చలిగావుంది' అన్నాడు.

'అవును.' అందామె.

అతను ఫక్కున నవ్వాడు.

'ఎందుకలా నవ్వుతారు?' అందామె కోపంతో.

'మరేమీ లేదు. ప్రశ్న అడిగినా నేనే అడుగుతున్నాను. మీరు అవును, కాదు అని ముక్తసరిగా సమాధానం ఇచ్చి వూరుకుంటున్నారు. నా వివరాలేంటో తెలుసుకోవాలనే స్త్రీ సహజమైన కుతూహలంకూడా లేదా మీకు?'

ఆమె అతనికేసి వింతగా చూసి వూరుకుంది.

'నిజం చెప్పండి. ఇందాకా నా పేరడిగి తెలుసుకున్నప్పుడు మీలో కలిగిన ఆశాభంగం స్పష్టంగా కనిపించింది. ఎందుకని?' జగన్నాథం అడిగాడు.

'మీరు విజయుడిలాగా వున్నారు.'—ఆమె పైటచెరగు వేలికి చుట్టుతోంది.

'విజయుడెవరు?'—ఆమె సమాధానం చెప్పేలోగానే మళ్ళీ ఇలా అన్నాడు: 'మీలో నాకో విచిత్రమైన అందం కనబడుతోంది. మీరంటే నాకు...నాకు...' మాటకోసం జగన్నాథం తడబడ్డాడు.

ఆమె జాలిగా అందంగా చిన్నగా నవ్వింది. అతను మళ్ళీ అడిగాడు 'మీకు పెళ్ళికాలేదు కదూ!'

లేదని ఆమె తల వూపింది.

'మరి ఎందుకు చేసుకోలేదు మీరు రమా?'

ఆమె మౌనంగానే వుండిపోయింది.

'ఇలాగ వ్యక్తిగతమైన ప్రశ్నలు వేయడం సభ్యత కాదను కుంటున్నారు కదూ! అవును. చూడండి రమా. ఈ రాత్రి యీ వర్షమూ. యీ విచిత్ర వాతావరణమూ—యివన్నీ మామూలు మర్యాదల్ని పక్కకు నెట్టి స్వేచ్ఛగా స్వచ్ఛంగా హృదయాలు విప్పి మాట్లాడుకోవాలనే వాంఛను ప్రేరేపించడం లేదూ?' అన్నాడతను.

'మీతో మాట్లాడుతూ కూర్చుంటే కాలం హాయిగా వుంది.' అందామె.

అతను దూరంగా చూస్తూ అంతకన్నా దూరంగా ఆలోచిస్తూ 'నిజానికి నేను లౌక్యజ్ఞుణ్ణి కాను. ఎప్పుడెలా ప్రవర్తించాలో నాకు తెలియదు. అందుకే జీవితంలో ఏమీ కూడబెట్టలేకపోయా ననుకుంటాను.' అన్నాడు.

'అంటే?' ఆసక్తిగా అడిగిందామె.

'జీవితంలో నేను పరాజయంమీద పరాజయం పొందాను. డబ్బుగాని, పదవిగాని, భార్యాపిల్లల్నిగాని ఏమీ సంపాదించుకో లేదు. అందుకే విసుగెత్తి సైన్యంలో చేరాను.'

'సైన్యంలో! విజయుడుకూడా సైన్యంలోనే చేరాడు.' అందామె సంభ్రమంగా కుర్చీనుండి లేచి.

అతను వినలేదు. తన ధోరణిలో చెప్పుకుపోతున్నాడు. 'బర్మా, సింగపూర్, ఇంఫాల్ రంగాలలో పనిచేశాను. కాని అక్కడా నాకు సుఖంలేదు. తుపాకీమందు వాసనా, దారుణమూ యూనిఫారమూ. అంతే. అసహ్యం కలిగింది. ఎలాగో అలాగ బయటపడి ఇదివరకు ఆపుచేసిన చదువుని మళ్ళీ మొదలుపెట్టాను. యం. ఏస్. సి. చివరికంటా చదివి చదివి పరీక్షలకి కూర్చోలేదు.'

'అదే! అలా చేశారెందుకు?'

'ఆఖరి జావ పరీక్షలనగా నే వస్తున్న గది తాలూకు ఇంటావిడ ఆటకమీదనుంచి పడింది. తలమీద బలమైన గాయంతగిలి స్పృహతప్పి పడిపోయింది. ఆమెకు అయిదేళ్ళపిల్ల ఒకర్తె వుంది. ఆ సమయానా నా గదిలోకి వచ్చి కూర్చుని ఆడుకునేది. పాపం ఆ పిల్ల ఒకటే ఏడుపు. ఇంటావిడని ఆస్పత్రిలో చేర్చాను. డాక్టరు బతుకుతుందో లేదో చెప్పలేమన్నారు. ఆ పిల్ల సంరక్షణ నామీద పడింది. రెండుపూటలా ఆస్పత్రికెళ్ళి ఆమె బాగోగులు విచారించడమూ, అమ్మ అమ్మ అంటూ ఏడ్చే యీ పిల్లని సముదాయించడమూతో నా చదువూ, పరీక్షలూ గోడెక్కాయి.'

'ఆవిడ బతికిందా?'

'బతికింది. నేనంటే ఆమెకి చాలా గురి కలిగింది. ఆమె విధవరాలు, పెద్ద వయస్సుదికూడా. నన్ను అక్కడ వుండిపోయి మళ్ళీ చదవమనీ, తన తమ్ముడిలా చూసుకుంటాననీ ఎన్నోవిధాల చెప్పింది. కాని నేను వినలేదు.'

'ఇప్పుడు మీ రేం చేస్తున్నారు?'

'నన్నుగురించి మీ రడిగిన మొదటి ప్రశ్న యిది.' అంటూ అతను నవ్వాడు. ఆమెకూడా నవ్వి 'సరే చెప్పండి.' అంది.

'ఒక మందులు తయారుచేసే కంపెనీలో వుంటున్నాను. కాని ఆ ఉద్యోగమూ చెయ్యాలని లేదు. ఒక చోటికి కృతికి అంటిపెట్టుకుని వుండడం నా స్వభావంలో లేదనుకుంటాను. జిప్సీలని ఉన్నారు చూడండి వాళ్ళు ఊరూరా తిరుగుతూంటారు. అటువంటి ప్రవృత్తి ఏదో నాలో ఉందనుకుంటాను. ఎందుకో చెప్పలేను. ఈ దేశాన్ని వదిలి వెళ్ళిపోవాలని ఉంది—బర్మాకో, సింగపూర్ కో.'

'వస్తానండీ.' అని ఆఖరిగా అందామె. ఉటుక్కున సిగ్గుపడి పోయింది. అతను తెల్లబోయి చూశాడు. ఆమె అర్థం లేకుండా గబగబా వెళ్లి కిటికీ తలుపులు తెరిచింది. చలిగాలి కొరడా ఝళిపించి నట్టుగా లోపలికి వచ్చి తగిలింది.

'అబ్బ! గాలి! తలుపులు వేసెయ్యండి.' అన్నాడు జగన్నాథం.

'వాన చాలా మటుకు తగ్గింది' అంటూ తలుపులు వేసి ఆమె వచ్చి కుర్చీలో కూర్చుంది.

అతను నవ్వుతూ యిలా అన్నాడు. 'ఇందాకట్నుంచీ మీరు నా ప్రశ్నకు జవాబు చెప్పకుండా దాటుకుపోతున్నారు. చెప్పండి, మీరు పెళ్ళి చేసుకోరా?'

'నన్నెవరు చేసుకుంటారు?' ఆమె నీరసంగా అంది.

'ఏం, మీకేం తక్కువ?' అన్నాడతను.

ఆమె పెదవులు వణుకుతున్నాయి. అతను గమనించలేదు. అతను మళ్ళీ రెట్టిస్తూ 'ఇంతకాలం మీరు అవివాహితలుగా ఉండటానికి ఏదైనా ప్రత్యేక కారణం ఉందంటారా! లేక మీరు అవివాహితగానే ఉండదలచారా?' అన్నాడు.

ఆమె తన ముఖాన్ని రెండుచేతులతో కప్పుకుని 'మీకు తెలియదు, మీకు తెలియదు. మీకు తెలియకూడదు.' అంటూ గబగబా గదిలోంచి వెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళినవైపే నిశ్చేష్టుడై చూస్తూ వుండిపోయాడు జగన్నాథం. ఏ కారణాలే పెళ్ళి తమకింతవరకని అడిగితే బావుంటుందనుకున్నాడు. కాని ఆమె వెంటపడటంకూడా పొరపాటేమో అని సంకోచించాడు. ఏమీ తోచక కిటికీ తలుపులు తెరిచాడు. సన్నగా వానపడుతోంది. దట్టంగా భయంకరంగా ఉంది అంతా చీకటి. ఆకాశాన ఒక నక్షత్రంకూడా లేదు. కప్పల అరుపులుమాత్రం ఘోరంగా అసహ్యంగా వినిపిస్తున్నాయి.

తలుపులు వేసి మంచంమీద మేను వాల్చాడు. ఊరికి దూరంగా ఉన్న యీ కొంప దెయ్యాలకొంప కాదుకదా అన్న ఆలోచన అతన్ని ఒక నిమేషమాత్రం భయావహుణ్ణి చేసింది. అతనికి చని పోయిన మిత్రుడు జ్ఞాపకం వచ్చాడు. ఎందుకంత తొందరపడి, యీ స్త్రీహాన్ని అనుభవించకుండానే చచ్చిపోయాడు? అసలు పెళ్ళిలాంటిది యింకా ఏదైనా భూమిమీద ఉందీ అతృప్తంగా తిరుగుతుంటాడా? ఇంత మిథ్యగా మోసంగా ఉన్న బతుకులో నిజానికి ఎవరి కెవరు! ఈ బాంధవ్యాల అనుబంధాల అర్థం ఏమిటి? ఎందుకు తను అలాగ భయపడుతూ లేచి పరుగెత్తుకుపోయింది? ఎందుకు తను కష్టపడి ఆర్జించిన సంపత్తి రూపాయలూ చనిపోయే ఒక మిత్రునికి దానం చేయాలని స్వంతంగా గాలిలో బయలుదేరి వచ్చాడు? వింతయ్యూ లేదు? ఆ నిజాలికల తలలో ఎందుకుండాలి? ప్రతి బతుకునీ ఏదో రహస్యంలో చుట్టబెట్టి అగోచరమూ అతీతమూ అయిన విధి నిరంకుశంగా ఎక్కడికో తెలియని చోటికి నడిపిస్తున్నట్లు అనిపించింది అతనికి.

అతనికి గుండెలో ఏదో వెలితిగా తోచింది. తనలోని యీ అస్థిరత్వానికి అశాంతికి కారణం ఏమిటి? ఇలా వూళ్ళూ దేశాలూ తిరుగుతూ జీవితాంతం గడపవలసిందేనా? తన కోసం యిల్లు, తనకోసమై ఎదురుచూసే జీవించే ప్రాణి—అతడు తనలో తను నవ్వుకున్నాడు. ఎప్పటికీ ఆ కోంచెం స్థిరంగా ఉండలేడు. ఎప్పుడో ఎక్కడో గాలివాటానికి అది తెగిపోయింది. ఇలాగ శూన్యంలో ఏ బాధ్యతా లేకుండా గాలికి కొట్టుకుపోతుంటేనే బావుంటుందేమో!

ఆలోచిస్తున్న అతనికి కునుకుపట్టింది. అప్పుడు కూడా అతని మనస్సు అస్పష్టంగా ఆమెకోసమే నిరీక్షిస్తోంది. ఒక గంటలో అతనికి మెలకువ వచ్చింది. గుమ్మం తలుపులు బార్లా తీసివున్నాయి. నలువైపులా చూశాడు. ఆమె మళ్ళీ కనిపించలేదు. గోడమీద గడియారంలో పన్నెండుంపావు దాటింది. అసలు ఆమె లేదు యీ గదిలో ఒక్కడూ అలాగ వుండడం దుస్సహమనిపించింది. మంచం దిగి మెల్లగా అడుగులు వేసుకుంటూ ముందువాలోకి వచ్చాడు. ఒక మూలగా కొడిగట్టు దీపం మినుకు మినుకుమంటూ వుంది. ఆ తక్కువ కాంతిలో ముందుగదిలోని వస్తుజాలం అస్పష్టంగా అసంబద్ధాకారాలతో కనపడుతోంది. కిటికీకి ఎదురుగా నల్లగా ఒక ఆకారం కనపడింది. ఏమిటా అని దగ్గరకు వెళ్ళేకొద్దీ స్త్రీరూపం ప్రస్ఫుటమైంది. తను కిటికీ ఎదురుగా కూర్చునివుంది. విడిపోయిన పొడుగాటి ఆమె కేశపాశం బుజాల్ని వీపుని నిండుగా కప్పింది. అతను దగ్గరగా వెళ్ళి 'రమా' అని పిలిచాడు. ఆమె వెనక్కు తిరిగి అతని వైపు చూసింది. దీపకాంతిలో ఆమె కన్నులు జలమయం అయి వుండడం చూశాడు. ఆమె కపోలాలమీద అశ్రుధారలు ప్రవహిస్తున్నాయి.

'ఇంకెందుకండీ రమా ఏడుస్తున్నారా?' అన్నాడు జగన్నాథం వ్యథతో, సానుభూతితో. ఆమె చీర చెరగుతో కన్నీరు తుడుచుకుని లేచి నుంచుంది. అతి ప్రయత్నంమీద ఆమె ఏడుపు ఆపుకుంటూన్నట్టు అతను గ్రహించాడు. ఆమె చెయ్యిపట్టుకుని 'లోపలికి రండి. ఈ చలిగాలిలో కూర్చుంటే ఉదయానికి ఏ న్యూమోనియానో కూడా రావచ్చును.' అంటూ గదిలోకి తీసుకువెళ్ళాడు. 'ఇలాగ మంచంమీద కూర్చోండి. ఈ క్షణంలో మిమ్మల్ని చూస్తే ప్రపంచంలోని బాధఅంతా మీలోనే ముద్దకట్టుకుందా అనిపిస్తోంది.' అంటూ ఆమె వద్దువద్దంటూన్నా ఆమెను మంచంమీద కూర్చోపెట్టి ఆమెకి కొంచెం దూరంగా కూర్చున్నాడు.

"ఇప్పుడెవరైనా వచ్చి మన యిద్దర్నీ చూస్తే నేను మిమ్మల్ని హింసిస్తోన్నట్టుగా వూహించుకుని నన్ను జైల్లో పడేయించాలని చూస్తారు. అవునా?" అన్నాడతను నవ్వుతూ.

ఆమె కన్నీళ్ళలోంచి నవ్వింది.

"అయితే ఇప్పుడు చెప్పండి. విజయుడెవరు?' అని అడిగాడతను. ఆమెని మాటల్లో పెట్టి, హృదయభారాన్ని వెళ్ళబోయించినట్లయితే కొంత ఉపశమనం కలుగుతుందని అతను ఉద్దేశించాడు.

'నా బాల్యస్నేహితుడు.' అందామె.

'ఊఁ!'

'నేను చదువుకునే రోజుల్లో అతని పరిచయం కలిగింది. ఎప్పుడు చూసినా ఎంతో ధైర్యంగా, ఉత్సాహంగా వుండేవాడు. తల్లితండ్రీ లేని నన్ను చూసి జాలిపడేవాడు. ఇంట్లోనుంచి డబ్బు దొంగిలించి తీసుకొచ్చి నాకెన్నో కొనిపెట్టేవాడు.'

ఆమె కళ్లు స్మృతిపూర్వకమైన గర్వంతో మెరిశాయి.

'తర్వాత!' అన్నాడతను.

'కాని ఆ దొంగతనాలకి అతను విపరీతంగా కఠినమైన శిక్షలని అనుభవించేవాడు పాపం. అతనికి సవతితల్లి వుంది. ఆమె చాలా క్రూరురాలు. తండ్రి ఆమెకి దాసుడు. నాకోసమై అతను దెబ్బలు తినటమూ, తిండిలేక మాడడమూ సహించలేకపోయేదాన్ని. అతన్ని బతిమలాడుకునేదాన్ని యిటువంటి పనులు చెయ్యొద్దని. అతను వినేవాడు కాడు. 'నీకోసం ఏమైనా చేస్తాను. నీకొక్క నిముషం ఆనందం కలిగించడానికి వెయ్యేళ్ళ నరకాన్నైనా అవలీలగా అనుభవించగలను.' అనేవాడు.

'స్కూలు వదలగానే ఒక నిర్ణీత స్థలంలో కలుసుకునేవాళ్ళం. ఇద్దరమూ అలా తోటలలోకి పొలాలలోకి వెళ్ళేవాళ్ళం. ఆటలాడేవాళ్ళం. పాటలు పాడేవాళ్ళం. జామిపళ్లూ రేగిపళ్లూ తింటూ గంటలు నిముషాల్లాగా గడిపేవాళ్ళం. స్వచ్ఛమైన అనంతమైన నీలాకాశంకింద పచ్చని పచ్చని మెత్తని భూమిమీద ఎన్నో స్వప్నాలు కనేవాళ్ళం. నన్నే పెళ్ళిచేసుకుంటాననేవాడు. నన్నే ప్రేమించాననేవాడు.

'చీకటిపడగానే అనాథశరణాలయానికి బిక్కుబిక్కుమంటూ వెళ్లేదాన్ని. అక్కడ వార్డెన్ పెద్దపులిలాగ నాకోసం కనిపెట్టుకుండేది. భోజనంలేకుండా చీకటికొట్టులో నన్ను తోయించి తాళం వేసేది. రాత్రంతా ఏడుస్తూ బాధతో భయంతో గడిపేదాన్ని. కాని తెల్లవారేదా, ఎప్పుడు సాయంత్రమవుతుంది, ఎప్పుడు విజయుణ్ణి కలుసుకుంటాను అని నిరీక్షిస్తూ ఉండేదాన్ని. అతనే నా ఆశ, నేను బతకడానికిగల అర్థం.

'కాని మనం వూహించినట్టుగా, కోరుకున్నట్టుగా ఎక్కడైనా జరుగుతుందా చెప్పండి. అంతా సవ్యంగా సరదాగా వున్నట్టే వుంటుంది. కాని మలుపుతిరిగేటప్పటికి బ్రహ్మాండమైన అగాధం నోరు తెరుచుకుని అప్రమత్తుడైన పాంథుణ్ణి అమాంతం మింగివేస్తుంది. అక్కడ ఎర్రని అక్షరాలతో 'అపాయం'అని బోర్డుకూడా వుండదు. ఇంటా బయటాకూడా విజయుడికి పరిస్థితులు దుస్సహమయాయి. బి. ఏ. చదువుతూండగా అతనికి వివాహం చెయ్యడానికి సవతితల్లి దీక్ష వహించింది. అన్నీ సిద్ధపరిచింది. విజయుడు ఎదురుతిరిగాడు. బెదిరించాడు. ఒకరాత్రి సంభవించిన పెద్ద దెబ్బలాటలో యినుప కమ్మీతో సవతితల్లి తలమీద బలంగా కొట్టాడు. ఆమె పరిస్థితి ప్రమాదకరంగా వుంది. రాత్రికిరాత్రి విజయుడు పరారి అయిపోయాడు. తండ్రి పోలీసులకు రిపోర్టు యిచ్చాడు. అతని ఆచూకీ దొరకలేదు. మూడు నెలల అనంతరం నాకో ఉత్తరంవచ్చింది. అందులో రెండేరెండు వాక్యాలున్నాయి. తాను సైన్యంలో చేరినట్టూ, బతికి బాగుంటే ఎప్పుడో ఒకప్పుడు కలుసుకుంటాననీ మాత్రం రాశాడు. అంతే. యుద్ధం ముగిసింది. ఎన్నో ఏళ్లు గడచిపోయాయి. కాని యీనాటివరకూ అతని జాడలేదు.'

ఆమెగొంతు క్రమక్రమంగా క్షీణమూ, గాద్గదికమూ అయిపోయింది. ఆమె కాసేపాగి మళ్ళీ యిలా చెప్పింది. 'ఓసారి చెట్టుమీదనుంచి పడినప్పుడు విజయుడికి నుదురుకణతపక్కగా గాయం తగిలింది. క్రమేణా అది మచ్చగా మారింది.' ఆమె జగన్నాథంకేసి తీక్ష్ణంగా చూసింది. 'అదిగో అక్కడ మీకు ఏదో మచ్చవుంది. మీరు విజయుడు కాదా? చెప్పండి. నిజం చెప్పండి. నన్ను మోసగించకండి. నన్ను బాధపెట్టకండి.' ఆమె ఉద్రేకంతో దీనంగా ప్రాధేయపడుతూ అడిగింది.

జగన్నాథం ఆమెని, పరిస్థితిని అర్థంచేసుకున్నాడు. శాంతంగా 'నేను నీ విజయుణ్ణి కాను. రమా. అలా చిన్నపిల్లలాగ ఉద్రేకపడిపోవడం మంచిది కాదు.' అన్నాడు.

గడియారం దగ్గర ఎవరో నడిచినట్టు చప్పుడయింది. ఇద్దరూ అటువైపు చూశారు. ఎవరూ లేరు. అతను తిరిగి ఆమెని ప్రశ్నించాడు. 'అనాథాశ్రమంలో మిమ్మల్ని ఎవరు చేర్పించారు?'

'నాన్న.' అందామె.

'మీ తండ్రి బతికున్నారా?'

'ఎరుగను.'

'తండ్రి వుండగా—ఆయనే స్వయంగా మిమ్మల్ని శరణాలయంలో చేర్పించవలసిన అవసరం ఏముంది?'

'అదంతా ఒక గాథ.' ఆమె దీర్ఘంగా నిట్టూర్చింది.

'అంటే...?'

'నాన్న చాలా దుఃఖజీవి, సంస్కారవాదీ, విప్లవవాదికూడా.

చిక్కిన కులపూజారిని తెల్లవారకుండా బంధించడమూ, పసిబిం డ్డలూ అతన్ని పరివేరాగా వాళ్ళ అరుగుల్లో ఒక రహస్య నిధి సంఘంలో సభ్యులుగా ఉండేవారు. ఎన్నోసార్లు క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలు తప్పించుకు వచ్చారు. ఒకసారి పోలీసులకి. ఆ సంఘానికి పెద్ద పోరాటం జరిగింది. అందులో నాన్న సుపాత్రులైనందువల్ల గాయపడాడు. నానిశ్చలితంగా ఒక కాలు శస్త్రచికిత్స చేసి తీసివేశారు. కుంటివాడూ అనారోగ్యవంతుడూ అయిన తండ్రి అమ్మనూ నన్నూ పోషించలేకపోయేవాడు. అమ్మ తింగలో వ్యాధితో మరణించింది. నాన్న చేసిన త్యాగాన్ని, దేశకోసం ఎవరూ గుర్తించుకోని కొన్ని సహాయమైనా చెయ్యలేక. కొంత సాధారణంగా చేసుకొని వాగుకూలి పనికి యేగా నన్ను పోషించేవాడు. క్రమేణా నాన్నకి జీవితం మీద విరక్తి కలిగింది. బతికినంతసేపు పెద్దబరువై పోయింది.

"ఒకనాటి అర్ధరాత్రి నిద్రపోతూన్న నన్ను లేపి తనతో తీసుకెళ్ళాడు. నాకు అప్పుడు ఏడెనిమిదేళ్ళ వయస్సు ఉంటుందేమో. తనతో కూడా చీకట్లో నడిపించుకు వెళ్ళాడు. ఎత్తైన ప్రహరీగోడలు చుట్టూ వున్న ఒక పెద్ద యింటికి తీసుకువెళ్ళాడు. అది అనాథ శరణాలయం. శరణాలయ నిర్వాహకురాల్ని మా నాన్న బాగా ఎరుగునట. ఆవిడకి అప్పగించాడు. ఆమె చేతికి ఉంగరం ఇచ్చి పెద్దనాన్న గారికి చూపిమ్మన్నాడు. ఒక చేత్తో కర్రగా ఊనుకుని ఒక చేత్తో నా ముఖం పట్టుకుని కన్నీళ్ళతో "అమ్మడూ ఇవాళ్టి నుంచి యీవిడే నీకు అమ్మ. జాగ్రత్తగా ఉండమ్మా." అని నిదుర్రమీద ముద్దు పెట్టుకుని కర్రని టకటకమని చప్పుడుచేస్తూ వెనక్కి తిరిగిచూడకుండా వెళ్ళిపోయాడు. నేను భయంతో "నాన్నా! నాన్నా!" అని గట్టిగా అరిచాను. ఆ ఆక్రోశం చీకట్లో మాయమైపోయింది. ఉదయానికి నాన్న ఆత్మహత్య చేసుకున్నట్టు ఊరంతా చెప్పుకున్నారు' ఆమె గొంతు కంపించి పోతూంది. దుంపంపట్టేటి గట్టిగా నొక్కి పట్టుకొంది. ఇంకా ఇలా చెప్పుకుపోయింది.

'ఇప్పటికి ఆపిలుపు చీకటి వేళల హృదయవిదారకంగా ప్రతిధ్వనిస్తూన్నట్టే వుంటుంది నాకు. ఆ శరణాలయ నిర్వాహకురాలు చాలా దయాహృదయంకల మహిళ. ఆవిడే వుండకపోతే నా బ్రతుకేలాగ అయిపోయివుండేదో కాదు. కాని రెండు సంవత్సరాల అనంతరం ఆమె కూడా చనిపోయింది.'

'ఆ ఉత్తరంలో ఏమని రాశాడు నీ నాన్నకి?' అని అడిగాడు జగన్నాథం.

'నేను జీవితసమరంలో చిత్తుగా ఓడిపోయినవాణ్ణి. అందుకే నిన్ను దిక్కులేనిదానిగా ఒంటరిదానిగా వదిలి పోతున్నాను. కాని ఒక్క విషయం గురించి మరువకు. నీ తండ్రి ఏంచేసినా ఒక్క ఆదర్శం కోసమూ, ఒక విశ్వాసంకోసమూ చేశాడు. అంతేకాని నీచమైన పాపమైన పనేదీ చెయ్యలేదు. ఏలోకాన వున్నా, నీ సుఖాన్ని, అభివృద్ధిని కోరుకుంటూ ఉంటాను." అని రాసి వుంది' అందామె.

దుఃఖపూరితమైన యీ గాథతో గాలి అంతా బరువెక్కినట్టు అనిపించింది అతనికి. ఇద్దరూ కొన్ని నిముషాలు మౌనంగా వున్నారు. అతనే మళ్ళీ ప్రశ్నించాడు. 'మరి యీ వూరు ఎలా వొచ్చావు రమా? ఈ అన్న ఎవరూ?'

ఆమె సంకోచంతో సాగుతున్న నాల కెత్తి చూసింది. 'చెప్పు రమా. నా దగ్గర ఏం చెప్పడానికీ నీకు సంకోచం అనవసరం. ఈ విషాదయాత్రలో నేను ఒక సహాయకుడినే.' అన్నాడు జగన్నాథం.

'విజయానికి ముందు — ఆ విజయంకి అంతులేక — ... పోయాక వారు బ్రతుకంతా శూన్యమైపోయింది చాలాకాలం అతని కోసం వెతుకుతున్నారు. కొందరు అతను యుద్ధంలో చనిపోయాడన్నారు. అతన్ని తలచుకుని గొడ ఏదన్నా బెంగగా వుండేదాన్ని. అక్షరం అప్పుడు హృదయంలో నిండిపోయి వుండేది. ... సవాళ్ళం. బ్రతుకు దుర్భరమైపోయింది. అప్పుడు...' ఆగిందామె.

'అప్పుడు?'

'ఒక పెద్దమనిషి తీయని మాటలు చెప్పి నమ్మించి యీ వూరికు తీసుకువచ్చాడు. ఇక్కడ హోటల్లో గుమాస్తాగా పెట్టాడు. ఒకరోజు ఉద్యోగం లేదని నా చేతుల్లో అతిగారు ... బెదిరింపు మాటలు మాట్లాడు. కట్టుబట్టలతో ఉన్న నన్ను నిర్బంధంగా ... అతని మాటతో ఆకలితో తప్పించుకుంటూన్న నన్ను అన్న చూసింది. అప్పట్నుంచీ యిక్కడ అన్నతో ఉంటున్నాను.'

'అన్న నీకేమీ కాదన్నమాట!'

'కాదు'

'ఇయ్యాలే నువ్వెక్కడ...' అని అతను ఏదో అనబోతూంటే ఆమె [illegible] తన ముఖాన్ని కప్పుకుని 'ఇంక నన్నేమీ అడగకండి. నన్ను చంపకండి' అని వెర్రిగా కేకలు వేసింది.

జగన్నాథం తెల్లబోయాడు. ఆమె మంచంమీద బోర్లపడి వెక్కి వెక్కి యేడుస్తోంది. ఆమెకి ఉపశమనం బదులు తీవ్రమైన దుఃఖాన్ని కలిగించానే అని బాధపడ్డాడు జగన్నాథం. తెల్లని పక్కమీద ఆమె జట్టు విప్పిన నెమలిపురిలా వుంది. [illegible] దెబ్బతిన్న కపోతంలాగా విలవిలలాడుతోంది ఆమె. అతనికేం [illegible] తోచలేదు. ఇబ్బందిగా దిక్కులు చూశాడు. అతని మనస్సు సానుభూతితో, జాలితో నిండిపోయింది. అనుకోకుండా అతని కళ్లు రెండూ తడి అయ్యాయి.

ఎన్నేళ్ళనుంచో దాచుకున్న యీ అపరిమిత దుఃఖాన్ని పిచ్చి[illegible]లాగ కనపడే తనముందు ఒక ఆత్మీయుని సన్నిధిలో [illegible] చేసుకున్నాడు. సుకుమారంగా పుష్పంలాగా ఉన్న యీ మనిషి [illegible] బాధవుని ఇన్నాళ్ళు నాగులలో [illegible] ఎక్కడ [illegible] అని ఆశ్చర్యపడ్డాడు. ఎన్ని సుఖాలూ సకల [illegible] మనస్సులోని ఒంటరితనం ఎంత [illegible] ఉంటుందో అతనికి తెలియవచ్చింది. అది [illegible] పరోగాయం [illegible] వ్యాపించి వుంటుంది. [illegible] అమావాస్యలు [illegible] (పూర్తి) వాసన [illegible]. ఆ [illegible] యిసుకమాత్రం అనంతంగా [illegible] వుంటుంది. ఎక్కడా [illegible]. [illegible] రమలో [illegible] ఎక్కడా [illegible]. ఆ యిసుకలో [illegible] (బతుకుపోస్తూ)కుంటూ [illegible] కాకూడంటే [illegible] కోసం [illegible] కూడా [illegible] కుంటూ ఉంటారు.

ఈ ఆలోచనలో క్షణమాత్రం అతనిసర్వాంగాలూ కంపించాయి. అతను నిలదొక్కుకుని, ఏడుస్తున్న రమకేసి చూశాడు. ఆమె [illegible] చెయ్యి వేసి 'రమా' అని మృదువుగా పిలిచాడు. ఆమె మాట్లాడలేదు.

'రమా ఒక్కమాట చెప్పనా' అన్నాడు మళ్లీ.

'ఏమిటి చెప్పండి.' అంది అలాగే బోర్లాపడుకుని.

'ఇక్కడకువచ్చి నిన్ను చూసినప్పటినుండీ నాలో ఒక అశాంతి రేగింది. ఇంతవరకూ ఏ సందేహాలూ లేకుండా సులాపాగా [illegible] జీవితాన్ని గడిపేస్తున్నాను బుద్ధిపూర్వకంగా మనస్సునీ ఉద్రేకాన్నీ మొద్దుబారిపోయేటట్లు చేసుకుంటున్నాను. నిన్ను చూశాక ఎన్నాళ్లనుంచో నీకోసమే వెతుకుతున్నట్టనిపించింది. ఇప్పుడు నేను తెలుసుకున్నాను రమా. నాకు నువ్వు కావాలి.' అన్నాడు జగన్నాథం.

రమ ఏడుపు మానింది. లేచి కళ్లుతుడుచుకుంటూ ఆశ్చర్యంగా అతనికేసి చూసింది.

'చీకటో వెళ్ళేపాంథుడికి దీపంకన్న మరోపాంథుడు ఎక్కువ ధైర్యాన్నీ విశ్వాసాన్నీ యివ్వగలడు రమా. మన యిద్దరి జీవితాల్నీ ఏకం చేసుకున్నట్టయితే, మనకీ (ప్రశాంతి, ధైర్యమూ కలుగుతాయని ఆశగా ఉంది. నేను నిన్ను (పేమిస్తున్నాను రమా.'

'నిజంగానా!' నమ్మలేనివాళ్ళలా అడిగింది రమ.

'నిజం తెలిపోయిందా రాత్రి. [illegible] చెప్పి మనోటు [illegible] జీవితాలు [illegible] కలిసి సాగినా [illegible] లేకుండా గడించిపోతాయి. [illegible] రమా. నిన్ను పెళ్ళిచేసుకుంటాను నీకిష్టమేనా?'

'మరి బర్మా, సింగపూర్ — ఎక్కడికీ వెళ్ళరా?'

'వెళ్ళను, నువ్వు నా భార్యవైతే.'

ఆమె అతని కళ్ళలోని నిజాయితీని, నిశ్చయాన్నీ గమనించింది. [illegible] ఎక్కడనుంచో సంతోషమనునది [illegible] ముఖాన్ని, [illegible] నిండింది. ఆమె [illegible] (ప్రకాశం [illegible]. ఒక్కసారి [illegible] [illegible] ఆరంభించింది. [illegible] కమ్మరట్టయింది. [illegible] ఆనం దంలోనికి [illegible]. అతని [illegible], [illegible], [illegible] గలగలా నవ్వు [illegible]. అతను చూసి [illegible] రమా!' అన్నాడు. ఆమె [illegible] మంచంపైనుంచి [illegible] వస్తానంటూ గదిముందరిన [illegible] వెళ్లిపోయింది.

గది దాటగానే సులలిత కంగారుగా అక్కడనుంచి వెళ్లిపోవడం చూసింది. దగ్గిరకెళ్లి కోపంతో 'అక్కా, నువ్వు చాటుగా నిల్చుని మామాటలు వింటున్నావా?' అని అడిగింది.

'లేదు పిల్లా. లేదులేదు' తడబడుతూ అంది సులలిత.

'నువ్వింత దగ్గర ఏం చేస్తున్నావ్ ఇంత రాత్రివేళ.'

'నీతోడు పిల్లా. నేనొక్కమాట వినలేదు. తాళం చెవుల కోసం వెతుక్కుంటూ వచ్చా నలాగ.' అంది సులలిత.

'సిగ్గుమాలిన పని మానెయ్యక్కా.' అంటూ విసురుగా లోపలికి వెళ్లిపోయింది రమ.

జగన్నాథం ఒక్కడూ గదిలో మంచంమీద దిండ్లు వానుకుని కూర్చుని ఆమెకోసం నిరీక్షిస్తున్నాడు. అతని మనస్సంతా నేలిక్కగా ఉంది. వర్షం ఎక్కువయింది. కిటికీమీద పడుతున్న శబ్దం కూడా ఎక్కువయింది. కొంతసేపటికి రమ గదిలోకి వచ్చింది. గది నిండుగా సువాసన అత్తరు గుబాళించింది. ఆమె ముఖానికి పౌడరూ, పూసినట్లు ఉపయోగించింది. ఇందాకటి కన్నీటి చారలూ, బాధయొక్క నీడలూ లేవు. తెల్లని పువ్వుల చీర కట్టుకుంది. జుట్టు దువ్వుకుని వదులుగా ముడుచుకుంది. నవ్వుతూ, సిగ్గుతో హాయిగో రాజహంసలా వచ్చే ఆమెని చూడగానే అతని హృదయం ఆనందంతో నిండింది.

అతను లేచి ఆమెను మంచంమీద పక్కనే కూర్చోబెట్టాడు. ఆమె కళ్లల్లోకి చూస్తూ 'నువ్వు అమాయకురాలివి రమా. ఇంక నిన్నెప్పుడూ ఏడవనివ్వను. ఏడుపు నీ బతుకులోకి రానివ్వను.' అన్నాడు.

ఆమె తన చేతివేళ్లు అతని చేతివేళ్లలోంచి పోనిచ్చి 'మీరు నన్ను ఎప్పటికీ పెళ్లి చేసుకుంటారు కదూ. ఇక్కడనుంచి వెళ్లిపోతాం కదూ.' అంది.

'తప్పకుండా. ఈ వర్షం తగ్గగానే బయలుదేరి ఇల్లీ అన్నీ ఏర్పాటూ చేసి ఒక వారంరోజుల్లో నిన్ను తీసుకు వెళ్ళడానికి వస్తాను'

'మీరు రాకపోతే—' భయంగా అడిగింది రమ. ఆమె కళ్ళల్లో భయం మళ్లితిరగడం చూశాడు జగన్నాథం.

'ఎందుకు రాను రమా. నీకిటువంటి అనుమానం ఎందుకు కలగాలి?' అన్నాడు.

'అయితే వెళ్ళొచ్చును.' అంది ఆమె.

అతను నవ్వుతూ ఒట్టు వేశాడు. ఆమె నిట్టూర్చి కన్నులు మూసుకుంది: మనస్సుయొక్క అగాధపు చీకటిలోయలో కాంతి మార్గం తెరచుకుంటూన్నట్లనిపించింది ఎర్రని ఆమె పెదవులు జీవితోత్సాహం పలుకుతూన్నట్లు కదిలాయి. ఆమె ముఖంలో తృప్తి విచ్చిన రేకుల పద్మంలా విరిసింది.

'నువ్వు చాలా అలసిపోయావు. కాస్సేపు నిద్రపో రమా.' అన్నాడు జగన్నాథం.

'మీరు...?' అడిగింది రమ.

'నేనిలాగే కూర్చుని ఆలోచిస్తూంటాను.'

'నాకు కాపలా కాస్తుంటారా!' అని నవ్వింది రమ కన్నులు మూసుకునే.

'అవును. ఎవరిసొమ్మైనా వాళ్లు భద్రంగా చూచుకోవాలి కదా!' అన్నాడు జగన్నాథం.

పెంకితనంలో వికసించడానికి ఒప్పుకోని ఎర్రని మొగ్గలాగ వున్నాయి ఆమె పెదవులు. జగన్నాథం వంగి పెదవుల్ని మెల్లగా మృదువుగా ముద్దుపెట్టుకున్నాడు. రమ అతని చేతిని తీసుకుని తన గుండెమీద పెట్టుకుంది. అతని చేతిమీద తన చేయి వుంచింది.

'ఈ చేయి ఇలాగే ఉంచండి. ఇంక నాకు భయంలేదు. హాయిగా నిద్రపోతాను.' అంది రమ. అతనేదో కబుర్లు చెబుతూంటే వింటూ నిద్రలో లీనమయిపోయింది.

ఈ విచిత్ర సంఘటన గూర్చి, తన నిర్ణయాన్ని గూర్చి యింకా విస్మయంగా ఆలోచిస్తున్నాడు జగన్నాథం. అతని చెయ్యి ఆమె గుండెలమీదనే వుంది. ఆ చేతిమీద ఆమె చెయ్యి వుంది. అలాగ ఎంతసేపు కూర్చుని ఆలోచించాడో అతనికే తెలియదు. గది గుమ్మం దగ్గర ఎవరో తచ్చాడుతూన్నట్టుగా అనిపించి విచారించి చూశాడు. ముసలిది! సైగ చేస్తోంది. రమ్మని చేయిఊపుతోంది. రమకి నిద్రాభంగం కాకుండా మెల్లగా తన చేయి విడిపించుకుని చప్పుడు కాకుండా గది దాటి వెళ్లాడు.

'ఎందుకవ్వా పిలిచావు?' అన్నాడు. ముసలిది అతన్ని మండువాలో మూలకు తీసుకు వెళ్లింది.

'అమ్మాయి బాగా నచ్చిందా బాబూ?' అంది.

'నచ్చింది' అన్నాడు జగన్నాథం నవ్వుతూ.

ముసలిదానికళ్లు కుత్సితపు హాసంతో సన్నగా మూసుకున్నాయి. వెకిలిగా నవ్వి 'మారాజులు మీరు. గొప్ప ప్రభువులు.' అంది.

జగన్నాథం రమ లేస్తుందేమోనని 'త్వరగా చెప్పు అవ్వా!' అన్నాడు. ఆమె నవ్వుతున్న హాస్యాన్ని ఆమె గుండెలనుండి తీయడం కూడా ఏదో దోషంలాగా అనిపిస్తోంది అతనికి.

'నువ్వే కాదు బాబూ ఏ అయ్య చూసినా వచ్చిందన్నవాడే కాని వేరే మాట పలికినవాడు లేడు. ఒక రాత్రికి రెండొందలు, మూడొందలు యిచ్చిన మారాజులే అందరూ. అందరిలాంటిది కాదు బాబూ నాపిల్ల. చక్కదనం, ఔదార్యం. దాని వొళ్లూ దాని గుణమీలాంటి ప్రభువులకే తెలుస్తుంది. అందుకే అయిన వాళ్లని కానివాళ్లని గుమ్మం ఎక్కనివ్వను. ఎంచుకోడంలో దానికున్న తెలివి గొప్పది బాబూ. మనసు కాకపోతే ఎంత గొప్పవాడైనా పొమ్మంటుంది.' అంది ముసలిది.

'ఇంతకీ నువ్వు చెప్పేదేమిటి?' అన్నాడు జగన్నాథం విసుగ్గా.

'మరేం లేదు బాబూ. నీకన్నాళ్లు నచ్చితే అన్నాళ్లూ అనుభవించు. నువ్వు లోటుచేస్తావా బాబూ మారాజు బిడ్డవి. ఒక రాత్రికి రెండొందలు తక్కువ కాకుండా యిస్తావు. నాకు తెలుసును. ఇదీ నా మాటే చాలు బాబూ, నీలోను తెలుసుకోవడానికి. ఏదో లేనివాళ్లం. మీ లాంటివాళ్లు దయచూస్తే నాలుగు రోజులు మీ పేరు చెప్పుకుంటాం'

జగన్నాథానికి మాటా యీ తీరూ అసహ్యం అనిపించింది. 'ఇదుగో అవ్వా. రమని నేను పెళ్లి చేసుకోబోతున్నాను.' అన్నాడు.

ముసలిది ఫక్కున నవ్వింది. ఆ నవ్వు కొన్ని వందల కప్పల్ని బుట్టలో చుట్టబెట్టి ఊపిరాడకుండా నొక్కుతూంటే వచ్చిన ధ్వనిలాగ వుంది

'మాకు పెళ్ళేమిటి బాబూ!' అంది.

'చూడవ్వా, రమ చాలా కష్టాలు పడింది. రమ శోకంతో కృశించిపోతోంది. రమని నేను ప్రేమించాను. పెళ్లి చేసుకుంటానని వాగ్దానమిచ్చాను.' అన్నాడు జగన్నాథం.

'వెర్రోడా!' అంటూ మళ్లీ విరగబడి నవ్వింది ముసలిది.

'ఏం?' అర్థంకాలేదామె నవ్వు జగన్నాథానికి.

'నువ్వుకూడా నమ్మేశావా బాబూ. అదంతా నటన బాబూ, నటన. ఎప్పుడూ ప్రతివాళ్లదగ్గరా యిలాగే కల్పించి చెప్తుంది. వాళ్లు జాలిపడి యింకో వంద ఎక్కువిచ్చేవారు. నీకనుభవం తక్కువ. లేతమనిషివి. ఇట్టే నమ్మేశావ్.' అంది ముసలిది అతన్ని కనిపెడుతూ.

జగన్నాథానికి కోపం వచ్చింది; సంశయమూ కలిగింది.

'రమ మోసం చెయ్యదు.' అన్నాడు సందేహంగా.

'తాను దిక్కులేనిదానినని చెప్పిందికదూ. నువ్వు తను చిన్నప్పుడు ప్రేమించిన పిల్లోడిలా ఉన్నావంది కదూ. తండ్రి ఉరిపోసుకు చచ్చిపోయాడంది కదూ. వెక్కి వెక్కి ఏడ్చింది కదూ.' గబగబా అడిగింది ముసలిది, జగన్నాథం స్తంభించిపోయాడు.

'అంతా నటన బాబూ నటన. ఇలాంటి తప్పుడు వేషాలెయ్యొద్దని ఎన్నోసార్లు చెప్పాను. వినదు కదా బాబూ. నా కిలాంటి అబద్ధాలూ వేషాలూ నచ్చవు బాబూ. మనమూమనాలు మనకి చాల

అటువంటి మాటలు చెప్పాడు. ఎప్పటికేనా ప్రమాదం అని చెప్పాను. ఇదిగో ధర్మప్రభువు కాబట్టి నీతో చెప్పాను. ఎక్కడా అనకు బాబూ. మా కూడు పడిపోతుంది.' అంది ముసలిది, ఉత్సాహంగా.

జగన్నాథానికి నోట్లో ఏదో అరుచి పుట్టినట్లయింది. వెగటుగా అసహ్యంగా అనిపించింది. కోపంతో అతని కళ్లు జ్వలించాయి. 'అయితే ఈ రోజు రాత్రి మీరు పిలిచి ఉండమన్నందుకు డబ్బివ్వాలి. అంతేనా.' అన్నాడు.

'అంతే బాబూ. ... బతికేవాళ్లం. మా కింకేం కావాలి బాబూ. ఇందాకా నా దగ్గరకొచ్చి '...' అని మరీ మరీ చెప్పింది. 'ఆఖరికి బజారా అయినా ఎంత తీసుకో అన్నా' అని పిచ్చి ... 'మా రాజా అన్యాయం చెయ్యడు పిల్లా వుత్తినంగానూ ఇవ్వు' అని కూకలేశాను బాబూ' అంది ముసలిగి వినయంగా.

'సరే అయితే' అన్నాడు జగన్నాథం. గబగబా గదిలోకి వెళ్ళాడు. బయటకన్నా అగ్నిపర్వతంలాగ వుంది, అతని మనస్సు. మంచంమీద విశ్రాంతిగా పడుకున్న రమ ... నల్లంగా కనపడింది. మెడ పిసికి చంపెయ్యాలన్నంత కోపంతో మంచం దగ్గరగా వెళ్ళాడు. అప్రయత్నంగా అతని చేతుల లోని కండరాలు బిగబట్టిన తాళ్లలాగ బిగుసుకుపోయాయి. పళ్ళు బిగించాడు. ఇంతలో మళ్ళీ ఏమనుకున్నాడో గన పెడైనా ... పళ్ళ్తీసి మంచంమీదకు విసిరాడు. సూట్‌కేసు చేత్తో పట్టుకుని పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ సావిట్లోకి వచ్చాడు. చీకటి. వర్షం కురుస్తూనే వుంది. 'వెళ్ళిపోతున్నారా బాబూ.' అంది ముసలిది. సమాధానం చెప్పకుండా మెట్లు దిగి సందుదాటి నడినడిగా చీకట్లోకి వెళ్ళిపోయాడు. ముసలిది ఆశ్చర్యంగా, విచిత్రంగా ధ్వని చేసింది.

రమకి మెలకువ వచ్చేటప్పటికి ... దాటింది. చీకటి పలచబడుతోంది. ... రమకి. ఆమె కళ్లు తెరు... ఆకాశం ... ఆమెలో ... తెల్లని కిరణాల్ని ప్రసరించాయి.

బద్ధకంగా ఆవులించి పక్కకు చూసింది రమ. అక్కడ జగన్నాథం లేడు. లేచి మూలన్నీ గది అంతా చూసింది.

జగన్నాథం ఎక్కడా కనపడలేదు. కంగారుగా మంచం దిగి ముందు వాకిట్లోకి వచ్చింది. ... తో తుడుస్తోంది. ఆత్రుతతో 'ఆయనేరి అవ్వా?' అని అడిగింది.

'...'

[illegible] అయింది. 'ఉదయం వెళ్ళాడు. నాతో చెప్పకుండా వెళ్ళాడు.' అని ఉద్రేకంతో అంది. ముసలిది మాట్లాడలేదు.

'ఎక్కడికి వెళ్ళాడు?' అంది రమ.

'ఏమో నాకేం తెలుసు. పెట్టె కట్టుకుపోయాడు.' అంది ముసలిది.

'ఎందుకు వెళ్ళనిచ్చావ్ అవ్వా? నేను లేచేవరకైనా ఉండలేకపోయావా?' అంది ఏడుపు నాపుకుంటూ రమ.

'ఏంటే అంతంగాడు పిల్లా నేనంత తెలివితక్కువదాన్ననుకున్నావా? అదిగో చూసుకో నీ మంచంమీద పర్సు వదిలేసి మరీ వెళ్ళాడు.'

'పర్సా!'

'అవును.'

రమకి ఆశ్చర్యం కలిగింది. తీవ్రంగా 'ఏమన్నా చెప్పావా?' అంది

'ఘంటా బజాయించి చెప్పాను. నాకేం భయమా సిగ్గా. నాలుగు రాళ్ళు రాలేచోట నోరు మూసుకుకూర్చోడం నాచేత కాదుపిల్లా.' అంది గర్వంగా ముసలిది.

పెదవులునొక్కిపట్టి 'ఏం చెప్పావు ఆయనతో?' అంది రమ.

'[illegible]వాడు. నువ్వు ప్రేమించావని నిన్ను పెళ్ళి చేసుకుంటానని అన్నాడు. మా నాగేంద్ర కాను పిల్లా. నాకుమాత్రం ఎరగనివాళ్ళా పిల్లా [illegible]. వాణ్ణి తిరుగుకుని దల్లగా పోదామని చూస్తున్నావా? నీ ఆటలు కొనసాగనిస్తానటే పిల్లా. ముసలిదాన్ని దిక్కులేక [illegible] చచ్చిపోయి మాయ చేస్తావా?' అంది ముసలి చేతులు వూపుతూ.

'ఏంచెప్పావ్?' అంది రమ.

'నీదంతా నటన అని చెప్పాను. నచ్చిన ప్రతివాడిదగ్గరా యిలాగే వేషం వేస్తుందన్నాను. [illegible] తెల్లబోయింది అబ్బాయి మొహం.' అంది ముసలిది కళ్ళు కిలకిలా నవ్వుతూ.

రమకి కాళ్ళకింద భూమి బద్దలయిపోతూన్నట్టు అనిపించింది. ఆమెకి దేవుడిమీదా మనిషిమీదా విశ్వాసం ఒక్కసారిగా తుడిచిపెట్టుకుపోయినట్లుంది. కళ్ళు తిరిగి పడిపోతూన్న ఆమె గోడపట్టుకుని నిలబడింది.

ముసలిది అనునయంగా, 'మగవాళ్ళమాటలు నమ్మి చెడిపోకు పిల్లా. అప్పుడు నేను చిన్నదాన్ని [illegible] నీకేటి మొక్కులకి, పక్కింటికి కూడా పనికొస్తారు. ఈ వయస్సులో నాలుగువారు కూడబెట్టక పోగేయింకెవ్వరే పిల్లా. పోయిరాసుకో. నీ మంచంమీదకి పర్సు గిరవాటేసిపోయాడు. ఎంత సౌఖ్యంగా చూడు.' అంది.

'[illegible]. ద్రోహముండా. పిశాచముండా.' అంటూ రమ ఉక్రోషంతో ముసలిదానిమీద పడి దవడమీదా తలమీదా వీపుమీదా మొత్తేసింది. ముసలిది తప్పించుకుని పారిపోబోయింది. 'నా కొడుకుని [illegible]. నా బతుకుని నాశనం చేశావే.' అని బిగ్గరగా అరుస్తూ అక్కడున్న ముక్కాలిపీటని ముసలిదానిమీదకు విసిరింది 'అబ్బా' అని ముసలిది నిలువునా ఒరిగి కూలబడిపోయింది. ఆమె తలమీదనుండి నెత్తురు ప్రవాహంలా కారుతోంది. [illegible] దెబ్బతో ముసలిది స్పృహతప్పిపడిపోయింది. రమ తిన్నగా గదిలోకి వెళ్ళింది. మంచంమీద పర్సుని తీసి చూసింది. ఒక అరనిండా నోట్లు [illegible] వున్నాయి. ఒక అరలో జగన్నాథం ఫోటో వుంది. ఆ పర్సు పట్టుకుని విగ్రహంలా అలాగే నిల్చునిపోయింది. ఆమె చేతులు వణుకుతున్నాయి. [illegible] అశ్రువులు ఏకధారగా ప్రవహిస్తున్నాయి. [illegible] నిలబడిన ఆమెకి పరిష్కారం స్ఫురించింది. ఒక్కసారిగా పరుగెత్తుకుని వీధిలోకి వచ్చింది. చేత్తో పర్సుని గట్టిగా పట్టుకుంది. మలుపులోదిగి వేగంగా నడిచి రోడ్డుమీదకి వచ్చింది. వర్షం సన్నగా కురుస్తోంది. ఆమె పరుగు సాగించింది. [illegible] నోళ్ళంతా చిందుతున్నాయి. ఆమె గోతుల్నీ గుంటల్నీ చూడలేదు. గోతులలో కాలుపడి కింద పడుతోంది. మళ్ళీ లేచి, పరుగెత్తుతోంది. బట్టలన్నీ బురదతో దట్టంగా అసహ్యంగా తయారయాయి. ఆమెముఖాన కూడా బురద చిమ్మింది. జుట్టు ముడివీడిపోయింది వానికి నొసలంతా తడిసిపోయింది. బట్టల చివరలనుంచి నీళ్ళు కారుతున్నాయి

స్టేషను దగ్గరవుతూ వచ్చేస్తోంది. స్టేషను [illegible] కొంచెం కొంచెం తెల్లబడుతున్నాయి. ఆమె పరుగు వేగం హెచ్చించింది. ఆమె గొంతెండిపోతోంది. ఆయాసపడుతోంది. కనుచూపు మేరలో స్టేషన్ కనపడుతోంది. స్టేషనుకి రైలు వచ్చేసింది. [illegible] కట్టకడపటి శక్తినంతా ఉపయోగించి ఒక్క పరుగులో స్టేషన్ చేరింది. జనం గుంపులు గుంపులుగా దిగుతున్నారు. గేటుదగ్గర జనం క్రిక్కిరిసి ఉన్నారు. [illegible] పరిగెత్తుకుని [illegible] పలికిపోయింది. చెయ్యి అడ్డంగా 'తప్పు' అంటూన్న టికెట్ కలెక్టర్ని కూడా బురదచేతులతో తోసివేసింది. ప్లాట్‌ఫారంమీదకు వచ్చింది. విడిపోయిన జుట్టుతో నోళ్ళంతా మొహమంతా బురదతో భయంకరంగా, వింతగా చూస్తున్నారు జనం. ఆమె ఒక్కొక్క రైలుపెట్టె ఆత్రంగా వెతుకుతోంది. 'బాబుగారూ' అని అరుస్తోంది. పెట్టెలలోని ప్రయాణీకులు అర్థంకాక 'ఏంటిటి ఏంటిటి' అంటున్నారు. ఆఖరు పెట్టెలో కిటికీ కొంచెందూరంలో ఉన్న జగన్నాథాన్ని చూసింది రమ. రైలు కూత వేసింది. గార్డు విజిలు వేశాడు.

'బాబుగారూ యిదిగో మీ పర్సు' అంటూ పెట్టెలోకి పర్సుని విసిరింది రమ. జగన్నాథం రమని పోల్చుకోలేకపోయాడు మొదట. ఇంతలో రైలు కదిలింది. రైలుతోపాటు ఆమెకూడా పరుగెత్తుతూ 'నేను రమని బాబు రమని...మళ్ళీమీరు...మీ...' అయాసంతో యింక మాట్లాడలేకపోయింది రమ. చిరుమడతలో కాలు చిక్కుకుంది. ఒక్కసారిగా ముందుకు తూలిపడింది. జగన్నాథం తొందరగా దిగిపోయి రైలుపెట్టెలోంచి ప్లాటుఫారంమీదకి దూకాడు. నేలను కరుచుకుని, బురదతో నిండిన బట్టలతో విడిపోయిన శిరోజాలతో బోర్లపడివున్న దీనమైన స్త్రీ మూర్తివైపు ప్లాటుఫారంమీద మిగిలినజనం కంగారుగా [illegible] చూశాడు. అతని మొహం బాధతో [illegible]. రైలు అప్పుడే చాలాదూరం వెళ్ళిపోయింది. జగన్నాథం కిందికిదిగి [illegible] చూశాడు. పర్సులో డబ్బంతా ఎలా పెట్టినది అలాగే వుంది. కాని ఫోటో మాత్రం లేదు.

అరకులోయభాష: ఆంధ్రంతో సంబంధం

శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తి

విశాఖపట్టణానికి వాయవ్యంగా డెబ్భై మైళ్ళ దూరంలో అరకులోయ ఉంది. ఆ చుట్టుపక్కల కొండల్లో, దూరదూరంగా ఇళ్ళు కట్టుకొని నివసించే ఆదివాసి జాతులెన్నో ఉన్నాయి. బగత, కొట్య, ములిగా, పైండి, డొంబు, వాల్మీకి, మూకదొర, కొండదొర, సామంతులు—ఇక్కడ కన్పించే ప్రధానమైన కొండ తెగలు. వీటన్నిట్లోనూ పెద్దకులం బగత. 'బగత' సం. భక్తశబ్దభవం. వీళ్ళు, కొట్యాలు, మూకదొరలు, గోమాంసం వర్జించటంవల్ల మిగిలిన కొండతెగలకన్నా తాము గొప్పవాళ్ళమని చెప్పుకుంటారు. కొండదొరలు, సామంతులు తప్ప మిగిలిన తెగలకు ప్రత్యేకమైన భాషలేదు. వాళ్ళ మాతృభాష ఒకరకం ఒడ్రభాషాభేదం కొద్దిగా [illegible] తెలుగు అక్కడి అన్ని తెగలవారూ మాట్లాడగలరు. కొండదొరలకు, సామంతులకు స్వతంత్రభాషలున్నాయి. సామంతులు వాళ్ళనివాళ్ళు 'కువి—కువిజ' (బహువచనం) అని పిలుచుకుంటారు. వీళ్ళనే గంజాం ప్రాంతంలో 'ఖాండ పురోహితులు, కోంధులు' అని కూడా అంటారు. కాని కోంధులనే పేరు వాళ్ళు సహించరు. ఏ కారణంవల్లనో అది ప్రస్తుతం నిందార్థకమయింది. సామంతుల పెద్దను 'సామంత్' అంటారు. ఇది సామంత శబ్దభవం. వీళ్ళు మాట్లాడేది 'కువి' లేక 'కోన్డ్' అనే పేరుగల ద్రావిడభాష.

కొండదొరల మొదటిపేరు ఏమిటో అదిగాక వాళ్ళని వాళ్ళు 'కూబి' లేక 'కూబిజ్' (బహువచనం) అని పిలుచుకుంటారు. 'కొండదొర' అన్నది తెలుగువాళ్ళు తమకిచ్చిన పేరని వాళ్ళు చెప్తారు. వీరిభాషను 'కూబి భాష' అనిగాని, 'కొండభాష' అనిగాని అనవచ్చు. సాంఘికంగా వీరు బగత కొట్య, మూకదొరలకన్నా తక్కువ; మిగిలిన తెగలకన్నా ఎక్కువ. వీళ్ళనే కొండకాపులు, కొండ వారి (?)లు, పాండవకులులు అని కూడా కొన్ని ప్రాంతాల్లో అంటారు. వీళ్ళు మాట్లాడే 'కూబి' భాష, సామంతులు లేక ఖాండ పురోహితులు మాట్లాడే 'కువి' భాష, ఒరిస్సా [illegible] జిల్లాల్లో 'ఖోన్డు'లు మాట్లాడే 'కూఇ' భాష, చాలావరకు సన్నిహిత సంబంధం కలవి. 'కూ' లేక 'కూ' అంటే పర్వతం, 'కూ—' అంటే పర్వతవాసి. సంధిలో వచ్చిన 'కువి'లవల్ల కూయి, కూబి శబ్దాలు. [illegible] 'వ'కారం బకారంగా మారి 'కూబి' శబ్దం ఏర్పడాయి. బహుశా ఈ రెండు [illegible] ఒకే భాషకు ప్రాంతీయ రూపాలుగా ఉండి ఉంటాయి. ఆ మూలభాష ప్రాచీన ద్రావిడభాషా శాఖలో ఒకటి.

[illegible] కిందట కాల్డ్వెల్ రాసిన ద్రావిడభాషా వ్యాకరణంలో ద్రావిడభాషలు పన్నెండని వ్యాఖ్యానించాడు. కాని [illegible] ఏళ్ళలో జరిగిన పరిశోధనల ఫలితంగా [illegible] ద్రావిడభాషలు మొత్తం [illegible] తేలాయి. వాటిని మూడు ప్రాంతీయ వర్గాలుగా విభజించవచ్చు.

1. దక్షిణ ద్రావిడభాషలు (9): తమిళం, మలయాళం, తెలుగు, కన్నడం, తుళు, కొడగు, బడగ, తోడ, కోట;

2. మధ్యద్రావిడ భాషలు (9): కూయి, కువి, కూబి (కొండ), గోండి, పర్జి, ఒల్లారి, కవిఖ, కోలామి, నాయకి;

3. ఉత్తర ద్రావిడభాషలు (3): కురుఖ్, మాల్తో, బ్రాహూయీ.

ఇవిగాక ఇంకా గుర్తుపట్టని ఎన్నో ఉండవచ్చు. కొండ (కూబి) భాష ప్రత్యేక భాషగా ఇటీవలనే గుర్తింపబడింది. 1941-వ సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం ఈ భాష మాట్లాడేవారి సంఖ్య 14,082. అరకులోయ తాలూకాలో 900 దాకా కొండదొరలు ఉన్నారు. ఇంకొక [illegible] లెక్కించినా, ఆంధ్రప్రాంతంలో వీళ్ళ జనాభా 8,000 మిగిలిన [illegible] ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లాలోను ఉండవచ్చు. ఈ భాషా ప్రధాన లక్షణాలను సంగ్రహంగా ప్రదర్శించి, తెలుగుతోను, మిగిలిన ముఖ్య ద్రావిడభాషలతోను పోల్చి చూపటమే ఈ వ్యాసం ఉద్దేశం.

వర్ణాలు: చరిత్ర

కొండ లేక కూబి భాషలోని వర్ణాలను ఈ కింది వర్గాలలో చూపించవచ్చు:

స్పర్శాలు: ʼ, క, గ, ట, డ, త, ద, ప, బ
శిథిల స్పర్శం: డ
అనునాసికాలు: ఙ ణ న మ
ఊష్మాలు: స జ స జ వ
రేఫాలు, లేక, కంపితాలు: ర ఱ, ల
పార్శ్వికం: ల
అచ్చులు: అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఎ, ఏ, ఒ, ఓ.

హల్వర్ణాల్లో [illegible] శ్వాసనాదాలు (Voiceless); [illegible] నాదాలు (Voiced).

ఈ భాషకు విశిష్టమైన వర్ణాల్లో [ʼ] ఒకటి. దీన్ని ఇంగ్లీషులో 'Glottal Stop' అంటారు. [illegible] [illegible] ఈ ధ్వని ఎప్పుడు [illegible] [illegible]

లిక వాయువు నిరోధమే మూర్ధన్య లక్షణం. కొలామిభాషలో ఒది అన్న భేదకమైన ధ్వని కాబట్టి ప్రత్యేకవర్ణంగా గ్రహించాలి. ఠవర్ణం తెలుగులోని పొడిరేఫంలాగానే ఈ వర్ణం ఉచ్చరింపితం. జవర్ణం తెలుగులో దంత్యమైన చకారంలాగా (చార, జారు - శబ్దాల్లో లాగా) ఉచ్చరింపితం. దీనికి సరియైన ద్యోతకవర్ణం ౘ; పంక్తి క్రిందరెండుచుక్కలతో రాసినా, చిన్న ఒక్కొక్క గుర్తుగా భావించాలి. జవర్ణం తెలుగులోని "జాగా"గా కాక, ఆంగ్లంలో 'Zoo, Zero' మొదలైన శబ్దాల్లోని 'Z' లాగా ఉంటుంది. వ, ఙ-లు క్రమంగా ఎగువ పంక్తులు. మిగిలిన వర్ణాల ఉచ్చారణ దాదాపుగా తెలుగులోలాగానే ఉంటుంది. ఈ భాషలోని [డ] వర్ణం మటుకు తెలుగులో ప్రత్యేక వర్ణత్వం లేకుండా అచ్చులమధ్య 'కడ్డి, మడ్డి' మొదలైనచోట్ల ఉచ్చరించే డకారంలాగా ఉంటుంది. హిందీలోని 'ఖూడీ, గాడీ' మొదలైనచోట్ల ఉన్నది ఈ తాడిత డకారమే. కాని తెలుగులోలాగా గాక కొలామిభాషలో డ, ఢ-లు ప్రత్యేక వర్ణాలు, ఉదా: కడ = (సరుకు) కడు; కడా = గా, కడ్డ

కొలామిభాషలో మాండలిక భేదాలు విస్తృతంగా కనిపిస్తాయి. ఆరకులోయలో ఉన్న 'కొలామి' వ్యవహారంలకూ, సగత్ఖా పరిసర్గు ప్రాంతాల్లోనివున్న కొలామి గ్రామాల్లో వాళ్ల వ్యవహారం కొంత విలక్షణంగా ఉంటుంది. ఈ భాషలో ప్రతిపదంలోని రెండో అచ్చుమీద ఊనిక ఉంటుంది. పదం మొదటిఅచ్చు హ్రస్వమైనప్పుడు, రెండో అచ్చుమీదున్న ఈ ఊనిక మరింత స్పష్టంగా తెలుస్తుంది. కేవలం రెండో అచ్చు మొదటిఅచ్చుకన్నా దీర్ఘతరంగానూ, బిగ్గరగానూ వినిపిస్తుంది. ఉదా: సరన్ = చెట్టు; పాం = పాము; పిట్టయ్ = సాతి. ఆ పేచాలు ఆరకులోయ ప్రాంతంలో మరాన్, పాప్, పడాయ్-అని వినిపిస్తాయి. ఈ పదాలకు సమానమైనరూపాలు ఆరకులోయకు పడమటి ఉత్తరంగా ఉన్న 'సాగ్ని' అనే పరిసరాల గ్రామంలో మ్రాను, ప్రాము, ప్రాయ్-అని ఉచ్చరిస్తారు. వీటికి సరియైన తెలుగురూపాలు ప్రాచీనభాషలోని మ్రాను, ప్రేచు, ప్రా- (= ప్రాత) అన్నవి. దక్షిణ పూర్వపు తెలుగుశాసనాల్లో కనిపించే 'వాన్ఱు మూన్ఱు' అనే శబ్దాలు, క్రీ. శ. 9 వ శతాబ్దినాటికి 'వాణ్ఱు, మూణ్ఱు'గా మారి, అదికొన్నకాలంనాటికి 'వాండు, మూండు' [(= అనునాసిక్యానికి గుర్తుగా] మారాది, ఆ తరువాత కేటి 'వాడు, మూడు'-లుగా ఏర్పడ్డాయి. కాని కొలామిభాషలో ఇప్పటికి మన ప్రాచీన శాసనరూపాలకు దగ్గరైన 'న్ఱ' సహిత రూపాల ఉచ్చారణలో ఉన్నాయి. చారిత్రకంగా ప్రాచీనతమిళంలోనూ, ప్రాచీనాంధ్రంలోనూ మాత్రమే ఈ వర్ణసంయోజనం కనిపిస్తుంది. (కొ.=కొలామి; త.=తమిళం; మ.=మలయాళం; క.=కన్నడం; తె.=తెలుగు; ప్రా.=ప్రాచీన.) ఉదా:—

కొ. ఉన్ఱి; త. ఒన్ఱు; తె. ఒణ్ఱు; క. ఒన్దు.

కొ. విన్ఱు; తె. వణ్ఱు.

కొ. చేన్ఱ; త. ఞాన్ఱు; ప్రా. తె. కేణ్ఱు, కేఁడు.

కొ. పన్ఱి; ప్రా. త. పన్ఱి; తె. పంది; క. పంది హంది.

కొ. మూన్ఱి; త. మూన్ఱు; ప్రా. తె. మూన్ఱు మూణ్ఱు, మూఁడు; తె మూడు; క. మూఱు (కన్నడరూపంలో దర్శించిన పొల్లుకుముందు అనునాసికం లోపించడం సహజం.)

కొ. వాన్ఱ; ప్రా. తె వాన్ఱు వాణ్ఱు వాఁడు; తె వాడు.

తెలుగులోనూ మిగిలిన ద్రావిడభాషల్లోనూ ఏకాక్షరాలయిన ర. ఱ-ల భేదం ఇంకా వీళ్ల ఉచ్చారణలో ఉంది. ఉదా: అరి=ఎర్రని; ఏఱు=నీరు (తెలుగులో ప్రవాహార్థకమైన 'ఏఱు'కు ఇది సోదర శబ్దం; ప్రా. త. యాఱు; క. ఆఱు); కర్-=వలవి; కఱ=పొట్ట. కుఱక (ప్రా. తె. కుఱు, కుఱుచ); కిఱు=బూడిద (ప్రా. తె నివుఱు కిఱు; త. క. కిఱు); పిఱ=పుర (ప్రా. తె పిఱ, పిఱుఁగు); సుఱ=(ప్రా. తె. సాఱ-యు); తెఱ=తెఱ్ఱ (ప్రా. తె తెఱ్ఱ, ఎఱ్ఱ); తెప=రెప్ప (ప్రా. తె. ఱెప్ప).

తమిళ కన్నడాంధ్రాలలో 'ఐ' కారంతో కనిపించని శబ్దాలు కూడా, ఈ భాషలో కొన్ని కలిసియున్నాయి ఉదా: పిఱు=వాన; కొఱు=కోడి; కుత్=ఎండ్రకాయ. ఈ క్రింది వాటి జంటలో ల-ఱ లకు విశేష భేదం కనిపిస్తుంది, ఉదా: వాగు=(వాగు) వాగు; ఏఱు=తోక.

ప్రాచీన ద్రావిడంలో ద్వితీయ ఱ వర్ణం (=ఱ్ఱ) ఈ భాషలో 'ట్ట'గా మారిపోయింది. ఉదా: కొ. ఉట్టి; మ. ఉఱ్ఱి; తె. ఉట్టి (ఈ మాటలో తెలుగు-కొలామి రూపాలకు పూర్వస్థితిలో ఉఱ్ఱి అనే రూపం ఉండేదుండాలి)

ప్రాచీనద్రావిడ 'ఴ' వర్ణం తమిళ మలయాళాల్లో కొన్ని మాండలికాల్లో ఈనాటికీ ఉచ్చారణలో ఉంది. అది తెలుగులో క్రీ. శ. 7, 8 శతాబ్దులకి భిన్న పరిసరాల్లో డ, ర-లు గాను, కన్నడంలో ళ, ర-లు గాను మారిపోయింది. ఈ వర్ణం కొలామిభాషలో అంతటా 'డ' (తాడిత డకారం) వర్ణంగా మారింది. ఉదా: కొ. ఏడు; త. ఏఴు; ప్రా. తె ఏడు, తె ఏడు (=7), క. ఏళు; కొ. కోడ్; త. కోఴి; తె. కోడి; కొ. కొడ్వు; త. కొఴు; తె క్రొవ్వు, క. కొబ్బు; కొ. డూ-(క్రింద) త. కీఴ్, ప్రా. తె. క్రిందు, తె. క్రింది.

ప్రాచీన ద్రావిడ ళ వర్ణం కొలామిభాషలో ఆరకులోయ మాండలికంలో ళవర్ణంగాను, దానికి పశ్చిమోత్తర మాండలికాల్లో డవర్ణంగాను, మారుతుంది. ఇది తమిళ కన్నడాల్లో అలాగే నిలిచి ఉంది; తెలుగులో క్రీ. శ. 8-వ శతాబ్దినాటికి లవర్ణంగా మారిపోయింది, ఉదా: కొ. ఆళ్, ఆడు (=భార్య); త. ఆళ్ తె. ఆలు, క. ఆళ్; కొ. కాళ్, కాడు త. కాల్, తె. కాలు, కేలు.

తెలుగులో న వర్ణంగా మారిన ప్రాచీన ద్రావిడ ణ వర్ణం ఈ భాషలో తమిళ కన్నడాల్లోలాగా ఇంకా నిలిచివుంది. ఉదా: కొ. పణ్; త. పణి, ప్రా. తె పణి, తె. పని; కొ. కణు, కణ్ణ; త. కణ్. ప్రా. తె. కణి (=చూచి, క్రొత్తగా), తె. కను కన్ను, క. కణ్, కణ్ణు

ఈ భాషలోని 'జ' వర్ణం ప్రాచీనద్రావిడ 'దృ' వర్ణసంయోజనంవల్ల ఏర్పడ్డది. ఉదా: కొ. దాక్ = దాగు (ప్రా. తె. దాగు, దాఁగు, అడంగు, అడఁగు; త. అడంగు; క. అడంగు, అడగు. /ɪ/ వర్ణం ప్రాచీన 'ఎ' కారంనుండి ఏర్పడ్డది. ప్రాచీనాంధ్రంలో వర్ణసామ్యమున్నా ఎడ్డి అనే వర్ణం ఆధునిక భాషలో క్రమంగా ఇ వర్ణంతో కలిసిపోయింది, ఉదా: ఉద్గు,

దిసు > దిగ్గు, దిసు; డాగు > డాగు; దగలు > దగ్గలు, మొ॥. ఇప్పటికీ కొండభాషలో డిగ్ (=దిగు), డెస్ (=వంచు); దాక్ (=దాగు), దప్ (=దాచు); దెగ్గు(=దగ్గర), అనే ఉచ్చారణలు వినిపిస్తాయి. పై నిరూపణనుబట్టి తేలిన సారాంశం: చారిత్రకంగా కొండభాషలోని శబ్ద నిర్మాణం కోట తెలుగుకన్నా ప్రాచీనమైనా కాసన భాషకు చాలా సన్నిహితంగా కనిపిస్తుంది దీన్నిబట్టి కోట కూయి, కువి, కూడ భాషలు మాండలికాలుగా ఉన్న మూలభాషలో, కూవి మాండలికానికి ప్రాచీనాంధ్రానికి ఎక్కువ ప్రాంతీయ సన్నిహితత్వం ఉండి ఉండాలి.

వ్యాకరణం :

విశేష్యాలు :

ఈ భాషలోని నామ పదాలను మహత్తులనీ, అమహత్తులనీ విభజించవచ్చు. పురుష వాచక శబ్దాలు మహత్తులు. తదితర శబ్దాలు అమహత్తులు. ఏకవచనంలోనూ, బహువచనంలోనూ, ఇదే పద్ధతి. తెలుగులోవలె గాక స్త్రీవాచక శబ్దాలు రెండు వచనాల్లోనూ అమహత్తుల్లాగానే ప్రవర్తిస్తాయి. ఉదా : వాన్లు వాతిన్ = వాడు వచ్చాడు; వార్ వాతిర్ = వారు వచ్చారు (పురుషులు మాత్రం); అది వాతిద్ = అది వచ్చింది (స్త్రీ తిర్యగ్జంతువులు); అవి వాతే = అవి వచ్చాయి (స్త్రీ తిర్యగ్జంతువులు)

మహద్బహువచన ప్రత్యయాలు 'ర్, రు' వర్ణాలు. అమహద్బహువచన ప్రత్యయాలు 'క్/కు, జ్/జు' వర్ణాలు, ఉదా:

మహత్తులు:

ఏక.		బహు.
అనకి (= అన్న)	:	అనకిర్ (= అన్నలు)
కొడ్డొ (= పిల్ల)	:	{ కొడ్డొర్ (= మొగపిల్లలు) / కొడ్డొక్ (= ఆడపిల్లలు)
అమోన్ / ఎమోన్ { (= ఎవడు)	:	{ అమోర్ / ఎమోర్ (= ఎవరు)

అమహత్తులు :

ఏక.		బహు.
మరన్ (= చెట్టు)	:	మరక్ (= చెట్లు)
కుటిమ్ (= సర్పం)	:	కుటిమ్కు (= సర్పాలు)
పేని (= పేను)	:	పేన్కు (= పేలు)
దూకి (= గువ్వ)	:	దూకిజ్ (= గువ్వలు)
ప్లేను (= ఎముక)	:	ప్లేకు (= ఎముకలు; చూ., ప్రా, తె. ప్రేగులు)

ఈ భాషలో నామవిభక్తులు నాలుగు : షష్ఠి లేక ద్వితీయాది విభక్త్యంగం; ద్వితీయ-చతుర్థి; తృతీయ-పంచమి; సప్తమి. ద్వితీయాది విభక్త్యంగం ఏకవచనంలో '-తి/-ది', బహువచనంలో 'అ, ఇ' అనే ప్రత్యయాలు చేరటంవల్ల ఏర్పడుతుంది. ఈ రూపం సంబంధార్థబోధకం (షష్ఠి) కూడా అవుతుంది. ద్వితీయ-చతుర్థి ప్రత్యయం : -క్ ; తృతీయ-పంచమి ప్రత్యయం : -అఁడ్ ; సప్తమీ ప్రత్యయం :- ఉ. అమహత్తుల్లో ప్రథమావిభక్తి రూపాలే ద్వితీయావిభక్త్యర్థంలో కూడా వైకల్పికంగా రావచ్చు. ఉదా:

అమహత్తు : మరన్ = చెట్టు

	ఏక.	బహు.
ప్రథమ	: మరన్ (= చెట్టు)	: మర-క్ (= చెట్లు)
షష్ఠి (ద్వితీయాద్యంగం)	: మర-తి (= చెట్టు యొక్క)	: మర-క్-అ (= చెట్ల యొక్క)
ద్వితీయా-చతుర్థి	మరన్ / మరన్-ది-క్ (= చెట్టును, చెట్టుకు)	: మరక్-అ-క్ (= చెట్లను, చెట్లకు)
తృతీయా-పంచమి	మర-త్-అఁడ్ (= చెట్టుచేత, చెట్టునుంచి) :	:
సప్తమి	: మర-త్-ఉ (= చెట్టులో, చెట్టుపై) :	:

మహత్తు :- కొడ్డొ = పిల్లవాడు

	ఏక.	బహు.
ప్రథమ :	కొడ్డొ	కొడ్డొ-ర్
షష్ఠి :	కొడ్డొ-ది-	కొడ్డొ-ర్-ఇ-
ద్వితీయ-చతుర్థి :	కొడ్డొ-ది-క్	కొడ్డొర్-ఇ-క్
తృతీయ-పంచమి :	కొడ్డొ-ది-అఁడ్	:
సప్తమి :	కొడ్డొ-ది-ఉ	:

ప్రథమ పురుష సర్వనామాల్లో ద్వితీయాది విభక్త్యంగం '-ఇ' ప్రత్యయంవల్ల ఏర్పడుతుంది. ఉదా:- వాన్లు : వని-, వార్ : వరి- (తె. వాడు: వాని, వారు : వారి). ప్రత్యేకంగా మహత్తులున్న చోట ప్రయోగాలు గూడా సామాన్య వాక్యరచనలో ఎక్కడా లేవు.

ప్రత్యయాల్లో ఏకవచనంలోని -ఇ,-తి,-ది, వర్ణాలను, బహువచనంలోని -అ,-ఇ, వర్ణాలను, తెలుగులోని షష్ఠీవిభక్తి -తి,-టి; అ,-ఇ; ప్రత్యయాలతో పోల్చవచ్చు. (నూతి, ఇంటి, వారల, వారి). తమిళంలో ద్వితీయాద్యంగమైన మరం-త్-, కన్నడంలోని మర-ద్-రూపాలుగూడ వీటితో తులనీయాలు.

సర్వనామాలు :

ప్రథమా విభక్తిలోను, ప్రథమేతర విభక్తుల్లోను వచ్చే సార్వనామిక ప్రాతిపదికలు :

	ఏక.	: బహు.
ఉత్తమ పురుష :	నాన్ : నా-(= నేను: నా-)	మాక్ (= మేము)
		మాట్ : మా- (= మనము : మన-)
మధ్యమపురుష:	నీన్: నీ-(= నీవు: నీ-):	మీర్ : మీ-(= మీరు: మీ-)
ప్రథమపురుష:	వాన్లు: వని-(= వాడు: వాని)	వార్ : వరి-(= వారు: వారి)
	వేన్లు: వెని-(= వీడు: వీని):	వెర్ : వెరి-(= వీరు: వీరి-)
	అది: దని-(= అది: దాని-)	అవి: వన్కు-(= అవి: వాని-)
	ఇది: దిని-(= ఇది: దీని-):	ఇవి: విన్కు-(= ఇవి: వీని-)

తమిళ మలయాళ కన్నడాల్లో ద్వితీయాది విభక్త్యంగాలు ఉత్తమ పురుషలో ఎన్-/యన్-, ఎమ్-/నమ్-అనీ, మధ్యమ పురుషలో నిన్-, నిమ్-అనీ ఉంటాయి. వీటితో పోలిస్తే కొండభాషలో,

సర్వనామాల ద్వితీయాది విభక్త్యంగాలు ఇతర ద్రావిడ భాషల లాగా, తెలుగు రూపాలకే దగ్గరగా ఉన్నాయి

సంఖ్యా వాచకాలు:

ఈ భాషలో ఒకటినించి నాలుగువరకు సొంతంగా వచ్చిన సంఖ్యా వాచకాలు నిలిచి ఉన్నాయి ఐదుమొదలు పైవన్నీ తెలుగు నించి ప్రాచీన స్థితిలోనే ఎరవు తీసుకొన్నవిగా కనబడతాయి

కొం. ఉన్రి=ఒకటి, ఒరన్=ఒక్కడు (పుంలింగం); ఏకార్థకం చేరి వచ్చేది, ఒరన్రి=ఒక్కతె; ఒర్ని=ఒకదాని; త. ఒన్ఱు; ఒరు వన్=ఒక్కడు; క. ఒందు; ఒబ్బను (పూర్వరూపాలు: *ఒన్ఱు. * ఒర్వన్); ప్రా. తె ఒగండు=ఒక్కడు. అన్యుడు (చూ. ఒండొరుల=ఒకరినొకరు).

కొం. రున్డి=రెండు; రిఁ ఎర్=ఇద్దరు; రిన్డేక్=ఇద్దరాళ్ళు; త. ఇరణ్డు; ఇరువర్=ఇద్దరు; క. ఎరడు; ఇర్బరు (పూర్వరూపాలు: *ఇర్బరు * ఇర్వర్); తె రెండు; ఇద్దఱు (పూర్వరూపం: *ఇరి-దఱు).

కొం. మూన్రి=మూడు; ముఁ ఎర్ ముగ్గురు; ముణ్డేక్=మూడాళ్ళు; ప్రా. త. మూన్ఱు; మూవర్; తె మూడు (పూర్వరూపాలు: మూన్ఱు, మూణ్డు, మూండు); మూవురు, మూగురు, మువ్వురు, ముగురు. క. మూఱు; మూవర్.

కొం. నాల్గి=నాలుగు; నాల్ ఎర్=నలుగురు; త నాల్, నాల్కు; నాలవర్ (నలుగురు); తె నాల్గు; నలువురు; క. నాల్కు; నాల్వర్=నలుగురు.

మిగిలిన సంఖ్యావాచకాలు: కొం. అయ్దు=ఐదు, ఏడు–తొమ్మిది, పది. ఇవి తెలుగునించి ఎరవు తెచ్చుకున్నవి.

క్రియలు:

ధాతువులు కొన్ని అజంతాలు; కొన్ని హలంతాలు. సాధారణంగా రెండక్షరాలకు (Syllables) మించిన ధాతువులు లేవు. ఏకాక్షర ధాతువుల సంఖ్య ఎక్కువ. ఉదా: ఆ-=అగు; కి-=చేయు; పూ-=పూచు; అల్=ఏడ్చు; అడి-=అడ్డగించు; తిన్-=తినుట. స్వార్థ ప్రేరణార్థక ధాతువులు తుదియక్షరంలో పరుష సరళ భేదంతో కొన్నిచోట్ల తమిళపద్ధతిలో తుల్యంగా ఉంటాయి. ఉదా: త. ఆడంగు=అడగు; అడక్కు=అడచు; తిరుమ్బు=తిరుగు: తిరుప్పు=త్రిప్పు. అలాగే కొండభాషలో విఙ్=తెగు; విక్-=తెప్పు; తెవ-=తెగు; తెపి=తెంచు; విన్జ=విరుగు: ...=విరుచు. కొన్నిచోట్ల తెలుగుమార్గాన్ని తలపించే 'పు' వర్ణ కారకం కనిపిస్తుంది. చూ. తె. జరుగు. జరుపు; నిగు, డింపు; తిరుగు: తిప్పు; మొ|| -లాగే. కొం. డాక్=డాగు; డాపి=డాచు; డిగ్=దిగు; ...ప్=దింపు; నిల్=నిలుచు; నిల్ప=నిలుపు; మొ||. కొన్నిచోట్ల -ఇసి/-పిసి ప్రత్యయాలను అగుణంగా చేర్చటంవల్ల ప్రేరణార్థక ధాతువులు ఏర్పడతాయి. ఉదా: నస్-=నంచు; నసిస్-/నస్పిస్=నంచించు; కి-=చేయు; కిపిసి=చేయించు; పెఙ్=పైకెగు; పెఙ్గిస్-=పైకెత్తించు (బాగావుట). ఈ ప్రత్యయాలు తెలుగులో -ఇంచు/-పించు (చేయించు, అనిపించు)లతో ను,

కన్నడంలోని ప్రేరణార్థక ప్రత్యయాలైన -ఇసుతో కూడా పోల్చదగ్గవి. తెలుగులో,- ఇస్/-పిస్ అనే రూపాంతరాలు ఆధునిక భాషలో ఉన్నాయి (చేయిస్తాను, అనిపిస్తాను, మొ||).

కాలార్థక ప్రత్యయాలు:

భూతం:-త్ -/-ఇత్ ; తద్ధర్మం --న్-; వర్తమానం:- -కిన్-/-న్జిన్-. మిగిలిన సమాపక క్రియా విభక్తులు: వ్యతిరేకం.- -?-; విధి:- ఏక. -?అ, బహు.-రు; వ్యతిరేకవిధి (నిషేధార్థకం); ఏక.-ము, బహు.-మట్. ఉదా: కూక్- = పిలుచు.

భూతం =	ప్ర.	కూక్ -త్ -అన్	పిలిచాడు
		కూక్ -త్ -అర్	పిలిచారు
		కూక్ -త -అద్	పిలిచింది
		కూక్ -త్ -ఎ	పిలిచాయి
	మ.	కూక్ -త్ -ఇ	పిలిచావు
		కూక్ -త్ -ఇదర్	పిలిచారు
	ఉ.	కూక్ -త్ -అ	పిలిచాను
		కూక్ -త్ -అప్	పిలిచాము (మేము)
		కూక్ -త్ -అట్	పిలిచాము (మనం)
తద్ధర్మం	ప్ర.	కూక్ -న్ -అన్	పిలుస్తాడు.
వర్తమాన:	ప్ర.	కూక్ -కిన్ -అన్	పిలుస్తున్నాడు.
వ్యతిరేకం:	ప్ర.	కూక్ ?-ఎన్	పిలవడు
		కూక్ -?-ఎర్	పిలవరు
		కూక్ ?-ఎద్	పిలవదు
		కూక్ -?-ఎ	పిలవవు (అవి-)

మిగిలిన రూపాలకు పురుష ప్రత్యయాలు భూతకాలిక క్రియల్లో లాగానే ఉంటాయి.

విధి : మధ్యమ.	ఏక.	కూక్ -? అ	పిలు
	బహు.	కూక్ రు	పిలవండి
వ్యతిరేక విధి:		కూక్ -ము	పిలవకు
		కూక్ -మట్	పిలవకండి

అసమాపక క్రియలు:

భావార్థకం:-తెక్ / దక్; క్త్వార్థకం-సి-/-జి-; వ్యతిరేక క్త్వార్థకం: ?ఇక్; అనంతర్యార్థకం:- తిక్; చేదర్థకం ...; క్రియాజన్య విశేషణం: -ఇ; భూతం: -తి; తద్ధర్మం: -ఎ; వ్యతిరేకం: -?ఇ.

ఉదా:	భావార్థకం:	కూక్ - తెక్ = పిలవటం
	క్త్వార్థకం:	కూక్ - సి = పిలిచి
	వ్యతిరేక క్త్వార్థకం:	కూక్ -?ఇక్ = పిలవక, పిలవకుండా
	ఆనంతర్యం:	కూక్ -తిక్ = పిలవగా
	చేదర్థకం:	కూక్ -ఇజ = పిలిస్తే

క్రియాజన్య విశేషణాలు:

భూతం:	కూక్ -త -ఇ పిలిచిన
తద్ధర్మం:	కూక్ -న్-ఇ పిలిచే

కర్తర్థకం: కూక్ సిన్-ఇ పిలుస్తున్న
వ్యతిరేకం: కూక్-ఏ-ఇ పిలవని

భూతార్థక 'త' ప్రత్యయం పరమై వున్నప్పుడు కొన్ని ధాతువుల్లో సంధిగతంగా మార్పులు వస్తాయి. ఉదా: ఉన్-తిను తాగు; భూతం: ఉటన్ తిన్నాడు (<*ఉన్-త-అన్), తద్ధర్మం: ఉంన్-తింటాడు (ఉన్-న్-అన్); మన్-ఉండు; విధి: మన్ఏఅ-ఉండు. మన్మా-ఉండండి. భూతం: మఢ్తన్-ఉండేను (మన్-త-అన్); అలాగే, కొల్-కొను; కొటన్-కొన్నాను; కొంగ్ ఏఅ-(తీసు)కొను-కొనండి.

చారిత్రకంగా ఈ భూతార్థక -త- వర్ణం అన్ని భాషల్లోనూ కనిపిస్తుంది. ఉదా: తమిళం సెయ్, సెయ్-త్-అన్ (ఉచ్చారణలో శెయ్‌దన్); కన్నడం. గెయ్-ద-ను = చేశాను; తెలుగులో చేసితిని; అంటేని, మొదలయిన చోట్ల భూతార్థక 'తి, టు', వర్ణాలలో ఉన్నది యీ ప్రత్యయమే. క్రియాజన్యవిశేషణ ప్రత్యయమైన '-ఇ' వర్ణం తెలుగు వ్యతిరేక క్రియావిశేషణరూపాల్లో, చేయని, కొట్టని, మొ. చోట్ల కనిపిస్తుంది. కొండ, గోండీ భాషల్లో క్త్వార్థక ప్రత్యయం సి, జి. ఉదా: గో. కి- = చేయు; కి-సి- = చేసి; కొం. కి- = చేయు; కి-జి = చేసి; వన్- = వచ్చు; వన్-జి- = వచ్చి. చారిత్రకదృష్టితో చూస్తే తెలుగులో ర, ల, డ-లు చివరగల చాలా ధాతువులపై వచ్చిన క్త్వార్థక ప్రత్యయం 'సి' గాని, 'చి' కాదు. ఉదా. ప్రా. తె. ఆర్ - చి-, వడ్ - చి-, ఒర్ - చి-, పిల్ - చి-, నడ - చి-, తుడ్ - చి-. ఈ 'చ' వర్ణం ధాతుగతం కాక, భూతార్థక ప్రత్యయం కావటంవల్లనే, 'పుట్టితులు' సగమైనప్పుడు ఇది లోపించి దీనిస్థానంలో సంధిగతంగా 'వ' వస్తున్నది. ఉదా: ఆర్చెన్, ఆర్చెను; ఏర్చెను; ఒర్చెను; పిలచెన్, పిలచెను, పిలు. పిలుము, పిలువుము, పిలిచెను, పిలువుడు; వచెన్, తుడిచెన్. అదిగాక పూర్వభాషల్లో ఈ 'చ' వర్ణం ధాతుగతంగా ఎక్కడా లేదు. ఉదా: తమిళంలో అర్-, అఱు-, ఒర్-, విళ్-, నడ-. తుడై-, అనేవే పూర్వ రూపాలు. తెలుగులో కట్, విచ్-, మొ-చోట్ల క్త్వార్థక ప్రత్యయమైన '-చి' వర్ణ సామ్యంవల్ల, 'చి' లోని 'చ' క్త్వార్థంగాను, 'చ' ధాతుగతంగాను భ్రమించటంవల్లా, ప్రక్రియా సౌలభ్యం కోసమూ - తెలుగు వ్యాకరణాల్లో '-చి' ఒక్కటే క్త్వార్థక ప్రత్యయమన్నారు.

పదజాలం

ఒకవైపు తెలుగుతోను, రెండోవైపు ఒఢ్రంతోను సన్నిహిత సంబంధం ఉండటంవల్ల ఈ భాషలో రెండువైపులనుంచి చేరిన ఎరవుమాటలు ఎన్నో ఉన్నాయి ఉదా:- ఒఢ్రంనుంచివచ్చిన కొన్ని:- ఉకుమ్ = వేడి, ఏక్ = ఒక, ఒని = గదిని. కనియా = ఉప్పుని, కుమ్పుడ్ = తాబేలు, కొమ్ల = కమలాపండు, కొజ్జీరి = ఖర్జూరం. గతిమ్ = ఎగావు, పె ఖపోతు, గర్జై = ఇల్లరికం, గాట = కొండమీదిదారి, సుకౌ = చీర, గొజ్జయ (ముసు) = మల్లె (గ్రౌ), గియర్ = తియగా. మొ. తెలుగునుంచివచ్చిన కొన్ని మాత్రం:- అన్‌దక్ = అందుకే, అవ = అన్న, అన్ను = అంటు, అయు, అటు ఎప్పు; ఇవ = ఇప్పుడిట్టు. ఉసుర్, ఉప్పి = ఉసురు, ఉప్పి ఎక్క = ఎటు, ఎద్దాక్ = ఏడాది, ఒల్ = ఓక, కొన = కొన కొను = కొమ్ము మొ. ఒఢ్రంనుంచివచ్చింది. తెలుగునుంచి వచ్చింది తెలుసుకోటానికి వీలుకాని పదాలు మూడోరకం. అవి ముఖ్యంగా సంస్కృతసమాలు, అన్యదేశ్యాలు; ఉదా:- అనమ్ = అన్నం. అవమ్ = అవం, అకగా = అఖగా, అగస్ = ఆకాశం ఆసడ్ = ఆషాఢమాసం, సకాగమ్ = సకారం, ఉపయ్ = ఉపాయం, కోపమ్ = కోపం మొదలైనవి.

ఈ మూడు రకాల శబ్దాలుకాగా మిగిలిన దేశ్యశబ్దాలు మూల ద్రావిడభాషా జన్యాలయి పరంపరంగా వస్తున్నవి ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా కొండభాషలోని దేశ్యపదాలను వాటికి సరిపైన తెలుగులోని సోదర శబ్దాలను కింది పట్టికలో ఇచ్చాము. తమిళాది సోదర భాషల్లోను వీటి సరూప శబ్దాలు దొరుకుతాయి గాని వ్యాసవిస్తరభీతిచేత అవన్నీ ఇక్కడ ఇవ్వటం లేదు. ఇంతవరకు వ్యాసంలోవచ్చిన కొండభాషపదాలుగూడా మినహాయించబడ్డాయి. తెలుగుపదంతో బాటు దూరంగా ఉన్నచోట, తెలుగు మాటకుముందు '<?' (= మాదు) అనే సంకేతం ఉంటుంది. ప్రాచీనాంధ్రపదరూపాలే చాలావరకు సామ్యానికీపదాలు ... యోగించబడి కొట్టి-అని ఇచ్చాము. కొండభాషా దానికి అర్థం తెలుపవలెను. కాలనుగుణ తెలుస్తుంది. సంగ్రహిత ఉన్నచోట్లనే అర్థాలు ఇవ్వబడ్డాయి:-

నామపదాలు

కొండ	తెలుగు
అపొసి తండ్రి	అప్ప
అము (బహు. అపుక్)	అంబు అమ్మ
అణ్సా వీణ (స్త్రీ)	అరుకు
అట్సా	అటు (అట్టులు)
అగ (కొక్కె)	అలది
ఒని	ఏమి
ఇల్కు	ఇలుకు
ఇట్సా	ఇట్టు (ఇట్టులు)
ఉగ్గా	ఉసుము
ఎయో (ప్రశ్నార్థకం)	ఏ
ఒల్ జా	ఎలుగు (బంటి)
ఒడ్డొల్	ఓడలు
కపు	కప్పు
కతి (వల్లి)	కత్తి
కలమ్ కష్టమ్	కష్టం
కాకతి	కాగ (కాయ)
కియు (బహు కిస)	చెయ్యి
కిరెక్	చిలుము
కుటు (తోడ)	కటువు
కుర (అకుకూర)	కూర (<*కుకిర)
కూయు	కురుపు

కొకిర (కొవలి)	చూ. కోయు
కొడియ (కొడలు, తమ్ముని భార్య)	కోడలు
కొలోయ్	కోలం
కొడ్ వలి	కొడవలి
కొడ్డ	కోడె (పశువుల్లో)
గాలు (కాళుగ)	చూ. సమిశం. ముగల్
గుప్ప (కంటిగుడ్డు)	గ్రుడ్డు
గయుద	గేద
గొఅొన	కొండ (కానన, కొన్త; చూ. త. కున్రమ్)
గొఱ్య, గొఱె	గొఱియ, గొఱ్ఱె
గోడి (శిరం)	కొను
దుము (ఎముక)	దుమ్ము
డొము	దోమ
తన్ని	తండ్రి
తరియల్	దిగులు
తిర	తీగ, తీగె (ప్రా. తిర)
తుమ్పు	తుమ్మ
తుమ్పెత	తుమ్మెద
తూపి (ఎలుకదూరే బోను)	చూ. తూటు, తూపు.

నమిల్	నెమలి, నమిలి
వాక్ సరస్	వాగు (త్రాచు) పాము
వాలు (డోగు)	కినాడు
నిలి (నిలువైన)	చూ. నిలుచు, నిలువు
నియం (నూనె)	నెయ్యి
నిరుడ్డ్ (పోయినయేడు)	నిరుడు
నిస్తె	నిసె
నాగ (మంచి)	నాగ (గోండభాష)
నాలెస్ (పులి)	చూ. నోలు.
నోబు (జ్వరం)	నోవు
పసిత్	పసుపు
పాలు (స్తనం)	చూ. పాలు
పాడ్ విన. (పాడుబడ్డ)	పాడు -, ప్రా -
పిడ్డయు, ప్డియు (బహు. పిడ్కు)	ప్రువ్వ (పురువు, పురుగు)
పుత్తె	పుట్ట
పుద్దు	పుటువు
పురాయు (బహు. పూరాలు)	పువ్వు, పూ.
పుట్టె (నిరుత్తాగె పొడిప్ప)	చూ. పుట్ట, బుట్ట
మగన్ (కొడుకు)	చూ. మగండు
మొన్నెట్ (ముందటి యేడు)	చూ. మొన్న (< *మున్ + నాళ్)
ముర్త్తికె	ముతికె
మీన్	మీను
లిగ	రెమ్మ
లేబ	లేగ
లాంగిల్	లాంగలి
వర్తె	వట్టి (ఎండిన) (ప్రా. వట్టె, వట్టియు)
వాటి	వెత్తి
సిపెర్ కుట	చీపురుకట్ట
సిడు	చిచ్చు
సీస్తెల్ మరన్	ఈంతమ్రాను
సీర	సిర
సెతి	కత్తి
సెకిఇ (చెవు)	సీగి
సేత్తె	చేట
సోను (తాగినమత్తు)	చూ. సొగయు, చొక్కు

క్రియలు:

గోండ	తెలుగు
అట్ (కొట్టు)	అడుచు
అల్ -	అల్లు
ఆ -	అగు
ఇన్ -	అను, చూ., త. ఎన్ -
ఉన్ద	ఇంక (ము)
ఉత్తె -	ఉన్న, విసరు
ఊర్, ఉర్వ -	ఉరియు, కారియుందు

ఒతి -	ఓలెలు (విలపించు)
కామ్బ కొక్ -	కొంగు, కొంగు
కిన్జ్ - కిన్ -	చినుగు, చింపు
కిన్ -	గిన్ను
కప్త్రా - (మూయు. గాలపు కోయు)	మా. చెలు
కొయ్ -	కోయు
కొర - / కొట్ -	కొను (ప్రే. - కొలుపు)
జాతి -	జాట్లు
డాక్ -	దాటు
దూన్ -	దువ్వ, మూయు. దూయు
డక్గ్ -	క్రుంగు
దూ -	గున్న
త / తె -	తెమ్ము - . తే -
తొగ (ఆగు)	తగును
తీఅ - (మోయు)	తీలు
తుత్పే -	తులుకు
తొడ్క్ -	తొంగు (నీగ, మొ.), మా. తి. తుళికుట్టు.
కల్ -	తేలు
దూక్ -	ఊగు
నత్తి -	నడచు
నిగ్ది - (పాక)	నిగుడు
నాండ్ -	నాలు
నో -	నొమ్ము, నోయు
పత్ -	పట్టు
పాడ్ -	పాడు
పూ -	పూయు
పెజ్ - (బహుళాంగు)	మా. పెట్టి (ఎల్లు)
పిదిల్ - / ప్లేల్ -	ప్రేలు (విల్లు)
ముక్ - (తిరగేయు)	ముగుడు, ముగుచు
వజ్ - (తిరిగివచ్చు)	మరలు
ముగిజ - (వేగు)	మోగు
మడ్గ్ - (మునుగు)	మునుగు, మునుగు
మెజ్జ్ -	మెలయు, మెలచు
రాల్ -	రాలు
వర్క్ -	వంగు
వడ్ -	వడియు (నీళ్ళు. మొ.)
వాజ్ -	ఎండు
వయ్ / వె- (వెదురు. కొలు)	వేయు (= కొను)
శిల - (వ్యతిరేకక్రియ)	లే - లే(దు).
సుడ్	మాడు, మాడు

ఈ వ్యాసాన్ని బట్టి సమగ్రమూ, నిర్దుష్టమూ అయిన ద్రావిడ భాషాచరిత్ర నిర్మాణానికి అనాగరక భాషాసామగ్రి ఎంత ఆవశ్యకమో పాఠకులకు విదితమౌతుంది. ఈనాటికీ చాలామంది విజ్ఞులైన వారు కూడా ద్రావిడ భాషలంటే గణింపదగినవి నాలుగేనని (మరి నాలుగూ శిష్ట వ్యావహారికాలు), మిగిలిన అనాగరక భాషలు తులనాత్మక పరిశోధనలో కూడా అప్రధానమైనవని వాదిస్తుంటారు. అటువంటివారికి ఈ వ్యాసం కనువిప్పుగా ఉండగలదని ఈ రచయిత ఆశిస్తుం. సాహిత్య దృష్టిలో ఈ భాషలకు ప్రాధాన్యం లేకపోయినా, భాషాచరిత్ర పరిశోధనకు వీటిలోగల శబ్దసామగ్రి అమూల్యమైనది. భాష వాగ్వ్యవహారిక సమాజాల్లో మాదిరి వేగంగా ఆదిమ (గిరిజన) సమాజాల్లో మారదు. అన్ని దక్షిణ ద్రావిడ భాషల్లోను జారిపోయిన 'స-అ' ఉచ్చారణ భేదం కొండ భాషలో నిల్పుకొంటూనే ఉండటం దీనికి తార్కాణం.*

---

*ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి కోరికపై ఇటీవల ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో స్థాపించిన 'ఆదిమజాతి సంస్కృతి పరిశోధన శాఖ' కార్యక్రమం భాగంగా 1958 డిసెంబరు–1959 మార్చి నెలల మధ్య అరకులోయ ప్రాంతంలో పర్యటించి సేకరించిన 'కొండదొర' భాషాసామగ్రిలో స్వల్పభాగం మాత్రమే ఈ వ్యాసానికి వినియోగించాం. అచిరకాలంలో ఈ పరిశోధన ఫలితాలు గ్రంథరూపంలో వెలువడవచ్చు. శ్రీకాకుళం, విశాఖపట్టణం ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన భాషలు పరిశోధించటానికి అవకాశాలు కల్పించిన మా విశ్వకళాపరిషత్తు అధికారులకు నా కృతజ్ఞత. కొండభాషా పరిశోధనలో కొంతకాలం నాకు సహాయకులుగా పనిచేసిన శ్రీ తూమాటి దోణప్పగారికి నా వినతి. కాని ఈ వ్యాససామగ్రిలోను రచనలోను ఉన్న తప్పులకూ ఒప్పులకూ బాధ్యత ఈ వ్యాసకర్తదే.

1959 అక్టోబరు 'భారతి'లో ప్రచురించిన 'ధ్వని: వర్ణం' అన్న వ్యాసంలో నిరూపించిన అర్థంలోనే ఈ వ్యాసంలో 'వర్ణం' అన్న పదం ప్రయోగింపబడ్డది.

చిన్నయసూరి

శ్రీ అద్దేపల్లి నాగగోపాల రావు

శ్రీనాథశేఖర కరుణా శ్రీలాలిత ధీవిలాస! చిన్నయసూరీ!
భావించి విన్న నా యొక గావించెద వందనంబు గద్యవిహారీ!

చిన్నయ భారతంబున గళంబడు మేలి పసిండిపల్కులన్
సన్నుతి శిష్టమార్గమున సత్కృతులన్ ననుకూర్చి యొజ్జవై
మన్నన లందికొన్న యనమానవినూతన శబ్దశాసనా!
చిన్నయసూరి! సూరికులశేఖర! వ్యాకరణప్రభాకరా!

నేటికి నూరువర్షములు నీవు గతించి మహానుభావ! నీ
మేటి తెనుంగు శబ్దముల మేల్నుడిజాడం బట్టి పొత్తముల్
కోట తెలుంగుమాటలను తీరిచిదిద్దిన వార లేరి? నీ
పాటవ మింత రాదు, సులభం బది కాదు పఠింప వారికిన్.

తప్పులు పట్టవచ్చు, నిగ తాళి యొకర్చగవచ్చుగాని నీ,
చెప్పిన చొప్పునన్ రసము చిందును పింగొనరింను శబ్దముల్
చెప్పగలారె వారు? పతిసీతుర ధీవరు లెట్టివారి, నీ
గొప్పతనం బసూయమియు గొందఱు సూడరు సూరిశేఖరా!

వ్యాకరణంబు పాఠకులపాలిటి భాగ్యము, నీతిచంద్రికా
లోకము సాహితీజగతిలో విరజిమ్మెను కౌముదీప్రభల్
ప్రాకటపాండితీవిభవవర్ధకమై భవదీయ శబ్దర
త్నాకర మాంధ్రవాణికి నవాభరణం బగు జూవె చిన్నయా!

నీవు కళాతపస్వివయి నిమ్మ నొనర్చితి వాఙ్మయేతిపై
వేపురు నేయు వేరని పవిత్రతిరంబగు నీవ సాహితీ
శ్రీధరణీయుమారి! రసనిధి! ధీనిధి! నీ ఋణంబు దా
రేపథి దీర్చనేర్చిద రహీనమునీషుత పండితాగ్రణీ!

పాశ్చాత్య సాహిత్యాం ధముల పండితుడై, ద్రవిడాంగ్లభాషలన్
జేకొని కావ్యలక్షణవిశేషము లారసి తర్కశాస్త్రవి
ద్యాకృషి జేసి భూరిమహిమాశ్రయుడై విమలార్థవేదివై
వ్యాకృతి కల్పనంబున శుభం బొనగూర్చి తెల్గుబాసకున్.

ఈనాడు ప్రాసినట్టి కృతు లిప్పటికిన్ బది ముద్రితంబులై
చేతములన్ గరంచినవి, శిష్టమయైన యమూద్రితాంధ్ర వి

ఖ్యాత కృతి గ్రహోదశిని గైకొని శబ్దశాసనీయంబు వి
ద్యోతము సేయగా వలయు నుత్తమరీతి మహాపరాకృతిన్.

కష్టము క్లిష్టమైన యది కావ్యకళానిధి! సంస్కృతాది భా
షాష్ట లక్ష్యలక్షణసమగ్రవిమర్శకచక్రవర్తి! నీ
సృష్టి యనన్యసాధ్యము విశిష్ట సుదుష్టము స్పష్టమింక సం
తుష్టులపై ఘటింతుము నతుల్ నుతులున్ గయికొమ్ము నెమ్మమై.

పద్యము వ్రాయవచ్చు పరిపాటిమెయిన్ బకపాటివారలున్
హృద్యమునైన గద్య మది యొంటివారికి దుష్కరంబగున్
చోద్య మదేమియున్న గనుసాంపులుసంపెసు గద్యరీతికిన్
ఆద్యుడ వీ వృవస్యాతివి యున్నట మిన్నవు వెన్నెలాకరా!

సెలగొంటిపిటి జలజల కలకంఠకలస్వనంబు కలికి గీతంబుల్
పలుకిల్లు వచనరచనం బలరారును లాతివారి కాంధ్రమునందున్.

అక్షరమాలినట్టి కృషి యందగు మూర్తుగ, దాని కేయిలే
యక్షర మక్షరంబు నియమావలి కావలి శ్రోత్రజోత, నీ
పక్షరసింపజాలు ప్రతిభాగరిమం బది యొట్టివారికిన్
జిక్కదు కీర్తి దక్కదని చిత్తము కక్కదు పెక్కు లేటికిన్.

తెలుగు పదంపుబింకములును, తేనియ తేటలు, పాలమీగడల్
కులుకులమిటారి పేల్మాటలు, కోకిలపాటలు, చిల్కపల్కులున్
జిలుగు పసారంగు కొమ్మలకు చిన్నెలు, వన్నెలు, నిండువెన్నెలల్
మలయుచు జవాజి తావియలు మల్లెలు గొల్లలు సూరి కైతలన్.

ఏమని తెల్గులోక మిటు లీర్ష్యకు లోనయి తెల్పుకొల్పెడున్
ఏమియు గారవింప డిటు లింతకు నీదగు సూత్రపాళియే
నేమముతోడ బాలురకు నేర్పెడు పెద్దలు సూడ రిద్దియున్
'స్వామి! భవత్ప్రసాద' మని బాలురు గొల్తురుగాక నిన్నికన్.

నిను సంటివాడు భాషా జనయిత్రికి ప్రీతిసేయ జాలినవాడున్
గనుపింప డెందు జూచిన తెనుగుంభువి సంస్కృతాంధ్ర ధీవరులందున్.

జలనశ్యాము మనోజ్ఞగాత్రము భావ్యనేత్రయుగ్మంబు, మం
జులగంభీరగళస్వనామృతము, నాజూకైన నీ రూపు రే

కల దర్శింపని భాగ్యహీనులకు ముక్తాశ్రీఫలశ్రేణియై
తెలుపొప్పారెడు నీదువ్రాల్గనెడు సుశ్రీగల్గె సూర్యాగ్రణీ!

ప్రతిభావంతులు నిన్నువంటి సుకృతుల్ భాషావికాసార్థమై
శతవర్షంబుల కొక్కరుండుఁ జనటన్ జన్మించి సారస్వత
స్థితిసంపన్నత మాతృదేశమునకున్ జేకూర్చి, భూరిప్రభా
స్వాంతుండై సంస్తుతి పాత్రుడై జనెడు సందేహంబు లేదిందునన్.

తెలుగున్ బాస మొనంగునంతదనుకన్ దీపించి వ్యాపించి
దిక్కులన్నింటను జరియించి వ్యాకృతియు నీకున్ బేరు పేరోలగం
బు విద్వజ్జనసత్కవిప్రతతిలో, భూపాలలోకంబులో
గరిమించుం జుమి నిక్కమిది మహాగంభీరవాక్సేవధీ!

శతవర్షీయ మహోత్సవంబు జరుపన్ సాహిత్యసమ్రాట్టులున్
మతిమంతుల్ గుణవంతులౌ ధనికసన్మాన్యాళి, యొక్కుమ్మడిన్
జతనంబున్ బూనరించి, చిన్నయకృతుల్ సద్రీతి ముద్రించి, వా
క్సతి సంప్రీతి భజింపఁగా కవితాకళ్యాణి దీపింపఁగన్.

శతవర్షీయ మహోత్సవ కుతూహల తరంగ మధుర కోలాహల సం
తతసంగతి సంభృతమతి నతులిత సంప్రీతి సూరి నభినుతియింతున్.

జననము: ప్రభవ—1806. నిర్యాణము: దుందుభి—1862

కృతులు ముద్రితములు: 1. చింతామణి వృత్తి 1840. 2. పద్యాంధ్రవ్యాకరణము 1840. 3. సంస్కృత సూత్రాంధ్ర వ్యాకరణము 1844. 4 [illegible] 1845. 5. ఆదిపర్వ వచనము 1847. 6. శబ్దలక్షణ సంగ్రహము 18[illegible]. 7. [illegible] 1853. 8. నీతి సంగ్రహము 1855. 9. బాలవ్యాకరణము 1855. 10. విభక్తి బోధిని 1859.

అముద్రితములు: 1 [illegible] లా చట్టముల భాషాంతరీకరణము. 2. చాటు పద్యములు. 3. రాణిగారి మకుటాభిషేకమునకు రచించిన పద్యములు. 4 [illegible] బాలబోధ. 5. అక్షర గుచ్ఛము. 6 అకారాది నిఘంటువు. 7. [illegible] నిఘంటువు. 8. ఆంధ్ర [illegible] శబ్దశాసనము. 10. బాలవ్యాకరణశేషము. 11. ఆంధ్ర కౌముది. (వచనము) 12. ఆంధ్ర కాదంబరి. (వచనము) 13. [illegible]భ్యుదయము.

ప్రాచీ ప్రతీచీ కవుల ఆదర్శంలో భేదం

శ్రీ వంగల సుబ్రహ్మణ్యశర్మ

జీవితసముద్రం అనేకరకాల అనుభూతిప్రవాహాలమయం. దాని లోని నీరు తియ్యగానూ ఉంటుంది, చేదుగానూ ఉంటుంది. అందులో యేభాగం తియ్యనిది, యేభాగం చేదుది అంటే—దాని కొక ప్రత్యేకత లేదు. ఒకచోటనుంచే ఒక్కొక్కప్పుడు మధు వీచికలు వస్తాయి. మరి ఒక్కొక్కప్పుడు అక్కడనుంచే తిక్తతా [illegible] ఉంటుంది. మరొక్కొక్కప్పుడు ఒక్కొక్క అల యీ రెంటితోనూ ఉండి, చప్పరిస్తే తియ్యగానూ, పక్కనే చేదుగానూ ఉంటూ ఉండటమూ కద్దు. ఇట్లా జీవితసముద్రం యిది ఫలానా అని నిర్దేశించటానికి వీలులేకుండా మధుతిక్తతరంగాల సమ్మిశ్రితమై సర్వదా ఉప్పొంగుతూ ఉంటుంది.

ఈ సముద్రం అనుక్షణమూ మనుష్యహృదయంలో ప్రతిబింబిస్తూంది. దాన్నిబట్టి మన మనస్సు వర్తిస్తూంది. తియ్యని అల మనుష్యహృదయంమీద ప్రతిబింబించినప్పుడు, సముద్రమంతా అటువంటిదే ననుకుంటాడు మనుష్యుడు. కాని మరొక్కప్పుడు ఆ హృదయానికి చేదునీటి అల తగిలిందా వాడు నివ్వెరపోతాడు. తన పూర్వానుభూతిని గూర్చి పడిపడి నవ్వుతూ, మళ్ళా దాని కోసమే నిరీక్షిస్తూ ఉంటాడు. ఎందుకీ నిరీక్షణం? అంటే— సముద్రం అనంతం. తియ్యని అల యెప్పుడు యేమూలనుండి వస్తుందో తెలియదు. అసలు వస్తుందో రాదో కూడా తెలియదు. పోనీ పోయి వెతుకుదామా అంటే యెక్కడని? యెంతని? అయినా ఒక్కొక్కడు దీని అనంతత్వాన్ని తెలియక వెతుకుదామని బయలుదేరుతాడు. కాని యెంతకూ యీ మధువు తగలకపోయిందా, వెనుక కలిగిన నివ్వెరపాటుతో పాటు నిర్వేదం కూడా కలిగి కూలబడి పోతాడు. అంతేకాని యీ రుచిభేదం యెందువల్లనో విచారించడు. విచారించలేడు. ఎందుకని? ఇతడు సాధారణుడు. సామాన్యుడు. కాని, సమన్వయనిపుణుడు యీ రెంటినీ పోల్చి చూచుకొని యేదో ఒక కొత్తను ఒక మహిమను ఒక దివ్యత్వమును తెలిసికొని, మనస్సులో నిర్ధారించుకుని, జీవితసముద్రాన్ని సుకరంగా తరిస్తాడు. అతడికి మధుతిక్తతలలోని భేదం భేదంగా తెలిసినా, తద్గ్రహణతో విచారణతో విశ్వాసంతో ఆదరణతో ఉభయంలోనూ ఏకత్వాన్ని చూస్తాడు. అప్పుడతనికి యీ సాగరం ఒక సరస్సు. అనంతం, శాంతం. ఇట్లా చూచే నిపుణత ఒక ఉపకరణం. కాగా అతడు ఉభయాతీత దృష్టితో తరించి ఆనందిస్తాడు. ఈ నిపుణత లేనివాడు [illegible] కలిగిన భావపరంపరనే చూస్తూ ఉంటాడు. అతనికి సముద్రం అంటే భయం. ఆ భయం తీరదాకా అతడికి అవలిఒడ్డు లేదు. మృత్యుసముద్రంలోనే మునగాతాం తేలాతాం.

భిన్న భిన్నమైన అనుభూతులను సమన్వయించి తనకొకదాన చూచి, యితరుల కోత్రోతమాపి వసింపగలవాడే సుకవి. మన ప్రాచ్యకవులిట్టివారే. రామాయణము రచించిన వాల్మీకి రాముడి జీవితంద్వారా లోకానికి యిట్టిదో నేమూపాడు. రాముని జీవితంలో అనేక చేదునీటి అలలు యెగిరి అతణ్ణి నిలువునిస్త్రాణం ముంచి లేవనెత్తినయి. అనేక విషమపరిస్థితు లెదురొక్కన్నయి. అయినప్పటికీ రాముడు ధర్మపరుడే. సత్యవ్రతుడే. ఏకపత్నీవ్రతుడే. అతని విశ్వాసం నిశ్చయమే. దానికి తిరుగులేదు. అయితే యిట్టి రాముని ప్రతికక్షిగా నిలిచిన రాక్షసకులమూ ప్రబలమైనది. మొక్కవోని శౌర్యంతో, కించిత్తు కూడా తక్కువకాని రాజభక్తితో ప్రజ్వరిల్లిపోయింది. రావణుడు తన సర్వబిన బలంతోనూ రాముణ్ని లెక్క చేయలేదు. సోదరుడు చెప్పినా వినలేదు. కేవలం తన భుజబలం చూచుకుని సీతా సౌందర్యపిపాసువై అధర్మపరాకాష్ఠను అధిగమించాడు. పరదారాపహరణం పాపహేతువనే జ్ఞానం నశించిపోయింది. ఇట్లా వాల్మీకి ధర్మ—అధర్మాలకు పోటీ కల్పించాడు. రెండూ ఉన్నతస్థానాలలోనే ఉండిపోయినయి. ఇప్పుడు ధర్మానికి జయమా? అధర్మానికి జయమా? యేది అనే సందేహంతో పాఠకుడి హృదయం నిలుకడలేని ప్రశ్నగా అటూయిటూ ఊగిసలాడుతూనే వుంటుంది. కాని చివరకు ధర్మానికే జయం. భగవద్భక్తి ప్రపంచంలోని తరళ తరంగాలలో లీనమై శ్రీరాముని పక్షమందలి పుణ్యమయమైన రాజ్యము, అయోధ్యనుండి లంకాపురము వరకు సుప్రతిష్ఠితమైనది. దండకారణ్యమున రాక్షసభయం నశించింది.

భారతంలో కూడా "యతో ధర్మస్తతో జయః" అని ముక్తకంఠంతో చెప్పి, అట్లే భగవదాశ్రితపక్షమైన పాండవపక్షానికే జయం కల్పించి వేదవ్యాసుడున్నూ ధర్మధ్వజాన్నే ప్రతిష్ఠించాడు. భారతంలో ధర్మపక్షమే, శ్రీకృష్ణుణ్ణి ఆశ్రయించినవారి పక్షమే ప్రబలెను. రాక్షసస్వరూపమైన మానవుల పాపచిత్రం సువిశదంగా వివరీకరింపబడింది. భగవదాశ్రితపక్షం అంతకన్న యెక్కువగా చిత్రించబడ్డది. ఈ పక్షంయొక్క ఉజ్జ్వల ప్రభ ముందు కౌరవపక్షమందలి పాపధ్వాంతం పటాపంచలైంది. "వెలుగు ముందర చీకటి నిలువగలదా?" కనుకనే ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలో పాపం భస్మమైంది.

కాగా—రామాయణం మహాభారతం వంటి పౌరాణిక గ్రంథాలు కేవలం ధర్మోపదేశంకోసమే ఉద్దేశింపబడినవైనప్పటికీ, వాటియందు రాజనీతి సాంఘికనీతి ధర్మనీతి లోకనీతి కనబడుతాయి. ఇవి కేవలం మహాకావ్యాలే కాదు. యుగయుగముల వాటి సమాదరణీయమైన సామగ్రి వాటిలో ఉన్నది. కనుక వాటిని 'భారతవర్షేతిహాసములు' అనటం మంచిది. మాతాపితలయెడల సంతానమున కుండవలసిన భక్తి, అనురాగం—. సోదరుల యెడల చూపవలసిన ఆత్మత్యాగము—, ప్రజలపట్ల రాజుకు గల కర్తవ్యమూ, విధి—, సోదరుల విరోధం వల్ల సంభవించే దుష్పరిణా

ముడు—, రాజ్యేవర—, పగదారేమ—, అసాధారణ త్యాగపాయాను—, ఉచిత దాగ్గానువరణము మొదలైనవి ఔచిత్యప్రధానాంశంగా వాటిలో చూపించబడినవి. ఇటి ఈ మహాగ్రంథరాజాల ప్రభావంవల్లనే యుగయుగాలనాటి భారతీయుల తపస్య శాంతి ధర్మం మొదలైనవి యిప్పటికీ మన జీవితంలో నిలిచివున్నాయి. కవి మార్గదర్శి కనుక గ్రంథంలో అక్కడక్కడ ధర్మోపదేశాలు కనబడుతున్నా, అంతమాత్రంతో ఈ పౌరాణిక క్షేత్రాన్ని యావత్తూ ధర్మోపదేశపరంగా మాత్రమే భావించరాదు. మానవజీవితంలోని వివిధపక్షాలలో సుఖదుఃఖాలలో మధ్యతరగతులలో వ్యక్తికి కర్తవ్యతామూఢత్వం కలిగితే, కవి ద్రష్ట కనుక ధర్మోపదేశం చేస్తాడు. అంతమాత్రంచేత వీటిని కేవలం ధర్మోపదేశానికి మాత్రమే యేర్పడ్డ పుస్తకాలుగా పుట్టిన పురాణాలుగా భావించరాదు.

ఇక సాహిత్యక్షేత్రం చూదాం. కాళిదాసు భవభూతి శ్రీహర్షుడు మొదలైనవారు దానికి అధిపతులు. వారు కూడా తమ తమ గ్రంథాలలో ధర్మసూక్ష్మాలనే బోధించారు. కాళిదాసు తన నిరుపమ రచనాపాటవంతో కుమారసంభవంలో ధర్మమయమైన చిత్రాన్ని చిత్రించాడు. పార్వతి తపస్సూ హిమవంతుని శివానురాగమూ అసాధ్య సాధనలే. ఇటువంటి మహోత్కృష్టములను అలౌకికములను సృష్టించి, కాళిదాసు అలౌకిక సృష్టికర్త అయినాడు. శాకుంతలంలోని కణ్వాశ్రమంలోని పశుపక్ష్యాదులు సయితము శకుంతల యెడల మహానురాగం చూపించినవి. ఆమెను దుష్యంతునిదగ్గరకు కణ్వుడు పంపుతున్నప్పుడు శకుంతల పెంచిన లేడి కూడా వెంటపడ్డది. చెట్లు చేమలు తమ తమ పర్ణాలతో దుఃఖభావాన్ని వెల్లడించినవి. మానవునిలో వుండే త్రిగుణప్రవృత్తికి కాళిదాసు విసుగుచెంది, అథవా రజస్తమోగుణప్రవృత్తిని సహించలేక, భగవంతుని సృష్టికి ప్రతిసృష్టిగా కేవలం సత్వమయమైన ఒకానొక పుణ్యాశ్రమాన్ని సృష్టించుకుని, తపోవనములో ప్రతిపాత్రఅయి, యథేష్టంగా విహరిస్తూ యీ లౌకిక ప్రపంచాన్ని విస్మరించాడు. ఇటువంటి సత్వమయ సృష్టిని యే ఒక్క సందర్భంలో అనకో కాక, రఘువంశంలో కుమారసంభవంలో శాకుంతలంలో తనివితీరా సృష్టించుకుని తన వాంఛ యిదని తెలియచేస్తూ—, యీశ్వరుడు సృష్టించిన త్రిగుణమయ సృష్టిలోని లోపం తెలియజేస్తూ, ఉండవలసిన సత్వమయ జగత్తును నిర్మించి, 'ఆదర్శవాది' ఐనాడు. ఇట్లా ఇతడొక్కడే కాదు. అందరూ అంతే. అతడు ఆదర్శవాది. వాస్తవవాది. రసవాది. మార్గదర్శి. ఇంకా యేమున్నా ఉంటే అనీ. ఇక—భవభూతి తన ఉత్తరరామచరితంలో ధర్మానుతాపం చిత్రించిన విధం అద్వితీయం. దానిలో ముఖ్యంగా మూడవ అంకంలో శ్రీరాముని ధర్మన్యాయం ప్రతిబింబిస్తుంది. ఆ చిత్రమవలోకించేవారికి ప్రాచ్య సాహిత్య పఠనంవల్ల కలిగే ధర్మానురాగం యింతింత కాదు. ఇట్లా మానవప్రవృత్తి యెంత దూషితమైనప్పటికీ ప్రాచ్య సాహిత్య పఠనంవల్ల యెంతటి ధర్మానురాగం కలుగుతుందో అది విడిగా వ్రాయటం అంటె మామూలు కలాలకు సాధ్యం కాదు.

పాశ్చాత్యసాహిత్యం పఠించినందువల్ల వచ్చే ఫలం మాత్రం మన సాహిత్యంలో కంటె కేవలం విజాతీయం. విభిన్నం. సాహిత్య భూషణాలు, సర్వాంగసౌందర్యజనకాలు, గౌరవదాయకాలు, ధర్మనైతిక సంస్కారాలు అయిన మహాదర్శాలు ప్రాచ్యసాహిత్యంలోవలె పాశ్చాత్య సాహిత్యంలో లభించవు. అందులో మానవసంఘముల వ్యక్తుల చిత్రణములు లేకపోలేదు. అవున్నవి ప్రాచ్యసాహిత్య చిత్రణములవలె ధర్మగౌరవపూరితములు కావు. ధర్మం అక్కడక్కడ చిత్రించబడింది కాని వ్యక్తులయొక్క చేష్టల అహంకృతుల అంతర్ప్రవృత్తుల, అవినీతి సంగతులయందు మాటుమణిగి, బయటకు రాజాలక పోతున్నది. అక్కడవున్న ధర్మం సముద్ర గర్జనములలోని గండుకోయిలపాటవలె వినబడదు. ఒకవేళ వినబడినా దానికి ప్రాధాన్యం లేదు. ఏమంటే, భయంకరగర్జారావాల విరళ ప్రచారానికివలె దీనికి ప్రచారబాహుళ్యం లేదు కనుక. ఇట్లా అక్కడక్కడ ధర్మలేశాల చిత్రణంవున్నా అది ప్రస్ఫుటంకాక ప్రచ్ఛన్నమై ధర్మజ్యోతిని బయట పెట్టజాలకున్నది.

"ప్రాచ్యసాహిత్యంలో మెచ్చుకోదగ్గ ప్రకృతిచిత్రణం లేదు. మేము మంచి ప్రకృతి చిత్రకారులం" అనే అహంత అప్రాచ్యులకున్నది. వాస్తవానికి ప్రకృతి చిత్రణం రెండు సాహిత్యాలలోనూ ఉంది. కాని వాటిరెంటిలోనూ భేదమున్నది. పాశ్చాత్య సాహిత్యంలో ప్రకృతి నగ్నమూర్తి; ఆర్య సాహిత్యంలో సాలంకృత. ఆంగ్ల సాహిత్యంలో మానవ ప్రకృతిలోని పాశవ–ఆసుర ప్రవృత్తులకు గౌరవం; ఆర్యసాహిత్యంలో కేవలం దైవీ ప్రవృత్తులకే గౌరవం. అయితే మన సాహిత్యంలో మాత్రం ఆసుర–పాశవ చిత్రణం లేదా? అంటె—యిక్కడ పాశవప్రవృత్తి మనుష్య విజ్ఞానంలో మునిగి, జయించబడి బయటకు కనబడక అణగిపడిపోయింది. ఆసురప్రవృత్తి దైవీప్రవృత్తి చిత్రణములో నిలువలేక పారిపోయి యెక్కడో తలదాచుకున్నది. మన సాహిత్యంలోవున్న ఆసుర–పాశవ ప్రవృత్తులు ధర్మ–దైవీ ప్రవృత్తులచేత పరాభూతాలు. కనుక వెన్నెలలో దివ్వెవలె నిస్తేజస్కాలు. ప్రాధాన్యం దైవీప్రవృత్తికే.

ఆంగ్ల సాహిత్యంలో మానవ ప్రకృతిలోని పశు భావాలు, ఇంద్రియలోలత ప్రధాన వర్ణనీయాంశంగా ఉండటంవల్ల దైవ భావాలు దానిలో దాగి ఉన్నాయి. బయటకు రాలేవు. కాగా ఉభయసాహిత్యాలకు రచనోద్దేశాలే వేరు వేరు. ఆంగ్లసాహిత్య విషయంలో షేక్స్పియరును చూదాం.

షేక్స్పియరు మహాకవి. ఇతని రచనలలోని ఒక్కొక్క వ్యక్తి నిజంగా తిరుగాడుతూన్న చైతన్యయుక్తమైన మనిషి; రచనలోని పాత్రగా తోచదు. ఇట్లా సర్వమూ సజీవంగా సృష్టించి లోకానికి మహోపకారం చేసిన మహానుభావుడు షేక్స్పియరు. ఈకవి విషాదాంత నాటక రచనలో అలౌకికమైన ప్రజ్ఞావంతుడు. అంచేత ఇతని సృష్టికి ప్రత్యేకత ఉన్నది. ఐనా సంయోగాంత నాటకాలు కూడా కడుసమర్థతతో వ్రాసిన మహామేధావి. ఏమైనా సంయోగ–వియోగాంత ఉభయ రూపమైన కృతులలో అతని మొగ్గు వియోగాంతాలకే. అవే అతనికి యింతకీర్తి ప్రతిష్ఠలు తెచ్చి అతడు పోయినా చిరంజీవిని చేసినవి.

ఒకరి గొప్పతనం తెలుసుకోవాలంటె ఆ జాతియొక్క సిద్ధాంతాలు పరిశీలిస్తేనే గొప్పతనం బయటపడుతుంది. ఒక జాతిలోని వ్యక్తి దానిని మినహాయించి విడిగా వుండలేదు. క్రైస్తవమతం "మానవు

డిలో పాపాంశం యెక్కువగా ఉన్నది. మంచి చాలా తక్కువ. రజస్తమః ప్రవృత్తు లెక్కువ. కాబట్టి చాలామంది విషప్పిశాచులు కాలేరు. కాదు" అని సిద్ధాంతిస్తున్నది. అందుచేత ఆ సమాజంలోని కవి శిష్యుడు స్వమతసిద్ధాంతానుసారం రజస్తమోగుణప్రధానంగానే రచన సాగిస్తాడు. అట్లా కాక విడిగా స్వసిద్ధాంత భిన్నంగా ఉండే రచన యథార్థం కానేరదు. కాబట్టి ఒక్క షేక్స్పియరే గాక యితర పాశ్చాత్యకవిశేఖరులును తమ తమ రచనలలో రజస్తమోగుణాలకే ప్రాధాన్యం యిచ్చి వాటి వికాసాన్ని ప్రపంచించారు. వాటినిబట్టి మొత్తంమీద ఐరోపీయ జనసంఘంలోనూ, దాని చరిత్రలోనూ విశిష్టదోషా లెట్లా వుంటాయో వాటికి అనుగుణంగా షేక్స్పియరు రచనా సాగింది. కాగా వాటన్నిటికీ యీ రచన ప్రకృతి అన్నమాట. స్వమతసిద్ధాంతం ప్రకారం మానవు డెంత పాపియో అతని సృష్టిలోని పాత్ర కూడా అంత పాపే. అతని మత ప్రకారం రజస్తమోగుణసముజ్జ్వలప్రథను ప్రజ్వలింపజేసి సదృష్టాంతంగా వాటి ఘోరభయానక దృశ్యాలను చూపించాడు; నరకయాతనలను సృష్టించాడు; అవి నిర్భరములని నిరూపించాడు.

తారతమ్యం:

ఇట్లా ఒకరు నరకాన్ని సృష్టించి దానిలోని యాతన లన్నింటినీ నిరూపిస్తే, యింకొకరు స్వర్గాన్ని సృష్టించి దాని సుఖసౌందర్యాలను వర్ణించి, దాన్ని పొందాలనే భావనలకు జవాన్ని తిప్పటానికి చూశారు. ఇద్దరూ తమ తమ నిశ్చయాభిలాషలతో రచనలు సాగించారు. కాని యిక్కడొక మాట. ఆంగ్లరచన చాలా కాలం క్రిందట సాగింది. దానికి కొన్ని వేల సంవత్సరాలకు పూర్వమే ఆర్య సాహిత్యం ఉదయభానుని వెల్లె బయలుదేరి ప్రపంచాని కంతకూ భిక్ష పెట్టింది. అప్పటికే ఆర్యకవులు వాక్కు - దాని ప్రాధాన్యము, దాని పుట్టుక, దాని సార్థక్యమూ మొదలైన శాస్త్రవిషయాలు అమూలాగ్రం తమ ఘనతపస్సుతో సాధించి, సరస్వతీదేవి సమగ్రమూర్తిని, ఆమె అధిష్ఠానము తిలకించారు; ఒళ్ళంతా కన్ను చేసుకుని చూచారు. చూడటమే కాదు. ఆ మనువులు తృప్తిగా ఆస్వాదించారు. ధ్యానం చేసుకున్నారు. కాని నేటికీ కూడా పాశ్చాత్యవిద్వాంసులు వాగ్దేవి చీరకొంగు కూడా చూడలేకపోయినారు. మనవారివాడితో దానీ పోటీలో లేరు. ఇప్పటికి యింకా ఆమెను నిర్వస్త్ర నే ఉన్నారు. ఆ దేవితో తమ ఆనందం చెప్పుకున్నారు. చివరకు ఆ దేవి 'ఏళ్లే మనకు శరణ్యం' అని నమ్మింది. ఒకప్పుడు తనను అమ్ముకొనే మానసి భయపడ్డది. అల్లాగే సామాన్యకవులు ధనలోభంతో కుక్షింభరులై కొంతకాలము అనేక రసీ. పాపం ఆ దేవి వచ్చి మన పోతన్నగారితో మొరపెట్టుకున్నది. ఆయన 'కాటుక కంటినీరు...అమ్మ భారతీ!" అని అభయం యిచ్చాడు. మరొక ప్రౌఢకవి యీ దేవిని పవిత్రవాణిని యింకొకళ్లకు తాకకుండా పిచ్చిపిచ్చిగా మాట్లాడకుండా చివరకు మనసా కూడా స్మరించకుండా చేయటానికా అన్నట్లు "వాణి నారాణి" అన్నాడు. అతి ఉద్ధతాశీర్వాదుడైనాడు. ప్రకృతిపురుషులు కలుసుకున్నారు. అంతే. జగదుత్పత్తి ప్రారంభం.

పాశ్చాత్యకవిలోకంలో యిటువంటిదేమీ కనబడదు. ఎంత కాలను 'మానవుడు—అతని రజస్తమోమయ ప్రకృతి—దాని విలయ

కాండరం—దానివల్ల వచ్చే గొప్పగీతాలు' యివే కనబడేది. కాగా మన ఆర్యసాహిత్యంలోని సర్వసంపన్న క్షమ జ్ఞాన దయ దాక్షిణ్యం ధర్మప్రవృత్తి యివేవీ అనార్యసాహిత్యంలో కనబడవు.

మొత్తంమీద షేక్స్పియరు సామగ్రి అతని సృష్టికి అనుకూలంగా ఉన్నది. అతని విషాదాంత నాటకాలు అతని రచనాకు ధ్వజాలు. వాటిలో అతను యాతనలు సృష్టించాడు. నరకాలను పోతపోశాడు. వాటి రెంటిలోని దుఃఖాగ్నులను కళ్ళకుకట్టేటట్టుగా చేశాడు. కాగా అసురసృష్టికి ఆ నాటకాలు ఉపకరించేటంతగా దైవసృష్టికి కావు. సామాన్యంగా లోకంలో మామూలు పామరజనంలో వుండే పశుప్రవృత్తుల ప్రబలరూపం యీ నాటకాల్లో కనబడుతుంది. వాటి అంత్యపరిణామం రక్తపాతం. ఒథెల్లో నాటకంలో యిల్లాగే జరిగింది. రక్తపాతం అన్నాను కనుక ఉదాహరణకు ఒథెల్లోనుంచే యెత్తి చూపుతాను. ఏమీ యెరుగని అమాయకురాలు డెస్డెమోనాను వ్యభిచరించిందని అనుమానించి ఒథెల్లో చంపటానికి వస్తే,

"Des—O! banish me my Lord! but kill me not.

Othe.—Down, Strumpet.

Des:—Kill me tomorrow. Let me live to-night.

Othe:—Nay, if you strive.

Des:—But, half an hour.

Othe:—Being done, there is no pause.

Des:—But while I say one prayer.

Othe:—It is too late"

అని నులిమి చంపుతాడు. ఇల్లా వాళ్ళిద్దరికీ సంభాషణ జరిగి చివరకు పశుబలం జయించింది. మొదట ఒథెల్లోలో పశుప్రవృత్తి ప్రబలంగా చెలరేగి చివరకు రక్తపాతం చేయించి తీరింది. అయితే యీ రక్తపాతానికి యింకొ అనేక కారణా లుండవచ్చు. లోభమో ద్వేషమో స్త్రీ యెడల సంశయజనిత క్రోధమో యింకా ధనాశయో యిట్లాగే యింకేమన్నా నో. అందులో యిక్కడ స్త్రీ యెడల సందేహం. ఇది బజారు మనుష్యుల్లో సాధారణంగా జరుగుతుండే ఒకానొక సామాన్యమైన లోకకొవస్థ. ఇట్టి అవస్థను చూచే కవి విషాదాంతనాటకాలూ—, ఒథెల్లో - మేక్ బెత్ - ఇయాగో—రోమియో మొదలైన అమానుష పాత్రలూ సృజించాడు. వీటిలో అవగా యీపాత్రలలో వున్న విశేషమేమంటే, వంచకత, హంతకత, ఆతతాయిత, వీటివల్ల కలిగే యమయాతనం, దుఃఖాగ్ని కాగా - యీరచనలలో సృష్టించింది మామూలు మానవులనే అయినా, వారికి అంతర్గత ప్రాబల్యం మామూలు జనులకంటె వేయిరెట్లెక్కువై, మనుష్యత్వ సీమలు దాటి అసురలోకంలో ప్రవేశించినాయి. వారి ప్రవృత్తికి హద్దు లేదు. లోభము మొదలైనవి సామాన్యజనుల్లో కొంతవరకు యెక్కువే అయినా, అక్కడ వాటికి కారణముయినా హద్దుంటుంది. ఇక్కడది లేదు. పాతకభావం మొలకెత్తి పెరిగి, పెద్దదై, నానా చింకరవంకర జరిగి, రాక్షసత్వంత్వమైన స్త్రీవధను ఒకానొక మహాయోధుడు సాధ్యపడానంటే యిక నా పాత్రను కూర్చి విచారించటం సమయం పాడుచేసుకోవటమే.

ఇటువంటి స్త్రీవధే కాదు గాని, స్త్రీ మానభంగ ప్రయత్నమే భారతంలోనూ జరిగింది. రథులు, అతిరథులు, మహారథులు, యోధులు, మహాయోధులు మొదలైన భారతప్రభుతో నిండిఉన్న నిండుసభలో తమ్ముడు అన్న ఆజ్ఞతో ద్రౌపదికి మానభంగం చేయటానికి పూనుకున్నాడు. సభలో ఒక్కరూ 'యిది తప్పు' అని అనరు. అనలేరు. అనలేరు. అయినా ద్రౌపది త్రికరణశుద్ధిగా శ్రీకృష్ణభగవానుని ప్రార్థించగా ఆయన వస్త్రదానం చేసి భారత వనితా మానసంరక్షకుడైనాడు. అధర్మం తలయెత్తింది. కాని. దాన్ని ధర్మం జయించింది. ధర్మప్రతాపం ముందు అధర్మం దూదిపలె మాడిపోయింది. ఆర్యులకు అనార్యులకు యింత తేడా ఉన్నది.

ఇక మేక్ బెత్ రాణిని ఒకజర్మను విమర్శకుడు (హెగల్) 'రంకులాడి' అన్నాడు. దానిలో ఉన్న కృతఘ్నత సాహసము నిర్దయ యిత్యాదివి రాక్షసులకు చెలునుగాని మానవులకు కావు. చూడండి. "అవసరమైతే నేను పాలిచ్చి పెంచిన పసిపాపనైనా ముక్కలు ముక్కలుగా చెక్కగలను" అని ఒకచోట మేక్ బెత్ అన్నది.

అయితే, మనకూ భాగవతంలో పూతన ఉన్నది. వీరిద్దరిలో కృతఘ్నత నిర్దయ ధర్మద్రోహమూ సమానాలే. ఇయాగో సామాన్యకారణ ప్రేరితుడై తనకు అన్నదాత, ప్రభువు అయిన ఒథెల్లో చేత స్త్రీవధ చేయించి, మానుష సీమనుండి భ్రష్టుడై రాక్షస సీమల్లో కాపురమున్నంతపని చేశాడు. ఇటువంటివే మిగిలిన పాత్రలూనూ.

అయితే, మన భారతంలోనూ గదనుసరించి అసురప్రవృత్తి దుర్యోధనరూపంగా తాండవించింది. తన ఆవేశంతో మహాత్ములయిన ద్రోణకృపులను కూడా నూదంటురాయి యినుమువల్లె ఆకర్షించి, వారి నీతిని ప్రతాపాన్ని యుద్ధంలో నాశనం చేసింది. తల్లి గాని తండ్రిగాని భీష్ముడుగాని హితం బోధిస్తే దాన్ని పెడచెవిని పెట్టింది. తనకు తోచినంత చేసి పోతున్నది. దానితో దేవద్రోహం గురుద్రోహం జనద్రోహం జరిగింది. ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలోనే మహాభీషణ సంగ్రామం సంకల్పించి, భూమండలాన్ని యావత్తూ గజగజలాడించింది. అయితే చివరకు వంకవాలినమైంది. మళ్లా ధర్మభావం దువయించేసరికి అధర్మాంశం యెక్కడెక్కడికో పారిపోయి, తలదాచుకుందుకూడా చోటు లేక సర్వాత్మనా నశించింది. ఇటువంటి దీనికి ప్రతిగా ఆంగ్లసాహిత్యంలోనూ "పారడైజ్ లాస్ట్" ఉన్నది. ఈ రెంటిలోని విషయాలకు తౌల్యమూ ఉన్నది.

అడ్డదారి

శ్రీ "కందిల"

జనతా ఎక్స్‌ప్రెస్ పిఠాపురం స్టేషన్ వదలిపెట్టేసరికి వేకువజామున అయిదుగంటలయ్యింది. తెల్లగా వెలుగు రావడానికి ఇంకా ఒకగంట పడుతుంది. రైలుదిగి అందరికంటె ఆలస్యంగా దిగినవారు అనంతారంగారే. నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ పిఠాపురం చేరువన కుమారపురంవైపు సాగుతున్నారు. కుమారపురానికి గొడ్డుబండి వెళ్ళాలంటే రెండు మైళ్లు నడవాలి. అడ్డు త్రోవవుందికూడా; అనంతారంగారికి ఆ దారి సుపరిచితమైనదే. రెండుతోపులు దాటి మళ్ళీ గట్టు పట్టుకొంటే అరగంటలోపే ఇల్లు చేరుకుంటారు. ఆ తోపులలోను ఒకటి తెల్లవారిమితోట. రెండవ దానిలో సంవత్సరంలో ఎప్పుడూ పండబడ్డ మావుళ్లు, నారింజలు, పనాటాలు ఉంటాయి. మావుళ్లు పూతమీద వున్నాయి. పనాటాలు పసుపుదేరాయి— ఎటొచ్చీ నారింజలే పుష్కలంగా ఫలించి ఆ తోటగాలికి దక్కని ఫలాల్ని అక్కడక్కడ రాల్చి భూదేవి ఉపరితలానికి కోత కూర్చుతున్నాయి

అనంతారంగారు తోటలో అడుగు పెట్టేసరికి ఇంకా చీకటి వుంది. ఆ చీకటిలో క్రిందబడిన నారింజపండ్లు స్పష్టంగా కనబడుతున్నాయి. తోటను పందారపందర చేస్తూ కొన్ని కోతులు అటూ ఇటూ కొమ్మలమీదికి గెంతుతూ కిచకిచలాడుతున్నాయి. ఎప్పుడూ లేనిది అనంతారంగారు అక్కడ కొంచెం దురాశకు అతిగా లొంగిపోయారు. ఒకటి రెండుపండ్లు తీసుకొని చేతిసంచిలో వేసుకోవాలనిపించింది. చుట్టూ కలయజూచి ఎవ్వరూ లేరు కదా అని తనకు తానే గుణించుకొని రెండుపళ్లు పైకితీశారు. చిక్కని రంగుతో చికచికలాడుతూ ఆ నారింజలు ఆయన్ని ముగ్ధపరుస్తూ లోలోపల ఆశను కొంచెం లోతుగా పెంచేశాయి. అనేకలాగు ననిపించి ఒకపండును ఒలవటం ప్రారంభించారు. గోటిని చొనిపి చొనపగానే మెత్తగా దానితోలు విడిపోతోంది ఇంతలో వెనుకనుంచి మనుష్యుల నవ్వు అలికిడయ్యింది. అప్పటిదాకా ఆ ధ్యాసలో లేని అనంతారంగారు తలఎత్తి అటు చూశారు. ఇద్దరు వ్యక్తులు ఆయనవైపే తీక్షణంగా ఆయన్ని ఒక దొంగను చూస్తున్నట్లు పరికాయిస్తూ రావడం పసిగట్టారు. తక్షణం ఆయనకో ఊహ తట్టింది. ఏమీ ఎరగనివానికిమల్లే ఆ రెండు నారింజపండ్లు క్రిందికి జారవిడిచారు.

"ఆగలాగ! ఎవరు నువ్వు? తెల్లవారిందా దొంగతనానికి?" అంటూ అనంతారంగార్ని ఎదురుకున్న ఇద్దరిలో ఒకాయన ఉరిమినట్లు గర్జించాడు. ఆయన ప్రక్కనేవున్న పనివాడు — బహుశా ఆయన తోటదారు కావచ్చు—పోతంగా ఆయనకు మదుపు ఇచ్చాడు. అనంతారంగారు అదొకవిధమైన తర్కాలోచితయుక్తి ప్రయోగించారు. కాని ఆ పాచిక పారుతుందా పారదా అని నిశ్చితంగా ఆయన మీదజాపటము ముందుకు వెళ్ళలేకపోయింది.

"అదేంటండీ అలాగంటున్నారు? నేనేమీ దొంగతనం చేయలేదే — మా వూరికి ఈ తోపుమీదుగానైతే గొందుపుంతలో అడుగులు కలిసివస్తాయని ఈ దారిన వస్తున్నాను" అంటున్న అనంతారంగారిని మిర్రిగా చూశాడు యజమాని. ఇంతలోనే ఆయన ఉద్దారుడు—తనంత్రికమే—విరగబూచిన అంటుమామిడి గున్నక్రింద అనంతారంగారిచే దల్లగా జారవిడవబడ్డ రెండు నారింజల్ని ముందుకు పట్టుకొచ్చి "అబద్ధాలెందుకు బాబూ? తినరిప్పుడు తేకాదూ ఈటిన్నీ దల్లగా ఒగేసినారు? మాపంచె ఒదానికి తోక్కకూడా దీనివారూ—కొంతి తోంచేద్దామని గాబోలు" అన్నాడు పళ్ళు ఇకిలిస్తూ.

"ఏమో. అది నాకు తెలీదు. నేనేమీ దొంగను" వ్యర్థంగానే దిరాయించారు అనంతారంగారు.

"పురాగా దొరికకూడా బుకాయిస్తారేమయ్యా. పెద్దమనిషివి. ఎక్కడైనా తీసేపండ దొడిగిన మామిడిళ్ళు నారింజల్ని రాల్చి తగునా? అందులోనూ పళ్లను ఒలిచి పడేస్తారేమిటి?" తనమీద పట్టుకుని పెట్టాడు ఆసామీ.

మాకు అనంతారంగారు మళ్ళీ క్రిందపడికూడా పైపంతం పాదే అనే వస్తాదుగుకులై ఇంకా మొరాయించి "అయితే తోట మీదిగదా అని మీమాట చెల్లుతున్నట్టు. అవసర కోతులు అంతా పాంగామా చేస్తున్నాయి. తెల్లవారుజామున రెండుపళ్ళు కోసుకొచ్చి పడవేయ్యడం ఇక్కడ వాటికి ఏమైనా ఘనకార్యమా?" అన్నారు.

"ఔనౌను. మనుష్యులుకూడా కోతులే. కోతులు క్రమక్రమంగా మనుష్యులయ్యాయంటూ మనుష్యులు క్రమక్రమంగా కోతులౌతున్నారు ఎందుకండీ అంత సకిర్పం! మీ కుడిచేయి ఇటు చూపండి. మీ గుట్టు వదే బట్టబయలు చేస్తుంది." అంటూ ఆసామీ, అనంతారంగారి చేతిని చివాలున లాక్కొని తన ముక్కు దగ్గర పెట్టుకొన్నాడు. గుమ్మని నారింజకాయ వాసన ఆయన ముక్కుపుటాలకి సోకింది. అనంతారంగారి బొటనవ్రేలిమీద చమురు చారికలు ఇంకా ఆరనేలేదు. ఆయన మొగం వెలవెలబోయింది. కత్తివేటుకు నెత్తురుచుక్క లేదు మొగుటిపై. నోటిమాట పెకలడం లేదు. మౌనంగా తల వాల్చేశారు.

"లేచినరోజు మంచిదిగాదు బాబూ. పాచిక పారలేదు. పెద్దపెద్ద మారాజాలే చిన్నకి చికిక్కి కక్కుర్తి పడతావుంటే మా నాటోళ్ళ కొచ్చిందా? ఇయన్నీ యెరక్క మా యజమాని మన్నోళ్ళి దుమ్ము దులుపుతూంటాడు." హేళనగా మళ్ళీ ఇకిలిస్తూ వెక్కిరించాడు అనంతారంగారి అవస్థను తాచేవాడు.

"చాలు పదండి ఈపాటికి. జాగ్రత్తగా మసులుకుని ఇల్లు చేరుకోండి." అని ఆ యజమాని, ఉద్దారుడు తోటలో తమ మకాం

కైపు మళ్ళిపోయాయి. అనంతారం గారికి తను ఎదుట నంతా శూన్యముగా వున్నట్టు, కళ్ళు చీకట్లు గమ్ముతున్నట్లు ఏమీ తోచక బరువుగా అడుగులు ముందుకు పడ్డాయి.

2

తెల్లగా తెల్లవారింది. సూర్యోదయానికి ఇంకా ఒక అర్ధగంటకు పైగా వ్యవధి వుంటుంది. అనంతారంగారు ఇంకా నారింజ తోటను పూర్తిగా అధిగమించి బయటపడలేదు. అతను ఆయన్ను బయటకు పొమ్మనినదిగా ఎంత వేగిరపడుతున్నా అక్కడనుంచి తప్పించుకోలేక పోతున్నారు. పదిబారల దూరంలో తోటకు కంచె కనబడుతోంది. అది దాటితే మళ్ళీ పొట్లు తిరుగుతుంది. ఇంక అక్కడకు అంది పుచ్చుకున్నట్లు వుంటుంది కుమారపురం. అయితే ఈ కాసేపటిలోను అనంతారంగారికి గొడవ మళ్ళీ ఎక్కువై పట్టుంది. చెట్ల క్రింద రాలిపడిన నారింజపండ్లు చితిచితిలాడుతూ కొట్టకున్నాయి. నిజంగా ఒక్క పండునయినా అందుకోకుండా వుండడం మనిషితరం గాదు. కాని అనంతారంగారు మళ్ళీ ఆ పళ్ళను ముట్టుకోవలసిన మాట కాదు.

అయితే అనంతారంగారు మనిషి. రక్తమాంసాలు గల మనిషి. ఆశాపాశంచేత బాధింపబడ్డ మనిషి. అసలు కోరిక తీర్చ అంటే. అది తీరేవరకు నిద్రపోదు. మనసు నిద్ర పోనివ్వదు. ఆత్మలికంగా ఎట్టి ఆటంకమయినా తలపెడదానికి మానవ ప్రవృత్తి పూనుకొంటుంది గాని ఇది మహాపాశమని గాని, భ్రాంతి అని గాని వదలిపెట్టదు కదా! కొలనిలో తామరతూడులాగా ఎగబాకే ఏదురు పొంపలి ఉంటుందని తెలిసీ కూడా దాన్ని లక్ష్యపెట్టదు.

ఇక్కడ ఇంకొక వైపరీత్యం సంభవించింది. కొనకు గ్రుడ్డిదైన ప్రతీకారం కూడా జతపడింది. అది కేవలం అవసరం; కాగా మూర్ఖత్వం. అనంతారంగారనుకొంటున్నారు. "ఈ నాలుగురాళ్ళలోను ఇంతలోకే ఎవరు వచ్చి దస్తారు? కాకపోయినా మనిషంత మనిషిని పలకరించి, వెనకది, రెండుపండ్లు తీసుకోం డేన్యాత్రం - దానికింత యాగీనా? ఇప్పుడు ఎవడొస్తాడో చూస్తాగ? పంచివిందా ఎత్తుకొని కంచె దాటేస్తాను. వాళ్లు ఒకవేళ ఆ మూలనుంచి చూచినా ఇక్కడకు వచ్చేవరికి నేను నా తలవాకిట్లో వుంటాను. అప్పుడు ఇది తమ పళ్ళని ఎలా రుజావు చేస్తారు? పొరుగూరివాడు ఇక్కడకొచ్చి తోటకొన్నాడు గదా అని ఇంత పొగరా?"

మనస్సు ఒక నిశ్చయానికి వచ్చేవరకే పనిచెయ్యడానికి శరీరం దానంతట అదే ఉరకలు వేస్తుంది. మరి కాసేపటికి అనంతారంగారు వంగి చెట్లక్రింద రాలిన చెంబెడేసి నారింజపండ్లు అందుకొని పైగా పంచిలో వేసుకొన్నారు. అక్కడికో ఆగారా? చేతిలో వున్న ఇంకొక చెట్టుక్రింది పళ్ళు ఆయన్ను మరీ బలంగా లాక్కున్నాయి. అనంతారంగారు ఇప్పుడు భాగ్యపడినా పాపం లేదు కాని ఇది మన భ్రమ. లేకపోతే లోపకందూరం కింద వీకంతో కోరికవల్ల ఈద్వంద్వ మనం అని త్రోసివేసి సుడిగుండంలోంచి బయటపడగలమా? మహామహులు సుడిలో పడినారు. మనమూ అనంతారంగారూ ఒక లెఖ్ఖా? అంతే. ఆ మన రెండవ చెట్టుక్రింది

శారీరకంగా వైఫల్యంగానో లేదా అది భూమికి లేచిరాని పం దుగా ఆయన చెయ్యి దానికి అందుకోలేకపోయినట్లు, అప్పు లాక్కొని తూరు వరిం పుకొని అంగిరుమనిషి లేచి నిలబడి తిరాయించుకోడా నికి కూడా ఎంతమాత్రమూ ఆస్కారంలేని చిక్కులో ఇరుక్కు పోయారు. బలిష్ఠమైన ఒక మూర్తి హస్తం, ఉక్కు చెయ్యి అనంతరం గారి భుజాన్ని వొడిసి పట్టుకొని ఆయిమీదకు ఆపు చేసు క్కొంది. తిరుమి చూశారు. గంటకి పైగా సాన్నిధ్యం ఆయన చూచిన కోటయజమానిగారి ఉద్ధారుని పంగా అనంతరంగారు బందిక్రిందులై వున్నారు. ఆ కోటయజమాని ఆనవాళ్ళలు అనంతరం గారినాటికంటె ఎన్నో రెట్లు హెచ్చు. ఆయన వాడినుంచి తప్పించుకు పోవాలని ఆలోచించినేమంత మూర్ఖత్వం మరొకటి వుండదు. ఎంచేతనంటే ఆ ప్రయత్నం వ్యర్థం. ఆ వేళ ప్రశాంతంగా మారాపోవాన్ని అప్రక్రియ కళ్ళల్ని మరింత దగ్గరగా బిగించి రాను తలలో అవస్థను విపరీతంగా ప్రమాదభరితం చేస్తుంది.

ఉద్ధారుడు పెద్దపెట్టున అంగలేసుకుంటూ అనంతరంగారిని తక్కు తోటమ్మెత్తున్న తటాకుపాక దక్షిణంలో ఎత్తయిన మహా దివ్యమైన సింహాసనారూఢుడైన వ్యాఘ్రుడిగా కనిపి శవా యించి తూర్పున్న యజమాని యింగ హాజరుపెట్టాడు అనంతరం గారు కొండపేలం ప్రతిమేళనం గొంతు పుట్టుకృతిమైన హెచ్చరి కతో అనను ఏడిపించి యజమానివైపు నడుస్తూ తలవంచు కొని నిల్చున్నారు ఆయన ఇప్పుడు కేరిస్తూ; కోపం ఒక ఘుగాకారంగా; పేరుమ పేప పెద్దమనిషి.

“సుమంత్ మీను మాటంతో పెట్టిన గడ్డి చాలనే దన్నమాట! తీవ్రాతే చెక్కుచెన్న నాశ్వంత కుడిచుపలు, అగారానిను కే కేతి కోటకిం ప్పుడు దమనా? మీ స్థైర్యానికి నూను ఆశ్చర్యం కలుగుతోంది. తోటకి తక్కువ నష్టాం వృత్తాగారి ఆపాయాలు గదా అని మీ ధీమా కాబోలు! న్యాయము లేదు మీకు మాకు ఒకటే. తిట్లు అంతే. ఇప్పుడు నిన్నిక్కడ చెట్టుకు కట్లు విరిచ కట్టి తోక్కలాలో నే ఎవరొస్తారు కాపాడానికి? ఇప్పుడైనా నేరం చేశానని ఒప్పుకుంటావా? లేక కోపాలు చందినిండా వుంచుకొని కూడా బుకాయిస్తావా? ఏమో— ఈ పంచి వారిగారు. నేను కల గంటున్నాను. అంటావా?” అని ఉరుముతూ ఉద్ధారుడిని సంజ కేశారు ఆ పంచిలో మన్నలన్నీ నలిపెయ్యమని. వారు క్షణంలో ఇంటి ఖాళీచేశారు. అక్కడ ప్రోగుపడ్డ వాటిలో ఎనిమిది వారంత వండు, రెండు చొక్కాలు. రెండుపంచెలు. ఒక లాల్ — ఎమో కంపెనివారి పద్యాలు, పువ్వులు స్వటగు, గెంటుమూట కొగి తల ంములు ఉన్నాయి. అనంతరంగారు నేరం ఒప్పుకోబట్టి సరిపోయింది. లేకపోతే ఆ ఆప్రదేశంలో యజమాని ఆజ్ఞకు బద్ధుడై ఉద్ధారుడు ఆయన వక్షాన రివాల్వర్ వుంచేవాడు. “ఏడికి తిరిగి రా న చేయూతలి ఇప్పుడు గాని శోకం నప్పగాడవంగా.” అని అనంతారంగారి కాలు వాడు, స్వటగురు తీసుకుపోన్నారు. ఆయన ఎగుటకే ఉద్ధారుడు, యజమాని వాటిని ఎందుకొన్నారు. అను కొంగు కాలి ఉన్న ఉదారుని భుజమీదనుంచి ‘అగ్నికణలోహీ గాలికా లాల — ఎమో కంపెనీవారిది అనుపద్యారిది—అవి మాత దూరిని చూచి జారిపడి విహారిస్తున్నట్టుంది. లేక అది అతిశయించి తనకు ప్రాప్తించిన బానిసత్వానికి గుఖించిందేమో!

అనంతరంగారు సొప్పుకుంటే నాటేసరికి మూర్ఛితుడా యయ్యింది. వంచనలో యెత్తకుండా ఆ కాల భాగాన్ని ముఖారవిందం చూడలేక నీరుపడుతున్నట్టు, అప్పటివరకు గవళిమా జరుగనట్లు స్థి చిత్తంతో గ్రామంలో ప్రవేశించి తినాయిలుచూచం చూడదానికి వికృతహాస్యం చేస్తున్నట్లు అనంతరంగారు కుమారపురం ప్రవేశించారు.

3

ఈ సంఘటన జరిగిన తర్వాత మూడుసంవత్సరాలు కాల వాహినిలో కలిసిపోయాయి కాలం తనతో బాటు ప్రపంచంలో ఎన్నో మార్పుల్ని తీసుకువచ్చింది కొందరు గొప్పవారు కొద్దివా రయ్యారు. మరికొందరు చిన్నవాళ్ళు లేమినుంచి కలిమికి ఆక్రమిత కలిగించేట్లుగా పెరిగారు. కుమారపురంలో అందరికంటే అనంతారంగారి గురించి ఇప్పుడు మహాఘనంగా చెప్పుకుంటున్నారు. “ఆయన మారినపుడు జ్యోతిలాగ వెలుగుతోంది. ‘కలిసివచ్చే కాలానికి నడచివచ్చే పుత్రుడు’— లేకపోతే దేశంమీద ఎంతమంది వైద్యులు లేరు! విద్యాధికులు జనం నిగళాలు! ఈ ఆయనా యం బి. బి. యస్. డాక్టరా! లేకపోతే ఆయుర్వేద భిషగ్వరుడా! ఏదో నాలుగు ఇంగిలీషు ముక్కలు నేర్చుకొని వుంటాడు. అంత మాత్రంతో ఇల్లాకట్టుకున్నా వైద్యులను మించి పోగాక ఏమిటి!”

“మహిమానూపతిలో అద్భుతమైన ఔషధాలున్నాయంటారు. ఆ పంథాలో మందు ఆరోగ్యం చెందారేగా! వచ్చిపచ్చి ఆ ముహా లక్ష్మి కాళ్ళపికుక్కపోయినట్టు వాకిట్లో నిలబడాలా! ఎంత గట్టి! ఏ వారు దానివాడు భేదముంటిక తక్కువగాకుండా పడి గాపులు పడివుంటున్నారు ఆ ఇంటి ముంగిట. అంతా ధ్రువినా గారి ఎక్కడెక్కడో ఎంతోకిన మందుల కుంటిన రోగాలు ఆయన్ని చూచేసరికి తోకముడిచి తగ్గి పోతుంటున్నాయట.”

“అనంతరంగారి హస్తగుణం గొప్పది. ఆయన చేతితో మాత్ర యిస్తే రోగాలు క్షణంలో నుజ్జునుజ్జు నెగుతుంది. ఏ వైద్యమైతే నేమి. రోగం కుదిరింది మనకు.”

ఇలాగ్గా సౌకూరా వాడవాడలా అనంతరంగారి పేరు మారుమ్రోగింది. అదా మనా విచక్షణలేకుండా ఆయనకు ప్రచారం చేసి పెడుతున్నారు. వైద్యుని పేరు వాడుకోవల వ్యాపింప చేసి నమ్మకమైన రోగికంటె ఉత్సాహమైన ప్రచారసాధనం ఏదో ఒకటి ఉంటుందా! జిల్లా పెద్దాసుపత్రిలో, కొమ్ములు తిరిగిన ఘన వైద్యుల చేతిలో, విశాఖపట్నం కింగ్ జార్జి హాస్పిటల్లో వాయింగారి మించి రోగాలు; ఆయుర్వేద వైద్యుల అసాధారణ ప్రతిభకు అందని బంధిత్వ అనంతరంగారి చూచేసరికి పాడిలిపోతు న్నాయి. క్షయలు కుదిరాయి. ముదిరిన తిమ్మిరాలు సాయమై పోయాయి. కుబ్బకాయిగాలు ఒక్క మోతాదుతో తగ్గిపోతున్న చెట్లు పడుతున్నాయి. కృతజ్ఞతాభావంతో ఒళ్ళు పులకరించి ఇచ్చిన రోగులు సంతోషంతో ఇళ్ళకు మళ్లుతున్నారు. అటు

కాలంలో అమోఘమైన చికిత్సలు చేసి అనంతరంగారు ఆనాటి కింతకు అక్కర్లేకుండా అసృతి వైద్యుడై కూర్చున్నారు.

వర్షఋతువులో చివరి రోజులు. అప్పుడే శీతగాలి ఒకటి రెండుసార్లు తొంగిచూడ్డానికి ఆరంభించింది. ఆ ఎళ్ళ ప్రొద్దుట పది గంటలౌతుంది. నిర్ణీత సమయప్రకారం అనంతరంగారు ఇంకొక గంట మాత్రమే రోగుల్ని పరీక్షిస్తారు. అయినా ఆయన్ని చూడ వచ్చినవాళ్ళ సంఖ్య సమయానికి మించిన అనుపాతంలో నే వుంది. ఒక్కొక్క రోగులు లేచి తమ వంతు ప్రకారం వారిని ప్రత్యేకంగా పరీక్షించేందుకు అనంతరంగారు ఏర్పాటు చేసిన గదిలోకి వెళ్ళి ఆయన్ని చూచి తమ తమ గాథలు ఏకరువుపెట్టి మందులు వ్రాయించుకొని హాలులకు వస్తున్నారు. హాల్లో ఇద్దరు కాంపౌండర్లు వాళ్ళకి మందులు పొట్లాలు కట్టి ఇస్తున్నారు.

"డాక్టరుగారు ఎవరో అర్జంటు కేసు చూడ్డానికి పోవలసి వున్నారు. కనుక మీరందరూ ఇప్పటికి వెళ్ళిపోయి మధ్యాహ్నం రండి." అనంతరంగారి గదిలోంచి హాల్లోకి ఆజ్ఞ వినవచ్చింది స్పష్టంగా. కొందరు రోగులు లేస్తున్నారు. వారి వరుసలో చివరనున్న ఒక అభాగి అంటున్నాడు. "అయ్యా! మాది పల్లెటూరు. చాలా దూరం. కళ్ళకు కొత్త జబ్బు వచ్చింది. రెండునెలలనుంచి చూపు ఆనడంలేదు. ఎందరిచేతనో వైద్యం చేయించుకున్నాను. రోగం ముదిరిపోతోంది గాని తగ్గడంలేదు. బాబుగారు దయచూచి నా కళ్ళు చూస్తే మందు తీసుకొని సాయంత్రానికి వెళ్ళిపోతాను ఇంటికి. కళ్ళు విపరీతంగా పోట్లు పెడుతున్నాయి. భరించలేను." అని దీనాతిదీనంగా ప్రార్థిస్తున్నాడు. వాడిస్వరం కొంచెం బిగ్గరగా రావడంవల్ల, అది క్రమంగా అనంతరంగారి గదికి పోకపోలేదు. "సరే, ఆ కేసు ఒకటే చూసి వస్తాను." అన్నారు డాక్టరుగారు. కూడా వచ్చినవాళ్ళు ఆ గుడ్డివాణ్ణి లోపలికి తీసుకువెళ్లారు.

అనంతరంగారిగది అంతా నిర్మలంగా నిండి స్వచ్ఛంగా, శుభ్రంగా వుంది. బయటకూడా రోగులు పోయినందున ఖాళీ నిండి వెల్లవిరిసినట్టు ప్రశాంతత వ్యాపించింది. కిటికీలోంచి చిన్నగా చల్లని ఉదయపు గాలి వీస్తోంది. అప్పుడప్పుడు పాడే పిచ్చుకలు ఒకటి, రెండు వస్తూ తలుపు చౌకట్టుమీద క్రొత్తగా పరచబడ్డ అస్పష్టపు రెక్కలు టపటపలాడిస్తూ గాలికి తాళం వేస్తున్నాయి. అనంతరంగారు తమ కళ్ళజోడును మరొకసారి శుభ్రంగా తుడుచుకొని కులాసాగా పీల్చుకున్న తమ సిగరెట్టును ఆర్పి ... ఆ అభాగిని లోపలికి తీసుకువచ్చిన ఇద్దర్ని ఉద్దేశించి "మీరు అవతలకు వెళ్ళి హాల్లో వేచివుండండి. ఈయన్ని పరీక్షించి పూర్తి అయ్యాక మిమ్మల్ని పిలుస్తాను." అని వాళ్ళను సాగనంపారు.

రోగి చెయ్యిపట్టుకొని డాక్టరుగారు ప్రక్కగదిలోకి తీసుకు వెళ్లి బల్లమీద పడుకోబెట్టి ... జాగ్రత్తగా పరీక్ష చేస్తున్నారు. మధ్య మధ్య రోగిపేరు, వయస్సు, వృత్తి ఇత్యాదులను తమ నోటుబుక్కులో వ్రాసుకుంటూ చేస్తున్నారు. "ఇల్లాపు రామస్వామి... వయస్సు 48... స్థలం... రాజమండ్రి... పురుషుడు... వృత్తి... ... వ్యాపారం..."

"అంటే ఏం చేస్తుంటావు?"

"అపరాలు, పళ్ళు దినుసులు కొని లాభానికి అమ్ముతుంటాం."

"మీకు తోటలుగానీ అలవాటుందా?" రోగి తొడుక్కున్న పొట్టి స్వెట్టరులోపలి అంచుమీద ఒకమూల ఎర్రదారంతో స్పష్టంగా సగిషీతో కుట్టబడ్డ 'రా' అనే హిందీ అక్షరాన్ని కనిపెట్టి చూస్తూ అనంతరంగారు అడిగే యీ ప్రశ్నకు రోగి తనకు తెలియకుండానే అదిరిపడ్డాడు.

"ఔనండీ అప్పుడప్పుడు మామిడితోటలు, నారింజ, పళ్ళతోటలు మేం ఫలసాయం కొంటూంటాం."

"ఆ—మీ రెప్పుడైనా ఈవూరికి సీతాపురానికి పరిహద్దులో వున్న నారింజతోట కొన్నారా?"

"కొంటే కొనివుంటామేమో. అది యిక్కడ ... మాట"

"ఈ స్వెట్టరు చాలా బాగున్నదండీ. లేదంటే పదిహేను రూపాయలు ఖరీదుంటుంది. ఎక్కడ తీసుకున్నారు?"

"డాక్టరుగారూ! మీరు రోగుల్ని పరీక్షించే తీరు ఇదేనా? కంటిజబ్బు వాణ్ణి కంటి బట్టలు గురించి అడుగుతారేం!"

"అవును—పరీక్ష చేస్తూ కేవలం ఆవిషయంమీద నే నా దృష్టి కేంద్రీకరిస్తే రోగి చెప్పే బాధపడతాడని ఏవో ఇలాంటి కల్లోలమైన విషయాలు ప్రస్తావిస్తూంటాం. అదికాక మేము చేసే రోగనిర్ణయం విధానపరీక్షే అంతేఫలితాలనుబట్టి గాక కొంత ... బట్టి మందు వేస్తుంటాం."

"సరే—ఇక కొన్ని ప్రశ్నలు. సరిగా పదేళ్ళ క్రితం ఒకదిట్టమైన ... సీతాపురంలో నారింజ పండు దొంగిలించి పారిపోతూంటే పట్టుకొని వాడికి ప్రాయశ్చిత్తం చేయాలని వాడి స్వెట్టరు లాగుకొని ఎంతో మహాఘనకార్యం చేసినట్లు కాలితో తంతూ అప్పుడప్పుడు తొక్కుతూ గొప్ప ఆనందిస్తూంటాను"

ఆ మాటలు వింటూ ఈ గుడ్డివాడు పూర్తిగా మారిపోయిన ... సంస్కారం పొందిన మానవుడుగా గాక ... అనంతరంగారు కండితంగా ... ఆపాటికి ఆ ధనవంతుని కాలి చెప్పుదెబ్బతో ఆ కంటిరోగి ... ఇవతలకు రాలిపడి ఉండేవి. పశుత్వంగా తనకు తగిలిన ఆ ప్రహారాన్ని వైద్యుడు మందహాసంతో స్వీకరించి 'ఓహో - అలాగా - నేరస్తుడు చేసిన తప్పిదానికి బాల్యంలో విధించిన న్యాయాధిపతి ముద్దాయి చెల్లించిన అపరాధపు సొమ్ముతో వంతుగ చేసుకుంటున్నాడన్నమాట." అని మాత్రం అనగలిగాడు.

"అనంతా ఎందుకంట! ఇంతకీ మీరు నా రోగానికి మందు ఇచ్చేటట్లా లేదా? ఈ వ్యర్థప్రసంగమంతా ఎందుకూ? రెండు కళ్లనుంచి బొత్తిగా ఆనడంలేదు. రాత్రీ పగలూ ఏక పోట్లు మనిషికి శాంతిలేదు. కళ్లు కారుతూంటాయి—నన్ను విసిగిస్తూ ఇలాగ వేధించి చంపక తొందరగా మందు ఇవ్వండి..." "పరీక్ష అయిపోయింది రేపు ..."

...ంగారు పడకండి. మీ రోగం పూర్తిగా నయమౌతుంది. ఏమీ భయంలేదు." అని అనంతరంగారు ఆయనకు చేయూతనిచ్చి హాల్లోకి తీసుకువస్తూ దల్లగా మెల్లగా ఇలాగన్నారు. "రామస్వామి గారూ- చూడండి. భగవంతుడు ఎవ్వరికీ ఇవ్వని ఒక గొప్ప గుణం మానవునకు ప్రసాదించాడు. అదే క్షమ. దయ. మనం చేస్తున్న పని మంచిది కాదని ఏకమూలనుంచి మన అంతరాత్మ చెబుతూనే వుంటుంది. కాని మనం వినం. నిజమైన ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోతే అదో రకం కాలం మనదే. మూర్ఖుడైనా సరే, దీన్ని ఆచరణలో పెట్టడానికి అవకాశాలు కల్పించబడుతూంటాయి. అవి అరచేతికి చిక్కినప్పుడు ఆ అపూర్వావకాశం చూస్తూ జారవిడుచుకొన్నప్పుడు వారియందు జాలిపడ్డ మనకు ఇంకేమీ కలగదు. అంతే...."

"డాక్టరు గారూ- మీరు ఆ మాటలు అనుభవించి చెబుతున్నట్టుంది. అవి కేవలం నగ్నసత్యాలు. వాటిని వివరించి నీ తెలుసుకోవాలని కోని తెచ్చుకొన్నాను." అన్నాడు రామస్వామి. ఇద్దరూ హాల్లోకి వచ్చేశారు. అప్పుడే కాంపౌండర్లుకూడా ఇళ్ళకు వెళ్ళిపోయారు. డాక్టరుగారే స్వయంగా మూడుపొట్లాలు అతని చేతిలోవుంచి 'వీటిని మూడురోజులు రాత్రి పడుకొనేటప్పుడు వేసుకోండి. పదిహేను రోజులలో మీకు చక్కని దృష్టి ప్రసాదించబడుతుంది. కాని ఒక్కటి మర్చిపోవద్దు పది రోజుల పాటు మీ వ్యాధి లక్షణాలు బాగా తిరగబెడతాయి. అయితే మనకులో ఏదో మూలనుంచి మీరు కోలుకొంటున్నట్లు మాకు తోచబడుతుంది. మనం తెలిసి చేసినా తెలియక చేసినా పాపానికి శిక్ష అనుభవించకుండా ఎవరో అడ్డదారిన తప్పించుకుపోదామని భ్రమించడం పొరబాటు. దానివల్ల రోగం దాచబడుతుంది గాని పూర్తిగా నయం కాదు—"

డాక్టరుగారి వద్ద శెలవు పుచ్చుకొని అరోగిని తీసుకువెడుతూ వెంటనున్నవారిద్దరూ రామస్వామి కండ్ల వెంబడి నీరు చెరిగించి మూర్తిమంగా అనంతరంగారికి పరిచయం చేశారు. "ఆగమాపాల క్రితం అతనువచ్చిన తప్పుదారికి, నీతి బాహ్యంగా సంచరించినందుకు అతను ఈ దినంగా శిక్ష ననుభవిస్తున్నారు. తాను చేసేది తప్పుపని అని అతనికి తెలుసు. ఏనాడూ కొద్ది కన్నా గానీ చెడుపని చేసినందుకు ఆ కర్మే బాధపడుతున్నాయి.

4

అనంతరంగారు తన చిన్న వల్లని మంగళ పెట్టో పాటు నూరిలో వున్న దలంగారి ముకాం చేరుకొనేసరికి మధ్యాహ్నం మూడు గంటలయ్యింది. దలంగారు నూటపాతిక ఎకరాల పైచిలుకు ఏటి క్రింద పల్లం భూమిగల పెద్ద కాపు. తరచు వారింట్లో ఎవరికీ కాస్తంత నలతగా వున్నా అనంతరంగార్కి కబురు వస్తుంది. దలంగారికి ఆయన మీద మంచి గౌరవము, భక్తి వున్నాయి. ఈయన కూడా ఆయన మాట తీసెయ్యడం జరగదు. ఇవాళ దలంగారు చాలా దిగ్గర చెరకు గానుగ మకాంలో వున్నారు. "ప్రొద్దుట మీరు కబురంపగానే వచ్చేవాణ్ణి. అయితే ఈ రోజు రోగులు చాలా మంది రావడం, విశేషించి ఒక చిత్రమైన కంటి జబ్బుతో బాధపడుతున్న ఒక బాలుడిని పరీక్షిస్తూ కొంచెం తర్కంలోకి దిగడమూ కారణంగా త్వరగా తెమలింది గాదు. రెండు గంటలకు భోజనం చేసి ఈ వేళకి ఇక్కడికు చేరుకోగలిగాను" అంటూ తాపీగా ఒక రకమైన సంజాయిషీ వంటిది దలంగారికిచ్చుకున్నారు అనంతరంగారు.

"అదా—దాని కేమిలెండి. మీకు కబురు పెట్టాను ఒక ప్రత్యేకం ఉందిగనక. మా పెద్దపాలేరుకు సుమారు పది రోజులనుంచి విచిత్రమైన వ్యాధి ఒకటి సంక్రమించింది. మొదట్లో గొంతున ఏదో పుండు వున్నదన్నాడు. క్రమేపి స్వరపేటిక మూసుకుపోయింది. ఇప్పుడు వాడికి మాటరాదు. అదో చిత్రమైన లక్షణం. నొప్పి లేదు. బాధ లేదు. వుండుటేదు. భోజనం సుష్టుగా చేస్తుంటాడు. మరొక విశేషం. ఎప్పుడూ నరిలో బాధపడే వానికి తలలో గాలు సాగన్పుకొని వుంటాడు. వీడు మాపాలేర్లలోకల్లా మంచి విశ్వాసపాత్రుడు. నిజాయితీపరుడు." దలంగారు ఇంకా చెప్పుకు పోతున్నారు.

డాక్టరుగారు అర్థవంతంగా మందహాసం చేశారు. దానికి కొద్ది వ్యాఖ్యానం కూడా చేసుకోవచ్చు. "బాగానేవుంది. ఇది ఒక చక్కని కేసు వైద్యుని మంచితనాన్ని, రోగి తత్వాన్ని ఈ సంఘటన పట్టిచూపుతుంది. పదండి వాణ్ని చూసొద్దాం." అనంతరంగారు, దలంగారు లేచారు. ఇద్దరూ కొట్టాపు నడిచి వస్తున్నారు. ఎన్నడూ లేనిది ఆయన అనేకరకమైన ధోరణిలో ప్రవంగిస్తూండడం దలంగార్ని విపరీతమైన ఆలోచన న్ఫురింపజేసింది. "మీ మాట కద్దు చెప్పాను. ఏమీ అనుకోనంటే నా వినీ చేస్తాను. మీ దృష్టిలో ఆ పాలేరు మంచివాడు కావచ్చు. యజమానికి తగిన ఉద్యోగుడు మాత్రం కాదు. అట్టివాళ్ళ విషయమై మీవంటి వారు జాగ్రత్తతో మసలడం అవసరం."

"వైద్యమే గాకుండా మీరు జోశ్యం కూడా చెప్పగలరా! కాకపోతే మీరు అలా అనడమేమిటి! వాడ్ని చిన్నప్పటినుంచి నే నెరుగుదును." హేళనగా ముడితో అడుగుతున్నారు దలంగారు.

"కొంచెం శాంతించండి యజమాని చేస్తున్న ప్రతిపనికీ తాళం వెయ్యడం సేవకవృత్తికి తగినది అని మీరంటారని నే ననుకోను. యజమాని తప్పు చేస్తున్నప్పుడు, సూచనమాత్రంగా నైనా సరే సేవకుడు గ్రహించినప్పుడు స్వామిని కొంచెం దారికి తీసుకురావాలి. అంతేగాని ఆయనతో బాటు తనకూ ఒక భాగం దొరకుతుందిగదా అని 'సై' అంటే అతని విధి నిర్వహణలో లోపం జరిగినట్లు కాదంటారా?"

"అబ్బె బ్బె—అలాంటివాడు కాదే."

"ఉదాహరణకు చెబుతాను మీ గానుగదగ్గర ఒకడు [illegible] చెరకుగడలు దొంగిలించి మీకు దొరికిపోయాడనుకోండి. [illegible] దొంగకు నాలుగు రూపాయలు జుల్మానా విధిస్తారు. ఆ [illegible] తాను వనూలుచేసి మీరు రెండు తీసుకొని వాడ్ని [illegible] తీసు కోమంటే, పట్టుకుపోతే, వాడు చేసినది ఖచ్చితమైన [illegible] ఎలా గౌతుంది?"

"ఏ...అదా..." దలంగారు సంభాషణ [illegible] ఇంతలో వారి పాలేరు ఉంచబడ్డ పాకే దగ్గరకు [illegible] అనంతరంగారు వాడ్ని చూశారు. ఇప్పటివరకు తాను [illegible]

చెప్పుకొన్న కథలోని నీచుడూ వాడే—నూటికి నూరుపాళ్ళు వాడే అని నాకు కళ్ళకొన్న అనంతరంగారి శాలువా వాళ్ళకి నవ్వుతూ చెబుతున్నట్టు కలల్లోది. శాలువా కప్పుకొన్న పాలికాపు వణుకు తున్నాడు. పాపం చేసినవాడు భగవంతుని చూడలేక గజగజ వణికి దుఃఖస్తను కురుకు తెస్తున్నాడు. తనను, ఆ శాలువను, వాడికి తిక్క అమ్మలను గుర్తూపాంగా పున్న నూరు సంవత్సరాల క్రిందటి కథ అనంతరంగారి కళ్ళల్లో మెదుల్తోంది. ఆయన చలంగారి వైపు తిరిగి ధోరణిగా "ఏమండీ—ఈ శాలువా 'లాల్—ఇమాం' కంపెనీవారిది. లేపంటు ముప్ఫై రూపాయలకు తక్కువ చేయరు. మీరు దీన్ని బహూకరించారని గాని, వాడు కొనుక్కున్నాడని గాని నే నెలాగనుకోగలను?" అన్నారు.

'కొంచెం మందమందంగా పోయినా అంతను దగ్గరదే. అది ఓభాసగా నాకిక తోచింది. విను వారు ఒకతోట పాడేరు. దానిలో ఒక ఘరానా పోంగ నారింజకాయలు ఎరుపు తోటా దొంగిలిపోయారు. ఇలాగ్గాగు—ఈ దొంగను తగినశాస్తి చేయ్యాలని వాడి జుబ్బా ఒకటి శాలువా ఒకటి తొక్కుల్లో విడిచుకున్నారని, మీరు సంపుకొన్నారు. ఆ రీత్యా విడికి ఇది ఎఖులం పడింది." అనంతరంగారు నిష్ప్రేమయమైన చిరునవ్వుతో దీన్ని స్వీకరించి "అది. అదే—నేను ఇందాకటినుంచి చెబుతూంది ధోరణితును ఎవ్వరికీ ఇవ్వని ఒక గొప్పగుణం మానవునికి ప్రసాదించాడు. అది మనస్సు దాను. మనం చేస్తున్న పని మంచిదికాని పక్షంలో ఒక మూలనుంచి మన అంతరాత్మ చెబుతూనే వుంటుంది. కాని మనం వినం. దేవదత్తమైన ఆ అనుకూలాన్ని దుర్వినియోగం చేసుకోకపోతే ఆ దోషం కేవలం మనదే మార్పుడైనాసరే దీన్ని ఆచరణలో పెట్టడానికి అనేకాలు కల్పించబడుతూంటాయి. అది అర చేతికి చిక్కినప్పుడు ఆ అపూర్వాన్ని భాగ్యాన్ని జారవిడుచుకొన్నప్పుడు వారి యందు మనకు జాలి ఎక్క ఇంకేమీ గలగదు. అంతే."

"ఇంతకు ఈ జబ్బు పేరేమిటి అంటారు?" అనంతరంగారి వ్యాఖ్యను విని గూడా అంత చేసుకోలేని చలంగారు ప్రశ్నించారు.

"ఏం చెప్పమంటారు—పురాకృత సుకృతం. కర్మ—ఖరి. దాని కేంలెండి. జరిగిందేదో జరిగిపోయింది ప్రస్తుతం ఆలోచిద్దాం. ఇప్పుడు రెండు మోతాదులు మందు వస్తాను. ఒక వారంరోజులపాటు వ్యాధి ఉద్రేకిస్తుంది. తర్వాత క్రమంగా తగ్గిపోతుంది. చేజేతులా తప్పు చేసుకొని హాయిగా గోడ పెళ్ళిబిచ్చుకుందామంటే ఎలాగ కుదురుతుంది? వీడు సరిగా మాట్లాడడానికి ఒక నెలరోజులు పడుతుంది. వారానికి మూడు మోతాదుల చొప్పున మందు వాడండి." అని చలంగారితో చెప్పి అనంతరంగారు శెలవు తీసుకొంటూంటే పాలేరు అశ్రువుల్ని పెలుకికించే నయనద్వయంతో ఆయన్ని చూచి ఎంతో బాధపడ్డాడు. వాడు తన వైద్యుని గుర్తుపట్టలేకపోయాడు. లేకుంటే ఈ పాటికి ఎప్పుడో ఆ కన్నీళ్లు ఆయన పాదాల్ని అభిషేకించి వుండేవి. వాని యజమానే తెలుసుకోలేకపోయాడు—వీడసగా ఎంతకీ శుద్ధ మూగుడు!

5

కుమారపురంలో అనంతరంగారి హోమియో వైద్యాలయం కులంగా ఎన్నడూ జరిగివుండని ఒక విచిత్రమైన గొడవ ఆనాడు జరుగుతోంది. ఇద్దరు ముగ్గురు ఘరానా పెద్దమనుష్యులనుండి వెంకట తున్న వేరాగోపాలు గూటిగా డాక్టరుగారివైపే ప్రయోగించబడుతూండడం చూస్తున్న రోగులు, చుట్టుపక్కల మూగిన జనం ఎంతో విస్తుపోతున్నారు. ఒక పెద్దమనిషి అనంతరంగారి వైపు కోపంగా తన బలమైన చేతిని జాడిస్తూ "పగబట్టినవాళ్ళను చాలా మందిని చూశాంగాని ఈ వృత్తిలో త్రాచుకు త్రాచే, నీవు నీకే సాటి. డాంబికపు వాదాలు, దల్లదల్లని కల్లబొల్లి కబుర్లు చెబుతూ. కమ్మగా మాట్లాడుతూనే తియ్యని పవగింజలంత సేప మాత్రలలో కాలకూట విషం రంగరించి కనితీర్చుకోవడానికి ను కొంచాలని కలసైనా అనుకోలేక మా వాడి కళ్ళు నీకు చూపించాం. కారణితో తలకొక్కొన్నట్టు, కోట పుండును బ్రహ్మరాకసి చేసుకొన్నాం. ఎక్కడైనా మా దేబు? ఏమి నాగింజలో ట గొ వ? నాకు జబ్బుకోసమై విషం ప్రయోగించి నిలువునా ఇంకు ప్రాణం తీయడానికి సిద్ధపడావా?" ఇంకా ఏమేమో వసరుతున్నాడు. అనంతరంగారు నతమస్తకులై నిల్చున్నారు. హిమవత్పర్వతం మీద విషగంధవాయువు వీస్తున్నట్లు అసహ్యమైన ఆ నిందలు ఆయనపై పడుతున్నాయి. ఈ విపరీతాన్ని చూచి సహించలేని అనంతరంగారికి సుపరిచితుడైన ఒక మర్యాదస్తుడు ముందుకు దూసుకువచ్చి తూలవాడుతున్న పెద్దను ఆగమని సంజ్ఞచేసి "మీరు కొంచెం తమాయించండి. అనంతరంగారికి జవాబు చెప్పడానికైనా అవకాశం ఇవ్వరేం? అసలు ఆయన ఎందుకు అంతగా మౌనం దాల్చారనైనా ఊహించారా?" అని ప్రశ్నించాడు. అతగాడు అనంతరంగార్ని వదిలి ఆయనపై విరుచుకు పడుతూ "చేసినదంతా కిమ్మనకుండా కానిచ్చి ఇంకేమి సమాధానం చెబుతాడండీ. సరిగ్గా పదిరోజులవుతోంది ఈయనకు రోగిని చూపించి. మాత్ర వేసినప్పుడే అవాకరమైన వింత ధోరణి ప్రారంభించాడు ఈయన. అసలు కథ మావాడు ఇంటికి వచ్చిన తర్వాత వివరంగా చెప్పినప్పుడు గాని మాకూ తెలియలేదు. పాతికను కడుపులో దాచుకొని వాడి ఎండెల్లో ఈయన నిద్రపోతున్నాడని కానుకోలేకపోయాడు. కానిపోయినా వాడు చేసిన తప్పుకు పనికి కళ్ళ జబ్బు గూడా అలాగే నాపురించింది నిజంగా వాడికేమనుక రత్యంతకున్న అనుకుంటే ఈయన కలలో పడేవాడు గాదు. అబ్బో—వాడూ అఖండుడు. దివాంతకుడు. కాని కర్మ కూడ వచ్చింది. మందు కొంచెం ఉద్రేకం చేస్తుందంటే మేమూ ఫర్వాలేదు అనుకొన్నాం. కాని ఇంత కొంప మునుగుతుందని అనుకొన్నాం గాదు. ఇప్పుడేమనుకుని ఏం ప్రయోజనం? ఎవర్ని తిడితే ఏం లాభం? ఆ పాపమే ప్రాణం నిలబెడుతుందా? ఇప్పుడు వాడికి వళ్లు ఉబ్బిపోయింది. కళ్ళలో పొల్లు ఎక్కువైపోయాయి. మనిషి కదల్లేకపోతున్నాడు. ఒక దురద. దానికితోడు ఈ ఉపాయంనుంచి విరేచనాలు మొదలు, ఇంక వాడు పడే బాధ వర్ణించలేం. ఎక్కడికైనా తీసుకుపోదామా అంటే, మాకు కాళ్ళాడ్డం లేదు." అతగాడు ఇంకా పరిపరివిధాల ఇల్లాగు రామస్వామి గురించి చెప్పకుపోతున్నాడు. అనంతరంగారి కళ్ళు కాంతితో తళతళ మెరిశాయి. అది శుద్ధమైన, నిర్మలమైన, దివ్యమైన తేజస్సు అని ఒక్క సహృదయులకు మాత్రమే అవగతం కాగలదు. తక్కినవాళ్ళు ఆయన మందహాసాన్ని అపార్థమే చేసుకుంటారు.

ఈ దఫా అనంతరంగారిని అడుగుకోవాలని వచ్చిన పెద్ద, పాలేరుగారి అసామీ ఇద్దరూ ఏకమైనట్లు ఒకే గొంతులో

"చెప్పారేం సొయ్యమంటూ గారికి? ఏదో దాని మీరే చెప్పండి." అన్నారు అవతారంగారు ఎంతో వింతో కే సమాధానం ఇస్తున్నారు. "హోమియోపతి సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడానికి ప్రాణాపాయస్థితిలో ఉన్నంతదాకా కనుకొడని తల్లిదండ్రుల అనుమతిపెట్టే మనాదామని ప్రయత్నిస్తున్నారు. మీ రేమనుకున్నా నానిశ్చయం ఒకటే. మీరు చెప్పినట్లే రోగం తప్పకుండా నయమైపోతుందని ధైర్యంగా సహకరించడానికి కుదిరినాదనలు. బాగుపడటంకూడా అతిత్వరలోనే జరుగుతుంది. బహుశా మీరు ఇంటికి చేరుకోనే సరికి నా మాటలలోని యదార్థం అనుభవంద్వారా గుర్తించగలుగుతారు. ఇంతకుమించి నే నేమీ చెప్పను." మరి కొన్నిపటికి అనుష్ఠితిలో క్రమక్రమంగా నిశ్శబ్దం వ్యాపించడం ప్రారంభించింది. తగువుకు తన్నై వారుగూని పెద్దలు కిడిగా గొణుక్కుంటూ వెళ్ళిపోయారు. ఇతరులు తనను గురించి ఏమనుకొంటున్నారో? అనే విషయాన్నైనా పట్టించుకోకుండా స్థితప్రజ్ఞునికిలాగే అవతారంగారు మాయాలు తన లోకి వెళ్ళిపోయారు.

ఆ వేళ సాయంకాలం మరొక విపరీతమైన సంఘటన సంభవించింది. అదీ అంతరకు అపూర్వమైనది మరొకసారి అవతారంగారికి మహత్వపూర్ణమైన మందహాసాన్ని పుట్టించింది. చలంగారి నుంచి ప్రత్యేక నౌకరుద్వారా అవతారంగారికి ఒక లేఖ పంపబడినది. ఇదే ఆ వైపరీత్యం.

"శ్రీ అవతారంగారికి...వినయపూర్వక నమస్కారాలతో రాసేది... నేను తమకిలాగ లేఖ వ్రాస్తున్నానని మీ రేమనుకొన్నా నేను బాధపడను. కారణం మీరు చేసినపని. ఇందుకు కేవలం మీరు మీ ప్రతీకారేచ్ఛ కనపర్చుకొన్నారు గాని అత్యంతంగా నా మానవత్వాల ధిపత్యం ఎలాగు ఉంటాయనైనా ఆలోచించలేదు. నేను ఇప్పటివరకు మీలో అంతా మంచినే చూశాను. మహాత్ములు, మీరు సిద్ధహస్తులు కావచ్చు. కాని నా కారణంగా మీరు వాణ్ణి చూడానికి రక్షించబడానన్నది మీ గొంతుమాత్రం లక్ష్యపెట్టలేదు. మీపగ మీరు తీర్చుకొన్నారు. నాకు అత్యవసరమే మీకూ నాకేసంధ్య మా వెళ్ళక్రిందట జరిగిన స్పర్థవిషయమై మా చాయగానైనా తెలిసివుంటే మీరు వాణ్ణి చూపించ ఉండేవాణ్ణి గాదు. చేయి జారిపోయిందనుకొని నేనూ వాడూ ఇప్పుడు విచారిస్తున్నాం. వాడు మరణశయ్యపై వున్నాడు. పోయిన గొంతునుంచి మాట లేవు కేవలం. వాడి వొళ్ళంతా వుండుకట్టి రసి కారుతూ భరింపరాని దుర్వాసనతో వాడు బాధపడుతూ ప్రాణాలు విడుస్తుంటుంటే మేం చూడలేకపోతున్నాం. జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పుడు మేం చేయగలిగినది వుంటే ఈ జవాను ద్వారా వర్తమానం చేయండి. లేకపోతే మా దారి మేమే చూసుకుంటాం...

భవదీయుడు చలం"—

ఉత్తరం చదువు అవతారంగారు మరోసారి నవ్వుకుంటూ ఆ పాలేరుతో "నాయనా! నీవు త్వరగా వెళ్ళు. అతనికేమీ ఫర్వాలేదు. రేపు తను పాలేరుకు గుణించాడని చలంగారితో చెప్పు." అన్నారు. అతను ఆయనకు నమస్కరించి వెళ్ళిపోయాడు.

ఇది జరిగి వారంరోజులు దాటుతుంది. రోజూ అవతారంగారు కొన్ని కేసులు చూడ్డానికి పొరుగూరువెళ్ళి ఇంటికి రావడం చాలా ఆలస్యమయ్యింది. ఇంట్లో గూడా ఆ సమయంలో ఎవరూ లేనట్లు, ఉన్నా అలికిడి ఎంతమాత్రము కాకుండా నిశ్శబ్దం తాండవిస్తోంది. దర్వాజా అరుగులోనికి అడుగుపెట్టి కారు దిగ విడుస్తూ హాల్లో వున్న రెండు అందమైన పెద పండ్ల తట్టలను చూస్తూ ఆశ్చర్యానంద సాగరంలో సంతోషం పట్టలేక 'లోపల ఎవరూ?... మాట్లాడరేం? ఈ పండ్లు ఎవరు తెచ్చారు?" కేకవేస్తూ వింతగా ప్రశ్నించారు. వంటింట్లో నుంచి డాక్టరుగారి సతీమణి కలకల నవ్వుతూ ముందుకొచ్చి "నా మొగుడా! ఈ నారింజ పండ్లు ఎంత బాగున్నాయో! చూస్తుంటేనే నోరూరుతున్నాయి. ఇంక తింటే ఎలా వుంటుందో. చేతిలో నింపుగా చెంగలించే కొన్ని దానికి తగిన బరువు-పిండితే ముంతెడు రసముంటుంది." అని ఇంకా ఆ లేత యిల్లాలు నారింజపండు సౌరభాన్ని ఆఘ్రాణిస్తూంటే పకపకా నవ్వుతూ అవతారంగారు శ్రీమతికి చెప్పారు "ఔనౌను. తీపితీపిగా వచ్చినపుడు తిని ఆనందం కలుగుతుంది. అవి గాకుంటే తినకపోయినను, తాకినప్పుడు బాధ యిగాని మనం ఎక్కువ ఆనందిస్తాం?"

"ఇవి శ్రీవారి వైద్యానికి సమర్పించిన కానుకలు. ఒకరికి కళ్లు ఇచ్చారట! మరొకరికి కంఠం ప్రసాదించారట! వేరొక రంపేరు పనీ పంపించారు. పాపం! వారిమనుష్యులు లిప్పటినుండి తమకు ఏరి కొంచి వెళ్ళిపోయారు. మరొక కుర్రవాడు ఎంతో ఆర్తిగా తనను ప్రత్యక్షంగా దర్శించుకొని ఇన్ని దినాలు తనకు పారితోషికం సమర్పించుకొని తమపాదాలపై వాలి కృతజ్ఞత చెప్పుకొంటామని మరీ మరీ తమతో మనవిచెయ్యమని విన్నవించుకొన్నారట."

"ఏమిటీ ధోరణి? వాళ్ళెవరో ఫోను నీవు నాకు చెప్పకుండా తెలియజేస్తున్నావు."

"అవును. వాళ్లు పడిపడి దండాలు పెట్టి చెప్పినదాన్ని ఆకాడికి నేను కుదించగలిగాను అంతే."

భార్యాభర్తలిద్దరూ నవ్వుకొని లోపలికి వెళ్ళారు. ఆమె ఆయనకు భోజనం వడ్డించడానికి సిద్ధపడుతోంది— ఈలోగా అవతారంగారు ఆ కంచంలో ఒక్కొక్కటి ఎత్తి తీసి ఎత్తి తన పడకగదిలోకి తీసుకు వెళ్ళి ఒకమూలను ఆ పళ్లు సమర్పించారు. రెండుగంపలనుంచి రెండువస్తువులు దక్కని శుభ్రమైన కాగితంలో పొట్లంకట్టబడి వుంచబడినవి. అవతారంగారి విపరీతమైన ఆశ్చర్యంలో ముంచివేయ్యడానికి తొందరపడి విఫలమై పోయినట్లు విడిపోయాయి. ఒకే ఒక సమయంలో, ఒకే ఒక స్థలంలో, ఒకే ఒక తావునుంచి వచ్చి వినిపడిన—అవతారంగారి అతిప్రియమైన వస్తువులు ఆయన స్పీటుగా కాలగ—తిరిగి ఒకే సమయంలో వేర్వేరు స్థలాలనుంచి తమ తమ సేవలు చేస్తున్నాయి. ఒకకొండమీద కురిసిన వర్షధారాలు రెండువాయులుగా ఏర్పడి, మహారణ్య మధ్యంలో విశాలమైన మార్గాన్ని అధిగమించి, చివరకు ఒకే ఒక సుమహాసాగర సంగమంలో కలిసిపోతుంటాయి. ఆరెండింటి ఇస్త్రీనుంచి కలవడనం వానకమూస్తాం టే ఆయనకు వుంచివేయిన ట్టుంది. మా శెల్లు తానివత్వం పలికించి తమాయకమైన సుకృతం కారణంగా తిరిగి స్వస్థతపొందిన ఆ రెండు స్వరూపాలు యాదృచ్ఛికంగా తమ మాయాల పెట్టెలో ఇరుక్కొని తృప్తిపొందాయి.

అవతారంగారు పీటమీద కూర్చున్నారు. అన్నం తినడం మొదలుపెట్టారు. అయితే ఆ భోజనపుతీరు ఆయన భార్యకు ఎంతో ఆశ్చర్యం కలిగించింది. "ఇవ్వు గావుడుమంటూ కడిపెడు ఆకలితో కాలుపెట్టారు లోపల. మరి కంచాను అన్నం వడ్డిస్తే, ఒక ముద్ద కూడా తినరేం!" అన్న ఆమెను అవతారంగారి ప్రత్యుత్తరం "నారింజపండ్లు చూస్తుంటే, అవి మన యింటికివచ్చిన తీరు తలంచుకొంటూంటే ఎంత సంతోషం కలుగుతోందో! నిజంగా చెబుతున్నాను. నాకు ఇపుడు మృదనోపేంగా కడుపునిండా భోజనం చేసినంత తృప్తిగా వుంది. ఇంక నా కేమీ అక్కరలేదు" అని జవాబిచ్చి పీటమీదనుంచి లేచి చెయ్యి కడుక్కొన్నారు. "ఔను—మీ కవన్నమాటేమిటి? నాకూ అలాగే అనిపించింది. ఆకలి జంగా అలాగే ఉన్నాయి." అని శ్రీమతి మళ్ళీ తన ఆనందాన్ని వ్యక్తంచేసింది.

వీరరసవర్గః : రసగంగాధర మతము

శ్రీ కేతవరపు రామకోటి శాస్త్రి

దానవీర యుద్ధవీరములన్న అవాంతర భేదములతో వీరరసమును భరతుడు నాట్యశాస్త్రమున ప్రస్తావించెను. దయావీర మని ప్రత్యేకముగా నొకటి అభినవాది కాలమున కల్పింపబడినది. శ్రీ జగన్నాథ పండితరాయలు పై నాల్గింటితో పాటు సత్య పాండిత్య క్షమా బలవీరములని మరి నాల్గవాంతర భేదములను వీరరస విషయమున నంగీకరించెను. వీరరసమును నాల్గు విధములుగా మాత్రమే పరిగణించుట అసమగ్రమనియు. ఔచిత్యమును బట్టి ఇతర భేదములను గుర్తించుట యుక్తమనియు ఆయన చెప్పినప్పటికిని, తాను గా కల్పించిన ఆ నాల్గవాంతర భేదములను సిద్ధాంతము చేయుటకు గా చేసిన వాదమును బట్టి చూచినగా, అసలు వీరమును నాల్గు విధములుగా పరిగణించుటయే ఆయన కిష్టము గానట్లు తోచుచున్నది. ధర్మవీరమును పేర్కొని అది దానవీరమున లీనము కాదా యేమి అన్న పూర్వపక్షమును చూపి. దానదయావీరములు మాత్రము ధర్మవీరమున నంతర్భవింపవా మరి? యని పూర్వపక్షమును పరాసము చేసి పలువీరములను సిద్ధాంతమును చేసెను. అనగా దానదయా వీరములు ధర్మవీరమం దంతర్భవించుటకు యోగ్యములైనపుడు వేరుగా గ్రహింపవలసినది లేదనియు, అట్లంతర్భవింపజేసుకొని వాటిని పృథక్కరించి పై భేదములుగా గ్రహించుట అంగీకరించినప్పుడు ధర్మవీరమును కూడ మరొక ప్రభేదముగా నిరూపించుకొనుట అంగీకరించుటకు వీలున్నదనియు జగన్నాథుల వాదము. దాన దయా వీరములను ధర్మమున నంతర్భవింపజేసి అంగీకరించినప్పుడు సత్యవీరమును కూడ ధర్మవీరమున లీనము చేయుటకు జగన్నాథుల కభ్యంతరము లేదు. ఉండుటకు వీలు లేదు.

సత్యవీరము విషయమున నొక విధముగా సమాధానపడుటకు వీలున్నను క్షమా బలవీరముల విషయమున ఆయన నిష్కర్షగా మాటాడెను. పాండిత్య వీరమును యుద్ధవీరమున నంతర్భవింపజేయ నగునన్న పూర్వపక్షము నాయన ఖండించలేదు. క్షమా బల వీరములను ధర్మవీరమున నంతర్భవింపజేయుట యే విధముగాను కుదురదని మాత్రమే జగన్నాథులన్నారు. కాని ఏల కుదురదో నిరూపించలేదు. సహృదయ హృదయములలో క్షమా బల వీరములు ప్రత్యేకముగా గోచరించుచున్నందున ధర్మవీరమున నంతర్భవింపజేయుట కుదురదని మాత్రమే ఆయన వాదము. ఇది సహేతుకము కాదు. క్షమా బల వీరముల కాయన యిచ్చిన యుదాహరణములను జాగ్రత్తగా పరిశీలించినచో అవి ధర్మవీరమున లీనమగుటను నిరాకరించునవిగా లేవు.

"శత్రువు నా శిరస్సుపై బహువాగ్బాణములను నిరంతరమూ మండింపచేయని. క్రిందా మీద పడవేయని. నేను అణుమాత్రమైనా యేమీ అనను."

ఈ యర్థముగల శ్లోకమును క్షమావీరమునకు పండితరాయల వారుదాహరించిరి. నేనణుమాత్రము గూడ పలుకనన్నవాడు క్షమావీరుడని గదా తాత్పర్యము? విభావానుభావవ్యభిచారులచే సహృదయునకు ఉత్సాహము వ్యక్తమైనపుడు గదా వీరరస ప్రాదుర్భావము! శత్రువు విభావము. బహువాగ్బాణములను శిరస్సుపై మండింపజేయుట, అధిక్షేపము చేయుటయు అనుభావములు. నేనణుమాత్రము కూడ పలుకనన్నది ధృతి. క్షమయు ధృతి వ్యభిచారిభావము. మరి స్థాయి యేది? ధర్మము కాదు యుద్ధము. వ్యభిచారిభావము స్థాయి కాకూడదన్న నియమము లేదు కదా యన్నచో. లేదు. కాని వీరమునకు స్థాయి ఉత్సాహముగాని ధృతి కాదు కదా! భరతుడు ధృతిని వీరమున వ్యభిచారిభావముగానే పేర్కొనెను. అట్టియెడ క్షమకున్న ధృతికిని భేదమును పండితరాయలవారు భావ (విషయ) ప్రకరణమున అంగీకరించినారు. తా నంగీకరించుటకు హేతువు భరత ముని వచనానుపాలనమనియు పేర్కొనిరి. అ గుణము వీర రసమున కుపాంగములగు భావములలో నొకటైన ధృతిని అనగా క్షమను ప్రధానముగా చేసి క్షమావీర ప్రభేదమును కల్పించినట్లైనది. అట్లేల కల్పింపవలయును? అవసరము లేదు. శ్రీ జగన్నాథులిచ్చిన ధర్మవీరోదాహరణమును పరిశీలించినచో దానికిని ఈ క్షమావీరమునకును భేదమున్నట్లు తోచుటలేదు. ధర్మవీరోదాహరణమిట్లున్నది.

'సపది విలయమేతు రాజ్యలక్ష్మీ
రుపరి పతన్త్వథవా కృపాణధారాః,
అపహరతుతరాం శిరః కృతాన్తో
మమ తు మతిర్న మనాగపైతి ధర్మాత్.'

ధర్మమును [illegible] విరసమైనవి లెక్క చేయకుండ [illegible] శత్రువును జయించుటయే ముఖ్యము - అని ధర్మరాజుతో నెవరో అనగా అపుడు ధర్మరాజు పైన యుదాహరించినట్లు మాటాడినాడు. రాజ్యలక్ష్మి విలయము పొందుగాక! కృపాణధారలు నామీదపడెదరు గాక! కృతాంతుడు నా శిరస్సును హరించుగాక! నా మనస్సు ధర్మమునుండి అణుమాత్రము తొలగిపోదు. ఇది ధర్మరాజన్న మాటలు. ఈ శ్లోకమున ధర్మరాజునకు ఉత్సాహము పరిపుష్టమును పొందుచున్నదనియు, ఉత్సాహ [illegible] అనుభావములు యు, ధృతి వ్యభిచారిభావమును, [illegible] శాస్త్రవాక్యరక్షణ బుద్ధిత మనియు రసగంగాధరమున ప్రాచుర్యమున్నది. క్షమావీరోదాహరణ శ్లోకమునకును దీనికిని గల భేదమేమి? అది యూహింపవలసియున్నది. ధర్మ [illegible] ధర్మరాజు తన బుద్ధి ధర్మబద్ధమై యుండుటచేత దానికొరకేమి [illegible] సహించువాడు. క్షమావీరుడు శత్రువు తన కేమి చేసినను అణుమాత్రము కూడ పలుకనివాడు. ధర్మరాజు ధృతి ధర్మబద్ధమై యున్నది. క్షమావీరుని ధృతి కట్టిదిగా నున్నది. ధర్మబద్ధమైన ధృతి యుత్సాహాంగమైనట్లే ధృతి యగుట లేదు. అది కేవలము నిష్క్రియాత్మకము. [illegible] క్షమావీరుడు ప్రదర్శించు క్షమకలది ఫలమేది? ఏమి యును లేదు. ఉన్నచో నా శ్లోకమున చెప్పబడకపోయినను ధర్మమై యుండవలయును. అపుడది ధర్మవీరమే యగును మరొకటిగా పరిశీలించినచో నా క్షమావీరము విషయము నిట్లంటారు "[illegible] క్రమ దానాదిస్మృతి జన్య [illegible]" అని

శాస్త్రముల నిర్వచనము. [illegible] యొక్క [illegible] వాగుల ప్రకృతికల [illegible] స్వాతంత్ర్య [illegible] ముత్సాహ [illegible]. ఈ యాంత్ర [illegible] [illegible] ఇచ్ఛానుసార [illegible] వ్యాపారము. అందుగలన [illegible] [illegible] ఇచ్ఛ [illegible] నీరజనియు. అవానిభాగమే [illegible] అనగా [illegible] విభాగము [illegible]. [illegible] తరువాత. ముందు దానిర్వచనము ననుసరించి

శుద్ధరము [illegible] ప్రాయోగిక [illegible] పలుకటన్న శుద్ధిగానకు శ్రీరుపు విభాగము. అవాని దేహ యొక్క ప్రకృతి యనుభాగము. ఇదట శుద్ధ [illegible] గుణపరాక్రమమును ప్రకృతికి తెచ్చుకొని తన యాధిక్యమును స్థాపించుకొనుట కేమి చేయుచున్నాడు? ఏమియు లేదు. ఆ శ్రీరుడేమి చేసినను తానేమియు మాటాడ నటులనే వారికంటె తన యాధిక్యమును స్థాపించుకొనుట జరుగుచున్నది. అట్లు మాటాడక పోవుటకు హేతువేమి? ఆ హేతువు రెండువిధములుగా నుండవచ్చును. శత్రుత్వ మిత్రత్వములు లేని సముదర్శన జ్ఞానియగుటయే. అనుగ్రహించుట రెండవది. మొదటిపక్ష [illegible] [illegible] నేనింతవిశేషమైన జ్ఞానియైనచో తనకు శత్రువులున్నట్లుగ వారి నిగ్రహించు చేయుటకు స్వీకరించుట యెట్లు పొసగును? [illegible] రాగద్వేషములతో [illegible] ధారణ [illegible] [illegible] జ్ఞాని [illegible]. [illegible] నిజమున వాని [illegible] శత్రువు [illegible]. [illegible] శత్రువు [illegible]. [illegible] చేసినను అతి [illegible] అంగుళలవ [illegible] చెప్పుట—అని. [illegible] శత్రుత్వ మిత్రత్వము లన్నవి ఇచ్చి పుచ్చుకొను [illegible] [illegible]. [illegible] అసలు [illegible] భాగమే లేని [illegible] జ్ఞాని శత్రువును. [illegible] చేయు చేష్టల [illegible] మొదటి పక్షమున అసలు [illegible] రెండవ పక్షమునకు [illegible] [illegible] కేవల [illegible]. [illegible] తన సర్వమును నిర్వహింప [illegible], [illegible] ఒకానొక ధర్మ [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] తన భార్యను [illegible] [illegible] [illegible] ద్రౌపదిని [illegible]. [illegible] [illegible] చేసికొనవచ్చును. [illegible] సహించినాడు. [illegible] [illegible] [illegible] [illegible] సహించుకొని [illegible] శత్రువు [illegible] [illegible]. అదట శత్రువులేమి చేసినను [illegible] అంగవలన [illegible] పర్యాయస్థలముగను [illegible] [illegible]. శత్రువు తన [illegible] [illegible] [illegible] శత్రు [illegible] శత్రువులకు [illegible]. [illegible] చేసినను [illegible] [illegible]. [illegible] ప్రకృతము. అందు [illegible] యొకటి [illegible] లేదు. [illegible] [illegible] యోగ్యమైనది [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible] భాగము. [illegible] [illegible] [illegible] అయినచో [illegible] [illegible]. అప్పుడు [illegible] వ్యభిచారి [illegible]. ప్రతి వ్యభిచారి భావముతో [illegible] అనంతర [illegible]

గాక వ్యక్తీకరించుటకు ప్రకాశము లేదు. మొదట శివపరము లేదు. కాని తోలి చిత్తమ్ము లేకపై తమవీరమేమియు కానిది కాజాలదుగదా.

ఇక బలవీరము. ఇదియును తమోవీరమువంటిదే. జగన్నాథు డీశ్లోకమును బలవీరమున కుదాహరించినారు:

"పరివహతు ధరాం ఫణీశ వీరః
సుఖమయతాం కమఠోపి తాం వహస్తు,
అహ మిహ పురుహూత! పత్రకోణే
నిఖిల మిదం జగదండకం వహామి."

ఫణిపతియైన ఆదిశేషుడు భూమిని పరివహించుగాక! ఆదికూర్మము కూడ భూమిని వహించుట మాని సుఖించుగాక! ఓ ఇంద్రా! నేను నా పత్రకోణమున నిఖిలమైన యీ జగత్తును వహింతును — గరుత్మంతుడు దేవేంద్రునితో నన్నమాట లివ్వి: ఏ సందర్భమునం దనగా వచింప గంగాధరమున లేదు. అయినను ఇట్లూహింప వచ్చును: గరుత్మంతుడు అమృతమును తీసికొనివచ్చుచుండగా, ఇంద్రు డెదుర్కొనినాడు. గరుత్మంతుని చేతిలో నింద్రుడు డెందముడు కొంతకాలమైనాడు. అపుడింద్రుడు గరుత్మంతునితో మైత్రి చేసికొన్నాడు. ఆ సందర్భమున దేవేంద్రుడు గరుత్మంతుని యడిగి నాడు నీ బలమెంతటిదని. అందుకు బదులుగా గరుత్మంతుడు చెప్పిన సమాధాన మీ శ్లోకము. తన పత్రకోణమున నిఖిలమైన యీ జగత్తును వహింతునని గరుత్మంతుడు చెప్పుచున్నాడు. శేషుడును కూర్మమును ధరాభారవహనమునుండి వైదొలగినపుడు కూడా గరుత్మంతుడు తాను తన పత్రకోణమున నీ నిఖిలజగత్తును వహింతునన్నది! అసలు వారే ఈ జగత్తును వహించుచున్నారు? లోకసంగ్రహార్థమై తత్పరమైన బుద్ధిలక్షణముతో వారా విధి నిర్వహించుచున్నారు. అట్టి బుద్ధియే గరుత్మంతునకున్నది. పాతాళవాసియగు శేషుని యొక్కయు ఆదికూర్మము యొక్కయు బలమును స్మరించి నాగులున్నంతటి బలము తనకును నున్నదన్న భావమును గరుత్మంతుడు వ్యక్తీకరించినాడు. వారికంటె తనయందున్న తనిరూపణమున గల బుద్ధి గలవాడగుటవలన పత్రకోణమున వహింపగలనని నాడు—గరుత్మంతుని తాత్పర్యము తనబలమునందున్నదా? లేక దాని వినియోగమునందున్నదా? కేవలము బలమునందున్నచో ఒక్కక్షణములో నీ సర్వజగత్తును నాశనము చేయగలననియు చెప్పవచ్చును. పత్రకోణమున జగత్తును వహింతుననియే అనవసరము లేదు. అపుడు బలము నందున్న గరుత్మంతుని తాత్పర్యబుద్ధి స్పష్టపడును కాని గరుత్మంతునకు తనబలముయొక్క వినియోగమునందు బుద్ధి నిష్ఠమైయున్నది. మొదలా ఫణివిభునియొక్కయు, ఆదికూర్మముయొక్కయు ప్రసక్తి తెచ్చుటయేల? వారి ప్రసక్తి లేకుండకూడ తాని జగత్తును పత్రకోణమున వహింపగలనని చెప్పవచ్చును గదా! మరి అట్లేల చెప్పలేదు? ఆ వారి ప్రసక్తి తెచ్చుటలోనే గరుత్మంతునకు తనబలము యొక్క వినియోగము నందున్న తాత్పర్యము స్పష్టపడుచున్నది నిజమునకు శేషకూర్మములు ధారవహనమునుండి వైదొలగవు. ప్రళయకాలానంతరమున వైదొలగినచో అవాడు వహించుటకు గరుత్మంతునకు అవకాశముండదు. మరి గరుత్మంతుని మాటల యర్థమేమి? ఆ వాని మాటల తాత్పర్యమిది. నాకు చాల బలమున్నది ఆబలముయొక్క ప్రదర్శనమున కవకాశమే కనిపించుటలేదు. ఈ జగత్తును శేషులను పత్రకోణమున వహింప గలిగినంత బలమున్నది. ఏమి లాభము? శేషకూర్మములు భూభార వహనమునుండి వైదొలగవు గదా నాకది యెట్లు కూడునది?—అది యెట్లును కుదురదు కనుక నా బలమును ప్రకటించుటకు తగిన యవకాశమే నాకు లేదు—అని. అనగా గరుత్మంతునకు తనబల మెంతయో తనకు తెలియును.

ఆ తెలియుటలో నది యుత్సాహము లోకసంగ్రహార్థకమైన బుద్ధియొక్క సర్వలక్షణమునందు నిమిత్తమై యున్నది. కేవలము బలమును బలముగా కాక దానిని ధర్మకార్యమునందు వినియోగింపవలయునన్న యుత్సాహము గరుత్మంతునియందు స్పష్టముగా నున్నది. కనుక గరుత్మంతుడు చెప్పినట్లుగా జగన్నాథు లుదాహరించిన యీ శ్లోకమునందు గరుత్మంతుని బలముయొక్క బలవినియోగమునందలి యుత్సాహమే గోచరించుచున్నది. ఆ బలవినియోగము ధర్మబద్ధముగా నున్నది. అందువలన అది బలవీరముగా ధర్మవీరమే యగుచున్నది. బలవీరమును ప్రత్యేకముగా నంగీకరింపనక్కరలేదు. అక్కరలేదనుటకు వీలు కాదు. అదియును గాక ఈ బలమును గర్వమన్న భావములో చేర్చియే భరతునినుండి ఆలంకారికులు వ్యవహరించుచున్నారు. జగన్నాథులుకూడ నట్లే వ్యవహరించినారు. గర్వమునకు బలమునకు అవినాభావ సంబంధమున్నది. గర్వము రౌద్రమునకు ప్రధానముగను, వీరమునకు కించిదప్రధానముగను పోషించు గుణముకలదిగా భరతాదులు నిర్ణయించిరి. ఈ భేదము ఆహార్యరసములకు నాలంబనవిభావములగు ప్రకృతులలోని భేదమునుబట్టి యున్నది. రౌద్రము వీరమువలె ఉత్తమప్రకృతికము కాదు. అందువలన గర్వమందు ప్రాధాన్యము వహించుచున్నది. గర్వము క్రోధమును పెంచులక్షణము కలది ఉత్తమప్రకృతులయందలి గర్వము ఉత్సాహమును కలిగించునది ఉత్తమప్రకృతియైన వీరుని యుత్సాహమును పెంపొందింపజేయు గర్వమన్న భావమును పుట్టించు సహాయకమాత్రమే. ఇటువంటి విద్య సాధారణముగా చేసుకొనికూడ జగన్నాథులు పాండిత్యమునకు కల్పించెను. ఇదియును నిలువదు. అట్లూరక అనాంతర భేదములను కల్పించుకొనుచు పోయిచో యోగవవీరము - యూక


శరీరము—ఈ మొదలుగా నెన్ని యంటినైనను కల్పింపవచ్చును. కాని యంతరము లేదు—బలము గర్వమునకు జన్మస్థాన మనుటగలదు తన బలమునుగూర్చి చెప్పుకొన్న గాంభీర్యములేనిమాటలు గర్వోక్తులా యని శంకింపవచ్చును. కాని అవి గర్వోక్తులు కావు. ఏలనగా గాంభీర్యంతో నుత్తమప్రకృతి. గర్వపు లాడువాడు కాడు. అందుకే గాంభీర్యంతోనున్న తన బలము యొక్క వినియోగమునందలి దృష్టిస్పష్టము చేయబడినది. అందువలన ఆ వాని ధర్మవీరోత్సాహ లక్షణము చూపబడినది. కనుక బలవీరమున్నది ప్రసిద్ధమైన అస్తిత్వము లేనిది. ఈ మావీరమునుగలిగె ధర్మవీరమువంటిదే అంతర్భవించు చున్నది—ఒకవిధముగా చూచినచో యీవీరములోని బలము మొదలు భాగమే కాదు. గపస్థితి పొందుటకు ముందరి చిత్తవృత్తి విశేషము కాదు యుండునుగదా! బలము శరీరమునకు సంబంధించినది అది భావము కాదు. తాను చేసిన యుప్పతిశాల్గు భావములలో పండిత రాయలవారు బలమును చెప్పలేదు. ఆయనయే కాదు మరియే యితర ఆలంకారికుడును బలమును చిత్తవృత్తి విశేషముగా చెప్పలేదు. చెప్పుటకు వీలుకాదు గనుక నే ఎవరుగాని చెప్పలేదు. దానము—దయ—యును ఈ మొదలైన వానికరణముగా చిత్తవృత్తి విశేషములు. అనగా మనో వ్యాపారములు. బలము మనోవ్యాపారము గాదు. ఈ బలాదా పనిచేయగలిగినంత బలము వానియందున్నచో అశక్త యొక్క ఆ పనిని చేయగలుగుచున్న ఇచ్ఛను ప్రతీయమానము చేయును. అది యిది చిత్తవృత్తి విశేషము. అనగా ఉత్సాహము వచ్చినచో పతితోద్ధారణమున నిఖిల జగత్తును వహింపనున్న గరుడుని చిత్తవృత్తి యేది? జగత్తును వహించునిచ్ఛ. ఆ యిచ్ఛ ఆ బలమువల్లగదా కలిగినది? అందుగలవ బలవీర ముంటున్నచో దానవీరుడైన బలి వామనునితో "కరచేలంబులో కూడ తో—" ఇత్యాదిగా వచ్చిన ఐశ్వర్యవీరము వ్యక్తమగుచున్న దనవచ్చునా?—అన్న ప్రశ్న పుట్టి తీరును. ఇది అనరానప్పుడు అదియు బల్లవరాన్ని బలికి తన ఔదార్యమునందుగాని, గరుడునకు తన బలమునందుగాని తాత్పర్యము లేదు. వినియోగమునం దున్నది. అనగా బలికి దానమూద సర్వము నందు బుద్ధి యున్నది. గరుడునకు భూతహాని ధర్మమునందు బుద్ధి యున్నది. రెండును ధర్మమునం దంతర్భవించునవియే. కనుక బలవీరము లేనే లేదు.

పాండిత్యవీరము విషయమును నిట్టిదే. జగన్నాథులు పాండిత్యవీరమునుగ్రంథమునం దెట్టి భిన్నమైన చిత్తవృత్తివిశేష మున్నాడు. సూక్ష్మముగా విచారించినచో భిన్నము కాదు. పాండిత్యవీరమునకిచ్చినయుదాహరణశ్లోకమున బండితుడు నిగాంపతిపలికినను వాదించ పలికెను హా యాసవసర్వదోల్లంఘితవాద్యగాంబునదైన తాను యుండు వన్నాడు. అనగా వారివుత్రోను వాదించి తిట్టుకొనగలిగిన పాండిత్యము తనకున్నదని పండితుని తాత్పర్యము. పండితరాయల వారు గర్వమున్న భాగమునకిచ్చిన యుదాహరణ శ్లోకము ఈ సమాహారమున తనకంటె యతికుడు పండితుడు లేడన్న తాత్పర్యములో నున్నాడు పండితుడు. ఈ శ్లోకమునందలి పండితుడు తిరస్కరించి స్వోత్కర్షను వెల్లడించుకొనుచున్న పండితుని భావము గర్వమే. ఈ శ్లోకమునందలి వారిని వాదించి నా గెలిచానా పోయిన పండితుని భావము మరొకటి యున్నదనో స్పష్టపడుచున్నది. నాగే వచ్చినను — మతో వాదించి నిలువగలవన్నవాని దిక్కుమున గర్వమింతకెక్కువ పెక్కిపోయినదే గాని మరొకటి కాదు. అనగా అది పాండిత్యవీరము గాదు అదియు గర్వమున్న భాగమే.

ఆకసరముగల్చి పలేదుగల్చి యొతిగినను యిచ్చుటకు శాస్త్రజ్ఞ శక్తి ముఖ్యమైనవారి విషయమున పవగర్వ మెట్లభివ్యక్తమగుచున్నదో, శాస్త్రార్థమును వాదించుటకు సిద్ధముగానున్నవారి విషయము నందు గర్వమట్లే వ్యక్తమగుచున్నది. పాండిత్యవీరమున్నచో ధనవీరముకూడ నున్నది. ధనవీరము వీరముగాక గర్వమైనట్లే పాండిత్య వీరము వీరముగాక గర్వమే యగుచున్నది. పాండిత్య వీరోదాహరణమున గర్వము స్ఫుటముగానుండి ఉత్సాహము ప్రధానముగా ధ్వనించుచున్నదని పండితరాయలవారు చెప్పిరిగాని, అమాత్రముచే యుత్సాహము గర్వోదాహరణ శ్లోకమునందును స్ఫురింపక పోవుట లేదు. మరియు కుబేరునకుకూడ పెట్టుబడి పెట్టగలనన్నవారి విషయమునను ఉత్సాహము స్ఫురింపక పోవుటలేదు — ఇవన్నియు వీరములుగావు. గర్వమున్న భావములు. అందువలన పాండిత్య వీరమని చెప్పగాలేదు.

మరియు దయావీరము దానవీరమునందును, దానవీరము ధర్మవీరమునందును అంతర్భవించుగుణము కలవి. అట్లే సత్యవీరమును. ఈ విషయమున జగన్నాథుల ఆక్షేపణలెట్లు వారి సిద్ధాంతమునకు విరుద్ధముగ వ్యక్తపరచుచున్నది. దయావీరమునకు శిబిచక్రవర్తి కపోతశ్యేనముల కథ నుదాహరించి దయాదాన వీరముల భేదము నేర్పరచినట్లు రసగంగాధరమున నున్నది. నిజమున కారెండును ధర్మ స్వరూపములే కదా! అదియునుగాక వారెండింటికిని గల భేదమేమి? దాన వీరుడు పడుగబడును. దయావీరుడు పడగబడడు. అంతే. ఇంకొకను పర్యాయము యుండునది గాదు. దాన వీరుడును అడుగబడకయే దానము చేయుటయును గుత్సాహము చూపుట సంభవము. లోకమునందున్నది. జగన్నాథుల శిబికపోతముల కథ నుదాహరించినది దయావీరనిరూపణ సందర్భమున. అందులో దాన మున్నది. అనగా దానమునకున్న సర్వాంగసంపూర్ణత దయకు లేదన్నమాట. ఉన్నచో నిర్ణపరముగా దాన వీరము నుదాహరించినపుడు దయావీర ప్రసక్తి వచ్చియుండెడిది. అసలు రహస్యమేమనగా దయ దానముగా పర్యవసించు గుణము కలది. ఈ గుణము నాగానందనాటకమున చెప్పగా ప్రపంచింపబడియున్నది. మలయవతి జీమూతవాహనుల పరిణయరూప ఫలాభిముఖముగా సాగిన ముందటి యూహలు వదలి మాటాడుచున్నాను. నాగానందమునదయావీరము రసమని సామాన్యముగా ననుకొనబడుచున్నది. కాదు శాంతి మేనవని యనుటయు కాదు. అది వేరువిషయము. నిజము మాటాడినచో నాగానందమున నున్నది దానరూపమున యూర్జితించినదయ. జీమూతవాహనుడు శంఖచూడునకు బదులుగా తన్నుతాను పెక్కుట గుర్తింపనిచో వానికసలు దయపుట్టినదో లేదో కూడ తెలియుటకు వీలుపడదు. దయకు బదులుగా కరుణ యనవచ్చునా? సూక్ష్మముగా విచారించినచో కవరాదు. కరుణనుండి దయ పుట్టును. పరగతి కష్టసహరూప దుఃఖము సహించలేని ప్రత్యక్షమైన మనోవికారము కరుణము. అయ్యో పాపమనుట కరుణముయొక్క అభివ్యక్తి. ఈ దుఃఖనివారణ మెట్లగును? అందుకు నేమి చేయగలను? ఇట్లు చేయుదునా? — అనునీ మొదలైన మనోవ్యాపారము దయారూపము. దయ మూలించినా పెరిగా ఎవరం వినమైన మనోలక్షణ మూలాని కన్నుటయందు ముఖమునందు వ్యక్తమైనదని యర్థము. జీమూతవాహనునకు దయ కలిగినదనగా నేకండిన మైన స్థితి కలిగినదని. ఆ మాత్రము దయపుట్టుట లోకమున సామాన్యము. జీమూతవాహనుని గొప్పదనమందులో లేదు. మరియు స్వశరీరత్యాగమునకు తత్పరుడై యుత్సహించుటలో నున్నది. తదర్థమనగా శంఖచూడుని బ్రతికించుకొనుటకు. ఇదట ఇవ్వవచ్చును. జీమూతవాహనుడు శరీరత్యాగ విషయమున నుత్సాహము చూపిన వాడు-కాగా, దాన వీరుడు కావలయును గాని దయా వీరుడనుట

యెట్లు పొసగును— అని. నిజమే. కర్ణుడు దానశూరుడు. ఇంద్రునికి యడుగబడుట కర్ణుడు ఎట్లు దాన వీరుడగుటకు సహకారకమైనదో, అట్లే జీమూతవాహనుని విషయమున శంఖచూడుని యొక్కయు ఆ వాని తల్లియొక్కయు దైన్యము సహకారకమైనది. అందువల్లనే అడుగబడుటయు, అడుగబడక పోవుటయు ముఖ్యము కాదనిపించుట. అట్లయినచో శిరస్కత్రరాణ పరాయణత్వమనుట యేమి? సంగ్రహముదాహరణముగా భారతమున శాంతిపర్వమున చెప్పబడిన కపోతకథలో కోయ "ఇచటి భూతాలింగని దేవ నను గాచుబలు" అని అనుట గాలిలో వన్నమాటలు. ఆ మాటనే గ్రహించి కపోతము వానినిరక్షించినదిగదా! అనగా ప్రథమముగా నడుగబడక పోయినను శరణమిచ్చుట పరమార్థము. వీటన్నిటికిని పరహితైకత్యాగభావమే మూలము. ఆ దేపరమునర్థము. మరియొక విషయము. దానమునకు బలిని నుదాహరింతురు. నిజమునకు బలి దానవీరుడా? సత్యవీరుడా? వామనుని విషయమున బలియొక్క సత్యసంధప్రయాణ తత్పరభావము యొక్క యౌత్కృష్ట్యము దానరూపమున వ్యక్తమైనది. సత్యవీరునిగా హరిశ్చంద్రుని చెప్పబడుచుండును. ఆ వాని సత్యవీరము నకు మూలము దానము. అనగా దానము మూలముగా సత్యము వెలికి వచ్చినది. బలివిషయమున సత్యసంధతమూలముగా దానమునకు ప్రాధాన్యము వచ్చినది. ఇంతకును చెప్పవచ్చినదేమనగా సత్యము దానదయాగుణములన్నియు ధర్మ స్వరూపములు. అడుగబడుటయు, అడుగబడక పోవుటయు సాధారణముగా స్థూలదృష్టిని దానదయావీరములని పృథక్కరించి చూపుట యనవసరము. ధర్మ ప్రపంచము నానా ప్రకారములు చిత్రమైనది. దానదయాగుణములన్నియు ధర్మము నందలి యేకదేశములు. సత్యమునకు ధర్మముతో నభేదము భారతమున శాంతి పర్వమున చెప్పబడెను. సత్యము త్రయోదశలక్షణ



ములు [illegible] చెప్పబడినవి. ఈ దానదయాదులన్నియు [illegible] వని ధర్మస్వరూపములైన పత్యేకమా దానదయా [illegible] రించి ధర్మరముగ వీరరస ప్రభేదములుగా గుర్తింప వలసినవి. మరియు వీలులేదు. అట్లు [illegible] ప్రారంభించినచో హీనవీరము, [illegible] వీరము, దయావీరము ఈ మొదలుగా ఎద పదునాదు భేదములను సువాయాసముగా చెప్ప వచ్చును. కాని కూడదు. అందువలన ధర్మవీరమునందే ముఖ్యముగా గ్రహింపవలయును. కోరియు [illegible] అవాంతర భేదములుగా పత్యేకమా దానదయాదులను చెప్పవచ్చునుగాని, ధర్మేతరములుగా మాత్రము చెప్పరాదు.

ఇప్పుడొక్కటి శంకింపవచ్చును. వీరరస ప్రభేదములన్నింటిని ధర్మవీరమున లీనముగునట్లు చెప్పినపుడు యుద్ధవీరమునకూడ అందే లీనము చేయరాదా? యుద్ధము కూడ [illegible] ధర్మము కొరకే జరుగును కదా? అందువలన [illegible] ధర్మవీరమున నంతర్భావింపజేసిన సరిపోవును కదా? కాని, అట్లు చేయుటకు వీలులేదు. యుద్ధమునకూడ ధర్మము [illegible] ఆ విశేషధర్మము. దాన దయాదులకట్లే సామాన్య ధర్మములు కొరకు. సామాన్యధర్మమును ధర్మమనియు, విశేషధర్మమును [illegible] లోకమున వ్యవహారము. అదియునుగాక ప్రతినాయకుడు లేనంత యుద్ధవీరము పుట్టదు. ధర్మవీరమునకు ప్రతినాయకుని ప్రసక్తియుండ లేదు. యుద్ధవీరము [illegible] ప్రాధాన్యము కలది. ధర్మవీరము పత్త్వగుణము ప్రాతిపదికముగా [illegible] యుద్ధవీరమున నాయ[illegible] [illegible] ప్రకృతి సాధ్యముగా బహిర్ముఖముగా నుండును. ధర్మవీరమున ప్రకృతి అంతర్ముఖముగా నుండును. యుద్ధవీరమునకున్న బాహ్య యుద్ధవీరము [illegible] ధర్మవీరమునకు లేదు. ధర్మవీర సామాన్య ప్రధానము. [illegible] మునవర ప్రధానము. ఇత్యాది భేదములుండుటను బట్టియు ప్రధాన [illegible] గా ప్రతినాయక ప్రసక్తి యుండుటవలను. కే పొవు టయు [illegible] గా యుద్ధవీరము—ధర్మవీరము [illegible] అవాంతర భేదములు [illegible] మరియు [illegible] వీరరసము విషయమున సమ జసములే [illegible] ధర్మవీరమున ప్రభేదము లనివార్యములు. అందువలన యుద్ధవీరమును నిల్పవచ్చును [illegible] నంతర్భావింపజేయుటకు వీలుపడదు— [illegible] వలన యుద్ధ[illegible] ప్రతినాయకుడుండి విశేషధర్మమైన యుద్ధమునందుల [illegible] రౌద్రమునను [illegible] వీరము పృథక్ప్రసిద్ధినందుచున్నట్లు చెప్పబడినది గదా? ప్రతినాయకుడుండును. యుద్ధమునందును అధార్మి యుద్ధవీరము[illegible] రౌద్రము నంతర్భావింప జేయుట సిద్ధాంతరసమని— అత్యంతర [illegible] కాదు. [illegible] మేమనగా వీర ముత్తమ ప్రకృతికము రౌద్రము తమము [illegible] సత్త్వరజస్సులు వీరమున ప్రవర్తించును. రౌద్రమున [illegible] ప్రవర్తించును. తమః ప్రధానమై రౌద్రము అధమ [illegible] కముగుచున్నదని భరతుని సమ్మతి. వీరము నున్న [illegible] [illegible] కములై ఉత్తర రౌద్రమున లేదు. సత్త్వరజోగుణ ప్రధాన [illegible] వదియు, ఉత్తమ ప్రకృతికమైనదియునైన వీరము రౌద్రమున నంతర్భవింపదు.

సకలనకంఠాభరణమునందలి రసప్రకరణమును జాగ్రత్తగా పరిశీలించినచో శ్రీ జగన్నాథులవారికి రసవిషయమున ప్రభేదముల నంతగా పృథక్కరించి చూపుట యిష్టముగానట్లు స్ఫురించును. శృంగారము విషయమున విప్రలంభమునందలి పంచవిధ భేదముల నంగీకరింపనక్కరలేదనియు, సంయోగవిప్రలంభములన్న చాలునినియు సిద్ధాంతము చేసెను. హాస్యము విషయమున ప్రాచీనాచార్యులిట్టు [illegible] చెప్పుచున్నారని భరతముని చెప్పిన ప్రభేదములనట్లే చెప్పెను [illegible] కొదనుటలగదు. మరియు మహాకరుణము విషయము [illegible] చూపిన మూడు భేదములను, భయానకమునకు చెప్పిన మూడు భేదములను బీభత్సాద్భుతములయందు నిరూపించిన రెండు భేదములను పండితరాయలవారసలు పేర్కొనలేదు. పూర్వాచార్యులిట్లనుచున్నారనియైన అనలేదు. ఒక్క వీరరసము విషయమునందే కొంత చర్చ చేసినది. అదియునుగాక భరతుడు చెప్పిన దానవీరమును గూర్చియు, తరువాతివారు కల్పించిన దయావీరమును గూర్చియు ఇది ధర్మవీరమున నంతర్భావింపజేయవచ్చునుగదా? ఏల విడిగా నుంచవలయును?—అని మరియు తాను కొన్నింటిని కల్పించెను. ఆ కల్పించుట [illegible] దనగా ఇట్టి అవాంతర భేదములను నింకను కల్పింపవచ్చును [illegible] మార్గమని కొదనట్లుగా నున్నది. అందువలన రసవిషయమున అవాంతర భేదములను సాధ్యమైనంత పరిమితము చేసి ప్రస్తుతించుట పండితరాయలవారి యుద్దేశ్యమని తోచుచున్నది. కనుకనే వీరరస ప్రభేదము లన్నియేకం చేయుటకు, కలిపి యుద్ధవీరము, ధర్మవీరము అనునట్లుగా కలదని సిద్ధాంతము చేయబడినది. ఇది జగన్నాథుల వ్యాఖ్యానమునకనుగుణముగానే చేయబడినది. ఆ పొందిక కొద్దిగా ప్రాస్తు విరమింతును.

"పరాక్రమ దానాది ప్రకృతి—" యని సాయు భావమైన యుత్సాహమును నిర్వచించుచు రాయలవారు ప్రాసి. తర్వాత వీరరసమును గూర్చి మాట్లాడునపుడు దానమును (దయను కూడ) ధర్మమున నంతర్భావింపజేయుటకు వీలున్నది కదా యని ప్రశ్నించిరి. దానము ధర్మములోని యొకభాగమని అనుటకు వీలు లేదు. అందువల్లనే దానదయాదులను ధర్మమున నంతర్భావింపజేయవచ్చునను. దానములో ధర్మవీరము లీనముచేయవచ్చునని లేదు. దానమే ధర్మము కాదు. ధర్మలక్షణములలో దాన మొకటి మాయని నిర్వచించునా దానమును గ్రహించుట ధర్మమున [illegible] కము. ధర్మకార్యమునే యేల గ్రహింప లేదన్నచో, పరునియొక్క ధర్మమును స్మరించుట యున్నది. పరునియొక్క దానమును స్మరించుట యన్నంతటి స్పష్టము కాదు. పైగా ధర్మ ప్రపంచము చాల పెద్దది. పరునియొక్క యేదధర్మమును స్మరించి— యున్న ప్రశ్న పుట్టును. దానాది యని సమాధానము. నిర్వచనము సంగ్రహముగా నుండవలెను గనుక దానశబ్దము గ్రహింపబడినది. అట్లే పరపరాక్రమము మున్నగు యుద్ధవీరమున సంబంధము. పరపరాక్రమాదికములు యుద్ధముందట్లు పర్యవసించునో దానాదికములు ధర్మము నందట్లు పర్యవసించును. మరియు నొక విశేష మేమనగా ధర్మశబ్దము తన బహువిస్తృతిమైన యర్థభోధక శక్తివలన ఒకప్పుడు యుద్ధమునుకూడ బోధించి బోధింపగలదు. అపుడు పరాక్రమ శబ్దమునక్కరలేక పోవలసివచ్చును. కాని యుద్ధవీరమునకు పృథక్స్థిత మూర మభీష్టమగుటవలన పరాక్రమశబ్దమును రాయలవారుపయోగించిరి. యుద్ధము రాజధర్మము. దానాదికములు సర్వజన సామాన్య ధర్మములు. అందువలన విశేషధర్మమైన యుద్ధమును కుపలక్షకముగా పరాక్రమ శబ్దమును, సామాన్యధర్మమున కుపలక్షకముగా దానాదికమును నిర్వచనమున జగన్నాథులుపయోగించిరి. అందువలన వీరరసము, యుద్ధవీరము-ధర్మవీరము అని యనుటయే శ్రీ జగన్నాథ పండితరాయలవారి హృదయమున కనుకూలము.


Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd, by S. Radhakrishna
at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street Madras-1
Editor: S. Sambu Prasad

ఏప్రిల్ విడుదల!

పద్మశ్రీ
ఫిలిమ్స్ వారి

జగన్నాటకం

భక్తిరసప్రధానమైన మహత్తర
పౌరాణిక చిత్రం..



రచన	సంగీతం	కెమేరా	దర్శకుడు
శ్రీరామచంద్.	అశ్వద్ధామ.	బి.యన్.కొండారెడ్డి.	శోభనాద్రిరావు.

CHITRALEKHA